Oriental Research Institute Publications.

TELUGU SERIES.

No. 1.

VISHNU PURANAM

BY

BHAVANARAYANA.

MADRAS
UNIVERSITY.
1930.

CI

K. Ramakrishnayya
15.7.68.

ORIENTAL RESEARCH INSTITUTE PUBLICATIONS.

TELUGU SERIES NO. 1.

VISHNU PURANAM

BY

KALIDINDI BHAVANARAYANA

EDITED BY

K. RAMAKRISHNAYYA, M.A.,

Reader in Telugu,

AND

P. LAKSHMIKANTHAM, B.A.,

Fellow in Telugu

INSTITUTE OF ORIENTAL RESEARCH,
UNIVERSITY OF MADRAS.



Madras:
PRINTED AT THE ANANDA PRESS
1930

PRICE Rs. 2-8-0

a

ప్రాచ్యపరిశోధనాలయ ప్రచురణములు.

ఆంధ్ర గ్రంథమాల

I

విష్ణుపురాణము.

కలిదిండి - భావనారాయణ ప్రణీతము.

సంపాదకులు.

కే. రామకృష్ణయ్య, ఎం. ఏ.,

తెలుఁగురీడరు.

పి. లక్ష్మీకాంతం, బి. ఏ.

తెలుఁగు ఫెల్లో.

ప్రాచ్యపరిశోధనాలయము

మద్రాసు విశ్వకళాపరిషత్తు.



చెన్నపురి.

ఆనందముద్రణాలయ ముద్రితము.

1931.

[వెల రూ. 2-8.0.

1-4

విష్ణుపురాణము.

తప్పులపట్టిక.

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	6	అధిక	నధిక
1	12	ప్రతిభతో	ప్రభలతో
5	10	ఒల్ల	[illegible]
5	16	దక్షణంబ	దక్షిణంబ
6	19	దురిచ్ఛత	దుచ్చరిత
7	6	కోరలు	గోరలు
7	26	ప్రేరితు	బ్రేరితు
10	27	త్తత్వం	త్తత్వం
13	8	వెలు	వేల
13	18	నఁల	నల
13	19	బర్వేతా	బర్వేఁదా
14	11	నుస్థాన	నుస్థాన
18	30	బూనికె	బూనిక
,,	,,	మీర	మీఱు
20	30	టుచెసి	టుఁజేసి
21	10	నపుట్టి	నఁబుట్టి
21	15	పద	పదు
22	20	నిర్వా	నిర్వాహ
22	30	నత్యంతి	నాత్యంతి
28	12	ప్రజా	బ్రజా
28	16	చని	ఁజని
29	25	తెలిగన్నగొ	దెలిగన్నఁగొ
30	16	లుబూ	ఱుఁబూ
30	27	డక	డఁగ
32	23	ఱేక్కుల	ఱెక్కుల
34	9	డక్కప	డక్కఁబ
34	30	సిని	సినీ

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
37	23	క్షత్రి	క్షత్రీ
37	24	న్నాగా	న్నాఁగా
38	12	అరా	ఆరా
38	21	ఎందే	యెందే
38	22	ఎందే	నెందే
,,	,,	శత్యై	శత్రు
41	5	జూను	జను
42	7	చుపా	చుఁబా
42	8	నేలజాగి	నేలఁజాఁగి
43	24	చ్చుచు	ర్చుచు
44	3	అని	యని
45	12	వినూ	విని
46	14	తున్నచం	తున్నఁజం
46	16	కిపా	కిఁబా
52	4	కేలి	కేలు
52	7	బల	బలు
54	10	యుపం	యుఁ, బం
54	30	లబ్రే	లఁబ్రీ
55	4	లచ	లఁజ
55	10	పాడుక్	బాడుక్
55	21	గపో	గఁబో
56	15	గంగకల్ల	గంగఁగల్ల
57	11	ల్లచి	ల్లఁజి
58	16	మాత్రపా	మాత్రఁబా
61	16	తరుణ	దరుణ
62	5	దొక్క	ద్రొక్క
62	10	వేడు	వేఁడు
63	28	తలపక్	తలఁపక్
64	9	చుఁడీ	పుఁడీ
64	25	యిష్ట	యష్ట
65	16	పద	పదు
66	12	తండ్రి	దండ్రి
67	10	పుట్టెప	పుట్టెఁబ
69	20	పతీ	పఁదీ
72	21	లక్కె	లఁగ్గే

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
73	24	కఁరుడ	కఱుఁడ
74	22	లపె	లఁబె
76	15	మిటికిక్	మింటికిక్
76	29	గతిమా	గతిఁజూ
77	17	చుచె	చుఁజె
79	15	చత	చఁద
79	17	యుత	యుఁద
79	18	బెల్లత	బెల్లఁద
94	9	డుక	డుఁగ
96	25	క్షుత్రియ	క్షత్త్రియ
100	7	నూరు అంగ	నూఅంగ
100	21	పుచు	చుచు
104	19	ల్లుక	ల్లుఁగ
105	20	జుమ్మ్	సుమ్మ్
105	21	దలఁచు	దలఁపు
109	17	ద్దెమంత	ద్ధేమంత
110	3	యుతు	యుఁదు
111	26	కోరి	గోరి
111	30	చుప్రా	చుఁబ్రా
118	22	లప్ర	లఁబ్ర
121	12	టప్ర	టఁబ్ర
121	13	పైత్య	పైఁద్య
121	15	నుక	నుగ
124	25	నుత్పు	నుద్పు
128	15	పరుతు	పఱుతు
150	28	మెహి	మైహి
154	20	నన్నిధి	సన్నిధి
154	23	చు,కా	చుఁ,గా
155	9	నిపూ	నిబూ
159	32	పత్ర	పత్య
160	20	మానిని	మానుని
160	28	వ్రీహలు	వ్రీహులు
161	24	కుత్పు	కుఁద్పు
174	5	షపచార	యపచార
175	14	ముజ్వ	ముజ్జ్వ

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
175	16	ద్యోతి	ద్ద్యోతి
182	4	తముతో	దముతో
199	7	డుయ	డున
199	11	గృతియా	గృతిపుట్టె. ఆ
207	7	కెవ్వవి	కెవ్వసి
209	29	యిద్దఱు	యిద్దఱు
212	30	పుత్రులు	పుత్రులు పుట్టిరి.
216	1	దలునొనంగు	దలనొసంగు
228	20	యనుపుత్ర	పుత్ర
230	22	యూడద	యూడుద
231	32	బడెసె	బడసె
235	4	వారలకు	వారలలో
235	11	మాగధ	మగధ
238	14	దెంద	దెద
239	17	దీ ప్తిత	దీపిత

ఉపోద్ఘాతము.

ఈ విష్ణుపురాణమును జెనిఁగించిన కవి భావనారాయణ. ఆశ్వాసాంత గద్యముల నీతని యింటిపేరు కలిదిండివారని కలదు. కాని కృత్యాదిపద్యములలో స్వవిషయమును జెప్పుకొన్న.—

"సీ సమధికస్ఫూర్తి కృష్ణాగాతమీమధ్య, దేశంబునకు భవ్యతిలకమగుచుఁ,
బొగడొందు కలిదిండిపురమున కధిపతి, సుగుణుఁడాపస్తంబ సూత్రుఁడధికుఁ
డసమశాలంకాయనసగోత్రుఁడడవిరా, చయమంత్రి వెలయుఁనయ్య నఘమతికిఁ
దనయుండు మంత్రిరాజనఘుఁడాతఁడుగాంచె, విమలచారిత్రుని వేంకటాద్రి ;
గీ॥ నమ్మహాత్మునకును సూరమాంబికకును, నందనుఁడఁ బూరుషోత్తమనాథపాద ।
వందనానంద మహిమ జీవాతుజీవ, నాధ్యుఁడను భావనారాయణాభిదుఁడను ॥"

ఈ పద్యమునుబట్టి యింటిపేరు 'అడవి' వారనుటయుఁ గలిదిండియనునది యీతని నివాసగ్రామము పేరేకాని యింటిపేరు కాదనుటయు స్పష్టము. కాని యితని ముత్తాత రాచయమంత్రి కలిదిండికధిపతియైయుండుటను బిమ్మట మూఁడు తరములు కడచునప్పటికి (భావనారాయణుని నాఁటికి) మొదటియింటిపేరు పోయి చిరకాలనివాసమువలన గ్రామనామమే గృహనామముగా సిద్ధించె నేమో ? అట్లు జరుగుటయుఁ బెక్కుచోట్లఁగలదు.

" తరముల్ నాల్గయి డెందునెందునగుఁ, దత్తత్ గ్రామనామంబులన్
బరగున్ వంశములెల్లఁబూర్వపునిజ ప్రఖ్యాతిమాయంగ "

అను పింగళి సూరనార్యోక్తి యిప్పట్లఁగూడ సార్థకమైనదేమో ? అట్లుగాక గద్యలో 'కలిదిండి' అనిపడుట వ్రాయసకాండ్ర ప్రమాదమైనఁ గావచ్చును. 'కలిదిండి' ప్రస్తుతము 'బందరు' పట్టణమునకు సుమారియవదిమైళ్ల దూరమునఁ గలదు. ఆయూర నిప్పటికిని గోటయను పేర వ్యవహరింపఁబడు నొకప్రదేశము కలదు. అచ్చటఁ బూర్వమొకదుర్గముండెనఁట. ఉండెనను టకుఁ దార్కాణముగా నాప్రదేశమున నిప్పటికిని గోడలయు, బురుజులయు జాడలుగలవు. రాచయ మంత్రియాదుర్గాధిపతియో, లేక, కేవలము గ్రామ కరణకుఁడో యయియుండును.

కాలము:—ఈ కవికాలమును నిర్ణయించుటకు గ్రంథస్థ నిదర్శనము లేమియుఁ గానరావు. కాని యితరగ్రంథములో నొకదానింబట్టి కొంత యాధారము

చిక్కినది. దీనిని బట్టియైనను సిద్ధాంతముచేయ సాహసింపక బలవత్తరమైన యూహారము లంభించువఱకు నిదియేయుపాదేయముకావచ్చునని కైకొంటిమి.

సుదక్షిణా పరిణయకర్తయైన తెనాలి అన్నయ్యకును, నీ భావ నారాయణకును గురుస్థానమొకటియే.

క॥ కందాళ భావనార్యుల, నందను శ్రీరంగగురుని నతబుధరక్షా।
మందారంబు నుతింతును, మందారమరందబిందు మధురారభటిన్ ॥

(సుదక్షిణా పరిణయము)

కందాళభావనార్యుని కుమారుఁడైన శ్రీరంగాచార్యులే మనయడవిభావనారాయణకవికిని గురువని యూహించుట కాధారము. రెంటను దండ్రిపేరుకూడ సరిపోవుటయే.

ఈ సుదక్షిణాపరిణయకృతీశ్వరుఁడు కోనేటిరామరాజుమంత్రియైన పులిజాలసోమనామాత్యుఁడు. ఈ కోనేటి రామరాజు, సదాశివరాయలకుఁ బ్రతినిధిగా విజయనగర సామ్రాజ్యము పాలించి 1565 లోఁ దల్లికోట యుద్ధమున గతించిన అళియరామరాజునకుఁ బెదతండ్రికొడుకు మనుమఁడు. అళియరామరాజు చిరకాలజీవి. అతనికి మరణకాలమునాఁటికే యెదిగిన మనమలు కలరు. కాన నాతని పెదతండ్రికొడుకునకును నాతల్లికోటయుద్ధము నాఁటికే మనుమఁడుండియుండవచ్చును. ఆ మనుమఁడు (కోనేటి రామరాజు)రాజ్యాధిపత్యము వహించుటకుఁ గొంత యెక్కువకాలమే పట్టినదనుకొన్నను, నట్టిది క్రీ॥ శ॥ 1600, సంవత్సర ప్రాంతముల జరిగియుండవచ్చును. కనుక సుదక్షిణా పరిణయకృతీశ్వరుని ప్రభువు క్రీ॥ శ॥ 1600 సంవత్సర ప్రాంతముల వాఁడు. కాఁగా సుదక్షిణాపరిణయకర్తయు నాకాలమువాఁడే యగును. మనభావనారాయణయు నాతనికి సమకాలికుఁడగుటచే నప్పటి వాఁడేయైయుండును. అనఁగా క్రీ॥ శ॥ 16 శతాబ్దితుది భాగమువాఁడని మాత్రమే చెప్పవచ్చును.

భావనారాయణ శ్రీ పురుషోత్తమస్వామిభక్తుఁడు. సుభద్రాదేవతోపాసకుఁడు. కావుననే "సుభద్రా కరుణాకటాక్ష వీక్షాలబ్ధకవిత్వతత్వ పవిత్రుండ" నని చెప్పికొనెను. (ఆ 1 ప 10) కందాళ శ్రీరంగాచార్యులీతని గురువు. గురవనఁగాఁ గులగురువేగాక, విద్యాగురువని కూడ నూహించుట కాధారముగా "కందాళ శ్రీరంగ గురుని మద్గురుని భజంతు నభీష్టార్థరూఢికొఱకు"

(ఆ 1 ప 6)

అని గురుశబ్దము రెండుమార్లు ప్రయుక్తమైనది. గురుదేవతాభక్తి కలవాఁడగు నీకవి విద్యాగురు నొకని వేఱుగాఁ బేర్కొనకపోవుటయు నీ యూహకుఁ బ్రోద్బలముగానున్నది.

ఈపురాణమునకు ముందీకవి పురుషో త్తమఖండమను నొక ప్రబంధము వ్రా సెనఁట.

"గీ॥ ఘనత శ్రీపురుషో త్తమ ఖండమాంధ్ర,
నవ్యపబంధములఁ బ్రబంధంబుచేసి।
యెన్నఁగలదై వమైయున్న వెన్నముద్ద,
ముద్దుకృష్ణున కంకితంబుగనొనర్చి ॥

(ఆ 1 ప 11)

ఈ పురాణమును మూలముతోడను, వెన్నెలగంటి సూరన విష్ణుపురాణముతోడను బోల్చి చూచితిమి. తఱచిచూడఁగాఁ దెనుఁగుపురాణములలో నింతయథా మాతృకమైన రచనయేకన్పట్టదు. వెన్నెలకంటి సూరన విష్ణుపురాణము భార తాదులవలె మూలమునకు యథోచితానుసరణమేగాని దీనివలె యథామాతృ కముకాదు. తనకుఁ బూర్వము సుప్రసిద్ధమైన యొకవిష్ణుపురాణము తెనుఁ గుననుండగాఁ దానును నాగ్రంథమే రచింపఁబూనుటలో నీకవి సంకల్పము స్పర్థాహంకార ప్రేరితముగాక మూలవిధేయతను సంపాదించు కొర్కెవలనఁ గలిగి యుండును. నేఁడు బ్ర॥ శ్రీ. వే. కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారి భారత రచనా సంకల్పమువంటిదే యీ భావనారాయణకవి సంకల్పమై యున్నది. ఇదీతఁడు కృతార్థుఁడయ్యెననియే చెప్పవచ్చును. ఎడనెడఁగొలఁది మూలాతిక్రమణములున్నను నవియంతగాఁ బాటింపఁదగినట్లుగా నగపడవు. అయినను నెచ్చో స్వతంత్రరచనలున్నవో, వానినన్నిటినేరి యీ క్రిందఁ బొందుపఱచెదము.

(1) యజ్ఞవరాహో విర్భావఘట్టమున మూలములోలేనితన్మూర్తి విశేషవర్ణనమిం దుఁగలదు. మూలమున.—

"సామస్వరధ్వనిః శ్రీమాన్, జగర్జపరిఘుర్ఘురః"

అని యున్నయేకవాక్యమును బురస్కరించుకొని యీకవి,

"సీ॥ తనువువిడర్వ సం స్తబ్ధతనూరు హో, ద్ధతి నజాండంబురంధ్రములు వ్రోవ,
వాలధిత్రిప్ప దుర్వారవాతాహతి, నబ్దముల్ వలయాద్రియవలికేగ।
ఘుర్ఘురధ్వనిచేయఁ గోటిసంఖ్యాక, నిర్ఘాతారభటిశంక గడలుకొనఁగ,
అడుగువెట్టిన బలోద్గ్రఖురాది ఘట్టన నగేంద్రములైనదునిసిపోవ ॥
గీ॥హరియెయజ్ఞత్రయీమయంబైనఘోణిరూపధేయంబుదాల్చియారూఢమహిమ।
దనుజనస్థానవాసులై మునులువెగడ, సంభృతోల్లాసభాసియై జలధిఁజొచ్చె ॥

(ఆ 1 ప 98)

అనుపద్యము బెంచివ్రా సెను.

2. నిశ్శ్రీకులైన దేవతలు, బ్రహ్మనుపురస్కరించుకొని పాల్కడలిచేరి విష్ణుని స్తోత్రముచేయఁగా భగవంతుఁడు వారికి దర్శనమిచ్చు సందర్భమున మూలములో.—

"తందృష్ట్వాతే తదాదేవాఃశంఖచక్రగదాధరమ్।
అపూర్వరూప సంస్థానం, తేజసాంరాశి మూర్జితమ్॥

అనునొకశ్లోకము కలదు.— ఈ శ్లోకార్థమును నీ కవియెంతగాఁ బెంచెనో చూడుఁడు.—

"సీ॥ ఎదబొదల్ సిరిమేనినొదుగు నుంజాయల మక్కడించిన పైడిమణుఁగువాని
తళుకుదంతముల నిద్దపురుచిచ్చటలని, న్నడియైన కలికిలే నగవువాని।
మేలిడాల్చల్లు కెంగేలిచిందపు తేట, నీలైనచుట్టు వాల్మెఱుగువాని
తెలికన్నుగొనల చూపులఁ జాలకళ లెక్క, నక్రకుండల సమున్నతులవాని॥

గీ॥ చతురకలశాంబునిధి సుధాసౌధవీథి, జిలుగుతరగల ముత్యాలచేర్లసిరుల।
నలరుఫణిరాజు తూగుటుయ్యాలఁదూగువాని,శ్రీజానిఁగనిరి వాగ్వరుఁడునురలు॥

(ఆ 1-స 208.)

వెన్నెలగంటి సూరనగ్రంథములో నిట్టిదే యొక వర్ణనకలదు. ఇది వాని యను కరణమని తోఁచెడిని.

సీ॥ శతకోటి భాస్కర సందీప్తతేజునిఁ, బ్రావృట్పయోధర భవ్యగాత్రు
శంఖసుదర్శన శార్ఙ్గగదా హస్తుఁ, బీతకాశేయశోభిత కటీరు।
లాలిత శ్రీవత్సలాంఛన లాంఛితుఁ గాస్తుభగై వేయక ప్రభావు
ఇందిరామందిరా యతపీనవక్షునిఁ, దారుణ్యకోటి కందర్పమూర్తి॥

గీ॥ పుండరీకాక్షు జగదేక పూతచరితు, సతతకరుణాకటాక్షు వీక్షణసమస్త।
యోగినిర్మల హృదయపయోజనిలయు,విష్ణుబొడగాంచి సంతోషవివశులగుచు॥

(వె. సూ. విష్ణుపురాణ, ఆ 1 ప 166.)

3. పాల్కడలిని లక్ష్మి యావిర్భవించు ఘట్టమున మూలములో లేనివర్ణన మిందు చాలఁగలదు. (ఆ 1 ప 224-230) ఇట్టి వర్ణన వెన్నెలగంటి సూరన గ్రంథములోనులేదు.

4. ధ్రువచరిత్ర.

ఇందీకథయంతయు యథామాతృకమే గాని తపము చేయఁబోవుధ్రువుఁడు తల్లితో.—

చ॥ అమితపరాభవానల శిఖావృతిగందిన నింకను త్తమో
త్తమపద లాభమొందెద వృథావచనంబులు వల్క- నీసప।

త్నిమదికి విస్మయంబొదవఁ దెల్లముతండ్రియుఁ బొందనోపఁడు
త్తముఁడన నెంతయంచువిబుధ ప్రవరుల్వినుతించునట్లుగన్ ॥

అనియాడినమాట మూలములో లేదు. ఈయతిక్రమణమువల్లనేమేని గుణము లభించినదాయన్న, ధ్రువునకహంకారము కూర్చినదేకాని గుణముకూర్పలేదు. ఈకథకు మూలమున లేని వన్నె తెచ్చినవాఁడు వెన్నెలగంటి సూరన. రస సంపాద నార్థమాతఁడీ కథను గొంత విపులముగఁ బెంచి వ్రాసి సంకల్ప సిద్ధుఁడయ్యెను. సర్వథా యీ ఘట్టమున సూరనయే మేలుచేయి యనవచ్చును ఉదాహరణార్థ మొక సందర్భము చూపెదము. సవతి తల్లిచే వ్రేటువడి బిక్కు మొగముతో ధ్రువుఁడు తల్లిచెంతకుఁ బోవుటను.—

క॥ ధ్రువుఁడపుడవిరళకోపో, ద్భవుఁడై యచ్చోటువాసి తనునొందుపరా ।
భవము తనతల్లికెటఁగిం, చ వడిందద్దేహమునకుఁ జయ్యనఁబోయెన్ ॥

క॥ పరిభవ పీడితునీషత్, స్ఫురితాధరుఁ దనయునపుడు చూచి జననియా ।
దరమునసంకష్టలినిడి, శిరమాఘ్రాణించియనియెఁ జిత్తముచెదరన్ ॥

అని భావ నారాయణ చిత్రించెను. దీనినే సూరన.—

చ॥ కనుగవనశ్రుపూరములు గ్రమ్మగ వీడిన కాకపక్షముల్
వెనుకకువీల దైన్యరసవేదన నిల్వఁగలేక యేడ్చుచున్ ।
జనని నికేతనంబునకుఁ జయ్యనఁబోయి ధ్రువుండు దీనుఁడై
తనపెదతల్లి సేతయును దండ్రియుపేక్షయుఁ జెప్పెఁజెప్పినన్ ॥

గీ॥ కొడుకుకన్నుల బాష్పముల్ తుడిచి తల్లి, శిరమునూరార్చి కాగిటఁ జేరియేడు।
పుడిపితనకునుగన్ను నీరొలుకుచుండ, నతనితోగద్గద స్వరయగుచుననియె ॥

అని సరళ తాసుందరములును, హృదయంగమములు నైన పద్యములలో వర్ణించెను.

4. కండుమునిచరిత్ర.

ఈమునితపము సేయదొరకొనఁగాఁ చత్క్షోభ కొఱకు సురేంద్రునిచేఁ బ్రమ్లో చయను నప్సరస ప్రయుక్తయై యామునిని గలఁచెనఁట.

" సతేపే సుమహత్తపః,
తత్క్షోభాయసురేంద్రేణ ప్రమ్లోచాఖ్యావరాప్సరాః ।
ప్రయుక్తాక్షోభయా మాస తమృషింసాశుచిస్మితా ॥" మూలము.

ఈఘట్టము వర్ణనానుకూల విషయముగాన నీకవి యామునిచేయుతపము వేఁడిమి దుర్వారమై లోకముల బెగ్గిడిలఁ జేసెననియు, నంత దేవేంద్రప్రేరితయై వచ్చి ప్రమ్లోచ యామునిమ్రోల శృంగారచేష్టా విలాసములు నెఱపె

ననియు, నంత నాతని తపము కలతవడి చెడెననియు, నేమేమో పెంచి కొన్ని రసవంతములైన పద్యములు పొందుపఱచినాఁడు, (1 ఆ ప 406—412) ఇది మూలాతి క్రమణమే యైనను రససంపాదన హేతువే యైనది. మఱియుఁ గండుమని మరల నెఱుక గలవాఁడై యప్పరస నుజ్జగించి కాలక్రమమున శ్రీ పురుషో త్తమ క్షేత్రముచేరి స్వామిని సందర్శించు సందర్భమున నిందు గల పద్యములకు మూలమున నాధారములేదు. (ఆ 1—450—477 ప.) కవి యిచ్చట నింత విపుల వర్ణనముచేయుట కేవల మిష్టదేవతా పక్షపాత గరిమచేతనే యనవచ్చును.

5. ప్రహ్లాదచరిత్ర.

భాగవత ప్రసిద్ధమైన నృసింహా విర్భావము విష్ణు పురాణమున లేనేలేదు. హిరణ్యకశిపుఁ డనుతప్తుఁడై కుమారునిఁ బ్రేమ పూర్వకముగాఁ గైకొని శేషించిన జీవితకాలము సుఖముగా గడపినట్లొక శ్లోకమున నున్నది. అట్లయ్యును దరువాతి శ్లోకమునఁ బ్రహ్లాద రాజ్యాభిషేకమునకుఁ గారణముగాఁ దండ్రి నృసింహునిచే నంత మొందింపఁ బడఁగాఁ బ్రహ్లాదుఁడు రాజయ్యె నని కలదు. ఇది సందర్భ రహితముగానున్నది.

" ఇత్యుక్త్వాఽంతర్దధే విష్ణుః, తత్రమైత్రేయపశ్యతః ।
సచాపి పునరాగమ్య వవందే చరణౌ పితుః ॥
తంపితా మూర్ధ్న్యవఘ్రాయ, పరిష్వజ్యచ పీడితమ్ ।
జీవసీత్యాహ, వత్సేతి బాష్పార్ద్రి నయనోద్విజ ॥
ప్రీతిమాంశ్చా భవత్తస్మిన్, అనుతాపీ మహానురః ।
గురుపిత్రోశ్చకారైవ, శుశ్రూషాం సోపిధర్మవిత్ ॥
పితర్యు పరతంనీతే, నరసింహ స్వరూపిణా ।
విష్ణునా సోఽపి దైత్యానాం, మైత్రేయా భూత్పతి స్తతః ॥"

మూలమున నిట్లుండఁగా నీ తెనుఁగు సేతలో నృసింహరూపము మాటయే వదలి జనకుఁడు దివికేగఁ బ్రహ్లాదుఁడు రాజయ్యెనని కలదు.

"సీ॥ జనకుండు దివికిఁబోయిన దైత్యపతియయ్యెఁ బ్రహ్లాదుఁడంత."

(ఆ 1—ప 657).

వెన్నెలగంటి. సూరన్న గ్రంథములో నింకను భిన్నముగానున్నది.

(ఆ 2—ప 329 etc)

6. జడభరతోపాఖ్యానము,

ఈ గాథ యిందు మూలమును సూరనరచననుగూడ ధిక్కరించుచున్నది. భాగవతముతోఁగూడఁ బోల్చిచూడ భావనారాయణ రచనయే సర్వాతిశాయియై

కనుపట్టినది. ఒక తారాకాణము, భరతాశ్రమమున లేడి పిల్ల సంచారము వర్ణించుపట్టు.

మూలము. "చచారాశ్ర మపర్యంతే తృణాని గహనేషుసః।
దూరంగత్వా చశార్దూల త్రాసాదభ్యాయయౌపునః ॥
ప్రాతర్గత్వాతి దూరంచ సాయమాయా త్త దాశ్రమమ్।
పునశ్చభరతస్యా భూత్ ఆశ్రమస్యోట జాజిరే ॥

సూరన.

సీ॥ పూరి మేయగదవ్వపోయి బెబ్బులిపిండు, దిగులునఁగ్రమ్మఱఁ దిరిగివచ్చు
సారెసారెకుఁదదాశ్రమ సమీపమ్మున, వేడ్కతోగంతులు వేయుచుండు।
మలయుచువచ్చికోమల యుగ్మశృంగంబు, చేతనెమ్మేని కండూతిఁదీర్చు
యోగాసనంబునబాగు మీరగనుండ, మవ్వంపుతొడలపైఁ బవ్వళించు ॥

గీ॥ పర్ణశాలచుట్టు పరువులువెట్టుచు, లేతయైనపూరి మేతమేయు।
ననుదినంబునిట్టు లామృగశాబంబు, ముద్దుచూపుచుండు మునివరునకు ॥

భాగవతము.

చ॥ గురువులువాఁటి, బిట్టుఱికికొమ్మల జిమ్ముచునంతకంతడ
గ్గఱచునుగాలుద్రవ్వుచు నఖంబులగీఱుచు గాసిసేయుచు।
నొగ్గిగుచుధారుణీ శ్వరునియూరువులన్నయు నించియంతలో
నఱకడయెక్కుచున్ బొదవియాడుచు నాహరిణంబులీలతోన్ ॥

(పంచమస్కం॥ 106-ప॥)

భావనారాయణ

సీ॥ నటనగా నటజాంగణమున గంతులువేయు, మురియుచు నవకుశముష్టిమేయు
కండూతివ్రోఖురాగ్రములనంగముగోకు, పెఱమృగంబులఁజూచిబెదఱిపఱచు।
తరుణరసాలపోతముల ప్రక్కలురాయు, పలుమారుకుంజ గర్భములుదూఱు
దూరంబుగానటవీరాజిఁబడిపోవు, వేవేగమగుడి యావిర్భవించు ॥

గీ॥ కెలనఁదననీడఁగన్గొని క్రేళ్లుదాటు, నేలమూర్కొని పలుమారునింగిచూచు।
నలసిశయనించిరోమంథమాచరించు, తరుణమృగశాబమారాచతపసియెదుట ॥

పైనుదాహరించిన పద్యములలోనీపద్యము లలితలలితమై,స్వభావోక్తి గుంభితమై యెంతయో మనోహరముగా నున్నదనుటకు సంశయములేదు.

7. రామచరితము.

రామునిపుట్టుక, రామునిమహిమ, దక్షిణాపథము, ఋషిజనస్తోత్రము మొదలగు విషయములు మూలమున లేనివియిందు కల్పించి వ్రాయఁబడినవి.

(ఆ 4-ప 165 - 193)

ఈయాశ్వాసము నందే పరశురామవర్ణనగల 276 పద్యమునకు మూలాధారము లేదు, గ్రంథమంతయు మూలముతోఁ బోల్చిచూడఁగా స్వకల్పితములనిచెప్పం దగిన ప్రకరణము లివిమాత్రమే. గ్రంథబాహుళ్యమును బట్టియీస్వల్పము పేక్షించితిమేని, రచనమొత్తముమీఁద యథామాత్రిక మనుట సత్యేతరము కాఁజాలదు. ప్రాసంగికముగా సూరనవిష్ణు పురాణమునుగూడఁ దడవి ప్రకరణవశమునఁ జెప్పఁ దగిన తారతమ్యములఁ దెల్పితిమి. కాని యింకొక్కవిషయము. సంస్కృతపురాణ మాఱుఁశంలుగలది. సూరనదాని నంతయు నెనిమిదియాశ్వాసములుగాఁ దెనిఁగించెను. ఈ గ్రంథమున నాల్గంశలు మాత్రమే గలవు. తక్కు రెండును నీకవితెనిఁగింపనే లేదో, యట్లుగాక గ్రంథమేనష్టమైనదో, యుభయపక్షముల నేదియైనను నిదిమాత్ర మసమగ్ర గ్రంథమే యైనది.

శైలి:

సాధారణముగాఁ బురాణముల యందలిశైలికిని, ప్రబంధముల శైలికిని స్థూలదృష్టికిఁగూడ గోచరించు వాసియుండును. మొదటిది ప్రసన్న గంభీరమైన శరన్నదీ ప్రవాహమువంటిది. రెండవది దరులొరసి కొనుచు, తరంగితమై పొంగిపొరలు ప్రావృట్ప్ర వాహమువంటిది. తెనుఁగున భాగవతమువంటి యేయొకటి రెండోతక్కు, తక్కినపురాణము లన్నియు నీప్రమాణమునకు విధేయములే. తెనుఁగునఁ బ్రబంధ రచనయుఁ, దత్పఠనమును మిక్కిలిగా సాగిన పిమ్మట బయలుదేరిన పురాణములు కాలధర్మమతిక్ర మింపఁజాలక ప్రబంధ ఛక్కినే నడచినవి. కంకంటి పాపరాజకృతోత్తర రామాయణ మిందుకుఁ దారాక్ష. ఈ భావనారాయణ విష్ణుపురాణమును నిట్టిదియే. వెన్నెలగంటి సూరనగ్రంథము నకును దీనికిని ముఖ్యభేదమిచ్చటనే కలదు. సూరనశైలి సర్వథా పురాణవిలక్షణ శోభితము. ఇది ప్రబంధల లక్షణసంయుతము.

8. శబ్దప్రయోగవిశేషములు.

కొన్ని వ్యాకరణములను ప్రమాణములుగా నైకొని యీగ్రంథమును బరీక్షించి నచోఁ దప్పులని చెప్పఁదగిన ప్రయోగములు కొన్ని పొడగట్టును, కాని

మేమువానికిఁ దప్పులనక ప్రయోగవిశేషము లందుము. ఏమనస్వతంత్రుఁడును, బహుగ్రంథ కర్తయునగు కవినినసమగ్ర లక్షణమునకు విధేయునిఁ జేయుట శాస్త్రవిరుద్ధము అట్టి ప్రయోగ విశేషముల నీక్రిందఁ బొందుపఱచు చున్నాము.—

ఆ	ప		విశేషము.
1	23	—	కాఁర్మొగుల్ పసగెల్వ (కాఁర్మొగుల పసలనియర్థము)
	481	—	కాఁర్మొగుల్ నిగనిగల్ (కాఁర్మొగుల నిగనిగలు)
	538	—	మిక్కిలీ భూవలయంబునన్. (మిక్కిలి యీభూవలయంబునన్)
	64	—	మిక్కిలయ్యున్.
	578	—	గట్టియుండన్ - (కట్టియైయుండన్)
	105	—	ఒనరుదేను (ఒనరుదున్, ఏను)
	111	—	కేశవాచ్యుత (కేశవ ! అచ్యుత !)
	182	—	చేసిటు - (చేసి+ఇటు)
			చుట్టిచ్చి - చుట్టి+ఇచ్చి)
	190	—	ఎక్కుక - ఎక్కుఁగొని.
	208	—	ఎదబొదల్ - ఎదబొదలు.
	206	—	చొరవఁగా - చొరఁగా.
	408	—	సతులవెయ్యింటిఁ గనియె, - వేయిమందిని అనుట.
	568	—	అని దైత్యేంద్రుని సమ్మతించి - సమ్మతింపఁజేసి.
2	71	—	2పా॥ సంపూర్ణస్ఫూర్తి-ర్ణ-లఘువు చేయబడినది.
	78	—	క్రొవ్వునఁ గోడలిఁగూఁతురుఁ గలిసిన.
	235	—	తనయుకు - (తనయునకు)
3	74	—	పథ్యుకు - పథ్యునకు.
4	184	—	తీసుక - తీసికొని.

ప్రాచ్యలిఖిత పుస్తకభాండా గారమున నీగ్రంథము ప్రతియొక్కటి యేకలదు. అందెక్కుడు తప్పులు గాని గ్రంథ పాతములుగాని లేవు. ఇదిగాక డాక్టర్. బుఱ్ఱా శేషగిరిరావు పంతులుగారు యమ్, ఏ. పిహెచ్, డి. (ఆంధ్రభారతీ తీర్థాధ్యక్షులు (విజయనగరము) వారియొద్దఁగల వేఱొక ప్రతి యాదరమున) నొసంగిరి. మాయొద్దనున్న ప్రతిలో సందిగ్ధములైయున్న కొన్ని పాఠముల దానినిబట్టి చక్కఁజేసితిమి. ఈ రెంటనుతీరని సందేహములను మూలమునుబట్టి

సంస్కరించితిమి. ఈ రెండు ప్రతులలోనుగూడ నర్థవైశద్యము కొఱకని గాఁబోలును తఱచుగా విసంధిపాటింపఁబడినది. ఇది వ్రాయసగాని యజ్ఞత వలనఁ గలిగినదిగాఁ దోపకుండుటచేఁ బెక్కుస్థలముల యథామాతృకముగా దానినట్లే యుంచినారము గాని సంస్కరింప సాహసింపలేదు.

కోరాడ - రామకృష్ణయ్య ఎమ్. ఏ.
రీడరు.
పింగళి - లక్ష్మీకాంతం, బి ఏ.
ఫెల్లో.

ఆంధ్రశాఖ.
ప్రాచ్యపరిశోధనాలయము.
లిమిడీ గార్డన్సు
మద్రాసు. 15-9-1929.

1930-వ సంవత్సరము జులైమాసారంభమున నీప్రాచ్యపరిశోధనాలయ విషయమున జరిగిన మార్పులనుబట్టి, యాంధ్రశాఖలో నంతకుఁబూర్వము ఫెల్లోగానుండిన పింగళి - లక్ష్మీకాంతం. బి. యే. గారికి ప్రతిగా వచ్చుల చినసీతా రామస్వామి శాస్త్రులుగారు వచ్చియుండుటచే, నీగ్రంథమున 3-వ యాశ్వాసము 150-వ పద్యము మొదలు కొన్నిపుట్టిపులు వీరిసాహాయ్యమున సరిచూడఁబడినవి.

కోరాడ - రామకృష్ణయ్య.

శ్రీరస్తు.

విష్ణుపురాణము.

భావనారాయణకృతము.



ప్రథమాంశము.

నీలాచల శృంగభాగమున, సంశ్లిష్యత్సుభద్రాలతా
వ్యానద్ధత్వమెలర్ప, నాశ్రితమనోవాంఛావిధానావధా।
నానూనంబగు పూరుషోత్తమ సుపర్వానోకహాస్వామి, మా
కానందప్రదకామితార్థ ఫలవర్గాహాప్తిగావించుతన్ ॥ 1

సీ॥ తనుభజించఁగనేర్చు జనులకోర్కెలఁదీర్చు, సిరిఁగూర్చు కేలికెంజిగురులలర।
అధికమాధురిఁదెచ్చు నమృతపూరముమెచ్చు,పసహెచ్చు కెమ్మోవిపండువెలయ।
సౌమనస్యమునించు, చక్కఁపనముమించు, తులకించు గుబ్బగుత్తులువెలుంగఁ।
జెవులసేదలుదేరు సింగారములుమీరు, నినుపారుఁబల్కఁ తేనియలుచిలుక ॥

గీ॥ నీలగిరివాస నృహరి వక్షోలవాల, దేశమునవృద్ధిఁబొంది యర్థితములొసఁగు।
ఘనతరశ్రీసుభద్రాఖ్యకల్పలతిక, లీల నేఁగోరు ఫలము ఫలించుఁగాత ॥ 2

మ॥ కలధౌతాచల చాకచక్య హసదంగచ్ఛాయతో, గండమం
డల నృత్యన్మణికుండల ప్రతిభతో నవ్యాసితోద్యన్ని చో
లలసద్దీధితితో, మనోజ్ఞవనమాలాలంకృతోరస్థలీ
విలుఠద్ధారలతాభతో వెలయుసద్వేద్యుం, బలుం, గొల్చెదన్ ॥ 3

చ॥ మెలఁగునినాగ్నులుట్టిపడు మిణ్గురు లుద్ధతయుద్ధబద్ధదో
హలబలవన్ని శాటు లెదురై పడు సాంద్రపతంగకోటిగా
కొలఁదిడరాని తేజములకుప్ప, కకుప్పతిపాలకంబు, శ్రీ
నిలయుమహానుదర్శనము, నిచ్చలు, నఁ గరుణించుఁగావుతన్ ॥ 4

సీ॥ ప్రకటప్రభావ మార్కండేయశంకర ప్రముఖాష్టకము, క్షేత్రపాలనికర।
మావవణత్రయాధ్యక్షత్వమునమించు దీపించువిమలాదిదేవతలును।

దలఁచినమా త్రఁబాతక జాలములఁద్రుంచు పటువైభవము తీర్థపంచకంబు ।
త్రిభువనశాసనోద్దీపితుండుగ్రసేన సమాహ్వయుండు సేనావిభుండు ॥

గీ॥ కమలనేత్రుని దేహమట్టియవటంబు, సిరులు శ్రీపురుషో త్తమ క్షేత్రమునకు ।
నఖిలధనమునుగవీరయస్మదీయ,కృతికిశుభ మొసగుదురుగాకయతులమహిమ॥

సీ॥ తనకు మ్రొక్కిన మ్రొక్కు, జనురనోకహ వినిర్దళన ప్రచండపరశ్వధంబు ।
తనసేవ పాతకోదకగభీరత్వ దుస్తరసంసరణవార్ధితరణతరణి ।
తనశ్రీమదంఘ్రి తీర్థము, ముక్తిసామ్రాజ్య పట్టాభిషేకసంభారజలము ।
తనసంశ్రయణము, సౌధాయిత మహనీయ కైవల్య నిశ్రేణికాశ్రయంబు ॥

గీ॥ గాఁగ వాధూలగోత్ర సాగరశశాంక, భావనాచార్య తనయుఁడై ప్రబలు, నపర ।
హరిని, కందాళశ్రీరంగ గురుని, మద్గురునిభజింతు నభీష్టార్థరూఢికొఱకు ॥ 6

సీ॥ పూర్ణభక్తిభజింతుఁ బొయిగపూదత్త పేయాళువారుల చరణాంబుజములు ।
సేవింతుమదిలోన శ్రీభక్తిసార భట్టాధిప కులశేఖరార్యవరులఁ ।
బ్రణుతింతు మునివాహభక్తాంఘ్రిరేణు ద్విషద్దండధరుల నిశ్చలమనీష ।
వరివస్యగూర్తు మధురకవిశఠగోప భాష్యకర్తలకు సౌభాగ్యరేఖ ।

గీ॥ నాథయామునమని కూరనాథపుండరీక, దృగ్రామ మిశ్రాదిలోకవిశ్రు । [కు॥
తాద్యగురుసంఘములకుసాష్టాంగనతులు,సేయుదు మదీయకృతికి మేల్సేయుకొఱ

సీ॥ తారకబ్రహ్మ మంత్రరహస్య సంవేదిఁ బ్రాచేతసుని మనఃపదవిఁగొలిచి ।
చిదచిదీశ్వర తత్త్వపద వినిర్ణయశాలి శ్రీపరాశరుని నర్థిలిభజించి ।
గీతోపనిష దర్థజాత నిర్ణేతయౌ బాదరాయణు పదాబ్జముల కెఱిగి ।
శ్రీకృష్ణ పాదరాజీవ చంచచ్చంచరీకాత్తశుకుని సంప్రీతిఁబొగడి ॥

గీ॥ ఆంజనేయ కయాధుసు తాంబరీష, నారద విభీషణాది పుణ్యస్వరూప ।
పరమభాగవతాంఘ్రి పంకరుహములకు, సవినయాధిక సద్భక్తి,సాఁగి మ్రొక్కి॥

సీ॥ సమధికసూర్తిఁ గృష్ణా గౌతమీమధ్య దేశంబునకుభవ్య తిలకమగుచుఁ ।
బొగడొందు కలిదిండిపురమున కధిపతి సుగుణుఁడాప స్తంబసూత్రుఁడధికుఁ ।
డసమశాలంకాయనసగోత్రుఁడడవిరాచయమంత్రి వెలయు,నయ్యనఘుమతికిఁ ।
దనయుండు,మంత్రి రాజనఘుఁ డాతఁడుగాంచె విమల చారిత్రుని వేంకటాద్రి ।

గీ॥ నమ్మహాత్మునకును సూరమాంబికకును, నందనుఁడఁ బూరుషో త్తమ నాథపాద ।
వంద నానందమహిమ జీవాతుజీవ, నాథ్యుఁడను భావనారాయణాభిదుడఁను ॥

వ॥ శ్రీసుభద్రా కరుణాకటాక్ష వీక్షాలబ్ధ కవిత్వాతత్త్వ పవిత్రుండనై యుండి
మున్న॥

గీ॥ ఘనత, శ్రీపురుషో త్తమఖండ మాంధ్ర, నవ్య పదబంధములఁ బ్రబంధంబుచేసి।
యెన్నఁగుల దైవమైయున్న వెన్నముద్ద, ముద్దుకృష్ణున కంకితంబుగ నొనర్చి॥ 11

వ॥ మఱియు నొక్కపురాణంబు తెనుంగుచేసి శ్రీజగన్నాథునకు సమర్పింపవలయు
నని తలంచి॥ 12

సీ॥ ఏమునీంద్రునితాత తామరసాసన, చోద్య సంయమ వసిష్ఠుఁడు, వసిష్ఠుఁ।
డేమునీంద్రుని తండ్రి భౌమాంతరిక్ష విస్మయకృన్మహా తపశ్శక్తి శక్తి।
ఏమునీంద్రునిపుత్రుఁ డిద్ధ జగద్రక్ష ణాయతాఖ్యుఁడు బాదరాయ ణాఖ్యుఁ।
డేమునీంద్రునిపౌత్రుఁడామోదిహృత్కంజసుఖిత కార్ష్ణస్వారాంశకుఁడు శుకుఁడు

గీ॥ జగతిఁబొగడొందునతఁడుజాజ్వల్యమాన సవనహుతవహాహుతపరాశరుఁడుభక్త
సస్యసుఖ కృద్ఘనకటాక్షు జనికృపాప, రం పరాశరుఁడగు శ్రీపరాశరుండు॥ 13

వ॥ అట్టి శ్రీపరాశర మునీంద్రుం డానతిచ్చిన పురాణరత్నంబైన శ్రీవిష్ణు పురా
ణం బశేష పురాణంబులకు రాద్ధాంతంబని విబుధ ప్రకరంబులవలనవిని,
తెనుంగుసేయ సమకట్టి, యవిఘ్న పరిసమాప్తికి శ్రీసుభద్రా వల్లభుండైన
శ్రీజగన్నాథుండ కలండని కృతనిశ్చయుండనై, కడంగి॥ 14

క॥ సరసపదబంధబంధుర తరకథిత ప్రసవమాల్యతతి శ్రీహరికిన్ ।
గరిమ, సమర్పించుచు నిహ, పరసుఖములు గన్న సుకవిపతుల నుతింతున్ ॥15

మ॥ దినమున్ శ్రీపురుషో త్తమాధిపతికిం దేదీప్యమాన ప్రసూ
న నవైద్యద్వనమాలికా ఫలవిమానంబుల్ సమగ్రంబులై ।
తనరన్, దోటలు క్షేత్రరాజమునఁ జెంతన్నిల్పి, యప్పద్మలో,
చనుఁడే తానగు రామకృష్ణభటు గోసాయిం బ్రశంసించెదన్ ॥ 16

క॥ కృతి, శ్రీవిష్ణుపురాణము, కృతికినధీశ్వరుఁడు నీలగిరిపతి, కవితా
మతిధాత్రి శ్రీసుభద్రాసతి, యహహా! మదీయభవము సఫలముగాదే॥ 17

సీ॥ కాళ్లవేళ్లఁ బెనంగి పళ్లాలదరిఁబాలుమాలుచుఁ గూయుమార్జాల కవులు।
శ్రవణదుస్సహచుష్టశబ్ద సంగతిఁ బోగుగట్టి వాపోవు సృగాల కవులు।
పలుమారు చులుకగాఁ బలికి తోలినఁ బోక కావుకోవను కృష్ణకాక కవులు।
చప్పుడువిని గుండె జంకి గొందులు దూరఁ జలపట్టి పట్టు పిశాచ కవులు।

గీ॥ సాటివత్తురె, యింతైనఁ జక్రహస్త, శస్త గుణవర్ణ నాపూర్ణ సరసకవితఁ,
బ్రవితతోభయలోక వైభవము, శబ్దరమ్యసత్కవివరశిరోరత్నములకు ॥ 18

చ॥ సరసతయుఁ మృదుత్వమును జక్కదనంబు, నలంక్రియాపరి
స్ఫురణము గల్గి, శ్రీవిభుని బొందినచోఁ గృతి, సాధ్వియందు రా।

సరసతయుఁ మృదుత్వమును, ఝక్కదనంబు, నలంక్రియాపరి
స్ఫురణము గల్గియుం బరులఁ బొందిన దుష్కృతియందు రెందునక్ ॥ 19

ఉ॥ లాలితకావ్యసీమ నొకలక్షణ మొప్పక యున్న సత్కవుల్
మేలు గ్రహింపఁ గోరుదురు మించినసత్కృపఁ, గాకవుల్ గడున్,
బ్రేలుదురింతెగాక, సవరింపఁగ నేర్తురె, యంచకైవడిన్
బాలునునీరు నేర్పుఅచు పాకము కాకముపొంద నేర్చునే ॥ 20

వ॥ అని యిష్టదేవతా నమస్కారంబును, శిష్టజనపురస్కారంబును దుష్టకవి తిర
స్కారంబునుం జేసి యేతత్ప్రబంధ భూషణంబునకు నాయకరత్నంబై న శ్రీజగ
న్నాథు దివ్యావతారం బభివర్ణించెద॥ 21

చ॥ జగములుచేసి వేసరి, ప్రజాపతి, సర్వజగంబు లెల్ల ము
క్తిగనిన, నింక నీయిడుమ తీరి సుఖించెదనంచు నెంచి, స
త్త్వగుణగరిష్ఠుఁడై హృదయవారిజసీమ నికామభక్తి ని
ష్ఠ గదుర శ్రీశపాదవిలసత్కమలద్వయినిల్పి కొల్చినన్ ॥ 22

సీ॥ కమలారినేలు చక్కని నెమ్మొగమునకు మొలక వెన్నెలతేట కలికి నవ్వు।
కార్మొ గుల్పస గెల్వఁగల తనుచ్ఛాయకుఁ బసిమి మించిన మించు, పసిడి శాలు।
మానసీయోరువక్షోనభోవీధికి హరిణనూరుచి, రమాతరుణికాంతి।
మండితప్రభనేత్రపుండరీకములకు మాకరందఝరం బమందకరుణ।

గీ॥ సొగసుపుట్టించఁ ద్రొక్కనిచోట్లు ద్రొక్కు, తేజుగలవాగెఱెక్కనేవాజిరాజు।
నెక్కి గ్రక్కున నిందిరాధీశ్వరుండు, తామరసగర్భ నెదుటఁ బ్రత్యక్షమయ్యె ॥

వ॥ అప్పుడు॥ 24

గీ॥ అజుఁడుమ్రొక్కి, యిష్టమర్థించుటయు, శ్రుతిస్మృతిపురాణతతులు చతురవంది
సముదయములభంగి, నమితభక్తినుతించు, మహితపూరుషోత్తమంబుదెలిపి ॥

క॥ కమలభవ! నీవుగోరిన, క్రమమున జంతూత్కరములు గాంచు విముక్తి।
ప్రమదం బచటికిఁ జనుమని, కమలాధీశ్వరుఁడు వల్కఁ గ్రక్కున నజుఁడున్ ॥

ఉ॥ పొంగుచు, నగ్రభాగమునఁ బూనికనిల్పిన యూపవాహ్యచ
క్రాంగము నెక్కియేగి, చెలువారఁగఁగన్గొనె, నీలభూమిభృ
త్పుంగవభూషితన్, విబుధపూజితదక్షిణవారిరాశివా
న్తుంగతరంగరావపరిశోభిత, శ్రీపురుషోత్తమస్థలిన్ ॥ 27

ఉ॥ కాంచి, విరించి, మున్ను తనకన్నులకుం బొడగట్టి నట్టియ
భ్యంచితమూర్తి శ్రీవిభుని నచ్చటఁజూచి కృతార్థవృత్తితా

స్రాంచితుఁడై, యనేకనిగమార్థముల న్వినుతించి యుండ, నే
తెంచెఁ బిపాసనోరిగురఁ దీవ్రతతో, నొకకాకి గ్రక్కునన్ ॥ 28

ఉ॥ కారణవారిపూరితసుఖప్రదరోహణనామకుండవి
స్ఫారజలఁబు ద్రావి, సులభస్థితి నంగముదోచి, తత్సర
స్తీర ధరాస్థలిన్ బొరలి, దేహమువీడి, చతుర్భుజత్వ శ్యం
గారశరీరియై సురలుగన్గొన దివ్యపదంబు చేరినన్ ॥ 29

క॥ నీలధరాధరవరశిఖ, రాలయగతనీలమాధవాగ్రస్థలసం,
లాలితరోహణకుండజ, లాలఘుమహిమలు జగములన్నియు నిండెన్ ॥ 30

గీ॥ అపుడుదండధరుండు, నిజాధికార సంశయము మానసమ్మున సందడింప ।
ఒల్లఁబోయినమోము,నిట్టూర్పువడల బడల, నొడలెల్ల సంతాపభరితముగను ॥

సీ॥ నీలాద్రికరిగి యిందిరఁగూడియున్న శ్రీ నీలమాధవుగాంచి నిభృతభక్తి ।
వినుతించి, ప్రార్థింప, విశ్వంభరాధరుం డతని వంచించి తానప్పటికిని ।
నొనరనంతర్ధానమొంది క్రమ్మఱి మాళ వేంద్రుఁడింద్రద్యుమ్నుఁడిద్ధమహిమ ।
నశ్వమేధసహస్రమాహరింపఁ దదంతమున నవభృథవేళవనధిలోన ॥

గీ॥ మంజుమాంజిష్ఠకాంతిసంపదలఁబొదలు, కల్పభూజాతమై, తరంగములఁదేలి ।
వచ్చినధరాధిపుఁడు తెచ్చి వర్ణనీయ, తరమహావేదిపైనిడఁ, దక్షిణంబ ॥ 32

క॥ నగుమొగము, వాలుకన్నులు, మృగనాభిసదృక్షమైన మేచాయ, మణీ ।
ధగధగితదివ్యభూషలు, తగటువలువవెలయఁ జక్రధరుఁడై నిలిచెన్ ॥ 33

గీ॥ స్ఫురితకుండలనీలనిచోళధవళ, దేహవనమాలికోజ్జ్వలదీప్తితతులు ।
వరల, సర్వంసహాధురావహనదీప్త సప్తఫణుఁడు, బలుం డహిస్వామియయ్యె॥

సీ॥ ధవళాబ్జరుచినేలు, తనకటాక్షకటాంచలము లెక్కుడుసిరుల్ సంఘటింప ।
కుంకుమద్యుతులనెగ్గులువట్టు తనమేనిచాయ నల్దిక్కులఁజొకళింప ।
అంజనప్రతిభఁ గాదను, తనధమ్మిల్ల కాంతులు కటికచీకటిఘటింప ।
సురధనుఃప్రభకు మించులుచూపు తనమణిభూషణద్యుతులు విస్ఫూర్తిచూప

గీ॥ దనపదాబ్జాతములు గొల్చుమనుజతతికిఁ, గల్పతరుశాఖయగుచు, సంకల్పితార్థ
సముదయములిచ్చుకలశాబ్ధిజాత, శ్రీనుభద్ర,భద్రప్రదాత్రియై ప్రోఢి,నిలిచె ॥

క॥ త్రిభువన శుభదాయి, రవి । ప్రభము దనుజకోటిహరము భాస్వరలోకా ।
నిభమయ, సుదర్శనము, మహారభసము ప్రాదుర్భవించె, రక్షాచణమై ॥ 36

వ॥ ఇట్లు దైత్యసంహారి జతురూపధారియై నిలిచిన, మొలచినహర్షోత్కర్షంబున నింద్రద్యుమ్న మహీమహేంద్రుండు, రత్నప్రభాధురంధరంబగు మహోన్నత ప్రాసాదవివరంబు నిర్మించి ॥ 37

ఉ॥ నారదుఁగూడి బ్రహ్మసదనంబునకుఁ జని, తత్ప్రతిష్ఠకై ।
వారిజసంభవుఁ బిలువ, వచ్చి ప్రతిష్ఠయొనర్చె నప్పుడ ।
వ్వారిజనేత్రు, భక్తజనవత్సలు, సంశ్రితదీనలోకమం ।
దారు జతుర్విధాకృతి నుదారవిహారునిఁ బూరుషోత్తమున్ ॥ 38

వ॥ ఇవ్విధంబున ॥ 39

సీ॥ సకలవేదపురాణశాస్త్రేతిహాసముల్ వందులై యేక్షేత్ర వరముఁబొగడు ।
నాబుజభవకీటకాంతజీవులకునే క్షేత్రంబుమోక్షలక్ష్మీప్రదంబు ।
సకృదుచ్చరణమాత్ర వికలీకృతాఘసంహతికమై, యేక్షేత్రమతిశయిల్లు ।
కమలభవాండసంఘములు, వ్రాయినసైనఁ జెక్కుచెమర్ప దేక్షేత్రరాజ ॥

గీ॥ మట్టి శ్రీపురుషోత్తమాహ్వయవిముక్తి, దాయకక్షేత్రమున నీలధరమునందు ।
శ్రుతివినుతదారుదేహమున్నతిధరించి, శ్రీజగన్నాథుడుండువాంఛితములిడుచు॥

షష్ట్యంతములు.

క॥ ఏతాదృశగుణమణిఖద్యోత, ద్యోతప్రతానతోషితలోక ।
వ్రాతనవపద్మునకు, వి,ఖ్యాతోరసాన్ధమధ్యగతపద్మునకున్ ॥ 41

క॥ శుభమతికి, దివ్యతరబోధభరితసాప్రాట్సహస్రతమహాయమేధా ।
వభృథసమయార్ణవావిః ప్రభవద్దారవతనుప్రభాసంహతికిన్ ॥ 42

క॥ సకృదురిచ్ఛతనిజాఖ్యా ప్రకటితచాంద్రమసకిరణపాళీబహుధా
వికలీకృతాజవంజవ నికరాంధతమసనిహృతికి నిఖలాకృతికిన్ ॥ 43

క॥ కళ్యాణగుణికి, మోచితఖల్యాదుర్మోచపాపకంచుకబలసా ।
కల్యాతికల్యఘనసా,శీల్యమహానీలశైలశేఖరమణికిన్ ॥ 44

క॥ వైహాయసవీథీగమ, నాహవమహమికాప్రవర్ధితాతిపిపాసా ।
మోహావదరిష్టమోచన రోహణవాస్తుతికి, నిగమరూఢాగతికిన్ ॥ 45

క॥ కరుణాకల్పన, కురుమణి, తరుణారుణబింబవిశ్రుతస్ఫుటవిలస ।
త్కిరణాలూనోగ్రతమఃపరిణామఘణాఢ్యభుజగపతితల్పనకున్ ॥ 46

క॥ బహుళబ్రహ్మహాననపా,పహరణచణనిత్యతావిభాసిచ్ఛాయా ।
సహితసదాతనపల్లవ, బహుపాద్రూపునకు దళితభవతాపునకున్ ॥ 47

వ॥ సభక్తిప్రణామపూర్వకంబుగా, నే నొనర్చి సమర్పింపంబూనిన శ్రీ విష్ణుపురాణంబునకనుక్రమణిక యెట్లనిన :—

శ్రీపరాశరుండు, జగద్ధితార్థంబుగా నంశషట్కసమేతంబైన శ్రీవిష్ణుపురాణంబు నంగషట్కసమేతంబైన నిగమంబునుబోలె నిర్మించిప్రియశిష్యుండైన మైత్రేయమహాముని కిం జెప్పె. తత్ప్రకారంబు॥ 48

చ॥ తళుకుమెఱుంగుకోరలు, నుదగ్రమహావివృతాస్యగహ్వర
జ్వలితకరాళజిహ్వ,జలజాతభవాండము తూఁట్లుబుచ్చు ను।
జ్జ్వలితసటాచ్ఛటల్, ప్రళయసంజనిత స్తనితోద్భటార్భటిన్
గలఁచు ఘనాట్టహాసములుగల్గిన శ్రీనరసింహుఁగొల్చెదన్॥ 49

గీ॥ తెలివి పౌర్వాహ్ణిక క్రియల్,దీర్చియధిక,గరిమనాసీనుఁడగుపరాశరమునీంద్రు।
గాంచిమైత్రేయుఁ డత్యంతగౌరవంబు, తనరసాగిలి మ్రొక్కియిట్లనుచుఁబలికె॥

చ॥ అమితమనీష, వేదములు నంగచయంబులు సర్వశాస్త్రముల్
క్రమముననభ్యసించితి, సలక్షణయుక్తి, భవత్కృపారసం।
బుమహిమ నెల్లశాస్త్రములఁబూని పరిశ్రమమెక్కుడంచు, నం
దముగ మనీషులెన్నగ మనంబుల నన్నతిధీప్రసన్నతన్॥ 51

సీ॥ కలిగె నేలీలజగంబు,క్రమ్మఱ నెట్లుకలుగు యన్మయమయి కానుపించుఁ?
బొడము నెచ్చట,నెందు పొడవఱియడఁగు భూతముల ప్రమాణంబు తలఁపనెంత?
దేవాదిసంభవం బా వసుధాచలసాగరప్రమితి సంస్థానసరణి।
సవిత్రృప్రభృతికసంస్థానప్రమాణముల్ దేవాదివంశసంస్థితులు, మనువు।

గీ॥ లన్నిమన్వంతరములు,కల్పాదికముల,వరుసయుగధర్మములును, దేవర్షిరాజ।[య॥
చరితములు,వేదశాఖావ,తరణమహిమక్రమము,వర్ణాశ్రమములధర్మములు తెలి

క॥ ఆనతియిమ్మని, నిజపా,దానతుఁడై వేడుకొనిన యమ్మైత్రేయున్।
బూనికఁజూచి పరాశరుఁ, డానందరసార్ద్రహృదయుఁడై యిట్లనియెన్॥ 53

క॥ భళిభళి, లెస్సతలంచితి, వలఘుఁడుమాతండ్రితండ్రియైన వసిష్ఠుం।
డలవునఁజెప్పినదిప్పుడు, తలఁపునకుఁ వచ్చెనీవు తలఁచుటకతనన్॥ 54

క॥ క్రూరగతి కాశికునిచే, ప్రేరితుఁడగుదనుజుచేత, మృతిబొందెను, వి।
స్తారతపోనిధి శక్తి యు,దారుఁడుమాతండ్రి యనుచునంతయువింటిన్॥ 55

చ॥ విని, వినివిష్టకోపశిఖివిహ్వలచిత్తత, దుష్టదైత్యనా
శనమునకొక్కసత్రము, విశంకటలీలనొనర్ప, నగ్నిలో।

ననిమిషవైరికోటి దెగటార, మదీయపితామహుండు, క్ర
న్ననననుజూచి యిట్లను, మనంబు కృపారసమిశ్రమైతగ॥ 56

ఉ॥ రోపముమాను, రక్కసులకుఁ మనకుఁ బనియేమి, నీగుకుం
డా పతితుండు గాఁడు, దివిజారులచే నిటులౌట, పూర్వజ।
న్తాపరిమేయకర్మఫల, మట్లగుటఁ విను, మూఢునట్లు క్రో
ధోపహతుండుగాఁడు, ఘనుఁడున్నతబోధముకల్మి పౌత్రకా॥ 57

క॥ ఎవ్వరినెవ్వరుచంపెద, రెవ్వరుచచ్చెదరు జనులకెల్ల నియతమై।
నివ్వటిలు పూర్వకర్మం, బెవ్వలనికిఁజనినఫలమునిచ్చుచు నుండుఁ॥ 58

గీ॥ మనుజకోటి బహుక్లేశమునఘటించి, నట్టికీర్తితపంబుల నడగఁజేయు।
క్రోధమెన్ని తెరంగుల, క్రోధియాట, పాతకంబనిచెప్పిరి పరమమునులు॥ 59

క॥ వాసిఁ స్వర్గశ్రేయో, వ్యాసేధనిదానమనుచువర్ణింతురు పు।
ణ్యాసదృశులు, పరమర్షు, లుదాసీనత కోపముడుగవయ్యకుమారా!॥ 60

గీ॥ అనపరాధులు దై తేయులగ్నిలోనఁ, గాలిరింతట చాలు నీకర్మమవని।
సాధుజనములు నిత్యక్షమాధనాఢ్యు, లనఁగవిందుముగాదె యెందును గుమార॥

వ॥ అని యిట్లు మహాత్ముండైన, అస్మత్పితామహుం డనునయించినఁ దద్వాక్య
గౌరవంబున, నపహృతసత్ర్కయాగుండనైతి. వసిష్ఠుండును సంతుష్టుండయ్యే
నంత॥ 62

ఉ॥ వారిజసంభవాత్మజుఁడవారితదివ్యతపోధనుండు దే
వారులకెల్లఁ గర్తయగునట్టి పులస్త్యుఁడు వచ్చినఁ మహో।
దారుఁడు మత్పితామహుఁడు నర్ఘ్యమొసంగి, మహార్హపీఠివై
ధీరతనుంచ, నుండి, సముదీర్ణతతో, ననుజూచి యిట్లనున్॥ 63

ఉ॥ వైరము మిక్కిలయ్యెను, నవార్యతపోధన! యివ్వసిష్ఠువా।
గ్గౌరవమూది, తాల్మి మదిఁగైకొని నిల్పితిగాన నీవు, స।
ర్వోర్వరపురాణనగ్నములు యుక్తినెఱుంగెదు, మత్కృపారస
స్ఫారకటాక్షవీక్షణవశంబున భాసురధీసమగ్రతఁ॥ 64

సీ॥ సన్మనీంద్ర! మదీయసంతతివైఁగడు, నల్కగల్గియుఁ దెగవైతిగాన।
వరమిత్తుఁగొనుము, భవ్యపురాణసంహితా, కర్తవయ్యెదు లెస్సగాఁగ, దేవ
తాపారమార్థ్యమంతయునెఱుంగెదు, ప్రవృత్తినివృత్తకర్మసంతతులయందు।
నీమతివిమలమై నెగడెడు మత్ప్రసా, దాతిశయంబున, ననిపులస్త్యుఁ।

గీ॥ డానతీయ వసిష్ఠుఁడిట్లనియె నిమ్మ, హత్తుఁ డానతియిచ్చిన యట్లునీకు।
సర్వమును నగుననియె, నాచందమెల్ల, దలఁపునకువచ్చెనిపుడు నీపలుకువలన॥

వ॥ అప్పురాణసంహిత నీకెఱింగించెద ఇజ్జగంబు శ్రీవిష్ణునివలన నుద్భవించె; అతనియంద నిలిచె; ఇజ్జగంబునకు స్థితిసంయమకర్త యతండ; ఇజ్జగంబులు నవ్విష్ణుఁదేవుండని చెప్పి యప్పరాశరమునీంద్రుఁడిట్లనియె॥ 66

సీ॥ అవికారుఁడై శుద్ధుఁడై నిత్యుఁడై పర, మాత్ముఁడై సర్వజీవాత్ముఁడగుచు।
నిశ్చైకరూపుఁడై నీరజగర్భుఁడై పద్మాయతాక్షుఁడై భర్గుఁడగుచు।
దేవుఁడై శ్రీవాసుదేవుఁడై ప్రణవమై, భూరిసృష్ట్యవనాంతకారియగుచు।
నవ్యక్తమై వ్యక్తమై స్థూలసూక్ష్మాత్ముఁడై, యేకరూపుఁడై, యాద్యుఁడగుచు॥

గీ॥ జగములకుమూలభూతుఁడై, సకలలోక, ములకునాధారమై, సర్వమునకు నంత।
రాత్మయై,యణువులకును నణువగుచును, వెలయునేదేవుఁడాదేవు విష్ణుఁగొలుతు॥

వ॥ ఇవ్విధంబున జగదీశ్వరుఁడగు శ్రీ విష్ణుదేవునకు మ్రొక్కిచెప్పెద. తొల్లి దక్షాది మునులకు పితామహుండుచెప్పె. ఆ దక్షాదిమునులు నర్మదాతటంబున సార్వభౌముండగు పురుకుత్సునకుం జెప్పిరి. అప్పురుకుత్సుండు, సారస్వతునకుంజెప్పె నాసారస్వతుండు నాకుంజెప్పె॥ 68

గీ॥పరుఁడు,పరులకుఁబరముఁడై, ప్రబలమహిమఁ,జెలఁగుపరమాత్ముఁడాత్మసంస్థితుఁడు,
వర్ణనాది వినిర్దేశవర్జితుండు, సిద్ధగతి నూర్మిషట్కంబుచెందకుండు॥ [రూప।

వాసుదేవతత్త్వము.

క॥ జగములలోపలతా, న, జ్జగములుతనలోపలను ప్రశస్తినిలుచుటఁ।
నిగమాంతవేదులెన్నరు, రగణితగతి"వాసుదేవు"ఁడనిమునినాథా॥ 70

వ॥ అవ్వాసుదేవతత్త్వంబు నిత్యంబును, నజంబును, నక్షరంబును, నవ్యయంబును నేకస్వరూపంబును, వ్యక్తావ్యక్తస్వరూపంబును, హేయగుణప్రతిభటంబును, నిర్మలంబునునగు పరబ్రహ్మంబు. ఆ బ్రహ్మంబునకుఁ బురుషుండును, బ్రధానంబును, వ్యక్తంబును, కాలంబును ననన్యాల్గురూపంబులు, వీనికన్న పరంబయి శుద్ధంబైన యవ్విష్ణుపరమపదంబును సూరిజనంబులు చూతురు; ఇప్పురుష ప్రధానవ్యక్తకాలంబులను బ్రహ్మరూపంబులు ప్రతిసర్గంబునందును వ్యక్తి సద్భావహేతువులై వర్తిల్లు. విష్ణుదేవుండు క్రీడించు బాలకుండునుంబోలె నివ్విధంబున బహురూపంబులఁజేష్టించు॥ 71

చ॥ అనయము నిత్యమై సదసదాత్మకమై, యతిసూక్ష్మమైకడున్
బెనుపగుచున్న తత్ప్రకృతి పెద్దలుచెప్పుదురాగమార్థముల్।

గనుఁగొనుచున్ బ్రధానమని, కావ్యనినింతకుఁ గారణమ్మ్ము స
జ్జనునుత యా ప్రధానము, నిజంబు తలంపఁ బ్రపంచకోటికిన్ ॥ 72

క॥ అవ్యక్తమనెడునామము, సువ్యక్తంబగుచుఁదనకుఁజోప్పడఁగా, స ।
ర్వవ్యాపియై ప్రధానము, దివ్యమహిమ వెలయుచుండు ధీర ప్రవరా ! ॥ 73

వ॥ ఆప్రధానతత్వంబఖీయంబు, నాన్యధాధారం బమేయం బమలంబు, ధ్రువంబు, శబ్దస్పర్శరూపరసగంధరహితంబు, త్రిగుణంబు, జగత్కారణంబు; అనాదిప్రభావావ్యయంబు, వ్యాప్తంబునునని బ్రహ్మవాదులు చెప్పుదురు॥ 74

ఉ॥ కేలుఁబగళ్లునాకసము, పృథ్వి, తమంబు వెలుంగుఁగాక యు
ద్వేలత కేంద్రియంబులకుఁ దెల్లముగాక, నిజప్రధానలీ ।
లాలలితుండు పూరుషుఁడు శ్లాఘ్యుత బ్రహ్మసమాఖ్యనొప్పుభ
వ్యాలఘుచిత్స్వరూపమహిమాస్పదమై మునిలోకపూజితా ॥ 75

క॥ వెలయఁగవ్యక్తమతీత, ప్రలయంబున నణఁగి మగుడఁ బ్రకృతిభవంబై ।
నిలుచుట నిసర్గమదితా, నలవడు ప్రాకృతమనంగ, నధికస్ఫూర్తిన్ ॥ 76

వ॥ కమలాధీశుఁడు సుమ్ము మానివర! యిక్కాలంబుచర్చింప, నం
తము లేదాదియులేదు, దీనికి ననూనత్వంబునఁ సర్గసం ।
యమసంస్థానము లిందుచేనెపుడు సమ్యక్ప్రళీ నచ్ఛిన్న భా
వము లై వర్తిలుఁజువ్వె యెల్లపుడు దివ్యల్లీలసంధిల్లగన్ ॥ 77

సృష్టిక్రమము.

వ॥ ఇట్లు ప్రవర్తిల్లుచుండ గుణసామ్యంబున నప్పురుషుండు పృథక్సంస్థితుండై యుండ విష్ణుస్వరూపంబైన కాలంబుపరివర్తించు. అప్పుడు పరబ్రహ్మంబును, పరమాత్మయు జగన్మయుండును, సర్వభూతేశ్వరుండును, సర్వాత్మయుఁ పరమేశ్వరుండును నగు శ్రీహరి సర్గకాలంబున స్వేచ్ఛాప్రధానపురుషులయందుఁ బ్రవేశించి క్షోభంబు నొందించును. అట్లు క్షోభంబునొంది క్షేత్రజ్ఞాధిష్ఠితంబైన ప్రకృతివిశేషంబువలన మహత్తత్త్వంబు పుట్టె. గుణమేళనంబునఁ ద్రివిధంబయ్యె. త్వక్కుచేత బీజంబువలె బ్రధాన తత్త్వంబుచేత మహత్తత్త్వం బావరింపంబడు. అమ్మహత్తత్వంబువలన వైకారికంబును, తైజసంబును, భూతాదియు నన గుణమేలనంబున నహంకారంబు త్రివిధంబై వర్తిల్లును. అందుఁ దామసంబైన భూతాదియను నహంకారంబు వికృతినొంది శబ్దతన్మాత్రంబువలన శబ్దలక్షణంబైన యాకాశంబు పుట్టె. భూతాదిచేత నావరింపఁబడు నయ్యాకాశంబు వికృతినొంది స్పర్శమాత్రంబు పుట్టించె.

దానివలన మహాబలవంతంబై స్పర్శగుణంబైన వాయువుపుట్టె. ఆకాశంబుచే నావరింపఁబడు నావాయువు వికృతినొంది రూపతన్మాత్రంబు పుట్టించె. దాని వలన రూపగుణంబైన తేజంబుపుట్టె. వాయువుచే నావరింపఁబడు నా తేజంబు వికృతినొంది రసతన్మాత్రంబు పుట్టించె. దానివలన రసగుణంబులైన జలంబులు పుట్టె. తేజంబుచే నావరింపఁబడి యాజలంబు వికృతినొంది గంధమాత్రంబు పుట్టించె. దానివలన గంధగుణంబైన పృథివిపుట్టె. ఇది తామసాహంకారంబువలనఁ బుట్టిన భూతతన్మాత్ర సృష్టియనంబరగు॥ 78

సీ॥ అనఘాత్మ తైజసంబను నహంకారంబు, వలన నింద్రియములు గలిగెనవియుఁ।
జెప్పెద, శ్రోత్రంబు జిహ్వాయు నేత్రంబు, నాసిక త్వక్కు-మనంబు ననఁగ।
నాఱును బుద్ధీంద్రియంబులు శ్రవణాదిసిద్ధికై కలిగె నూర్జితము లగుచుఁ।
బరిపాటి వాక్పాణిపాదపాయూపస్థ, ములగు కర్మేంద్రియంబులు మునీంద్ర!

గీ॥ యుక్తి శిల్పాదిసిద్ధికై యొనరు నివియు, వినుము వైకారికం బన విశ్రుతిగను।
నయ్యహంకారమునఁ బుట్టె నఖిలమైన, దేవతాసర్గమీరీతి తెలిసికొనుము॥ 79

వ॥ ఇట్లు వైకారికాహంకారంబు వలన నింద్రియాధిదేవతలుపుట్టిరి. ఆకాశ వాయు తేజస్సలిలపృథువులు శబ్దాదిగుణసంయుతంబులై శాంతంబులును, ఘోరంబులును, మూఢంబులును, విశేషంబులునై పృథగ్భూతంబులై యుండు, అన్యోన్య సంయోగంబు నొంది ప్రజల సృజించు॥ 80

సీ॥ తెలివితోఁ బూరుషాధిష్ఠితత్వమున, నవ్యక్త మహానుగ్రహంబువలన।
మహదాదు లత్యంత మహిమ నండంబు ను త్పాదించు,నది పరిపాటి పెద్ద।
యగుచు బుద్బుదతుల్యమై భూతసమితిచే, నభివృద్ధమగు జలాభ్యంతరమున।
బ్రహ్మస్వరూపమై పరగు విష్ణున కది, తలపోయ ప్రాకృతస్థాన మయ్యె॥

గీ॥ నందుఁజతురాననుండయ్యెనబ్జనేత్రుఁ, డుల్బమునురాచలముజరాయువున గాని।
గర్భజలము సముద్ర సంఘములు నయ్యె,నధికవిస్మయ మొదవ బ్రాహ్మణవర్ణ్య!॥

క॥ గిరిసాగరాంతరీప, స్ఫురితసురాసురమనుష్యపూర్ణములై భా।
సురలీల జగము లెల్లన్ ; బరిపాటిం గలిగెనందుఁ బరమమునీంద్రా॥ 82

వ॥ అయ్యండంబు బహిర్భాగంబున నుత్తరోత్తరదశగుణితములైన వారివహ్ని వాయువ్యోమభూతాదిమహదవ్యక్తంబు లనెడు సప్తావరణంబుల చేతను నారికేళఫలాంతర్బీజంబు బాహ్యోదకంబులచేతంబోలెఁ బరివృతంబగుచు నుండు ; అందు రజోగుణకలితుండైన విశ్వేశ్వరుండైన హరి బ్రహ్మత్వంబుదాల్చి యీజగత్సృష్టియందుఁ బ్రవర్తించు. సత్త్వగుణకలితుండై సృష్టంబైన

జగంబు విష్ణుత్వంబునం బాలించు; తమోగుణకలితుండై యతి భీషణంబైన
రుద్రరూపంబు దాల్చి యఖిలభూతంబుల భక్షించు; నివ్విధంబున॥ 83

సీ॥ అఖిలంబు మ్రింగి యేకార్ణవంబున, నాగ పర్యంకతలమునఁ బవ్వళించి।
యోగనిద్రారూఢినొంది మేల్కనిపున, స్సృష్టి గావించు స్రష్టృత్వ మొంది।
సృష్టిరక్షణనాశకృత్యంబులకు బ్రహ్మ, విష్ణు రుద్రాఖ్యలుద్భవ మొత్తిఁదాల్చి।
ప్రమదంబుతోడుత భగవంతుఁడగుజనా,ర్దనుఁ డొక్కరుఁడేను వ్వేమునివరేణ్య॥

గీ॥ భూతములునింద్రియమ్ములుపూరుషుండు,కూడఁగనుపట్టు,జగమునుగుణచయంబు
మహదహంకారములునుశ్రీమత్పయోజ,పత్రనేత్రుండెనుమ్మతప్పదునిజంబు॥ 84

వ॥ అని చెప్పిన మైత్రేయుం డిట్లనియె॥ 85

గీ॥ అప్రమేయంబు నిర్గుణం బమలతరము, వరము శుద్ధంబు నైనట్టి బ్రహ్మమునకు।
కలిగెనేలీల సృష్ట్యాదికర్తృకత్వ, మానతీయంగవలయు సంయమివరేణ్య॥ 86

వ॥ అనినం బరాశరుం డిట్లనియె॥ 87

సీ॥ యత్నంబు చేయు బ్రహ్మమునకు శక్తులు, సర్వభావము లెడ సంభవించు।
కొలఁదిడఁగారాక, గోచరింపఁగరాక, సర్గాదివైభవ శక్తులమరుఁ।
బావకునకునెట్లు పరగునుష్ణత యట్లు, బ్రహ్మంబునకు శక్తి పటిమనువ్వె।
నారాయణుండు తా నలినాసనుండను, భూమికతాల్చె సంపూర్ణమహిమ॥

గీ॥ నాతనికి నిజమానంబుచేత వర్ష, శతము పరమాయువది రెండు సగములైన।
నొకటిపూర్వ పరార్ధమా, నొకటియెన్న,కొన ద్వితీయపరార్ధమా,మునివరేణ్య॥88

కాలవిభాగము.

చ॥ కనుఁగొన విష్ణురూపమగు కాలము సుమ్మిటులై ప్రవర్తిలున్
మునుపు తదీయవైభ[illegible] మోదముతో నెఱిగించినాఁడనీ।
కనఘ! చరాచరంబులకు నన్నిటికిన్ పరిణామకారియై
వినుతికి నెక్కు తత్క్రమము, విస్తరలీల నెఱుంగఁగాఁదగున్॥ 89

వ॥ పదేను నిమేషంబు లొక్కకాష్ట, ముప్పదికాష్ట లొక్కకళ, ముప్పదికళలొక్క
ముహూర్తంబు. ముప్పది ముహూర్తంబులు మనుష్యమానంబున నొక్క
యహోరాత్రంబు. పదియేనహోరాత్రంబు లొక్కపక్షంబు, రెండుపక్షంబు
లొక్కమాసంబు. ఆఱుమాసంబు లొక్కయయనంబు. అవిదక్షిణోత్తర
సంజ్ఞలం గలరెండు సంవత్సరంబు. అందు దేవతలకు దక్షిణాయనంబు
రాత్రియు, నుత్తరాయణంబు పగలునునగు. ఇట్లు దేవతా పరిమాణంబునఁ

బండ్రెండువేల వర్షంబులు కృతత్రేతాద్వాపరకలిసంజ్ఞితంబైనయొక్క చతుర్యుగంబగు. అందు కృతయుగంబునకు నాల్గువేలు. త్రేతాయుగంబునకు మూఁడువేలు. ద్వాపరంబునకు రెండువేలు. కలియుగంబునకు వేయిదివ్య సంవత్సరంబులని చెప్పుదురు. కృతయుగపూర్వసంధ్య నన్నూఱు, తత్సంధ్యాంశంబు నన్నూఱు, త్రేతాయుగ పూర్వసంధ్యమున్నూఱు, తత్సంధ్యాంశంబుమున్నూఱు; ద్వాపరయుగసంధ్య యిన్నూఱు, తత్సంధ్యాంశంబు నిన్నూఱు, కలియుగ పూర్వసంధ్య నూఱు, తత్సంధ్యాంశంబు నూఱు దివ్యవర్షంబులు. ఇట్లు యుగ సంధ్యా సంధ్యాంశంబులు పండ్రెండువేలు దివ్యవర్షంబులు నొక్క చతుర్యుగంబనంబరగు. సంధ్యా సంధ్యాంశంబుల మధ్యకాలంబు యుగాంతం బనంబరగు. ఇట్లు కృతత్రేతాద్వాపరకలిసంజ్ఞలంగల నాల్గుయుగంబులు నొక్క చతుర్యుగంబనంబరగు. అట్టి చతుర్యుగ సహస్రంబు బ్రహ్మకు నొక్క దివసంబగు. అట్టి దివసంబునందు చతుర్దశమనువులు పుట్టుదురు. వారికాలంబు వినుము. సప్తఋషులు సురలుఁమనువునకును బుత్రులైన నృపతులు నేకకాలంబున సృజింపంబడి యేకకాలంబున సంహృతులగుదురు. వీరలకాలంబు డెబ్బదియొక్క దేవతాయుగంబు. అది మనుష్యమానంబున ముప్పదికోట్లునరువదియేడు లక్షలు నిరువదివేలు వత్సరంబు లవిచతుర్దశగుణితంబైన బ్రహ్మకు నొక్క పగలు. అప్పగటి చివుర, నైమిత్తికప్రళయం బనంబరగు, అందు॥ 90

చ॥ విలయదవానఁలచ్ఛటల, వేఁడిమి భూర్భువరాదిలోకముల్
కలయఁగఁ బర్వి, తాపమునఁగ్రాగి, మహర్నిలయుల్ వడిన్ జను।
స్థలమునకేగి రంత, నతిదారుణలీల మహానిలోత్కరం
బులజగ మెల్లముంచె, పరిపూర్ణ మహార్ణవవారిపూరముల్ ॥ 91

క॥ ఆయేకార్ణవమున ఫణి, నాయకశయనమున బద్మనాభుఁడు నెలయ్యన్।
దోయజభవసంజ్ఞ జగం, బాయతగతి మ్రింగి, యోగులభినుతిసేయ్య ॥ 92

వ॥ దినప్రమాణమైన రాత్రిచనినఁదదంతంబున నెప్పటియట్ల జగంబుల సృజించు. ఇట్లు బ్రహ్మకుఁ దత్ప్రిమాణంబున వర్షశతంబు పరమాయువగు. అందుసగంబు పూర్వపరార్థంబు నతిక్రమించె. తదంతంబున పద్మకల్పంబన విశ్రుతంబయ్యె. ఇప్పుడు ద్వితీయపరార్థంబునఁ బ్రవర్తిల్లుచున్నది. కల్పంబు వారాహంబనంబరగు ననిచెప్పి మైత్రేయునకు శ్రీపరాశరుం డిట్లనియె॥ 93

గీ॥ అనఘచరిత ! యతీతకల్పావసాన, మున నిశాసుప్తుఁడై లేచి వనజభవుఁడు।
సత్త్వసమధికుఁడగుచుశూన్యత్వమందు, లోకమీక్షించితనయాత్మలోఁదలంచి॥

వ॥ బ్రహ్మస్వరూపియైన నారాయణుంగూర్చి యమ్మంత్రంబుదాహరించె॥ 95

శ్లో॥ ఆపోనారా ఇతిప్రోక్తా ఆపోవై నరసూనవః ।
అయనంతస్య వాః పూరం తేన నారాయణ స్స్మృతః ॥ 96

క॥ ఆరయ నరసూనులగుట, నారములన జలములమరు, నారములయనం ।
బై రాజిల్లుకతంబున, నారాయణుఁ డనఁగఁ బద్మనాభుఁడు వెలయున్ ॥ 97

వ॥ అనితలంచి విశ్వంభర యంభోంతర్గత యగుట యెఱింగె నప్పుడు॥ 98

సీ॥ తనువు విదర్చ సంస్తబ్ధ తనూరుహో, ద్ధతి నజాండంబు రంధ్రములు వ్రోవ ।
వాలధి త్రిప్ప దుర్వారవాతాహతి, నబ్ధిమల్ వలయాద్రి యవలికేగ ।
ఘుర్ఘురధ్వనిచేయఁ గోటిసంఖ్యాకని, ర్ఘాతారభటిశంక గడలుకొనఁగ ।
అడుగు పెట్టిన ఛలోదగ్రఖురాధిఘ, ట్టనన గేంద్రములై నఁ దునిసిపోవ॥[హిమఁ।

గీ॥ హరియె యజ్ఞక్రయీమయంబై నఘోణి, రూపధేయంబుతాల్చి, యూరూఢమ
దనుజనుస్థానవాసులై మునులుపొగడ, సంభృతోల్లాసభాసియై జలధిఁజొచ్చె ॥

వ॥ ఇట్లు మత్స్యకూర్మాదిరూపంబులుదాల్చి జగద్ధితంబొనర్చు నీశ్వరుండు, యజ్ఞ
వరాహరూపంబుదాల్చి రసాతలగతియైన విశ్వంభరఁ డాసిన నద్దేవియుఁ బ్రణ
మిల్లి భక్తివినయవినమితోత్తమాంగయై యిట్లని నుతించె ॥ 100

గీ॥ శంఖచక్రగదాధరా ! సర్వభూత, మయ ! జగన్నాథ ! నీకునమస్కరింతు ।
ప్రేమతొల్లియు నను నుద్ధరించితి వను, కంప నిప్పుడు నను నుద్ధరింపవయ్య ॥

క॥ ఏమొదలగు భూతంబులు, దామోదర ! తావకాంశధరములుగావే ।
వేమరునీ కిదె మ్రొక్కెద, శ్రీమహిళానాథ యుద్ధరింపుమనన్నన్ ॥ 102

సీ॥ పరమాత్మ ! ప్రకృతిరూపక ! పూరుషాకార, ! మహదహంకారతన్మాత్రభూత ।
కాలేంద్రియాత్మక ! కలుషనాశన ! జనా, ర్దన ! సర్గవిలయసంస్థానకార్య ।
నిపుణ ! గోవింద! మానితగుణాధార, ! నిర్గుణైక ! కొనునాదు మ్రొక్కులిపుడు।
తల్లివిదండ్రివి దాతవు భర్తవు, పోషకుండవు జగంబులకునెల్ల ।

గీ॥ లీలనేకార్ణవంబైన వేళ భోగి, భోగపర్యంకతలమునఁ బూర్ణమహిమఁ ।
బవ్వళింతువునీకన్న పరముఁడొకఁడు, కలఁడొ, చర్చించిచూడ, జగన్నివాస ! ॥

క॥ వనజాక్ష ! వాసుదేవా, ! నినుగొలువకదొరకనేర్చు నేమర్త్యనకున్ ।
వినుతవిముక్తివధూసం, గనికామసుఖానుభవవికస్వరలీలల్ ॥ 104

క॥ కనునవి, వినునవి, మనమున ననయముఁదలపోయఁ గొలఁదియైనవి, బుద్ధిం ।
బనుపడనిశ్చితమైనవి, మునినుతభవదీయరూపములుచర్చింపన్ ॥ 105

గీ॥ అరయనాధారమై, స్రష్టవై యుపాశ్ర, యంబవై, యాత్మవై నాకునప్రమేయ !
యుండుదువు నీవు, దానిచేనొనరుచేను, మూధవియనంగనత్యంతమహిమ వెలయ॥

క॥ జ్ఞానస్వరూపజయ, ! నిత్యానుపమానందగుణ ! జయ ! నిరుపమదయా ।
ధీనమనోంబుజ ! జయ, ! లక్ష్మీనారీ రమణ ! జయ ! సమేధితశౌర్యా ॥ 107

వ॥ యజ్ఞంబును, వషట్కారంబును, ఓంకారంబును, అగ్నులును, వేదంబులును, తదంగంబులును, యజ్ఞపురుషుండును, సూర్యాదిగ్రహంబులు, నఖిల నక్షత్రంబులును, మూర్తామూర్తంబులును, దృశ్యాదృశ్యంబులును నీవ, యిట్లుసర్వేశ్వరుండవైన, నీకునమస్కారంబు ॥ 108

చ॥ అని వసుధాపురంధ్రి, వినయాతిశయంబునఁ దన్ననీగతిఁ
వినుతులుసేయ మెచ్చి, పృథివీధరుఁడుద్ధత శుద్ధసామని ।
స్వనఘనఘుర్ఘురారభటి సారెకుఁజేయుచు దంష్ట్రికాంచలం
బునవడినెత్తితెచ్చె నతిమోదమెలర్పవసుంధరాసతిఁ ॥ 109

చ॥ సురుచిరదంష్ట్రచే, ధరణిసుస్థితఁజేసి రమావధూమనో
హరుఁడువిదిర్చెవేదమయమైన శరీరము స్తబ్ధతాతిభీ ।
కరవరరోమఘాతములఁ గంజభవాండము తూఁట్లువ్రోవనా
హరి, నదసీయ రోమనిచయాంతర సంస్థితులైనసన్మునుల్ ॥ 110

వ॥ జనస్థాననివాసులైన సనందనాదులు భక్తినమ్రకంధరులై ధీరతరోద్ధతేతి
ణుండైన యద్ధరాధరుని నిట్లనిస్తుతియించిరి॥ 111

క॥ పరమేశ ! కేశవాచ్యుత, ! వరశంఖగదాసి చక్రవర్ణితబాహా ।
పరిఘ ! జగదుద్భవస్థితి, పరిహృతికారణచరిత్ర పాలించుమమ్ము ॥ 112

సీ॥ వేదములాదముల్,విశదదంష్ట్రికలుయూ,పములు,యజ్ఞములుదంతములు,చితులు।
వక్త్రంబు,జిహ్వాపా వకుఁడురోమంబులు, కుశసముత్కరము, లక్షులు, దివంబు ।
రాత్రియు, స్థూలశిరంబు బ్రహ్మపదంబు, సకలసూక్తంబులు సటలు , ఘ్రాణ ।
మతులహవిస్సు, గండతలముల్ స్రుక్కులు, మహితనాదంబు సామస్వరంబు॥

గీ॥ తనువుస్రాగ్వంశ,మఖిలసత్రములుసంధు,లిష్టములుపూర్తములు, చెవులిద్ధమహిమ
వెలయు దేవరవారికి వేదవేద్య, ! యజ్ఞపూరుష ! వికచపద్మాయతాక్ష ॥ 113

ఉ॥ పన్నగశాయి ! భక్తజనపాలనఖేలనలోల ! లీల నీ
యున్నత దంష్ట్రికాగ్రమున నున్నవసుంధర చూడనొప్పె, సం।
పన్నపయోరుహాకరనిమజ్జనకేళికవేళఁ గోరపై
నున్న సమున్నపంకిలపయోరుహిణీనవపత్రమోయనన్ ॥ 114

గీ॥ వింతగ భవత్పదక్రమాక్రాంతమయ్యె,నంతయు,ననంతపదము,శ్రీకాంతకాంత! ।
తావకీనవపుర్వ్యాప్తమై వెలసెను, రోదసీగహ్వరంబు నిరూఢ మహిమ ॥ 115

వ॥ దేవా! నీవొక్కరుండవే పరమార్థంబవు. నీప్రభావంబున చరాచరాత్మకంబైన జగంబు వ్యాప్తంబయ్యె, జ్ఞానాత్మకుండవైన నీరూపంబైన జగంబు నందఱు బుద్ధిలేక యర్థస్వరూపంబుగాఁ జూచి మోహంబున మునుంగుదురు. కొందఱు జ్ఞానవిదులు శుద్ధచేతస్కులై యిజ్జగంబు జ్ఞానాత్మకంబుగాఁ జూతురు. సర్వాత్మకుండును, పరమేశ్వరుండును నైన నీవు ప్రసన్నుండవై యిద్ధర నుద్ధరించి మాకు సుఖంబు సేయుమనిరంత ॥ 116

చ॥ మొనసి, సనందనాది మునిముఖ్యులు తన్ననుతింపఁ, బద్మలో
చనుఁడు మహార్ణవంబుపయి సాగరమేఖలనిల్పె, నద్ధ మే।
దినియు మునుంగదయ్యె, నతిదీర్ఘవిశాలత, నంబురాశిలో
ననువుగనెప్పటట్ల సమమై తగె, ద్వీపసరిద్ధరాఢ్యమై ॥ 117

మ॥ మును, సర్గాంతమునన్, లయాగ్నిశిఖలం, మోఘక్రియం, గాలి పో
యినభూమీధరకోటి, దివ్యతరభూయిష్ఠప్రభావంబునన్ ।
వనజాతాక్షుఁడు తొంటియట్ల, చెలువొందఁ నిల్పెఁ, బదోన్నద్ధవుం
డనునామంబు ధరించి తాన మహనీయామోఘసంకల్పుఁడై ॥ 118

వ॥ ఇట్లమోఘవాంఛితుండైన, ధరాధరుండు, బ్రహ్మరూపధరుండును రజో గుణావృతుండునై, భూవిభాగంబుచేసి, సప్తద్వీపంబులు యథాప్రకారంబున నేర్పరించి, భూరాదిచతుర్లోకంబులు తొల్లిటి యట్ల యేర్పరించి, సృజ్యశక్తులు ప్రధానకరణీభూతంబులుగా, సమస్తజనంబుల సృజించెనని శ్రీపరాశరుం డానతిచ్చిన మైత్రేయుం డిట్లనియె. 119

క॥ దేవఋషిపితృదనుజమ, ర్త్యావళులన్, వృక్షతిర్యగాదుల నా రా।
జీవభవుఁ డే విధము వాఁ, డై వెలయ సృజించె, చెప్పుమయ్య, తెలియఁగాన్ ॥

మ॥ అనినన్, శక్తికుమారుఁడిట్లనియెఁ గల్పాదిన్ సిసృక్షుత్వచిం
తనఁబద్మాసనుడుండ సర్గమపుడుద్భంబయ్యె, నుద్యత్తమో ।
ఘనమై, బుద్ధివివర్జితంబయి, సమగ్రంబై నగాఖ్యాకమై
వినుతప్రక్రియజూడఁ బెంపెసఁగియుర్వీదేవచూడామణీ ! ॥ 121

వ॥ తమంబును, మోహంబును, మహామోహంబును, తామిస్రంబును, అంధ తామిస్రంబును, అనునైదు పర్వంబులుగల యవిద్య ప్రజాపతివలనఁ బ్రాదుర్భవించె. అదియ పంచధావస్థితంబై బహిరంతరంబుల, అప్రకాశంబై, సంవృతాత్మకంబై, నగాత్మకంబైన సర్గంబై పుట్టి, ముఖ్యసర్గంబునంబరగె. ముఖ్యంబులుగదా నగాధ్రులు. అప్పుడప్పి తామహుం డాముఖ్యసర్గంబవలోకించి

మఱియు సాధకంబైన సర్గాంతరంబు తలంచుచుండ, నతనికిఁ దిర్యక్సర్గం బభివర్తింప నందువల్లఁ దిర్యక్సర్గంబు పశ్వాదులు తమఃప్రాయంబులు, నవేదులు, నుత్పథగ్రాహులు నజ్ఞానులు, జ్ఞానమానులును, అహం మానులును, అంతఃప్రకాశంబులు, పరస్పరావృతంబులు నష్టావింశ ద్విధాత్మకంబులునై పుట్టెను. ఆతిర్యక్సర్గం బన్యసాధకంబుగాఁ దలంచి సర్గాంతరంబు తలంచునజునకు నూర్ధ్వస్రోతంబు ప్రవర్తించిన నందువలన సాత్త్వికంబైన దేవసర్గంబుపుట్టె. వారు సుఖప్రీతిబహుళులును, బహిరంతరం బుల ప్రకాశులును, అనావృతులును, తుష్టాత్ములునునై వెలుంగుదురు. ఆదేవ సర్గంబుచూచి పరమప్రీతిసంపన్నుండై, పుండరీకాసనుండు వెండియుసర్గాం తరంబు చింతించుచుండ, నర్వాక్స్రోతంబు ప్రవర్తింప నందువల్ల తమోరజో ఽధికంబును, దుఃఖబహుళంబును పునఃపునఃకారియు, బహిరంతఃప్రకాశం బునునైన మనుష్యసర్గంబుపుట్టె. బ్రహ్మకు ప్రథమంబు మహత్సర్గంబు. ద్వితీ యంబు తన్మాత్రభూతసర్గంబు. తృతీయంబు వైకారికంబును, నైంద్రియకం బును. చతుర్థంబు ముఖ్యసర్గంబు. పంచమంబు తిర్యక్సర్గంబు. షష్ఠంబు దేవ సర్గంబు. సప్తమంబు మానుషసర్గంబు. అష్టమం బనుగ్రహసర్గంబు. నవమంబు కౌమారసర్గంబు. ఈతొమ్మిదిసర్గంబులును జగన్మూలహేతువులగునని సంక్షేప ప్రకారంబునఁజెప్పి సవిస్తరంబుగా వినందలంచిన మైత్రేయునకు శ్రీపరాశరుం డిట్లనియె. 122

క॥ ప్రాచీన కర్మభావితు, లై చచ్చుచుఁ బుట్టుచుఁ నిరంతరసంసా ।
రాచితులగుదురు, చెప్పఁగ, నీచందము చిత్తవృత్తి నెఱుగుదు రార్యుల్ ॥ 123

గీ॥ అమరతిర్యఙ్మనుష్యాచరములబొడమఁ, జేయునజునకు మానస సీమఁబుట్టి ।
రాత్మజులు,వారిచేజగంబంతయునుస,ముద్ధితంబయ్యెవినుముసన్ముని వరేణ్య॥ 124

క॥ జలములలో మునిగిన, యజ్జలజాసను జఘుననసీమ, జనియించిరి ని ।
శ్చలధైర్య లసురవరు లతి, బలవంతులు తామసప్రబలమానసులై ॥ 125

క॥ వనజభవుండునుసపు డ, త్తనువిడువఁగ రాత్రియగుచుఁ దనరె నది వినూ ।
తనగతి, రాత్రుల బలియుట, దనుజవరులు దానచేసి ధర్మప్రవణా !! ॥ 126

చ॥ అనఘ పితామహుండు వపురంతర మొంది సృజించె, సత్త్వయు
క్తిని, సురకోటి నంత, నిజదేహము త్యక్తముసేయ నాకుణం ।
బున దినమయ్యె, దేవగణముల్ దినభాగమునందు నొందు పెం
పున బలమ్ము మునిప్రవర ! పూనె విధాతయు నన్యదేహమ్ము ॥ 127

గీ॥అందుఁ బితరులు జనియింప నబ్జభవుఁడు, విడిచేఁద త్తను వదియును వెలసెసంధ్య
యనఁగ,ద్విజకోటిచే సేవ్యయగుచు నెపుడుబ్రహ్మయునునంత దేహాంతరంబుఁదాల్చె॥

క॥ వినుము రజోధికమగున, త్తనువువలన మనుజకోటి తద్దయుఁ బొడమెన్
వనజజుఁడు విడువ దఁనువది, వినుతజ్యోత్స్నాభిధాన విశ్రుతిఁగాంచెన్ ॥ 129

వ॥ జ్యోత్స్నారాత్ర్యహస్సంధ్యలు నాలుగును బ్రహ్మశరీరంబులుగా నెఱుం గుము. మఱియు రజోమాత్రాత్మికయగు తనువు ధరించియున్న యన్నలినాస నునకు శ్రుతంబువెడమె, నందువలన నంధకారంబునందు శ్రుత్తామలు విరూ పులు శ్మశ్రుముఖులు నైన వారుపుట్టి ధాతంజుట్టుముట్టి, మాంరక్షఁ రక్షి యనిపలుకుటం జేసి రాక్షసుల నంబరగిరి. కొందఱు భక్షింతమను జక్షణంబు వలన యక్షులనఁ బుట్టిరి. వారి నప్రియంబులం జూచుధాత కేశంబులు విశీర్ణంబు లై తలకెక్కి విసర్పించు కతంబున సర్పంబులుపుట్టి హీనంబు లగుట నహులనం బరఁగె. అంత క్రోధావిష్టుండై, జగత్ప్రనష్ట కపిలవర్ణంబులును నుగ్రంబులును, బిశితాశనంబులగు భూతగణంబుల నిర్మించె నంగంబువలన గంధర్వులను, వయస్సువలనఁ బక్షులను, వక్షంబువలన మేషంబుల, ముఖంబువలన నజంబుల, నుదరంబుల వలననుఁ బార్శ్వంబుల వలనను గోవులను, బాదంబుల వలన నశ్వమాతంగ రాసభగవయ మృగంబులను, నుష్ట్రాశ్వతర న్యంకువులను, రోమం బులవలన ఫలమూలినులగు నోషధులం గల్పించె, నిట్లు కల్పాదిత్రేతాయుగ ముఖంబున నిర్మించి ॥ 130

గీ॥ గోవు నజమును పురుషుండు గొనియ గుఱ్ఱ, మశ్వతరగర్దభంబులు ననఁగనేడు।
గ్రామ్యపశువులనధ్వర కార్యమునకు,ధాతనియమించెకుశలసంధాతయగుచు॥131

ఉ॥ ఓపరమర్షివర్య ! కమలోద్భవుండధ్వర కార్యభారసు
శ్రీపరిమాణామమొప్ప విభజించె నరణ్యపశువ్రజంబు గాం ।
తాపరలీల నెన్నికకు సప్తవిధంబుల భూతధాత్రిపై
శ్వాపదవానరద్విఖురసామజపక్షిజలేచరాహులన్ ॥ 132

సీ॥ రుజ్నివహంబు త్రివృద్రథంతరము ల, గ్నిష్టోమగాయత్రినియమవిధులు ।
యజురాగమంబుస్తోమాధ్వరత్రైష్టుభం,బులుబృహత్సామోక్థ్యముల తెఱంగు ।
సామంబు జాగతచ్ఛందంబు సోమంబు, వైరూప మతిరాత్రవర్తనంబు ।
సమధికాథర్వ మార్యమణమానుష్టుభ, చ్ఛందంబు వైరాజసారసరణి ॥

గీ॥ ఘనుఁడు రాజీవభవుఁ డనుక్రమనిరూఢి, యెసగ ప్రాక్దక్షిణప్రతీచోత్తరాస్య ।
నీరజంబులవలనఁబూని కెసృజించె, సాంద్రవిభవంబుమీరమునీంద్రచంద్ర॥133

వ॥ ఇట్లు దేవాసురపిత్రమనుష్యుల నానావిధభూతంబుల సృజించి మఱియు సంకల్పంబున యక్షపిశాచగంధర్వాప్సరోగణనరకిన్నరరక్షోవయఃపశుమృగంబుల నవ్యయవ్యయంబులైన స్థావరజంగమంబుల సృజియించె. ప్రాచీనకర్మంబులు బీజంబులుగా వేదశబ్దంబులవలన నెఱింగి నామరూపంబులు కల్పించు. ఇట్లు ప్రతిసర్గంబునందును సిసృక్షాశక్తియుక్తుండై సృజ్యశక్తిప్రేరితుండై సృజించుచుండునని చెప్పిన మైత్రేయుండిట్లనియె. 134

క॥ మునివర ! యర్వాక్స్రోతో, జనితులుమానవులు వారిజన్మంబులచెం।
పునవర్ణములునుగర్మము, లనూనగుణములును జెప్పవయ్య తెలియఁగాఁ॥ 135

వ॥ అనినఁ బరాశరుండిట్లనియె॥ 136

సీ॥ కల్పించె నాస్యపంకజముల సత్త్వైక, గుణగరిష్ఠులను బ్రాహ్మణులఘనుల।
కలిగించె వక్షంబువలన రజోగుణా, ధిక్యభాసురుల, క్షత్రియకులజుల।
నిర్మించె తొడల నున్నిద్రరజ స్తమో. వశ్యమానసుల సద్వైశ్యవరుల।
పుట్టించె పదముల భూయిష్ఠతామస, గ్రస్తవిగ్రహుల శూద్రప్రవరుల॥

గీ॥ పద్మగర్భుండు యజ్ఞనిష్పాదనార్థ, మనఘవీరలు యజ్ఞసాధనమునువ్వె।
యజ్ఞములఁదృప్తులైసురలడిగినపుడు, వృష్టియైనఁగూర్వ్రతుకుదురెల్లప్రజలు॥

వ॥ వినుతాచారులు, నైజకర్మనిరతుల్, విఖ్యాతధర్ములయ్యో।
ధనులంతఁకరణాతినిర్మలులునై ధాత్రీజనుల్‌కోరిన।
ట్లనసర్గంబపవర్గముం గనుచు వేడ్కఁబెక్కుకాలంబు లీ।
ట్లనఘు ప్రక్రియనుండ నంతట సమగ్రాశ్చర్య సంపాదియై॥ 138

క॥ హరిరూపమైనకాలము పరిపాటిం జనులయందుఁ బడవైచు సుని।
ష్ఠుగపాపబీజ మదియు, ద్ధురగతికడుఁబ్రబలె బహుళ దోషాస్పదమై॥ 139

గీ॥ కర్మతతులుఫలింపక ధర్మసరణి సాగక, విశేషసిద్ధులు సంభవింప। [కొనియె॥
కపుడుజనసంఘములకు పాపాభిభవము, మించదవ్వాదిదుఃఖముల్ ముంచు

క॥ వనగిరిజలకృత్రిమ దు,ర్గనికరములుపట్టణములు ఖర్వటములుచెం।
పెనయ రచియించియందుల,ననువుపఱచుకొనిరి తగుగృహంబులుతమకున్ ॥141

వ॥ ఇట్లు శీతాతపాదిబాధాప్రశమనంబునకుఁ బ్రతీకారంబుగా గృహాదికంబు నిర్మించుకొని జీవనోపాయంబునకై వ్రీహులు, గోధుమలు,యవలు,అణువులు,తిలలు, ప్రియంగువులు, ఉదారంబులు, కోద్రవంబులు, సతినకంబులు, మాషంబులు, ముద్గంబులు, మసూరంబులు, నిష్పావంబులు, కుళుత్థంబులు ఆఢకంబులు, చణకంబులు, శణంబులు, ననఁబదియేడు విధంబుల గ్రామ్యౌషధులు సంపాదించిరి.

ఇందు యజ్ఞార్హంబులు వ్రీహియవ మాషగోధూమాణు తిలప్రియంగు కుళు
త్థంబులన గ్రామ్యౌషధు లెనిమిదియు, శ్యామాక, నీవార, జర్తిల, గవేధుక,
వేణుయవ, మర్కటకంబులను నారణ్యౌషధు లాఱునుంగాఁ బదునాలుగోషధు
లేర్పఱించి దీనిచేఁబరాపర విదులైన మునులు యజ్ఞంబు లొనరింతురు. ఎవ్వరి
చిత్తంబునఁ బాపంబు వృద్ధింబొందు వారు యజ్ఞంబులను వేదవేద్యుండగు
శ్రీహరిని దేవతలను నిందింతురు. అట్లు వేదాదినిందకులై దురాత్ములు దురా
చారులు కుటిలాశయులునై నిరయంబునంబడి దుఃఖభాగులై యాతా
యాతంబులం బొందుదురని చెప్పి శ్రీపరాశరుం డిట్లనియె॥ 142

గీ॥ ఇట్లుజీవననిర్వాహ మేర్పడంగ, కమల గర్భుండు వర్ణాశ్రమములకఖిల।
ధర్మవర్తులలోకముల్ ధర్మములను, నేర్పువిఖ్యాతి నొందగా నేర్పరించె ॥143

సీ॥ సత్కర్మనిరతులై జరగుబ్రాహ్మణులకు, నొదవుప్రాజాపత్యపదనివాస ।
మాహవశూరతాఖ్యాతు లౌరాజుల, కైంద్రసంస్థాన సౌఖ్యంబుగలుగు ।
పరిపాటినిజకర్మపరులైనవైశ్యుల, కనువ్రేందువాయులోకాధివసతి ।
ద్విజపరిచర్యల వెలయుశూద్రులకబ్బ, నవ్యవైభవము గాంధర్వపదము ॥

గీ॥ ధర్మమర్యాద యింతైనఁ దప్పకుండ, జగము లెల్లను బాలించుసారసాక్షు ।
నక్షయాంశంబు తానగునబ్జగర్భ, నాజ్ఞ చొప్పది సుమ్ము సంయమివరేణ్య ॥144

క॥ అష్టాశీతిసహస్రవి, శిష్టమునీంద్రవ్రజంబు చెందెడిలోకో ।
త్కృష్టపదమధివసింతురు, స్పష్టత,గురుకులనివాసపరులుమునీంద్రా! ॥ 145

క॥ మానివర! సప్తఋషులున, మానత వసియించునట్టి యున్నతపదవిన్ ।
బూనికతో వసియింతురు, వానప్రస్థులు సమగ్రవైభవమొప్పన్ ॥ 146

చ॥ అనిశము నిత్యకర్మపరులై, విజితేంద్రియులై వినిష్ట వ ।
ర్తన, ఋతుకాలదార నిరతత్వమునొంది, దయార్ద్రులై, మనం ।
బున పరహింసమాని, జనపూజ్యతనొందు గృహస్థులొందువా ।
రనుపమమైనబ్రహ్మనిలయంబు వినిర్మలధర్మవిత్తమా ॥ 147

గీ॥ చంద్రసూర్యాదులైనను జనుచుఁజనుచు, మగిడివత్తురుగాని సనోన్నిచంద్ర! ।
ఎప్పుడును పునరావృత్తి మెఱుగరవని, ద్వాదశాక్షరచింతనాధన్యమతులు ॥

సీ॥ తామిస్రమును, నంధతామిస్రమును, రౌరవంబు, మహారౌరవంబు, వీచి ।
కాలసూత్రంబు, సంఘాతంబు నివియాది,గాఁ బెక్కునరకముల్ గలవు వాని ।
యందుమునుంగుఁడు రధ్వారవ్యాసేధ, కారులువేదంబు గర్హాచేయు ।
వారును నిజకర్మపర్గ పరిత్యాగు, లైనమానవులు నిట్లగుటచేసి ॥

గీ॥ మానవులు నిజవర్ణైకమార్గవృత్తి, నాశ్రమార్హసదా చారమర్హాకర్మ ।
పథము,వదలక,మెలఁగ,నిర్భరవివేక!, యైహికాముష్మికంబులనందుటరుదె ॥ 149

వ॥ సర్వనియంతయగు వాక్కాంతోపయంత, భృగుపుల స్త్యపులహప్రత్యఁగిసు లును మరీచిదక్షత్రివసిష్ఠులు ననుమానసపుత్రల, నవబ్రహ్మలసృజించి, ఖ్యాతి, భూతి, సంభూతి, క్షమ, ప్రీతి, సన్నతి, ఊర్జ, అనసూయ, ప్రసూతులనఁ దొమ్మండ్రు కాంతల సృజించి క్రమంబున భృగ్వాదులకుఁ బత్నులగానిచ్చె ॥

చ॥ మఱియు సనందనాదులగు, మానసపుత్రులు వీతరాగులై ।
కరకరిమాని, సంసృతిసుఖంబులపై కడురోసిపోవ, న ।
త్తెఱఁగునకబ్జ గర్భుఁడతితీవ్రపుఁ గోపమునొంద, భ్రూకుటి ।
స్ఫురితతదీయఫాలమున పుట్టెనుతుండొకఁడుగ్రమూర్తియై ॥ 151

గీ॥ జనన మొందుచు నతఁడురోదనముసేయు, కతనరుద్రుండు నా పేరుకలిగె నతని ।
కంత నారీనరాత్మకంబైన తచ్ఛరీరమొక్కించి యధికసంప్రీతితోడ ॥ 152

క॥ విభజించుము నిను ననియా, ప్రభుడంతర్ధానమొంద, పదపడి తన్నున్ ।
విభజింపనతఁడు పురుషుఁడు, నిభగమనయునై'రి చిత్రమిదియని పొగడన్ ॥ 153

వ॥ అప్పురుషుండు పదనొకండు భేదంబులనొంది శాంతంబులును ఘోరంబులును నైనరూపంబుల వెలసె. అయ్యంగనయు సర్వమంగళాకారంబున శాంత రూపయై వెలసె ॥ 154

ఉ॥ సంభృత సృష్టిచింతన వశంవదుఁడై, కమలాసనుండు స్వా ।
యంభువు మానసంబున ప్రహర్ష మెలర్ప సృజించి, నవ్య వి ।
స్రంభసురూపలక్షణవరక్, శతరూపసతిన్, స్వయంమనుఁ ।
సంభవ నిచ్చెనాతనికి సమ్మతిఁ బొణి గృహీతియై తగ న్ ॥ 155

వ॥ వారిర్ధతికి ప్రియవ్రతోత్తాన పాదులను పుత్రులిద్దఱును ప్రసూత్యాకూతులను రూపౌదార్యగుణాన్వితలగు కన్యక లిర్వురనుబుట్టిరి. అందు ప్రసూతిదక్షునికి, ఆకూతి రుచిప్రజాపతికి భార్యలైరి. అందు ఆకూతి రుచిప్రజాపతివలన దక్షిణ యను కన్యకను యజ్ఞనామ ధేయుండైన పుత్రునిం గనియె. వారిద్దఱును మిథు నంబైరి. అందు యజ్ఞుండు దక్షిణయందుఁ బన్నిద్దఱు పుత్రులంగనియె. వారు స్వాయంభువ మన్వంతరంబున, యామాఖ్యదేవతలైరి. దక్షుండు, ప్రసూతి యందు నిరువదినలుగురు కన్యకలంగనియె. అందు శ్రద్ధ, లక్ష్మి, ధృతి, పుష్టి, తుష్టి, మేధ, క్రియ, బుద్ధి, లజ్జ, వపు, శాంతి, సిద్ధి, కీర్తి, అను నీపదమువ్వురను ధర్ముండు భార్యలుగాఁ బరిగ్రహించె. వారి చెల్లెండ్రఖ్యాతి,సతి, సంభూతి,స్మృతి

ప్రీతి, క్షమ, సన్నతి, అనసూయ, ఊర్జ, స్వాహా, స్వధలను పదునొక్కరి క్రమంబున భృగుండును, మరీచియు, అంగిరుండును, పులస్త్యుండును, పులహుండును, క్రతువును, అత్రియు, వసిష్ఠుండును, వహ్నియు, పితరులును, భార్యలగాఁ బరిగ్రహించిరి. అందు ధర్మ్మనివలన నశ్రద్ధ, కామంబును, లక్ష్మి, దర్పంబున, ధృతినియమంబును; తుష్టి, సంతోషంబును; పుష్టి, లోభంబును, మేధ, శ్రుతంబును; క్రియ, దండంబును; నయంబు, వినయంబును; బుద్ధి,బోధంబును; లజ్జ, వినయంబును; వపువు, వ్యవసాయంబును; శాంతి, క్షమను; సిద్ధి, సుఖంబును ; కీర్తి, యశంబును పుత్త్రులగా గనిరి.అందు శ్రద్ధాసూనుండగు కామంబువలన నందియను కాంత హర్షుండను పుత్త్రునింగనియె. అతండు ధర్మ్మనకుంబాత్రుండయ్యె ॥ 156

గీ॥ పరమపుణ్యా! యధర్మ్మనిభార్యయయ్యె, హింస, వారిద్దఱికిఁగలిగె నెన్ని చూడ ।
అనృతుఁడునందనుఁడు,నిక్కృత్యాఖ్య,కన్య, వారలిద్దఱుమిథునమైభూరిమహిమ॥

వ॥ భయంబును, నరకంబును, ననునిద్దఱు పుత్త్రులను, మాయయు వేదనయు ననునిద్దఱు కన్యకలంగనిరి. అందు భయంబును మాయయు నరకంబును వేదనయు మిథునంబులైరి. అందు భయంబు మాయయందు భూతాపహారియగు మృత్యువుంగనియె. నరకంబు వేదనయందు దుఃఖంబను పుత్త్రునిఁగనియె. మృత్యువువలన వ్యాధిజరాశోకతృష్ణాక్రోధంబులు పుట్టె. అవి యన్నియు నూర్థ్వరేతంబులయ్యె. ఇవియన్నియు జగత్ప్రళయ కార్యపరుండగు శ్రీవిష్ణుదేవుని రౌద్రరూపంబులుగా నెఱుంగుము. దక్షమరీచ్యాదులగు ప్రజాపతులు సృష్టికార్యనిర్వాకుండగు శ్రీవిష్ణుదేవుని రాజసరూపంబులుగా నెఱుంగుము. మనువులు మనుపుత్త్రులు సనాత్మర్షవర్తులగు నరోత్తములు జగత్స్థితికార్యనిర్వాహకుండైన శ్రీవిష్ణుదేవుని సాత్త్విక రూపంబులుగా నెఱుంగుమని చెప్పిన మైత్రేయుం డిట్లనియె. 158

క॥ స్థితిసర్గవిలయములు ని, శ్చితగతినిత్యంబులనుచుఁ జెప్పఁబడియె నూ ।
ర్జితపుణ్యా! తత్స్వరూపము, వితతంబుగనాకుఁ జెప్పవే, కృప ననినన్ ॥ 159

చ॥ ప్రమదమెలర్పనిట్లను, బరాశరుఁ డుద్భవరక్షణాంతముల్ ।
క్రమమున రూపభేదములు గైకొనిచేయు జనార్దనుండు ని ।
త్యము మహనీయదివ్యమహిమాతిశయంబున నడ్డపాటలే ।
కమితవివేకపాకపరమాద్భుతభూరితరప్రభావుఁడై ॥ 160

వ॥ నైమిత్తికంబును, ప్రాకృతికంబును, నత్యంతికంబును నిత్యంబును నన సర్వభూతంబులకుఁ జతుర్విధప్రళయంబు గలదు. అందు బ్రహ్మశయనించిన నగుప్రళ

యంబునై మి త్తికంబు. బ్రహ్మాండంబు ప్రకృతియందు లయంబొంద నది ప్రాకృత ప్రళయంబు, యోగీంద్రులు జ్ఞానంబునఁ బరమాత్మయందు నత్యంత లయంబునొందిన నది యాత్యంతిక ప్రళయంబు. అహర్నిశంబును జంతువులు పొందు వినాశంబది నిత్యప్రళయంబు. ప్రకృతివలని ప్రసూతియది ప్రాకృత సృష్టియనంబడును. అవాంతర ప్రళయపర్యంతంబును జెప్పంబడునది నైమి త్తిక సృష్టి. అనుదినంబును సమస్తభూతంబులుం బుట్టుట నిత్యసృష్టి. అనిపురాణార్థ విచక్షణులచేతం జెప్పంబడు. ఇట్లు సర్వశరీరంబుల యందుసంస్థితుండై భగవంతుండును భూతభావనుండును నగు శ్రీవిష్ణుదేవుం డుత్పత్తిస్థితి సంయమంబులు చేయుచుండు. సృష్టిస్థితి వినాశంబులకు సర్వప్రాణులయఁదు వైష్ణవ శక్తులు పరివర్తించు. జగంబు గుణత్రయ మయంబును బ్రహ్మశక్తిమయంబును నై యుండు. ఇట్లెఱింగినమర్త్యుండు పునరావృత్తి నొందఁడు ॥ 161

ఉ॥ ఆది పితామహుండు తనయంతటి పుత్రకుఁగాంతు నంచు న।
త్యాదృతినుండ నవ్విభుని యంకమునందు జనించె పుత్రుఁ డు।
న్మాదుఁడు నీలలోహితుఁడనఁ, బడినేడ్చె నతండు భీతిసం।
పాదకుఁడై యుపద్రవము పాటిల సద్ద్విజ వంశవర్ధనా ! ॥ 162

క॥ ఏమిటికేడ్చెదవని తనుఁ, దామరసప్రభవుఁడడుగఁ దడయక నాకున్।
నామమిడుమనిన రోదన, సామగ్రిరుద్రుఁడనఁగఁజనుదనిపలికెన్ ॥ 163

గీ॥ రోదనము మానుమనిననారుద్రుఁడేడుఁ మార్లు మఱియును నేడ్వ నమ్మహితమతికి।
నామసప్తకమిడియె విన్నాణమమర, నబ్జగర్భుఁడుమానికులాగ్ర గణ్య ॥ 164

క॥ స్థానములునందనులు బ,త్నీనివహములుగలుగఁ జేసె నిపుణుఁడువాక్కాఁ ।
తానాఘుం డైనమండ్రకు నానందరసార్ద్ర హృదయుఁడై మునినాథా ॥ 165

వ॥ అవియును భవుండు, శర్వుండీశానుండు, పశుపతి, భీముం డుగ్రుండు, మహా దేవుండన నేడు నామంబులు రుద్రునకువెలయు. సూర్యుండు, జలంబు, భూమి, వాయువు, వహ్ని, ఆకాశంబు, దీక్షితుండగు బ్రాహ్మణుండు సోముండుననఁ గ్రమంబున రుద్రాదులకుఁ దనువులయ్యె. సువర్చల, ఉమ, సువికేశి, అపర, శివ, సాహా, దీక్ష, రోహిణి యనునెనమండ్రు క్రమంబునభార్యలైరి. శనైశ్చరుండు శుక్రుండు, లోహితాంగుండు; మనోజవుండు, స్కందుండు, సర్గుండు, నుత్తా నుండు, బుధుండునన పుత్రులైరి; దీనిపుత్రపౌత్రులచే జగంబు పూరితంబయ్యె. ఏతత్ప్రభావుండగు రుద్రుండు సతీదేవిఁ దనకుభార్యగాఁ గైకొనియుండునంత॥

ఉ॥ దక్షునివిూఁదికోపమునఁ దాళక యాసతి యోగచాతురీ।
దక్షిత మేను వ్రోవిడిచి, తాహిమవంతుని పుత్రియైన,ఫా।
లాక్షుఁడు పెండ్లియాడెఁ బ్రియమార, నుమాసతి, నాత్మవీథిఁ బ్ర।
త్యక్షముతన్నఁగోరు వికచాంబుజ పత్రవిశాలలోచనన్ ॥ 167

గీ॥ ధాతయు విధాతయు నన ఖ్యాతులైన, సుతులనిద్దటి పంకజాక్షునకు మహిషి।
యైనశ్రీదేవిగాంచెసంయమివరుండుభృగుఁడుఖ్యాత్యాఖ్యగలతనమగువయందు॥

వ॥ అనిన మైత్రేయుండి ట్లనియె ॥ 169

క॥ శ్రీతరుణిదుగ్ధసాగర, జాతయనుచుఁ జెప్పుదురు, నిజంబుగమీరల్ ।
ఖ్యాతికి భృగునకుసుతయం, చీతఱిఁజెప్పితిరి దీనినెటిగింపఁ దగున్ ॥ 170

వ॥ అనిన, బరాశరుం డి ట్లనియె ॥ 171

గీ॥ నిత్య సుమ్మా జగన్మాత నీరజాయ, తాక్షునకు, ననపాయని యనఘుచరిత।
భర్తకై వడితానునుబ్రచురలీల, వెలయునీలోకములయందునలఘుమహిమ॥172

సీ॥ అర్థంబు, పంకజాతాక్షుండు, వాక్కు,ప ద్మాలయసుమ్మ, సంయమివర్యా।
బోధ, శ్రీవిష్ణుండు, బుద్ధిశ్రీకామినీ, మణి సుమ్మ కమలసంభవకులీన।
ధర్మంబు, చక్రగదాపాణి, సత్క్రియ, సాగరోద్భవ, సుమ్మయోగివర్య।
స్రష్ట కైటభదైత్యసంహారి, సృష్టి,ల క్ష్మీమానవతిసుమ్మ శిష్టచరిత ॥

గీ॥ భూమిధరుఁడబ్జనాభుండు, భూమి కమల; యిభపరిత్రాత సంతోష, మిందిరావ।
ధూటితుష్టి, రమాధినాథుండు కామ, మబ్జకరయిచ్చ, సుమ్మ విప్రాగ్రగణ్య॥173

వ॥ శ్రీవిష్ణుండు యజ్ఞంబు, శ్రీకాంత దక్షిణ, జనార్దనుఁడు పురోడాశంబు; రమాదేవి, యాజ్యాహుతి; మధుసూదనుండు, ప్రాగ్వంశంబు; లక్ష్మి, పత్నిశాల; శ్రీహరి, యూపంబు, వారిధినందనచితి; భగవంతుండు, కుశంబు; పద్మావాస,యిధ్మ; సారసాక్షుండు, సామంబు; పద్మ,ఉద్గీతి, వాసుదేవుండు, హుతాశనుండు ; హరిప్రియ, స్వాహా ; జగన్నాథుండు, శంకరుండు, ఇందిర, గౌరి ; దామోదరుండు, సూర్యుండు ; లోకమాత, ప్రభ ; వైకుంఠుండు, పితృగణంబు; సంపత్కాంత, స్వధ ; హృషీకేశుం, డాకాశంబు ; మంగళదేవత, ద్యోవీథి ; శ్రీధరుండు, శశాంకుండు ; పద్మమందిర, కాంతి ; వాసుదేవుండు, వాయువు ; మదనజనయిత్రి, జగచ్ఛేష్ట; గోవిందుండు,సాగరంబు; చంద్రసహోదరి, తద్వేల; గరుడధ్వజుం, డింద్రుండు; ఇందిరాదేవి, యింద్రాణి; మధుసూదనుండు, యముఁడు; కమలమందిర తత్కాంత; మాధవుండు, ధనేశ్వరుండు; మారజనని, బుద్ధి ; కేశవుండు, వరుణుఁడు ; పుండరీకవిష్టరవరుణాని ; దైత్యాంతకుండు,

సేనాని, క్షీరాబ్ధితనయ, దేవసేన ; పీతాంబరుం డవష్టంభంబు, విష్ణుమహిషి, శక్తి; పురుషోత్తముండు, నిమేషంబు ; హరివక్షోనివాసిని, కాష్ట ; త్రివిక్రముండు, ముహూర్తంబు ; మానారీరత్నంబు, కళ ; పుండరీకాక్షుండు, ప్రదీపంబు ; అరవిందమందిర, జ్యోత్స్న ; పాంచజన్యధరుండు, ద్రుమంబు ; శోభనదేవత, లత ; విష్వక్సేనుండు, దివసంబు ; వైష్ణవి, విభావరి ; కృష్ణుండు, వరుండు ; వారిజాలయ, వధూమణి ; ఉపేంద్రుండు, నదంబు ; నలినపాణి, నది ; అచ్యుతుండు, ధ్వజంబు ; అబ్జగేహిని, పతాక ; నాగశయనుండు, లోలుండు ; నలినాసన తృష్ణ ; ధరణీధరుండు, రాగంబు, రమాకాంత, రతి ; యివ్విధంబున ॥ 174

ఉ॥ ఎన్నని చెప్పెదన్నని కులేశ్వర ! పూరుషరూపధారు లె
న్నన్నియుఁ బంకజోదరుని యాకృతులంచు దలంచు, స్త్రీత్వసం ।
పన్నము లెన్ని భావములుపాటిలు, నన్నియు పద్మమందిరా
సన్నుత మూర్తులంచు, మదిఁజక్కఁదలంచు, మచంచలస్థితిఁ ॥ 175

ఉ॥ శ్రీసతిపుణ్యగాథ మునిశేఖరుఁడైన మరీచిచెప్ప, ను
ల్లాసముతోడ వింటి, నదిశ్లాఘ్యము, నీకెటిఁగింతుఁ దొల్లి దు।
ర్వాసుఁడు, శంకరాంశజుఁ డవారితదుర్భరసత్తపో విభా
భాసిత విగ్రహుండు, పరిపాటిఁ జరించె వసుంధరాస్థలిఁ ॥ 176

సీ॥ గురునితంబాభోగ పరిణద్ధమేఖలా, మణి ఘంటికలు, వాద్యమహిమఁజూప
వదనాబ్జసౌరభ్య వాంఛామిళద్భృంగ, రావముల్, గేయకార్యము ఘటింప ।
పరిచలన్నవపాణి వరమణి కంకణో, త్కర నిక్వణంబులు, తాళగింప
కొదమ తెమ్మెరల సోకునవాలిమున్గురు, లలికభాగమున, నృత్యంబు సలుప ॥

గీ॥ అలసగతులకు, కాయంచ లాసపడఁగ, పృథుకుచభరంబునకు మధ్యరేఖ వణఁక।
కమ్మ విరిదండతాల్చి మార్గమునవచ్చె, నొక్కవిద్యాధరాంగనయక్కజమున॥177

క॥ ఆ కుసుమదామ సౌరభ, మాకారిత మధుపనివహ మవ్వనమెల్లన్ ।
ప్రాకటగతి వాసింపఁగ, నా కమలభవోపమానుఁ డంగనకనియెన్ ॥ 178

ఉ॥ " అండజయాన ! నీకు శుభమయ్యెడు, నాకు నొసంగరాదె, పూ
దండ " యనన్, లతాంగి కరతామరసంబులుమోడ్చి, " మీరు గై ।
కొండు, లతాంతదామ మిదిగో " యని యిచ్చి నమస్కరింప, మ
త్తుండును బోలెఁగైకొని, సదోహలుఁడై తలఁదాల్చి పోవఁగన్ ॥ 179

సీ॥ కూడి ముప్పదిమూఁడుకోటులు దేవతా, సంఘములిగుల హెచ్చరికఁగొలువ
తాళ మేళ ప్రాప్తిఁదప్పక హాహాది, గంధర్వనాథు లుత్కంఠఁబొడ।
చోద్య వేద్యముగ రంభాద్యప్సరోంగనా, మణులు లాస్యైక సంభ్రమముచూప
జయజయజీవేతి శబ్దాయమానయై, విద్యాధర శ్రేణి వినుతిసేయ॥

గీ॥ వేలసంఖ్యకుమిగులుమత్యాలగొడుగు,లమితచామరములుదాల్చి యమరవరులు।
గొలువఁబాలోమితోనభ్రికుంజరాధి, రూఢుఁడై వచ్చెనటకు మరుత్ప్రభుండు॥

వ॥ ఇట్లు స్వేచ్ఛాగతుండైన యాఖండలుంజూచి ప్రచండతపోమద శౌండుండగు నమ్ముని మార్తాండుండు, నిజజటా మండలి మండనంబైన యప్పువ్వుదండఁదిగిచి దేవమండలేశ్వరుపై విసరివైచిన నతండును మెండుకొన్న యహంకారంబున మనఃపంకజం బశంకంబైయుండ కరాంకుశఁబున నందుకొని మరంద బిందు నందదిందిందిరవంది బృందసుందర గీతికారామంబైన యద్దివ్య కుసుమదామంబు దిగిచి కైలాస శిఖరంబుజుట్టిన జాహ్నవియనం దగునట్లుగానుద్దామ మదస్తో మాభిరామంబులగు సామజకుంభంబులం జుట్టిన బెట్టువదరు ముదురుం దుమ్మెద పదువుల రొదకుచెదరి యమ్మదకలభంబుదిరిపడి, వడిం, గరంబునఁ దిగిచి మధుంకరమలీమసాకారకల్యంబగు నమ్మాల్యంబు కరగళితనిగళనోపమాన సాక్ష్యలంబుగా ధరణింబడవైచి యేచిన, మదాంధకారంబు ఘోరంబుగాఁ, బెచ్చుపెరిగి, రెచ్చి, పదంబులబెట్టుమట్టి, పుట్టిన కోపచాపలంబున, సాటోపంబుగాఁ, బుచ్చికొని, విసరి, వియచ్చరకోటిపై, వైచి, యద్దెసకుం, గవిసిన, కొవ్వుననార్చి, దేవసంఘంబులు, వెకలి పికవికలై చెదరిపఱవ నీక్షించి, సహస్రాక్షుండ క్షీణసంరంభంబునఁ గుంభమధ్యం బంకుశంబున నాన్చిన నసూన శోణితధారలు కటంబుల నుత్కటంబుగా, నుదీర్ణ కర్ణోపాంత కాంత విద్రుమ గుళుచ్ఛ ఛాయాకారంబుగా జారినఁ జేరిన కోపాటోపంబు మున్మరంబుగ క్రమ్మఱం బుచ్చుకొని యుచ్చైర్నాదంబున మేదినివైచి పాదంబులు రాచి ఘీంకారంబుచేసి నిలిచినంజూచి, వాచంయమీంద్రుఁడు రుంద్రరోషనిస్తంద్రుండై యింద్రున కిట్లనియె॥ 181

క॥ స్వారాజ్యపద మదాంధుడవై, రాజసమున, మదీయహస్తార్పిత మా।
లారత్న మిచ్చుమెచ్చుక, యీరీతిఁ బాఱవై తువే కుటిలాత్మా॥ 182

ఉ॥ సాగిలిమ్రొక్కి, దేవరప్రసాదము సుమ్మనివేడ్కతో శిరో
భాగముచేర్పకేనొసగు భవ్యరమాస్పద పుష్పదామ మీ।
లాగునఁ బాఱవైచితివలచ్యము చేసిటుగాన సంపదా
భోగమువాయు మూడుజగముల్ ప్రభుఁడౌ నినుగూడ వాసవా॥ 183

క॥ నను నన్యులతో సరిగా, మనమునఁ దలఁచితివ్వె, కుపితమానసుననన్నున్ ।
గనివణకు జగములిపుడే, యనువున నీకింత చులకనై తిఁ జెపుమా ! ॥ 184

క॥ అనవిని సురపతియును, గ్రక్కునఁ గరి దిగనుఱికి, మానికుంజరుపదముల్ ।
తనమాళి సోకమొక్కిచు, ననునయవచనములు వలుకనమ్ముని వలికెఁ ॥ 185

చ॥ పదరులుమాని పొ మ్ముడుపవచ్చునె యెవ్వరికైననన్ను, నా
హృదయమునందు లేదుదయయెంచగ నించుకయైన, తాల్మిచెం ।
దదు మదినెంత తెచ్చికొనినఁ, భువనత్రయ జంతుసాధ్వస
ప్రదుని నెఱుంగవే నను, పురందర, ! యెందఱు లేరు తాపసుల్ ॥ 186

గీ॥ గౌతమాదులు మునులు నీకడకుఁజేరి, కలవిలేనివి నొక కొన్నిపలుక, లేని ।
చేవ యెక్కించుకొని యెంతచేసితింద్ర, ! యెఱుగవే నన్ను దుర్వాసు నిద్ధతేజు ॥

సీ॥ తరుణారుణచ్ఛాయదారొక్కు ఘనదీర్ఘ జటలుజ్జ్వల తీక్ష్ణజ్వాలములుగ
భయదకేతు ప్రభం, బక్కుననగు, నటద్భ్రికుటిధూమ విస్ఫూర్తిగాఁగ ।
లోకనదద్యుతిఁ గుచ్చించు కనుచూపుగము లురు విస్ఫులింగములఁ బోల
స్తనిత నాదముఁగేరు దంతసంఘట్ట నారావంబు చిటచిటార్భటులుగాఁగ॥

గీ॥ పేర్చుకార్చిచ్చునఁగ మహాభీకరోగ్ర, మూర్తియైవచ్చు, ననుజూచిముజ్జగముల ।
వారు భయమందికందని వారుగలరె, చెనటివైయింద్ర ! యిట్లులచేసితీవు॥ 188

క॥ అటునిటు నీవిప్పుడు, తటవెటమాటలు కొన్నియాడవిడుచునె, యస్మత్ ।
పటుకోప తీవ్రదహనో, ద్భటకీలాజాలతాప భరమును రేంద్రా ॥ 189

గీ॥ ఎన్ని చెప్పిననైననే నిప్పుడాడు, మాటదప్పునె, నీవనుమానముడిగి ।
నాగపతినెక్కి దేవతానగరమునకు, పొమ్ము దేవేంద్ర ! యీవట్టిబూమె లేల॥ 190

క॥ అనిపరుషోక్తులుపల్కుచు, చనియెన్ మునిపతి, యధేచ్ఛ, శతమన్యుఁడు గ్రక్కున నభ్రగజము నెక్కుక, యనుపమఖేదమునఁబోయె నమరావతికిన్ ॥ 191

వ॥ అంత॥ 192

సీ॥ నిశ్చలపుణ్య తపశ్చర్యలుడివోయె, సవనతంత్రంబులు సాగవయ్యె
ఫలియింపవయ్యె వృక్షులతాదు లామ్నాయ శాస్త్రపాఠంబులు జరుగవయ్యె ।
ప్రాణివర్గములు సుర్బలవృత్తులయ్యె, సనాతనధర్మముల్ నడుపవయ్యె
కామలోభాదు లగ్గలమయ్యె వగ్రహావ్యాప్తి సర్వవిశేష మల్పమయ్యె ॥

గీ॥ పాకదమనుండు సురలు నిశ్శ్రీకులైరి, లోకములు, లేమిచేత, చికాకుపడియె ।
హరిహయకృతాపరాధకుప్యన్మనీంద్ర,చంద్రయుంద్రభయంకరశాపమహిమ॥ 193

వ॥ ఎచ్చట సత్యంబుగల దచ్చటలక్ష్మినిలుచు. ఆ సత్యంబును లక్ష్మినను సరించు. లక్ష్మీరహితులకు సత్యంబెక్కడిది. సత్యంబు లేకున్న గుణంబులు గలుగనేర్చునే. గుణంబులు లేకున్న పురుషులకు బలశౌర్యాద్యభావంబు సిద్ధంబగు. బలశౌర్యాది వివర్జితుండు సకలజనంబులకు లంఘనీయుండగు. అట్లు సర్వజన లంఘితుండు ప్రసిద్ధుండయ్యును అపధ్వస్తమతియగు. ఇట్లు త్రిలోక్యంబు నిశ్శ్రీకంబును సర్వ గుణవివర్జితంబును నగుచుండ, నిశ్శ్రీకులగు దేవగణంబులతోఁ దాదృశులగు దైత్యదానవులు రణోద్యోగంబుచేసిన పరాజితులై పురుహూతహుతాశన పురోగములైన త్రిదశులు పితామహు శరణంబుచొచ్చి యథావృత్తంబగు నిజ వృత్తాంతంబు విన్నవించిన వారలనాదరించి విరించి యిట్లనియె॥ 194

చ॥ పరముఁ, బరాపరేశ్వరు శుభప్రభవర్థను దైత్యమర్దనున్
వరదు జగద్భవస్థితి వినాశనకారణు దుఃఖదారణున్ ।
నిరఘు ప్రజాపతీశ్వరుని నీరజనేత్రుని దివ్యగాత్రునిన్
శరణమువేడు దీక్షణమ, సత్యమునిమ్మకు శుభంబు గల్గెడిన్॥ 195

చ॥ అనియని యంత సంభ్రమ నిరంతరతాంత నితాంత చింత బా
యని మునిదేవతల్ గొలువ నంబుజగర్భుడు నిర్భరత్వరన్ ।
చనిచనితానుమోదము లెసంగ గనుంగొనె శుభ్రతావిమో
హన ఘనవీచితల్ప సుఖితార్జునసారథి, క్షీరవారిధిన్ ॥ 196

వ॥ ఇట్లు క్షీరాబ్ధిగాంచి, విరించి, తదుత్తర తీరంబాశ్రయించి సాష్టాంగ నతి గావించి, యంజలిపుటంబులు ఫాలంబులంగీలించి, పంచాస్త్రగురు నుద్దేశించి యిట్లని వినుతించె॥ 197

చ॥ సరసిజనాభ, సర్వగత, సర్వశరణ్య, యనంతనామ, య
క్షర, యజ, యవ్యయాత్మక, సుఖప్రద, భూధర, లోకధామ, భా।
స్వర, శరణాగతార్తిహర, చక్రగదాధర, దేవదేవ, నీ
చరణసరోరుహంబులకు సాగిలిమ్రొక్కెద నిష్టసిద్ధికిన్ ॥ 198

గీ॥ ఆదరమున ముముక్షువులైనయోగు, లాత్మదలఁతురు నిన్ను మోక్షార్థులగుచు ।
అరయప్రకృతిగుణములునీయందు లేవు, శుద్ధసత్వాత్మ,మముకృపఁజూడవయ్య ॥

సీ॥ కాలమై, శక్తియై, కారణంబై, కారణమునకు కారణత్వము వహించి ।
కార్యమై, కార్యసంఘాతంబునకు కార్య, మై సర్వభూతాత్మయై వెలింగి ।
భోక్తయై, భోజ్యమై, వ్యక్తయై, సృష్టయై, సృజ్యమై యఖిలకర్తృత్వమొంది ।
బోద్ధయై, బోధమై, బోధ్యమై, యవికారమై, స్థూలసూక్ష్మతాప్తినొంది ॥

గీ॥ శంకరుఁడునేను నింద్రాదిసకలసురలు, తెలియఁగాలేనిమహిమచేఁదెలివినొందిl
పరగునెయ్యది యవ్విష్ణుపరమపదము మదితిరంబుగనిల్పిమ్రొక్కెదముభ క్తి॥

క॥ వనజజుఁడన, శంకరుఁడన, వనజోదరుఁడనఁగ, భువనవందిత! యయ్యో l
యనువుల వెలయుదు వఘనా, శన! తావకమహిమఁబొగడ శక్యమెకృష్ణా ! ! ॥

వ॥ భవదీయదత్నన సూర్యోదయంబున నన్మన్నయన కమలంబులు తెలివినొందుం
గాక, అని పలుకు పితామహుని పలుకులువిని యనిమిషపతి పురోగములైన
సురలు సాగిల్మ్రొక్కి యుచ్చైర్నాదంబున నిట్లని స్తుతియించిరి ॥ 202

గీ॥ మాకునధిపతియైన బ్రహ్మయునుదెలియ, జాలఁడట నీపరమపదం బేలతెలియ l
శక్యమగుమాకు నీవప్రసన్నదృష్టిఁ, జూచిదర్శనమొసఁగుమచ్యుతముకుంద॥203

వ॥ తదనంతరంబ బృహస్పతి పురోగములైన మునులిట్లని స్తుతియించిరి ॥ 204

క॥ ఆద్యుఁడవు యజ్ఞపురుషుఁడ, వాద్యంత విహీనుఁడవు సమస్తాగమసం l
వేద్యుఁడవు సృష్టిపతివన, వద్యుఁడ వమితుఁడవు సకలవంద్యుఁడ వెందున్ ॥ 205

వ॥ ప్రసన్నుండవై దర్శనమొసంగుము ॥ 206

సీ॥ ధాతయీతండు, పద్మామనోహర! త్రిలోచనుఁడీతఁ డుత్పుల్ల వనజనేత్ర !
పూషయీతఁడు సుధాంభోరాశిశయన! వైశ్వానరుండతఁడు దివ్యప్రభావ l
పాకారియితఁడు నిర్భరకృపాసంవేశ, యాదోధిపతి యీతఁడసురదమన
ధనుదుఁడీతఁడుత ప్త కనకసుందరచేల, యక్షరాజితఁడు విహంగగమన ॥

గీ॥ సాధ్యమరుఁదశ్వి వసువిశ్వసంజ్ఞసురలు, వీరుసర్వేశ! నిజపరివారసహితు l
లగుచువచ్చిరి మిముఁగొల్వ నాదరించి, దృష్టిగోచరుఁడవు గమ్ముదేవదేవ ॥207

వ॥ దైత్యసేనా పరాజితులమై వచ్చి దేవరవారి శ్రీచరణంబులు శరణంబు జొచ్చి
తిమి రక్షించుమని ప్రార్థించిరాసమయమున ॥ 208

సీ॥ ఎదబొదల్ సిరిమేనినొదగు నుంజాయల, మక్కడించినవైఁడి మణుగువాని
తళుకుదంతముల, నిద్దపురుచిచ్ఛటలని, స్నడియైనకలికిలేనగవువాని l
మేలిడాల్చల్లు కెంగేలి చిందపుతేట, నీల్గిన చుట్టువాల్తెఅగువాని
తెలిగన్నుగొనలజూపులఁ జాలకళలెక్క, నక్రకుండల సమున్నతులవాని ॥

గీ॥ చతురకలశాంబునిధి సుధాసౌధవీథి, జిలుగుదరగలముత్యాల చేర్లుసిరుల l 209
నలరుఫణిరాజు తూగుటుయ్యాలఁ దూఁగు,వానిశ్రీజానిగనిరివాగ్వరుఁడు సురలు॥

వ॥ ఇట్లపూర్వరూప సంస్థానంబై తేజోరాశియగు పుండరీకాక్షునీక్షించి పితా
మహపురోగములు మ్రొక్కి "దేవా ! బ్రహ్మేంద్రాది సురగణంబులు నీవ,
యజ్ఞవషట్కారోంకారంబులు నీవ, ఇజ్జగంబంతయును నీవ, వేత్తయు, వేద్యం

బును నీవ, దైత్యనిర్జితులమై యా ర్తినొంది నిన్ను శరణంబుజొచ్చితిమి. నీ
తేజంబున మమ్ము నాప్యాయనంబు నొందిం చి రక్షింపుము ॥ 210

క॥ నినుగొలిచి నపుడతోలఁగున్, ఘనతరదుఃఖములు శుభముగల్గును పాపా ।
ఘనివృత్తియగును, వికసిత, వనజాయతనేత్ర భక్తవత్సలకృష్ణా ॥ 211

క॥ అనియిట్లు సురలువలుకఁగ, వనజాయతలోచనుం డవారితకరుణా ।
వినుత కటాక్షేక్షణములఁ, దనియఁగ సురకోటిఁజూచి తానిటనియెఁ ॥ 212

ఉ॥ ఓసురలార నాదగుసమున్నత తేజముచేత మీకు ను
ల్లాసముచేయుదున్ గడునలంఘ్యము విప్రునిమాట తప్పదా ।
యీసమనాక యోషధిచయం బఖలంబును దెచ్చివైచి ని
స్త్రీసమునన్ బయోజలధిద్రచ్చుఁడు హెచ్చగుమీకు సంపదల్ ॥ 213

క॥ మీరునుదైత్యపతులు త,త్ప్రారంభముతోడ మందరము మంథము, న ।
ర్వోరగపతివాసుకిత్రా, డారూఢింజేసి చేయుఁడబ్ధిమథనమున్ ॥ 214

సీ॥ అసురలసామో క్తి నలరించి యమృతంబు, మీకుసగంబని మేరచేసి
మత్సహాయతనబ్ధి మథియించి యమృత,లాభముగాంచి యసురులఁబరిహరించి।
వినుత సుధాపానమున బలాఢ్యత,మించి యమరత్వసిద్ధి నిత్యముగఁగాంచి
శత్రివర్గముల వాంఛారూఢినిర్జించి, నిఖిలసంపదలు బూనికవరించి॥ [ధమున।

గీ॥ యలరెదరు; పొండుసురలారయనిన మ్రొక్కి, చని; రమాపతియాన తిచ్చినవి
క్షీరవారాశిలోన నక్షీణమహిమ, నోషధులువైచి మథియించిరురుబలమున ॥

వ॥ ఇట్లు మందరంబు కవ్వంబుగా వాసుకి నంకత్రాడుగా క్షీరాబ్ధిమథించు
నప్పుడు దేవతలువుచ్ఛంబును దైత్యులు శిరంబునుబట్టిరప్పుడు విషదిగ్ధ నిశ్వాస
వహ్నిచే నపహృతకాంతులై యసురులునిస్తేజులైరి. తన్ముఖనిశ్వాస వాతా
హతిందూలి వలాహకంబులు పుచ్ఛోపరిభాగంబునం బొగులుగట్టి వర్షింపంద
ద్వర్ష ధారాప్యాయితశరీరులై సురలుబలసంపన్నులై యుండిరంత ॥ 216

ఉ॥ మందరభూధరంబుదధిమధ్య నిమగ్నముగాకయుండ, గో
విందుడు క్రిందుకూర్మమయి వీపునఁదాల్చి, సుర వ్రజంబులో ।
నం, దనుజాతిలోన గగనంబున నొక్కొకరూపుదాల్చి, త
న్మందబుగానకుండ, కలశాబ్ధిమథించె నదృశ్యరూపుఁడై ॥ 217

క॥ సురలకునసురలకును, న య్యురగశ్రేష్ఠునకు పంకజోదరుఁ డొసఁగెఁ ।
వరనిజతేజోబలవి, స్ఫురణమున, ననూనబలము, భూరివివేకా ॥ 218

వ॥ ఇట్లు మథించుచుండ క్షీరాబ్ధియందు ॥ 219

క॥ సురలు వినుతింపమానీ, శ్వరులుత్సాహంబునొంద, సకలమనుజులుఁ ।
పరమానురాగ రససం, భరితులుగా, సురభి, యజ్ఞమాన్య, జనించెఁ ॥ 220

క॥ భూరితర నిజసముత్కట, సౌరభమెల్లెడలను వెదజల్లుచు పారా ।
వారాంతరమున నప్పుడు, వారుణియుదయించె దైత్యవర్గము చెలఁగఁ ॥ 221

సీ॥ కాంక్షితప్రదము సద్గంధంబు, దివ్య కాంతాసౌఖ్యదము కల్పతరువుపుట్టె
ధవళరూపము, చదుర్దం త నితాంత సతాఁంతికాంతము దివ్యగంతిపుట్టె ।
రాజభాస్వరము, ధారాజితా నిలతర స్తంత్రముచ్చైశ్ర వోశ్వంబుపుట్టె
మదవతీ వదనోపమము సుధారసకరండము పూర్ణచంద్రమండలముపుట్టె ॥

గీ॥ అప్సరఃకోటివుట్టె దివ్యామృత ప్రపూర్ణకుండికబూని యంభోజనేత్ర ।
మూర్తిధన్వంతరియనంగ స్ఫూర్తివెలయ, పుట్టెమంథక్షుభిత మహాంభోధిలోన॥

క॥ అక్కజముగ దేవాసురు, లుక్కున, వడి, బట్టితిగుచు నుద్ధతులకడుఁ ।
త్రొక్కుడువడి, వాసుకి, వడి, గ్రక్కినగరళంబు భోగిగణములు గొనియెన్ ॥

వ॥ అంత ॥ 224

సీ॥ శృంగారలక్ష్మిమూర్తి వహించెనో యనమెఱుఁగుఁ దీఁగనదల్చు మేనువెరయ
తతసుధాచ్ఛాయ సుస్మితభూయమందెనో యనఁగవెన్నెలఁగేరు హాసమొప్ప ।
కలువచాయలు, చూపుగములయ్యెనోయన కాముతూపులనేలు కన్నులమర
అబ్జుండువదనతాదాత్మ్యంబు నొందెనోయన తమ్మిఁ దెగడువక్త్రాబ్జమమర ॥

గీ॥ మానితాంభోరుహాస నాసీనయగుచు, శ్రీకరకరాంబుజముల నాళీకయుగము ।
పూనికళ్యాణ విభవసంతానదాన, కాంత, శ్రీకాంతవచ్చె సాగరము వెడలి ॥225

ఉ॥ అప్పుడు దిక్కరుల్ నిజకరాగ్రములన్, సురనిమ్నగాది పు
ణ్యాప్పరిపూర్ణ హేమకలశావళులెత్తి జగత్సవిత్రిన ।
య్యప్పతికన్యకన్ పరమహర్షముతో నభిషిక్తఁజేసెన
య్యొప్పిదమెల్లలోకముల కుత్సవదాయకమయ్యె నయ్యెడన్ ॥ 226

ఉ॥ ఆడకువారిరాశి, పురుషాకృతితో జనుదెంచి యెన్నఁడున్
వాడనిదివ్య హేమమయవారిజమాలిక తెచ్చియిచ్చె, కా ।
పాడుమువమ్ము నేమరకుమంచు రమారమణీలలామ కా
మ్రేడితభక్తియుక్తిగల ప్రేమనికామగతిన్ జెలంగఁగన్ ॥ 227

గీ॥ తళుకులెల్లెడ జిందుకుందనపుపనుల, ప్రచురదివ్యమణీ కలాపములఁదెచ్చి ।
అమ్మహాదేవికర్పించె నపుడుభక్తి, వినయసంభ్రమరసవర్తి, విశ్వకర్త. 228

చ॥ స్మరజనయిత్రి, యప్పుడు ప్రసన్నమనోంబుజయై విలేపనాం
బరసుమదామభూషణ సమంచితమై, సురలెల్లఁజూడ శ్రీ।
హరియురమెక్కిచూచె జగమంతయు నంశుమదంశుజాల భా
స్వరసరసీజ పత్రవిలసన్నయనాంచల చంచలేక్షులన్ ॥ 229

క॥ గంధర్వులుపాడగ, నమృతాంధస్తరుణీగణంబులాడగ, మాపు।
ప్పంధయవేణీమణి, యతిబంధురగతిసురుల విన్నపములాలించెన్ ॥ 230

వ॥ ఇట్లు పుండరీకాక్షు వక్షస్థలనివాస లక్ష్మీకటాక్షవీక్షా నిరీక్షితులై సహస్రాక్షపు
రోగములగు దేవతాభ్యక్షు లక్షీణనిర్వృతిఁబొందిరి, వందిరి. ముకుందచరణార
విందవిముఖులై నముచిప్రముఖులు లక్ష్మీకటాక్షంబునకుంబాసి రేసి ధన్వంతరి
కరస్థయగు నమృతకుండికయెడిసి పుచ్చుకొనిన నచ్యుతుండు కపటమోహినీ రూప
ధరుండై వారివంచించి నిషేధ విబుధులకొసంగిన తదీయపానంబున బలసం
పన్నులై యన్నిశాచరులందోలిన పాతాళంబువట్టిరంత, అనంతునకు మ్రొక్కి
గ్రక్కున నమరులమరావతికింజనిరి. సూర్యుండవార్య తేజోధుర్యుండయ్యె.
నక్షత్రంబు లక్షీణకాంతి పాత్రంబులయ్యె. అగ్నులనుద్వగ్న జ్వాలాలగ్నంబు
లయ్యె. ధర్మమార్గంబులునిర్మలత్వానర్గళంబులయ్యె. శక్రుండవక్ర పరాక్రమం
బున లక్ష్మీకటాక్షజుష్టంబగు విష్టపత్రయంబేలుచు స్వారాజ్య సింహాసనస్థుండై
కరగృహీత కనకారవిందయగు నిందిరాదేవి నిట్లనిస్తుతియించె ॥ 231

గీ॥ పద్మవదన, పద్మపత్ర సుందరనేత్ర, పద్మసద్మ పద్మభాస్వరకర।
పద్మనాభుదేవి పద్మపూజాప్రియ, నఖిలలోకజనని నాశ్రయింతు ॥ 232

శా॥ శ్రద్ధామేధలు, భూతినీతిగతులున్, స్వాహాస్వధాసత్క్రియా
సిద్ధుల్, యజ్ఞరహస్యవిద్యల, పరిజ్ఞేయత్రయీవార్తలున్।
బుద్ధిప్రస్ఫుటదండనీతులును, నీపుణ్యాకృతుల్, శ్రీసుసం
బద్ధాశ్లేషులఁ జూడవమ్మ! ననుపద్మా! పద్మనాభప్రియా ॥ 233

గీ॥ నీవయిజ్జగమెల్లను నిండియుండు, దీవుతక్కంగ నన్యులకెక్కఁ దరమె।
యజ్ఞమయమునుయోగి చింత్యంబునైన, సారసాయతనేత్ర వక్షస్థలంబు ॥

క॥ నీచేవిడువంబడి, యతి; నీచత్వముబొంద జగము నీవిపుడు సుధా।
వీచుల నగు కనుచూపులఁ, జూచిననీక్షణమె సకలశుభములు గాంచున్ ॥ 235

క॥ దారసుతాగారమహో, దారసు హృద్ధాన్య ధనవితానములు శరీ।
రారోగైశ్వర్యాదులు, చేరున్నీచూపు మహిమ చే మనుజనకున్ ॥ 236

ఉ॥ తల్లివినీవు జీవులకుఁ, దం డ్రివయోరుహా లోచనుండు, మీ
రెల్లజగంబునిండి, సుసమృద్ధతనుండుదు రస్మదీయహృ।
ద్వల్లభ మైన కాంక్షితమవశ్యమునిచ్చి దయావిమిశ్రసం
ఫుల్లకటాక్షవీక్షణసమూహములన్ననుఁ చూడుమిందిరా॥ 237

గీ॥ కమలసదన! మామక ధనమందిరగోష్ఠ, పుత్రమిత్రతనుకళత్రచిత్ర।
తరపరిచ్ఛదముల నిరతంబువిడువక, నిండియెపుడు నిచటనుండుమమ్మ॥ 238

క॥ శీలదయాసత్యాదివి, శాలసుగుణ వితతి పంచజనుని భజించుఁ।
శ్రీలలన! త్వత్కటాక్ష స,మాలోకితుఁడైన యాతఁ డగుణుండైనఁ॥ 239

చ॥ అతఁడుకులీనుఁ డాతఁడు సమగ్రయశోధనశాలి యాఁత డూ
ర్జిత బలుఁడాతఁ డాహవ వరిష్ణుఁడతం డభిరూపుఁడాతఁ డా।
యతమతిమంతుఁడాతఁడు గుణాఢ్యుఁడతం డతి పుణ్యుఁడెవ్వఁ డ
చ్యుతసతి! నీదుసత్కృపకు యోగ్యుఁడు భాగ్యకళాధురీణతఁ॥ 240

గీ॥ అఖిలగుణములు కలిగినన్నై ననచట, నీకటాక్షంబొకింతైన నిలువదేని।
అవియ, విగుణంబులగు, నీగుణాలివెగడఁ, గలఁడె వాగ్జానియైన పంకరుహావదన॥

లయగ్రాహి.

ఇందిర! దరన్నలినమందిర! ముఖాబ్జజితచందిర! వినీలకచబృందజితమత్తేం
దిందిర, సమస్తసురవందితపదోద్యదరవింద చరణానతముకుంద భవదీయా।
మందకరుణావశగసుందరకటాక్షరుచికందళములన్ననుఁ గనందగు దయాని
ష్యందనవబిందుతతులం దడిసి యంగము లనిందితసుఖానుభవమొందుగతిఁబొంగన్॥

క॥ అనివినుతించిన పద్మా, సన యింద్రునిఁ బలికె నీదు సన్నుతిచే నా।
మనమలరె వరములిచ్చెద, గొనుమన నతఁ డమరరక్షకునిసతికనియెన్॥ 243

క॥ వరమిచ్చెదేని నేనీ, కరుణకుఁ బాత్రంబయేని కమలాలయ మ।
త్పరిపాలిత లోకత్రయి, నిరవుకొనుము పాసిచనక యెప్పుడువేడ్కన్॥ 244

వ॥ ఇది యొక్కవరం బింకనొక్క వరంబువేడెద॥ 245

క॥ ఏనొనరించిన నీస్తవ, మేనరుఁడు పఠించు నతని నిందిరభవదీ।
యానూన సత్కృపాస, న్మానితుఁగాఁ జేయుమమ్మ మానకయెపుడున్॥ 246

వ॥ అనిన నరవిందమందిర పురందరున కిట్లనియె. నీవెనరించిన స్తోత్రారాధనంబునం
బరితుష్టనైతి. నీవు కోరినయట్లు త్రైలోక్యంబును విడువ, నెవ్వండేనియు సాయం
ప్రాతస్సమయంబుల నీస్తవంబు పఠించునతని నెపుడువిడువనని వరద్వయంబు

నొసంగె. ఇవ్విధంబున శ్రీదేవి భృగుమునీంద్రునివలన ఖ్యాతియందు నుజ
యించి క్రమ్మఱ నమృతమథన కాలంబున నంబుధివలన బుట్టె. జగత్స్వామి
యగు జనార్దనుం డేకాలంబున నవతారంబుల నొందునాకాలంబులఁ దానును
సహాయత్వంబు నొందు. మఱియును హరి యాదిత్యుండుగా, పద్మ పద్మంబు
వలనంబుట్టె, పదంపడి భార్గవరామావతారంబున ధరణియన, రాఘవత్వం
బున సీతయన, కృష్ణావతారంబున రుక్మిణియనంబరగు. ఇత రావతారంబుల
యందును సహాయినియగు. హరి దేవత్వంబునొంద దేవతయగు. హరిమనుష్య
త్వంబు నొంద మానుషియై భగవదనురూప చేష్టలమెలంగు ॥ 247

ఉ॥ ఇందిరదివ్యజన్మకథ యెవ్వఁడువేడ్క పఠించు, నెవ్వఁడా
నందమునన్ వినున్శుచిమనస్థితి నాతనియింట సంతతా।
మందములై సిరుల్నిలుచు మానకమూఁడుతరంబు లెప్పుడున్
జెందదలఁప్మి మాని కులశేఖర! నీకు నెఱుంగఁ జెప్పితిన్ ॥ 248

వ॥ అనిన మైత్రేయుం డిట్లనియె ॥ 249

గీ॥ భృగునివలన నెట్లు నెగడెసర్గము ప్రజ, లెందఱుతనికైరి యెఱుఁగఁజెప్ప ।
వయ్య! నాకుననినన మ్మని ప్రవరుఁడి, ట్లనుచుఁ జెప్పె హర్ష మగ్గలముగ॥ 250

క॥ ఖ్యాతికి భృగునకు ధాత,వి ధాతయునన పుత్రయుగము, తనయ జగద్వి ।
ఖ్యాత రమయును జనించుట, చేతోమోదముగనీకుఁ జెప్పితినిగదా ॥ 251

వ॥ ఆ ధాతృ విధాతలకుఁ గ్రమంబున మేరుకన్యకలైన ఆయతియు నియతియు నన
నిద్దఱుభార్యలైరి. అందుధాతకు నాయతియందుఁ బ్రాణుండును, విధాతకు
నియతియందు మృకండుండును బుట్టె ॥ 252

క॥ పాండిత్యధుర్య! వినుము మృ,కండునకున్ బుట్టె, సుతుఁడు కల్పాంతాయు।
ర్మ్మండితుఁ డఖండమతి మా, ర్కండేయుండనఁ దపోఽధికత్వము వెలయన్ ॥253

వ॥ అమార్కండేయునకు వేదశిరుండుపుట్టె ధాతృపుత్రుండైన ప్రాణునకు ద్యుతి
మంతుండు, ద్యుతిమంతునకు రాజవత్తుండుపుట్టె. అతనివలన భార్గవవంశంబు
విస్తారంబు నొందె ॥ 254

ఉ॥ ఆతతసత్తపోవిభవుఁడైన మరీచికిభార్యయైన సం
భూతి, విరాజనామకుని బుత్రునిగాంచెఁ, దదీయవంశము।
ద్యోతితమై ధరం బరగె యోగి కులోత్తమ! యంగిరుండు వి
ఖ్యాతియెలర్పఁగాఁ దనకులాంగనయూ స్మృతియందు కన్యలన్ ॥ 255

వ॥ సినివాలియు, మహువును, రాకయు, ననుమతియును నన నలువురిం గనియె.
అత్రికి ననసూయ యందు సోముండును దుర్వాసుండును, దత్తాత్రేయ యోగీశ్వ

రుండును ననముగ్గురు పుత్రులుపుట్టిరి. పులస్త్యునకు ప్రీతియను కాంతవలన దత్తుండుపుట్టెను;నతండు పూర్వజన్మంబున స్వాయంభువ మన్వంతరంబున నగస్త్యుండనంబరగు. పులహునకు క్షమయనుభార్య యంసుఁ గర్దముండును, ఊర్వతీయుండును సహిష్ణుండుననను,సుత త్రయంబుపుట్టె. క్రతువునకు సన్నతియను భార్యయందు ఊర్ధ్వరేతస్కులును నంగుష్ఠ పర్వమాత్రులును జ్వలద్భాస్కర తేజులునగు వాలఖిల్య లరువదివేలుపుట్టిరి. వసిష్ఠునకు ఊర్జయందు రజుండును, గాత్రుండును ఊర్ధ్వబాహుండును, సవనుండును, అనఘుండును, సుతపుత్రుండును, శుక్రుండును, ననవేడ్వురు ఋషులుపుట్టిరి ॥ 256

గీ॥అరయ నగ్న్యభిమాని,బ్రహ్మాగ్రసుతుఁడు,పావకుఁడుస్వాహాయను తనభార్యయందు।
వినుము!పవమానశుచిజలాశనులనంగ, సుతులమువ్వురగనియె నూర్జితమతులను॥

వ॥ వారలసంతతి పంచచత్వారింశద్భేదంబులం బరఁగె. పావకుండును, పుత్ర త్రయంబునుం గూడ ఏకోనపంచాశద్భేదంబుల వహ్నులఁగీర్తింపం బడుదురు బ్రహ్మకు నగ్నిష్వాత్తులును, బర్హిషదులును ననుపితరులు పుట్టిరి; వారనగ్నులును, సాగ్నులునునై యుండుదురు. వారలు స్వధయను భార్యయందు మేనయు, నై ధారిణియు ననుగన్యలంగనిరి.వారిరువురు బ్రహ్మవాదినులును యోగినులును, ఉత్తమజ్ఞాన సంపన్నులును, సకల గుణాన్వితలునునై యుండుదురు. ఇదిదక్షు కన్యకాసంతానవృత్తాంతంబు. ఇది శ్రద్ధావంతులై వినువారు పుత్రపౌత్రాభి వృద్ధులగుదురని చెప్పి శ్రీపరాశరుం డిట్లనియె ॥ 258

ధ్రువచరిత్ర.

సీ॥ మునివర స్వాయంభువునకుఁ బ్రియవ్రతో, త్తానపాదాఖ్య లిద్దఱుతనయులు
తనరుదు రందు నుత్తానపాదునకును, రుచిసునీతులు భవ్యరుచులు సతులు ।
సురుచిపైఁబ్రేమ హెచ్చుగనుంచు భూనాథుఁ డిడదునునీతిపై నించుకైన
సురుచికిసుతుఁడు భాసురుఁ డుత్తముఁడు పుట్టెవెలయసునీతికిఁ గలిగెధ్రువుఁడు ॥

గీ॥ నవ్యమణిహేమరాజాసనస్థుఁడైన, తండ్రితొడయెక్కియున్న యుత్తమునిజూచి।
ధ్రువకుమారకుఁడును దదారోహణాభి, కాంక్షియై డాయవచ్చినఁగాంచిసురుచి॥

ఉ॥ పాపఁడ ! యీవృథాశ్రమము పాల్పడనేల నృపాలకాంకమే
రూపుననబ్బునీ కిది యెఱుంగవెమున్ను మదీయగర్భ జ ।
న్మాపరిమేయభాగ్య దశనంద సునీతికి నేలపుట్టి తీ
వీపతి, తండ్రియైన నిదియేలలభించుఁ ద్యజించుఁగామమ్ము ॥ 260

క॥ యుత్తనయుఁడుత్తముండీ, యుత్తమపదమునకు నర్హుఁడుదుగుము నీవీ ।
యుత్తలము, పుణ్యఫలసం పత్తిన్మత్సుతుఁడవైన మటిసిద్ధించున్॥ 261

వ॥ ఈ రాజాసనంబు సామ్రాజ్య చిహ్నంబిది నా పుత్రునకే యోగ్యం బేల క్లేశ పడియెదవు ? సునీతికింబుట్టిన నీకుచ్చెర్మనో రథంబులు సిద్ధించునే యనియధి క్షేపించి పలికిన నప్పుడు. 262

క॥ ధ్రువుఁ డవిరళతరకోపో, ద్భవుఁడై యచ్చోటువాసి తనునొందుపరా।
భవము తనతల్లికెటిగించ, వడిం, దద్ద్వేహమునకుఁ, జయ్యనఁ, బోయెన్ ॥ 263

క॥ పరిభవ పీడితునీష త్స్నరితాధరుఁ దనయునపుడు చూచిజనని యా।
దరమున నంకస్థలినిడి, శిరమాఘ్రాణించియనియెఁ జిత్తము చెదరన్ ॥ 264

సీ॥ అన్న యేటికి విన్నవై నది నీమోము ? కోపకారణమేమి ? చాపలమున ।
నెవ్వరై నను బతికెగ్గుకావించిరో ? నీకెగ్గుచేసిరో ? శోకమేల ? ।
అనుటయు సురుచి తన్నవమానవాక్యముల్, గర్వించిపలికిన క్రమము చెప్ప ।
వెండినిట్టూర్పు బల్విడిపుచ్చి దుశ్చిత్త, మున దీనవదనయై తనయుఁజూచి ॥

గీ॥ అల్పఫణితిసునీతి యిట్లనియె సత్యమయ్య తదాక్య మట్ల భాగ్యంబులేని ।
నాకునుదయించి నికృతిసంతాప జలధి మునుగఁ బాలై తివింక నేమనఁగఁగలదు ॥

చ॥ సురుచి పురాభవంబున విశుద్ధతపంబులు చేసియుండ భూ
వరుఁడు తదీయ కార్యవశవర్తనుఁ డయ్యె, నపుణ్యకర్మదు
స్తరపరిభావవారినిధి సాంద్రతరంగనిమగ్నయైనసుం
దరి ననుఁబోటి భార్యయను నామమెతాల్చువిహీనభాగ్యతన్ ॥ 266

ఉ॥ అన్న ! పురాభవాంతరసమార్జిత కర్మచయంబు పాకమై
నన్నరునొందునెందును ఘనంబుగ దుఃఖసుఖంబులిట్లుతా
నెన్నకస్రుక్కుఁబొంగు నరుఁడెవ్వఁడతండు వివేకపావనం
పన్నత లేనివాఁడనుచుఁ బల్కుఁదు రాగమతత్త్వకోవిదుల్ ॥ 267

వ॥ రాజాసన ఛత్ర చామరాశ్వవారణాదులు పుణ్యంబులేని వారికిం గలుగవు, పుణ్యవతియైన సురుచికడుపునంబుట్టుటంజేసి యుత్తమునకుం గలిగె నల్ప పుణ్యనై న నాకడుపునంబుట్టిన నీకేల కల్గు నెవ్వరికేమి గల్గు వారందుచేతఁ దృప్తింబొందవలయునని యుపశమించుము. కాకున్ననట్టి మహోన్నత పదంబులు లభించుటకై సర్వఫల ప్రదుండైన దామోదరు నాశ్రయించి పుణ్యోపచయార్థంబు యత్నంబు చేయుము. సుశీలుండవై, ధర్మాత్ముండవై, సర్వభూతహితరతుండవై, సర్వ మిత్రుండవై వర్తిల్లుము. ఉదకంబులు పల్లంబున కోడిగిలినట్లు సంపదలు పాత్రంబు వెదకిపొందునని చెప్పిన సునీతికి ధ్రువుండిట్లనియె॥ 268

గీ॥ అమ్మ! శమియించువనుచుమీరానతిచ్చి, నంతయునిజంబుపరులజిహ్వాభిధాన।
చాపనిర్ముక్త దుర్వచస్సాయకములు, నాటఁగందిన మదినిది దీటుగొనదు ॥

చ॥ అమితపరాభవానల శిఖా వృతిఁగందిన నింకను త్తమో
త్తమపదలాభ మెండెద వృథావచనంబులు నల్క నీ సప।
త్నిమదికి విస్మయంబొదవఁ దెల్లము తండ్రియుఁ బొందనోపడు
త్తమునఁడనఁ నెంతయంచు విబుధప్రవరుల్వినుతించునట్లుగ ॥ 270

క॥ అనియిల్లువెడలి పుర బా, హ్యనవీనోపవనసీమయందుఁ దనపురా।
తనపుణ్యపాకఫలతతి, యనఁగొందఱు మునులఁ గాంచె నర్భకుఁడంత ॥ 271

మ॥ ధృతకృష్ణాజిన చేలులన్, రవిసముద్దీప్తప్రభాజాలులన్
దతతామ్రాభజటాభరాభరణులన్, నందన్నఁనోవృత్తులన్।
హతకామాదిసమస్తశత్రువుల, దివ్యజ్ఞానదీపప్రభా
ప్రతతిచ్ఛిన్న తమస్కులం, గనియె నబ్జాలుండు సప్తర్షులన్ ॥ 272

ఉ॥ సాగిలి మ్రొక్కి హస్తజలజంబుల మోడ్చి నృపాలసూనుఁడ
య్యోగులఁజూచి యిట్లనియె నో మహనీయతర ప్రభావ భ
వ్యాగమవేదులార! ధ్రువుఁడందురు నన్ను, మదీయపూర్వ పు
ణ్యాగమనంబునన్నిము మహత్తుల గంటిఫలించెఁ గోరికల్ ॥ 273

వ॥ ఉత్తమజనకుండైన యుత్తానపాదుని కుమారుండనని విన్నవించిన సప్తర్షు
లిట్లనిరి ॥ 274

గీ॥ నాలుగై దేండ్లయీడుమాణవకుఁడవు వి, షాదమేటికి నీకు భూజానితండ్రి।
యొకటఁగొదలే దభీష్టవియోగమేమి, కానుపించదు దేహరోగములులేవు॥ 275

క॥ నిర్వేదమేమిటికిగుణ, ధూర్వహ! యెఱిఁగించుమనిన ధ్రువుఁడువినతుఁడై ।
పూర్వకథయెల్లనయ్యం, తర్వాణులతోడఁ జెప్పినం, దమలోనన్ ॥ 276

క॥ ఔరా! క్షత్రియతేజం, బారూఢక్రోధరసమహాభారము, దు ।
ర్వారాభిమానితాహం, కారైకాగారమెన్న గాశక్యంబే ॥ 277

వ॥ సవతితల్లి యుల్లసంబుల నుల్లంబుతల్లడిల్లుచున్నదని యమ్మహాత్ములాఁదరించి
యిట్లనిరి. ఓయీ! క్షత్రియ కుమారా! నీకుఁ గర్తవ్యంబేమి? అప్పనికి సహా
యంబొచరించెదము. చెప్పందలంచినమాట చెప్పుమనిన ధ్రువుం డిట్లనియె.

చ॥ అనఘ చరిత్రులార! వినుఁడర్థము రాజ్యముభోగమేమియున్ ।
మనమునగోరఁ, గోరెద సమస్తపదంబులకెల్ల నెక్కుడై ।

యనుపమమై యనన్యగతమై భువనత్రయసేవ్యమానమై ।
ఘనతరకల్పకల్పనలఁ గందనిదై తగుసత్పథంబునున్ ॥ 279

సీ॥ వరదుగోవిందుఁ గొల్వకకాని సంస్థాన మబ్బునే? యటుచేయుమనె మరీచి ।
శ్రీజనార్దనుఁడు హర్షించిన నక్షీరస్థానంబు గల్గు సత్యమనె నత్రి ।
అచ్యుతు సర్వభూతాత్ముఁ బూజింప ది, వ్యపదం బెసఁగునఁనె నంగిరుండు ।
హరిసేవము క్తిద యన, నున్నతస్థాన లాభ మెంతనియెఁ బులస్త్య మౌని॥

గీ॥ అబ్జనేత్రుభజననగు కోర్కె-యనుక్రతుఁ, డింది రేశువినతి నెసఁగుకామ ।
మనియెఁ బులహాముని మహాత్మవిష్ణునివేడఁ, జెందుసిద్ధులనె వసిష్ఠుఁడపుడు॥280

వ॥ అని సప్తర్షులానతిచ్చిన ॥ 281

క॥ బాలకుఁడిట్లను సన్మని, పాలురతో నయ్య! మీరు పనిచినగతి ల ।
క్ష్మీలలనేశ్వరుఁ గొలిచెద, నీలీలకుఁదగిన జప్య మెయ్యది నాకున్ ॥ 282

వ॥ అరాధనక్రమం బెవ్విధంబానతీయ వలయుననినఁ జిత్తంబు బాహ్య పదార్థాయత్తంబు గాకుండఁజేసి జగద్ధామంబగు వాసుదేవునియందుఁ జేర్చియేకాగ్రమనస్కుఁడవై జపియించుమని మనురాజంబగు వాసుదేవ ద్వాదశాక్షరం బుపదేశించి భవత్పితామహుండగు స్వాయంభువుండు జపించినం బరితుష్టుండై జనార్దనుండు త్రైలోక్యదుర్లభంబగు నైశ్వర్యంబు ప్రసాదించె, నీవును నిమ్మంత్రంబున గోవిందుం బరితుష్టుం జేసి యిష్టార్థంబు లందుమని యానతిచ్చిన విని కృతకృత్యునింగాఁ దలంచుకొని వాగలకు మ్రొక్కి యవ్వనంబు వెడలి ॥ 283

సీ॥ ఎందేనిపరమ మునీంద్రు లుత్తమతప, శ్చర్యనిర్వాణ సంసక్తిఁగనిరి ।
ఎందేనినిండుకాళిందీనదీపుణ్య, వారి పూరంబు లవ్వారిగాఁగ ।
ఎందేని మధుదైత్య నందనులవణు ని, ర్జించె శత్రుఘ్నుఁ డూర్జితబలమున ।
నెందేనివెలయు సమిద్ధసంపత్పరి, పూర్ణమై మధురాఖ్య పుణ్యనగరి ॥

గీ॥ నెపుడునెందేని విహరించు నిపుణగోప, రూపసుకలాపుఁడైన సరోజనేత్రుఁ ।
డట్టిమధువనమున కేగెనధికధైర్య, ధుర్యమతిశాలి రాజసుతుండు వేడ్క ॥ 284

ఉ॥ మౌనిపు లానతిచ్చిన క్రమంబునఁ దన్మహనీయపావన
స్థానమునందుఁ జేసె నతిదారుణమైన తపంబుమిక్కిలిం
బూనిననిష్ఠతో హృదయపుష్కర సీమపరాపకేశు ల
క్ష్మీనలినాననావిభు నమేయుని నిల్పి యనల్పమై ఖరిన్ ॥ 285

వ॥ ఇట్లు మధువనతీర్థంబున నూర్ధ్వబాహుండును, వామపాదస్థితుండును నై
కొన్నిదినంబు లేకాంగుష్ఠస్థితుండై ఘోరతపంబు చేయుచున్నంత ॥ 286

మ॥ ధరణీచక్రము దిర్దిరందిరిగె భూధ్రవ్రాత మల్లాడె సా
గరముల్ ఘూర్ణిలె, భూతకోటిబెగడొన్ గంధర్వయక్షోరగా।
సురదేవోత్కరముల్ మదిందలఁకె, నత్యుగ్రప్రభావావనీ
శ్వరపుత్ర ప్రవరప్రవర్తిత తపశ్చర్యా ప్రతాపంబునై ॥ 287

వ॥ అప్పుడు ॥ 288

క॥ యామాఖ్యదేవతల ఘో, రామితకూష్మాండతతుల నాఖండలుఁడు।
ద్దామగతిఁబంపె నృపసుతుఁ, డామెయినొనరించు తపము నలజడిపెట్టన్ ॥ 289

వ॥ కామరూపులగు వామాఖ్యదేవతలును, గూష్మాండ గణంబులును, మధువనంబు
ప్రవేశించి నానావిధ మాయలు పన్నిరంత ॥ 290

సీ॥ వసివాడువాడిన వదనపంకజముతో, నినుపాటివడియు కన్నీటితోడఁ।
గొదలుచునొదవుగ ద్దడవచోయు క్తితో, దట్టంపునిశ్వాసధారతోడ।
గమనసన్నాహ సంగత మహత్లాక్షంతితో నాకంపమాన దేహంబుతోడ।
శ్రమజలాసార సంసక్త గాత్రంబుతో, సంభవద్దైన్య రసంబుతోడఁ ॥

గీ॥ గొడుక! యిడుమలఁ గుడిచెదే యడవిలోన,ననెడునర్థోక్తి గళకుహారాంత రమున।
నాగునేరుపుతోనిల్చె నగ్రసరణి, నధికదుర్నీతి దైత్యమాయా సునీతి ॥ 291

వ॥ ఇట్లునిలిచి ॥ 292

క॥ కొడుకా దేహవ్యయకర, మిడుమిది నీకేలమాను మెన్నేనోములుక్ ।
బడి బడి నోచి నినుంగని, యడవులఁ గలిపితిని నోములాఱడి వ్రోవన్ ॥ 293

సీ॥ పాటించిమగనిచేఁబట్టులేకయనాథ, భావంబుఁదాల్చు నాబ్రదుకుఁ దలఁచి।
మనసుచిల్లులువ్రోవ ఘనగర్వమననాదు, సవతివల్కొడి వచస్సరణిఁ దలఁచి।
ముద్దుగాఁదెడి రూపమున నాలుగైదేండ్లఁ, చక్కనినీమేని సొరుదలఁచి।
నీబడివాయక నిరతంబుక్రీడనా, లంపటులైన బొలకులఁదలఁచి ॥

గీ॥ కుడువఁగట్టంగలేనియీగొదవఁదలఁచి,యొడలుచివుకంగఁజేయునీయిడుమదలఁచి।
హాయిగలుగని వట్టికాపేయమేల, రాఃవృథా, దీనిమానుమురా! కుమార ॥ 294

ఉ॥ మన్ననలేక భర్తయవమానముసేయ, సపత్నినవ్వ, ని
న్నన్నలఁజూచి యన్నియసుఖంబని యోర్చితి నిట్టు నీవురా

కున్నభవత్పురోధర ననూత్కరముం ద్యజియించుదాన స
రోన్నతసత్త పోవిభవమొంద సుఖించు చిరాయురున్నతిన్ ॥ 295

క॥ అనుచువిలపించు మాయా, జననింగని యక్కుమార చంద్రుఁడు వినియున్ ।
వివనిగతినుండె హరిపద, వనజభ్రమరన్మనఃప్రవర్తనుఁ డగుచున్ ॥ 296

గీ॥ వత్స! వత్స! మహోగ్రరావములు బెఱయ, రయసముద్యత తీవ్రశస్త్రప్రచండ।
భండనోద్దండులగు దైత్యపతులువీర, వచ్చిరెచ్చట చొరవఁగా వచ్చునీకు॥297

వ॥ అని యదృశ్యం బయ్యెనప్పుడు ॥ 298

క॥ పొడుపొడుమని కూకలు బ, ల్విడిచంపుఁడు చంపుఁడనెడు వికృతోక్తులుమ్రిం ।
గుఁడుమ్రింగుఁడనెడు నార్పులు, దడ బడఁగాఁజుట్టు ముట్టెదైత్య బలంబుల్ ॥ 299

చ॥ అదరులుచల్లుకైదువు లుదగ్రతఁద్రిప్పుచు ఘోరవాక్యముల్
వదరుచుమండలభ్రమణవైఖరిఁ బొఱుచు నొక్క రొక్కరిన్ ।
బదరుచు హుంక్రియాకలనఁ బల్మఱు నిక్కుచు వెక్కి రించుచున్
బొదుపయిబెట్టుకూసిరి నభోవలయం బద్రువ న్నిశాచరుల్ ॥ 300

గీ॥ దీర్ఘదంష్ట్రిల వదనము ల్రెఱిచిమెడలు, సాచిపెను మంటలురుల నుచ్చెస్స్వరముల।
మిగులవాపోయె నక్కలు మేదినీశ,తనయుముందర చెవులుచిందరులువ్రోవ॥301

వ॥ మఱియునద్దానవులు సింహోష్ట్రి మకరాననులై, నానావిధ ఘోరారావంబులు చేయుచు నారాజపుత్రునివెఱపించ నతండు గోవిందాసక్తచిత్తుండగుటంజేసి తన్మాయావిలసనంబు లేమియు నింద్రియ గోచరంబులు గావయ్యె; నంతకంతకు నేకాగ్రచిత్తుండై చిత్తజజనకుం దలంచుచునున్న యన్న రేంద్రునందనుం జూచి సంక్షోభంబునొంది బృందారకులు సర్వశరణ్యుండగు నిందిరారమణుపాలికిం జని యిట్లని విన్నవించిరి ॥ 302

గీ॥ దేవదేవ, జగన్నాథ, శ్రీవధూసనాథ, పురుషోత్తమ, పరేశ,నవ్యమహిమ ।
వెలయునౌత్తానపాది గావించుతపము క్రాచె, మమునెల్లఁగరుణచేఁగావవయ్య॥

క॥ నెలబాలుఁడు, దినదినమున, కళల పసల వృద్ధినొందు గతి నుగ్రతపో ।
విలసనమున దినదినమున, కలఘుండతఁడధిక వృద్ధినందుచునుండున్ ॥ 304

క॥ బలరిపువరుణధనేశ్వర, జలజహిత శశాంకు లేలు స్థానము లేలం ।
దలఁచియెు, యెనర్చెనృపసుతు, డలఘుతపము దీనిమాన్పవయ్యాముకుందా ॥

చ॥ అనవినిపద్మనాభుఁడను నమ్మహితాత్ముఁడు మీ నివాసముల్
వినఁగననొల్లఁడొక్కటి నవీనమనోరథమాత్మఁగోరు, నే ।

నొనరుతుదాని మీరు చనుఁ డుల్లముల్ భయమొందనేల నా
ననిమిషకోటి భక్తివినయంబుల మ్రొక్కుచు నేగునంతలోన్ ॥ 306

ఉ॥ పంకజపత్రలోచనుఁ డపారకృపారసధార లా నమ
త్కింకరకోటి ముంచ సముదీర్ణసువర్ణసవర్ణపర్ణని ।
శ్శంకు సుపర్ణు నెక్కి వినుచక్కి వడిం జనుదెంచి యన్నిరా
తంకతపోభిరాము గుణధాముఁగుమారునిఁజూచియిట్లనున్ ॥ 307

క॥ ఉత్తానపాదతనయ ! భ, వత్తపమునఁ దుష్టిపొంది వరమీయంగా।
నిత్తఱివచ్చితిఁగోరుము, చిత్తంబునఁదలఁచినది విశృంఖలవృత్తిన్ ॥ 308

వ॥ అని పలికినపలుకమృతరసముపగిదిఁ జెవులంజినికిన నలరి కనుగవ విచ్చి యచ్చి
యుతపాపండగ్రభాగంబునఁగులిశాదిరేఖాభరణంబులగుట నిసర్గసుందరారవింద
ప్రభవ ప్రభాసంభరణంబులగు శ్రీచరణంబులుఁ జరణాగ్ర సమాశ్రిత ముక్తా
కారంబులగు నఖాంకురంబులును నఖాంకురచంద్రకళాధర సర్వమంగళా
వాసపదదివ్యనగఫలద్వయంబులగు గుల్ఫద్వయంబును, గుల్ఫద్వయసపుష్కర
మహాశావారణకరకాండసముద్దండంబులగు జంఘాకాండంబులును, జంఘా
కాండమండనాయితంబులగు జానుస్తబకంబులును, జానుస్తబకశుంభదూరు
రంభాస్తంభంబులును, ఊరురంభాస్తంభజననకనక సైకతాయితనితంబబిం
బంబును, నితంబబింబసమావరకమణీమేఖలాంతరితహైమోప సంవ్యాన
కాంతి సరస్వతీప్రవాహనర్తాయితనాభిసరోజంబును నాభిసరోజగంధానుబంధ
పుష్పంధయమాలాలీలానుకారవిరాజిరోమరాజియు, రోమరాజీంద్ర నీలైకస్తం
భోపరినిర్మితకమలాభరణసౌధోపమానమాననీయవక్షస్థలంబును, వక్షస్థలసుమే
రుతటప్రాంతసమారూఢకల్పతరుశాఖాయమాన భుజాస్తంభసంభరణమాన్యం
బులగు సుదర్శనపాంచజన్యంబులును, పాంచజన్యసౌభాగ్యయోగ్య తానర్గళం
బగుగళంబును, గళవృంతనితాంతకాంతముకురప్రభాజిత్వరంబులగు కపోల
ఫలకంబులును, గపోలఫలకనృత్యత్కాంతిపుంజరంజితనక్రకుండలోదీర్ణంబులగు
కర్ణంబులును, గర్ణాంతవిశ్రాంత నేత్రపుండరీకప్రభావంశకాండాగ్ర జాగ్ర
న్ముక్తాఫలనాసికాప్రసూనంబును, నాసికాప్రసూనఫలితమధురఫలాధర బింబం
బును, అధరబింబ మాధుర్యయాచనార్థ సమాగతార్ధేందుతిరస్కారి లలాట
రేఖయు, లలాటరేఖేందుజిఘృక్షావిలంబితమోహంకారతిరస్కారి శృంగారి
భ్రమరకవ్రాతంబును, భ్రమరకోదయాద్రిసముదితార్కబింబస్పర్థి రత్నకిరీ
టంబులుంగలిగి కోటిమన్మథలావణ్యంబుననున్న పన్నగశాయికి సాగిమ్రొక్కి
యిట్లని విన్నవించె ॥ 309

చ॥ సరసిజనాభ ! నాయెడఁ బ్రసన్నుఁడవై వరమిచ్చెదేని దే
వరచరణాంబుజద్వయము వాంఛ నుతింపఁ దలంతు బాల్యని
ర్భరజడిమన్ బొసంగదది భవ్యకృపారసధార నాపయిన్
దొరఁగ ననుగ్రహింపు మతినూలొక్కని నిన్ను నుతించునట్లుగన్ ॥ 310

సీ॥ అనివిన్నవించిన నరవిందలోచనుఁ, డధికకృపావృతస్వాంతుఁడగుచు
ముకుళితహస్తుఁడై ముందరనిలుచున్న, యాత్తానపాది నెయ్యమునఁజూచి ।
నవ్వుచు పాంచజన్యప్రాంతమునమేను, నివిరిననాతఁడున్నిద్ర బుద్ధి
సంపన్నుఁడై నేలజాగిలి మ్రొక్కి, గ్రక్కునలేచి యంజలిఁగూర్చి నుదుట ॥

గీ॥ మోపి, యానందరసము సంపూర్ణలీల, మనసునిండి వెలార్చిన మాడ్కిఁగన్నఁ।
గొనల సంతోషబాష్పముల్ గురియ, నవ్వి,రించి జనకునినిట్లు గీర్తించఁదొడఁగె॥

క॥ భూమిజలానలవాయు, వ్యోమమనోబుద్ధులును సమున్నతసర్గ ।
శ్రీమించిన భూతాదియు, నా మూలప్రకృతియును ద్వదాకారంబుల్ ॥ 312

గీ॥ అరయశుద్ధుండు,సూక్ష్ముండు, వ్యాపకుండునై,ప్రధానంబునకునవ్వలైన,పురుషుఁ
డీశ! నీరూప మిదినిక్కమిట్టినీకు, మోడ్పు కెంగేలు నాఫాలమున ఘటింతు॥313

వ॥ భూతాదులకు, గంధాదులకు, బుద్ధ్యాదులకుఁ, బ్రధానంబునకుఁ, బురుషునకుం
బరుండవై, పరమాత్మయు బ్రహ్మంబునునని చెప్పంబడు నీకు నమస్కారంబు॥

సీ॥ వేయిశిరంబులు వేయికన్నులు వేయి, చరణములగలయట్టిపురుషవరుఁడ
వంతట వ్యాపింతువధిప ! కాలత్రయ, జాతమంతయు నీవ, సంభవించెఁ ।
జర్చింపఁగ విరాట్టు సామ్రాట్టును స్వరాట్టు, నధిపూరుషుండు నీయంద, జగము
లన్నియు, నీరూప ; యజ్ఞంబు పృషదాజ్య, మర్ధర్చసామంబులన్ని ఛంద ॥

గీ॥ములునుయజురాగమమునునీవలనఁబుట్టె, నశ్వగోజాతిమృగములునఖిలమునుజ।
నించె నీవలన నే, సమున్నిద్రమహిమ, పూరుషోత్తమ! పావనాద్భుతచరిత్ర!॥

క॥ సమ్మతి ముఖబాహూరుప, దమ్ములబ్రాహ్మణులురాజతతి వైశ్యనికా ।
యమ్మును శూద్రులు పుట్టిరి, నెమ్మదిఁజంద్రుండు పుట్టె నీకుమహాత్మా ॥ 316

ఉ॥ కన్నులఁబ్రొద్దు, శ్రోత్రమున గాలి, ముఖంబున వహ్ని, నాభి న
మ్మిన్ననుబుట్టె, స్వర్గ ముపమింపఁగ రేతమునంజనించెస ।
రోవ్వన్నత! శ్రోత్రసీమ దిశలుద్భవమయ్యెను, భూతధాత్రియున్
బన్నలినంబులం బొడమె, భవ్యము నీమహిమంబు మాధవా ॥ 317

వ॥ దేవా ! న్యగ్రోధబీజంబునందంకురించి వృద్ధిఁబొందిన వృక్షంబు చందంబునఁ
బరమసూక్ష్మండవైన నీయందు జనించి జగంబువృద్ధిఁబొందు, కదలీవృక్షంబు

త్వక్పత్రంబులకంటె భిన్నంబులుగాని చందంబున జగంబునకన్న నీవు భిన్నుండవుగావు, హ్లాదతాప కారిణియైన బుద్ధి జగంబునకుంగాని గుణవర్జితుండగు నీకు లేదు, పృథగ్భూతైక భూతుండవు, భూతభూతుండవు, ప్రధానవ్యక్త పురుషవిరాట్సమ్రాట్స్వరూపుండవు, సర్వరూపధరుండవు, సర్వతపో విశేషజనకుండవును, సర్వేశ్వరుండవునైన నీకునమస్కారంబు. సర్వభూత హృదయంబైన నీవెఱుంగని మనోరథంబులు గలవే. భవదీయసందర్శనంబున మన్మనోరథంబు సఫలంబయ్యె, ధన్యుండఁ, గృతకృత్యుండ, భాగ్యసంపన్నుండ నైతి నని వినుతించిన నతనికి భగవంతుం డిట్లనియె. 218

ఉ॥ బాలక! నేఁడు నీతపముపండె ననుంగనుగొంటిగాన నీ
వేళనభీష్టమెయ్యది ప్రవీణతఁ గోరుము మద్విలోకనం।
బేలనిరర్థకంబగు నభీష్టకరంబగుగాక, మర్త్యులి
చ్చాలలితప్రసక్తి ననుసన్నుతిఁ గాంచి లభింతురిష్టముల్ ॥ 319

వ॥ అనిన ధ్రువుండిట్లనియె. 320

గీ॥ అఖిలభూతేశ!నీవు సర్వాత్మవగుట, కానుపింపదె మన్మనోగతమునీకు।
నయిన నాచేత వినిష్టమయ్యెనేని, యవధరింపుము దేవమదర్థితంబు ॥ 321

చ॥ ఘనమగు మీప్రసాదమునఁ గాదె మహేంద్రుఁడశేషలోక రా
జ్యనిరతభోగములగ్గనియె, స్వామి! ప్రసన్నుఁడ వైన దుర్లభం।
బనరొకకెద్దియుం గలదె? యస్మదపేక్షితమాట యెంత, భ
క్తనివహరక్షణంబు నియతవ్రతమూగద నీకు నచ్యుతా ॥ 322

క॥ "ఈరాజాసన మోయి కు, మారక! నీ కర్హమగునె? మదుదరజాతుం।
డై రాజిలు వానికిఁగా, కారయ"నని సవతితల్లి యాడెను నన్నున్ ॥ 323

ఉ॥ గాటపుగర్వరేఖఁ గనుగానక మాసవతమ్మయన్నయ
మ్మాటశరంబుపోలె మురమర్దన! మర్మమునొవ్వ నాటియు
త్పాటనచేయరాక పరితాప మొనచ్చుచు నున్న దాపదు
ద్ఘాటనదక్ష! తావకసుధాసదృశేక్షులదాని మాన్పవే ॥ 324

వ॥ జగంబున కాధారభూతంబై, సర్వస్థానంబులకు నుత్తమోత్తమంబైన స్థానంబు దయచేసి రక్షింపవలయునని ప్రార్థించిన ధ్రువునకు భవబంధమోచనుండైన పుండరీకలోచనుం డిట్లనియె ॥ 325

సీ॥ అధిపకుమార! నీయర్థించినట్లు లో, కోత్తరసంస్థాన మొందెదీవు।
వినుముతొల్లిటిమేన విప్రుండవర్చనా, దికములఁ దుష్టినొందించినావు।

నను; మిత్రుఁడగురాజ నందనుఁ గనుగొని, యభిలషించితివి నీకందువలన
నీజన్మమొదవె సర్వేహితభోగముల్, యీవనోదయమున ననుభవించి ॥

గీ॥ సకలలోకోన్నతంబైన స్థానమొంది, అనిశము మదీయపాదపద్మాభిరతుఁడ ।
వై విముక్తిరమాధిరాజ్యముభజించె దస్మదీయదయాసముదగ్రమహిమ ॥326

వ॥ సూర్యాదిగ్రహంబులకు, సప్తఋషులకు, నశేషవైమానికులకు, నుపరితన
స్థానంబునొందెదు; కొందఱసురలు చతుర్యుగ పర్యంతంబు, కొందఱు
మన్వంతర పర్యంతంబు, వసింతురు. వీరలందఱు నీక్రిందవసింతురు. నీతల్లియైన
సునీతియు నతి నిర్మలమైన నక్షత్రరూపముదాల్చి దివ్యవిమానంబున నీసమీ
పంబున నాకల్పపర్యంతంబును వసియించుగాక, ఎవ్వరేని సాయంప్రాతఃకాలంబుల నిన్నుగీర్తింతురు వారికి మహాపుణ్యంబు గలుగునని యానతిచ్చి
జనార్దనుండంతర్ధానంబు నొందిన ॥ 327

ఉ॥ మానితసారుఁడౌ ధ్రువకుమారుఁడు శ్రీవిభుఁ డానతిచ్చిన
ట్లా నిఖలావనీతలసమంచితరాజ్యముచేసి యంత ది ।
వ్యానుపమాన సత్పదమునందు వసించినవాఁడు నేటికిక్
శ్రీనలినాననావిభు భజించిన వారలురిత్తవ్రోదురే ॥ 328

గీ॥ అతనియభిమానవృద్ధ మానట్టిమహిమ, చూచి యసురగురుండగు శుక్రుఁడధిక ।
విస్మయమునొంది యప్పుడావిర్భవించి,హర్షముమనంబునిండ నిట్లనుచుఁబొగడె॥

క॥ ఈనృపసూనుపరాక్రమ, మానంత్యతపః ప్రభావ మాసప్తర్షి ।
స్థానములకన్న నూర్ధ్వ, స్థానంబునఁ గూర్చెనద్భుతక్రియమీరన్ ॥ 330

చ॥ నిరుపమపుణ్యలక్షణ, సునీతితపంబు వచించ నెంచ నె
వ్వరితర, మాత్మసంభవుని వద్దవిమానము మీఁదతారయై ।
నిరుపహతిస్థలంబున ననింద్యతసుండె, స్వకీయకీర్తిభా
స్వరమతినెవ్వరేఁబొగడ వారికి శోభనముల్ ఘటించుచున్ ॥ 331

గీ॥ ఆయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి, కరము నిహపరసౌఖ్యసంఘటనకరము ।
నగును వీరలచరితంబు మిగులభక్తి, వినినవారికిధర్మ ప్రవీణహృదయ ॥ 332

వ॥ ఆధ్రువునకు, శంభువను భార్యయందు శిష్టయను పుత్రుండుకలిగె. శిష్టకు
నుచ్ఛాయయనుభార్యయందు రిపుండును, రిపుంజయుండును, విప్రుండును, వృక
లుండును వృకతేజుండును ననుపుత్రపంచకంబు గలిగె. అందు రిపునకు బృహతి
యను భార్యయందు చాక్షుషుండుపుట్టె. చాక్షుషునకు వాయుపుత్రియైన
పుష్కరిణియందు మనువుపుట్టె. మనువునకు, విరణప్రజాపతి పుత్రియైన నడ్వల

యందు, ఉరుండును పూరుండును శతద్యుమ్నుండును, తపస్వియు, సత్య
వాక్కును శుచియును, అగ్నిష్టుత్తును, అతిలాత్రుండును, విద్యుమ్నుండును, అభి
మన్యుండును అను పుత్రదశకంబును, తపతియను కన్యకయుంబుట్టె. తపతిని
వైరాజప్రజాపతికిచ్చిరి. అందుపూరునకు ఆగ్నేయియందు అంగుండును, సువ
నుండును, సాతియు, క్రతుండును, అంగిరుండును, శిబియును, అనుపుత్ర
షట్కంబుగలిగె. అందు అంగునకు సునీడయను భార్యయందు వెన్నుండుపుట్టె.
ప్రజార్థంబు మహర్షులవ్వెన్నుని దక్షిణపాణి మథించిన వైన్యుండను మహీ
పాలుండుపుట్టె. అతండేకదా పృథుచక్రవర్తియనం బ్రసిద్ధుండై ప్రజలకు
హితంబుగోరి, వసుంధర నశేషవస్తు వ్రాతంబునుం బిదికె. అనిన మైత్రేయుం
డిట్లనియె ॥ 333

క॥ మునులేటికి వెన్నునికర, వనజము మథియించి రెట్లు వరకీర్తి మహా ।
ధనుఁడు పృథుం డుదయించెను, వినుపింపుము నాకు పృథు వివేకాభరణా॥ 334

వ॥ అనిన పరాశరుం డిట్లనియె ॥ 335

ఉ॥ అంగుఁడు మృత్యుపుత్రియగు నంబుజనేత్ర సునీడపేరి త
న్వంగిఁ బరిగ్రహించుటయు నమ్మిధునమ్మున కుగ్రహీతకో ।
త్తుంగుఁడు క్రూరవర్తనుఁడు దుర్గుణరాశి జనించె వేనుఁడు
ప్పాంగుచు మాను లత్తులునఁ బూన్చిరి భూభరణ ప్రసక్తికిన్ ॥ 336

వ॥ ఇట్లు మాతామహ దోషంబున దుష్టస్వభావుండగు నవ్వేనునిం బట్టాభిషిక్తుం
జేసిన నతండు ॥ 137

గీ॥ యజ్ఞములుసేయవలదు,హోమాదివిధుల,మాటగూడదు,దాన ధర్మక్రమములు।
తడవరాదని కఱచె నుద్గ్రభేరి యెత్తి చాటించె భూజనులెల్ల వినఁగ ॥ 338

క॥ నాకన్న యజ్ఞభోక్తలు లోకంబునఁ గలరె? నేనలోకేశ్వరుఁడన్ ।
జేకొందు యజ్ఞపతియను సాకాంక్షస్తుతులు జగములన్నియు మెచ్చన్॥ 339

చ॥ అని ఘసనాస్తికత్వనిధియై, కడుమూర్ఖత నున్న యంగనం
దనుకడ కొయ్యనే మునికదంబముపోయి, బహూకరించి యి ।
ట్లనియెఁ బరావరేశుఁడగు నచ్యుతుఁగూర్చి మఖక్రియల్ వినూ
తనగతిఁ జేయు మోయధిప! తత్ఫలభాగము నీకునబ్బెడిన్ ॥ 340

గీ॥ యజ్ఞపురుషుండు, శ్రీహరి, యజ్ఞవిధుల, ప్రీతుఁడై మనకొసఁగు నభీష్టతతుల ।
ఏ విభునిరాజ్యమున చెల్లునిచ్చ లతని,కొసఁగు నభిలషితములు దామోదరుండు॥

సీ॥ అనవిని వేనుఁ డిట్లను నాకు మిక్కిలి పూజ్యుఁ డెవ్వఁడు జగంబులఁ దలంప
హరియననెవ్వఁ డంబురుహ గర్భజనార్దన, శివేంద్రమారుతానలయమార్క ।
వరుణచంద్రాదిదేవత లెల్ల రాజదేహాశ్రితులగుట ధరాధినాథుఁ
డఖిలదేవమయుండు సామోదులై నృపుఁబూజింప శ్రేయోవిభూతిగలదు ॥

గీ॥ భర్తృ శుశ్రూషణంబెట్లు పరమధర్మ, మంగనలకట్లు మీకురాజాజ్ఞ నేత ।
ధర్మమట గాన మీరును దడవరాదు, యాగదానాది కృత్యము లన్నదాజ్ఞ ॥

చ॥ అన మునులిట్లువల్కిరి, జనాధిప ! యీనతియిమ్ము, ధర్మవ
ర్ధన మొనరింప నేమొకటి తథ్యముచెప్పెద మీదరమ్మునన్ ।
వినుము, జగంబులెల్లను హవిఃపరిణామమె సుమ్ము యాగన
ర్తనములు లేకపోయిన ధరావలయం బశుభంబుపాలగున్ ॥ 343

క॥ అనిపలుమాఱునుజెప్పిన, వినకొల్లక యతఁడు ధర్మవిముఖుండైనన్ ।
మునులెల్లఁ గోపమున నీ, ఘనపాపుని జంపుఁడనుచు గాఢప్రతిభన్ ॥ 344

చ॥ అనిశము యజ్ఞపూరుషు జనార్దను బుణ్యచరిత్రు నింద చే,
సిన కుటిలాత్ము చంపుఁడని శీఘ్రమె మంత్రపవిత్రదర్భవ।
ర్జనిహతిచేసి రమ్మునులు, సారసనేత్రుని నింద మున్న చ,
చ్చిన యవివేకి పాపగుణశీలుని దుర్మలినాంతరంగునిన్ ॥ 345

వ॥ అంత ॥ 346

ఉ॥ చోరులు రేఁగి గేహములుచొచ్చి, యవధ్యుల సొమ్ములెల్ల ని,
ష్కారణవైరులైకొనిరి, సందడిగాఁగ నొకళ్లొకళ్లతి ।
క్రూరత, నర్థలోభమున ఘోరరణంబులొనర్చిరంత, ది
గ్వారము లెల్ల ముంచె ననివారతభూరిరజోంధకారముల్ ॥ 347

క॥ మునులు నరాజకదోషం, బనుచు విచారించి యజ్ఞనాథుపు తొడ నే,
ర్పొనరమథించిరి, పుత్ర, జననమాత్మలఁగోరి సజ్జనస్తుత చరితా ! ॥ 348

గీ॥ చూడఁజూడంగఁ గాలినమోడువంటి, మేను, మరుగుజ్జురూపు వెంబై ననోరు ।
కలుగువాఁడు జనించెనొక్కరుఁడు, వేన,మహిపు మథితోరుతలమున మానివర్య॥

క॥ ఏనేమిచేయుదున్ మీ, రానతియిండనుచు నాతఁడాతురుఁడై, య
మ్మానులఁ బల్కిన వారు, తదాననమున్ గని "నిషీద" యని పల్కుటయున్ ॥

చ॥ అతఁడు నిషాదనామధరుఁడయ్యెఁ దదంగసముద్భవుల్, సము,
ద్ధతులు నిషాదు లుగ్రబలదర్పులు, పాపరతుల్ జనించి యూ,

ర్జితగతి వింధ్యపర్వతదరీవనసీమలనుండి రట్టు లా,
క్షితిపుని పాపమంతయును, జెల్లె నిషాద వినిర్గమంబునన్ ॥ 351

సీ॥ అమ్మునిపుంగవులాతని దక్షిణకరము మధింప భాస్కరసమాన,
తేజుండు వరగుణాధికుఁడు పృథుండు, వైన్యుఁడుపుట్టె, నప్పుఁడు వ్యోమవీథి !
నుండి యాజగవనామోగ్ర చాపము దివ్యకాండవర్మములు నగ్రమునఁబడినఁ,
గైకొనె నాతఁడక్కాలంబున నశేష భూతసంతోషంబు పొసఁగెపుత్రుఁ ॥

గీ॥ డుదయమందిన వేనుండు త్రిదశపదముచేరె, పున్నామనరకంబు చెందక, తద !
నంతరమ సర్వనదులును నంబునిధులు, నతని కభిషేక మొనరించ నరుగుదెంచె॥

వ॥ ఇట్లు పుణ్యాజలంబులును మణులుంగొని నదీసముద్రంబులువచ్చె, సకల మునిసమేతుండై పితామహుండువచ్చె, స్థావర జంగమాత్మకంబులగు సర్వభూతంబులువచ్చె, ఇట్లు వచ్చి యా వైన్య, రాజుంగా నభిషిక్తుంజేసిరంత ॥ 353

గీ॥ అధికతేజుని దక్షిణహస్తకలిత, దివ్యచక్రుని శ్రీవిష్ణుదేవు నంశ !
భూతునవైన్యుఁగనుగొని జాతహర్ష, కంచుకిత మూర్తులయ్యె లోకంబులెల్ల॥

క॥ హరికొనరినట్ల యాభూవరునకు దక్షిణకరమున వర్తిల్లును భా !
స్వరలీల దివ్యచక్ర మ్మురుదుగ జగమంతయును, నిజాజ్ఞ మెలఁగఁగాఁ ॥ 355

గీ॥ తండ్రి పగిదిప్రజకుఁ దగరంజనము సేయు, కతన విశ్వంధరణిపతికి నతని !
కొనరె రాజనామ మనుకూలమై భూమి పతులకెల్ల నొజ్జబంతి యగుచు ॥356

ఉ॥ అంబుధి భూధరప్రతతులందు తదీయమహారథ ప్రచా,
రంబు లవంధ్యయత్నరుచిరస్థితినడ్డము లేక సాగెన !
స్యంబు లకృష్టపచ్యము లనంతములై తగె గోగణంబు కా,
మంబులు నిచ్చలుంబిదికె మాకులజొబ్బిలెఁ దేనియల్మహిన్ ॥ 357

సీ॥ అతనిప్రాజాపత్యయజ్ఞ సుత్యాహంబు, నందునిద్దరు సూతుఁడనఁగ, మాగ,
ధుడనఁబుట్టిరి వారితో మునులిట్లని రీరాజుఁ బొగడుండు మీరలనిన !
నేమెట్లవ్రేగడుదు మీతని గుణకీర్తి, లెఱుఁగరావనిన వారితని భావి
సద్గుణకీర్తులుత్సాహంబుతోఁగొని, యాడుఁడాతఁడు వానికనుగుణముగ ॥

గీ॥ నడవఁగలవాఁడనిన మహానంద మొదవ, పొగడఁదొడఁగిరి వారు విస్మృతితోడ !
నఖిలమునులును సంతోషమంద వైన్య, వసుమతీ భర్తయును మోదవార్ధిఁదేలె॥

వ॥ సత్యవచనుండు, దానశీలుండు, సత్యదండుండు, లజ్జాశాలి, మైత్రుండు, క్షమాశీలుండు, విక్రాంతుండు, దుష్టశాసనుండు, ధర్మజ్ఞుండు. కృతజ్ఞుండు, దయావంతుండు, ప్రియభాషణుండు, మాన్యుండు, మానయిత, యజ్ఞశీలుండు,

బ్రహ్మణ్యుఁడు, సాధువత్సలుండు, వ్యవహారంబులయెడ శత్రుమిత్రసముండని సూతమాగధులు నుతింపఁ దృక్కర్మకుండై, ధరణిఁ బాలింపుచు, భూరిదక్షిణాకంబులగు యజ్ఞంబు లనేకంబులు చేయుచుండునంత ॥ 359

క॥ ప్రజలు క్షుధాపీడితులై, నిజవసతులు విడిచివచ్చి నృపుఁబల్కిరి భూ ।
భుజుఁడవనిలేని దోషం, బజహద్గతిఁ బొందవఁ జెడియె నఖిలౌషధులుర్ ॥ 360

గీ॥ ఓషధులు నష్టమై పోవనొదవదయ్యె, నన్న మేమియు మాకుసత్యముగఁ దండ్రి।
వీవు, జీవన మొసఁగక యెట్లు బ్రతుకు, వారమని విన్నవింప నివ్వటిలు కరుణ ॥

ఉ॥ ఆనవపాలచంద్రుఁడు మహాజగవంబు ధరించి బాణముల్
పూనిధరిత్రి వెంటఁబడఁ బొంకము దప్పఁగ గోత్వధాత్రియై।
ఆనలినాసనాదిభువనావళిఁ ద్రిమ్మర వెంటనంటినన్
దానొక దిక్కులేక వసుధాసతి యిట్లను కంపమానయై ॥ 362

గీ॥ అఖిలభూతములకు నాధారమగునన్నుఁ, జంపి లేని యెచటజంతుసమితి ।
నిలిచిబ్రతుకఁగలదు నృపకులోత్తమయన, వసుధకిట్టులనియె వైన్యవిభుఁడు॥363

క॥ జడియకమచ్ఛాసనమును, గడచిన నింజంపి భూతగణముల నెల్లన్ ।
బడకుండ యోగబలమునఁ గడువేడుకఁదాల్తుననినఁ గంపితయగుచున్ ॥ 364

చ॥ క్షితితలనాథ! యోషధులు జీర్ణములయ్యె, మదాత్మ యందునూ
ర్జితగతి, వత్సకల్పనముచేసి, మదీయపయోవిశేషమం ।
చితభుజశక్తి వై పిదికి శీఘ్రిమ చల్లుము దాననోషధి
ప్రతతులుపుట్టు నన్నముశుభస్థితిగల్గుఁ బ్రజల్సుఖింపఁగన్ ॥ 365

ప॥ అనుటయు ॥ 366

క॥ ఆనృపతి వింటికొప్పునఁ, బూనికతోఁ గొండలెల్లఁ బోద్రోసిసమ।
స్థానముచేసె ధరాస్థల, మూనెలవు నివాసమయ్యె నఖిలజనులకున్ ॥ 367

సీ॥ పూర్వసర్గంబున భూతలంబతి విష, మముగానఁబురులు గ్రామములు నేర్ప,
డవుగాన సస్యసంభవము గోరతయు, కృషియువాణిజ్యాదివృత్తులెచట ।
లేవు, వైన్యనిసుండి లెస్సగాసన్నియుఁ, గలిగె నీగతి బాగుగా నొనర్చి,
నగరముల్ గ్రామముల్ నానావిధములైన, వృత్తులుగల్పించి పృథుఁడు ప్రజల॥

గీ॥ కెల్లఁదగుకందమూలాదు లిష్టలీలఁ, దనరనాహారములుచేసి మనువరుండు। [బు॥
ఘనుఁడుస్వాయంభువుఁడు వత్సకార్యమునకుఁ, జాలనిజపాణి బిదికెనోషధిచయం

వ॥ ఆయోషధులచేతఁ బ్రజలు వృద్ధింబొందిరి. ఇట్లు ప్రాణప్రదాతయగుటం
జేసి జగంబులకుఁ దండ్రియయ్యె, ఆతనిపేరనే ధరణి పృథివియనంబరఁగె.
అంత దేవ, ముని, దైత్య, రక్షఃపర్వత, గంధర్వోరగ, యక్ష, పితృ, వృక్షం
బులు తత్తత్పాత్రంబులుగొని వత్సదోగ్ధృ విశేషంబులయ్యె, నీపృథుని
జన్మాదికంబులు కీర్తించినవారికిఁ బాపక్షయంబును, దుస్స్వప్ననాశనంబును, అగు
ననిచెప్పి శ్రీ పరాశరుండిట్లనియె 369

క॥ మునినాథ! తనయులతనికి, ననుపము లంతర్థిపాతులనువా రుదయిం।
చిన నం దంతర్థితుసుతుఁ, డొనర హవిర్ధానుఁ డనఁగ నుదయం బయ్యెన్॥ 370

వ॥ ఇట్లంతర్ధికి శిఖండియందు హవిర్ధానుండుపుట్టె, హవిర్ధానునికి నాగ్నేయియయిన
విషాణయందుఁ బ్రాచీనబర్హి, శుక్ర, గయ, కృష్ణులన నలువురు పుత్రులు
పుట్టిరందు. 371

క॥ ప్రాచీనబర్హిధర్మ, ప్రాచుర్య మహాయశుండు పాథోధిసుతన్ ।
శ్రీచతుర సవర్ణయను స, మ్మాచీనగుణాభిరామ మృగశాబాక్షిన్॥ 372

ఉ॥ ప్రేమదలిర్ప శాస్త్రవిధిఁబెండిలియాడి మనోజ్ఞలీల న,
క్ష్మామినియందుఁ బుత్రకులఁగాంచెఁ బదుండ్రఁబరస్పరానురా ।
గామల ధర్మవర్తనుల నచ్ఛధనుర్ని గమాధ్యులన్ బ్రచే,
తోమహనీయనామకుల దుర్దమశాత్రవమానభేదులన్॥ 373

గీ॥ వారుసాగరజలమధ్యవర్తులగుచు, దశసహస్రాబ్దములు ఘోరతపముచేసి ।
రనిన శక్తికుమారు ముఖాంబుజాత, మెలమిఁగనుగొని మైత్రేయుఁడిట్టులనియె॥

ఉ॥ ఏమితలంచి యుగ్రతపమిట్లొనరించిరి వార్ధిమగ్నులై,
భూమిపనందనుల్ పరమపుణ్యులు, పుణ్యచరిత్ర! నీదు వా ।
క్ష్మామృతసేచనంబున మదాత్మ చెలంగఁగ నానతీయవే,
యీమహి నీవు తక్కమతి యెవ్వరెఱుంగుదురీరహస్యముల్॥ 375

చ॥ అనుటయు శ్రీపరాశరుఁడు హర్షమిగుర్వఁగఁబల్కెఁ, బుత్రులన్,
ఘనుల బదుండ్రఁజూచి యతిగౌరవమొప్ప కుమారులార! య ।
వ్వనజజుఁడాజ్ఞయిచ్చె, చెలువంబుతగన్ బ్రజలన్ సృజించుమం,
చనయముతన్మహాజ్ఞ నుగుణాకృతులార! యెనర్పగాఁదగున్॥ 376

చ॥ అనుటయుఁ దండ్రిజూచి వినయంబున నందను లిట్లుపల్కిరో,
జనక! ప్రజాభివృద్ధియగు సారపుకర్మము మాకుఁదెల్పుమీ ।

వన, వనజాక్షుసద్వారదు నచ్యుతుఁగొల్చినకాక కోర్కలే,
యనువునఁగల్గు, సంశయములన్నియుమానిభజించుడాయనఁ ॥ 377

శ్లో॥ ధర్మంచ కామంచ, మోక్షంచాన్విచ్ఛతా సతా।
ఆరాధనీయోభగవా, ననాదిపురుషో త్తమః ॥ 378

సీ॥ ధర్మంబువలసిన తాపసార్చితతపః ఫలుశార్ఙ్గ ధరునిని గొలువవలయు
అర్థంబువలసిన ననుపమపరమార్థ శ్రీవధూరమణు నర్చింపవలయు।
కామంబువలసిన కామితఫలదుఁ, బుత్రితకాముఁబ్రేమ నర్థింపవలయు
మోక్షంబువలసిన ముహ్యద్గజేంద్రమోక్షణ విచక్షణుభక్తి సలుపవలయు ॥

గీ॥ పూని భగవంతుని ననాదిపూరుషోత్త, మునిభజింపక పురుషార్థములు ఘటింప।
వమరమునికోటికైన నీయర్థమెఱిగి, దానవాంతకుఁ గొలువుండు తనయులార॥

ఉ॥ ఆదిఁబితామహుండు కమలాక్షునిఁబూజయొనర్చి చేసెదే,
వాదికసర్వసృష్టియు సురాధిపముఖ్యులు నమ్మహాత్మున।
త్యాదృతిఁ గొల్చికాంచిరి, మనోర్థితసిద్ధులు, నట్లమీరు దా,
మోదరుఁగోరికొల్వుడు సమున్నతితోడఁ బ్రజాభివృద్ధికిన్ ॥ 380

క॥ అనియాదేశించినతమ, జనకునిశాసనముమాళి సరణినిడుచు నా।
ఘనులు బ్రచేతసులంబుధి, మునిగితపముచేసిరపుడు ముదితహృతయులై ॥ 381

క॥ పదివేలు వత్సరంబులు, పదిలముగా హరిని మదినిబాదుకొలిపి స।
మ్మదమునఁ దపమొనరించుచు, సదమలమతిఁజేసి రొక్క స్తవము ముదితులై॥

చ॥ నిరతము శాశ్వతస్థితుల నిల్చిన శేషవచిఃప్రతిష్ఠ యే,
పురుషునియందు, నిర్జగముపుట్టువు నాశమునొందుచుండు నే।
పరమునిచేత, భక్తజనపాలకుఁడే విభుఁడట్టి యిందిరా,
వరుచరణాంబుజంబులకు వందనమే మొనరింతు మెప్పుడున్ ॥ 383

క॥ చోద్యమనౌపమ్యము జగ, దాద్యమగోచర మపార మాగమపదవీ।
వేద్యమగు తేజమెద్ది, సముద్యతమతి నట్టిహరికి మ్రొక్కెద మెపుడున్ ॥ 384

గీ॥ పగలునిశయును సంధ్యయు ప్రచురలీలఁ బ్రబలునే దేవదేవు రూపంబులగుచు।
నట్టికాలాత్మనకును, శ్రీహరికి రూప,రహితునకె మ్రొక్కెదము భక్తిరంజిలంగ॥

చ॥ అనుదినమున్ సురల్ పితరులాత్మలఁబొంగి భజింతురే మహా,
త్ముని, మునిపూజ్యు, జీవమయు, దుర్దమశార్వరగర్వహారి న।
య్యనఘు సుధాకరాత్మునకు నంబుజనేత్రున కాత్మవీధి మే,
మనితరభక్తియుక్తి చెలువారఁగ మ్రొక్కెద మెల్లకాలమున్ ॥ 386

గీ॥ తమమువాఁబదోలి, తన తేజమున నభ ఃస్థలము వెలుఁగఁ జేసి తాపశీత ।
జలములొసఁగునట్టి జలజా స్తరూపికి, హరికి మ్రొక్కెదము నిరంతరంబు॥ 387

సీ॥ జగములన్నియు మోచి శబ్దాదిసంశ్రయుండైన భూమ్యాత్మకు హరి భజింతు,
మఖిలబీజాకృతినై జగద్యోనియూ జలరూపి నచ్యుతు సంస్మరింతు ।
మనిమిష పితృకోటి నరయు దేవముఖాఖ్యు ననలాత్మ దనుజారి నభినుతింతు,
మఖిల దేహాములందువ్యాపించి చేష్టించు పవనాత్మ విష్ణుని బ్రస్తుతింతు ॥

గీ॥ మంతటికినవకాశ ముదగ్రలీల, నిచ్చు నాకాశరూపకుఁ గృష్ణుఁగొలుతు ।
మింద్రియములకు స్థానమై యెసఁగువిషయ,రూపునకుఁ గేశవునకివే మ్రొక్కు॥గ

చ॥ చతురత నెప్పుడున్ విషయజాలమునొందుచు నింద్రియాత్ముఁడై, [ములు॥
యతిగతి జ్ఞానమూలమయి యఱుఁడై ఱుఁడై వెలుంగు నే ।
యతిశయిత ప్రభావనిధి యట్టిరమాసఖు నాశ్రయింతు మే
మితరము మాని మానితసమోహిత నిశ్చలభక్తియుక్తితోన్ ॥ 389

గీ॥ ఇంద్రియగృహీతవిషయంబు లెపుడునాత్మ, కించి, యంతఃకరణలీల నెసఁగివిశ్వ
మయతఁ జెన్నొందునట్టి రమాసహాయు, చరణములుగొల్చెదము వినిశ్చలమనీష॥

క॥ తనయందు జగములన్నియు, జననవిలయ సంస్థితులు నిజంబుగఁగనఁగా ।
నెనుపొందు ప్రకృతిధర్తని, వనజాక్షుని గొల్తుమేమవారితభక్తిన్ ॥ 391

చ॥ అనయముశుద్ధుఁడై యగుణుఁడై, గుణవంతుఁడపోలె భ్రాంతిచే,
నొనరెడునాత్మరూపుఁ బురుషోత్తముఁ జిత్తముచేర్చువారమ ।
త్యనఘు, విశుద్ధు, నిర్గుణు, నిరంజను, విష్ణుపదంబు పేరిటన్,
దనరెడు నాత్మతత్త్వము, సనాతనుఁగొల్చెద మబ్జనేత్రునిన్ ॥ 392

సీ॥ హ్రస్వదీర్ఘస్థూలతాణుత్వవిరహిత మగ్ర్యమలోహిత మతను సక్త,
మశిశిర మవ్యోమ మస్పర్శగంధరసంబచక్షు శ్శ్రోత్రకంబపాణి ।
వాజ్ఞానసమునామవర్జ మగోత్రమతుల మతేజంబహేతుకము విభయ,
మ భ్రాంతిక మనిద్రమజరమరుజ మమృతంబ పూర్వాపరత్వంబఘనము ॥

గీ॥ దృష్టిజిహ్వాతిగంబునై దివ్యమహిమ, దనరు శ్రీవిష్ణు పరమపదంబునకును ।
మ్రొక్కెదము మేము మానసాంభోరుహముల, భక్తితాత్పర్యగరిమసంభృమము

వ॥ అనియిట్లు ॥ [నొంద॥

ఉ॥ లీలఁగువారులంబుధి జలేశయులై పదివేలవర్షముల్,
పాలిఁ దపంబొనర్చి శరణాగతవత్సలు భక్తకామదున్ ।

శ్రీలల నాధినాథునిగుఱించి స్తవంబొనరించునంత భ
వ్యాలఘుత త్తపఃఫల మయత్నమునఁ ఫలియించు కైవడిన్ ॥ 395

సీ॥ మోముచందురునందు ముగ్ధామృతముచిందు, లలితహాసాంకూరములు చెలంగ
కేలిదమ్ములయందుఁ దాళతళ్యముగ్రందు, కమనీయశంఖచక్రములు మెఱయ।
ఘనకటీరమునందు మిను మినుక్కులుచెందు, పొన్నీటి ననుశాటి వన్నెఁజూప,
మౌళిభాగమునందు మార్తాండరుచిపొందు, హాటకహీరకిరీటమమర ॥

గీ॥ కలువరేకుల నునుచాయబలచఁజేయఁ, జాలుమేడాలు దిక్కులఁ గీలుకొనఁగ।
తేజు వెంవెక్కి తెక్కలతేజినెక్కి, వారిలో వారియెదుర శ్రీవరుఁడునిలిచె॥ 396

క॥ నారాయణుఁ డఘువిదళన, పారాయణుఁడట్లునిలువఁ బార్థివతనయుల్ ।
కోరికఁదచ్ఛ్రీచరణాం, భోరుహముల వ్రాలి వినయమున నున్నెడలన్ ॥ 397

గీ॥ వారిజోదరుం డవారితకృపతమ్ము, వరము వేఁడుమనిన వారుతండ్రి ।
ప్రజలకొఱకుఁదమ్ము పనిచినపని విన్న, పంబొనర్పనిచ్చి పరముఁడరుగ ॥ 398

ఉ॥ వారునువార్ధి వారి గరువంబున వెల్వడివచ్చి భూరిభూ,
మీరుహసంఘముల్ పెరిగి మేదినినిండి నభంబుగప్పి వెం।
పారఁగమారుతంబునకునై సను దూరఁగరాక ఘోర దు
ర్వారతనున్నఁజూచి ప్రచురప్రతిఘావృతి దుర్నిరీక్షులై ॥ 399

చ॥ తరునివహంబు లుప్పతిలిధారుణిఁగప్పఁ బ్రజాక్షయంబు దు
ష్కరగతినయ్యె నిత్తరులుగావె యనిష్టకరంబులంచు భీ।
కరపవనాగ్నులన్ నిజముఖంబుల వెల్వరుపం బటిష్ఠని
ష్ఠురతఁబెకొల్చి మారుతముశోషిలఁ జేసె దహించె నగ్నియున్ ॥ 400

గీ॥ ఆడకాడకునొక్కొక్క యవనిజంబు, చిక్కనన్నింటి నీఱుగాఁజేసెవహ్ని ।
దానిఁగనియోషధీ శుఁడమ్మానినీయు, లున్న యెడకేగుదెంచి ప్రియోక్తిఁబలికె ॥

క॥ ఆరయనోయిప్రజాపతు, లారా! యీపనులులెస్సలా? శాంతి మదిన్ ।
జేరిచినావచనమ్ములు, మీరక సంధింపవలయు మీరుతరులతోన్ ॥ 402

శా॥ కన్యారత్నము వృక్షసంజనిత చక్కఁజూడుఁ డీయంగనన్
ధన్యున్ మారిపయండ్రు దీనినిటమీఁదంబుట్టు కార్యంబునే।
మాన్యాత్మస్థితిఁగాంచి మత్కిరణసంస్పర్శంబునం బోర్చినా
డ న్యాయంబునఁ బెండ్లియాడుఁడు నిరూఢప్రేమ సంధిల్లగన్ ॥ 403

క॥ నాతేజములోసగమును; మీతేజములోసగంబు మెలతుక యందు ।
ద్యోతితగతిసుతుఁడై యు, జ్జ్వాతుండగు దక్షుఁడనఁ బ్రజలనతఁడుగనున్ ॥ 404

క॥ మండితనిజతేజోఘన, మండలమహిమాభిభూత మధ్యందినమా ।
ర్తాండుఁడు దుర్వారతప, శ్చండుఁడు కండుడన మానిచంద్రుఁడు వెలయున్ ॥405

ఉ॥ అమ్మునిపుంగవుండు పరమాద్భుతచర్యల గోమతీతటీ
సమ్మితపుణ్యకాననముచక్కనుదుశ్చరమాతపంబు తీ
వ్రమ్ముగఁజేయుఁదత్తపము వాడిమివేడిమి చూపి నాకలో
కమ్మునమధ్యలోకమునఁ గంచుకి లోకమునన్మహోగ్రతన్ ॥ 406

ఉ॥ భోరుననమ్మహాముని తపోమయవహ్ని సధూమకీలదు
ర్వారము చుట్టుముట్టుకొన ద్వారముగానక మానసంబులఁ ।
గూరినభీతివందురుచు గొందులుదూరి మునింగియుండె సం
చారముదూరమైచన భుజంగమలోక భుజంగవారముల్ ॥ 407

క॥ జగతీస్థలికార్చిచ్చే, ర్చుగతిఁ దుర్దాన్తలీల కూర్చిరజ్వాలా ।
ప్రగుణముతైనలుదిక్కులఁ, బొగలెగయుచు నుండె మునితపోమయవహ్నుల్ ॥

సీ॥ ఆవనము పెకల్చి యందుకధ్వనులతోఁ, బారిస్వర్ణదిఁజొచ్చె సారదంతి
అరుణకరాళకీలాప్తిఁ జిగిర్చినపూనికఁదోచె సంతానవాటి।
త్రాసంబుచెందుచందమునఁ బీటలువాఱె నామరమణి సుధర్మాంతరమున
పలుగాకపొందమ్మి తలిరులెల్లఁగఱంగ, గంగనుప్పొంగె బంగారునీరు ॥

గీ॥ దప్పివడడస్సి సురలమృతంబు వెతకి, రింద్రుఁడాగుబ్బపొగ రెప్పలెత్తఁడయ్యె ।
నగ్నిసూక్తంబుజపియించెనాంగిరసుఁడుమునితపోగ్ని చ్ఛటలుమిన్ను ముంచుకొనిన॥

వ॥ అప్పుడు॥ 410

క॥ వాచస్పతియనుమతినతి, వాచాలప్రౌఢమతి దివస్పతితత్కా ।
లోచితగతి నచ్చరఁబ్రహ్మోచ్చ బనివంచెనపుడు మునివంచించన్ ॥ 411

క॥ నారీలలామధరణిఁ, జేరినగ్రొక్కాఱుమెఱుఁగు చెలువున ఘనగం ।
భీరతపోమహిమ మహా, నీరధియగుమాని యెదురనిలిచిచతురయై ॥ 412

ఉ॥ పాటలనాటలఁ గలికిపల్కులఁ గుల్కుల వీణెమీటులఁ
నీటులహావభావకమనీయవిలాసవిలోకనక్రియా ।
చాటువచోపహాసముల సంయమిచిత్తము గుత్తగాఁగొనెఁ
పాటలగంధి పంచశర పంచశిలీముఖపాలుచేయుచున్ ॥ 413

క॥ తమకమునమానినిపతి, యక్కమలేక్షణఁ గౌగిలించి గాఢమనోజ ।
క్ష్మమముడుగ సురతసుఖమయ, సముదీర్ణానందరూప జలధిందేలెన్ ॥ 414

ఉ॥ ఆపరమర్షిపుంగవుఁ డహర్నిశమ్ము వినఁగోరుపంచబా
ణోపనిషద్రహస్యము సముత్కలికన్ మననంబొనర్చుకాం।
తోపరుఁడై తదర్థము ప్రసన్నత ధ్యానముసేయు నంతతే
జోపరిమేయమైన సతియాకృతిఁగాంచి తదాత్మతంగనున్ ॥ 415

సీ॥ కలికిచిల్కలకొల్కి కుల్కునుంబలుకుల భావించు శుకవచఃప్రౌఢిమంబు
భామగాంగేయ కుంభభవాభకుచముల వహియించుభారత మహితబుద్ధి।
పడతివీతమోహు బాణపాతంబులఁ దలపోయు రామావతారమహిమ
సుదతివిశుద్ధతాస్ఫురితహాసంబుల రూపించు వేదాంతరుచులకలిమి ॥

గీ॥ సకియబొమదోయి ధర్మజిజ్ఞాసచేయు, కామనీమణి యసదులేఁగొనుతీఁగ।
తథ్యమిథ్యాత్వసంశయ తర్కమరయు, పండితత్వాభిమాని యక్కుండుమాని ॥

గీ॥ బహుతపోభ్యసనార్జిత ప్రచురపుణ్య, పాటవంబున, నిర్మక్తబంధుఁడయ్యు।
బహురతంబుల యువతిసంబంధిబంధ, బంధుడై యుండె నప్పుడప్పరమమూని ॥

సీ॥ జడలుగూడఁగఁబట్టి సవరించి కోరగా సికవేసినిండఁ బూచేర్లుచుట్టి
బూదివ్రూనలిచి కర్పూరసాంకవమిళద్గంధసారంబంగకములనలఁది।
కుశముద్రలూడ్చియంగుళికల రత్నదీధితిధగద్ధగితముద్రికలు దొడిగి
వల్కలాశుకములు వదలించిపొన్నిటి వ్రాతదుప్పటి వలెవాటువేసి ॥

గీ॥ మించుగడ్డంబు బవిరిదిద్దించియెదుట, దర్పణమునిల్పవిటవేష మేర్పడంగ।
కాంచిహర్షించిమాని యాచంచలాక్షి, గాగిలించెమనోజ వికారమునను ॥418

క॥ ఈవిధి నభిమతసుఖపరుఁ, డై వాచంయమముఁడు కొన్నియహాములు చపలా।
క్షీ! వసియించుము నీవని, భావభవుని యంపగములపాలై మతియున్ ॥ 419

సీ॥ కామినిఘుర్ఘ్మదకముల మజ్జనమాడు నాదరంబున నహారాగమముల
యువతికుచాభోగ భవయావనాత్యుష్మజోతవేదుని గొల్చుసంగపముల।
అంగనామధురాధ రామృతావాప్తి నభ్యవహృతిఁ దీర్చు మధ్యందినముల
లలనాగళోద్భవత్కల రవంబుల పురాణార్థంబు వినుసపరాహ్ణాములను।

గీ॥ రుచిరనిర్జరభామిని రూపధేయ, చింతఁగనుమూసియుండు సాయంతనముల।
పంచకాలపరాయణ త్వాంచితుండు, కండుమాని పురాభ్యాసగౌరవమున॥ 420

గీ॥ ఇట్లు నూఱేండ్లమీద కొన్నేండ్లుచనిన, తోయజాతదళాక్షి కేల్దోయి మొగిచి।
పలికెసురరాజుఁగొలువఁబోవలయుననుచు,ననుచుప్రేమనివారించెమునివరుండు॥

క॥ మందరకందరమందిర, సుందరమణివేదులందు సుదతీసురతా।
నందానందముకను ముని, బృందారకవిభుఁడు మిగులప్రేమ దలిర్పన్ ॥ 422

సీ॥ తుదగోళ్లనున్నగా దువ్వికీల్గంటున దిండుగాఁ జుట్టు పూదండగములు
సొగసుగాఁ బచ్చికస్తురిపయోధరకుంభపాళిపై లిఖియించు పత్రకములు।
లావణ్యనవయౌవనలతావయవముల భూషించు నపరత్నభూషణములు
తరుణాంబుజాత జిచ్చరణ పల్లవముల చతురసన్మతిబూయు జతురసంబు॥

గీ॥ తమిగదంబంబుచేసి గంధంబుపూయు, శ్రమముదీఱంగతాలవృంతమునవిసరు
ఆకుచుట్టిచ్చు బొగంబులందియిచ్చు, కాంతకమ్మానిపతిసురతాంతములను॥

శా॥ క్రీడాకందర మందిరాంతరములఁ గేళీగతిఁ మానిరాట్,
చూడారత్నము తాళమేళగతిమించుల్ సూపఁగా కోపుగా।
నాడుఁ వేడుక రాగరక్తుల బెడంగొజంతగాత్రంబులఁ,
పాడుఁ జోడుగఁగూడి నిర్జరపురీభామాలలామంబుతోఁ॥ 424

గీ॥ వారిజాక్షి మజీయు నూఁజేండ్లప్పఁగొంత, కాలమరుగ మునికిఁ గేలుమొగిచి।
దేవవిభుని గొలువ పోవలెనెలవిమ్ము, మానివరయటన్న మాన్చెనతఁడు॥ 425

క॥ ఆపడఁతియునమ్మునిపతి, శాపభయముకతన విడిచి చననోడి, సము।
ద్దీపిత మదనానలఘున, తాపపరీతాత్మునతనిఁ దనిపె రతులచేఁ॥ 426

గీ॥ క్రొత్తక్రొత్తయిప్రేమ నూల్కొనఁగనతఁడు,నిర్జరాంగనతోడ నిర్ణిద్రసుఖము।
లంద మజీయును నిన్నూఁహాయనములు,నడిచెఁగడువడికించిదూనంబుగాఁగ॥

వ॥ అంత॥ 428

క॥ అంగనపోయెదననిమని, పుంగవువేడుటయు నతఁడు పోనీయకయు।
త్తుంగస్తనములు వటుమ, నంగదియఁగ గౌగిలించి నాతిఁ బలికెఁ॥ 429

ఉ॥ అంగన మాటిమాటికిదయారహితాత్మకవైసురాధరా
జుంగొలువంగ పోదుననుచుఁ గఠినోక్తులు వల్కనేలయే।
ట్టుంగడుసాహసంబతికఠోరతఁజేయుట నిక్కమేనిఘో
రాంగజ బాణవేదనలఁ బ్రాణము లేమగునో యెఱుంగుమీ॥ 430

వ॥ అని యవ్వనంబున నవ్వధూమణి పెక్కుమారులువేడిన క్రొన్ననవింటిజోదు
క్రొవ్వాడిములుకుల వేడిమికినోడి యాప్రాజ్ఞుండాజ్ఞ యియ్యక కొంతకాలంబు
సురత సౌఖ్యంబులఁ దేలుచుండె॥ 431

ఉ॥ అంతట నొక్కనాఁడు చతురానన సన్నిభుఁ డమ్మునీంద్రుఁడ
త్యంతరయమ్మునన్ నిజగృహాంతము వెల్వడిపోవ నప్సరః।
కాంత యటెందుపోయెదన నబ్జహితుండదెవ్వాలె షట్పదీ
కుంతల ! సంధ్యవార్వవలె కొంచెములే క్రియలట్లుతప్పినఁ॥ 432

చ॥ అనవిని నవ్వి యవ్వికసి తాంబుజలోచన, లోచనప్రభల్
మునిపతినామతింప "ధరలో విసమెన్నఁడు నిట్టి ఘస్రములో।
మునుబహువత్సరంబులు సమున్నతి మీకొకవాసరంబొకో"
యన ననఘాత్ముఁడచ్చరకు నచ్చెరుపాటొదవంగనిట్లనున్॥ 433

గీ॥ వెలయఁ బ్రొద్దున సంధ్యాది విధులుతీర్చి, యిన్నదీతీరవనములోనున్న నీవు।
వచ్చి నను గూడితివి ప్రొద్దువ్రాలెనిపుడు, హాస్యమేటికిచెపుమతథ్యంబుతరుణి॥

వ॥ అనినఁ ప్రహ్లోచ లోచనచ్ఛాయలెల్లెడం గ్రేళ్లుదాట నజ్జటాధరున కిట్లనియె. 435

ఉత్సాహ॥ ఏఁబరుప తొమ్మనూట యేడువత్సరములపై
నాఱునెలలు మూడుదినములయ్యె నన్ను గూడి దు।
ర్వారమార కేళిఁ దేలి రాత్రులుంబగళ్లు నీ
కోరికలుపొసంగఁదీర్చుకొనఁగఁబట్టి గట్టిగన్॥ 436

చ॥ అనుటయు నవ్వుటూల కిటులాడెదొ సత్యమపల్కుమన్న నో
ఘనతరధర్మశీల! పలుకన్ దగునయ్య మృషానులాపముల్।
మునికుల సార్వభౌముఁడవు ముఖ్యుఁడవీ వడుగంగ కల్ల లే
యనువుననాడనోపుదు సుధాబ్ధిజనించుట రిత్తగాననన్॥ 437

క॥ ఝల్లని గుండియయదిరఁగ, వెల్లనై న మోమువాంచి విప్రుఁడుమిగులన్।
తల్లడమందుచుచెల్లర, చెల్లరయనిఁయిట్టులనియె చిత్తములోనన్॥ 438

ఉ॥ పూర్ణ మనూర్మిచంచల మబోధ్య మపారమునై నయట్టి బ్ర
హ్మోర్ణవమాకలించి సుఖమందఁగఁ బారముఁజేర్చుమామకో।
దీర్ణవివేకనౌక సుదతీ! నిబిరీసకటాక్షవీక్షగో
తీర్ణమహోగ్రఘోరనిహతిం గతిఁ దప్పెనిఁకేమిసేయుదున్॥ 439

చ॥ అనిశము దుశ్చరక్రమములైన వ్రతంబులువెక్కుచేసి కూ
ర్చినసుమహత్తపోధనము రిత్తకురిత్తయి బూదిలోన వే।
ల్చినమహితాహుతి ప్రతతిలీల నిరర్థకమయ్యె నన్నుఁబో
లినయవివేకపామరులు లేరు ధరావలయంబులోపలన్॥ 440

సీ॥ అలరుఁ గన్నులు కన్నులని చలించుటగాక, రౌరవాకారఘోరములుగావె
నునుపుగుబ్బలుగుబ్బలనుచు నుబ్బుటగాక, యతులకుంభీపాకగతులుకావె।
కోరినూగారు నూగారనెన్నటగాక, తలపోయ కాలసూత్రంబుగాదె।
నునుదరుల్ నునుదరులనుచుఁ బొంగుటగాక, కనమహావీచిమార్గములుకావె॥

గీ॥ సత్క-వీంద్రులు తమవచశ్చతురిమములు,చూపనూర కెబ్రమసిసంక్షోభమందిl
వందురుటగాక తెలిసినవా స్తవమున, వారిజాక్షులు జంగమనారకములు ॥ 441

ఉ॥ ఏతఱిసత్క-లప్రభవుఁ డేవము లేక విహీనుఁడై త్రపా
పేతమనస్కుఁడై యకట యేగతి ముద్దిడువాఁడు కష్టదు।
ర్జాతవిదూషకాల్పనట జారభుజంగక చోరకోటి ని
ష్ఠూ్యత శరావమైన వెలయుగ్మలిమోవి యసుంధరాస్థలిక్ ॥ 442

సీ॥ విధ్యు క్తిసాంగమా వేదప్రపంచంబు, చదివి యత్యంతప్రశ స్తిఁగాంచి।
మానకయుభయమీమాంసాపరిశ్రమ, ప్రమన స్త్వమునఁ గీ ర్తిపరిఢవించి।
సిద్ధాంతసంసిద్ధి చిదచిదీశ్వరవిని, ర్ణయవివేకనిరూఢి జయముగాంచి।
అలయకబహు ళేతిహాసపురాణార్థ, వైదుష్యమునఁ జాలవన్నె కెక్కి ॥

గీ॥ పిదప నీరీతి చదివినచదువు లెల్ల, చిలక చదువులుచేసి దుశ్శీలలీల।
లోలనయనావిలోకనాభీలజాల, వినిహతమృగంబునై తి నేమనఁగఁగలదు ॥

చ॥ అని తనురోసి రేచి జలజాయతలోచనమోముఁజూచి య
మ్మని యను పాపజాతి ననుముంచితివీకలుషాబ్ధిలోన న।
య్యనిమిషనాథుకార్యమునకై చను మెక్కడికైన నీవువ
చ్చినపనిదీరెఁ గోపశిఖిచే నిను నేర్చెదనిల్చియుండినక్ ॥ 444

వ॥ మఱియు నొక విశేషంబుచెప్పెద. సఖ్యంబు సా ప్తపదీనంబని చెప్పుదురు,
బహు కాలంబు నీతోడంగూడియుండి నిన్ను దండింపరాదు గావున॥ 445

క॥ నినుగినియనేమి యింద్రుని, ననఁగారణమేమి ఘనవిపాభవిషయవా।
రనుపమవననిధివీచుల, మునిగిననను దిట్టఁ దగవు మూఢుఁడనగుటక్ ॥ 446

వ॥ అని యమ్మని యధిక్షేపించి కించిదరుణాయమాన నేత్రాంచలుండై పెచ్చు
పెఱిగి రెచ్చిపలికిన ఱిచ్చవడి యయ్యచ్చర యచ్చెరుపాటునఁ దొటతొటం
దొరగు చెమటచి త్తడిందడిసి వడ వడ వడఁకు నవయవంబులుముంచిన రోమాం
చసంచయంబునక్ కంచుకితయై సంచరించి జవంబున దివంబునకుఁ బోవు
నప్పుడు ॥ 447

క॥ అమ్మునిపతి తేజము, గర్భమ్మయిస్వేదమునఁగలిసి స్రవియించిన న।
క్కొమ్మయుఁ దరుపల్లవముల, సమ్మదమునఁ దుడిచివేసె శాఖలమోదన్ ॥ 448

క॥ మారుతమేకముచేసిన, నారీనుణియయ్యెవినుము నాకును ప్రమ్లో।
చారమణికి మునిపతికిని, మారుతవృక్షములణిది కుమారిక యయ్యెన్ ॥ 449

గీ॥ కండుమునియును నప్సరఁ కాంతకతనఁ, గూర్చిన తపోధనంబెల్ల కొల్లఁబోవ ।
తల్లడమునంది యధికసంతాసత ప్త, చిత్తుఁడై దాని నిష్కృతిచేయఁబూని॥ 450

సీ॥ ఆమ్నాయనివహంబు లందంద వందులై పొగడు నేక్షేత్రంబుభూరి మహిమ ।
గీర్వాణవితతు లేక్షేత్రంబు జనులనారూఢిఁ గన్గొనుచతుర్భుజులుగాఁగఁ ।
గీర్తించునంత నేక్షేత్రంబు కోటికోట్యాయుత జన్మాఘంబు లడఁగఁజేయు ।
శ్రీసతీపతికి నేక్షేత్రంబుదేహమై తనరు కల్పాంతరస్థాయియగుచు ॥

గీ॥ పతితపావనతాఖ్యాతిఁ బ్రబలుచుండు, భూమినేక్షేత్రమట్టి శ్రీపూరుషోత్త ।
మాహ్వయక్షేత్రమునకేగె నతితపస్సు, మిద్ధరుచిహేళి, కండు మునీంద్రమాళి ॥

ఉ॥ ఉత్కళికన్ముని ప్రవరుఁడుబ్బచు, గొబ్బునఁజేరెభారతీ
యోత్కలసీమ దక్షిణమహోదధితీరమునందు సర్వసం ।
పత్కరమై విముక్తులకుఁ బట్టగుశ్రీపురుషోత్తమంబు, సం
వత్కలనానిరూఢి నవివిశ్రుతుఁడై యతఁ డక్షయంబునన్ ॥ 452

సీ॥ కమలాక్షుచక్రనిఖాత మార్కండేయ కుండోదకంబునఁగ్రుంకులిడియె ।
తురగ మేధీయబంధురగవిఖుర దీర్ణసమధికేంద్ర ద్యుమ్న సరసిఁదోగె।
కాకమోక్షప్రదకారణాంభఃపూర్ణరోహణ పావనోర్మ్మలమునింగె ।
దర్శనమాత్రపాతకవిదారణ చణాంచిత తీర్థరాజవీచికలఁదేలె ।

గీ॥ శ్వేతరాజతపస్తుంగ, శ్వేతగంగ, నంగములదోచె కోటిజన్మార్జితాఘు ।
పుంజముల నొక్కవ్రేల్మడిపొల్లుచేసి, మహితసద్గుణశాలి యమ్మానిమాళి॥ 453

వ॥ ఇట్లు శ్రీపురుషోత్తమ దివ్యక్షేత్రంబునకు భూషణీభూతంబైన తీర్థజాతంబునం గృతస్నానుండై పుండరీకాక్షు కృపాకటాక్షు వీక్షేక్షుసార ఋురీపరంపరలు దార్కొని పేర్కొని కరడుగట్టి గట్టిగాకనుపట్టి పంచదార గట్టనం బట్టుగల దట్టంపు ప్రాసాదవజ్రదీధితిధట్టంబులు చుట్టుకొన్న మిన్నందియున్న శ్రీనీల మహీధరం బధిరోహించి నేత్రపర్వంబులగు ద్వావింశత్పర్వంబులు గడచి చని దివ్యప్రాసాదమధ్యగత విచిత్రరత్నసింహాసనోపరిభాగంబున ॥ 454

సీ॥ అంజనాచలకాంతిభంజనాచలతనుచ్ఛాయ లెల్లెడలకు జౌకళింప ।
పద్మసౌందర్యైకసద్మసౌభాగ్యైకరాయితేక్షణరుచుల్ హర్షమొసఁగ।
మేరుకూటోదార భూరిరత్న స్ఫారమాళిద్యుతులు నభోమార్గమలమ ।
బాలాతపోద్దామలీలారుచిర హైమచేలాభలంతట జికిలిచేయ ॥

గీ॥ సుకరసంవాసితదరారి సుకరవికచ, చకచకలుపేరెములఁదొక్కచక్కఁదనపు ।
రాశియైయున్న శ్రీసుభద్రాసనాధు, శ్రీజగన్నాధుఁ గనియెనాసిద్ధమూని ॥ 455

చ॥ కనుగొని యంత సంభ్రమితగాఢ ముదర్ణవమగ్నఁడై మహా,
ముని తనివ్రోక రెప్పకవముంచిన యశ్రులుగండపాళివై ఁ।
జినుకఁగఁ గంటక ప్రతతి చెందిన యంగముపొంగ భక్తిఁ గ్రక్కున ధరఁజాగి మ్రొక్కిడియె గోష్ఠవిహారికి కంసవైరికిన్ ॥ 456

గీ॥ మ్రొక్కిలేచి హస్తములు ముకుళించి, మాళ్యగ్రసీమ నిల్పిహర్షగద్గ ।
దస్వరంబు, గళపథమ్మునమెల్లనె, యేగుదేరభక్తి నిట్లుపొగడె ॥ 457

వ॥ జయజయ సకలజగదుద్భవస్థితి విలయకారణభూత ప్రభావ, భావభవకోటి సౌందర్య ధుర్య దివ్యవిగ్రహ, గ్రహపతి రోచి స్సహస్రప్రభాదుర్ధర్ష సుదర్శన దర్శనభయలోకాలోక గుహాంతర విలీనదై తేయతమోవార, వారణరాజ రక్షావిచక్షణా, క్షణదాచరప్రమోషిత నిగమసందోహ పునర్దాన సంతోషిత కమలభవకృతస్తోత్ర సంతతానంద, నందత్సురాసుర మహాభారపారావార మగ్నమంధానశైల నిర్వహణమహిమ సంజాత నూతన సుధాపానోన్మనస్సు మనస్సముదాయ కృతాదర, దరవిదళత్కేతకి ముకుళాభదంష్ట్రాగ్రసముద్ధృత ధరణీ తరుణీ సమాగమ రోమాంచిత మహాదేహవరాహ, వరాహావధరణ్య గ్రగణ్య హిరణ్యకశిపు వక్షోవిక్షోభ సంభూత ప్రభూత రుధిరాభిషేకాశోక ముకుళ తిరస్కారి హారినఖరాగ్ర విద్యోతమాన, మాననీయ శ్రీపాదారవింద నిష్యంది మకరంద బిందుధారాయిత మందాకినీ ప్రవాహ పాదితాశేష భువన వనధివేష్టిత క్షితీశాననవిరాజి రాజన్యరాజికానన ప్రజ్వలత్తనూన పాత్కిలా భీలకుతారధారా జాగ్రద్బుజాగ్రమునిశేఖర, ఖరదూషణ త్రిశిరోముఖ విరోధి శిరోధి గళద్రక్తధారాస్వాదామోద జవవత్పత్రి విక్షేపణక్రీడాసదోహల, హల ముఖ నిర్భిన్న యామునాంభఃప్రవాహ, వాహదేహధారి క్షుపాచారి విదారి భయంకరాలోక, లోకజిద్ధర్త్యాజిత పౌతనారి వ్రతమండల, మండలభ్రమణ చతురతురగఖురపుట నిరశితయవనకరోటి పరంపర పరవాసుదేవ, దేవ సార్వభామస్వర్గ శ్రీపురుషోత్తమనాథ, శ్రీజగన్నాథా ! విజయీభవ, దిగ్విజయీభవ॥ 458

అనులోమకందము-విలోమార్య

మారపితా నిజఘనదయ, సారసనాభా సమహిమ, సరనుతవరదా ।
తేరినతిగలనుతిమనవి, చేరు సురదదాసమతవశిధనాథారా ॥ 459

తెనుంగున కందము - అదేశ్లోకము ॥

ననునేలేననివాసికి, మను నీలాగేది గురుతుమానకు భాగే ।
వనవయయిందులపనరయ, మనవలదా, వటమిదంత యాంతేజమయా ॥ 460

వ॥ అనిపొగడి, బ్రహ్మపార స్తవంబున నిట్లని పొగడందొడంగె ॥ 461

శ్లో॥పారంపరం విష్ణురపారపారః । పరఃపరేభ్యః పరమార్థరూపీ ।
సబ్రహ్మపారః పరపారభూతః । పరః పరాణామపిపారపారః ॥ 462

శ్లో॥సకారణం, కారణత స్తతోపి । తస్యాపిహేతుః పరహేతుహేతుః ।
కార్యేషుచైవం సహకర్తృ । రూపైరశేషై రవతీహవిశ్వం. 463

శ్లో॥బ్రహ్మప్రభుర్బ్రహ్మ ససర్వభూతో । బ్రహ్మప్రజానాంపతి, రచ్యుతో, సౌ ।
బ్రహ్మావ్యయం, నిత్యమజం, సవిష్ణు । రపక్షయాద్యైరఖిలైరసంగీ ॥ 464

శ్లో॥బ్రహ్మోక్షరమజంనిత్యం । యథాసౌ పురుషో త్తమః ।
తథారాగాదయోదోషాః । ప్రయాన్తు, ప్రశమంమమ ॥ 465

శ్లో॥ఏత ద్బ్రహ్మపరాఖ్యం వై । సం స్తవంపరమం జపన్ ।
అవాపపరమాంసిద్ధిం । ససమారాధ్య కేశవం ॥ 466

వ॥ మఱియును. 467

ఉ॥ తారగిరీంద్రవైఖరి యదభ్రశరీరము, పండువెన్నెలన్,
గేరెడినవ్వు, చిత్రమణికీలితదివ్య విభూషణప్రభో!
దారతయున్ దగంగ, హరిదక్షిణపార్శ్వమునందుగాంచె, మం।
దారసమానను, నీలపరిధాను భుజంగమ సార్వభౌమునిన్ ॥ 468

గీ॥ వారియిద్దఱినడుమ నవార్యమాణ, బాలభానుప్రభాసముద్భాసమాన ।
కాంతిసంతాన సంతతా గమ్యమాన, భానురాంగవితాన, సుభద్రగనియె॥ 469

సీ. వదనవారిజముపై వ్రాలనూహించువైఖరిఁ జలద్భ్రమరకోత్కరము వెలయ ।
అవయవకాంతి యూచ్ఛార్థమైచేరిన పగిదిభూషాపరంపరలుమెఱయ ।
ఎల్లెడనమృతంబు వెల్లిగావిరిసినకరణి కటాక్షవీక్షలు వ్రేసంగ।
సౌందర్యఘనతర స్పర్ధబంధీకృతంబైన రీతినికేలియబ్జమమర ॥

గీ॥ తరుణకరపల్ల వాంగుళి తాడ్యమాన, మానసీయవిపంచికామంజునాద ।
సాదరామోదమైయున్న జలదసద్మ, పద్మలోచనఁగనియె సుభద్రనపుడు ॥ 470

క॥ హరివామపార్శ్వమున, సుస్థిర రవికోటిప్రభావిశేషదురనలో ।
క్యరభస మహాసుదర్శన, మురుభక్తింగనియె మునికులోత్తముఁ డచేట్ట॥ 471

వ॥ ఇట్లుగాంచి, బహుప్రకారంబులవినుతించి, 472

క॥ వెండియును కండుమునిమార్కండేయేశాది శంభుగణమును విమలా ।
చండాకృతి ముఖ్యాఖిల చండీతతిఁగాంచెనపుడు సమ్యగ్భక్తి ॥ 473

మ॥ పరమర్షి ప్రవరుండు భక్తివినయ భాగ్యిజిష్ణుఁడై కొల్చె దు,
ర్భరకారుణ్య ధురీణుదానవతమోబాలార్కు, శ్రీవైష్ణ వో ।
త్కర చూడామణి రత్నవేత్ర సముదగ్రప్రస్ఫురద్భావు శ్రీ,
హరిసేనాపతి నుగ్రసేను పరమాహ్లాదంబు సంధిల్లగన్ ॥ 474

సీ॥ కమనీయముఖ్య రుక్కాండంబు తుండంబు, చటులపక్షివిభూతి సామగీతి ।
ఆవృతయూజుషామోదంబు నాదంబు, బలమధర్వకుల ప్రభావఫలము ।
బహువిధచ్ఛందోను బద్ధంబుస్కంధంబు, విపులనానాయజ్ఞ విధులప్రాపు ।
భూరివర్ణక్రమంబులు విక్రమంబులు పుచ్ఛంబు కల్పసంపూర్ణ తాచ్ఛ ॥

గీ॥ మఁగుచుఁజెలువొంద ఛందోమయత్వమంది, యిందిరాప్రాణవల్లభు మందురాంత।
రమున నసురలపై కాలుద్రవ్వుచున్న, పన్నగారాతిఁగొలిచె నప్పరమమూని ॥475

చ॥ అనఘచరిత్రుఁడమ్మని కులాగ్రణి యగ్రపథంబునందుఁగ
న్నొనె ఘనమార్గమెల్లనతి కోమలపత్రవిచిత్రశాఖలన్ ।
పనుపడఁ గప్పిశ్రీవిభుని మూరటమూర్తియనన్ మహోపా
టనపటువైన యమ్మియవట మితిజాతశిఖావతంసమున్ ॥ 476

సీ॥ తరలిపోవకయున్నతననీడదు స్త్యజ, బ్రహ్మహత్యాకోటిఁ బారఁదగులఁ ।
తరుణత్వరమ్యమూతనదళంబు కిశోర, పద్మనాభుననుంగు బొన్పుకాఁగ ।
దృఢగతిన్ దనమహాదీర్ఘ శాఖాగ్రజా, గ్రద్విటపాలిదిక్పాలిఁ గడవ ।
స్థూలనిరంతరాభీలమూ తనశిఫా, మూలజాలంబు పాతాళమంట ॥

గీ॥ సిరులశ్రీపూరుషోత్తమ క్షేత్రసీమ, తాఁడ్రివిక్రమునపరావతారమనఁగ।
భువనవిఖ్యాతిఁగాంచిసంపూర్ణమహిమ,నలరునక్షయవటభూరుహంబుగొలిచి॥477

వ॥ క్షేత్రరాజంబు నివాసంబుచేసి నారాయణమంత్ర జపపరుండై కొంత
కాలంబునకు మోక్షసామ్రాజ్య సింహాస నాధ్యక్షుండయ్యె ॥ 478

చ॥ కలుషవినాశకారియగు కండుమునీంద్ర చరిత్రమున్ విని
ర్మలమహిమాభిరామ యగుమారిషజన్మము విన్నఁగోరికల్ ।
దలకొనిచెందు సత్ఫలవితానమునూనము గాకయుంచును
త్కలికదలిర్పఁజెప్పి గుణధాముఁడు సోముఁడువారి కిట్లనున్ ॥ 479

క॥ ఇల్లలనతొల్లి యొకభూ, వల్లభుసతిభర్త బాలవయసునఁ దెగిపోఁ ।
దల్లడిలి బాలవైధ, వ్యోల్లోలనిమగ్నయగుచు నురుదుఃఖమునన్ ॥ 480

ఉ॥ పంకజనాభు భక్త పరిపాలన లాభు విభాసిశంఖచ
క్రాంకితబాహు నీరదనిభాంచిత దేహు సభక్తియుక్తి హృ

త్పంకజవీథినిల్పి వనితామణిపూజ యొనర్చికొల్చెఁజ్ఞా
నాంకురితాత్మయై తదజహద్ఘనభక్తికి మెచ్చిగ్రక్కునన్ ॥ 481

సీ॥ మెఱుగు రేయెండ సోదరము మేలిమిపైఁడి, జలపోసనపు శాలతళుకుఁజూపఁ।
కారొగ్గుల్గనిగలాఁదను, నునుమేని, చాయ లెల్లెడలకుఁ జొకళింప ।
నిడుదకేల్దోయిఁబూనిన సంకుచుట్టువాల్, డాలిరువంక బే రేలుదొక్క ।
తెలిదామరలమించుఁ దలవంచుకొనఁజేయు, మెఱుగుకన్ బెళకులు సిరులనీన ॥

గీ॥ గొనబుసొమ్మ్నలగములతోఁగూడియెదకు, తగినసొమ్మ్నకలుములుగుదబెళకు।
కలికిచూపులు చదలమేల్కట్లుగట్ట, కాంతముందరనిలిచి శ్రీకాంతుఁడపుడు॥482

చ॥ నిరుపమపుణ్యశీలగుణ నీవెనరించిన భక్తికిప్డునే
వరదుఁడనై వరంబొసఁగవచ్చితి వేఁడుమటన్నఁ మ్రొక్కియ
త్తరుణియుఁ గేలు మోడ్చి యను దైత్యహరా! విధవాత్వదుఃఖదు
స్తరజలరాశిమగ్ననయి తావకపాదము లాశ్రయించితిన్ ॥ 483

గీ॥ బాలవైధవ్యదుఃఖసంప్రాప్తపుత్ర, హీననిర్భాగ్య యిట్టినాకింది శేష ।
జన్మజన్మంబులం దతిశ్లాఘ్యులైన, పతులనిమ్మ లసత్కృపాపాటవమున ॥484

ఉ॥ ఓకరిరాజరక్షక ! అయోనిజనై శుభలక్షణాంగినై
శ్రీకరరూప సంపదలచెన్నువహింపుచు ప్రాజ్ఞనై గుణా ।
స్తోకసుపుత్రలాభమువసుంధరవెంపు వహించఁగాంచనీ
వే కృప నీవరంబనుచు వేడిన శ్రీవరుఁడాదరంబునన్ ॥ 485

సీ॥ ఇందీవరేక్షణ యింకొక్క జన్మంబు, నందప్రఖ్యాతు లుదారకర్మ్మ ।
లధికతపోబలులగుదురు పతులుప, దుంద్రు పుత్రకుఁడు బంధురయశుండు ।
ధీరాత్మ్నఁడుప్రజాపతిగుణాభిరాముండు, గలుగునీకిపుడాత్మ్నఁ దలఁచినటుల ।
అన్నియుఁగల్గు నీ యాత్మ్నజుండున శేష, వంశకర్తృత్వ సదైశ్వభవంబు ॥

గీ॥ నందుఁ దత్సంతతియెనిందునఖిలజగతి, నందఱికిఁ బ్రీతికారిణివగుచునెపుడు ।
నీవు పుణ్యస్వరూపివై నెగడెదనుచు, దనుజమర్దనుఁడప్పుడంతర్ధినొందె ॥ 486

క॥ అమ్మ్నానినీలలామం, బిమ్మ్నారిష దీనిమ్మారలిందఱునుప యా ।
మమ్మ్నాయి ప్రజలసృజింపుఁడు, సమ్మతమిది ద్రుహిణునకు నిజంబుగననినన్ ॥487

ఉ॥ సోమునిమాటగైకొని విశుద్ధగుణాన్వితమారిష ప్రచే
తోమహిమాభిధాములుప దుంద్రునుబెండిలియాడి ప్రేమున ।
కామినియందు దక్షసుతుఁగాంచిరతండు ప్రజాపతిత్వను ।
శ్రీమహనీయుఁడై మది సృజించెవిచిత్రితసృష్టిజాలమున్ ॥ 488

వ॥ ఇట్లు అచరంబులును, చరంబులును, ద్విపదంబులును, షట్పదంబులునుగా
ననేక ప్రాణిజాతంబుల మానసంబున సృజించిచూచి, చరితార్థంబునొందక
మతియు మానసంబున పంచాశత్కన్యకల సృజియించి అందు ధర్మ్మనకు
పదుండ్రను కశ్యపునకుఁ బదమువ్వుర, చంద్రునకు నిరువది యేడ్వురనిచ్చె. వారి
యంద దేవదైత్య నానాగణంబులును, గో, ఖగ, గంధర్వాప్సరో గణంబు
లును, దానవాదులునుంబుట్టిరి. అదిమొదలు స్త్రీ పురుష సమాగమంబున,
బ్రజలు పుట్టిరి. తపోనిష్ఠా గరిష్ఠులగు పూర్వులకు సంకల్పంబున స్పర్శంబునఁ
బ్రజలు పుట్టుదురనిన శ్రీ పరాశరునకు మైత్రేయుండిట్లనియె.

గీ॥ ఖ్యాతయంగుష్టమునఁబుట్టెదక్షుఁడనుచుఁ, జెప్పుదురు మీరతండు ప్రచేతసులకుఁ।
బుత్రుఁడనిచెప్పితిరి జగత్పూజ్యనాకు, సంశయంబయ్యెఁ దెలుపుఁడీచందమెల్ల ॥

క॥ సోమునికిఁ బుత్రికాసుతుఁ, డామహితాత్మకుఁడు దక్షుఁడాతఁడెమరలన్ ।
సోమునికిమామయయ్యె, మహామహిమా తెలుపుదీని నాద్యంతంబున్ ॥ 491

సీ॥ అనివిన్నవించిన యమ్మునితో శ్రీపరాశరుండిట్లను బ్రస్ఫుటముగ ।
భూతకోటులయందు పుట్టువులును, నిరోధములును నిత్యముల్ విమలచరిత ।
ప్రవిమలజ్ఞాన సంపన్నులౌ ఋషివరు లీయర్థమున సంశయింపరెపుడు ।
ప్రతియుగంబునయందుఁ బ్రభవించుచునిరోధమొందుచుదక్షాదులుందురెందు॥

గీ॥ జ్యేష్ఠకానిష్ఠ్యములులేవు చర్చసేయ, వాగలకు భూరితపమునవార్యమాణ ।
సారదివ్యప్రభావముల్ కారణమ్ము, లనినమైత్రేయుఁడిట్లనునాదరమున ॥ 492

క॥ సురపన్నగ గంధర్వా, సురతతియుత్పత్తిమాకు సురుచిరపరమా ।
దరమునఁజెఱిగింపుమమని, వరయనుటయు నమ్మునిప్రవరుఁడిట్లనియెన్॥ 493

చ॥ కమలజునాజ్ఞ దక్షుఁడతి కౌశలమొప్పగదేవదానవా
ద్యమిత సమస్తభూతముల నాత్మసృజింప నవన్నియున్ యథా ।
క్రమమున వృద్ధిబొందక నిరర్థములై చనఁజింతనొంది ది
వ్యమహిమ మైధునక్రియప్రజాళిసృజింపఁగ నిశ్చితాత్ముఁడై ॥ 494

క॥ వీరణుఁడనెడు ప్రజాపతి, గారాబు తనూజ పుణ్యకలిత నశిక్నిం ।
గోరికపెండిలియైనె కడుకూరిమి నతఁడై దువేల కొడుకులఁగాంచెన్ ॥ 495

క॥ వారలకడకల్లనఁ జని, నారదుఁడిట్లనియె ప్రియము నయమునఁగదుర్గ ।
మీరలుప్రజలసృజించెడి, వారా, కడగనరు వెఱ్ఱివారలు తలపన్ ॥ 496

చ॥ భువికడ యేమిగంటిరి, నభోవివరంబదియెంత దిక్కులె
ట్టివి యడుగెంత యన్నియు కడిందియెఱుంగఁగ మీరలందఱున్ ।

జవమునఁబోయి వీనికడ చక్కఁగఁగాంచి, యనంతరంబ ప్రా
భవముదలిర్పగాఁ బ్రజలఁబన్పడఁగాంచుడు పొండునావుడున్ ॥ 487

క॥ హార్యశ్వనామములాగుణ, ధుర్యులు నలుదిక్కులకును దోడ్తోపార్వా ।
పర్యమెఱుంగక పోయి, యవార్యతనందడగిరబ్ధివాహినులగతిన్ ॥ 498

క॥ అందఱు జనినఁ బ్రచేతో, నందనుఁ డప్పటియుసుతుల నయగుణతేజ ।
స్సందీప్తులగనె పరమా, నందుల వెయ్యంటివీరణతనుజయందున్ ॥ 499

ఉ॥ అప్పటివచ్చి దేవమని యా శబలాశ్వులఁజూచి యిట్లనున్
తప్పక యన్న లేగిన పథంబున మీరును బోయివారి లా ।
గప్పుడుగాంచి భూమికడ యీరసివచ్చిప్రజన్ సృజించుఁడీ
చొప్పుననన్న నన్నల, వసుంధరఁ జూడఁగఁబోయి రందఱున్ ॥ 500

ఆ।వె॥ పోయి జలధిసొచ్చి పోయిననదులట్ల, తిరుగరైరి యెపుడుధరణియందు ।
భ్రాంతులరుగవెదుక పనివడిపోయిన, వారు మరలరారు వారియట్ల ॥ 501

ఉ॥ నందనులిట్లు క్రమ్మరవినాశమునందుటచూచి మారిషా
నందనుఁడెంతయున్ గనలి నారదు శాపమహాబ్ధిముంచి వెం ।
పొంద నశిక్షియందుగనె నుగ్మలులన్ దగ నర్వదింటి న ।
య్యింపు నిఖాననామణులనిచ్చె బ్రసిద్ధులకున్ గ్రమంబునన్ ॥ 502

వ॥ ధర్మునకుం బదుండ్రను, కశ్యపునకున్ పదమువ్వురను, చంద్రునకు నిర్వదేడ్వ
రను, అరిష్టనేమికి నలువురను, బహుపుత్రునకు నిద్దఱను అంగిరునకు నిద్దఱను,
కృశాశ్వునకు నిద్దఱను, నిచ్చెనందు ధర్మనిపత్నులు, అరుంధతి వసువు,జామి,
లంబ, భాను, మరుత్వతి, సంకల్ప, ముహూర్త, సాధ్య, విశ్వ, అనుపదుండ్రు.
అందు విశ్వకు విశ్వదేవతలు, సాధ్యకుసాధ్యులు, అరుంధతికి మరుత్వంతులు,
వసువుకు వసువులు, ముహూర్తకు ముహూర్తజులు, లంబకు ఘోషుండును,
జామికి నాగవిధియు, మరుత్వతికి పృథివి విషయంబైన సర్వంబును, సంకల్పకు
సర్వాత్మకుండైన సంకల్పుండును, జ్యోతికి పురోగములైన యనేక సహస్ర
దేవతులునుం బుట్టిరి. వసుపుత్రులైన యిష్టవసువుల నామంబులంజెప్పెద.
అప, ధ్రువ, సోమ, ధర్మ, అనిల, అనల ప్రత్యూష, ప్రభాసులనం బరగుదురు
అందు అపునకు వైతధ్య, శమ, శాంతనయులునుం బుట్టిరి ధ్రువునకు కాలకలన
కారియు భగవంతుండునగు కాలుండుపుట్టె. సోమునకు భగవంతుండైన
వర్చుండు, వర్చునకు వర్చస్వియుంబుట్టిరి. ధర్మునకు మనోహరయందు ప్రవీ
ణుండును, హుతహవ్యుండును శిశిరుండును, ప్రాణుండును, వరుణుండునుం బుట్టిరి

శివయందు మనోజవుండును, అవిజ్ఞాతగతియునుంబుట్టిరి. అనలునకు కుమారుండు శరస్తంబంబునఁ బుట్టె. అతనికి శాఖ, విశాఖ మేష పృష్ఠజులుపుట్టిరి. అతండు కృత్తికలకు నపత్యుండై కార్తికేయుండనంబరగు. ప్రత్యూషునకు ఋషియైన దేవలుండుపుట్టె. దేవలునకు క్షమావంతులును, మనీషులునగు పుత్త్రు లిరువురు పుట్టిరి.

క॥ సల్లలితగుణ బృహస్పతి, చెల్లెలు యోగప్రసిద్ధ చిరకాలము తా।
నిల్లోకమెల్లదిరిగెస, ముల్లసిత బ్రహ్మచర్య యోగము వెలయన్ ॥ 504

వ॥ అక్కాంత అష్టమవసువగు ప్రభావసువునకు భార్యయయ్యె. వారిద్దఱికి ప్రజాపతియు, దేవవర్ధకియునైన విశ్వకర్మపుట్టె. అతని శిల్పనైపుణంబుననక్కడా దేవసంఘంబునకు దివ్యవిమాన దివ్యభూషణాదులు కలిగె. మనుష్యులును అతని శిల్పంబునను నుపజీవింతురు. అజ, ఏకపాప అహిర్బుధ్న, త్వష్ట, రుద్రులన నతనికి పుత్త్రులుగలిగిరి. త్వష్టకు విశ్వరూపుఁడను కుమారుండును గలిగె.మరియు హరుండును, బహురూపకుండు, త్ర్యంబకుండు, అపరాజితుండు, వృషాకపి, శంభుండు, కపర్ది, రైవతుండు, మృగవ్యాధుండు, శర్వుండు, కపాలి, యన నేకాదశ రుద్రులుగల్గిరి. వారలకు శకుండు శ్వేతుండు సమాకూతుండునుగల్గిరి. 505

గీ॥ ఘనతపోనిధి కశ్యపమునికి భార్య, లనఘ మూర్తులు పదమువ్వురైరి యదితి।
యాదిగాఁ గల వికచపద్మాయతాక్షు,లతులితపతివ్రతాగుణాభ్యధికమతులు॥506

వ॥ వారలదితియు, దితియు, దనువు, అరిష్ట, సురస, ఖష,సురభి,వినత, తామ్ర, క్రోధ, వశ, ఇల, కద్రు, మునియునన వెలయుదురు ॥ 507

గీ॥ మనువుచాక్షుషుఁడైయుండమహితమతులు, భూనుతఖ్యాతిపన్నిద్దరైనతుషితు।
లదితికడుపుననాదిత్యులనఁగబుట్టి, రనఘువైవస్వతాఖ్య మన్వంతరమున ॥ 508

వ॥ వారలు విష్ణుండును, శక్రుండును, అర్యముండును, ధాతయు, త్వష్టయు, పూషయు, వివస్వంతుండును, సవిత్రుండును, మిత్రావరుణుండును, అంశుండును, భగుండును, అదితేజుండును, అనుద్వాదశాదిత్యులు. అరిష్టనేమి పత్నులకుఁ బదియాఱుగురు తనూజులుదయించిరి. బహుపుత్రునకు విద్యుత్సంజ్ఞగల పుత్రికలునలుగురు కలిగిరి. ప్రత్యంగిరునకు ఋక్సంజ్ఞగల బ్రహ్మఋషిసత్తములు జనించిరి. కృశాశ్వునకుఁ బ్రహరణసంజ్ఞగల పుత్త్రులుపుట్టిరి. వీరలకుఁ బ్రతియుగసహస్రాంతంబునందును సూర్యునకుఁ బ్రతిదివసంబునందు నుదయాస్తమయములు కలుగున ట్లుత్పత్తినిరోధంబులు గలుగుచుండు ॥ 509

క॥ దితికినికశ్యపమునికి, సుతులిద్దఱుగలిగి రధికశూరులుసమిదూ ।
ర్జితుఁడుహిరణ్యాక్షుండును, క్రతుభుగ్జైత్రుఁడు హిరణ్యకశిపుండనఁగన్ ॥ 510

గీ॥ సింహికాభిధాన చెలియలువారికి వెలఁదియొక తెగలిగె విప్రచిత్తి।
యనెడిదైత్యపతికి వనితగానిచ్చిన ప్రీతినతఁడుదగఁ బరిగ్రహించె ॥ 511

వ॥ ఆహిరణ్యకశిపునకు, అనుహ్లాద, హ్లాద, ప్రహ్లాద, సంహ్లాదులన నలుగురు పుత్రులు పుట్టిరి. వారిలోన ॥ 512

క॥ సమదర్శనుఁడు మహాత్ముం, డమలయశోనిధి గుణాఢ్యుఁడగు ప్రహ్లాదుం।
డమితైకభక్తి నిలిచెన్, కమలాక్షునియందు నన్యకామరహితుఁడై ॥ 513

సీ॥ చల్లనై యుండెవై శ్వానరుఁడంభోధి, మీఁగాలిబంటియై మీఱుదయ్యె।
శస్త్రాస్త్రజాలముల్ శకలీకృతములయ్యె, విషధరదంష్ట్రిక ల్విఱిగిపోయె।
పూబంతులై తాకె భూధరధూతముల్, హంసతూలపుపాను పయ్యెధరణి।
మలయమారుతమయ్యె ప్రళయజంఝూనిలం బిభదంతములుపువ్వు లెత్తులయ్యె॥

గీ॥ విషము,సుధ,కృత్య,దాసియువివిధమాయ, లెల్ల మంచుగనులునయ్యెనిందిరాస।
హాయుఁదలఁచుచునున్న ప్రహ్లాదునకును, తండ్రిఘనరోషభీషణోద్ధతిఘటింప॥514

వ॥ అనమైత్రేయుఁడు కేలుదోయి నిజఫాలాంతంబు నంగూర్చియి
ట్లను నోశక్తికుమార ! పంకజదళాక్షాంఘ్రిద్వ యీచింతనా
భినుతానందను, నందనుం,జనకుఁడ ప్రేమాత్ముఁడై యేల యి
ట్లనిమిత్తంబుగనొంచఁబంచె నిదియాద్యంతంబునుం జెప్పవే ॥ 515

క॥ అనినఁబరాశరమునియా, ఘనుఁగనియను మునుహిరణ్యకశిపుఁ డుతపమ।
త్యనుపమగతిమందరనగ, మునఁజేసె దృఢప్రయత్నమున నిశ్చలుఁడై ॥ 516

ఉ॥ అక్కజమైనతత్తప ముదగ్రతఁజూప విరించియంచపై
వాక్కలకంఠిఁగూడియటువచ్చి వియచ్చరులెల్లఁ జూడఁగా
రక్కసుఁడిచ్చఁగోరిన వరంబులొసంగిచనఁ దపోమదం
బెక్కిజగత్రయంబునతఁడేలె సురాసురమర్త్యజేత్రుఁడై ॥ 517

సీ॥ ఇంద్రుఁడై సురకోటినేలు పావకమూర్తి, యయి కయికొనుకవ్యహవ్యతతులు।
దండియైప్రాణులదండించు కోణేశుఁడై, యాతుధానుల నాక్రమించు।
యాదోధినాథుఁడై యాదోగణమునొంచు,పవనుఁడై వడకించు భువనచయము।
ధనపతియై సర్వధనములుహరియించు, రుద్రుఁడై ద్రుగనలార్చులు నిగుడ్చు॥

గీ॥తపనుఁడై దుస్సహోగ్రసంతాపమెసఁగు,సోముఁడై భూమినించు నుద్దామమహిమ
మేఘుమై వర్షధారాసమృద్ధిఁజూపు, ద్రుహిణవరమత్తుఁడాజగద్ద్రోహియసుర ॥

క॥ సురలెల్లబంట్లుగాన, చ్చరలెల్లంజేటికలుగ సకలధరిత్రీ।
నరులెల్ల భక్ష్యములుగా, హిరణ్యకశిపుఁ డెల్లజగములేలె బలియుఁడై ॥ 519

మ॥ కనదభ్రంకషరత్న సౌధములలోఁ గాంతాసహస్రంబుతో,
ననిశంబున్ శశికాంతకాంత కలశీహారసంబొని, య।
త్యనుషక్తోన్నదఘూర్ణితాక్షియుగ కోణాత్యగ్రరోచుల్ జగ,
జ్జనసంత్రాసమొనర్ప నేలెనతఁడుచ్చైఃకీర్తి లోకంబులన్ ॥ 520

క॥ వరమతియా ప్రహ్లాదుఁడు, పరిపాటింజదివె బాలపాఠ్యంబులు ని।
ర్భర హరిభక్తిపరుండై, గురుకులమునదైత్య బాలకులతోఁగూడన్ ॥ 521

క॥ ఒకనాఁడు గురులతో, న య్యకలంకుఁడుతండ్రి కడకునరిగి తదీయాం।
ఘ్రికమలముల కెఱిగిన యతి, వికచముఖుండగుచు సుతునివినతున్ బలికెన్॥522

ఉ॥ పాపఁడనీవు సద్గురుకృపన్ బరిపాటిగ్రహించినట్టి వి,
ద్యాపటిమంబెఱుంగ మదిహర్షముపుట్టె పఠించుమయ్య భూ।
మీపతినీతిశాస్త్రములమేయము లౌఁగద వానిలోన నీ,
వేపున నే ప్రసంగములు హెచ్చనిమెచ్చెద వందుసారముల్ ॥ 523

వ॥ అనిన ప్రహ్లాదుండిట్లనియె ॥ 524

గీ॥ అచ్యుతుననాది మధ్యాంతు నజు మహత్తు, నప్రమేయు, నవృద్ధిక్షయాత్మసర్వ।
కారణములకుసారమౌకారణంబు నాత్మనిడిమ్రొక్కికొలుతునిరంతరంబు॥525

చ॥ అనవినికోపవహ్నినయనాంతముల న్వెడలంగదైత్యుఁడి
ట్లనుగురుమోము చూచి యధమాధమ విప్ర విపక్షసంస్తుతుల్
తనయునకిట్లుచెప్పితి వుదగ్రమదీయ మహాభుజార్గళా।
త్యనుపమశౌర్యసారము నిరర్థముచేసి విమూఢవర్తనన్ ॥ 526

వ॥ అనిన గురుండిట్లనియె ॥ 527

క॥ కోపింపకు దైత్యేశ్వర, మాపాఠముగాఁడు నీకుమారుఁడు ఘనవి।
ద్యాపాటవకలితునిక్రియ, మాపాఠము చదువఁ డేమిమాయయొతలఁపన్॥528

క॥ అవిమర్శనమున శత్రుస్తవకథ నీతనయునకుఁ బ్రధానత్వమునన్।
వివరింపలాతివారమె, భవదీయాశ్రితులమింతపని సేయుదుమే॥ 529

క॥ మాచెప్పినట్టి చదువుల, రోచకములు నీసుతునకు రుచియింపవు తా।
వాచోయుక్తిత్వంబున, వాచించున్ బెక్కులైన వాచప్రౌఢుల్ ॥ 530

వ॥ అనిపలుకు గురునివచనంబులు విని హిరణ్యకశిపుండు ప్రహ్లాదున కిట్లనియె॥531

క॥ గురువులెఱుంగక యుండన్, పరిపంథిస్తవమునీకుఁ బాఠ్యముగానె।
వ్వరుచెప్పిరి చెప్పుమునా, కరుదుగ శాసింతువారి నందఱుచూడన్ ॥ 532

వ॥ అనిన ప్రహ్లాదుండు తండ్రి కిట్లనియె॥ 533

గీ॥ సకలజంతువులకు శాస్తయెపరమాత్మ, విష్ణుఁడెపుడుహృదయ వీథినుండు ।
నతఁడుదప్పజనునికన్యఁ డెవ్వండుశా, సకుఁడుకలఁడు దైత్యచంద్ర చెపుమ ॥534

క॥ అనుటయుదై త్యేశ్వరుఁడి, ట్లనువిష్ణుఁడనంగ నెవ్వఁడఖలంబున కే ।
నొనరంగ నీశ్వరుండన్, ననుమిగిలినవాఁడు గలిగినన్ జెప్పుమిలన్ ॥ 535

వ॥ అనిన ప్రహ్లాదుం డిట్లనియె ॥ 536

క॥ యోగిధ్యేయమదృశ్యం, బేగుణనిధిపరమపదము హెచ్చౌజగదా ।
భోగం బేవిభుకృతిచే, వేగున్ పరమేశుఁడతఁడు విష్ణుఁడు తండ్రీ ! ॥ 537

వ॥ అనిన విని దైత్యేంద్రుం డిట్లనియె ॥ 538

ఉ॥ ఈవెడమాటలేల పరమేశ్వరుఁడెవ్వఁడు నాకుమిక్కిలీ
భూవలయంబునన్ ముగిసిపోఁదలపెత్తిన నీకునీశ్వరుం ।
డైవెలుగొందువాఁడు చపలాత్మక యెక్కడనుండువాఁడు వా
చావితథత్వ మేర్పడ నిజంబుగ నాకునెఱుంగఁ జెప్పరా ॥ 539

వ॥ అనుటయు ప్రహ్లాదుండు ॥ 540

ఉ॥ నామదినేల నీతలపునన్ భువనంబుల నిండియుండి ల
క్ష్మీమహిళామనో హరుఁ డమేయుఁడు సర్వగతుండు నిత్యకృ ।
త్యామిత సర్వచేష్టితములందు నియుక్తులఁ జేయు నిట్టిచో
తా మెనరించినామనుట తథ్యమె రాక్షసలోకనాయకా ॥ 541

వ॥ అనుటయు ॥ 542

గీ॥ వెడలఁదోర్మియుఁడువీని నివ్వేళగురుని, శిక్ష నిఁకనైన సద్బుద్ధిచేరునేమొ ।
శత్రుపక్షస్తవంబులు చదువుమనుచు, వీనినెవ్వరో వెట్టితవ్వించినారు ॥ 543

క॥ అనునెడదానవ భటుల, య్యనఘునిఁదోడ్కొనుచు గురునియాలయమునకున్ ।
చనుదెంచిరచటఁ జదివెన్, వినుతమహామహిమ నిఖిలవిద్యలువరుసన్ ॥ 544

మ॥ మనుజాధీశ్వరుఁడొక్కనాఁడు సవరత్న స్తంభ శుంభద్విభా
ఘనసౌధాగ్రమునన్ మణీఖచిత యోగ్య ప్రస్ఫురత్పీఠిపై
ననువొందన్వసియించి కొల్వుసఁగిదివ్యద్రాజసం బొప్పఁగాఁ ।
దనుఁరప్పించి పఠించుశాస్త్ర మడుగన్ దైత్యార్భకుండిట్లనున్ ॥ 545

క॥ పురుషుండు ప్రకృతియునునీ, చరాచరాత్మక మునైనజగములు నగునే ।
పరమాత్మవలన నాశ్రీ, హరివాకుఁబ్రసన్న హృదయుఁడయ్యెడుమనినన్ ॥546

గీ॥ దుష్టువీనిఁబట్టి ద్రుంపుఁడు జీవించె, నేనివీనివలన నేమికలదు ।
అరయఁగా స్వపక్షహానికర్తృత్వంబు, కతనవీఁడుకులము కాల్పఁగలఁడు ॥ 547

సీ॥ అనియాజ్ఞయిచ్చిన ననురులునాయుధ, హస్తులై కవిసిన నక్కునూరుఁ ।
డస్త్రంబులందు మాయందును నాయందు, వివరించిచూడ శ్రీకృష్ణుఁడుండు ।
నీసత్యమున మీరలెత్తిన కైదువుల్, ననుసోకకుండెడు మనినవారు ।
నానాస్త్రములనొంప మేనింతయును నొవ్వ, కంతకంతకుఁదేజ మధికమైన ॥

గీ॥ రాజసాధీశ్వరుండు పుత్రకునిఁజూచి, యోరి దుర్బుద్ధికాన ! నీ యోజమాను ।
మభయమిచ్చెదనీకు నిరర్థకంబు, చావనేటికి రిపుకథల్ పోవనిమ్ము ॥ 548

వ॥ అనినప్రహ్లాదుఁ డిట్లనియె ॥ 549

చ॥ సకలభయాపహారియగు చక్రి మనంబుననున్నవాఁడు నా,
కొకభయమైనలేదు భయమొందినచో నభయంబుగాక యూ ।
రక యభయంబొసంగుట నిరర్థక మింతియెకాదు సర్వబా,
ధకభవమండలీ భయముతప్పను దండ్రి ! హరిందలంచినన్ ॥ 550

వ॥ అనుటయు ॥ 551

శా॥ రక్షోనాథుఁడు తక్షుకప్రభృతి దుర్దాంతాహులంజూచి రూ,
క్షాక్షీక్షాతతి నిప్పులొల్కఁనను, నీ యజ్ఞున్ దురాచారు శ ।
త్రుక్షేమంకరు నందనుండనక మీదుర్వారదంష్ట్రావిష,
ప్రక్షేపంబున నీఱుచేయుఁడన నుగ్ర క్రూరరూపంబులన్ ॥ 552

చ॥ భుగభుగమన్విషాగ్నులు నభోవివరంబుననిండ ఘూత్కృతి
ప్రగుణమరుత్ప్రరంపరత రాయిడివారిదముల్చలింప తీ ।
వ్రగతి భుజంగముల్గఱువ గ్రక్కున దంష్ట్రలునుగ్గులయ్యె న,
య్యగణితసద్గుణాకరుని యంగముసోకినయంత వింతగన్ ॥ 553

గీ॥ హరిపదాంభోజ చింత దేవారి సూనుఁ, డింతయైనను విషపీడ యెఱుఁగఁడయ్యె।
అదిగనుంగొని యపుడు సర్పాధినాథు, లనిరి తలవంచుకొని సిగ్గులినుమడింప ॥

క॥ తుమురయ్యె దంష్ట్రికలు, రత్నములెల్లంబగిలె రక్తధారలు ఘణసం ।
ఘములందొఱఁగెన్ హృత్కం, పముపుట్టన్ మాకునతని పజ్జకుఁబోవన్ ॥ 555

గీ॥ తీవ్రదంష్ట్రిలునాటి తదీయచర్మ, మించుకేనియు భేదిలదేమిచెప్ప ।
మాకుచెఱుప, నశక్యమీమాణవకుని,పనుపు మేరైన నింకొక్క పనికివమ్ము॥556

స్రగ్ధర ॥ అనినన్ రోషాగ్ని కీలవ్యతికర భయదోగ్రాకృతీవీక్షా ప్రభావం
బున దిక్కుల్మండ చండాద్భుతరవమెసఁగన్ బూని దిజ్నాగకోటిన్ ।

బనిచెన్ దైత్యేశ్వరుండర్భకునిఁబొడువ శుంభద్గతిన్ దద్గజంబుల్,
ఘనఘీంకారారవంబగ్గలముగఁజని జాగ్రత్వరంబిట్టుమొత్తున్ ॥ 557

సీ॥ కులిశ ఘోర విషాణకోటి ఘట్టనలేఁ గూలఁగాఁబడఁద్రోసి కుమ్మికుమ్మి ।
దండధరోద్దండ దండప్రచండ గుం, డాకాండనిహతుల నలిచినలిచి ।
గిరిపాదసదృశ నిష్ఠురపాదతల మహా, ప్రక్షేపములఁద్రొక్కి రాచిరాచి ।
సకరకాసార వర్షనిభముక్తాయుక్త, సాంద్రోరువమధువుల్ చల్లిచల్లి ॥

గీ॥ వినుత గోవింద చరణారవింద మాక, రంద రసపానహర్ష నిర్భరునినతని ।
చెఱుపఁజాలక దంతములివ్వటిగి రక్త, పూరమూరంగ దిగ్గజంబులు దొలంగ॥558

వ॥ అప్పుడు తండ్రికిఁగొడు కిట్లనియె ॥ 559

ఉ॥ కొమ్ములువీలి దిక్కరటికోటి మందంబటి పోక నాదు స,
త్వమ్మునఁగాదు హైమపరిధాన పదాంబుజ చింతన ప్రభా ।
పమ్మునఁజుమ్ము భక్తజనవత్సలుఁ డంబుజనేత్రుఁడా శ్రితా,
ఘమ్ములవమ్ముచేయుట జగమ్ములవింతయె తండ్రి చెప్పుమా ॥ 560

వ॥ అని ప్రహ్లాదుండు పలికిన నాక్షేపించి రక్షోవల్లభుండు నిజబలాధ్యక్షులంజూచి యిట్లనియె ॥ 561

ఉ॥ తీర్చగరాని వైరమిదె తెచ్చె దురాత్ముఁడువీనిఁ గాష్టముల్,
పేర్చిదహింపుఁ డీక్షణమ భీషణరోషమునం దనూనపా ।
దర్చులు గీలుకొల్పి యన నప్పుడరక్కసులక్కుమారుపై,
పేర్చినయల్కనట్ల యతిభీకరవృత్తినొనర్చి రార్చుచున్ ॥ 562

శా॥ ఆదుర్వారమహాగ్ని కీలములలో సామోదుఁడై యుండి ప్ర,
హ్లాదుండిట్లను దండ్రిఁజూచి పరికీర్ణాం భోజకాసారమై ।
నాదేహంబున కీమహాగ్నిశిఖ లానందంబు నొందించెనా,
శ్రీదేవీపతి మానసాబ్జమున సుశ్రీయుక్తుఁడై యుండుటన్ ॥ 563

క॥ అనునెడదైత్య పురోహితు, లనునయవచనముల విభునిననిరిబ్బాలుం ।
డనుదితవివేకపాకుం, డనుకంప్యుఁడుగాక దండనార్హుఁడితలఁపన్ ॥ 564

క॥ బాల్యమ్ము దుష్టగుణచాం, చల్యైకాస్పదముబుద్ధి జడినూహిత దా ।
ర్బల్యఘనలౌల్యమిది సా, కల్యముగాఁబోక బుద్ధికల్గునె చెపుమా ॥ 565

క॥ హెచ్చగునీకోపంబు, వియచ్చరపతిమీఁదఁ జూపనగు నర్హంబే ।
యిచ్చిఱుతవానిపైనిది, పిచ్చుకపై బ్రహ్మశరము పృథులవిచారా ॥ 566

క॥ చదివించెద మీబాల్యము, వదులున్ బరిపాటి నగ్నివలనఁగూమారుం।
వదులుము, మాప్రార్థనమున, నిదియేపదివేలు చనవులిచ్చుట మాకున్ ॥ 567

గీ॥ వినుముదై తేంద్ర మామాట వినకయితఁడు, శత్రుపక్షంబుఁబట్టిన చందమైన ।
నగ్నిముఖముననుగ్ర కృత్యనుసృజింతు, మంతటనడంగునీతని గంతులెల్ల ॥568

మ॥ అనిదై త్యేంద్రునిసమ్మతించి ఘనకీలాభీలవన్యంతరం,
బునఁ బద్మారమణీ మనోహర పదాంభోజద్వయధ్యానసం ।
జనితానంద సుధాబ్ధిమగ్నుఁడయి రాజత్కాంతితోనున్న యా,
ఘనునిందోడ్కొని తెచ్చిరింటికి సమగ్రప్రేములై భార్గవుల్ ॥ 569

గీ॥ గురులుపాఠముచెప్పి నిర్భరత స్వప్ర,యోజనములకుఁ బోవనారాజపుత్రుఁ ।
డాదరమున సహాధ్యాతలైన దైత్య, బాలకులఁజేరఁబిలిచి యేర్పడఁగఁబలికె ॥ 570

సీ॥ వినుఁడు దై తేయనందనులార పరమార్థ, మెఱిఁగింతు నే మీరలీతరమైన ।
దైవంబు నాత్మలోఁదలఁపక శ్రీహరిఁ, గలుషవినాశనుం గొలిచిమనుఁడు ।
జననకౌమారయౌవన జరామరణముల్, క్రమమునఁ బ్రాపించు ప్రాణులెల్ల ।
నిది మీరు మేమును నెఱిఁగినదేకదా, మృతుఁడైనజన్మంబు మీఁదనిజము ॥

గీ॥ గర్భవాసపునర్జన్మగతులు తొంటి, కైవడినెగల్గునివియ దుఃఖములుకావె ।
చోద్యమిది దుఃఖశాంతులుసుఖములనుచు, తలఁచుకొందురు మూఢులుతామస

క॥ వాతాది నిశ్చలాంగకు, లైతగు వ్యాయామసుఖమునర్థించెడి, రో । [మున ॥
గాతురులు ప్రహారములున్, జూతురుసుఖమనుచునదియు సుఖమేతలఁపన్ ॥ 572

క॥ అక్కటమాంసశ్లేష్మా, సృక్కలితంబైన దేహమిదియెక్కడ,స ।
వ్యక్కాంతిసారభాదిక, మెక్కడనివియెల్లవట్టి యెమ్మెలుతలఁపన్ ॥ 573

ఉ॥ హేయపుతోలు మాంసమును నెమ్మలునెత్తురు చీమమజ్జయున్
స్నాయుపురీషమూత్రములు సంఘముఁగూడిన దేహమిందుపై ।
రోయకపోవమచేసిన నరుండుమనంబున రోయనేర్చునే
ఈయెడఁగానిపించని యనిష్టమహానరక ప్రపంచమున్ ॥ 574

గీ॥ ఎన్నియిష్టపదార్థము లిచ్చగించు, నన్నియునువాని హృదయమధ్యముననధిక ।
శోకశంకువులై నాటుఁ జోద్యలీల, నెన్నిచూచినసుఖము లేదెందునైన ॥ 575

సీ॥ ఏయేపదార్థంబులింటి లోపలనుండు, నవియన్నియును దనయాత్మనుండు ।
ఎచ్చటికైననునేగిన నాయాశ,దాహోపకరణంబు తనకుఁజువ్వె ।
జన్మదుఃఖంబుదుస్సహమంత కన్నను, మరణదుఃఖంబతి మాత్రమరయ ।
యమునియగ్రమునందు యాతనాదుఃఖంబు, గర్భసంక్రమణ దుఃఖంబు,గర్భ।

గీ॥ వాసదుఃఖంబుచెప్పఁ గావచ్చు నెట్లు, జగముదుఃఖమయం బయాచందమెఱిగి ।
బహుళదుఃఖాస్పదీభూతభవసముద్ర, తారకునిశ్రీవధూనాథుఁదలపఁవలయు॥576

ఉ॥ దేహములందు శాశ్వతుఁడు దేహి, వినుండు కుమారులార ! సం
దేహము లేదు,దీనియెడఁ దెల్లము బాల్య జరాదిధర్మముల్ ।
దేహముఁజుట్టిముట్టికొను దేహికిలేవవి మీరు నాత్మస
మ్మోహముమాని దీనివిధముం దెలియం దగునప్రమత్తులై ॥ 577

సీ॥ అనువుగాదిపుడు బాల్యావస్థ,మీఁదట, నాచరింతుము యౌవనాగమమున ।
యౌవనోదయమైన నంగీకరింతము, ప్రౌఢనిర్భరవయఃపాకమునను ।
ప్రౌఢత్వమైనవార్ధకమునఁ గావింతు, మవ్వేళయొక పనియైనలేదు ।
వార్ధకంబైన దుర్వారరుజాదికసంగతి పొంగుడువంగుడగుచు ॥

గీ॥ చిత్తముచలించి పరలోకచింతలేక, తనువుదిగనాడి తీవ్రయాతనలవేఁగి ।
మగుడజన్మించి యీరీతిమఱుఁగుగాని,జనుఁడు శ్రేయఃప్రయత్నంబు గనఁగలేఁడు॥

క॥ ఆటలబాల్యము, మగువల, కూటమ్ముల యౌవనమ్ము, గురుతరరోగ ।
స్ఫోటనవార్ధకముంజను, చోటేదీ పరము తేరి చూడఁగనైనన్ ॥ 579

క॥ కావునబాల్యమునన, లక్ష్మీవనితావిభుని భక్తమిత్రునిముక్తి।
శ్రీవిభవదాయిఁ గొలువన్, గావలయున్మనము, మనముగట్టియుండన్ ॥ 580

గీ॥ అఖలశోభనములె గల్గునాక్షణంబె, వివిధపాపతమో రాశివిరిసిపోవు ।
లేశమైననునలయిక లేదునరుఁడు, హరిదలంపంగ వలయునహర్నిశంబు ॥ 581

చ॥ అనయము సర్వభూతగతుఁడై కడునెచ్చెలియైన పద్మలో
చనుపయిబుద్ధిఁజేర్చి విలసన్మతితో వసియింతు రేనివీ ।
రనుపమలీలక్లేశములనన్నిటఁబాసిసుఖోత్తరాకృతిన్
బనుపడుమోక్షలక్ష్మి సులభస్థితిగాంచెద రశ్రమంబునన్ ॥ 582

క॥ పేర్చినతాపత్రయదహ, నార్చులచే వేఁగి శోచ్యులగు ప్రాణులపై ।
నేర్చునెద్వేషింపఁగజగ, ద్రక్షితుఁడగుప్రాజ్ఞుఁడెట్టి యనువుననైనన్ ॥ 583

వ॥ కావున సర్వహానికరంబగు ద్వేషంబు విడిచి జగంబు సర్వభూతమయుండగు శ్రీవిష్ణునిరూపంబని చూడవలయు. మనమందఱము నాసురభావంబు వదలి శ్రీకేశవునియందు మనంబుచేర్చి యనలార్కేందుపవనులచేతను, బర్జన్య వరుణ రాక్షస, యక్ష, దైత్య, దానవోరగ, కిన్నరులచేతను, మనుష్యపశుసంఘంబులచేతను, నాత్మసంభవ దోషంబులచేతను, జ్వరాదిరోగంబులచేతను,

ద్వేషేర్ష్యాసూయా మత్సరంబులచేతను, రాగలోభాదులచేతను, క్షయంబు
నొందింప శక్యంబుగాని పరమనిర్వాణ సుఖంబు నొందవలయును. అపారసం
సార వివర్తనంబుల శోషింపక నావచనంబులు చేపట్టి యచ్యుతారాధనంబైన
సమత్వంబునొందుడు. సమత్వంబున నారాధితుండై లక్ష్మీవల్లభుండు ప్రసన్నుం
డైన నల్పంబులైన ధర్మార్థకామంబులెంత. దుర్లభంబైన మోక్షపథంబు
కలుగు. కావున నప్రమత్తులై శ్రీపురుషోత్తము నాశ్రయించుఁడని దైత్య
కుమారుల బోధించు ప్రహ్లాదునిచేష్ట లెఱింగిభయంబున దానవు లావృత్తాం
తంబు హిరణ్యకశిపునకుం జెప్పిన ॥ 584

ఉ॥ బాలునిమీఁదఁ దెచ్చి యడబాలలబిల్వఁ గనంపిదైత్యరా
ట్పాలుఁడువల్కు-వీనిఁగులపాంసనుశాత్రవ పక్షపాతిదు।
శ్మీలునిఁ జంపఁగావలయు శీఘ్రిమ, భోజ్యములందుదుర్దమ
క్ష్వేళము వెట్టి భోజనముసేయఁగఁ బెట్టుఁడువీనికిమ్ములన్ ॥ 585

వ॥ అని యాజ్ఞాపించిన ॥ 586

క॥ సూదగణంబపుఁడాప్ర, హ్లాదునకు న్విషముపెట్ట నతఁడన్నముతో ।
మోదమునఁగుడిచిదైత్యని, షూదనునిందలఁ పనదియు సులభతనరిగెన్ ॥ 587

క॥ దితిజేశ్వరుఁడాత్తపురోహితుల న్వేగమునఁబిలిచి హింసింపుఁడు మీ ।
రితనినతిభయదకృత్యా, హతి నుద్ధతిననినవారు నతిరోషమునన్ ॥ 588

... ...

... ...

చ॥ సురపరిపంథి భార్గవులఁజూచి విపక్షసపక్షవీని ను,
ద్ధురతర కృత్యజేసి త్వరతోవధియింపుఁడటన్నవారు న ।
ప్పురుషవరేణ్యుఁడున్నెడకుఁబోయి, నృపాలకుమార మేము మీ,
గురువులమేమిచెప్పినను గోరికనీవును జేయఁగాదగున్ ॥ 589

ఉ॥ పాపఁడలోకపూజ్యమగు బ్రహ్మకులమ్మునఁబుట్టినావు శౌ,
ర్యాపరమేయ సాహసబలాఢ్యుఁడు తండ్రి, జగంబులేలు నీ ।
వాపగిదిన్ గురాకఁరుడవై మముఁబోర్చెదవంచునున్న సం,
తాపముఁదెచ్చెశాత్రవకథావితథాభినివేశ మింతటన్ ॥ 590

చ॥ పరమగురుండు తండ్రియని పల్కఁగఁ దద్వచనంబు మీరినన్
పరమునిహంబునుంగలదె బాలకయేల కలంక తెచ్చెదీ ।
పరకథమానిమానిత శుభస్థితినొందు మనంతుఁడేలయె
వ్వరునిఁకనేల తండ్రియ, భ్యుర్వంబగు దైవమెఱుంగనేర్చినన్ ॥ 591

చ॥ అనవిని నవ్వుఁడై పలుకు నయ్యసురేంద్రకుమారుఁడిట్లు మీ
రనయమునానతిచ్చిన వచోర్థముగాదనవచ్చునయ్య, మ।
జ్ఞనకుఁడు పూజ్యుఁడౌటనిది సంశయమయ్య, గురూక్తిమీరరా,
దనుట యెఱుంగనయ్య, వినయమ్మభవద్వచ నేరితార్థముల్ ॥ 592

క॥ గురులనలరింతుఁ, దండ్రికిఁ బరిచర్యయొనర్తుఁగాని, భ్రాంతుఁడనై బం।
ధురధర్మమార్గగమనా తరమేమఱి యుండనెవ్విధంబునన్నై నన్ ॥ 593

చ॥ భళిభళిమంచివాక్యములె పల్కితి రిప్పుడనంతుఁడేలయం,
చలుగకుఁడయ్య మీకుఁగడునల్పతరంబు వివేక మేమిగాఁ।
దలఁచిపరించినారు వితతశ్రుతిశాస్త్రచయంబదంతయున్,
బలుమఱునయ్యనంతుని ప్రభావము లెంచి వచింపదేమొకో ॥ 594

సీ॥ మనసుఖేదమువాని వినరయ్యపురుషార్థ సమితియెవ్వరినుండి సంభవించె
ధర్మార్థులు మరీచి దక్షాదులెవ్వరి యనుకంపధర్మంబు లభిగమించి।
రిష్టార్థకామేప్సు లింద్రాదులెవ్వరి కరుణతాప్తిపుష్టులుగాంచిమించి
రనుపమధ్యానయోగాఢ్యులై సనకాదు లెవ్వరి దయమోక్షమెఱిఁగికొనిరి.

అట్టిజగదంతరాత్ముఁడ నంతుఁ డేమిపనికివచ్చునటంచు దుర్భాషలాడ।
చనునె భార్గవవంశ సంజాతులైన మీకు రాక్షసభావంబుమీఱుచుండ ॥ 595

వ॥ అనవినిమండిపడి, పురోహితులిట్లనిరి. 596

గీ॥ మండిపోవకుండ మంటలోవెడలించి తెచ్చుకెల్ల మఱచిపెచ్చుపెఱిగి।
ప్రేలెదీవు నిన్నుభీకరకృత్యచే సుక్కడంప నిచటదిక్కుగలదె ॥ 597

వ॥ అనిరాసమయంబున, 598

సీ॥ అమరవిద్వేషి తీవ్రాటోపమునఁ దమ్ముఁబనుపభార్గవులు తపస్సమృద్ధి,
కృత్యఁబుట్టించి లాగించిననదినిప్ప లురులవెన్నడిగ్రుడ్లు, మెఱుగుకోర ।
లాలోలజిహ్వ ఘోరానలజ్వాల కరాళ విజృంభితాభీలవక్త్ర,
మతిదుస్సహోట్టహా సార్భటులతిమాత్ర తనువును దగపదోద్ధతులనేల।

గీ॥ పగులదాటించి యార్చుచుఁబారుడెంచి చటులశూలాయుధంబెత్తి జలధిజాస ।
హాయుఁదలఁచుచునున్న నయ్యసురరాజ తనయువక్షస్థలంబు క్రోధమునఁబొడిచె॥

క॥ అప్పుడువజ్ర కఠినమగు నప్పణ్యునితనువు సోకినంతనతుమురై ।
యప్పుడమిరాలెశూలం బప్పనికడుచోద్యమయ్యె ననురులకెల్లన్ ॥ 600

ఉ॥ పాపములేని యప్పరమభాగవతోత్తము పుణ్యచర్యచూ,
పోపక యంపశూలమటులుర్వర వ్రాలకరాళమూర్తి హే ।

చ్చాపెనుమాయకృత్య భయదార్భటి నుగ్రదవాగ్నికీల జా
లాపరిమేయమై గురుల నందఱఁగాల్చి నశించె గ్రక్కునన్ ॥ 601

వ॥ ఇట్లు స్వయంకృతదోషంబున నద్దోషాచర పురోహితులు దహ్యమానులగుట
చూచి పరమకృపా విధేయుండై యుద్ధతేయకుమారుండు॥ 602

గీ॥ కృష్ణ ! పద్మనాభ కేశవ సర్వభూతాంత రాత్మహరి యనంతవరద ।
పుండరీకనయన పురుషోత్తమరమేశ కావుమయ్య వీరిఁగరుణతోడ ॥ 603

చ॥ అరయఁగసర్వభూతము లయందుసమత్వను నొందియిందిరా,
వరుఁడువసించునంచు గరువంబునఁ జూచెదనేని శాత్రవో ।
త్కరములమీఁదనై న యనుకంపయెపూనుదునే ని యిప్పుడీ,
సురుచిరమంత్రపావకము సోఁకక లేతురుగాక మద్గురుల్ ॥ 604

క॥ అనునెడనందఱు సుఖులై, దనుజపురోహితులులేచి తండ్రిమను మ ।
న్ననచేసి బ్రతుకఁజేసితి, వనుపమకళ్యాణ సిద్ధులగు నీకెపుడున్ ॥ 605

మ॥ అనిదీవించుచునేగి దైత్యపతికాద్యన్తంబునుం జెప్పనం,
దనురావించియనూనరోష ఘటితార్థస్వాంతుఁడై పల్కి హో ।
చ్చనఁగావచ్చు భళీరయీమహిమ, మంత్రారూఢిచేనో స్వభా,
వని రూఢంబో యెఱుంగఁగావలయు సువ్యక్తంబుగాఁ జెప్పరా ॥ 606

చ॥ అనవినితండ్రికిట్లనియె నగ్గుణభూషణుఁడేన యేల యే,
వ్వనిహృదయంబునందు నవవారిజలోచనుఁడుండు వాఁడె పా ।
వనుఁడఖిల ప్రభావములు వానికెకల్లు నిదెంతవింత య
వ్వనరుహపత్రనేత్రుని యవారితభూరితర ప్రపత్తికిన్ ॥ 507

సీ॥ తంగెటిజున్ను రాధావల్లభుండు, ముకుందుఁడొన్నంగ ముంగొంగుపసిడి,
గాడిగట్టినదేవగమి పూరుషోత్తముఁ, డురగతల్పుఁడు గాదెనున్నకొలుచు ।
ముంగిటివెన్నిధి మురదానవవిభేది, దైత్యారియరచేతి దైవతమణి,
వెరటిలో సురశాఖి కరిరాజవరదుండు, రతిరాజగురుఁడు నీరాటియమృత ॥

గీ॥ మాపగలఁబొప సంపదలందఁజేయ, నఘములడగింపఁ బుణ్యంబులందఁజేయ ।
మోక్షమొనఁగూర్పభక్తసమూహమునకు, నేడుగడయునుహరియెదైత్యేంద్రవినవే॥

వ॥ అనినన హంకరించి యభ్రంకషసౌధశిఖరాగ్రంబుననుండి పడద్రొబ్బించిన
నబ్జాలుండు శ్రీలలనావల్లభునుల్లంబుననిడిపడిన భూతధాత్రి, తూలతల్ప
సమూనమై యుండుటంజేసి యవిశీర్ణాస్థిబంధనుండై సుఖంబుననున్న హిరణ్య
కశిపుండు సహస్రమాయాడంబరుండగు శంబరుని తద్వధార్థంబు నియోగించిన

వాఁడును నసేకమాయాజాల వలాహకంబుల ధైర్యసార తిరస్కృత హేమాహా
ర్యండగునప్పురుషవర్యంగప్పిన నప్పతికన్యకోపయంత నంతరంగంబునం జిం
తించుచున్న సమయంబున ॥ 609

చ॥ ప్రళయవిభాకరాయిత విభావదవక్రము, దివ్యచక్ర మా,
యలజడివాన్పఁ బంకజదళాక్షుఁడు పంచిన వచ్చి డైత్యమా ।
యలు హరియించిపోవుటయు, నంతకుమారుఁడు శోషిలంగన,
త్యలఘువిశోషణానిలము నంప నిలింపవిరోధి క్రోధియై ॥ 610

చ॥ విలయవిశోషణ శ్వసనవేగమునం ధనువెల్ల శోషణా,
కులదశనొందకుండ హరిగ్రోలె మహాపవనంబు తన్నినో ।
జలజనివాసియై గుణవిశాలుఁడు బాలుఁడు మోదమానుఁడై,
నిలిచినఁజూచి యిట్లనిరి నిర్జరవైరికిఁ దత్పురోహితుల్ ॥ 611

చ॥ నలుకువనొందె బుద్ధి పరిణామముఁజెందెడి నింకడైత్యరా,
ట్టిలక భవత్కుమారకుఁడు దీర్ణతతోడ త్రివర్గమార్గని ।
శ్చలమతియుక్తి నీచరణసారసముల్భజియించి శత్రుద్రు,
ర్బలనుతిమాను నెప్పుడు శుభంబగు నీతనిఁ బంపుమిటికిన్ ॥ 612

క॥ జోశనసద్గ్రింథార్థ, సమాసమునఁ ద్రివర్గసారమంతయు, గుర్వ ।
భ్యాసమునఁగాంచునితఁడని, యాసురబాలకుఁడు తాము నతివేగమునన్ ॥ 613

క॥ ఇంటికి వేడుకతోఁజని, యంటిసకలకళలుచెప్పి రాచార్యులు వె ।
న్వెంటనె నేర్చె, నవిద్యాలుంటాకుండ ర్భకుం డలోలతఁబెరయన్ ॥ 614

గీ॥ మనకుఁ దలయెత్తికొనఁగల్గెననుచుఁ బోయి, గురులుచెప్పిరిదానవేశ్వరునితోడ।
జాడ్యమెల్లనువిడిచి యాశ్చర్యలీల, సీసుతుఁడు సర్వవిద్యలు నేర్చెననుచు ॥ 615

క॥ మోదమునడైత్యపతి ప్రహ్లాదునిఁబిలిపించి పాపఁడా. మేధాసం ।
పాదనఁజదివితివే సం, వాదక్షుమనుయ్యేనే త్రివర్గము నీకున్ ॥ 616

సీ॥ ధరణీవిభుండుశాత్రవమిత్ర, మధ్యస్థులెడయకుండగనెట్లునడవవలయు ।
స్వామ్యమాత్యాదులా సప్తాంగములనెట్లు, పెంపుదీపింపరక్షింపవలయు ।
సంధ్యాదికంబైనషాడ్గుణ్య మేరీతి తేట, తెల్లంబుగాఁదెలియవలయు
ప్రబలసహాయాదిపంచాంగలక్షణంబే, ప్రకారంబున నెఱుఁగవలయు ॥

గీ॥ చటులశక్తిత్రయంబెట్లు జరుపవలయు, సామభేదాదులేరీతి సలుపవలయు ।
మూడుసిద్ధులునేగతి చూడవలయు, నుదయములు మూడునేరీతి నొందవలయు॥

వ॥ మతీయుపౌరజాన పదులయందు నెవ్విధంబునం జరియింపవలయు తక్కుంగల
రాజనీతి తంత్రంబెట్లు నడపవలయునని యడిగిన తండ్రిపాదంబులకుం బ్రణ
మిల్లి ప్రహ్లాదుం డిట్లనియె ॥ 618

క॥ చెప్పినచదివితినేనిం, దప్పకధర్మార్థకామదములగు చనువుల్ ।
చెప్పెడిదేమియవన్నియు, నొప్పవసత్పాయములు సమున్నతి చూడన్ ॥ 619

గీ॥ శత్రువులయందు దండంబుమిత్రులందు, సామమునుజేయుమని చెప్పి రేమిచెప్ప ।
జగములన్నియు పద్మలోచనుఁడ యచట, శత్రుమిత్రకథా ప్రపంచములుగలవె॥

గీ॥ అనఘునీయందు నాయందుసన్యులందు, తెలిసిచూచిన శ్రీవిష్ణుదేవుడుండు ।
అట్టిచోశత్రుఁడన మిత్రుఁడనఁగనొక్కఁ, డరయగలఁడట్టె, వట్టిసామరతగాడె ॥

క॥ ఈవట్టిమాటలెల్లం, బోవిడిచిశుభ ప్రయత్నమున కుద్యుతులై ।
శ్రీవనితావల్లభపద, సేవనమొనరింపవలయు చేతనులెల్లన్ ॥ 622

గీ॥ ఆద్యబుద్ధియబుద్ధి సుమ్మసురనాథ, అదియునజ్ఞాన సంజాతయగునిజంబు ।
పుడమిబొలుఁడుమెరుగుడు పురుగుఁజూచి,యాత్మలోనదలంచఁడేయగ్నియనుచు॥

చ॥ కలగొనబంధ మూడ్చగలకర్మము కర్మము,మోక్షులయ్మాయా
గలయదివిద్యవిద్య, యటుగాకవృథాశ్రమ కారికర్మము
ట్లలవడకున్నవిద్య హృదయంబునఁ జూడగశిల్పనై పుణీ
కలనయటంచు చెప్పుదురుగాఢ వివేకవిపాక భూషణుల్ ॥ 624

సీ॥ వినవయ్య ప్రణమిల్లి వినుపింతునీకు సారాంశమొక్కటి, భూమియందునరుఁడు
రాజ్యభోగంబుకోరని వాఁడుకలఁడె, కోరినఁగల్గునేభాగ్య రేఖలేక ।
ఉద్యమంబులుసిరులొన గూర్చునే భాగ్యకళలేక యదియునుగాకజడులు
అవివేకులునశూరులగువారు భాగ్యంబుకలిమి, రాజ్యసుఖములుగాంతు ॥

గీ॥ రట్లగుటపుణ్యములుసేయ నలరుసిరులు, సమతనిల్పిన నిర్వాణసౌఖ్యమొందు ।
సకలభూతస్థులును పంకజాతనయనుఁ, డనుచుచూడుము మదిలోనదనుజనాథ॥

క॥ ఎప్పుడునీగతిఁజూచిన, నప్పరమేశుఁడుప్రసన్నుఁడగు నీశ్వరుఁడా ।
చొప్పైనయెల్లకడలన్, చిప్పిల్లుక్లేశంబు లెల్ల క్షీణతనొందన్ ॥ 626

గీ॥ అనిననాజ్యసమర్పణాత్యంతదీప్త, వహ్నియునుబోలి దానవేశ్వరుఁడుమిగుల ।
మండిదిగ్గునలేచి యమ్మాణవకుని, గొమ్మతన్నెమహోదగ్రరోషమునను ॥627

చ॥ శ్రమమున విప్రజిత్తిబలిరాహు ముఖాఖిల దైత్యకోటితో
నమరవిరోధి యిట్లను దురాత్ముని వీని మహాభుజంగసా ।

శముల నిబద్ధుచేసి రభసంబున నంబుధివై వుఁడన్న దు
ర్దమభుజసార సాహసధురంధరు లై వడినట్లు చేసినన్ ॥ 728

ఉ॥ అంబుధి మధ్యభాగమున నమ్మహితాత్ముఁడు వడ్డభూమిచ
క్రంబఖిలంబునున్ దిరిగె కంధిజలంబతివేలమై సమ ।
స్తంబునుముంచె దానిగని దైత్యులతో దనుజేశ్వరుండు రో ।
షంబునఁబల్కు నిచ్చపలుఁజంపఁగ దుర్భర మెన్నిభంగులన్ ॥ 629

ఉ॥ కొండలు వెక్కు తెచ్చి యతిఘోర విచారుని వీని కప్పుడు
ద్దండత వేయివర్షము లుదన్వదబంతర సీమ నూర్పులే ।
కుండెడు నంత వీఁడన శిలోచ్చయ కోటిసహస్రయోజనా
ఖండముగాఁగ గప్పిరవిగాఢని రంకుశవృత్తి రక్కసుల్ ॥ 630

వ॥ ఇట్లు మహోర్ణవాంతర్జలంబున సహస్రయోజన విస్తారంబుగా తనపై కొండల తండంబులు వేర్చిననోర్చి, యర్చిత ప్రభావుండగు నాడింభకుండు మనఁ పుండరీకంబున పుండరీకాక్షుండలంచి యిట్లని నుతించె ॥ 631

గీ॥ పుండరీకాక్ష తేనమో భుజగశయన, పూరుషోత్తమ తే నమోఽద్భుతచరిత్ర
సర్వభూతగ, తేనమోజలజనేత్ర చక్రధరహస్త తేనమో జగదధీశ ॥ 632

క॥ బ్రహ్మణ్య దేవునకు గో బ్రాహ్మణహితునకు ప్రపంచపాలనకుఁ బర ।
బ్రహ్మమునకు, దర్వీకృత జిహ్వాగునకు నీకు వినతిచేసెద కృష్ణా ! 633

చ॥ ఘనత రజోగుణంబున, జగంబు సృజింపుచు సత్త్వయుక్తిపా
లన మొనరించుచున్ విలయ లాలన తామసలీల నొందుచున్ ।
తనరు త్రిమూర్తి వైభనము దాల్చిన నీకు నమస్కరింతునో
వనరుహనాభ భక్తజనవాంఛిత దాన కళాధురంధరా ॥ 634

క॥ దేవాసురాదులును ధర, ణీవారి ప్రముఖ భూతని చయము తన్మా ।
త్రావళియు మహద హంకృతి, భావంబులు నీవ పద్మపత్రదళాక్షా ! 635

ఉ॥ నీవయె కాలమాత్మయును నీవగుణంబులు నీవ విద్యయున్
నీవ యవిద్య సత్యమును నీతి యసత్య విషామృతంబులున్ ।
నీవ సమస్త కర్మములు నీవ తదీయఫలప్రభోక్తవున్
నీవ ఫలంబు నీవ ధరణీధర ! సర్వము నీవ చూడఁగన్ ॥ 636

క॥ యోగులు నిను చింతింతురు యాగపరులు నిను యజింతురనిశము పితృదే ।
వాగణ్య రూపివై యుప యోగింతువు కవ్యహవ్య యోగ్యరసంబుల్ ॥ 637

క॥ జగమంతయు నీరూపము జగదీశ్వర భూతభేద సముదయములు నీ ।
యగణిత రూపంబులు, నీ దగు రూపంబంతరాత్మ యూరసిచూడన్ ॥ 638

గీ॥ అట్టి సూక్ష్మాంతరాత్మకు నధికసూక్ష్మ మగుచుచెలువొందు నేపరమాత్మరూప ।
మట్టి పురుషోత్తమునకు దివ్యస్వభావ సహితునకు మ్రొక్కువాఁడ నిస్తంద్రలీల॥

క॥ సర్వాత్మ సర్వశక్తి సర్వజగద్వంద్య సర్వసాక్షీ కరుణా ।
ధూర్వహ దురంత పాతక పర్వత నిర్వాపణోగ్రపవి నిను గొలుతున్ ॥ 640

సీ॥ వాసుదేవునకు సర్వజ్ఞున కఖిలాతిరిక్తునకఖిల వరిష్ణునకును
నామరూపవిహీనునకును నస్తితోపలభ్యున కవతారల లితమహిమ ।
పాలితనిఖిలాత్మభావున కంతరాత్మాకృతినిల్చి శుభాశుభంబు ।
వీక్షించు సర్వైక సాక్షికి ప్రభవిష్ణునకు విష్ణునకును సనాతనునకు॥

గీ॥ జగదభిన్ననకును జగదాద్యునకు జగత్ ధ్యేయ రూపునకు నమేయునకును ।
యోగి నుతునకధ్యయునకు సర్వాధారునకు నొనర్తు వందనంబులేను ॥ 641

హరిసర్వజగన్మయుఁడిది పరమార్థము దీన భేద ఫణుతులు లేవా ।
హరియే నేనాహరినని యరుదుగ తన్మయత నొంది యతఁడున్నంతన్ ॥ 642

శా॥ ఆగోవిందుఁడ యేనటంచు మదిలో నంకించతద్భావ నా
యోగారూఢి నకల్మషుండుగఁ, దదీయో దీర్ణహృత్పీఠివై
యోగిధ్యేయుఁడు చక్రియుండుటయు తద్యుక్తిక్ సమస్తావ నీ
భాగంబెల్ల తలంకె భూమిభృ దకూపారాటవీయుక్తమై ॥ 643

ఉ॥ ఔరగ పాశముల్ దునిసె, నద్రిపరంపర లెల్ల దూదియై
జారె, కుమారుఁడంబునిధిచయ్యన నెల్వడివచ్చె తన్ను వెం ।
పారనెఱింగె, భూమి యిదెయంచు నెఱింగె ననంతరంబ య
న్నీరజనేత్రునిం బొగడె నిండు మదిన్ ఘనభక్తి యుక్తుఁడై ॥ 644

సీ॥ అణుర,ణుర, పరమాత్మార్థ, స్థూలసూక్ష్మాకార, వ్యక్త, యవ్యక్తరూప ।
నిరఘునిరంజననిర్గుణాత్మక, గుణాధారగుణస్థితధర్మరూప
అధికకరాళసామ్యాత్మక, సదసదాకార, నిత్యానిత్యగణ్యనిష్ప్ర
పంచకనిఖిలప్రపంచాశ్రయ, యనేకయేకరూపసమస్తలోకనాథ ॥

గీ॥ వాసుదేవ, సమస్తదేవాసురాది, మూలకారణ, సర్వసంపూర్ణ, యప్ర ।
మేయశ్రీపురుషోత్తమమీకునెపుడు, వందనంబులొనర్తు భావము చెలంగ॥ 645

వ॥ ఇవ్విధంబునస్తుతియించిన ॥ 646

సీ॥ అడుగునంటినయేరు నుడువమేలగుపేరు, జడధిలోని,బిడారు జరుగువాఁడు
తళుకుబంగరుచేల, కలుములీనెడిబాల, తలచఁజేరెడిలీలగలుగువాఁడు ।
వినుపొద్దుకనుడాలు, తనయంతటిపడాలు, పెనురెక్కలరవాలు దనరువాఁడు
ఎదకుసొమ్ముగుకందు, మొదటిమాటలపొందు,విదురుగేహమువిందువెలయువాఁడు॥

గీ॥ మెరుపుగలవాఁడు, చామనమేనివాఁడు,కరుణగలవాఁడు,జగములుగాచువాఁడు।
ఘనుఁడుశ్రీపుండరీకాక్షుఁడనఘచరితుఁ,డాసురకుమారునెదుటఁబ్రత్యక్షమయ్యె॥

ఉ॥ కోరికమీరరక్కసుల గొంగమనంబు చెలంగ, ముంగిటన్,
జేరినవెన్నిధానమనఁ జేరువనిల్చిన మొక్కికృతన్యుఁడై ।
దారకుఁడింక నీదుభవతారకధీర కటాక్షవీక్షణో,
దారకనత్సుధాప్లవ విధానమునన్ ననుబ్రోవవేయనన్॥ 648

క॥ మారునితండ్రియు, దైత్యకు మారునిపై చూడ్కినిలిపి, మామకపాదాం ।
భోరుహభక్తికి మెచ్చితి కోరుము వరమనిన బాలకుండిట్లనియెన్॥ 649

గీ॥ ఈశ కర్మవశంబునఁ నెట్టియోను లందునెందులఁబుట్టిన నైననాకు ।
మీపదాంభోరుహస్మృతి మీఁదిభక్తినిండి తరుగకయెప్పుడు నుండవలయు॥ 650

క ॥ఇలనవివేకులు విషయం బులపైనొనరించు ప్రేమపురుషోత్తమని ।
న్నెలమిభజియించునాకున్ గలుగంగాఁజేయుమయ్య కారుణ్యమునన్॥ 651

వ. అనుటయు. 652

ఉ॥ నాపదభక్తియెప్పుడు మనంబుననిండియె యుండు, మీఁదటన్,
చేపడునిట్లనీకు నిదిసిద్ధము వేడు మభీష్టమేసిరుల్ ।
చూప నమోఘదర్శనుఁడఁజుమ్మ, నన్ గని రిత్తవోవుచే,
తోఁపరిమేయసౌఖ్యగతులందక యెందును జంతుసంతతుల్॥ 653

మ॥ అనినందైత్యకుమారకుండు జగదీశా ! తీవ్రరోషోద్ధతిన్,
మనముప్పొంగఁగఁదామసప్రకృతియై మాతండ్రినామీఁదఁ జే ।
సినపాపంబులఁ బాపియయ్యె నితనిన్ శ్రీమద్భవత్సత్కృపా,
ఘనతీర్థంబుననోలలార్చి ప్రయతుంగావించిరక్షించవే॥ 654

వ॥ అనిన వనజాక్షుండవ్వారంబిచ్చి యింకొకవరంబు వేడుమనిన ప్రహ్లాదుండిట్లనియె. 655

క॥ కృతకృత్యుండనైతిన్ భవదతులిత సద్భక్తియుక్తి నచ్యుతయనినన్ ।
చతురత, మద్భక్తిన తుదినతులితనిశ్శ్రేయసంబు లందెదవంచున్॥ 656

చ॥ జలరుహలోచనుండరుగఁ జయ్యననాయనఘుండు వ్రాయిపెం,
పలవడఁ దండ్రిపాదములకర్ఘలి మ్రొక్కినఁ గౌఁగిలించి యి।
శ్లేలమి ఘటిల్లఁగాఁ బ్రతికితేయని మూర్ధము మూరుకొంచు క,
న్నులఁబ్రమదాశ్రుబిందువులునూలొకనలాలితుఁజేసె నందనున్ ॥ 657

వ॥ ఇట్లు పశ్చాత్తాప తప్తుండగు తండ్రికి గురువులకు శుశ్రూష సేయుచుండె నంత ॥ 658

సీ॥ జనకుండు దివికిఁబోయిన దైత్యపతియయ్యెఁ బ్రహ్లాదుఁడంత పుత్రకులుపౌత్ర
లెందఱోఁగల్గిరి యెల్లసంపదలును రాజ్యంబు విడిచి నిర్మలనచిత్తుఁ।
డై సమదృష్టి పుణ్యాపుణ్యములు లేక నారాయణధ్యాన నైపుణమునఁ,
బరమనిర్వాణంబు ప్రాపించె నీపుణ్యచరితంబు పాతకధ్వంసకరంబు ॥ 659

గీ॥ దర్శపూర్ణిమలందును ద్వాదశులను, వెలయనష్టములందును విన్నవారి।
నంబుజాక్షుండు ప్రహ్లాదునరసికాచి, నట్లుకాచు నిజంబుసంయమివరేణ్య ॥ 660

వ॥ ఆప్రహ్లాదునకు నాయుష్మచ్ఛిబి, బాష్కల, విరోచనులనఁ బుత్రులుగలిగిరి. అందువిరోచనునకుబలి, బలికి బాణుండు, మొదలగుపుత్రశతంబుపుట్టె. హిరణ్యాక్షునకు జర్ఘరుండు, శకుని, భూతసంతాపనుండు, మహానాభుండు, మహాబాహుండు, కాలనాభుండును ననమహారథులు పుత్రులుగలిగిరి. దనువునకు ద్విమూర్ధుండు, శంకరుండు, అయోముఖుండు, శంకుశిరుండు, శంబరుండు, ఏళవక్త్రుండును, మహాబాహుండు, తారకుండు, మహాబలుండు, స్వర్భానుండు వృషపర్వుఁడు, పులోముండు, మహాబలుండు విప్రచిత్తియుననఁ బుత్రులుగలిగిరి. అందుస్వర్భానునకు సుప్రభయు వృషపర్వునకు శర్మిష్ఠయుం బుట్టిరి. ఆశర్మిష్ఠను యయాతిగ్రహించుట చెప్పంబడియె. వైశ్వానరునకుఁ బులోమయుఁ, గాలిక యుననునిద్దఱు కన్యలుపుట్టిరి. వారిని మరీచి పరిగ్రహించె. వారలకుఁబౌలోమకాళికేయులన నరువదివేలు పరమదారుణులైన దానవులుపుట్టిరి. విప్రచిత్తి వలన సింహికయందు వ్యసుండును, శల్యుండును, నభుండును, వాతాపియు, నముచియు, ఇల్వలుండును, ప్రసృమండు, అంధకుండును, నరకుండును, కాలనాభుండును, స్వర్భానుండును, వక్రయోధియు ననఁ దనువంశవినర్ధనులైన దానవులుపుట్టిరి. వీరలపుత్రపౌత్ర లనేకసహస్రంబులుపుట్టిరి. ప్రహ్లాదునికులం బున నివాతకవచులుపుట్టిరి. 661

గీ॥ శుకియు, శ్యేనియుభాసియు, శుచియు, గృధ్రికయును, సుగ్రీవియుననుకన్యలార్వ్వు।
రుదయమొందిరికాశ్యపమునికిసంయమివరేణ్య॥ 662

వ॥ అందు శుకివలన శుకంబులును, ఉలూకివలన నులూకంబులును, శ్యేనివలన శ్యేనంబులును, భాసివలన భాసిపక్షులు, గృధ్రివలన గృధ్రంబులును, శుచి వలన నుదకపక్షిగణంబులును, సుగ్రీవివలన నశ్వో, ష్ట్ర, గర్దభంబులునుం బుట్టె ॥ 663

క॥ వినతకునిద్దఱుపుత్త్రులు, ఘన తేజుండరుణుఁడనఁగ గరుడుఁడనంగా ।
జనియించిరందుగరుడుం, డనివారణపన్నగాశ నాఖ్యంబరఁగెన్ ॥ 664

వ॥ సురసకు అమితౌజస్కంబును, ననేకశిరస్కంబును, ఖేచరంబును, మహాత్కంబునునగు, సర్పసహస్రంబుపుట్టె. కద్రువకుఁ దేజోబలసంపన్నంబులు, ననేక మస్తకంబులునగు సర్పంబులు సహస్రంబు పుట్టె. సుపర్ణునకు వశవర్తులయ్యె. అందుఁ బ్రధాన సర్పంబులు శేష, వాసుకి, తక్షక, శ్వేత, మహాపద్మ, శంబర, అనృతక, కర్కోటక, ధనంజయులు నాదిగాఁగల విషోల్బణ దందశూకంబులు పెక్కుగలవు. మఱియు సురభివలన స్థలజంబులు, జలజంబులు, దారుణంబులు పిశితాశనంబులునైన పక్షిగణంబులుపుట్టె. ఇలవలన వృక్ష, లతా, తృణజాతులుపుట్టె. ఘుషవలన యక్షరక్షోగణంబులుపుట్టె, మునివలననప్సరోగణంబులు పుట్టె, అరిష్టవలన మహాసత్త్వులైన గంధ్వరులుపుట్టిరి. స్థావరజంగమంబులైన వీరందఱు కశ్యపదాయాదులనంబరఁగుదురు. ఏతత్పుత్రపౌత్ర పరంపరయ సంఖ్యంబై ప్రవర్తిల్లు. ఇదిస్వారోచిషమన్వంతర సర్గంబు. వైవస్వతమన్వంతరంబున వరుణయాగంబునందువేల్చు ప్రజాపతికిఁ బ్రజాసర్గంబుకలిగెనని చెప్పంబడు పూర్వసర్గంబున సువర్ణాఖ్యులగు సప్తర్షుల నిసర్గంబుమానసపుత్రులంగాఁగల్పించి పితామహుండుగంధర్వ, భోగి, దేవ, దానవులనట్లు కల్పించె ॥

క॥ కొడుకులపనియీవిధమునఁ, గడతేరుటచూచి దితియుఁగశ్యపమానిం ।
గడువేడమెచ్చియతఁడో, పడతుకనీయిష్టమేమి పలుకుమనుటయున్ ॥ 666

గీ॥ పాకశాసనువధియించుపాటిపుత్త్ర, నొసఁగుమనుటయు నతఁడునయ్యుత్పలాక్షి ।
కోరువరమిచ్చిపల్కెనోకీరవాణి ఘనశుచిక్రియ నూరేండ్లుగర్భమీవు ॥ 667

క॥ ధరియించితేని యింద్రుని, బరిమార్పఁగఁ జాలునట్టిపట్టిభవద్భా ।
సురకుక్షిఁబుట్టుననిముని, యరిగెన్ గర్భంబుదాల్చె నతివయుశుచియై ॥ 668

చ॥ అమరవరేణ్యుఁడింతయు నిజాత్మగతంబునఁగాంచి పోయియా
యమకతిభక్తి సేవ వినయంబునఁజేయుచుఁ గాచియుండఁగాఁ
గ్రమమునఁగించిదూనమయి కాలమువచ్చిననొక్కనాఁడుపా
దములనశౌచయై శయనధామమునం దితి నిద్రవోయినన్ ॥ 669

క॥ అంతరముఁ వేచిపాకని, హంతయుఁదత్కుటీ సూత్కృఁడై చొచ్చిసుదు।
ర్దాంతపవినేడు గనెలుగ, కాంతాగర్భంబు నటికేఁ గడుమొఱయిడఁగన్ ॥ 670

క॥ మొఱయిడకు మంచునింద్రుఁడు,దొఱికొనియెొకటొకటి యేడుదునుకలుగవడిన్।
నటికెనతికోపమునని, శ్ఫురవజ్రప్రహతిమిగులఁ జోద్యముగాఁగన్ ॥ 671

వ॥ ఇట్లు ఏకోనపంచాశత్ఖండంబులై యింద్రుఁడు "మారోదిహి" అని మాటి
మాటికింబలుకుట మారుతులను నామంబుగల తీవ్రవేగులైన దేవతాభేదం
బులై యింద్రునకుసహాయులై రనిచెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె॥

చ॥ మునుపుమహామునుల్ పృథునిముఖ్యునిఁజేసి సమస్తమేదినీ,
వినుతమహాధిరాజ్యపదవి స్థితికై యభిషిక్తుఁజేసిర।
ట్లనపర మేష్ఠిరాజ్యములు శ్లాఘ్యగతిన్విభజించియిచ్చె శో,
భనకరుఁడై క్రమంబునఁ గృపన్సురదైత్య భుజంగకోటికిన్ ॥ 673

క॥ తారాగ్రహవిప్రులకును, సారతపంబులకు యజ్ఞసముదయమునకున్ ।
భూరిమహౌషధులకుగా, సారసభవుఁడ ధిపుఁజేసెఁ జంద్రునినెలమిన్ ॥ 674

సీ॥ రాజుల కెల్ల వైశ్రవణుని వరుణుని, జలములకాదిత్య జాలమునకు ।
విష్ణుని, వసునామవిబుధుల కెల్లనుపావకు, సురలకుఁబౌకదమను ।
దక్షుఁబ్రజాపతితతికి, ప్రహ్లాదుని దైత్యదానవసముత్కరమునకును ।
యమరాజు పితృకోటి, కైరావణము నశేషగజంబులకుఁ, బక్షిసంఘమునకు ॥

గీ॥ వైనతేయుని, నుచ్చైశ్శ్రవంబునశ్వములకు,వృషభంబు గోగణంబులకు, భూధ।
రములకు హిమాలయంబు, సింహమువ్యాఘ్రములకు, నధిపులఁజేసెనంభోజ

క॥ కపిలునిమునులకు, సర్పాధిపులకు శేషుని, వనస్పతితతికి ప్లక్షుం। [భవుఁడు ॥
ఘ్రిపమును, నధిపులఁజేసె, న్నిపుణుఁడు పద్మజుఁడునై పుణీ క్రియవెలయన్ ॥676

సీ॥ ప్రాగ్దిశయందు వైరాజప్రజాపతి తనయుసుధన్వునిం ధవునిఁజేసె ।
దక్షిణదిశకుఁగర్దమపుత్రకునిశంఖ పదనామధేయుని ప్రభువుఁజేసె ।
ప్రత్యగ్దిశాభూమి రజసూనుకేతుమం, తుని పాలనక్రియాధుర్యఁజేసె ।
ఉత్తరదిశకేతు మత్తనూజుహిరణ్య రోమాభిధానుని స్వామిఁజేసె ॥

గీ॥ అంబురుహసూతి వీరిచే నఖిలధరణి, యెపుడుపాలితయగు ధర్మనిపుణలీల ।
వీరుభూతభవద్భవ్యవివిధపతులు, శ్రీవిభువిభూతి భూతులూర్జితవివేక ॥ 677

ఉ॥ సారసపత్రలోచనుఁడు సర్వమయుండు తదంశసంభవుల్,
గారెసమస్తపాలన కళామహనీయులు దేవదైత్యమ ।

ర్త్యోరగముఖ్యులెల్లను దదున్నతిఁ జెందనివారికెట్లు చే,
కూరెడుశిష్టపాలనము కుత్సిత దుష్టవినాశరూఢియున్ ॥ 678

గీ॥ సృష్టియందుజగము సృజియించు స్థితియందుఁ,బ్రోచివిలయకాలమునహరించు ।
చతురులీలలరజస్సత్వంబుతమమును, నాశ్రయించిపంకజాక్షుఁడొప్పుడు ॥ 679

క॥ నాలుగురూపుల సృష్టియు, నాలుగురూపులను స్థితియునాలుగురూపుల్ ।
పోలఁగలయముంజేయుచు, నాలుగురూపులను పద్మనయనుండుండున్ ॥ 680

ఉ॥ సారసగర్భుఁడై ధరఁబ్రజాపతులైన మరీచిముఖ్యులై,
యూరయఁగాలమై ఘనచరాచరభూతములై జనార్దనుం ।
డీరహినాల్గురూపముల నెప్పుడజోగుణలిప్తతన్ సువి,
స్తారముగాసృజించు వివిధక్రియమైన జగంబిదంతయున్ ॥ 681

గీ॥ విష్ణుఁడై, మనురూపియై, వితతమైన కాలమై, సర్వభూతసంఘాతచిత్త ।
సంస్థితుండయి, రక్షించుసత్వనియతి, యొనరజగమెల్ల శ్రీపురుషోత్తముండు ॥

ఉ॥ రూపర, నంతకాలమునరుద్రుఁడు తానయి యంతకాగ్నిము,
ఖ్యాపరిమేయరూపధరుఁడై దురతిక్రమకాలరూపుఁడై ।
వ్యాపితసర్వభూతగణుఁడై జగదంతయుఁద్రుంచు చుండు ల,
క్ష్మీపతితామసప్రకృతిమించఁగ నెంచగనిత్తెఱంగునన్ ॥ 683

వ॥ ఇట్లు జగత్సృష్టిహేతువులైన బ్రహ్మయు, మరీచ్యాదులు, కాలంబు, నఖిల జంతువులును, జగత్స్థితిహేతువులైన విష్ణువు,మన్వాదులు, కాలంబు,సర్వజంతువులును, జగత్ప్రళయ హేతువులైనరుద్రుండును, అగ్న్యంతకాదులును, కాలంబును, సర్వజంతువులును, జనార్దనుని విభూతులుగా నెఱుంగుము. హరికింగాక సృష్ట్యాది సామర్థ్యం బొరులకుంగలుగునే? సృష్టి స్థితిలయంబు లొనర్చునవి రజస్సత్వ, తమోయుక్తంబులగు హరిశరీరంబులు గానెఱుంగుము. జగత్సృష్టయు, జగద్రక్షకుండును,జగద్భక్షకుండును,జనార్దనుండు గానెఱుంగుము. సర్గస్థిత్యంత కాలంబులందు గుణప్రవర్తననతండు మూఁడుప్రకారంబుల వర్తించు. అగుణంబై, అనౌపమ్యంబై, జ్ఞానమయంబై,స్వయంవేద్యంబై, అధికంబై,జనార్దనుని పరమపదంబు వెలుంగుచుండు. అప్పరమాత్మ స్వరూపంబును, నాల్గు తెఱంగుల వర్తించుననిన శ్రీపరాశరునకు మైత్రేయుం డిట్లనియె॥ 684

క॥ పరమపదాఖ్యము బ్రహ్మ, స్వరూపమూర్జిత మధికము జ్ఞానమయము మీ ।
రరయ చతుర్విధమంటిరి, యెఱిఁగింపుడు తత్క్రమము మునీంద్రాయనుడున్ ॥

గీ॥ సర్వవస్తువులందును జగ్గసేయ, కరణ మదిసాధనంబండ్రు కాంక్షితంబు ।
వస్తువది సాధ్యమండ్రు భూవలయమునను, దెలిసిచూచి విభాగక ర్తలుమునీంద్రా॥

క॥ వేమఱు యోగికిఁ బ్రాఁతా, యామాద్యముసాధనము సమంచితసాధ్యం ।
బై మించు బ్రహ్మమదిగని, తా, మరలఁడు, భవమునకు నుదారస్ఫూర్తిన్ ॥

ఉ॥ వెంబడి యోగిముఖ్యులకు వేగమ ముక్తియొసంగుసాధనా
లంబనమైన జ్ఞానమది లక్షణమొప్పఁగ జ్ఞానమైన బ్ర ।
హ్మంబున కొక్కయంశము సమంచిత బోధనిధాననావధా
నంబయి యొప్పుమానసమునం దలపోయుము నిశ్చితస్థితిన్ ॥ 688

గీ॥ యోగిజనము లతిక్లేశమొదవసాధ్య, మైనబ్రహ్మంబు చిత్తంబునందుగూర్చు ।
నట్టి సాధ్యావలంబనంబైన జ్ఞాన, మది ద్వితీయాంశమయ్యె బ్రహ్మంబునకును॥

క॥ సాధనసాధ్యాభేదము, సాధారణభంగియగుచుఁజన, నద్వైత ।
త్వాధికమగు జ్ఞానమ్మున, మాధేయంబై తృతీయమగు నంశమగున్ ॥ 690

వ॥ ఏతత్ జ్ఞానత్రయ విశేష నిరాకరణద్వారంబున దర్శితాత్మ స్వరూపంబై
నిర్వ్యాపారంబును, అనాఖ్యేయంబును, వ్యాప్తిమాత్రంబును, అనౌపమ్యం
బును, ఆత్మసంబోధవిషయంబును, సత్తామాత్రంబును, అలక్షణంబును
ప్రశాంతంబును, అభయంబును, శుద్ధంబును, దుర్విభావ్యంబును, అనాశ్ర
యంబునునై, జ్ఞానమయుండగు విష్ణుదేవుని జ్ఞానంబు పరమపదంబనంబరఁగు.
ఆ జ్ఞాననిబోధంబుచేసి యోగిజనులు అందు లయంబునొంది సంసారంబు
నొందరు. ఈ ప్రకారంబున నమలంబును, నిత్యంబును, వ్యాపకంబును, అక్ష
యంబును, సమస్తాపాయరహితంబును, నైన విష్ణ్వాఖ్య పరమపదంబు పర
బ్రహ్మంబనంబరఁగు. పుణ్యాపుణ్యోపరమంబున క్షీణక్లేశుండై యతినిర్మ
లుండై, యోగీశ్వరుండా బ్రహ్మంబుంజేరి పునరావృత్తి నొందండు బ్రహ్మం
బునకు మూర్తామూర్తంబులు రెండురూపంబులు. అవి, క్షరాక్షరసంజ్ఞల
సర్వభూతావస్థితంబులునై యుండు. అక్షరంబు బ్రహ్మంబు, క్షరంబు జగంబు.
ఏకదేశస్థితుండైన హుతాశనుని జ్యోతి విస్తరిల్లినపగిది పరబ్రహ్మంబుశక్తి
విస్తరిల్లి జగంబయ్యె. 691

సీ॥ వివరింపబ్రహ్మయు విష్ణుండుశివుఁడు ప్రధానశక్తులు బ్రహ్మతత్వమునకు ।
అంతకుఁ దక్కువ యమరులు దనకొదు లంతకుఁ దక్కువయంతకన్నఁ ।
దక్కువమనుజులంతకును దక్కువక్రమంబునఁ బశుమృగ పక్షిభోగికులము ।
మేదినివృక్ష గుల్మాదులంతకుఁ దక్కువై యుండు నిదిజగంబంతటికిని ॥

గీ॥ శక్తిశ్రీవిష్ణుదేవుండు సకలయోగి, చింతనీయ ప్రభావుండు శ్రీవిభుండు ।
సర్వేశ్వరేశ్వరుండంబు జాతనేత్రుఁ డన్నిబ్రహ్మంబులును హరియనియెఱుంగు॥

క॥ వరభూషణాస్త్రరూప, స్ఫురణంబువహించియున్న పురుషాదులన ।
య్యురగేంద్రశాయి నిత్యము, ధరియించుం బ్రాణిచయహితముచేకూర్పన్ ॥

వ॥ అనినమైత్రేయుండు శ్రీపరాశరున కిట్లనియె ॥ 694

ఉ॥ నీరజలోచనుండు రమణీయవిభూషణ శస్త్రరూప ధృ
త్పూరుషముఖ్యులన్ బహిమతో ధరియించునటంచు నిప్డుమీ ।
రారయనానతిచ్చితిరదంతయు సత్కృపనానతీయవే,
శ్రీరమణీవరాంఘ్రి సరసీరుహషట్చరణాయి తాత్త్వకా ॥ 695

వ॥ అనినమైత్రేయునకుఁ బరాశరుం డిట్లనియె॥ 696

క॥ సకలజగజ్జీవాకృతి, ప్రకటితరుచిమెఱయుఁ గౌస్తుభము ధరియించున్ ।
సకలజగద్రక్షకుఁడగు, వికచాంబుజలోచనుఁడు ప్రవీణతమెఱయన్ ॥ 697

క॥ అమరు ప్రధానము శ్రీ, వత్సమనఁగగదయయ్యె బుద్ధితత్త్వమువీనిన్ ।
కమలామనోహరుఁడు, నిత్యముదాల్చు నపారభూరి హర్షముమెఱయన్॥ [డ।

గీ॥ అమరుభూతాదియుననింద్రియాదియుననఁ, గలుగుద్వివిధమహంకారమెలమితో
నతులశంఖాకృతియును శార్ఙ్గాకృతియును, దాల్చిభజియించు శ్రీజనార్దనుని

చ॥ అమితజవాధరీకృత మహానిలవేగము చంచలస్వరూ, [నెపుడు॥
పముదురతిక్రమంబునయి భాసిలుచున్నమనంబు చక్రరూ ।
పముధరియించి శ్రీశుకరపద్మమునందు వెలుంగునెప్పుడున్,
స్వమహఉదీర్ణతా శమితశాత్రవభూరితర ప్రతాపమై ॥ 700

గీ॥ పంచవర్ణకుసుమ భాసమానతనుగం, ధాఢ్యయగుచు వైజయంతియనఁగఁ ।
బుష్కరాక్షువక్షమునసుండు నెప్పుడు, భూతపంచకంబు భూసురేంద్ర ॥ 701

క॥ ఇరువెఱఁగులనింద్రియములు, శరరూపముఁదాల్చి వినయ సంభృతలీలా ।
స్ఫురణమునఁ గొల్చియుండున్, సరసీరుహపత్రనయను చాతుర్యమునన్ ॥ 702

క॥ ఎందునవిద్యామయతా, మందంబగు ఫలకమును సమంచితమహిమా ।
నందద్విద్యామయమగు, నందకమునుదాల్చు పద్మనాభుఁడు వేడ్కన్ ॥ 703

వ॥ ఇవ్విధంబునఁ బురుషప్రధాన, బుద్ధ్యహంకార, భూత, మనస్సర్వేంద్రియ,
విద్యా, విద్యలు భూషణాస్త్ర స్వరూపంబులుదాల్చి భగవంతుని భజి

యించు. సవికారంబైన ప్రధానంబును బురుషుండును, జగత్తును, విద్యావిద్యలును, సర్వభూతేశ్వరుండై, కాలమయుండైన, హరియంద నిలిచియుండు. భూర్లోక, భువర్లోక, సువర్లోక, మహర్లోక, జనర్లోక, తపోలోక, సత్యలోకంబులను, సప్తలోకంబులును, దానయయి, కాలాత్మమూర్తియయి, పూర్వులకుం బూర్వుండై, సర్వవిద్యలకు నాధారంబై, దేవ, మానుష, పశ్వాది బహు రూపంబులుదాల్చి, బహు రూపధారియై శ్రీమన్నారాణుండు వెలయుచుండు॥

క॥ వేదము లితిహాసంబులు, వేదాంతోక్తులు పురాణవితతులు స్మృతులున్ ।
వాదములు కావ్యగీతము, లాదట శబ్దాత్ముడైన హరితనువులగున్ ॥ 705

క॥ హరినేను జగములన్నియు, హరి తద్వ్యతిరిక్తమొకటి యరయగలేదం ।
చురుమతి నెవ్వండు గను, నప్పురుషుండు ముక్తుడగునధికపూతాత్మకుఁడై ॥ 706

వ॥ ఇప్పురాణంబునందు నిదిమొదలియంశంబు నీ కెటింగించితి.శ్రద్ధాపరుండై విను నతండు పుష్కరతీర్థంబుల ద్వాదశాబ్దంబులు, కార్తికపౌర్ణమాశివ్రతంబు లాచరించిన ఫలంబునొందు. దేవర్షి, పితృ, గంధర్వ, యక్షాదుల సంభవంబువిన్న నిష్టనరంబులు వెసంగునని శ్రీపరాశరుండు మైత్రేయునకు నానతిచ్చుటయును॥

శా॥ శంఖక్షేత్రవిహార, హారకనకస్వచ్ఛీభవత్ఫాల్గునీ
ప్రేంఖారోహణధీర, ధీరచితసత్ప్రేమానమత్పత్రిరాట్ ।
కంఖాణప్రభుచార, చారణనుతోగ్రవ్యగ్ర చక్రప్రభా
సంఖన్నాసురవార, వారణభయోచ్చైశ్చక్రేశ జంభూనిలా ॥ 708

క॥ దారూభవదాత్మ తనూ,చారూభవదతులమలయ జద్రవమృదుచ ।
రోచీరూభవదామోద వి,భీరూభవదఖిలలోక పృథుసంశరణా ॥ 709

తోదకము:—

ఖేటక ఘోటక ఖేలనధీరా, హాటక శాటక హారికటీరా ।
కూట నిశాటనిగూహనసారా, కాటనపాటనకార్యరిధారా ॥ 710

గద్య॥ ఇది శ్రీసుభద్రా కరుణాకటాక్ష వీక్షణలబ్ధకవిత్వతత్వ పవిత్ర వేంకటామాత్యపుత్రకందాళ శ్రీరంగాచార్య కృపాపాత్ర సజ్జనమిత్ర శ్రీహరి చరణారవిందవందన పరాయణ కలిదిండి భావనారాయణ ప్రణీతంబైన శ్రీవిష్ణుపురాణంబునందుమైత్రేయ మహాముని శ్రీపరాశరునకు మ్రొక్కి ప్రశ్నంబు లడుగుటయు, రాజస సత్రయాగంబును, వసిష్ఠపరాశర సంవాదంబును, వాసుదేవు నామనిర్వచంబును, ప్రకృతిపురుషేశ్వర కాలస్వరూపం కథనంబును, భూత తన్మాత్ర సృష్టిప్రకారంబును, ఇంద్రియసృష్టి ప్రకారంబును, బ్రహ్మాండోత్ప

త్తియు, సప్తావరణ ప్రకారంబును, కాలనిర్ణయంబును, యుగపరిణామంబులును, మన్వంతర ప్రమాణంబులును, నైమిత్తిక ప్రళయ ప్రకారంబులును, నారాయణనామ నిర్వచనంబును, యజ్ఞవరాహావతారంబును, భూస్తుతియు, భూసముద్ధరణంబును, సృష్టిప్రకారంబును, ముఖ్యసర్గాది నవసర్గ ప్రకారంబులును, సకలభూత సంభవంబును, చాతుర్వర్ణ్యోత్పత్తియు, వర్ణాశ్రమంబుల వారుపొందుగతులును, భృగ్వాది నవబ్రహ్మలయుత్పత్తియు, వాగలవలనం బ్రజోత్పత్తియు, లక్ష్మీచరిత్రంబును, దుర్వాసునిశాప ప్రకారంబును, సముద్ర మథనంబును, ఐరావతాది సంభవంబును, లక్ష్మీసముత్పత్తియు, ఇంద్రస్తుతి యును, ఉత్తానపాదుని చరిత్రంబును, ధ్రువసంతతి క్రమంబును, పృథుచరి త్రంబును, ప్రచేతసులచరిత్రంబును, కండుముని చరితంబును, శ్రీపురుషో త్త మమాహాత్మ్యంబును, మారిషాచరితంబును, దక్షోత్పత్తియు, దక్షకన్యకా సం తాన ప్రకారంబును, రుద్రోత్పత్తియు, ప్రహ్లాదచరితంబును, ప్రహ్లాదసంతతి ప్రకా రంబును, మరుత్తులజన్మ ప్రకారంబును ఆధిపత్యకథనంబును, శ్రీహరి గుణత్ర యంబుదాల్చి సృష్టి, స్థితి, లయంబులు చేయుప్రకారంబు, పరమపదజ్ఞాన చాతుర్విధ్యంబును, ప్రకృతిపురుషాదులు శ్రీహరికి నాయుధభూషణాదులైన ప్రకారంబులును, శ్రీహరి విశ్వరూపంబును ననుకథలంగల ప్రథమాంశమ నంబదు ప్రథమాశ్వాసము.

శ్రీ కృష్ణార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

వి ష్ణు పు రా ణ ము.

భావనారాయణకృతము.

ద్వి తీ యా ం శ ము.



లావణ్యసుభద్రో,
త్తాలపయోధరసువర్ణ ధరవిహరణకే।
ళీలోల, ప్రావృషణ్ణవ,
నీలాంబుధర ప్రకాశనీలాద్రీశా ॥ 1

వ॥ అవధరింపుము మైత్రేయమహాముని శ్రీపరాశరున కిట్లనియె. 2

గీ॥ ఘనులుస్వాయంభువుని పుత్త్రులనుపమాన, ధర్మపరులు, ప్రియవ్రతోత్తానపాదు।
లందు, నుత్తానపాదునియన్వయంబు, వింటిని, ప్రియవ్రతునిజెప్పవేమునీంద్ర ! 3

వ॥ అనియడిగిన మైత్రేయునకు పరాశరుం డిట్లనియె॥ 4

చ॥ ఘనభుజుఁడాప్రియవ్రతుఁడు కర్దమపుత్రికఁబెండ్లియాడి, య
వ్వనరుహనేత్రియందు, బలవంతుల పుత్రకులం, బదుంద్రన ।
త్యనుపమతేజులంగనియె, నమ్మహనీయుల నామధేయముల్,
వినుము, మునీంద్రచంద్ర ! కడువేడుకతో నవధానమేర్పడన్ ॥ 5

వ॥ అగ్నీధ్రుండును, అగ్నిబాహుండును, వపుష్మంతుండును ద్యుతిమంతుండును,
మేధియు, మేధాతిథియు, హవ్యుండును, సవనుండును, పుత్త్రుఁడును, జ్యోతి
ష్మంతుండును, అందు, మేధాగ్నిబాహుపుత్త్రులు మువ్వురును, జాతిస్మరులై
రాజ్యంబొల్లక, నిర్మములును, అఫలాకాంక్షులునై, తపోనిష్ఠులైరి. తక్కిన
యేడ్వురుపుత్త్రులఁ బ్రియంవదుండు సప్తద్వీపంబులకు నధిపతులఁజేసె. తత్పు
కారంబువినుము. అగ్నీధ్రునకు జంబూద్వీపంబును, మేధాతిథికి ప్లక్షద్వీపం
బును, వపుష్మంతునకు శాల్మలద్వీపంబును, జ్యోతిష్మంతునకు కుశద్వీపంబును,
ద్యుతిమంతునకు క్రౌంచద్వీపంబును, హవ్యునకు శాకద్వీపంబును, సవను

నకు పుష్కరద్వీపంబును ఇచ్చి యభిషిక్తులం జేసె. అందు జంబూద్వీపేశ్వరుండైన యగ్నీధ్రునకు నాభి, కింపురుష, హరివర్ష, ఇలావృత, రమ్య, హిరణ్వత్తు, కురు, భద్రాశ్వకేతుమాలులను తొమ్మండ్రు పుత్రకులు ప్రజాపతిసములుపుట్టిరి. అగ్నీధ్రుండు జంబూద్వీపంబు తొమ్మిదిభాగంబులుగా విభజించి నాభియను నగ్రపుత్రునకు దక్షిణంబైన హిమవర్షంబును, కింపురుషునకు హేమకూటంబును, హరివర్షునకు నైషధవర్షంబును, ఇలావృతునకు మేరువు చుట్టున మేరువర్షంబును, రమ్యునకు నిలాచలవర్షంబును, హిరణ్వంతునకు ఉత్తరంబైన శ్వేతవర్షంబును, కురువునకు శృంగపర్వతోత్తరవర్షంబును, భద్రాశ్వనకు మేరుపూర్వ వర్షంబును, కేతుమాలునకు గంధమాదనంబును నొసంగె॥ 6

క॥ ఈమాడ్కినమ్మహీపతి, భూమీభాగముల కాత్మపుత్రులరాజ ।
శ్రీమించఁజేసిసాల గ్రామాశ్రమమునకుఁ దపముగైకొనఁ జనియెన్ ॥ 7

సీ॥ మునికులచంద్ర కింపురుషాభిధేయాష్ట వర్షంబులందు సర్వసుఖసిద్ధు।
లప్రయత్నంబున నావిర్భవించు, విపర్యయంబును, జరాభయము మృత్యు ।
భయము నధర్మసంభవమును ధర్మసంభవమునులేదు వీడ్వడగను త్త ।
మాధమమధ్యమ వ్యవహారములు యుగవ్యాపారములు గల్గవందునెపుడు ॥

గీ॥ దేవలోకసమములై వెలుగొందుచు, భోగభూములగుచు పొగడుగనుచు ।
నధికమహిమ వెలయు నయ్యష్టవర్షంబు, లధివసింతురచట ననఘుమతులు ॥ 8

క॥ హిమవర్షపతికి నాభికి, నమితద్యుతి మేరుదేవి యనుకామినికిన్ ।
కమలాక్షు నిభుఁడు ఋషభుఁడు, కుమారుఁడుదయించె జగముకొనియాడంగన్ ॥

వ॥ ఋషభుండు తండ్రిపరోక్షంబున హిమవర్షంబునకు రాజై రాజధర్మంబవలంబించి, వివిధాధ్వరంబులొనరించె. అతనికి భరతజ్యేష్ఠంబైన పుత్రశతంబుగలిగె. అందు జ్యేష్ఠపుత్రుని భరతు హిమవర్షంబునకు నభిషిక్తునిఁజేసి, ఋషభుండు పులహాశ్రమంబునకుఁబోయి, యచ్చట వాన ప్రస్థధర్మంబునఁ దపంబొనర్చుచు యథార్హయజనశీలుండై యోగమార్గంబున నుత్తమలోకగతుఁడయ్యె ॥ 9

క॥ ధీరుడు భరతుండేలగ, భారతమన ధరణిఁ బేరుపడి హిమవర్షం ।
బారూఢికెక్కెనతనికి, సూరివరా ! ధార్మికుండు సుమతిజనించెన్ ॥ 11

వ॥ సుమతిం బట్టాభిషిక్తుంజేసి భరతుండు సాలగ్రామాశ్రమంబున యోగాభ్యాసరతుండై ప్రాణంబులువిడిచి శ్రేష్ఠంబైన యోగికులంబున విప్రుండై జనియించె. మైత్రేయా ! పదంపడి తచ్చరితంబుచెప్పెద ; భరతపుత్రుండైన

సుమతికి తైజసుండు, అతని కింద్రద్యుమ్నుండు, అతనికి పరమేష్ఠి, అతనికి ప్రతిహారుండు, అతనికి ప్రతిహర్త, అతనికిత్వష్ట, అతనికి విరజుండు, అతనికి రజుండు, అతనికిశతజిత్తు, ఆశతజిత్తునకు విష్వగ్జ్యోతి ప్రధానులగు పుత్రులు నూర్వురు జనియించిరి. వారిచే గదాయా భారతవర్షంబు తొమ్మిదిభేదంబుల నలంకరింపంబడియె. తదన్వయ ప్రసూతులైన మహీపాలకులచేత ఇబ్భారత మహీమండలం బనుభవింపంబడియె. వరాహకల్పంబు నకేకసప్తతి, చతుర్యుగ పరిమితంబైన, స్వాయంభువ మన్వంతరంబున నీ స్వాయంభువసర్గంబు ప్రవర్తిల్లె. ఇందుచేత జగంబుపూరితంబయ్యెనని చెప్పిన మైత్రేయుం డిట్లనియె॥

క॥ స్వామీ! స్వాయంభువస ర్గామితమహిమంబు వింటినంతయుమీఁదఁ।
భూమండలవిస్తారం బేమాడ్కిఁ బరగుదాని నెఱిఁగింపఁగదే ॥ 13

గీ॥ సాగరంబులు ద్వీపవర్షములుగిరులు, నదులుకాననములు పట్టణములు ధరణిఁ।
బరగు వీని ప్రమాణమెప్పగిది, వీని, కేమి యాధారమింతయు నెఱుఁగఁజెపుమ॥

వ॥ అనిన శ్రీపరాశరుండి ట్లనియె॥ 15

క॥ ఓమునినాయక! వినుమీ! భూమండలి తెఱఁగు సర్వమును చెప్పఁగవా
గ్భామాపతికైనను రాదీమెయిసంక్షేప భంగినెఱిఁగింతుఁదగన్ ॥ 16

వ॥ జంబూప్లక్షశాల్మల కుశ క్రౌంచ శాకపుష్కరనామంబులం గల సప్త ద్వీపంబులు క్రమంబున, లవణేక్షుసురాసర్పిదధిదుగ్ధ శుద్ధజల సముద్రంబుల చేతం బరివేష్టితంబులై యుండు. ఈసప్తద్వీపంబులకు జంబూద్వీపంబు మధ్యసంస్థితంబై యుండు. తన్మధ్యంబున నెనుబదినాలుగువేలు యోజనంబులు పొడువును, పదాఱువేలయోజనంబులు పాతును ముప్పదిరెండువేల యోజనంబుల శిరోవిస్తారంబును, పదాఱువేల యోజనంబుల మూల విస్తారంబును గలిగి భూపద్మంబునకు కర్ణికాకారంబై కనకమయంబైన మేరుపర్వతంబు వెలుంగు॥

సీ॥ హిమగిరి హేమకూటము నిషధమునన మేరుదక్షిణవర్ష మేదినీధ।
రములు నీలాద్రి శ్వేత మహీధరము శృంగవంతంబునఁగ సువర్ణ శిఖరి।
ఉత్తరవర్ష భూభృత్తిలకములందు హేమకూటము శ్వేతభూమిధరము।
లఱియోజన ద్వైర్ఘ్యలక్షితంబులు తక్కినాలుగు తొంబదివేలుయోజ।

గీ॥ నముల నిడుపున వెలయు నున్నతియు వెడలు,పును సహస్రద్వయమితమై పొల్చు
గిరివరంబుల కాతీంటికిని గణింప, ధీరవర వీనివిధమెల్లఁ దెలిసికొనుము ॥ [వర్ష।

వ॥ దక్షిణలవణాబ్ధిహిమవత్పర్వత మధ్యంబు భారతవర్షంబు, హిమవద్ధేమకూట పర్వత మధ్యంబు కింపురుషవర్షంబు, హేమకూటనిషధ పర్వతమధ్యంబు హరి

వర్షంబు ఈ మూడువర్షంబులు మేరుదక్షిణభాగంబున వర్తిల్లు. ఉత్తరలవణాబ్ధి శృంగపర్వత మధ్యంబు కురువర్షంబు శృంగవచ్ఛ్వేతపర్వత మధ్యంబు హిరణ్మయవర్షంబు శ్వేతనీల పర్వతమధ్యంబు రమ్యవర్షంబు ఈమూడు వర్షంబులు మేరువు నుత్తరభాగంబున వర్తిల్లు. ఈవర్షంబు లాఱింటికి తొమ్మిదేసివేల యోజనంబులు ప్రమాణంబు. మేరువునలుచుట్టును తొమ్మిదేసివేల యోజనంబుల ప్రమాణంబున ఇలావృతవర్షంబు వెలయు. అయ్యిలావృత వర్షంబునందు మేరువునకు పూర్వదక్షిణ పశ్చిమోత్తరపార్శ్వంబుల క్రమంబున మందర గంధమాదన విపులసుపార్శ్వనామంబుల నాలుగు విష్కంభ పర్వతంబులు యోజనాయుతోచ్ఛ్రితంబులై వెలయు. ఆ గిరులయందు కేతనరూపంబులై, కదంబజంబూ పిప్పలవట పాదపంబులు ఏకాదశ శతాయామంబులై వెలుంగు.ఆజంబూవృక్షంబు కారణంబునంగాదె యీద్వీపంబు జంబూద్వీపం బనంబరఁగె॥ 19

క॥ మునివర ! యాజంబూతరు, ఘనఫలములురాలిపడు, నగంబుపయిన్, ఘో।
రనినాదమెసఁగ నెప్పుడు, ననుపము గజరాజతను సమాకృతులగుచున్॥ 20

వ॥ తత్ఫలరసంబు ప్రవహించి జంబూనది యనంబ్రసిద్ధయైన నదియై యిలావృత వర్షంబునం బ్రవహించె. తద్రసపానంబుచేసిన యిలావృతవాసులకు స్వేదదౌర్గంధ్య జరాభాశేంద్రియక్షీయంబులులేవు. తద్రసార్ద్రమైన తీరమృత్తిక సుఖవాయువిశోషితయై జాంబూనదాఖ్యంబున సిద్ధభూషణంబైన సువర్ణంబయ్యె. మేరువుతూర్పున భద్రాశ్వవర్షంబును, పశ్చిమంబున కేతుమాల వర్షంబును వెలయు. ఈయెనిమిదివర్షంబుల నడుమ నిలావృతవర్షంబు వెలయు. చైత్రరథగంధమాదన, వైభ్రాజ, నందననామంబులం గల వనంబులు మేరు పూర్వదక్షిణ పశ్చిమోత్తర పార్శ్వంబులం గ్రమంబుననొప్పు. అట్లక్రమంబున, అరుణోద మహాభద్ర శిఖరోదన మానసంబులను సరోవరంబులు పొలుచు. మేరువు పూర్వభాగంబున శితాంతచారుకుడ్య, కురరీ మాల్యవ, నైఋకంకప్రముఖంబులు, కేసరాచలంబులు త్రికూటశేఖర పతంగరుచక నిషధాదులు మేరుదక్షిణపార్శ్వంబున కేసరాచలంబులు శిఖివాహవైదూర్య కపిల గంధమాదన చారుధిప్రముఖంబులు పశ్చిమ కేసరాచలంబులు శంఖకూపరుషభహంసనాగ కోలాంజక ప్రముఖంబులు, ఉత్తర కేసరాంచలంబులు వెలయును॥ 21

గీ॥ విప్రపుంగవ పదునాల్గువేలయోజ, నములు, నిడుపున, కాంచన, నగముమీఁద।
పద్మజునిపట్టణంబొప్పు భవ్యతర, చిరత్నరత్న సువర్ణవిభ్రాజయగుచు॥ 22

క॥ ఆపురియెనిమిది దిక్కు-ల, దీపితగతి వెలయుచుండు, దిక్పతిపురముల్ ।
శ్రీపరిపూర్ణ సువర్ణగృహాపరిమిత సకలవైభ వాఢ్యములగుచుక్ ॥ 23

చ॥ సరసిజనాభపజ్జలజ సంభవ్నమై, నభమాక్రమించి భా,
స్వరశశిమండల ప్లవనచాతురిచూపి, సురాద్రిమస్తకో ।
పరిపరిపాతజాత ఘనభంగ, యభంగుర, గంగ, భారతీ
శ్వరుపురిచుట్టి దేవమునిసన్నుతయై ప్రవహించునిచ్చలుక్ ॥ 24

వ॥ ఆగంగ యందునుండి పూర్వాదిచతుర్దిక్కు-ల యందును గ్రమంబున, సిత, అలకనంద, చక్షువు, భద్రయునను నామంబులుదాల్చి, నాలుగు ప్రకారం బుల జగతికి డిగ్గిసముద్రంబుచొచ్చె, తత్ప్రికారంబువినుము. అందు సిత యనుగంగ తూర్పుడిగ్గినగంబులతిక్రమించి భద్రాశ్వవర్షంబుఁజొచ్చి ప్రవ హించి పూర్వసాగరంబుచొచ్చె. అలకనంద దక్షిణంబుడిగ్గి శైలమ్ములతిక్రమించి భారతవర్షంబుచొచ్చి సప్తవిధంబుల దక్షిణసాగరంబు చొచ్చె. చక్షువు, పశ్చిమంబునకు డిగ్గి గిరులతిక్రమించి కేతుమాలవర్షంబు చొచ్చి పశ్చిమార్ణవంబు ప్రవేశించె. భద్రయునుత్తరంబు డిగ్గి గిరులుత్తరించి కురు వర్షంబుచొచ్చి యుత్తరసముద్రంబు ప్రవేశించె. మేరు పూర్వపశ్చాద్భాగం బుల ననిల నిషధాయామంబులై మాల్యవ, ద్గంధమాదన శైలములు వెలయు. తన్మధ్యంబునం గదా మేరునగంబు భూపద్మంబునకుఁ గర్ణికా కృతింబరఁగె. అప్పద్మంబునకు మర్యాదాశైల బాహ్యభాగంబు భారత, కేతుమాల, భద్రా శ్వ, కురువర్షంబులు పత్రంబులైయెప్పు. జఠర, దేవకూటంబులను రెండు పర్వతంబులు దక్షిణోత్తరాయామంబులై నీల, నిషధపర్వత ప్రమాణం బునఁ బూర్వమర్యాదా పర్వతంబులువెలయు. గంధమాదన సంజ్ఞంగల రెండుపర్వతంబులు పూర్వపశ్చిమాయామంబులై అశీతిసహస్ర యోజన ప్రమాణంబున సముద్రాంతర్వ్యవస్థితంబులై దక్షిణ మర్యాదాపర్వతం బులు వెలయు. నిషధ, పారియాత్రంబులను రెండుపర్వతంబులు మేరుపశ్చిమ మర్యాదాపర్వతంబులు, జఠరదేవకూట ప్రమాణంబులై వెలయు. త్రిశృంగ జారుధి సంజ్ఞలంగల రెండు పర్వతంబులు గంధమాదనా యామంబులై సముద్రాంతర్వ్యవస్థితంబులై యుత్తరమర్యాదా పర్వతంబులువెలయు. మేరువునలుదిక్కులం బ్రవహించిన గంగాప్రవాహంబులతోఁ బెరయు కేసర పర్వతంబులతిరమ్యంబులై యెప్పు. ఏతచ్చైత్తలాంతరద్రోణులు సిద్ధ, చారణ, గంధర్వసేవితంబులై వెలయు. అందులక్ష్మి, విష్ణ్వగ్ని, సత్యాదిదేవతలకు నాయతనంబులు పెక్కులుగలవు ఆద్రోణులయందు మఱియుఁ గాననంబులు, పురంబులు పెక్కుగిలవు. అందుకిన్నర, గంధర్వ, యక్ష, రక్షో, దానవుల

హార్నిశలం గ్రీడింతురు, ఇవిభూస్వర్గంబులు, ధర్మిష్ఠులకు నివాసంబులగు. పాప కర్తలకగమ్యంబులైయుండు. 25

క॥ వనజాతపత్ర నేత్రుఁడు, మునివరభద్రాశ్వవర్షమున హయశిరుఁడై
అనిశంబునుండు నచ్చటి, జనములుఘనభక్తి యుక్తిసతతముగొలువన్ ॥ 26

చ॥ కమలదళాయతాక్షుఁ డనుకంపదలిర్పఁగఁ గేతుమూలవ
ర్షమున వరాహమూర్తియయి రాజిలుఁగూర్మ శరీరధారివి।
భ్రమగతినుండు నెప్పుడునుభారతవర్షమునందు మత్స్యభా
వమున వసించియుండుఁ గురువర్షమునందు ముసీంద్రచంద్రమా ॥ 27

ఉ॥ అంతటనిండియుండు కమలాయ తనేత్రుఁడువిశ్వరూపుఁడై
యెంతని చెప్పదున్మనికులేశ్వరయీనిఖిల ప్రపంచమున్ ।
వింతగఁదాల్చి యాత్మయయి విష్ణుఁడధీశ్వరుఁడుండుఁగాన ని
శ్చింతతనింతయుం దెలిసి చిత్తమునన్నెల కొల్పుమెప్పుడున్ ॥ 28

వ॥ ఈనవవర్షంబులందును, ప్రత్యేకంబ కులపర్వతంబు లేడేసికలవు, అందులం బుట్టిన నదులు శతసంఖ్యంబులు,హిమవద్దక్షిణ మధ్యంబు నవసహస్రయోజన విస్తారంబైన భారతవర్షంబు స్వర్గాపవర్గకాములకు తిర్యక్త్వనరకగాములకుఁ గర్మభూమియైయుండు॥ 29

చ॥ అనఘుమహేంద్ర సహ్యమలయంబులు శక్తిమదృక్షవంతముల్ ।
ఘనమగువింధ్యమున్ బఱపుగల్గివెలింగెడి పారియాత్రమున్ ।
పనుపడియుండు నెప్పుడును భారతవర్షమునందు దేవతా ।
జనవినుతోన్నత క్రమవిశాలతసప్తకులాచలేంద్రముల్ ॥ 30

వ॥ ఈభారతవర్షంబునను, నింద్రద్వీపంబును కసేరుద్వీపంబును, గభస్తిమద్ద్వీపంబును, నాగద్వీపంబును, సౌమ్యద్వీపంబును, గాంధర్వద్వీపంబును, వారుణ ద్వీపంబును, సాగరసంవృతద్వీపంబును ననఁ దొమ్మిదిద్వీపంబులు సహస్రయోజన విస్తారంబులైయుండు. అందుఁ దొమ్మిదవదగు నీద్వీపంబు సాగర వేష్టితంబై, దక్షిణోత్తరంబులు సహస్రయోజన విస్తారంబైయుండు. అందుఁ బూర్వభాగంబునఁ గిరాతులును, బశ్చిమభాగంబుగ యవనులును, మధ్య భాగంబున బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులును, స్వవృత్తినిరతులై యుండుదురు. శతద్రు, చంద్రభాగాప్రముఖనదులు హిమవత్పాదసంభ వంబులు, వేదస్మృతిప్రముఖనదులు పారియాత్రోద్భవంబులు నర్మదా సుర సాదులు వింధ్యనిర్గతంబులు. తాపిత, యోష్ణి, నిర్వింధ్యాదులు ఋషభ

పర్వతసంభవంబులు గోదావరీ, భీమనదీ, కృష్ణవేణ్యాదులు సహ్యాపాదోద్భవములు. త్రిసామా, ఋషికుల్యాదులు మహేంద్రవత్పర్వత సంభవంబులు, కృతమాలా, తామ్రపర్ణిప్రముఖనదులు మలయోద్భవములు. ఋషికూలా. కుమార్యాదులు శక్తిమత్పాదసంభవములు. వీనివలన నుపనదులు వెక్కుగలవు. అందుఁగురు, పాంచాలాదిమాధ్యదేశజనులును, బూర్వదేశాదినివాసులును, మద్రధామాంబ, పారసీకాదులును, నీనదులజలంబులు ద్రావుచుఁ దత్స
మీపంబున హృష్టపుష్టజనాకులులై వసింతురు ॥ 31

చ॥ వరుసకృతంబు త్రేతయును ద్వాపరముం గలి సంజ్ఞితంబులై
పరగుయుగంబు లెప్పుడును భారతవర్షమునందగాని, కిం।
పురుషముఖాష్టవర్షములఁ బొందవుదాన, తపో, ముఖక్రియల్,
పరముగుతించి చేయుదురు భారతవర్షమునందు సత్తముల్. 32

వ॥ ద్వీపంబులందు జంబూద్వీపంబు త్తమంబు. దానియందు యజ్ఞపురుషుండైన శ్రీమన్నారాయణుండు పురుషులచేత యజింపఁబడు. సత్పురుషులు పరలోకార్ధంబు సత్క్రియలుచేయుదురు. తక్కినద్వీపంబుల నన్యప్రకారంబున భజియింతురు. జంబూద్వీపంబునందు భారతవర్షంబు శ్రేష్ఠంబు. ఇదికర్మభూమి. తక్కినవి భోగమూలములు. అనేకజన్మసహస్రంబులకుఁ బుణ్యసంచయంబువలన జంతువు భారతవర్షంబునఁ బురుషుండై జనియించు ఈ యర్థంబునకు దేవగీతలుకలవు. వాని యర్థంబువినుమని శ్రీపరాశరుండు మైత్రేయున
కిట్లనియె. 33

చ॥ అమలతస్వర్గమోక్షముల కాదరువై తగుభారతాఖ్యన,
ర్షమున జనించినట్టి పురుషప్రకరంబతి ధన్యమెట్లనన్।
తమతమ నిత్యకర్మసముదాయము తత్ఫలకాంక్షమాని శ్రీ,
రమణునిఁజేర్చి పొందుదురు ప్రస్ఫుటతన్మహనీయధామమున్ ॥ 34

చ॥ తెలియకమోసపోతిమి కదీయత డెచ్చినకర్మమింకినన్,
పలుపలుకేల శీఘ్రమున భారతవర్షమునందుఁ బుట్టినే।
ర్పలవడభక్తియుక్తి జలజాయతలోచను పాదపద్మముల్
గొలుతుము ముక్తికై తలఁపఁ గొంచెమెతన్మహిత ప్రభావముల్ ॥ 35

వ॥ అనిచెప్పి మఱియు నిట్లనియె ॥ 36

గీ॥ బ్రహ్మవిద్వార నవవర్ష పరిమితంబు, లక్షయోజన విస్తారలక్షితంబు।
లై నయీడీవిచుట్టు చోద్యముగనుండు, ఘోరనీరధి లక్షయోజనమితంబు ॥ 37

క॥ లక్షద్వయయోజనమిత, లక్షితమై జలధిఁ జుట్టిప్లక్షద్వీపం।
బక్షీణవైభవాఢ్యజ, నక్షేమదమగుచు వెలయునవ్యప్రతిభన్ ॥ 38

వ॥ ప్లక్షద్వీపేశ్వరుండైన మేధాతిథికి శాంతభయుండును, శిశిరుండును, సుఖోదయుండును ఆనందుండును, శివుండును, క్షేమకుండును, ధ్రువుండును, ననునేడ్వురుపుత్రులుపుట్టి ప్లక్షద్వీపంబునకు రాజులైరి. వారిపేరన పూర్వవర్షంబు మొదలుకొని ప్రదక్షిణంబుగాఁ గ్రమంబున శాంతభయవర్షంబును, శిశిరవర్షంబును, సుఖోదయవర్షంబును, ఆనందవర్షంబును, శివవర్షంబును, క్షేమకరవర్షంబును, ధ్రువవర్షంబును నన నేడువర్షంబులయ్యె. ఈవర్షంబులకు మర్యాదా శైలంబులుగోమేధ, చంద్ర, నారద, దుందుభి సోమిక, సుమనో, వైభ్రాజనామంబులంగలిగి యేడుపర్వతంబులు గలవు. ఈ వర్షాచలంబులయందును వర్షంబులయందును బ్రజలు దేవ, గంధర్వసహితులై వసియింతురు. 40

గీ॥ అందునధిక సమృద్ధంబులైన పుణ్య, జనపదంబులు పెక్కండు జనునకెల్ల।
వ్యాధులునుపాధులును లేవు వలసినట్లు, సర్వకాలసుఖంబులు సంభవించు॥ 41

వ॥ ఆవర్షంబులకు అను, తప్త, శిఖి, విపాశ, త్రిదివ, అమృత, సుకృత, అను నామంబులంగల సముద్రగామినులైన సప్తనదులుగలవు. మఱియును క్షుద్ర నదీపర్వతంబులును సహస్రసంఖ్యలుకలవు. తన్నదీజలపానంబుచేసిన జనులు దేవసమానులగుదురు. ప్లక్ష, శాల్మల, క్రౌంచ, కుశ, శాకద్వీపంబులను పంచద్వీపంబులందును త్రేతాయుగ సమానకాలంబు వర్తించు. మానవులు పంచసహస్రవర్షంబులు పరమాయువుగాఁ బ్రదుకుదురు. ఆద్యకులులును, కురువులును, విదులును, స్వాభావులును, ననుసంజ్ఞలంగలిగి క్రమంబున బ్రహ్మక్షత్రియవైశ్య, శూద్రులువర్తిల్లుదురు. ఆద్వితీయద్వీపమధ్యంబున జంబూద్వీప ప్రమాణంబైన ప్లక్షవృక్షంబులు వెలుగొందు, తన్నామంబునంగదా యాద్వీపంబు ప్లక్షద్వీపంబనంబరఁగు ॥ 42

క॥ విప్రక్షత్రియవైశ్యుల, తిప్రీతితలిర్పనందు దేవోత్తము, ల।
క్ష్మాప్రియువిహితక్రతుక, ర్మప్రవణమనస్కులగుచు మదిఁగొల్తురిలన్ ॥ 43

సీ॥ పాండిత్యలక్షణ! రెండులక్షలయోజ, నములవెడల్పున నమరియిక్షు ।
రసపరిపూరితార్ణవముప్లక్షద్వీప, ధరణిమండలిఁ జుట్టితనరుచుండు ।
డంబై నయిక్షురసాంబుధిఁజుట్టి చ, తుర్లక్షయోజన స్తుత్యమైన ।
వెడలుపుశాల్మలద్వీపంబుగలదు త, ద్విభుఁడు వపుష్మంతుఁడ భయులైన ॥

గీ॥ నందనులనేడ్వురనుగాంచి యందఱికిని, శాల్మలముపంచియిచ్చె తత్సంజ్ఞ నేడు।
వర్షములు దానఁబరఁగెఁదద్వ్ర్తనంబు, తెలియఁజెప్పెదవినుముసందియముమీఁగ॥

వ॥ శాల్మలద్వీపేశ్వరుండైన వపుష్మంతునకు శ్వేతుండు, హరి, జీమూతుండు, లోహితుండు, వైద్యుతుండు, మానసుండు, సుప్రభుండు, ననఁనేడ్వురుపుత్త్రులు గిలిగిరి. వారిపేర నేడువర్ష ంబులుగలిగె. కుముదంబు, ఉన్నతంబు, వలాహకంబు, సంజీవన్యాది మహౌషధులుగల ద్రోణంబు, శంఖంబు, మహిషంబు కకుద్మంతంబు, ననఁనేడు మర్యాదాపర్వతంబులు ; యోని, తోయ, అతితృష్ణ, పంచ, వృక్ష, విమోచని, నివృత్తి అను నామంబులుంగల యేడునదులు సకలకల్మషనాశనులుగలవు. అందు కపిలారుణ, పీత, కృష్ణ, వర్ణంబుల చాతుర్వర్ణ్యంబు బరఁగు. 45

గీ॥ వాయుభూతుఁడైన వనజాతలోచను, నఖిలపర్ణజనులు ననుదినంబు।
యజనశీలురగుచు నర్చింతురతిభ క్తిఁ, దెలివి, శాల్మలమనుదీవియందు ॥ 46

క॥ దేవత లెప్పుడు మూడవ, దీవిన్ మానవులఁగూడి దిరుగుదురతి శో।
భావహము శాల్మలద్రుమ, మావసుమతినుండునన్న తాకృతియగుచున్ ॥ 47

వ॥ అదియును లక్షద్వయయోజన విస్తారంబుకలదు. తన్మానంబునఁ గదా శాల్మలద్వీపంబనంబరఁగు. చతుర్లక్షయోజన విస్తారంబైన సురార్ణవంబా శాల్మలద్వీపధరణిం జుట్టియుండు. 48

ఉ॥ ఓపరమర్షిపుంగవ సురోదధి చుట్టునఁబెంపుతోఁ, గుశ,
ద్వీపముపొల్చునందుఁగల ధీరజనుల్ దివిజోపమానులై।
యేపుననుందురందమగు నెన్నిదిలక్షలయోజనంబులన్,
శ్రీవటమున్ దివస్పతిపురిన్ హరియించుచునుండు నెప్పుడున్ ॥ 49

వ॥ కుశద్వీపేశ్వరుండైన జ్యోతిష్మంతునకు ఉద్యోగుండును, వేణుమంతుండును, స్వరథుండును, లంబనుండును, ధ్రుతియును, ప్రభాకరుండును, కపిలుండును, ననఁనేడ్వురు కొడుకులుదయించిరాజులైరి. వారిపేరస సప్తవర్ష ంబులయ్యె. విద్రుమంబును, సోమశైలంబును, ద్యుతిమంతంబును, పుష్పవంతంబును, కుశేశయంబును, హరియును, మందరంబును, ననఁనేడు పర్వతంబులు, ధూత పాపయు శివయు, పవిత్రయు, సమతియు, విద్యుద్ధంభయు, మహియు, అన్యయు, అనఁగ్రమంబున నేడువర్ష ంబులందు నేడునదులుకలవు. దమన, శుష్మనన్, స్నేహ, మందేహసంజ్ఞలంగల బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు, స్వకర్మనిరతులై; అనపేక్షితకర్మఫలులై, బ్రహ్మరూపకుండైన జనార్దనుయ జింతురు. 50

క॥ అలఘుకుశద్వీపము తా, వెలయుఁ గుశస్తంబసంజ్ఞ వినుతత్కుశముక్ ।
చెలువొందును నాలుగుల, ఘులయోజనముల మితమున గణుతింపంగన్ ॥ 51

గీ॥ అష్టలక్షయోజనాతి విస్తారమై, తగుఘృతాబ్ధి వెలయు దానిఁజుట్టి ।
యాఘృతాబ్ధిఁ బుట్టియవలక్రౌంచద్వీప, మనఁగద్వీపమమరు, మునివరేణ్య॥52

వ॥ ఆక్రౌంచద్వీపంబు పోడశలక్షయోజన విస్తారంబై వెలయు, క్రౌంచద్వీపేశ్వరుండైన ద్యుతిమంతునకుఁ గుశలుండును, మనుగుండును, ఉష్ణుండును, పవరుండును, అంధకారుండును, మునియు, దుందుభియును, ననునేడ్వురుపుత్త్రులు పుట్టి క్రౌంచద్వీపంబునకు రాజులైరి. వారిపేరిట సప్తవర్షంబులై, దేవ, గంధర్వసేవితంబులయ్యె. క్రౌంచంబును, వామనంబును, అంధకారంబును, రత్నశైలంబును, దేవోత్పత్తియు, పుండరీకవంతంబును, దుందుభియును ననునేడువర్షాచలంబులు పరస్పరద్విగుణంబులై యుండు. ఈవర్షంబులయందు వర్షాచలంబులయందు, దేవసమానులై జనులు నిరాతంకులై యుండుదురు. గౌరియు, కుముద్వతియు, సంధ్యయు, రాతియు, మనోజవయు, జ్యోతియు, పుండరీకయు ననునేడువర్షనదులుగలవు. మఱియు క్షుద్రనదులు సహస్ర సంఖ్యలుకలవు, పుష్కరపుష్కల ధన్యాఖ్యాతసంజ్ఞలంగలిగి చాతుర్వర్ణ్య జనంబులు వెలయుదురు. 53

శా॥ ఎంచన్ శక్యముగాని వైభవముతోనిజ్యావిశేషంబునన్
చంచద్భక్తితలిర్పఁగాఁ గొలుతురిచ్ఛాపూర్తివర్ధిల్లగా ।
ప్రాంచల్లీలల రుద్రరూపుఁడగు పద్మాధీశ్వరున్నిత్యమున్ ।
క్రౌంచద్వీపనివాసులౌ జనులునిర్ద్వంద్వత్వయుక్తాత్ములై ॥ 54

వ॥ పోడశలక్షయోజన విస్తారంబైన దధిసముద్రం బా క్రౌంచద్వీప ధరణింజుట్టి యుండు. ఆవలద్వాత్రింశల్లక్ష యోజనవిస్తారంబై శాకద్వీపంబాదధిసముద్రంబుఁజుట్టియుండు శాకద్వీపేశ్వరుండైన భవ్యునకు జలజుండును, కుమారుండును, సుకుమారుండును, మరీచకుండును, కుసుమోత్కరుండును, మోదారియు, మహాద్రుమవుండును ననునేడువురుపుత్త్రులుపుట్టి శాకద్వీపంబునకు రాజులైరి. వారిపేరనాద్వీపంబున సప్తవర్షంబులయ్యె. ఉదయగిరి, జలాధారంబు, రైవతరశ్యామంబు, అంబికాగిరి, అంచికేయంబు, రమ్యంబు, కేసరి, అనియెడి మర్యాదాపర్వతంబులుగలవు. తద్ద్వీపమధ్యంబున సిద్ధగంధర్వసేవితం బై, సర్వాహ్లాదకరంబైన, శాకవృక్షంబు వెలయు, తన్నామంబునంగదా యా ద్వీపంబు శాకద్వీపంబనంబరఁగె. అందుఁబుణ్యజనపదంబులు వెక్కుకలవు. సుకుమారి, కుమారి, కధిని, వేణుక, ఇక్షు, ధేనుక, గభస్తి, అనునామంబు

లంగల స ప్తనదులుగలవు. మఱియుందక్కిన క్షుద్రనదులును, గిరులును, అయుతసంఖ్యలుకలవు. ఈవర్షంబులు స్వర్గతుల్యంబులై, ధర్మసమేతంబులైయుండు. ముద్ర, మగధ, మానస, మందగసంజ్ఞలంగలిగి క్రమంబున బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులు ధరోన్మేతులై వర్తిల్లుదురు. 55

క॥ శ్రీకాంతాధీశుఁడు, సూ, ర్యాకృతిధరుఁడగుచు నధ్వరార్చితుఁడగును।
శ్లోకులగుమానవులచే, శాకద్వీపంబునందు సౌజన్యనిధీ॥ 56

సీ॥ ఋషివర ముప్పదిరెండు లక్షలయోజ, నములవెడల్పున నమితమహిమ।
గలదుగ్ధవార్ధిశాక ద్వీపధరఁజుట్టి, పొలుపొందు నవ్వలపుష్కరాఖ్య।
మైనద్వీపముగల దఱువదినాలుగు, లక్షలమితమున శ్లాఘ్యమగుచు।
తద్ద్వీపపతియగు ధార్మికాగ్రణిసవ, నుండు పుత్రకులుసన్నుతచరితుల॥ 57

గీ॥ నిరువురినిగాంచి వారికినిచ్చెద్వీప, మువ్వహాత్ములపేర దివ్యంబులైన। [ణ్య॥
వర్షములురెండువెలయు పావనములౌచు, వినుము తన్నామధేయముల్మునివరే

వ॥ మహావీరుండును, ధాతకియు ననవారిపేర పుష్కరద్వీపంబున మహావీరవర్షంబును, ధాతకివర్షంబును ననంబరఁగె. ఆరెండువర్షంబులనడుమ లక్షయునేబది వేలయోజనంబులపొడవును, సంతియవెడల్పును, నై, మానసోత్తరంబును, వర్షపర్వతంబు పుష్కరద్వీప మధ్యంబున నుభయవర్షంబులకు, మర్యాదాచలంబై మండలాకారంబున నుండు. దానియుభయపార్శ్వంబులంగదాదుగ్ధాబ్దిచుట్టున మహావీర ధాతకి వర్షంబులు వలయాకారంబులైయుండు. అందు మానసోత్తర బాహ్యంబున మహావీరవర్షంబును, మానసోత్తరంబునకు నివ్వలిభాగంబున ధాతకివర్షంబునునుండును. అందలిజనులు నిరామయులును, నిర్వికారులును, రాగద్వేషవర్జితులును, నుత్తములును, ఈర్ష్యాసూయాభయ, క్రోధ, దోష, లోభాదివర్జితులునునై పదివేలేండ్లు బ్రతుకుదురు. ఆవర్షద్వయంబునందును, నదులును, శైలంబులునులేవు. వర్ణాశ్రమంబులును, వర్ణధర్మంబులును, త్రయీ, వార్తా, దండనీతి, శుశ్రూషలునులేవు. భూమస్వర్గంబనంబరఁగునందు దేవతుల్యులై జనులువర్తిల్లుదురు. 58

ఉ॥ ఓధరణీసుర ప్రవర ! యెప్పగు నావెనుదీవినొక్కన్య
గ్రోధము వ్యోమయానగతి రోధసిరోధక విస్ఫురన్మహో
చ్ఛేదముదానియందు సరసీరుహగర్భ నివాసమొప్పునో
భూధరితాళి లామరవిహార నిశాంతనితాంత కాంతియై॥ 59

వ॥ చతుష్షష్టిలక్షయోజన విస్తారంబున స్వాదూదక సముద్రం బా పుష్కరద్వీపం బుంజుట్టియుండు. ఇవ్విధంబున స ప్తద్వీపంబులును, స ప్తసముద్రంబులచేత

నావృతంబులై యుండు, ద్వీపసముద్రంబులుత్త రోత్తరద్విగుణంబులై యుండు. 60

చ॥ శమగుణభూషణా! వినుము సర్వపయోధులనీరు తారకా
రమణుఁడు పూర్వశైల శిఖరంబునఁ దోఁచిన నస్తశైల శృం।
గముకడకేగినన్, గడఁగిగాఢతరస్థితి పొంగుఁ గ్రుంగుని
త్యము శితకృష్ణపక్షములయందు సమందతరాద్భుత క్రియన్॥ 61

వ॥ చంద్రోదయాస్తమయంబుల సముద్రోదకంబులు వెయ్యేనూరు అంగుళంబుల పొడవు పొంగుచుం గ్రుంగుచునుండు. పుష్కరద్వీప నివాసులకు షడ్రసోపేతంబులైన భోజనంబులు తలంచి నంతన తనకుఁదాన సంభవించు. స్వాదూదకసముద్రంబునవ్వల ఈ భూమండలికి నినుమడియై యేజంతువులును లేనికాంచనభూమికలదు. దానియవ్వల పదివేలయోజనంబుల నెడల్పునంతియ పొడవునుండగ వలయాకారమున లోకాలోక పర్వతంబుకలదు. అదితమోవృతంబై యుండు. ఇవ్విధంబున॥ 62

క॥ పంచాశత్కోటిసమ, భ్యంచితమై భూతధాత్రి బరఁగుచు నుండున్।
చ్ఛంచద్ద్వీపాంబుధిగిరు, లెంచందనమీఁదనుండు నిద్ధప్రతిభన్॥ 63

గీ॥ వినుమమునినాథ డెబ్బదివేలయోజ, నములదళమిమ్మహీస్థలి యమితభూత।
కోటికాధారమై యుండుహాటకాంబరునివిలాసంబిగంతయునని యెఱుఁగుము॥

శా॥ భూవిస్తారసముచ్ఛ్రియంబు లతివిస్ఫూర్జద్గతిం జెప్పితిన్
ప్రావీణ్యంబలరారఁగావినఁదగున్ పాతాళవిస్తారమున్।
శ్రీవైచిత్ర్యములందు దైత్యదనుజశ్రేణీభుజంగేంద్రు లి
చ్ఛావృత్తి న్విహరింపు చుండుదుర శశ్వద్భోగ భాగ్యాఢ్యులై॥ 65

వ. అతలంబు, వితలంబు, నితలంబు, గభస్తిమంతంబు, మహాంబు, సుతలంబు, పాతాళంబునన నేడుభేదంబుల నొకటొకటి దశసహస్రయోజన పరివృతంబై యుండు॥ 66

ఉ॥ భూరివివేకపాక! కనఁ బొల్పగునందుల శుక్ల కృష్ణపీ
తారుణవర్ణయుక్తిగల యద్రులు, భూములు, స్వర్ణరత్నశృం।
గారసమేత సౌధములు కాంచనపుణ్యవనీనదీసర
స్సారససారసారభ వశంవదసన్మద షట్పదంబులన్॥ 67

క॥ లీలమెయినారదుఁడు పాతాళంబుననుండి దేవతాపురికిసము।
ద్వేలగతి వచ్చియింద్రుం, డాలింపఁగఁ జెప్పెనచటియతివై భవముల్॥ 68

సీ॥ ఆహ్లాదకారి శుభాంచితమణులదా, నవదైత్యనాగకన్యా శతముల।
గీతవాదననృత్యకేళుల గంధమా, ల్యానులేపన. భూషణాంబరముల.।
ప్రాజ్యలసద్భక్ష్య భోజ్యపానంబుల, హంసశోభిత కమలాకరముల।
కీరపుంస్కోకిలాధార వనంబుల నసుపమక్రీడా మహాచలముల॥

గీ॥ బహుళతరభాగ్య భోగ్యసంపదలనధిక, వైభవస్ఫూర్తుల, సువర్ణ వాసములను।
ప్రబలిపాతాళలోక ముల్పరిహసించు, సారెసారెకుఁగేరుచు స్వర్గపురిని॥ 69

వ॥ ఆలోకంబుల సూర్యచంద్రతమఃప్రసారంబును, కాలకరణయులేదు, దాని
క్రిందట॥ 70

సీ॥ తనఫణాతతులనిద్దపుమణిద్యుతిపరం, పరలు బాలారుణ ప్రభలనీన।
తనమహోన్నత దీర్ఘతనుకాంతసంపూర్ణ, స్ఫూర్తియ శశివిభాస్ఫూర్తిఁజూప।
తనవిశాలాంతరీయ నవీనచాకచ, క్యముక్రమ్మికటిక చీకటులుచూప।
తనమహానిశ్వాసధారా ప్రవాహముల్, విలయజం ఝూమరుత్కలనఁదెలుప॥

గీ॥ తరళహారము లురమునఁదారశైల, లుతదమరవాహినీ ప్రణాళులనదల్ప।
తామరసనేత్ర తామసతనువనంతుఁ, డుర్వరాస్థలిఁ దలఁదాల్చియుండు నెపుడు॥

చ॥ ముసలహలాభిశోభిత సమున్నత దోర్యుగుఁడేకకుండలో
ల్లసనలసత్కపోలుఁడచల, స్వఫణాగ్ర మణీగణప్రభా
ప్రసరణరంజితాఖిలధరావలయుండు లయుండనంతుఁ
డుప్పసముగఁదాల్చు నీభువనపంక్తులతోడి యజాండ భాండమున్॥ 72

చ॥ మునివరుఁడైన గర్గుఁడుసమున్నతిఁ దత్పదపంక జాతముల్
మనమునఁగొల్చి జ్యోతిషిక మార్గమనర్గళ బుద్ధిచేనెఱిం
గినెఱినిమిత్తవేదియనఁ గీర్తితుఁడై దగెఁదన్మహాత్త్వమిం
పెనయననంత మాకతన నెంతురనంతుఁడటంచు సన్మనుల్॥ 73

చ॥ అలఘుతరత్వలీల విలయావసరంబునఁ దన్ముఖాగ్నికీ
లలజనియించి రుద్రుఁడు చెలంగి జగత్త్రయ జంతుజాలమున్।
బలువిడిమ్రింగుఁదన్మహిమపద్ధతివేదము లైన నెన్నఁగాఁ
గలవె తదీయకీర్తనము కల్మషనాశముగాదె సువ్రతా॥ 74

వ॥ ప్రళయకాలవ్యాజృంభమాణానంత ముఖపరంపరా సముద్భూత జాతవేదశిఖా
నిష్క్రాంతి సమున్నిద్రుండగు రుద్రుండుసంకర్షణాత్మకుండై జగత్త్రయంబును
మ్రింగునని చెప్పిశ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె॥ 75

గీ॥ అవలజముని క్రిందనునొందనరక వా,సములు వెక్కుగలవు సంయమీంద్ర ।
అందుపాప నిరతులౌ జనంబులు వసింతురు దురంత ఘోరదుఃఖులగుచు ॥ 76

వ॥ అవియు రౌరవంబును, సూకరంబును, రోధంబును, తారంబును, విశ్వనం బును, మహా జ్వాలంబును, తప్తకుంభంబును, లవణంబును, తిరోహితంబును, గుధిరాభంబును, వైతరణియు, క్రిమిశంబును, క్రిమిభోజనంబును, అసిపత్ర వనంబును, లాలాభక్షంబును, పూయపానంబును, వహ్నిజ్వాలయు, అధశ్శి రంబును సందంశంబును, తమంబును, అవిచియు, శ్వభోజనంబును, అప్ర తిష్ఠంబును, సంవీచియు, మొదలైన నరకంబులు, భృశదారుణంబులు, శస్త్రా గ్నిభయదాయకంబులునై, వెక్కుకలవు, అవియు, యమశాసనాధీనంబులై యుండు॥ 77

సీ॥ పక్షపాతితఁ గూటసాక్ష్యవల్కిన దురాచాకుండు ప్రాపించురౌరవంబు ।
భ్రూణహత్యాకారి పురహంతగోహంత, నిలుతురురోధమన్నిరయమునను ।
మధుపవి ప్రఘ్న హేమ స్తేనులను విరిజోకయు బడుదురు సూకరమున ।
క్రొవ్వునఁగోడలిఁగూతును గదిసినవాఁడు మహాజ్వాలవాసియగును ॥

గీ॥ క్షత్రకులజునివై శ్యునిఁ జంపినతఁడు, భగినిగలిసినవాఁడును భటునిఁజంపి ।
నతఁడు గురుతల్పగుండును నధిపసింతు రురుభయదతప్తకుంభాఖ్య నరకవసతి ॥

క॥ గురులకు నవమతిచేసిన గురుపాపుఁడు వేదనిందకుఁడు తత్క్రియకా ।
ర్యరతుఁ డగమ్యగ్ బొందిన నరుఁడును బోవుదురు లవణనరకంబులకున్ ॥ 79

వ॥ మర్యాదాదూషకులు, దేవద్విజపితృద్వేషులు, రత్నదూషకులును, క్రిమిభక్ష ణంబునంబడుదురు. దురిష్టకర్తలు క్రిమిశంబునంబడుదురు. దేవ, పితృ, సుర లకిడక భుజియించువారును, లాలాభక్షణంబునంబడుదురు. శరఖడ్డాదికర్తలు విశసనంబునంబడుదురు. అసత్ప్రతిపాదకుండును, అయాజ్య యాజకుండును నక్షత్రసూచకుండును, పంక్తివారికిడక తాను మృష్టాన్నంబు భుజియించు వాడును, లాక్షా, మాంస, రస, తిల, లవణ, విక్రీతయయిన బ్రాహ్మణుండును నధోముఖ నరకంబునంబడుదురు. మార్జాల, కుక్కుట, చ్ఛాగ, శునక, వరాహ, విహంగంబులంబెంచినవారు డానియందబడుదురు. రంగోపజీవియు, కైవర్తుండు, కుండాశియు, గరటుండును, సూచకుండు, మాహిషకుండును, పర్వగామియు, గృహదాహకుండును, మిత్రఘ్నుండును, శాకునియు, గ్రామ యాజకుండును, సోమవిక్రీతయు, తుడకాఖ్య నరకంబునంబడుదురు. మఖ హంతయు, గ్రామహంతయు, వైతరణింబడుదురు. ధనయావనమత్తులై మర్యాదతప్పినవారును, అశౌచులును, కుహనాజీవులును, కృష్ణాఖ్య నరకంబు

సంబడుచుండురు. వసంబులు నరకుకువాఁడు అసిపత్రవనంబునంబడు. గొఱియలనేలు వాఁడును, మృగవదాజీవియు, వహ్నిజ్వాలాఖ్యంబునం బడుదురు. మఱియు ననేకవిధ పాపకర్తలనేకవిధ నరకంబులంబడి యధోముఖులై దుఃఖించుచు దేవతలంజూచుచుండురు. దేవతలును, నధోభాగంబున నరకమగ్నులగు నానరులంజూచు చుండురు॥ 80

గీ॥ స్థావరంబులు క్రిములు నబ్జములుపక్షు లఖిలపశువులు నరులుధర్తాభిరతులు।
త్రిదశులునుముక్తులునునన తెలియవరుసనొక్కటొకటికిసహస్రభాగోన్నతములు॥

క॥ వినుజంతుతతులుముక్తికి జనునంతకు నిలువవలయు స్వర్గనివాసం।
బుననరకవాసమున నిట్లనిచెప్పిరి బ్రహ్మవేత్తలైన ముసీంద్రుల్ ॥ 82

సీ॥ అఘములుచేసి ప్రాయశ్చిత్తవిముఖుఁడై, నరుఁడు ప్రవేశించు నరకవసతి।
పాపంబుకొలఁదినేర్పఱిచిరి ధరణిప్రాయశ్చిత్తవిధులు మన్వాదిమునులు।
జనుఁడుపశ్చాత్తాపసంసక్తుఁడై హరిం, దలపోయఁజెడనిపాతకముకలడె।
సకలతపఃకృచ్ఛ్రసముదయాత్మకములై, వెలయుప్రాయశ్చిత్తములకునెల్ల ॥

గీ॥ పరమదుస్తరదురిత భీకరము, పుణ్యకరము, సౌభాగ్యసంపదాకరము, సౌఖ్యకరము,శ్రీకృష్ణవిభునామవరము,దలఁపమునివరతదీయమహిమయేమనఁగవచ్చు॥

క॥ రేపునుమాపునుపగలును శ్రీపతినారాయణుని నశేషజగద్ర।
క్షాపారీణునినరుఁడు ద్దీపితగతిఁ గలఁచిపాయు తీవ్రాఘములన్ ॥ 84

శా॥శ్రీవిష్ణుస్మరణానుభావమున, సంక్షీణాఘుఁడై ముక్తికిన్
బోవంబూనిన మానవోత్తమున కింపుల్ జూపునాకాదిలో।
కావాసంబుదలంచిచూచిన ఘసంబౌనంతరాయమ్మును
మ్మా వాచంయమివర్య ! యూర్యులమతంబీచందమూహించినన్ ॥ 85

మ॥ జపహోమార్చనముఖ్య కర్మముల కంసధ్వంసిపై చిత్తము
చ్చుపడన్నిల్పి యనల్పహర్షమున మించుల్చాపు పుణ్యండుస్వ।
ర్గ పతిత్వాదిఫలంబునైనఁ గడువిఘ్నంబంచు భావించు మో।
క్షపదప్రాప్తిమహాఫలంబునకు యోగప్రస్ఫురన్మానసా ॥ 86

గీ॥ అపునరావృత్తి మోక్షదాయకము వాసు, దేవమంత్రజపంబు, భూదేవవర్య।
దానితోసరిపోల్పఁగాఁ దరమె, సుకృత, మరుగఁ జెడిపోపునాకపృష్ఠాతిశయము॥

సీ॥ కావున నేయుఁబగలును శ్రీవిష్ణుసం, స్మరణంబొనర్చు నరుఁడుసకల।
కలుషనిర్ముక్తుఁడై కనఁడెన్నఁడునునర, కములుపుణ్యముపాతకమ్ముననఁగ।

స్వర్గనరకములసంజ్ఞలు సుమ్మస్వ; ర్గము మనస్సంతోషకరము, దుఃఖ।
కరమునరకము స్వర్గమునకు నరకము, శకుఁ గారణములు మనంబుసువ్వె ॥

గీ॥ క్షానపుణ్యమనస్కుఁడై కమలనేత్రు, ననుదినంబును మదినెన్నకొనుచునుండు।
జనుఁడునరకంబునకుఁ బోక శాశ్వత ప్ర,భావహరిలోక వాస వైభవముఁగాంచు॥

వ॥ విద్యావిద్యల, . జ్ఞానాజ్ఞానపర్యాయంబుల్లందు నరక ప్రాప్తికారిణియైన యవిద్యంబరిహరించి నిఖలశ్రేయస్సంపాదినియైన విద్యనాశ్రయించవలయు. ఇవ్విధంబునసప్తశైల, సాగర, సరి, ద్ద్వీప, కాననంబైన భూమండలమందును, సర్వపాతాళంబును, నరకంబులును, సంక్షేపరూపంబునంజెప్పితి. అనిచెప్పి భువర్లోకాదిలోకంబులు వినఁగోరు మైత్రేయునకు శ్రీపరాశరుం డిట్లనియె. 89

మ॥ రవిచంద్రప్రచుర ప్రభాపటలిచే రంజిల్లి సద్ద్వీపశై
లవనాంభోనిధియైన భూమికివిశాలత్వంబు తానెంత యెం।
తవిశాలత్వమొ యాకసంబునకుఁ జోద్యంబై ప్రవర్తిల్లు ని।
ట్లవధానంబున నాత్మలోఁదెలియు దివ్యజ్ఞానభవ్యాశయా॥ 90

సీ॥ ఊర్ధ్వస్థలమునకు నొక్కయోజనలక్షు, మున సూర్యుఁడుండు సోముండు రెంట।
మూఁటనక్షత్రసమూహంబు లేనింట, సౌమ్యుఁడేడింటరాహుసగురుండు।
తొమ్మిదింట ధరాసుతుఁడు పదునొక్కట,సురమంత్రి పదుమూటసూర్యసుతుఁడు।
పదునాలుగింట సప్తర్షిమండలముప, దేనింట నలఘుఁడౌత్తానపాది ॥

గీ॥ ఉగ్రకరునకుఁ బదివేలయోజనముల, క్రిందవిపరీతగతి రాహుకేతువసతి।
యివ్విధంబున గ్రహములు ఋక్షములును, దివిప్రవర్తిల్లుకమల సంభవకులీన॥

క॥ సకలజ్యోతిశ్చక్రము నకుమేదీ భూతుఁడగుచునభమున ధ్రువుఁడు।
త్సుకతన్వర్తిలుచుండుం బ్రకటిత తేజోవిరాజమానుండగుచున్ ॥ 92

క॥ తెలియఁగయజ్ఞ ఫలంబున నలవడునీభూమి దీనియందునె యజ్ఞం।
బులుసుప్రతిష్ఠితములగు జలజాతాక్షుండె యిన్నిజగములువిస్తా ॥ 93

క॥ ధ్రువునికి నూర్ధ్వంబున, భవ్యవిభవమునఁబొగడుగను మహర్లోకము, వి।
ప్రవర ! యొకకోటిపొడవున నవిరళగతికల్పవాసులందుందురొగిన్ ॥ 94

చ॥ అటకు, ద్వికోటియోజనసమంచితమాజనలోకమందు ను
త్కటమతులౌపితామహసుత ప్రవరుల్ సనకాదులుందురు।
చ్చటుల వివేకపాకవిలసద్విమలాశయు లాత్మమానస
స్ఫుటసరసీజసౌధతల సుస్థితపంకజమందిరాసఖుల్ ॥ 95

క॥ జనలోకమునకునవ్వల నొనరుఁ జతుష్కోటియోజనో త్సేధమునన్ ।
వినుతతపోలోకము సజ్జననుతవై రాజదేవసంఘ వసతియై ॥ 96

వ॥ సూర్యకిరణ దాహవర్జితులై వై రాజనామధేయ దేవత లా తపోలోకంబున
నుండుదురు॥ 97

గీ॥ అనుపమంబై తపోలోకమునకుమీఁద నాఱుకోటులపొడవున నతులగతులఁ ।
బొగడుగనుసత్యలోక మద్భుతవిభూతియదియె బ్రహ్మకులోకంబుసదయహృదయ॥

వ॥ ఆసత్యలోకంబున నపునర్జాతకులు వసియింతురు॥ 99

క॥ పాదాభిగమ్యమైభువి నేదివెలయుచుండు దానినెఱుఁగుమునీవ ।
త్యాదృతిభూలోకంబని భూదేవకులాగ్రగణ్యపుణ్యచరిత్రా ॥ 100

వ॥ ఆ భూలోక ప్రకారంబు నీకెఱిఁగించితిం గదాయనిచెప్పి మఱియు నిట్లు
నియె॥ 101

క॥ మునిసిద్ధసేవితంబై యనఘుంబై భూదివాకరాంతర్గతమై
వెనుపొందు భువర్లోకం బనవద్య ద్వితీయలోక మదియేసుమ్మా ॥ 102

క॥ రవిమండలంబుమొదలుగ ధ్రువమండలిదాఁక, వెంపుతోవెలయుమునీ ।
ప్రవర! చతుర్దశలక్షము సువరాహ్వయలోక మఖిలసురసేవ్యంబై ॥ 103

సీ॥ భూర్భువస్సర్లోకములు మూఁడుకృతకముల్, జనతపస్సత్య సంజ్ఞములుమూఁడు।
నకృతకంబులు, కృతకాకృతకముమహ ర్లోకంబు, వినుమునిలోకవినుత ।
యిట్లుమీఁదేడు క్రిందేడులోకంబులు, నమరుబ్రహ్మాండ మధ్యముననట్టి ।
యండంబుబైట సప్తావరణంబులు, దశగుణో త్తరములై తనరునవియు ॥

గీ॥ జలదహనమారుతాకాశములునహంక్రి, యామహత్ప్ర కృతులుజుమ్ముసీమదినిది।
దలఁచుము, కపిత్థబీజసంతతులఁ గప్పు చిప్పచందంబుగాఁగ, నూర్జితవివేక ॥104

క॥ అల కృతకాకృతకాఖ్యం, గలలోకము శూన్యమునను గల్పాంతమునన్ ।
పొలుపరి, చెడునత్యంతఃప్రళయంబుననది వివేకపాకనిధానా ॥ 105

గీ॥అకృతకంబులుమూఁడునత్యంతవిలయ, సమయమునశాశ మొందుసంయమివరేణ్య
కృతకములుమూఁడుకల్పాంతహతములగును, తెలియుమవ్విధ మెల్లసందియముదీర॥

వ॥ ఆబ్రహ్మాండంబునకు దశగుణో త్తరంబులై సప్తావరణంబులుండు. అనంతంబగు
ప్రధానంబున కంతంబులేదు. ఆప్రధానంబుకదా సమస్తంబునకు హేతుభూ
తమైన ప్రకృతియనంబరఁగు. ఆప్రకృతియందుఁగోట్యయుత సంఖ్యాతంబులైన
యండంబులావృతంబులై యుండు. దారువునందునగ్నియు తిలలయందు తైలం

బునుబోలి, ప్రకృతియందుఁ బురుషుండు వ్యాపించి చేతనాత్తుండై యుండు, ఈప్రధాన పురుషులిద్దరును ననోన్యంబులుం గూడి సర్వభూతాత్మభూతమైన విష్ణుశక్తినాశ్రయించి దృఢసంశ్రయంబులై యుందురు. సర్గకాలంబునఁ బ్రధాన పురుషక్షోభకారిణియై విష్ణుశక్తివెలయు. ఆవిష్ణుశక్తియ ప్రకృతిపురుషాత్మకంబైన జగంబువహించియుండు. విష్ణుశక్తిసంక్షోభితంబులగు ప్రకృతిపురుషుల వలన మహదాదులు పుట్టు. వానివలన సురాసురాదులు పుట్టి వారిపుత్రపౌత్ర పరంపరలవలన జగంబు పూరితంబయ్యె. బీజంబువలన వృక్షంబుపుట్టి తత్ఫలం పరలవలన వృక్షషండంబు నిండునట్లు సర్వబీజభూతుండైన శ్రీవిష్ణునివలన జగంబులు పుట్టింగావున నిజ్జగంబు శ్రీవిష్ణుమయంబు ॥ 107

గీ॥ క్రతువుక ర్తయుఁగ్రియయునుకర్మఫలము, సకలమంత్రంబులుస్రుగాదిసాధనములు।
అరసిచూచినపుండరీకాక్షుఁడనుచు, నాత్మఁబలఁచుమునిజమునుసంయమివరేణ్య॥

వ॥ అనిచెప్పి శ్రీపరాశరుం డిట్లనియె॥ 109

క॥ వినుభానుని యరదము మిం, టనుదొమ్మిదివేల యోజనంబులు పరవై ॥
వెనుపగు నీషాదండము, కనఁదగుఁద ద్విగుణమగుచు గాఢవివేకా ॥ 110

వ॥ ఆసూర్యుని రథంబు క్రిందట నీషాదండంబునందగిలి నూటయేఁబది యేడు లక్షుల యోజనంబుల వెడలై చక్రంబువెలయు త్రినాభికంబును, బంచారంబును, షణ్ణేమికమును, అక్షయాత్మకంబును, సంవత్సరమయంబును నై, కాలచక్రంబు దానియంద ప్రతిష్ఠితంబగు. యుగంబునకుఁ బ్రథమాక్షంబు హ్రస్వంబును ద్వితీయాక్షంబు దీర్ఘంబునునైయుండు. అందుయుగార్ధంబునందగిలి హ్రస్వాక్షంబు, ధ్రువునకు నాధారంబైయుండు. ద్వితీయాక్షంబు యుగార్ధంబునందగిలి చక్రసంయుగంబై మానసోత్తరంబునం బ్రవర్తిల్లు. నలుబదేనువేలున్నేనూరు యోజనంబులు ద్వితీయాక్షప్రమాణంబు. ఉభయయుగార్ధంబుల ప్రమాణంబును నక్షప్రమాణంబును నక్షప్రమాణంబ గాయత్రి, బృహతి, ఉష్ణిక్, జగతి, త్రిష్టుప్, పంక్తియనియెడు ఛందంబులేడును సూర్యుని యరదంబులకు నశ్వంబులయ్యె॥ 111

సీ॥ పాకారినగరి పశ్చోకసార, యనంగ, వివిధసంపదలచే వెలయుచుండు।
యమరాజునగరి సంయమని, సమాఖ్య వి, స్ఫురితవైభవములఁ బొగడుఁగాంచు।
అబ్ధీశునగరి సుధాభిధాన, యనేక, భోగభాగ్యముల విస్ఫూర్తిఁగాంచు
కాబేరినగరి యోగ్యత విభావరి, యన, నిరుపమసౌఖ్య భాసురతఁగాంచు ॥

గీ॥ మానసోత్తరగిరికిఁ గ్రమమున్నఁ దూర్పు, నందు దక్షిణదిశయందు నబ్ధినాథు।
దిక్తటాంతంబునందు నుదీచియందు, నతుల సద్గుణ గణ్య సంయమివరేణ్య ॥

శా॥ భాతిందూర్పుననుండి దక్షిణదిశాప్రత్యగ్దిశో దగ్దిశా
స్థితద్యోత వితానుఁడై పటుధనుఃష్టంకారంగా శుక్రియల్ ।
చేతో మోదముగాఁ బ్రదక్షిణముగాఁ జిత్రస్థితింద్రిమ్మరు
జ్యోతిశ్చక్ర సమేతుఁడై యెపుడు ఖద్యోతుండు విప్రోత్తమా ॥ 113

వ॥ అహోరాత్ర వ్యవస్థాన కారణంబు భగవంతుండైన హరియకానెఱుంగుము.
ఉత్తరాయణంబు యోగులకు సకలక్లేశ సంక్షయకరంబైన దేవయానపథం
బగు మార్గంబు. సర్వకాల ప్రభావుండగు సూర్యునకు నుదయాస్తమయంబులు
లేవు. ఏదీవివారి కెచటంగానంబడియె నాదీవివారి కచట నుదయింబు ఎచ్చటం
గానం బడక యుండునది యస్తమయంబు. దర్శనాదర్శనంబుల, యుదయా
స్తమయంబులు. అర్కుండు శక్రాదుల పురంబుననుండి పురత్రయంబు స్పృశిం
పుచుంజను. పురోభాగంబెంత దవ్వుతపించు పృష్ఠపార్శ్వభాగంబుల యందు
నునంత మేర తపించు. ఊర్ధ్వభాగంబున మేరూపరిభాగమ్మైననున్న బ్రహ్మ
సభందపింపలేఁడు. బ్రహ్మసభా తేజః ప్రతిహతంబులై సూర్యకిరణంబులు మగు
డంబడు వినుము॥ 114

చ॥ రవికిరణంబు లెప్పుడును రాత్రులయందు హుతాశుకీలలన్
దలివి వసించు నట్లున పదంపడి వహ్నాయుభానుఁ జెందుతా ।
దివములయందు నట్లగుటదీధితి రేలుఁబగళ్లు వహ్నికిన్
రవికిని మిక్కుటంబగు సనాతనధర్మధురీణవర్తనా ॥ 115

వ॥ అగ్ని సూర్యులు పరస్పరాను ప్రవేశంబున నాప్యాయనంబు నొందుదురు
ఉత్తరాయణ దక్షిణాయనాత్మకంబగు సంవత్సరంబు దేవతలకు నొక్క
యహోరాత్రంబగు. అందు. 116

ఉ॥ తుంబురు నారదాదులతి దోహలులై తన కీర్తిపాడ ది
వ్యాంబుజలోచనాశతములాడ జగంబులు వేడ్కఁగూడన ।
య్యంబరమధ్యవీథిఁ గమలాప్తుఁడు ద్రిమ్మరునంశుమండలీ
చుంబిత సర్వదిక్కుఁడగుచున్ వడిఁగుమ్మరిసాఁకైవడిన్ ॥ 117

గీ॥ ఉష్ణకరుఁడుత్తరాయణం బొందునపుడు,మకరమునకేగునంత కుంభంబునొందు।
మీనమేష వృషంబుల కానుపూర్వి నరుగు,నామోఁదమిథునంబునాశ్రయించు॥

ఉ॥ కర్కటకంబుద్రొక్కి కుతుకంబుదలిర్పఁగ సింహకన్యలం
దారొక్కని, త్రాసుపైనిలిచి తాలిమి వృశ్చికచాపయుక్తుఁడై ।
అర్కుఁడు దక్షిణాయన పథాభరణమ్మునఁ ద్రిమ్మరున్ శుభో
దర్కగతిం, గ్రమాన్వయము దప్పక చెప్పఁగరాని వేడుకన్ ॥ 119

పంచచామరము॥ కొలందిగా ధ్రువుండు మేరుకూటలగ్న కాలచ
క్రలాలితాక్షరూథుఁడై వికాసమొప్పఁ ద్రిమ్మరున్ ।
కులాలచక్రనాభియందుఁ గూర్చినట్టి మంటిము
ద్దలాగునన్ నిరంతరంబు తత్స్థలంబునందగున్ ॥ 120

వ॥ అయనద్వయంబునందును మార్తాండుండు శీఘ్రమందగతుల నడచుకతంబున
నహోరాత్రులల్పంబులును, నధికంబులును నై నడచు॥ 121

సీ॥ పంకజగర్భశాపంబునఁ బ్రత్యహం, బును మృతిఁబొందుచుఁ బుట్టుచున్న ।
నిరుపమోద్ధతులు మందేహాభిధానరా, క్షసులుసంధ్యలవచ్చి సవితుఁబట్టి ।
మ్రింగ నూహింతురు మేదినీసురులుసం, ధ్యోపాస్తిసేయుచు నుర్వివిడుచు ।
మేదురప్రణవసమేత గాయత్ర్యభి, మంత్రితార్ఘ్యంబువుల్ మహితవజ్ర ॥

గీ॥ ధారలైతాకి దైత్యుల తలలుద్రుంచు, మగుడిసంధ్యలఁబుట్టి యిమ్మాడ్కిజత్తు ।
రాతతాయులువారు నిత్యంబునిట్లు, అహిమభానునినడక బ్రాహ్మణవర్య ॥122

ఉ॥ ఆదినివహ్నినిండె ప్రథమాహుతిచేఁ బరితుష్టినొందు చా
యాదయితుండు, దాన, దివిజారులడంగుదు రట్లుకానఁబ ।
ద్మోదరమూర్తిభానుఁ గరుణోదధి సంధ్యలఁ గొల్వఁగా దగున్
కాదనికొల్వఁడెవ్వఁడు వికర్తన హంతయతండ ధారుణిన్ ॥ 123

వ॥ ఇట్లు మందేహుల జయించి ॥ 124

గీ॥ లోకరక్షణపరులు సుశ్లోకులధిక, తరతపోధను లత్యంతధర్మపరులు ।
కీర్తనీయులునగు వాలఖిల్యముఖ్య, భూసురులరక్షఁ దెలివొందిపోవునినుఁడు॥ 125

వ॥ నిమేషకాష్టకళాముహూర్త పరిమాణంబులు నీకుంజెప్పితిం గదా. అట్టి
ముహూర్తంబులు ముప్పది యహోరాత్రంబు. సూర్యరేఖోదయంబు
మొదలుకొని మూడేసిముహూర్తంబులు ప్రాత స్సంగవ, మధ్యాహ్న,
పరాహ్ణ, సాయాహ్నసంజ్ఞలం బరఁగు. ఇప్పదేనుముహూర్తంబులు దివం
బగు అంతియె రాత్రియగు. ఉత్తరాయణ, దక్షిణాయంబుల నహోరాత్రం
బులు వృద్ధిక్షయంబులం బొందు॥ 126

గీ॥ మేషతులలయందు మిహిరుండు వసియింప, సమముఁ జేయుఁబగలు విమలచరిత ।
అగునుదక్షిణోత్తరాయణంబులు కర్క, మకరములనినుండు మహిమనుండ ॥

వ॥ పదేనహోరాత్రంబులు పక్షంబు, పక్షద్వయంబు మాసంబు. మాసద్వ
యంబు ఋతువు, ఋతుత్రయంబయనంబు. అయనద్వయంబు సంవత్సరం
బగు, వినుము. 128

గీ॥ వరుససంవత్సరము బరివత్సరంబు, బ్రాహ్మణోత్తమ యివ్వత్సర మనువత్స ।
రమునువత్సరమునునన బ్రభవముఖ్య,వత్సరము లైదుయుగమనవసుధఁబరఁగు॥

వ॥ అందుఁ బ్రభమంబుసంవత్సరంబు, ద్వితీయంబు పరివత్సరంబు. తృతీయంబు ఇవ్వత్సరంబు చతుర్థం బనువత్సరంబు. పంచమంబు వత్సరంబుగా నిట్లు ప్రభవాది పంచవర్షంబులు సౌర, చాంద్ర, నక్షత్ర, సావనమాన వికల్పితం బులై యుగమనంబరఁగు. ఈభూమండలంబునకుఁ గడపలద్దైన లోకా లోక శైలంబునకు దక్షిణంబును, నుత్తరంబును, వైషువంబును, ననమూఁడు శృంగంబులుగల వందుమేషతులలయందు మార్తాండుండు వైషువతీ శిఖరం బుననుండ దివారాత్రంబులు సమంబుగానడచు. ఆసమకాలంబు విషువ కాలంబనం బరఁగిపుణ్యకాలంబయ్యె. అందు దేవ, పితృదానంబులుచేసి కృతకృత్యులగుదురు. శుక్లపక్షాంతంబు పౌర్ణమాసియనంబరఁగు. కృష్ణ పక్షాంతంబు అమావాస్యయనంబరఁగు ఆపౌర్ణమాసికి రాకయు ననుమతి యును, అమావాస్యకు, శినీవాలియు, కుహువునను నామాంతరంబులు కలవు. మాఘు, ఫాల్గునంబులును, చైత్ర, వైశాఖంబులును జ్యేష్ఠాషాఢంబు లును, శిశిరవసంత గ్రీష్మఋతువులు మూఁడు నుత్తరాయణంబు. శ్రావణ భాద్రపదంబులును ఆశ్వీజ, కార్తికంబులును మార్గశీర్ష పౌష్యంబులును ననువర్షాశర, ద్ధేమంత ఋతువులు మూఁడును దక్షిణాయనంబనంబరఁగు. 127

చ॥ నరనుతచక్రవాళగిరి నాలుగు దిక్కుల లోకపాలురున్
పరమతపోధనుల్ సుగుణభాసురు లుత్తములున్నత వ్రతుల్ ।
దురిత విదూరులుండుదురు దోహలమొప్పఁగఁ గర్దమాత్మజుల్
నిరతము లోకరక్షణమనీష నశేష జగద్ధితార్థులై॥ 128

వ॥ వారలు సుధన్వుండును, శంఖపుండును, హిరణ్యరోముండును, కేతుమంతుం డును ననంబరఁగుదురు. ఉత్తరంబు దేవయానమార్గంబనిచెప్పితింగదా; దక్షి ణంబు పిత్యయానమార్గంబు. అందు నగ్నిహోత్రులైన ఋషులు భూతారం భకారియైన బ్రహ్మంబు చెప్పుచు సంతతతపో మర్యాదాశ్రుతంబులచేతఁ బ్రతియుగంబులయందు బ్రహ్మస్థాపనంబు సేయుచుండుదురు. వారల మార్గం బుగదాదక్షిణంబు. దక్షిణమార్గ ప్రవర్తనులు చచ్చుచుంబుట్టుచు యాతా యాతంబునొంది భూతసంప్లవ పర్యంతంబు నుండుదురు. దేవయానమార్గంబైన యుత్తరాయణంబునందు, ఇంద్రియజయశీలురును, బ్రహ్మచారులును, విమలు లును, సంసారదూరులును, ఊర్ధ్వరేతస్కులును, నైనయతీశ్వరులు భూతసంప్లవ పర్యంతంబును వసియించి యుండుదురు. వారలులోభంబు లేమిని వ్యపాయ వర్జనంబున కామాదిదోష రాహిత్యంబున నమృతంబునం బొందుదురు॥ 129

గీ॥ కమలభవునిపగటి కడపలసకలభూ, తములువిలయ మొందు దానిపేరు ।
భూత సంప్లవంబు భూర్భువస్స్వర్లోక. నాశకరము బ్రాహ్మణవరముఖ్య ॥ 130

చ॥ క్రమగతి బ్రహ్మహత్యయు తురంగమ మేధముచేసినట్టి దు
ర్ధమ తమపాపకర్ముఁడును బ్రస్ఫుట పుణ్యచరిత్రుఁడు న్యథా ।
ర్హ్మమునిరయంబు నాకమున నంటవసింతురు భూతసంప్లవం ।
బమరిన దాఁక నిత్తెఱఁగులై చను వేదవిధాన పద్ధతుల్ ॥ 131

గీ॥ ధరణినుండి ధ్రువపదముదాఁక భూతసం, ప్లవము చెల్లును ఋషిపదముకన్న ।
ధ్రువపదమునకన్న నవలయై వెలయుశ్రీ, విష్ణుపదము ఘనవివేకధుర్య ॥ 132

సీ॥ బ్రాహ్మణవర! విష్ణుపదమతి దివ్యంబు, తతమృతీయ పదంబు,వ్యోమ ।
మునవెలుంగుచునుండు మననశీలురు యతుల్, పుణ్యపాపంబులు పోవఁద్రోచి।
అందుఁజెందుదురు శోకామయాదులుపున, రాగతుల్లేవృత దాశ్రితులకు ।
సచరాచరంబై న జగమంతయును దాని, యందసంప్రోతమై యమరుచుండు ॥

గీ॥ లోకసాక్షులై వెలుంగుధర్మధ్రువాదు, లునుదాని యందనె నిలిచియుండ్రు ।
రనఘుమైనజ్ఞానమును వివేకంబును, నందకలవు బొగడనలవి యగునె ॥ 133

మ॥ తెలివిం, దత్పదమంది, యాధ్రువుఁడు, మేధీభూతుఁడై సంతతో
జ్వలతారాగ్రహ చక్రమెల్లపుడు, శేవంద్రిప్పుచుం గాంచెనా
చలమూర్ధోపరి పుష్కరాంతమున నుచ్చైర్ధృతితో నుండుశ్రీ
లలనాధీశ పదాబ్జపూజన మహోల్లాసస్ఫుగన్మార్తియై ॥ 134

వ॥ విష్ణుపదంబున ధ్రువుండు, అతనియందు సర్వజ్యోతిస్సులు వానియందు మేఘుం
బులు, వానియందు సంతతవృష్టియునుండు. ఆవృష్టివలన దేవతిర్యఙ్మనుష్య
ప్రముఖులకు పుష్టియు నాప్యాయనంబునునగు. యజనంబులయందు నాజ్యా
హుతిముఖంబునం బోషితులై దేవగణంబులు వృష్టికారణంబై సర్వభూత
స్థితికిహేతు భూతులగుదురు. ఇవ్విధంబున లోకత్రయంబునకు నాధారంబై,
యమలాత్మకంబై, తృతీయంబైన విష్ణుపదంబు వృష్టికిఁ గారణంబయ్యె
వినుము ॥ 135

మ॥ సిరులొప్పం, బ్రభవించెనందు, నమరశ్రీసీనవక్షోరుహాం
తరవిన్యస్తపటీరకుంకుమ వినోదప్రక్రమస్నాన పిం
జరతాప్రాపిత భూరివారికలి తోచ్చైర్భంగ శ్రీశాంఘ్రివి
స్ఫురితాంగుష్ట సుసంగ, గంగ భువనంబుల్ పోవవిప్రోత్తమా ॥ 136

సీ॥ సకలలోకోన్నత స్థానస్థితౌత్తాన, పాదిశిరంబుపై బాదుకొనియె ।
బహుతపోవిభవ విభ్రాజితమహనీయ శీలసప్తర్షుల నోలలార్చె ।

గళితసుధారసగ్రాసతుష్ట బుధశ, శాంకమండలిఁ గొనియాడఁజేసె ।
కాంచనశైల శృంగనిరూఢ సంతాన, వాటిపరంపర వాడుదీర్చె ॥

గీ॥ అచటినుండి, యసితయలక నందాభిధ, చక్షుభద్రయనెడు సంజ్ఞలమర
నాల్గుదిక్కులకు ఘనప్రభవహియించె, గంగవిమల వాస్తరంగయగుచు ॥ 137

క॥ మేరుగిరిదక్షిణమునఁగ, శారుచి, ప్రవహించు నయ్యలకనందంగా ।
రీరమణీఁమణుఁడు వాం, ఛారతిఁ దలఁదాల్చెపెక్కు సంవత్సరముల్ ॥ 138

చ॥ హారవరమస్తకాంచిత జటావలివెల్వడి, చంద్రమశ్శర
చ్ఛారదశరద్యుతిం దెగడుచక్కని తుంగతరంగ మాలికల్।
ధరణికిఁదారహార రుచిదారొక్కనదక్షివార్ధిఁ జొచ్చియు
ద్ధురసగరాత్మజాస్థి తతిదోఁచిన స్వర్గతులైరి వారలున్ ॥ 139

వ॥ ఈ గంగాజలంబుల యందు స్నాతులగు వారలకు సకలపాపప్రణాశనంబును, అపూర్వపుణ్య స్ప్రాప్తియునగు. తత్తోయంబుల తర్పణంబుచేసిన పిత్రాదులకుఁ బరమతృప్తియగు. ఆగంగయందు యజ్ఞేశ్వరుండైన పురుషోత్తము యజ్ఞం బులనారాధించి భూపాలకు లిహపరసుఖంబు లనుభవించిరి. తజ్జలస్నానాతి పూతపాపులగు యతీంద్రులు కేశవాసక్త మనస్కులై నిర్వాణంబు నొందిరి. వీనినభలషించిన జూచిన, నంటిన, నవగాహించినఁ, గీర్తించిన నిర్గంగసకల భూతంబులం బవిత్రులంజేయు. యోజనశతంబుల నుండియైన గంగానామంబు నుడివిన జన్మత్రయార్జిత పాపంబులడంగు. ఇట్లు సకలలోకపావనియైన గంగకు నుద్భవస్థానంబైన శ్రీవిష్ణుపదంబు తృతీయపదంబుగా నెఱుంగుమనిచెప్పి శ్రీపరాశరుం డిట్లనియె ॥ 140

ఉ॥ ఆకమలాక్షురూపము, నభోంతము నన్వోలుగొందు శింశుమా
రాకృతితారకామయమునై, మునివల్లభ, దానితోఁకపై
నేకద, యాధ్రువుండు వసియించుట, తారకలన్గ్రహంబులన్।
గైకొని ద్రిప్పుచుండు నతిగాఢసమీరణ పాశబద్ధుఁడై ॥ 141

ఉ॥ ఆరయశింశు మారతనుఁడైన జనార్దనుమానసంబునన్
గోరిభజించు నాధ్రువునకున్సకలగ్ర హతారకాళికిన్
సారసపత్రలోచనుఁడు సర్వచరాచర భూతధారి, యా
ధారముగానెఱుంగుము యథాకథనంబిది నీకుఁజెప్పితిన్ ॥ 142

క॥ ఇనుఁడెనిమిది మాసంబుల, తనకిరములు, నవనిరసముతగఁ గైకొనినా ।
ల్గునెలల నొసంగునన్నం, బనువుగజీవించు ప్రాణులన్నియు దానన్॥ 143

చ॥ దినమణివాయునాడి మయతీక్ష్ణమయూఖచయంబుచే జలం
బొనరగసోమునందునిడు, నుర్వరసర్వజలంబు లీలగై ।
కొనిఘనపంక్తిపై విడుచుకూడుక, కాలమరుత్ప్రయుక్తత
ఘనములుభూమిపై విడుచు, గర్జిలుచున్నవవారి పూరముల్ ॥ 144

సీ॥ కమలాప్తుఁడాకాశ గంగాంబుపూరముల్,తనమయూఖములఁ గైకొనిపయోద।
తతులుసోకకయుండ ధరణిపై విడుచుత, జ్జలకణములు పయింజిలుక నరుఁడు ।
దురితనిర్మక్తుఁడై నరకముల్ జూడక, దివమునకేగు భూదేవవర్య ।
మేఘసంవృతిలేక మిహిరుండుగానరా, దివినుండిపడు వారి దివ్యమనెడు ॥

గీ॥ స్నానమనియెఱుంగు సంయమివర యిది, పాపనాశనమ్ము భవ్యతరము ।
లోకనుతముపుణ్య లోకదాయకము, పుణ్యైకలభ్యమతి రమాకరంబు ॥145

క॥ సరికృత్తిక రోహిణిమృగ, శిరమున రవి మొగులులేక చెలఁగఁగధరపై
దొరఁగిన జలమదిదిక్కరి, కరగళితముగాఁగ జగ, ముకలుషములడఁచున్ ॥146

వ॥ మేఘసముత్సృష్టంబగు జలంబు సకలప్రాణులకు నోషధులకు జీవనకరంబగు. అయ్యౌషధులచేత శాస్త్రచతురులైన మానవులు యజ్ఞంబు సేయుదురు. అయ్యజ్ఞంబువలన దేవతలకు నాప్యాయనంబగు. ఇట్లు యజ్ఞంబులు, వేదంబులు, వర్ణంబులు, సర్వదేవనికాయంబులు, పశ్వాదులు వృష్టిచేత నన్నసంపన్నులగుదురు అట్టివృష్టి సూర్యునివలన నిష్పన్నయగు. అట్టి సూర్యునకు ధ్రువుండాధారభూతుండు. ధ్రువునకుశింశుమారంబాధారంబు. శింశుమారంబునకు హృదయస్థుండై, శ్రీనారాయణుండాధారంబై, సర్వభూతంబుల ధరించునని శ్రీపరాశరుం డిట్లనియె ॥ 147

క॥ వినునాల్గువేలమోఁదట, నెనుబదియోజనముల పొడవెక్కునదిగు సూ ।
ర్యునిరథము రెండుదిక్కుల, ననయము నిదివత్సరగతి హరిదశ్వునకున్ ॥ 148

వ॥ దేవర్షి, గంధర్వాప్సరో గ్రామణి సర్పరాక్షసులచేత నాదిత్యుండు సతతాధిష్ఠితుండై యుండు. అదియెట్లనిన ధాతయను దేవతయు కృతస్థలయను నప్సరయుఁ బులస్త్యుండను ఋషియు, వాసుకియను సర్పంబును, రథకృత్తను గ్రామణియు, హేతియను రక్కసుండును తుంబురుండను గంధర్వుండును, నీయేడ్వురును చైత్రమాసంబున సూర్యునిరథంబున వసియింతురు. అర్యముండను దేవతయు, పులహుండను ఋషియు, రథౌజుండను సర్పంబును, పుంజికస్థలయనునచ్చరయు, పౌరుషేయుండను రక్కసుండును రథనిరుండను గ్రామణియు, నారదుండను గంధర్వుండును నీయేడ్వురు వైశాఖమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. అరుణుండను దేవతయు, వసిష్ఠుండను ఋషియు, నాగాఖ్యం

బను సర్పంబును, సహాజన్యయగు నచ్చరయు, వాహాహాయను గంధర్వుఁడును, వరుణుండను రక్కసుండును, చిత్రుండను గ్రామణియు నీయేడ్వురు జ్యేష్ఠ మాసంబు సూర్యరథంబుపై వసియింతురు. మిత్రుండను దేవతయు, అత్రి యను ఋషియు, తక్షకుండను సర్పంబును, పౌరుషేయుండను రక్కసుండును, మేనకయనునచ్చరయు, హాహాయనుగంధర్వుఁడును, శతస్వరుండను గ్రామణియు నీయేడ్వురు నాషాఢమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. ఇంద్రుఁడను దేవతయు, విశ్వావసుండను గంధర్వుండును, శ్రోతుండను గ్రామణియు, ఇలా పుత్రుండను రక్కసుండును, అంగిరుండను ఋషియు ప్లమోచనయను నచ్చ రయు, సర్పాఖ్యుండను నాగరాజును, నీయేడ్వురును శ్రావణమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. వివస్వంతుండను దేవతయు భ్రుగుండను ఋషియు, అగ్రసేనుండను గ్రామణియు,అపూరణుండను గంధర్వుండును,అను ప్లమోచయను నచ్చరయు, శంఖహారుండను సర్పంబును, వ్యాఘ్రుండను రక్కసుండును, ఈయేడ్వురును భాద్రపదమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. పూషయను దేవతయు, గౌతముండను ఋషియు, ఘృతాచియను నచ్చరయు, సుషేణవ్యుండను రక్కసుండును, రుచియనుగంధర్వుండును, ధనం జయుండను సర్పంబును, పారుండను గ్రామణియు నీయేడ్వురును నాశ్వయు జమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. పర్జన్యుండను దేవతయు, భరద్వాజుండను ఋషియును, విశ్వావసుండను గంధర్వుండును, ఐరావతుండను సర్పంబును, విశ్వాచి యను నచ్చరయు, సేనజిత్తను రక్కసుండును, చాపా ఖ్యుండను గ్రామణియు నీయేడ్వురును గార్తికమాసంబందు సూర్యుని రథంబు పై వసియింతురు.అంశుండను దేవతయు,కాశ్యపుండను ఋషియు,తార్క్ష్యుండను గ్రామణియు, మహాధర్తుండను గంధర్వుండును, ఊర్వశియను నచ్చరయు, చిత్ర సేనుండను రక్కసుండును, విద్యుత్తను సర్పంబును, మార్గశీర్షమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. త్వష్టయను దేవతయు, క్రతుండను ఋషియు పూర్ణాయువను గ్రామణియు, స్ఫూర్జకుండను రక్కసుండును, కర్కోటకుండను సర్పంబును, అరిష్టనేమి యను గంధర్వుండును, పూర్వచిత్తియను నచ్చరయు పుష్యమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. త్వష్ట యను దేవతయు, జమదగ్నియను ఋషియు, కంబళుండను సర్పంబును, తిలోత్తమయను నచ్చ రయు, ప్రపితుండను రక్కసుండును, ఋతజిత్తను గ్రామణియు, ధృతియను నచ్చరయు మాఘమాసంబున సూర్యునిరథంబుపై వసియింతురు. విష్ణుండను దేవతయు, విశ్వామిత్రుండను ఋషియు, అశ్వతరంబను సర్పంబును రంభ యను నచ్చరయు, యజ్ఞవేతుండను రక్కసుండును, సూర్యవర్చుండను గంధ ర్వుండును, సత్యజిత్తను గ్రామణియు, నీయేడ్వురు ఫాల్గుణమాసంబున

సూర్యునిరథంబుపై వసియింతురు. వీరలులోకప్రకాశనార్థంబు క్రమంబున ద్వాదశమాసాధికారులై విష్ణుశక్త్యుపబృంహితులైవసింతురు. అందుమునులు నుతించుచు, గంధర్వులుపాడుచు, అచ్చరలాడుచు, రక్కసులనువర్తించుచు పన్నగంబులువహించుచు, గ్రామణులు పగ్గంబులు పట్టుచు వసియింతురు. వాలఖిల్యులు పరివేష్టించి యుపాసింతురు. ఈ యేడు తెఱంగులవారును రవి మండలంబునందు నిలిచి, హిమోష్ణవారివృద్ధులకుఁ, దమతమ సమయంబున హేతువులగుదురని చెప్పిన శ్రీపరాశరునకు మైత్రేయుం డిట్లనియె ॥ 149

సీ॥ ధీరేంద్రయీ యేడు తెఱఁగులవారును, నరసిజో దరదివ్యశక్తిబృంహి ।
తాత్మలై యాదిత్య నరదంబువైనుండి, [1] శీతలోష్ణాంబు వృష్టిముఖకార్య ।
కారులౌదురని వక్కాణించితిరి భానుఁ, డీశీతవాతాంబు వృష్టులకును ।
హేతుభూతుం డనియెఱిఁగించితిరి,మును పిదిసందియముదోఁచె నెఱుఁగఁజెపుఁడ॥

గీ॥ అదియుఁగాక భానుఁడస్తమితుండయ్యె, నుదితుఁ డయ్యెనను చు నుర్వీజనము ।
లెదురు చూడనేల యీపనుల్వీరలు, తీర్చి రేనిదీనిఁ దెలుపవయ్య ॥ 150

వ॥ అనియడిగిన మైత్రేయునకు శ్రీపరాశరుం డిట్లనియె ॥ 151

క॥ వినుమెంద ఱున్నఁగానీ, దినకగుఁడేముఖ్యుఁ డతని తేజంబుననే ।
యొనగూడు నన్నిపనులును, జనవినుతములగుచు నెపుడుజగములయందున్ ॥ 152

ఉ॥ భూమిను రేంద్ర యిజ్జగముఁబోర్చుటకై విలసించుబుగ్యజు
స్సామసమాఖ్య శ్రీవిభుని శక్తి యఘౌఘముద్రుంపఁ జాలు ను
ద్దామమహావిభూతి నదితామరసాప్తుని యందునిల్చి ది
వ్యామృత వృష్టి,వాత, మిహికాదిక కృత్యము తీర్చు నెప్పుడున్ ॥ 153

క॥ రేపుల బుజ్జివహంబును, మాపుల సామవ్రజంబు, మధ్యాహ్నములన్ ।
దీపితయజుస్స్తుతులును మ,హాపటిమన్ బొగడుచుండు నంబుజబంధున్ ॥ 154

వ॥ సర్గాదియందు శ్రీమన్నారాయణుండు, సృష్ట్యర్థంబురజోగుణం బవలంబించి, బుగ్వేదమయుండైన చతుర్ముఖుండయ్యె. రక్షణార్థంబు సత్వగుణంబవలంబించి,యజుర్మూర్తియైన విష్ణుండయ్యె.సంహారార్థంబు తమోగుణం బవలంబించి సామస్వరూపియైన రుద్రుండయ్యె. కావున సామస్వరం బశుచియయ్యె. ఏవం విధ మహిమగల విష్ణుశక్తి సత్వగుణస్థుండైన యాదిత్యునధిష్ఠించి యుండి వెలుంగం జేయు ॥ 155

చ॥ సమధికవిష్ణుశక్తి పరిసర్పితుఁడై సవిత్రుండు ఘోరసం
తమసముబాఱఁద్రోలి, భువనంబులు బోర్చుచునుండుఁగాని ని

---

1. శీలాంభోష్ణవృష్టి.

త్యము నుదయంబు, న స్తమయమందుట లేదు త్రయీమయాత్మ్నుఁడ
ర్యముఁడు త్రిమూ ర్తిరూపుఁడు సురస్తుతిపాత్రము సుమ్నసువ్రతా ॥ 156

చ॥ సుముఖతశుక్లపక్షమున సోముఁడుభాస్కరుభాన్వను ప్రవే
శమహిమ వృద్ధిచేఁబొలిచి శ్యామలపక్షమునన్ గళల్ యథా
క్రమమున దేవతా పితృపరంపరకిచ్చుఁ గళాసుధాశన
ప్రముదితులై సుఖింతురు శుభస్థితివారును ధీరపుంగవా ॥ 157

వ॥ దేవతలకుఁబక్షతృప్తియు, పితరులకుమాసతృప్తియు, మర్త్యులకు నిత్యతృప్తి
యుం జేయుచునర్కుండు ప్రవర్తించు ॥ 158

సీ॥ మూడుచక్రములు సోమునిరథంబునకును, కుందాభములు పదిఘోటకములు ।
కుడికడనెడమ దిక్కునఁగట్ట నత్తురం,గము లారథంబు వేగమునఁదిగుచుఁ ।
దనకునాధార మత్తానపాదసుతుండుగా దినమొక్కబుక్కమున నుండి ।
చరియించునవసుధాకిరణుండుసురకోటికళలు ద్రాగినరెండు కళలుచిక్క ॥ [ణ।

గీ॥సలిలములుచొచ్చివీరుదుచ్చయముచొచ్చి, యర్కమండలిఁజొచ్చు నయ్యర్కకిర
మొక్కటియెతన్నుఁగ్రమవృద్ధినొందఁజేయ, గగనవీధియథాపూర్వగతిఁ జరించు॥

వ॥ చంద్రుండు జలవీరుత్సూర్య మండలంబులు చొచ్చినకాలం బమావాస్యయనం
బరఁగు.అందును వీరుత్తులు ఛేదించిన నొక్క యాకైనంగోసిన బ్రహ్మహత్యా
ఫలంబు నొందుదురు. సౌమ్యులును బర్హిషదులును, అగ్నిష్వాత్తులును, అనఁ
బితరులు మూఁడు తెఱంగులవారలు. వీరల మావాస్యనాఁడ పరాహ్ణకాలం
బున సూర్యగతుండగు సోమునికళాద్వయంబును బానంబుసేయుదురు. అది
స్వధామృతం బనంబరఁగు. అందువలనఁ బరమనిర్వృతింబొంది, మాసతృప్తు
లగుదురు. ఇట్లు దేవపితృగణంబులం దృప్తులంజేసి యమృతమయంబు లైన
శీతలపరమాణువులచే [1] వీరుదోషధులు నిష్పాదించి వానివలనను బ్రకాశాహ్లా
దంబులవలనను మనుష్యపశు కీటంబుల నాప్యాయనంబు నొందించుచు
హిమాంశుండు కీర్తితుండగుచు నుండు ॥ 160

గీ॥ అవనిదేవ పిశంగవర్ణాష్టతురగ, వాహ్యమై, సర్వసన్నాహవంతమై ప్ర ।
శస్తిగాంచినరథముపైఁజంద్రసుతుఁడు,బుధుఁడు వెలుగొందులోకసంపూజ్యుఁడగుచు॥

క॥ సవరూధం బనుకర్ష, స్తవనీయంబష్టభూమి జ తురగవాహ్యం
బవలోకనీయమునునగు, ప్రవిమల రథమెక్కురవి తిరంబగుకణఁకఁ॥ 162

గీ॥ అరుణసంభవపద్మ రాగారుణాష్ట, తురగ సంవాహ్య కనకబంధుర రథంబు ।
తెలివిదళుకొత్తనెక్కు దేదీప్యమాన, మణివరోద్భాసితగళుండు మంగళుండు॥

---

1. వివిధదోషాదులు.

చ॥ ధవళహయంబులెన్మిది యుదగ్రతఁగట్టినపై డితేరిపై
దివిజపురోహితుండు సముదీర్ణతతోడ వసించియేటియే।
టివరుసనొక్కటొక్కటిగ శీవినిరాసులు త్రొక్కుచుండుఁ బ్రా
భవమున భూజనంబులకుఁ బ్రస్ఫుటశోభనముల్ ఘటించుచున్ ॥ 164

గీ॥ శబలవర్ణంబు లాకాశసంభనములు, నైనయేనిమిదిగుఱ్ఱింబులానియున్న ।
స్యందనంబందముగ నెక్కి మందమంద, గమనమునసూర్యసుతుఁడేగు గగనవీథి॥

క॥ ఎనిమిదినల్లనిగుఱ్ఱము, లనువుగవహాయిలచు ధూసరాభరథము పెం।
పెనయంగనెక్కిరాహువు, దినదినమునునభ్రవీథిఁదిరుగుచునుండున్ ॥ 166

క॥ ధూమలరుచి లాకొవ,ర్ణామితవేగంబునైన నశ్వాష్టకము।
ద్దామగతిఁబూన్చునరదము, పైమెలఁగున్ గేతువభ్రపదమున నెపుడున్ ॥ 167

వ॥ ఇది నవగ్రహంబులరథంబుల తెఱంగు ॥ 168

క॥ రవిఁబట్టివిడుచుఁబదపడి, ధవళకరునిఁబట్టి విడుచుఁదత్తత్పర్వ ।
ప్రవరసమయముల రాహువు, దివినవిరతవక్రగమన దీపితుఁడగుచున్ ॥ 169

వ॥ ఈనక్షత్రగ్రహతారలు, రాసులు నన్నియు ధ్రువునియందు వాతరశ్మి బద్ధం
బులై ధ్రువునిం ద్రిప్పుచు తామునుం దిరుగుచుండు. ఈ ధ్రువాదులకు
నాధారంబు శింశుమారంబని యెఱుంగుము. ఈ శింశుమారదర్శనంబుచేసి
పాపంబులంబాసి యాయుష్మంతులగుదురు ॥ 170

క॥ వనజాతపత్రనేత్రుఁడు, మునిపుంగవ శింశుమారమూర్తి ధరుండై ।
వినువీథిఁదిరుగునెప్పుడు, వినుము తదీయప్రభావవిశ్రుతమహిమల్ ॥ 171

వ॥ ఆశింశుమారంబునకు నుత్తరహనువున నుత్తాన పాదుండును, అధరంబున
యజ్ఞంబును, మూర్ధంబున ధర్మంబును, హృదయంబున నారాయణుండును,
పూర్వపాదంబుల నశ్వినులును, పశ్చిమ పాదంబుల వరుణార్యములును,
శిశ్నంబున సంవత్సరంబును, అపానంబున మిత్రుండును, పుచ్ఛంబున నగ్ని
మహేంద్ర కశ్యపధ్రువులును, నుండుదురు. పుచ్ఛాశ్రయంబైన యానక్షత్ర
చతుష్టయంబును నస్తమయంబునొందదు. ఇది సమస్తజ్యోతిస్స న్నివేశంబు ॥

గీ॥ భువనములు జ్యోతిరుచ్చయంబులువసంబు,లద్రులు ధిశల్ నదీసముద్రాదికములు।
అస్తినాస్తిపదార్థవేద్యములు, నంబు,జాతనేత్రుండునుమ్మువిఖ్యాతచరిత ॥ 173

వ॥ అశేష జగన్మూర్తియైన భగవంతుండు జ్ఞానస్వరూపుండుగాని వస్తుభూతుం
డుకాఁడు. కావున జగంబంతయు జ్ఞానస్వరూపంబు ॥ 174

క॥ వినుభూమియనఁగమృ త్తిక, యనఁగఘటంబనఁగపా లమన చూర్ణమన।
న్వినుతపరమాణువనఁగా, నొనరినయది భూమిగా దెయూహింపంగన్॥ 175

సమ॥ అట్లు సచరాచరంబైన జగంబంతయు, జ్ఞానస్వరూపుండైన భగవంతుండు. విశుద్ధంబు, విమలంబును, విశోకంబును, నిర స్తసంగమంబును, ఏకంబును నగు జ్ఞానంబు, పరముండును పరేశుండునునగు వానుదేవుండు. అతనికన్న నన్యంబులేదు. ఇది సకల భువనాశ్రితంబగు వానుదేవాఖ్య జ్ఞానంబు నీకు నెఱిఁగించితి. 176

క॥ సవనపశుపావక ర్త్వి, జ్మివహాము స్వర్గఫలసామగీతి స్వర భో।
గవిభూతి గతులు భూదే, వవరా! విష్ణుండనుమ్ము వర్ణింపంగన్॥ 177

క॥ అనిచెప్పిన మైత్రేయుం, డనుమోదరసార్ద్ర హృదయుఁడై యిట్లను నో।
మునివరసర్వము దెలిపితి, రనుకంపముతోడ నాకు నధిక ప్రతిభన్॥ 178

జడభరతోపాఖ్యానము.

క॥ నుమహిత సాలగ్రామా, శ్రమమున భరతుండు తపము సమ్యగ్భంగిన్।
కమలాక్షుఁగూర్చిచేయుచు, విమలత్వము లేక యెట్లు విస్మృతినొందెన్॥ 179

చ॥ పలుదెసలిచ్చు సంగములఁబాసి వివిక్తతపోవనంబులన్
నలినదళాక్షు చింతన మనంబునఁజేర్చి భజించుచున్నయ।
య్యలఘునకాయవస్థయఁట యన్యులు దుర్విషయాగ్ర సత్వని
స్తులవలమాన సంసరణ దుస్తరవార్ధిఁదరింప నేర్తురే॥ 180

క॥ భరతమహీపతి పావన, చరితంబెఱిఁగింపుమయ్య చయ్యననాకున్।
హరిచరణాసక్తుల స,చ్చరితంబఘహరముగాదె సంయమితిలకా॥ 181

వ॥ అని యడిగిన మైత్రేయునకు శ్రీపరాశరుండిట్లనియె॥ 182

క॥ భరతుఁడు హరిపదపూజా, నిరతుండంతస్సపత్న నిర్హరణకళా।
విరతుఁడు, ధర్త్మారంభా, భిరతుఁడు రాజ్యంబుచేసె పృథుదోశ్మక్షిన్॥ 183

మ॥ సుతవిన్యస్తమహీభరుండగుచునా క్షోణీతలా ధీశుఁడూ
ర్జితనిర్వాణపదంబు చేరుటకునై శ్రీకాంతకాంతాంఘ్రిలో।
లతరస్వాంతనిరంతరత్వమున సాలగ్రామ తీర్థంబునన్
జితకామాద్యరివర్గుఁడై తపముచేసెన్ శాంతచిత్తంబునన్॥ 184

సీ॥ యజ్ఞేశ సర్వభూతాత్మ భూతాత్మక, యచ్యుతపుండరీకాయతాక్ష
గోవింద సమదరక్షోమానశాసన, మాధవ సకలసంభావనీయ

శ్రీమదనంతపక్షికులేంద్రవాహన, కేశవ నిజజనక్లేశహరణ
కృష్ణ దురాసదాక్షీణతేజోదీప్త, విష్ణుదేవ సమస్తవేదవేద్య ॥

గీ॥ అప్రమేయ హృషీకేశయనుచునెపుడు, పలుకుఁగాని యొకప్పుడుకలలనైన ।
నన్యభాషణములు వల్కఁడఖిలసుగుణ, రాశి కీర్తి విభాసి యారాచతపసి 185

క॥ అగణితమతి న తఁడన్యము, లగుకర్మములాచరింపఁ డాదరలీలన్
భగవత్పూజానిహితము, లగుకర్మము లాచరించు నహరహముతగన్ ॥ 186

క॥ ఒకనాఁడభిషేకార్ధం, బకుటిలుఁడా రాచతపసి యతిశుద్ధజలా ।
ధికయగు మహానదికిను, త్సుకమతిచనిచేసెఁ బెంపుతోనిత్య విధుల్ ॥ 187

క॥ అంతర్జలమున లక్ష్మీ, కాంతుపదాంభోజ యుగ్మకము తలఁచుచుని ।
శ్చింతనతఁడుండె విమల, స్వాంతంబున మంత్రరాజజప తత్పరుఁడై ॥ 188

చ॥ అటకుఁబిపాసచేనొగిలి యప్పుడు గర్భిణియైన లేడియొ
క్కటిచనుదెంచి ప్రాంశుతటగాఢ దురాసదమార్గమైనత ।
త్తటినికినల్లడిగ్గి సముదంచిత లీలఁదదీయవారియు
త్కట గతిఁద్రాగుచుండఁగ, నుదగ్రమహోగ్రతరత్వరార్భటిన్ ॥ 189

క॥ మృగపతిగర్జించిన భీ,తగతిన్ గడుపవియు, నెగసిధరణీస్థలిఁద । 190
న్మృగిపడివడిమృతి నొందెను, మృగశాబమునీటి దండమెదలుచుఁ బడియెన్ ॥

గీ॥ రాజితదయాంబురాశి యారాచతపసి, డానినప్పుడ యాశ్రమస్థలికిఁదెచ్చి ।
పెనిచెనదియును దినదినంబునకువృద్ధిఁ, బొదలెసితపక్షశశిరేఖ పొలుపుగలిగి ॥

సీ॥ నటనగా నుటజాంగణమున గంతులువేయు, మురియుచు, నవకుశముష్టి మేయు।
కండూతివ్రో ఖురాగ్రముల నంగముగోకుఁ, బెఱమృగంబులఁ జూచిబెదరిపఱచు।
తరుణరసాలపోతముల ప్రక్కలురాయు, పలుమారు కుంజగర్భములదూఱు ।
దూరంబుగానటవీరాజిపడిపోవు, వేవేగమగుడి యావిర్భవించు ॥

గీ॥ కెలనతననీడఁ గన్గొనికేళ్లుదాఁటు, నేలమూర్కొని పలుమారు నింగిచూచు ।
నలసిశయనించిరోమంథమాచరించుఁ, దరుణమృగశాబమారాచతపసియెదుట॥

క॥ నుతులపయి సతులపైధన, వితతులపైఁ బ్రేమవిడిచి విపినమునఁదపో ।
వ్రతనియతినున్ననృపమని, యతిమమతవహించెమిగులనామృగముపయిన్ ॥

వ॥ ఒక్కొక్కనాడమ్మృగంబు వనంబునకుం బోయిరాకతడసిన ॥ 194

చ॥ ప్రమదముగూర్చునాదు మృగరత్నముకానకుఁ బోయిరాదువ్యా
ఘ్రముకబళించెనో వృకపరంపర లంపటపెట్టెనోమృగేం ।

ద్రమునినెనో నిజంబుగ వినాశమునొందినచందమైనఁ బ్రా
ణములిఁక నామెయున్నిలుచునా తృణమాత్రము చిత్రవైఖరిన్ ॥ 195

వ॥ అని తలపోయుచుండు ॥ 196

గీ॥ స్నానతర్పణసంధ్యా ప్రధానవిధులు, మాననీయహరి ధ్యానమంత్రవిధులు ।
పావనాగమసత్కథా పారవిధులు, హరిణలాలనమునఁ బోలవయ్యెమునికి॥ 197

మ॥ పురుషశ్రేష్ఠుఁడతండు సర్వనియమంబుల్తాని యెల్లప్పుడున్
హరిణాసక్త మనస్కుఁడై తిరిగె, వన్యాహారమర్యాదలన్ ।
"హరిణాసక్తమభూదహో నృపమనోవ్యా పారమేతత్సుదు
ష్కరమద్ధా" యని ధీరకోటిపటువాచాపోషిఁ గీర్తింపగన్ ॥ 198

క॥ అనవరతహరిణలాలన, ననుపమితసమాధి భంగమయ్యెనతనిక ।
ల్లననంతఁ గొంతకాలము, చనఁజనఁబ్రాణప్రయాణ సమయంబైనన్ ॥ 199

ఉ॥ కన్నుల నశ్రుపూరములుగారఁ గుమారకులీలనేణమ
య్యున్నత కీర్తిపై వదనమొయ్యనఁ జేర్చి భృశార్తినుండె సం ।
పన్నమమత్వయుక్తిఁ బలుమారును దన్మృగరూపభావనా
సన్నమనస్కుఁడై విడిచెఁ గాయమునాయమునా మహీశుఁడున్ ॥ 200

క॥ నిరతహరిణైక భావన, నరపాలకతాప సుఁడుపునర్జన్మంబా।
హరిణకులమునన కనియెన్, వరజంబూషండ భవ్యవసుమతియందున్ ॥ 201

వ॥ ఇవ్విధంబున నప్పురుషప్రకాండుండు జంబూషండ భూమండలంబున హరిణంబై జనియించి జాతిస్మరత్వంబుకలిగి యనూనజ్ఞానోదయంబున శుష్కపర్ణతృణ మాత్రంబున శరీరయాత్ర నడుపుచుఁ దొల్లిటి సాలగ్రామాశ్రమమునకు వచ్చి యచ్చోటను గొంతకాలంబునకు హరిణశరీరంబువిడిచి ॥ 202

ఉ॥ అంబుజగర్భవంశ్య ! వినుమప్పటికిన్ శుచియైనయోగివం
శంబునవిప్రుఁడై యతఁడుజన్మమునొంది లసద్వివేకపా ।
కంబునవేదశాస్త్రములు గాఢమతిత్వర నభ్యసించి పీ
తాంబరదివ్యపాద జలజాశ్రిత మానసచంచరీకుఁడై ॥ 203

గీ॥ గుప్తమహదాత్మఁ డాయోగికుల విభుండు,జడునికైవడి నున్మత్త చందమునను।
బాలురీతిఁబిశాచంబు భంగినుండు, నొరులకేరికిఁ దనచర్యయెఱుఁగనీక ॥ 204

సీ॥ నిరుపమసంస్కార వరమలీమసదేహు, ననుకలారచితబోధ నవగాహు ।
శతరంధ్రమలిన వస్త్రప్రావృతకటీరు, వికటజటీభూత చికురవారు ।

కదశనపరమూన్నకబలతులోభ్యకాసహు, పరిభూతఘోరాంత రరిసమూహు
సదృశీభవత్తిరస్కార పురస్కారు, దూరతోపాస్త సంసారభారు ॥

గీ॥ ధీరు,కుహనాజడీ భూయహారు, నిత్య,విష్ణుచింతన కార్యనావిప్రవర్యఁ ।
గాంచిజడమతియంచులోకంబుమిగులఁ, బరిహసించుమహత్త్వమేర్పఱుపలేక॥

క॥ జనకుఁడుపరలో కముచెం, దినభ్రాతృపితృవ్యులఁడరి దినదినమునునో ।
ప్పనిపనులుపనుప, నతఁడును, జనదనకయొనర్చు మూఢజడుని తెఱఁగునన్ ॥ 206

క॥ పిలిచినఁబలుకఁడు, పలికినఁ, బలుబూతులుపలుకుఁ దనదుపజ్జకునరుఁడే ।
యలఘునను జొరకయుండన్, మెలఁగునతఁడుగూఢ గతిసమృద్ధిదలిర్పన్ ॥ 207

గీ॥ పిలిచికడుపుకూడుపెట్టి చెప్పినపను, లేమియైనఁ జేయునేమిచెప్ప ।
నమ్మహానుభావుఁ డందఱిపనులకు, నిరతమును మహోపకరణమయ్యె ॥ 208

వ॥ ఇట్లు తనయోగసిద్ధికి సమర్థంబు గాకుండలోకవ్య వహారంబులుమాని నిరంతర
యోగాను భవపరుండగుచు నుండంగొంత కాలంబుచనిన ॥ 209

సీ॥ కృత్యబేరిటి సోదరపతిదుఃఖ, కారణంబైన సంసారసుఖము ।
పైరోసికపిలునిచే రహస్యజ్ఞాన, సారమెఱుంగఁగాఁ గోరియప్పు ।
డిక్షుమతీతటికేగు చోఁబల్లకి, పట్టఁగవెట్టికిఁ బట్టినట్టి ।
నరులతోఁగూడఁ బూర్ణజ్ఞాననిధియైన, యవ్విప్రవరుఁడెచ్చి యానదండ ॥

గీ॥ మంసమునకెత్తఁ గర్మశేషానుభవము, గావలెనటంచు వాహకగణమునడుమ।
నిర్వికారత్వమునమోచె నిరభిమాన,మాననీయాత్ముఁడతఁడు బ్రాహ్మణవరేణ్య॥

మ॥ ధరణీదేవుఁడుమూఁపు మీఁదశిబికాదండంబు విజ్ఞానని
ర్భరుఁడైతాల్చి యుగప్రమాణమహిమాత్ర ప్రేక్షుణుండౌటయు।
ద్ధురతన్మల్లనపోవ వాహకజనుల్ తోడ్తోమహావేగులై
పరిపాటింబరువెత్తనత్తఱిని నిర్బంధస్థితింబొందుచున్ ॥ 211

క॥ వాహకులఁజూచినరపతి, యోహోయీవిషమగమన ముడుగుఁ డనిననీ ।
సాహసముమాదిగాదు దు,రీహుఁడితని చేష్టయనిన నించుక నగుచున్ ॥ 212

మ॥ ధరణీదేవునిఁజూచి వేసరితివో? దవ్వేగితో? మోచునే
ర్పరయంజాలదొ నీకు? బీవరుఁడవేలా చేసెదాలస్యమీ ।
కరణిన్నీవన నాన్నృపాలకుని జక్కఁజూచి భూదేవతా
వరుఁడల్లన్నగి యిట్లువల్కవిశద వ్యాపారమేపారఁగన్ ॥ 213

చ॥ బలిసినవాఁడఁగాను, వినుపల్లకిమోచినవాఁడఁగాను,నా
కలఘును లేదు నీవరయకాడినమూట సహించినాఁడనే

నలుగనటన్న రాజనియెనల్లడె పల్లకీదండెమూఁపుపై
బలుపిడెమేననీకిపుడు భారముమోచిన శ్రాంతిపుట్టునే ॥ 214

వ॥ అనిన బ్రాహ్మణుం డిట్లనియె ॥ 215

గీ॥ భూపవరయిప్పుడీ వేమిపోలఁగంటి, వదియెటెంగింపు పిదపఁజెప్పెదవుగాని ।
బలవదబలవిచారనిష్పాదితార్థ, మంతయును సూక్ష్మబుద్ధిచే నాకలించి ॥ 216

ఉ॥ పల్లకిమోచినాఁడవిడె పాయదుమూఁపున దండెయంచు నీ
వెల్లరువీనులన్వినఁగ నిప్పుడుపల్క తదంతయున్మహీ।
వల్లభ కల్లసుమ్ము వినువాంఛ జనించినయేని, చెప్పెదన్
దెల్లముగాఁగ నీదగుమనీషతిరంబుగఁ జేయుమేగ్పడన్ ॥ 217

సీ॥ వసుధపై పాదములాన్పిపై జంఘలువానిపై నూరులువానిపైని ।
కడుపందుమీఁదవక్షమ దానిపై బాహులామీఁద స్కంధంబుల మరియుండు।
స్కంధాశ్రితముశిబికాదండ మిక్లాట ప్రకటింపనాకు భారంబుకలదె।
శిబికపైత్వదుపలక్షిత శరీరమునిల్చె నిన్నునన్నును నున్నదాని ॥

గీ॥భూతములుమోచునంతియె భూమిపాల,యవియునడుచుగుణ ప్రవాహమునఁదగిలి।
గుణములును కర్మవశ్యతఁ గూరుఁగర్మ,సమితియు నవిద్యఁగలుగునిజంబుసుమ్ము॥

వ॥ ఆత్మ శుద్ధుం,డ క్షురుండు, శాంతుండు, ప్రకృతికంకుఁబరుండు, వృద్ధిక్షయ రహితుండు, అఖిలజంతువులయందు నొక్కరుండైయుండుటంజేసి॥ 219

క॥ బలుపును దరుగును నెఱుఁగక, కలకాలము నొక్కతీరుగా నుండంగా।
బలిసితివనియును నన్నున్, బలికితినది యేమియుక్తిఁ బలికితి చెపుమా ॥ 220

వ॥ భూమిపాదజంఘాదులకు నాకు శిబికాభారంబుసమంబ శిబికాభారంబు భూతంబులు వహించుంగాని జంతువులుకావు శిబికయు భూతసంగ్రహంబు, అదియుమమత్వావబృంహితంబై భ్రాంతిఁగొలుపునని పలికి యమ్మహీను భావుండూరకుండిన॥ 221

క॥ నరపతియును శిబికయతి, త్వరితగతిం డిగ్గనురికి తచ్ఛ్రీపాదాం
బురుహములకెరఁగి నిటలాం, తరమున నంజలిఘటించి నమ్రతఁబలికెన్॥ 222

క॥ విడువిడుఁడు శిబికనేమీ, యెడతప్పానరించినాఁడ నెఱుఁగకనన్నున్ ।
గడలేనికరుణ, తో నిప్పుడుగావఁగవలయుభువనపూజితచరితా ॥ 223

క॥ నీవెవ్వరేమిటికిఁగా, నీవిధమునునుండవలసె నేమిపనికిఁగా ।
రావలసెనిటకుఁజెప్పుము, కోవిదనుతయనిన విభునకున్నృపలికెన్ ॥ 224

క॥ నే నిట్టివాఁడ ననిభూ, మీనాయక చెప్పఁదరమె మీరనుశబ్దం।
బేనను చునాత్మఁబలుకుట, యై నెగడుంగాఁ దె యనుచు నమ్మునిపలికెన్ ॥ 225

గీ॥ అవనినాథ యనాత్మయం దాత్మబుద్ధి, నాచరించి యనాత్మోక్తమైన శబ్ద।
మాత్మభనమంచుఁబల్కుదురహహానిజము, తెలియనాత్మకుశబ్దంబుగలదె చెపుమ॥

క॥ నాలుకదంతోష్ఠంబులు, తాలువులునునిఖిలశబ్దతతిఁబుట్టింపన్ ।
జాలిన హేతువులిట్లో, కీలెఱుఁగరు శబ్దమాత్మకృతమే తలఁపన్ ॥ 227

గీ॥ ఇన్నియును శబ్దజనకై కహేతువులుగ, నొక్కవాక్కెయనుచుబల్కనోనృపాల।
యెన్నివిధములనై ననిశ్చలించిచూడ, బలిసితీవను మాటలు పలుకఁ జనదు॥ 228

క॥ తలయును చేతులుమొదలుగఁ, గల యంగప్రతతితనకుఁ గలుగుశరీరం।
బలయాత్మకన్న వేఱని, తలఁచిన నేపేరఁబిలువఁదగునయ్యాత్మన్ ॥ 229

గీ॥ పరుఁడునాకన్ననొకఁడున్నభంగినైన, నితఁడొకఁడునేనొకండనుమతముకలుగు
భూతతతులందునొక్కండ పురుషుఁడుండు, కాననీవెవ్వఁడనఁజెప్పఁగావశంబె ॥

క॥ నీపల్లకి యిది నీవున్, భూపతి వేమెల్ల మోచుపురుషుల మిదినీ ।
ప్రాపుగలలోకమని యో, భూపాలక తలఁచుటెల్ల పోలదుసుమ్మా ॥ 231

గీ॥ ధరణివర వృక్షమునఁగల్గి దారువందు, శిబికయనఁగల్గె శిల్పవై చిత్రచేత ।
సరగడీనికి వృక్షసంజ్ఞయునుదారు,సంజ్ఞయును నింతలో నెందుచనియెఁజెపుమ॥

క॥ నినువృక్షసమారూఢుం,డనికానీ, దారురూఢుఁడనికానీ, యో ।
జనమనదు శిబికయనఁగా, దననేటికి దారుసంగ్రహము కాదేమో ॥ 233

క॥ వినుచత్రశలాకాదుల, కనయముభేదంబు సిద్ధమైన నెచటికిన్ ।
జనెచత్రమనెడున్యాయము, చనునానీయందు బుద్ధిచక్కంగనినన్ ॥ 234

చ॥ పురుషుడు కాంత గోవ్రజము భోగి విహంగమ ఘోటకంబుకుం
జరమనుసంజ్ఞ లెల్లను రసాజనవల్లభకర్మహేతులో, ।
కరచితసంజ్ఞ లెన్నికొనఁగా సురమర్త్యపశుద్రుమాదులె
ల్లరసిననాత్మగాంచు వపురాశ్రితసంజ్ఞలు కర్మకృత్యముల్ ॥ 235

గీ॥ అధిపరాజని భటుఁడనియన్యమైన, వస్తువనియంట తెలియనివార్తువ్వె ।
సునిశితప్రజ్ఞనరసిచూచిన నివన్ని, నాటకంబులు సంకల్పనామయములు ॥236

క॥ జనకుండవు తనయుకునం, దనుఁడవుతండ్రికి సపత్నునకురిపుఁడవు, మ ।
న్ననపత్నికిఁబతి విట్లగు, నినునెవ్వరనంగవలయు నృపవర చెపుమా ॥ 237

గీ॥ శిరమునీవె, నీదిశిరమె, యయ్యుదరంబు, నీవె, యుదరమెన్న నీదియొకొ్క।
అంఘ్రి బాహుముఖ్యమగునంగకములీవె,అదియెనీదియో మ, హా త్మ చెపుమ ॥

క॥ తలఁపసమస్తావయవం, బులకు న్వేఱైననీవు భూపాలకయే।
యలవున నేననిచెప్పం, గలవాఁడవు నిపుణబుద్ధిఁ గనుమా తెలియ్ ॥ 239

వ॥ ఇవ్విధంబునఁ దత్స్థితివ ర్తిఁప నేనిట్టివాఁడనని యెట్లుచెప్ప నేర్తునని యా బ్రాహ్మ
ణుండునలికిన పరమార్థసమన్వితంబులగు పలుకులువిని పులకించి యా భూపాల
తిలకుం డిట్లనియె ॥ 240

సీ॥ శిబిక నేమోవను శిబిక నాపై లేదు, నాకన్న దేహమన్యంబు శిబిక,
దేహంబు మో చెనింతియ, భూతములకెల్ల, కర్మచోదితవృత్తికలిగియుండు।
కర్మవశ్యత గుణగ్రామంబు దిరుగనే, పనిలేదునాకని పలికితిప్పు
డిదియెల్ల వినినాదుమది విహ్వలించెనో, పరమార్థతత్త్వజ్ఞభవముగోసి ॥

గీ॥ కపిలమునిఁ జేరి పరమార్థకలనఁ దెలుతు,ననుచుఁజనుచోటఁ దెరువునవినుతత్త్వ
బోధనిధినిన్నుఁ గంటినాపుణ్యమహిమ, కలిమి నిరుపేదపెన్నిధిఁ గన్నయట్లు ॥

వ॥ సర్వభూతేశ్వరుండైన విష్ణుండు జగద్రక్షణార్థంబు కపిలుండై యవతరించె.
అమ్మహానుభావుండ నన్ను రక్షించుటకు నీరూపంబునఁ బ్రత్యక్షంబగుట
సిద్ధంబు. నాకునెయ్యది పరమార్థంబైన శ్రేయస్సు దానినెఱింగించి రక్షింపు
మనిప్రణతుండైన సౌవీరపతింజూచి బ్రాహ్మణుం డిట్లనియె ॥ 242

క॥ ఇలలోఁ బరమార్థార్థం, బులు శ్రేయములెన్నియైన భూవరకలవం।
దులకొలఁది యెన్నిచూచినఁ,బలుకులు నెయ్యేలయవియుఁ బరమార్థములే॥243

గీ॥ ధరతనయరాజ్యలాభంబు తలఁచి నరుఁడు, దేవతారాధనముచేసి దీనిఁగాంచు।
ధరణినాయకమనమునఁ దలఁచిచూడ,నదియుఁ బరమార్థమైన శ్రేయంబుగాదె॥

చ॥ తలపఁగ స్వర్గలోకఫలదాయక మాక్రతుకర్మమెంచఁగాఁ,
గలిగిన శ్రేయమాఁగద, యకంపితయోగ సనూధినాత్మునిం।
గలయఁగఁజేర్చు శ్రేయమది గాదొకో భూపలలామ వెక్కువా,
క్కుల పనియేమి శ్రేయములకున్ మితిలేదు తలంచిచూచినన్ ॥ 245

వ॥ పరమార్థంబైన శ్రేయస్సు సంక్షేపరూపంబునంజెప్పెద. ఏకుండును, వ్యాపియు,
సముండును, శుద్ధుండును, నిర్గుణుండును, ప్రకృతికంటెఁ బరుండును, జన్మ
మృత్యాది రహితుండును, సర్వగతుండును, నవ్యయుండును, బరమజ్ఞానమ
యుండును, నామజాత్యాది వియుక్తుండును, నైన పరమాత్మని నెఱింగిన
జ్ఞానంబు పరమార్థంబైన శ్రేయస్సు. అనిచెప్పినవిని మనంబున సంచలించి

యిదియేమని విచారించు సోవీరపతింజూచి యమ్మహాబ్రాహ్మణుండద్వై
తాంతర్గతంబైన యితిహాసంబుగలదు చెప్పెద వినుమని యిట్లని చెప్పం
దొడంగె ॥ 246

క॥ ఋభు నామధేయుఁడబ్జ, ప్రభవతనూభవుఁడు జ్ఞానభానుఁడగ్ని ।
ప్రభుఁడొకమునిగలఁడతనికి, నభిమతశిష్యుఁడు నిదాఘుఁడనుమునివెలయ్యెన్ ॥

వ॥ పులస్త్యపుత్రుండైన యన్నిదాఘుండు ఋభునకుం బరిచర్యచేసి యతనివలన
నవాప్తజ్ఞానతత్త్వుండయ్యెను, నద్వైతవాసనలేకయున్న గురుండు విచా
రించుచునుండె. అంతంగొంతకాలంబునకు నాశిష్యుండు దేవికానదీతీరంబున
రమ్యోపవన పర్యంతంబును, సకలవస్తు సమృద్ధంబును, పులస్త్యనివాసితం
బునునగు సగరాఖ్యపట్టణంబును నివాసంబుచేసెనంత దివ్యవర్ష సహస్రంబులు
చనిన ॥ 248

సీ॥ గురుఁడు శిష్యునిజూడఁ గోరియప్పరికేగి, 'తద్గృహాద్వారంబుదండనిలువ,
వైశ్వదేవము చేసివచ్చి వాకిటనున్న, ఋభునిం గనుంగొని యభినుతించి ।
యన్నిదాఘుఁడు మ్రొక్కియర్ఘ్యపాద్యములిచ్చి,లోనికిఁదెచ్చి యాసీనుఁజేసి
యన్నంబుభుజియించుఁడనుచుఁ బ్రార్థించిన, నాకునెన్నఁడు కదన్నములుకూడ॥

గీ॥ వనిన మాయింటఁగలవు, పాయసగుడోప, కలితమోదకసాజ్యముఖ్యంబులైన ।
భోజ్యములువెక్క నీచిత్తమునకువచ్చు,వానిఁగరుణించిభుజియింపవలయుననిన॥

క॥ ఇవియన్నియును కదన్నము, లపహితమతి మృష్టమైన యన్నంబిడుము ।
న్నవధూటిఁజూచి యట్టిద, ధవళేక్షణవెట్టుమని, నిదాఘుఁడుపలికెన్ ॥ 250

వ॥ నిదాఘుపత్నియునట్ల శుచియై యలంకరించుకొని మృష్టాన్నంబు వెట్టిన యథే
చ్ఛంబుగా భుజియించి సుఖాసీనుండైయున్న యమ్మునినవలోకించి ప్రశ్న
యావనతుండైనిదాఘుండిట్లనియె ॥ 251

సీ॥ మునినాథతృప్తి యయ్యెనె తుష్టిగల్గెనె యాహారమున మనంబలరెనయ్య ।
యెచ్చోటనునికిపట్టిచ్చోటికరుగఁగాఁ దలఁచినారిప్పు డివ్వలననుండి ।
వచ్చితిరన్న నెవ్వనికినాఁకలిగల దతనికన్నము దిననగునుతృప్తి ।
యాఁకలినాకులే దడుగనేటికిఁ బృథ్వీదవానుచేఁ బార్థివధాతువింక ॥

గీ॥ నాఁకలియుధాతువు జలంబునరిగిపోవ,దప్పియునుబుట్టు మర్త్యబృందమున కెల్ల।
దెలియనాఁకలి దప్పులు దేహులకునె, యవియు రెండును నాకులేవలఘుచరిత॥252

వ॥ క్షుధపుట్టకుండుటం జేసి నిత్యంబుతృప్తియు మనస్సావిష్ట్యంబు తుష్టియనఁబరఁగు.
ఇవిచిత్తధర్మంబులు. పురుషుఁడువీనిం బొరయండు. నివాసంబెచ్చట యెచ్చోటి

కింబోయెద వెచ్చటనుండి వచ్చితివని యడిగితి, వినుము. పురుషుం డాకాశంబు భంగివ్యాపియు, సర్వగతుండును నగుటంజేసి నీవడిగినప్రశ్నం బర్థవంతంబు కాదు. ఎట్లనిన౯బోవుటయు,వచ్చుటయు,నివాసంబునునాకు లేదనిన నిదాఘుండు మ్రొక్కి-పూజించిన నయ్యోగీంద్రుండు యథేచ్ఛంజనియె. నంతసహస్రవర్షం బులు చనినశిష్యునకుం జ్ఞానదానంబు సేయందలంచి ॥ 253

చ॥ ప్రమదమునన్ ఋభుండు నగరంబునకుం జనుదెంచి బాహ్యదే
శమునకువచ్చినంగనలి శఙ్కుధనున్న నిదాఘు౯జూచిని।
క్ష్మముచెపుమయ్య యేకతముగా నిటులుండ౯గనేల యన్నవా
క్యమువిని గారనంబమర౯గా ఋభు౯జూచి నిదాఘుఁడిట్లనున్ ॥ 254

గీ॥ వినుముభూపతి వాహ్యాళివెడలిమగిడి, పురికివడినేగు సమ్మర్దమునకు వెఱచి ।
తొల౯గియున్నాఁడననినయ్యలఘు తేజు౯,డనియెమందస్మితసమంచితాస్యుఁడగుచు॥

క॥ జనపతియెవ్వం డాతని, జనమెయ్యది యనినన డె గజముమీ౯దమహీ ।
జనపతిచూడుము వెంటన్, జనునదిజనమనిన యోగిచంద్రుఁడు పల్కున్ ॥256

క॥ సామజమెయ్యది యెక్కిన, భూమీపతియెట్టివాఁడు పోలింపుమనన్ ।
సామజము క్రింద మీ౯ద్ద, భూమీపతివాహ్యవాహములనెఱు౯గరొకో ॥ 257

వ॥ అనిన యోగీంద్రుం డిట్లనియె ॥ 258

క॥ క్రిందిదిమీ౯దిది యనిపో, లండెలియదునాకు దీనిలావుదెలుపుమీ ।
వందముగగనిన మునికుల, బృందారకనాథుఁ జూచిప్రియముదలిర్పన్ ॥ 259

చ॥ పలుకులుమాని యాఋభునిపై నతఁడొక్క- ముసీంద్రమీ౯దని
ట్లలవడువాఁడురాజు దిగుడై నినువంటిదిసామజంబికం ।
దెలియుమటన్న నయ్యలఘు తేజు౯ డనూనతరప్రబోధుఁడై
యలరుచునిట్లు పల్కు౯బరమాదరవాక్కులనన్నిదాఘుతోన్ ॥ 260

గీ॥ ఇదియునాకుం దెలియదెఱు౯గింపుమిదెనీవు, రాజవేను కుంజరంబనైతి ।
నీవనంగనెవ్వరేననినెవ్వరే, ర్పఱుపుమనిన నతఁడుభయమునంది ॥ 261

వ॥అమ్మహానుభావుని దిగివచ్చి చరణంబులుపట్టుకొని నీవు ఋభుండవుగావలయు నిత
రులకు నీయదై వ్వతసంస్కారంబు కలదే? నీపలుకుల నామానసంబు కలంకం
దేరె. నాభాగ్యవశంబున నిన్నుంగంటినని పలికినఋభుండిట్లనియె ॥ 262

చ॥ పరమవచోవిశేషముల బ్రాహ్మణవర్య ! త్వదీయమానసాం
తరవిచికిత్సవాపెడి కతంబునవచ్చితి నే ఋభుండమున్

సరవినొనర్చునీదు పరిచర్యలుమెచ్చినవాఁడగాన ని
ప్పురికరుడెంచి తెల్పితిఁబ్రబోధవిధం బతిసూక్ష్మవైఖరిన్ ॥ 263

వ॥ అనిచెప్పియూ ఋభుండుచనియె. నిదాఘుండును గురూపదేశవిశేషంబున నద్వైతవాసనా వాసితుండై సర్వభూతంబులనభేదంబునంజూచి ముక్తుండయ్యె. సౌవీరనాయక నీవును తుల్యాత్మరిపుబాంధవుండవై సర్వగతంబైన యాత్మజ్ఞానంబు భజియింపుము. నభంబొక్కటయ్యును సితాసితభేదంబుల భ్రాంతదృష్టులకు భిన్నంబైతోఁచి నట్లొక్కండైన యచ్యుతుండు భ్రాంతులకునానారూపంబులై తోఁచుననిచెప్పిన నారాజుపరమార్థదర్శనుండై భేదదృష్టిని విడిచె. మైత్రేయ ! ఆబ్రాహ్మణుండు జాతిస్మరణాప్తబోధుండై యాజన్మంబున నపవర్గంబు నొందె ॥ 264

చ॥ భరతనరేంద్రవృత్తము శుభస్థితిఁజెప్పినఁ బ్రేమవిన్నన
పురుషులకాత్మ మోహములు పుట్టవు నిర్మలబుద్ధిచెందు సం।
సరణమునందునున్నను బ్రసన్నత ముక్తిఘటించు నంచుభా
స్వరవరకీర్తిశాలియగు శక్తికుమారసుఁడానతిచ్చినన్ ॥ 265

చ॥ జగదుపకారికారి నుతసత్యవచోనిగమామృతాంబుధి
ప్రగుణవిహారిహారి కకురప్రమదాకుచమండలీగళ।
న్నగమదసారిసారి నిబిరీసభుజాపరిఖేల నావితా
భ్రగపరివారి వారిరుహపత్రరుహాపరిభావిలోచనా ॥ 266

క॥ ప్రణమన్నిధానధానా, ర్పణమాప్తినిధానదానరాజద్గజర ।
ఘణగాన, గానవిద్యా, చణ వేణ్వసమానమాన సకృతస్థానా ॥ 267

భుజంగప్రయాతము.

మహానీలశైలేంద్ర మాణిక్య శృంగా
గ్రహార్క్షాంతరావాసరంగన్న నోజ్జా
మహాలోక నాయాత మానుష్యకేష్టా
వహోరస్థలీనిత్య వాసీకృతాబ్జా ॥ 268

గద్య ॥ ఇదిశ్రీ సుభద్రాకరుణాకటాక్షవీక్షాలబ్ధకవిత్వతత్వపవిత్ర వేంకటమాత్య పుత్రకందాళ శ్రీరంగాచార్యకృపాపాత్ర సజ్జనమిత్ర, శ్రీహరిగురు చరణారవింద వందనపరాయణ కలిదిండి భావనారాయణప్రణీతంబైన నీవిష్ణుపురాణంబునందుఁ బ్రియవ్రతుని చరిత్రంబును, అతండు నిజపుత్రులకు సప్త

ద్వీపంబులు పంచియిచ్చుటయు, జంబూద్వీ పేశ్వరుండైన యగ్నీధ్రుని సంతాన ప్రకారంబును, భారతవర్షాది నవవర్ష ప్రమాణంబులును, మేరువు ప్రమాణం బును, జంబూద్వీప ప్రమాణంబును, స ప్తసముద్ర, స ప్తద్వీప ప్రమాణంబు లును, మానసో త్తర చక్రవాళశై ల ప్రమాణంబును, స ప్తపాతాళ ప్రమాణం బులును, నరకలోకవర్ణనంబును, ప్రాయశ్చి త్తంబులును, సూర్యాదినవగ్రహ లోకప్రమాణంబులును, స ప్తఋషిధ్రువమండల ప్రమాణంబులును, సూర్య రథగతి ప్రమాణంబులును, ఉత్తరాయణ దక్షిణాయనగతులును, విష్ణుపద లక్షణంబును, భూతసంప్లవ ప్రకారంబును, గంగావతరణప్రకారంబును, ద్వాదశమాసంబుల సూర్యురథంబు నడచుప్రకారంబును, చంద్రాదిరథగ్రహ ప్రమాణంబును, శింశుమారవర్ణనంబును, భరతునిచరిత్రంబును, హరిణలాల నంబును, జడబ్రాహ్మణ చరిత్రంబును, బ్రాహ్మణ సౌవీరపతుల సంవాదంబును, ఋభునిదాఘు సంవాదంబును, ననుకథలంగల ద్వితీయాంశంబునందు ద్వితీయా శ్వాసము ॥

శ్రీరస్తు.

విష్ణుపురాణము.

భావనారాయణకృతము.

తృతీయాంశము.



ధుర్యనిజనివేదిత

మాధుర్యయుతప్రసాద మహనీయమహా ।

త్వాధరితజాతిఘనసం

బాధ జగన్నాధ శ్రీసుభద్రానాధా ॥ 1

క॥ శ్రోత్రసుఖకారిణియును, బ,విత్రయునగు భరతుకథనువిని, సుస్థితిమై ।
చిత్రముమదికొనరించఁగ, మైత్రేయుఁడుహర్ష సంభ్రమములంబలికెన్ ॥ 2

చ॥ గురుఁడవు నాపయింగలుగు కూరిమిచేసి సమస్తమేదినీ
ధరసరిదంబురాసుల విధంబు భువస్సువరాదిలోకభా ।
స్వరవిపులత్వముల్, రవినిశాచరముఖ్యనవగ్రహర్క్ష సం
చరణమునాగలోకముల చందము చెప్పితి వద్భుతంబుగన్ ॥ 3

వ॥ దేవర్షిదానవాదుల సృష్టియు, చాతుర్వర్ణోత్పత్తియు, నౌత్తానపాది, హైరణ్య
కశిప్వాదుల చరితంబులవింటి, నింక మనువుల మన్వంతరాధిపతుల వినియెద
ననిన శ్రీపరాశరుం డిట్లనియె. 4

గీ॥ ఆఱుమన్వంతరములిప్పుడరిగె వర్త,మానమస్వంతరము సప్తమంబునువ్వె ।
భావిమన్వంతరము లేడునీవువీనిఁ, దెలియుమిపుడన్నియును నీకుఁదేటపరుతుఁ॥ 5

వ॥ ప్రథమమనువు స్వాయంభువుండు, ద్వితీయమనువు స్వారోచిషుండును,
అందు నీశ్వరశర్వరి, వపుముఖులు సప్తఋషులు, చైత్రకింపురుషాదులగు
స్వారోచిష పుత్రులురాజులు. తృతీయమను వుత్తముండు, ఆమన్వంతరంబు
నందు సుశాంతినామకుండింద్రుండు, సుధామలు, సత్యులు, శివులు, ప్రతర్ద
నులు, వనవర్తులు ననైదు దేవగణంబులు, వసిష్ఠపుత్ర లేడ్వురు సప్తర్షులు,
అజాదులైన యుత్తమమనుపుత్రులు రాజులు. చతుర్థ మనువు తామ

నుండు, ఆమన్వంతరంబునందు సత్యాశ్వాదులు సప్తవింశతి దేవగణంబులు. శిబి నామధేయుండింద్రుండు, జ్యోతిర్ధామాదులు సప్తర్షులు, నరఖ్యాత్యాదులైన తామస మనుపుత్రులు రాజులు. పంచమ మనువు రైవతుండు. ఆమన్వంతరంబునందు మను నామధేయుండింద్రుండు.ఆమితాభవైకుంఠాదులు చతుర్దశ దేవగణంబులు. హిరణ్యరోమాదులు సప్తర్షులు. జలబంధాదులు రైవతపుత్రులు రాజులు. స్వారోచిషోత్తమ తామస రైవతులు నల్వురును ప్రియవ్రతాన్వయసంభవులు. ఆ ప్రియవ్రతుండు విష్ణుదేవు నారాధించి యాత్మవంశసంభవుల నలువురిని మన్వంతరాధిపతులం బడసె. ఆఱవమనువు చాక్షుషుండు. ఆ మన్వంతరంబునందు మనోజవాహ్వయుండింద్రుండు. ఆర్య ప్రసూతాదులు పంచదేవతాగణంబులు, సుమేధాదులు సప్తర్షులు. ఊరు, పురుప్రముఖ చాక్షుష పుత్రులు రాజులు. సప్తమమనువు సూర్యపుత్రుండు శ్రాద్ధదేవుండైన వైవస్వతుండు. ఈ మన్వంతరంబునందు ఆదిత్యవసురుద్రాదులు దేవతలు, పురందరాఖ్యుండింద్రుండు. వసిష్ఠకశ్యపాత్రి జమదగ్ని భరద్వాజ, గౌతమ, విశ్వామిత్రులు సప్తర్షులు. ఇక్ష్వాకుదృష్ట శర్యాతి సరిష్యంతనాభాగవరుణ వృషద్రధ సుమంతులు వైవస్వత పుత్రులు రాజులు. అశేష మన్వంతరంబులయందును ననుపమయగు విష్ణుశక్తి సతోద్రిక్తమై స్థితియందు దేవత్వంబుచేత నధిష్ఠించియుండు. 6

క॥ వింతగ స్వాయంభువమ, న్వంతరమున యజ్ఞుఁడనఁగ హర్షమున రమా ।
కాంతుఁ డవతారమొందెన, దాంతదురంతాసురప్రతతితల్లడిలన్ ॥ 7

వ॥ అక్కాలంబున నార్యాంక మానసులన, దేవతలుపుట్టి మఱియును. 8

గీ॥ వినుము తుషియందు విష్ణుండుస్వారోచి, షాంతరమున, నజితుఁడనఁగఁబుట్టుఁ ।
దుషితదేవగణముతో దుష్టదైత్యసం, తతులకెల్ల గుండెతల్లడిలఁగ ॥ 9

క॥ ఉత్తమమనుకాలమునఁ బ్ర, సత్తిదనర శ్రీవిభుండు సత్యుండనఁగా ।
నుత్తమయగు సత్యకుసం, పత్తివెలయఁబుట్టి ధర్మపద్ధతినడపన్ ॥ 10

క॥ తామసమనువేళ, జగ, త్స్వామిరమావిభుఁడుపుట్టి సాధ్యకు ధర్మ ।
శ్రీమించహరియనఁగను, ద్దామవిశద కీర్తిలతలు ధరణింబర్వన్ ॥ 11

క॥ రైవతమన్వంతరమున, శ్రీవనితావల్లభుఁడు హరియనఁగఁబుట్టిన్ ।
దేవగణంబులతో, సం, భావనసంభూతియందు మహిమదలిర్వన్ ॥ 12

మ॥ తనువైకుంఠుఁడనన్వికుంఠకు సముత్కర్షంబునంబుట్టిన
స్వనజాతాక్షుఁడు చాక్షుషాంతరమునన్ వైకుంఠసంజ్ఞామరుల్ ।

ఘనభ క్తింభజియించ దానవచమూగర్వాంధకారంబులె
ల్లనుజెల్లాచెదరైసనన్ బటుతరోల్లాస ప్రతాపంబుతోన్ ॥ 13

క॥ వైవస్వతమనువేళర, మావల్లభుఁడదితికిని సమాహితచిత్త।
శ్రీవెలయు కశ్యపునకుందా, వామనుఁడై జనించె నవ్యప్రతిభన్ ॥ 14

సీ॥ విదళించె నేదేనిసదమలాంగుష్ఠన ఖాంకురాగ్రమున బ్రహ్మాండభాండ।
మోలించెనేదేని, యురుసహస్రాబ్జోదజ్జాతజాత మనోంబుజాతతుష్టిఁ।
దేలించెనేదేని దివిషత్తరంగిణీ త్రిపవణంబుల సప్తఋషిజటాలిఁ।
గళగూర్చెనేదేని లలితప్రభావ్యాప్తినౌత్తానపాది మాళ్యగ్రమణుల ॥

గీ॥ నట్టిశ్రీపాదపద్మముదగ్రలీల, ముజ్జగములఁద్రిధాన్యస్తముగ ఘటించి।
బలిని వంచించి భువనముల్జలజనేత్రుఁ, డిందమనియిచ్చెమగుడఁబురందరునకు ॥

క॥ అరయంగానీమన్వం, తరములనేడింటఁ బద్మనయనునిమూర్తుల్।
ధరణిపయిఁబుట్టి ప్రజలం, బరిపాటింబ్రోచువృద్ధిఁబరఁగుచునుండున్ ॥ 16

క॥ కుశలగతి జగములందున, నిశము ప్రవేశించియుండు నిశ్చయముగ స।
ర్వశరణ్యుఁడిట్టులగుట, న్వీశిధాత్వర్థంబుసుమ్ము విష్ణుఁడుతలఁపన్ ॥ 17

చ॥ మనువులుదేవతల్ ఋషులుమానవనాయకులింద్ర లిందఱున్
వనజదళాక్షునంశములు, వాక్కులనఁ బనియేమిపద్మలో।
చనుఁడెజగంబులన్నియును సందియమందఁగనేలయన్ననో
మునివర భావిమన్వధిపముఖ్యులఁజెప్పుమటన్ననిట్లనున్ ॥ 18

ఉ॥ త్వష్టతనూజ సంజ్ఞయనఁదామరసాప్తునిదేవి, సద్వ్రితో
త్కృష్టచరిత్ర, వల్లభునిదీప్తికి నోర్వక, యాత్మయోగవి।
స్పష్టవిభూతిఛాయయను భామనొకర్తసృజించిభర్తకున్
శిష్టతసేవచేయుమనిచెప్పి తపంబొనరింపఁబోయినన్ ॥ 19

ఉ॥ ఛాయయుమాయయేర్పడక సారసబంధుని సేవయెప్పుడున్
బాయకసేయుచుండె, భయభక్తినయంబు లెలర్పనంత భ।
వ్యాయతితోనపత్యముల, నర్హవిధంబునఁగాంచ దివ్యతే
జోయుతమూర్తులంబెనుచుచుం బరిపాటి వసించియున్నెడన్ ॥ 20

వ॥ ఇట్లు శనైశ్చరుండును, మనువును, తపతియునను నపత్యత్రయంబుఁగాంచి ॥

క॥ మనువును, యముఁడును, యమునయు
ననుమువ్వురగాంచిచనియె, నాసంజ్ఞయ, ము।

న్ననయమునఁ గొంతకాలము,
చనఁగ, యమునిసవతితల్లి శపియించుటయుఁ ॥ 22

వ॥ ఇవ్విధంబున ॥ 23

గీ॥ ఛాయ జముని శపింపనాచంగమరసి, సంజ్ఞకాదని మదినెన్ని చండకరుఁడు ।
పోయికనుగొనెనపుడు తపోవనమునఁ, గొదమగోడిగయైయున్న గూర్మిసతిని ॥

శా॥ అశ్వాకారముప్రూని యాత్మతనుదివ్యచ్ఛాయపర్వంగ, స,
ప్తాశ్వుండంచితపంచబాణవిశిఖవ్యాలీఢుఁడై యప్పుడ ।
య్యశ్వంజేరి తదీయభవ్యవదనంబాసక్తిఁ జుంబించెఁదా,
శశ్వద్విస్ఫుటహేషికాధ్వనుల, నాశాభిత్తికంపిల్లఁగన్ ॥ 25

వ॥ పరమపతివ్రతాశిరోమణియైన నాసంజ్ఞయు నిజాంతఃకరణప్రవర్తనంబు ప్రమాణంబుగా నక్కుహనాహాయంబు సప్తహాయుండయని యంగీకరించి నిలిచె నీతండును ననంగవశంపదుఁడై తురంగజాతిచేష్టలు కొన్ని నడిపి మావు హత్తినన త్తటింజరమధాతుద్రవోద్గమంబయ్యె. అందువలన రూపసంపన్నులగు పుత్రులిద్దఱు నాసత్యులనంబుట్టి స్వర్గలోక వైద్యులైరంత ॥ 26

క॥ తమతమ మునుపటిరూపులు, సముదారక్రీడఁదాల్చి జంపతులుసము ।
ద్యమమున నిజవసతికిఁజని, రమితప్రతిభాసమగ్రులగుచు మునీంద్రా ॥ 27

సీ॥ తనతనూభవకు, హితముచేయమదిఁగోరి, ఘనుఁడైన యావిశ్వకర్మ, కమల
బంధునిఁగరసానఁబట్టి యష్టమభాగ, మరుగవైష్ణవతేజమైననదియుఁ ।
బుడమిపైఁబడియు రాపొడియైన నదిగూర్చి, పూఁదెగాఁగరఁ గనాపూఁదెలోనఁ,
గొంతదానవకులధ్వాంతార్కనిభమైన, చక్రంబుచేసి శ్రీజానికిచ్చెఁ ॥

గీ॥ గొంతశూలంబుచేసి భర్గునకునిచ్చెఁ, గొంతశక్తిగఁజేసి యగ్గుహునకిచ్చెఁ ।
గొంతసురకోటులకునెల్లఁ గోరునాయు, ధములనిర్మించియిచ్చె నయ్యమరశిల్పి ॥

వ॥ ఛాయాపుత్రుండైన మనువు పూర్వమనుసవర్ణుం డగుటంజేసి సావర్ణియనం బరఁగి యష్టమమనువగు. ఆమన్వంతరంబున నమితాభాదు లేకవింశతిదేవ గణంబులు. దీప్తిమంతుండు, గాలవుండు, రాముండు, కృపుండు, అశ్వత్థామ, వ్యాసుండు, ఋష్యశృంగుండు వీరలు సప్తర్షులయ్యెదరు. 29

సీ॥ ఏవీరవరుఁడు మహేంద్రాదులజయించి, సకలలోకములకు స్వామియయ్యె ।
నేకర్మఠుఁడునిరుత్సేకుఁడై శాస్త్రోక్తి, నఖిలాధ్వరంబులు నాహరించె ।
నేపుణ్యుఁడధికసుశ్రీపటుత్వమును బ్రా, హ్మణభక్తియుక్తిచే నతిశయిల్లె।
నేవదాన్యాగ్రణిశ్రీవధూనాథుఁడు, కవలీల భువనత్రయంబునిచ్చె ॥

గీ॥ నట్టివై రోచని, ప్రసన్నహరికటాక్షు, మాలికాలాలనమునఁ బాతాళవసతి।
నుండితదనుగ్రహమునఁబొంపొందనింద్రుఁ, డగుచు, సావర్ణి కాలంబునందువెలయు ॥

వ॥ విజరో ర్వరివ స్థిరోత్నకాదులు సావర్ణిపుత్రులు రాజులుకాఁగలరు. వినుము ॥

గీ॥ వర్ణ నీయుండు దక్షసావర్ణియనఁగ, ఘనుఁడునవముండు, మనుపుసస్మ్రనివ రేణ్య।
సురలుపారమరీచ్యాదుల రయఁబదిగ, ణంబులద్భుతుఁ డింద్రుఁడున్న తినివెలయు॥

వ॥ సవనుండును, ద్యుతిమంతుండును, భవ్యుండును, వసుండును, మేధాతిథియు, జ్యోతిష్మంతుండును, సవ్యుండును సప్తర్షులయ్యెదరు. దృష్టకేతు, దీప్తికేతు, పంచహస్త, నిరామ, పృదుశ్రవుఁ ప్రముఖులు దక్షసావర్ణిపుత్రులు రాజులయ్యెదరు. దశమమనువు బ్రహ్మసావర్ణి. సుధామ విరుద్ధాదులు సప్తదేవ గణంబులు. శాంతినామధేయుండింద్రుండు. హవిష్మత్ప్రభృతులు సప్తర్షులు. నాభాగాదులు పదుంద్రు బ్రహ్మసావర్ణిపుత్రులు రాజులుకాఁగలరు. పదనొకొండవ మనువు ధర్మసావర్ణి. విహంగమ, కామగమాదులు లేక త్రింశద్దేవతాగణంబులు. వృష నామధేయుండింద్రుఁడు. ఈశ్వరాగ్ని తేజోవపుష్మంతులు సప్తర్షులయ్యెదరు. సర్వత్రగ, సర్వధర్మ, దేవతానీకాదులు ధర్మసావర్ణిపుత్రులు రాజులు. పండ్రెండవమనువు రుద్రపుత్రుండైన రుద్రసావర్ణి. ఋతుధామాఖ్యుండింద్రుండు. హరితరోహితాదులు పంచదశదేవగణంబులు. తపస్వి, సుతప, తపోమూర్తి, తపోరతి, తపోద్యుతి, ధ్రుతి, తపోధనులన సప్తర్షులయ్యెదరు. దేవవ, దుపదేవాదులు రుద్రసావర్ణిపుత్రులు రాజులుకాఁగలరు. త్రయోదశమనువు రౌచ్య నామధేయుండు. సుత్రామ, సుశర్మ, సుధర్మాదులు, త్రయస్త్రింశద్దేవగణంబులు. దివస్పతినామధేయుండింద్రుండు. చాక్షుష, పవిత్ర, కనిష్ఠ, భ్రాజక, వాచావృద్ధాదులు సప్తదేవగణంబులు. అగ్ని, బాహుశుచి ప్రముఖులు సప్తర్షులు. జైరుంభ, హితబుద్ధ్యాదులు భౌవుర్యపుత్రులు రాజులు నగుదురు. ఇది చతుర్దశమన్వంతర ప్రకారంబు. 33

చ॥ వినుము చతుర్యుగాంతమున వేదములన్నియు విప్లవంబు నొం,
దినఁ గృతవేళఁ దొంటిగతి నేర్పునవాని వసుంధరాస్థలిన్ ।
బనుపడఁజేయ సప్తఋషిమండలి తానయియుండు పద్మలో,
చనుఁడు చతుర్దశాఖ్యగల సర్వమనుప్రవరాంతరంబులన్ ॥ 34

క॥ ప్రతికృతయుగమున వసుధన్, జతుఃతమను వుదయమందు సమ్యగ్ధర ।
ప్రతిపాలకులగుదురు, తత్సుతులు తదన్వయము వెలయు సూనృతలీలన్ ॥ 35

క॥ సురలు హవిర్భాగములా, దరమునఁ గైకొండ్రు సవనతంత్రంబుల భా ।
సురులై మన్వంతరములఁ, బరిపాటినొయ్యయుజూకపటలి యలరఁగాన్ ॥ 36

వ॥ ఇంద్ర, దేవ, సప్తర్షి, మను, మనుపుత్రులు మన్వంతరాధికారులుగా నెఱుంగుము. ఇట్లు చతుర్దశమన్వంతరంబులు సహస్రయుగపర్యంతంబగు నొక్కదివసంబగు. అదియొక్కొక్క కల్పంబనంబరఁగు. రాత్రియుఁ దావత్ప్రమాణమై వర్తిల్లు. 37

చ॥ కమలజుఁడౌ, రమాపతి జగంబులుమూఁడును మ్రింగి, శేష తల్పమున లయాంబురాశిసలిలంబులపైఁ బవళించి, తన్నిశాం।
తమునఁ బ్రబుద్ధుఁడై సుజనతత్పరతన్ భువనాళిఁ దొంటి చందమున సృజించు, రాజసగుణప్రచురీభవదాత్మతంత్రుఁడై॥ 38

క॥ మనువులు ఋషులింద్రుండును, మనుపుత్రులు దివిజులును రమావిభునంశం।
బనుపమసతోద్రిక్తం, బనియెఱుఁగుము నీమననునార్యప్రణుతా॥ 39

వ॥ చతుర్యుగంబులందు నీవిష్ణుదేవుండు స్థితి వ్యాపారలక్షణుండై యుగవ్యవస్థలు నడుపు. కృతయుగంబునఁ గపిలాది రూపధారియై సర్వభూతహితరతుండై, విమలజ్ఞానదానంబు సేయు. త్రేతాయుగంబునఁ జక్రవర్తి స్వరూపంబున జగద్రక్షణంబు సేయు. భూత, భవిష్య, ద్వర్తమానకాలంబుల జగంబులు రక్షించు. మైత్రేయ! మన్వంతరంబులు చెప్పితి నింక నేమి చెప్పవలయునని న గురువునకు శిష్యుం డిట్లనియె॥ 40

క॥ వేదవ్యాసమునీంద్రుఁడు, వేదద్రుమమేవిధమున విభజించెఁదదీ।
యాదృతశాఖలవెన్ని, శు,భోదయుఁడతఁడెన్ని మారులుదయించె మహిన్॥ 41

క॥ హరిపుట్టించు జగంబులు, హరియందును నిలుచుఁ బొలియుహరివలననెయా।
హరికన్నసృష్టి రక్షణ, హరణములకులేదు కారణాంతరమరయన్॥ 42

వ॥ అనియడిగిన శ్రీపరాశరుం డిట్లనియె॥ 43

క॥ వేదతరువునకు, శాఖా, భేదములు సహస్రముల వి పేరొక్కనిచెప్పన్।
గాఁదరమెవ్వరైనఁ జెప్పెద, నాదృతి సంక్షేపమున మహాత్మతెలియన్॥ 44

గీ॥ తామరసలోచనుఁడు, ప్రతిద్వాపరమున, నతులితప్రభ, వ్యాసుఁడై, యవతరించి।
యేకమగు వేదరాశి ననేకభంగి, వెలయఁజేయు జగద్ధితకలనఁ గూర్చి॥ 45

క॥ బలవీర్య బుద్ధితేజము, లలవడ వల్పములు మానవాదులకనియ।
య్యలఘుండు వేదభేదము, లెలమినొనర్చెం, దదీయహితమతియగుచున్॥ 46

వ॥ వేదంబులు విభజించి, విస్తరించుటంజేసి వేదవ్యాసుఁడన వాసుదేవుండు వెలయు. వినుము. ఈ వైవస్వతమన్వంతరంబున నిరువదియెనిమిదిమార్లు వేదంబు

మహర్షులచేత వ్యస్తంబయ్యె. ఈ వైవస్వతమన్వంతరంబున ద్వాపరయుగంబుల నిరువైయెనమండ్రు వ్యాసులుచనిరి. ప్రథమంబుద్వాపరంబున స్వాయంభువుండు తానవేదంబువ్యస్తంబుచేసె. ద్వితీయద్వాపరంబునఁ బ్రజాపతి వ్యాసుండయ్యె. తృతీయద్వాపరంబున శుక్రుండు, చతుర్థద్వాపరంబున బృహస్పతి, పంచమద్వాపరంబున సవిత, షష్ఠద్వాపరంబునఁ బ్రభువైన మృత్యువు సప్తమద్వాపరంబున నింద్రుండు, అష్టమద్వాపరంబున వసిష్ఠుండు, నవమద్వాపరంబున సారస్వతుండు, దశమద్వాపరంబున త్రిధాముండు, ఏకాదశంబునఁ ద్రివృషు, ద్వాదశంబున భరద్వాజుండు, త్రయోదశంబున నంతకుండు, చతుర్దశంబున ధర్ముండు, పంచదశంబునఁ ద్రయ్యారుణుండు, షోడశంబున ధనంజయుండు, సప్తదశంబునఁ గృతంజయుండు, అష్టాదశంబున ఋణంజయుండు, తదనంతరంబు భరద్వాజుండు, తదనంతరంబ గౌతముండు, తదనంతరంబ హార్యాత్మ, తదనంతరంబవేనుఁడు, తదనంతరంబవాజశ్రవుండు, తదనంతరంబసోముండు, తదనంతరంబ శుష్మాయణుండు, తదనంతరంబ తృణబిందుండు, తదనంతరంబ ఋక్షుండు, తదనంతరంబ వాల్మీకి, అవ్వల,నస్మజ్జనకుండైన శక్తి, తదనంతరంబ నేను, నాతరువాత జాతకర్ణుండు, అవ్వల కృష్ణద్వైపాయనుండు. ఈ యిరువదియెనమండ్రును నతీతవ్యాసులు. వీరిచేత వేదంబు నాలుగు విధంబుల ద్వాపరాదులయందు విభజింపంబడియె వినుము॥ 47

క॥ భావిద్వాపరమున, సం, భావితుఁడగు ద్రోణసుతుఁడు భాసిలువ్యాసుం।
డై, వేదచయము విస్మృత, మై, వెలయింపఁ గనుభూసురాన్వయతిలకా ॥ 48

సీ॥ ప్రణవాఖ్యమేకాక్షరము బృహత్వముబ్రుంహ, ణత్వమ్ముగలకతన న్మనీంద్ర,
బ్రహ్మంబుసుమ్మంది బరఁగు భూర్భువరాది, సప్తలోకంబులు సకలవేద।
తతియుసర్వంబును దాదృక్ప్రిభావసం,భావిత, మది వాసుదేవరూప,
మక్షయ్యమధికగుహ్యాను జగదుత్పత్తి,రక్షణనాశకారణముయోగ ॥

గీ॥ సాంఖ్యనిష్ఠాపరులకు శాశ్వతపుసుగతి, యమృతమాద్యంతరహిత మనంతమజర।
మట్టిహరిరూపకి ప్రణవాభిధాన, మానిత బ్రహ్మమునకు నమస్కరింతు ॥ 49

వ॥ ఆప్రణవంబు నందునున్న ఋగ్యజుస్సామాథర్వణవేదంబులు సర్వాత్మకుండగు పుండరీకాక్షుండుతాన వేదంబులు శాఖలునై విభజింపంబడియె ॥ 50

క॥ ఆదిని,వేదంబుచతు, ష్పాదంబై శతసహస్ర పరిమితమై లో।
కాదృతమైవెలుగొందుశు, భోదయతన్ సకలసన్నుతోన్నతచరితా ॥ 51

వ॥ తదనంతరంబ సర్వకామధుకైకనయజ్ఞంబయ్యె. అంతమత్పుత్రుండైనవ్యాసుండిరువైయెనిమిదవ ద్వాపరంబునఁ జతుష్పాదంబగువేదంబు ఋగ్య జుస్సామా

ధర్వణరూపంబుల నాలుగుతెఱం గులుగా విభజించె. ఆకృష్ణద్వైపాయనుండు సాక్షాన్నారాయణుండుగా నెఱుంగుము. అతండు దక్కనన్యులకు నపార భారతసాగరంబు నిస్తరింప శక్యంబే. ఆవ్యాసుండు బ్రహ్మచేత నియుక్తుండై వేదంబు నాల్గుతెఱంగుల విభజించి శిష్యులంజదివించె. తత్ప్రకారంబు వినుము ॥ 52

సీ॥ శమదమప్రతిభావిశాలుండుపైలుండు, కృతమతిఁజేసి ఋగ్వేదపఠన ।
సద్గుణాయనుఁడు వైశంపాయనుఁడు,శుభా,యతి,యజురామ్నాయమధిగమించె।
వినుతనిష్కామిజైమిని మునిస్వామిసం, భావనానియతి సామముపఠించె ।
మహనీయతరమహామతిమంతుఁడు సుమంతుఁ, డధిక ప్రభ,నథర్వమధిగమించె॥

గీ॥ రోమహర్షణతనయుండురుచిరవినయుఁ, డతులితఖ్యాతుఁడౌసూతుఁడలపురాణ ।
సహితసకలేతిహాసముల్ చాలఁజదివె, నట్టియవ్యాసకరుణా కటాక్షమహిమ ॥

వ॥ వేదంబులయందు యజుస్సులచేత యజుర్వేదంబును, ఋక్కులచేత ఋగ్వేదంబును సామంబులచేత సామవేదంబును, నథర్వంబులచేత నథర్వవేదంబును నయ్యె. అయ్యథర్వంబు రాజులకు సర్వకర్మ సాధనంబయ్యె. ఇట్లు వేదవ్యాసుండు వేదకాననంబును జతుర్విధంబుగా విభజించె. అందుపైలుండు ప్రథమంబు ఋగ్వేదంబు నింద్ర ప్రమతికినిచ్చె. ఆయింద్రప్రమతి భాష్కలునకిచ్చె. ఆభాష్కలుండు బోధ్యాదులైన శిష్యులకిచ్చె. అబోధ్యాదులవలన యాజ్ఞవల్క్య పరాశరులు గ్రహించిరి. ఇట్లుశాఖోపశాఖల ఋగ్వేదంబువెలసె. ఆయింద్రప్రమతి నిజపుత్రుండైన మండూకేయునిం జదివించె. అతనిశిష్యప్రశిష్యులవలన విస్తరిల్లె. అతనిపుత్రుండు వేదమిత్రుండు ముద్గల, గోముఖ, వాచ్య,శాలీయ, కౌశికులను శిష్యపంచకంబునకు సంహితా పంచకంబుఁజెప్పె. ఇవ్విధంబున ఋక్కులు బహువిధంబులై కీర్తితంబులయ్యె ॥ 54

క॥ మునివరవైశంపాయన, మునివరుఁడు యజుర్నిగమము మునుపిరువదియే ।
డనుపమశాఖలుగావిం,చి, నయంబొప్పఁగనొ సంగెశిష్యుల కెల్లన్ ॥ 55

సీ॥ మునివరుల్తొల్లి సమూహమైమేరుభూ, ధరకూటముననుండి తమరుచేసి ।
రొక్కమర్యాద శిష్యులఁగూడియే, ఋషి,యైన నెచ్చోటకునరిగె నేని ।
యతనికిసప్తరాత్రాం తరంబున,బ్రహ్మ, హత్యవాటిలునని యదియెఱింగి ।
మునులెవ్వరెచ్చోటికిని బోవరంతవై, శంపాయనుఁడు శిష్యసమితితోడ ॥

గీ॥ నచ్చటికిఁబోయియవశాత్తుఁడగుచునపుడు, స్వప్రియునినొక్కబాలకుచరణతాడ।
నాభినిహతునిఁజేసిననాకృణంబె, భవ్యునకునాయనకు వచ్చెబ్రహ్మహత్య ॥ 56

క॥ మునిపతివైశంపాయనుఁ, డనుసయమున శిష్యవరులనను, "సద్వ్రితమీ ।
రొనరింప వలయునాకున్, బనుపడనీబ్రహ్మహత్య పాసెడురొఅకున్" ॥ 57

వ॥ అని గురుండు చెప్పిన ॥ 58

క॥ నిరుపమమేధానిధిభా, స్కరతేజుఁడు వారిలోనచతురుఁడు ప్రజ్ఞా ।
చరణుండు యాజ్ఞవల్క్యుఁడు, గురునకునిట్లనియె మెండురోను సద్భక్తిన్ ॥ 59

గీ॥ అల్పతేజులతి క్లిష్టులైనవీరి, చేతనేమగు చేసినచేయఁదగుదు ।
నేనయనిపూనిపల్క- నమ్మానివరుఁడు, పలెఁగోపారుణానన పద్ముఁడగుచు॥ 60

క॥ ద్విజవరుల, ధిక్కరించుటఁ, బ్రజనితమైయిపుడు ఘోరపాపమునిన్నున్ ।
భజియించెఁదొలఁగి పొమ్ము,క్కజముగమూచదువు మగుడగానిచ్చియనన్ ॥ 61

చ॥ గురుఁడనినీకు నే హితముగూర్చి యొనర్చెదనన్న నిట్టిని
ష్ఠురతరభాషలాడెదవు చొప్పడునే భవదీయవేదవా।
గ్భరణముదీనిఁగొమ్మనుచుఁ గ్రక్కునఁ గ్రక్కినర క్తసిక్తభీ
కరయజురాగమంబుఁగొనెఁ గ్రమ్మరనాముసిసార్వభౌముఁడున్ ॥ 62

వ॥ ఇట్లు గురునిముందరం గ్రక్కినయజుస్సులు తిత్తిరిరూపంబున శిష్యులు గ్రహించి వారలు తైత్తిరీయులనంబరఁగిరి, గురుప్రేరితులై యధ్వర్యులు బ్రహ్మహత్యా వ్రతంబుచరించి రంతయాజ్ఞవల్క్యుండు స్వేచ్ఛంజని యజుస్సులభిలషించి ప్రాణాయామపరాయణుండై, యాదిత్యునుద్దేశించి యిట్లని స్తుతియించె ॥ 63

సీ॥ సకలవేదాత్మమోక్షద్వారభూతదీ, వ్యత్తేజసీకివేవందనములు ।
సోమాగ్నిభూతసాహస్రతేజోధారి, భాస్కరనీకివే ప్రణతితతులు ।
కాలస్వరూపయక్షురరూపవిష్ణుస్వ, రూపకనీకివేమ్రొక్కుగములు ।
సురపితృరక్షణోత్సుకహిమ ఘుర్మాంబు, కారి,నీకివె నమస్కారచయము॥

గీ॥ లంధకారాపహరణ, లోకాధినాథ, సర్వకామఘుర్ణ, విశ్వప్రపంచ ।
కారణ,పవిత్రకిరణౌఘధారి,యభ్ర, మణియైనర్చెదనివెప్రణామములునీకు॥64

క॥ నీవుదయింపక, సత్క-,ర్మావళికి జనుండయోగ్యుఁ డఖిలాంబువులుం ।
గావుపవిత్రములట్టి శు,భావహునకు నీకొనర్తు నభివందనముల్ ॥ 65

క॥ నీకిరణంబులుసోఁకిన, లోకంబుపవిత్ర మగునులోకనయన, పు ।
ణ్యాకరుఁడా తండెవ్వఁడు, నీకమనీయాంఘ్రి భక్తినిగతుఁడు తలఁపన్ ॥ 66

గీ॥ అమృతమయవాజు లేదేవుహైమరథముఁ, దాల్చిదుర్గమగగన పథప్రచారఁ ।
చారువైఖరిఁదిరుగునా సకలలోక, లోచనునినిన్నుఁ గొలుతుసుశ్లోకచరిత॥ 67

వ॥ సవిత, ర్యుండు, భాస్కరుండు, వివస్వంతుండు, ఆదిత్యుండు, దేవాద్యాది భూతుండనునైన నీకు నమస్కారంబు ॥ 68

లయగ్రాహి ॥

సూర్య తిమిరోన్నమదహార్యభిదురీభవద వార్యచటులోగ్రతరధుర్యవిలసద్భా ।
గర్యభుజగాధిపతిధార్యసురసంచయవిదార్యసమరూపబలధైర్యసుత సంజ్ఞా ।
భార్యనిజకృత్య సురకార్య నిగమాంతసువిచార్య జగదర్చన కదర్యగుణరక్తా ।
వర్యహరణప్రవణశౌర్యనలినీ సుఖదచర్య సతతప్రణమధార్యనినుఁగొల్తున్॥ 69

చ॥ అనియసియంతభక్తి నిగమార్థములన్వినుతించు యాజ్ఞవ
ల్క్యునికిఁబ్రసన్నుఁడై పలికెనుగ్రమయూఖుఁడు వాజిరూపుఁడై ।
మునివర యేమిగోరితి వమోఘముగా నొనగూర్తునీవుగో
రినపనియన్న నన్నయవరిష్ఠుఁడు చేతులుమోడ్చి యిట్లనున్ ॥ 70

సీ॥ నలినాప్త మద్గురునకు లేనియాజుష, సంహిత మీకటాక్షముననాకుఁ ।
గావలెనని నినాకపటవాజితనూధ, రుఁడు యజుస్తతులు విప్రునకునొసఁగె ।
నమ్మునీంద్రుండు శిష్యవరులఁ జదివించె, వాజిసూక్తపఠనవశతవారు ।
వాజినులనఁగ భూవలయమునఁ బ్రసిద్ధు,లైరికణ్వాదుల య్యాగమంబు ॥

గీ॥ కొలఁదివారఁబదేను శాఖలుగఁజేసి, రనఘులగు యాజ్ఞవల్క్యశిష్యవరులుర్వి ।
నెగడఁజేసిరి మిగుల నన్నిగమమహిమ, మానితాచార మైత్రేయమౌనిపర్య॥71

క॥ జైమినిముని భేదించెన్, సామనిగమతరువుఁబెక్కుశాఖలుగఁదదీ ।
యామితమహిమమువిను,చే, తోమోదమునిండఁగ్రమముతోమునినాథా॥ 72

వ॥ జైమునిముసీంద్రుండు సుమంతునిఁ, దత్పుత్రుని సుపార్శ్వని, నొక్కొక్క సంహితఁజదివించె. తత్పుత్రుండు సుకర్మ్మండు సహస్రసంహితాభేదంబుచేసె ఆసుకర్మ్మని శిష్యులు హిరణ్యనాభ, కౌసల్య, పౌష్పింజప్రముఖులైన యుదీచ్యసహస్ర సంహితలు గ్రహించి సామగాతలైరి. హిరణ్యనాభునివలనఁదచ్ఛిష్యులు లోకాక్షి, కాధుకి, కర్మ్మంధి, లాంగలి, కుష్మందిప్రముఖులు సంహితలు గ్రహించిరి. వారిశిష్య ప్రశిష్యులవలన బహుసంహితలు ప్రవర్తించె॥

గీ॥ ధర్మ్మనిరత యథర్వవేదమునుమంతుఁ, డాత్మ్మశిష్యుఁగబంధునినధిగమింపఁ ।
జేసె నాతండు చదివించె శిష్యదేవ, దర్శ్మ, నాతఁడు పథ్యకుఁదగఁగఁజెప్పె ॥

వ॥ దేవదర్శశిష్యులు మేధ, బలి, బ్రిహ్మ, శాల్మాయని, పిప్పలాద ప్రముఖులు చదివిరి. పథ్యశిష్యులుజాజలికాముదాది శౌనకులు ముగ్గురును సంహితలు చదివిరి. శౌనకుండు రెండు సంహితలుచేసె. ఒక్క సంహితబభ్రునకును, రెండవ సంహిత సైంధవునకునిచ్చె. సైంధవుండు రెండుగా భేదించి ముంజకేశనఋత్రుల కిచ్చె. మఱియు నాంగీరసప్రిముఖు లనేక శాఖలుచేసి రిది యథర్వప్రికారంబు॥

గీ॥ అంచితాఖ్యానములునుపాఖ్యానములన, గాధలవిశాలతాఖ్యాతి గలపురాణ।
సంహితలుచేసిరోమహర్షణసుతునకు, సూతునకుఁజెప్పెవ్యాసుఁడస్తోకమహిమ॥

వ॥ సుమంతుండును, అగ్నివర్చుండును, మిత్రాయువు, శాంశపాయనుండు, అకృత వ్రణుండు, సావర్ణియునన నార్వ్వురు సూతునిశిష్యులు పురాణంబులు, సంహితలుచదివిరి. కాశ్యపి, శాంశాయన, రోమహర్షణియును సంహితాత్రయంబు చదివిరి. బ్రాహ్మంబు, పాద్మంబు, వైష్ణవంబు, శైవంబు, భాగవతంబు, నారదీయంబు, మార్కండేయంబు, ఆగ్నేయంబు, భవిష్యత్పురాణంబు, బ్రహ్మకైవర్తనంబు, లైంగంబు, వారాహంబు, స్కాందంబు, వామనంబు, కార్మంబు మాత్స్యంబు, గారుడంబు, బ్రహ్మాండంబు, అనునష్టాదశపురాణంబులు సర్గ ప్రతిసర్గ, వంశ, మన్వంతర, వంశానుచరితంబులు తెలుపుచుండు. మైత్రేయా! ఇప్పుడు నీకుఁజెప్పు నిప్పురాణంబు వైష్ణవంబను మూఁడవ పురాణంబు. ఇందు సర్గ, ప్రతిసర్గ, వంశ, మన్వంతర, వంశానుచరితంబులయందును, సమస్త వస్తువులయందును, భగవంతుండైన విష్ణుండ ప్రతిపాదింపంబడు, షడంగంబులు, నాల్గువేదంబులు, మీమాంసయు, న్యాయవిస్తరంబును, పురాణంబును, ధర్మశాస్త్రంబును ననచతుర్దశవిద్యలు, ఆయుర్వేదంబును, ధనుర్వేదంబును, గాంధర్వంబును, నర్థశాస్త్రంబునుగూడ నష్టాదశవిద్యలు చెప్పితి. బ్రహ్మర్షులు, దేవర్షులు, రాజర్షులునన ఋషిప్రభృతులు మూఁడు తెఱంగులు. ఇవ్విధంబున శాఖలు, శాఖాభేదంబులు, శాఖాకర్తలు, తద్ధేతువులుం జెప్పితి. సర్వమన్వంతరంబులయందును, శాఖాభేదంబులు సమంబు. ప్రాజాపత్యశ్రుతి నిత్యంబ. ఇతరంబులు వికల్పంబులు. ఇంక నేమియడిగెదవనిన మైత్రేయుండిట్లనియె. 77

క॥ మునివర నేనడిగిన వెల్లను నానతియిచ్చితిరి సలక్షణముగ నిం।
క నొకటి యడిగెదనిన్నుం, బనివడి యదియానతిమ్ము ప్రస్ఫుటభంగిన్ ॥ 78

సీ॥ సర్వజ్ఞయీసారసభవాండ మధ్యస్థి, తాశేషలోకంబులందు, స్థూల,
సూక్ష్మరూపములగు చున్నిండిస్థావర, జంగమంబులు ప్రాణిసముదయములు।

ప్రేలోన్మపనెడలేక క్రిక్కిరిసి స్వకర్మ, బంధబంధములయి పరఁగితుదను,
యమునివశమునొంది యాతనల్చెంది క, ర్మానుగుణంబులై యోనులందుఁ ॥

గీ॥ బుట్టి సుఖదుఃఖములుకాంచి భూరికర్మ, వశత నెప్పుడు బోవుచువచ్చుచుండు।
నిది సకలశాస్త్ర నిర్ణయంబిందునొకటి, యడుగుచున్నాఁడనానతీయంగవలయు॥

మ॥ శమనాజ్ఞావశవర్తులౌట నిజమీజంతుప్రజంబుల్, యథా,
ర్థముగా నొక్కటియాతనిమ్ము మునిచంద్రా! యెట్టికర్మంబుచే ।
శమనుంజూడక శాశ్వతప్రతిభమై జంతూత్కరంబొందు ది,
వ్యమహావైభవమట్టికర్మమువినన్ హర్షంబుపుట్టెన్మదిన్ ॥ 80

చ॥ అనినఁబరాశరుండు పరమాదృతినిట్లను దొల్లి భీష్మునిం,
గని నకులుండు నీవడుగుకైవడినట్లడగంగ జాహ్నవీ ।
తనయుఁడుమాద్రిపట్టిఁగని ధార్మిక ! తొల్లి కళింగదేశసం,
జనితుఁడువిప్రుఁడొక్కఁడు ప్రసన్నతనాకడకేగు దెంచినన్ ॥ 81

వ॥ జాతిస్మరుండును, విజ్ఞానసంపన్నుండును నగునమ్మునీంద్రునిం బూజించి నీవడి
గిన యర్థంబమ్మునీంద్రునినడిగిన నమ్మహానుభావుండు నాకుంజెప్పిన రహస్యంబు
నీకుం జెప్పెదనని యప్పితామహుండు మనుమనింజూచి యమునకుంగింకరు
నకుఁ దొల్లియొక్క సంవాదంబు ప్రవర్తిల్లె. దానింజెప్పెద వినుమని
యిట్లనియె ॥ 82

ఉ॥ పంకజమిత్రసంభవుఁడు ప్రస్ఫుటపాశవిపాశహస్తుఁడై,
కింకరుఁజేరఁబిల్చి పలికెంజెవిలో హరిభక్తులున్న యా ।
వంకకుపోకు మేనును ధ్రువంబుగ నన్యులకుం బ్రభుండ ని,
శ్శంకత వైష్ణవావళికి సత్యము నాధుఁడఁగాను గింకరా ॥ 83

చ॥ అమరవరార్చితుండయిన యబ్జజుశాసనమూఁది సర్వులో,
కముల హితాహితంబు, లవికంపితలీల నెఱింగి, శాసక ।
త్వమున వెలుంగు నాకును యథాకథనంబుగ శాసనుండు శ్రీ,
రమణుఁడు, సద్విహంగమతురంగమసాది సుమీతలంపగన్ ॥ 84

గీ॥ బహువిధవికల్పనాస ముద్భాసియయ్యు, జగమిదంతయుఁ బద్మలోచనుఁడైనమ్ము।
కటకకుండలమకుటాదికప్రభేద, కలితమయ్యును హేమమొక్కటియకాదె ॥

క॥ అవనీపరమాణువు, ల,ప్పవనగతిం, గానుపించుఁబవనమణఁగఁగా ।
నవనియ యానట్లన గుణ, నివహమణఁగ జగము పద్మనేత్రుఁడుసుమ్మా ॥ 86

చ॥ అమరవర ప్రపూజ్యచరణాంబురుహుండగు, నిందిరావధూ,
రమణుభజించిమ్రొక్కుచు, విరాజితపూజితనృత్తినున్నయ ।
య్యమలుని దండకుంజనకుఁడాజ్యసమేధితవహ్నిడగ్గఱ్ఱ,
గమరునుగాక దేహములుగాఢశిఖావిశిఖాభిఘుట్టనన్ ॥ 87

చ॥ అనిసభటుండుకేల్మొగిచి యర్యమసూతికి నిట్లనుం, జనా,
ర్దను పదభక్తుఁడై వెలయు ధన్యుఁడు మానవుఁడెట్టివాఁడు, త
ద్వినుతచరిత్రమెట్టిది, వివేకనిధాన! యనూనసత్కృపా,
భినయకటాక్షవీక్షుల గభీరతఁగన్గొని చెప్పవేయనన్ ॥ 88

సీ॥ నిజవర్ణధర్మ నిర్ణిద్రుఁడైశత్రుమి, త్రులయందు సమబుద్ధి గలుగునతఁడు,
పరసతి పరధనాపహరణ విముఖుఁడై, లేశమైనను హింసలేని యతఁడు ।
స్థిరమనోవృత్తియై గుణ కలికాల క, ల్మషరహితాత్మత మలయునతఁడు,
హృదయ విశ్రాంతలక్ష్మీశుఁడై సమలోష్ట, కాంచనాశ్మత్వంబుగలుగు నతఁడు ॥

గీ॥ సత్యవాచాభినిరతి, సౌజన్యనియతి, సతతహరిచింతనామతి, సంభృతధృతి ।
కలితసత్కర్మగతియును గలుగునతఁడు, విష్ణుపదభక్తుఁడనుచు భావించుమదిని ॥

వ॥ మఱియును ॥ 90

గీ॥ స్ఫటికశైలశిలామలప్రభుఁడువిష్ణుఁ, డొక్కఁడొక్కఁడ దోషసమేధమాన ।
మానవమనోనివాసమెవ్వాఁడ్కినుండు, జ్వలనకీలాప్రతాపంబు జలములందు ॥

ఉత్సాహ॥ అమలమతి, యమత్సరాత్ముఁ డధికశాంతుఁడతిశుభో,
ద్గమచరిత్రుఁ డఖిలమిత్రతముఁడు ప్రియహితార్థవాక్ ।
సముదయుండ మాయుఁడు గతగర్వుఁడెవ్వఁడట్టి యు,
త్తమునిహృదయమున వసించు దానవారి నిత్యమున్ ॥ 92

గీ॥ వాసుదేవుఁడు నిజమనోర్తివన్నైన,పురుషుఁడతిసౌమ్యరూపుఁడై పొలుచుజగతి ।
నయముమీరిన చక్కఁదనమున ధరణి, తలరసమునాలపోతంబు తెలుపుఁగాదె॥

సీ॥ మహనీయ యమనియమవిధూతసకల, కల్మషయోగసంకలనహితుల,
ననుదినవిష్ణుచింతనసక్తచిత్తులై, పరితోషమునఁ బొంగు భవ్యమతుల ।
మర్దితమదమానమత్సరోద్వేగులై, పరమశాంతతనున్న పురుషవరుల,
దూరతోగళదహంకారలోభక్రోధు, లై వికారములేని పావనులను ॥

గీ॥ దూరమునఁజూచి మ్రొక్కియాత్రోవఁజనక,తొలగిదవ్వుగఁజనుమునీకొలఁదిగాదు
తలఁపవారల మహిమనీతరమె దీని, సరణి తెలిపితినీకుఁ గింకరవరేణ్య ॥ 94

మ॥ అరిదరశార్ఙ్గనందకగదాఢ్యభుజాగ్రళుఁడైన యిందిరా,
వరుఁడువసించియున్న జనవంద్యుని మానససీమఁ, బొపసం।
కరమనవచ్చునెట్లు? సువికస్వరభాస్వరరశ్మివారభా,
స్కరుఁడు వెలుంగ, నంధతమసంబు వెసంబరిపోక నిల్చునే॥ 95

క॥ పరధనము గొనుచుజంతూ, త్కరములఁ జంపుచు వృథానృతములాడుచు ని।
ష్ఠురవృత్తిఁ దిరుగు, నశుభా, కరునిమది, ననంతుఁడుండఁగాఁ దలఁచఁడొగిన్॥96

చ॥ ఒరుసిరికోర్వలేక సుజనోత్తమనింద యొనర్చుచుం, ద్విజో,
త్కరగురుపూజఁబోవిడిచి, దానము ధర్మములేకయున్న దు।
శ్చరితుని మానసంబున నిశాచరకాననదావవహ్నియౌ,
హరి నివసించియుండఁడు యథార్థము దీనినెఱుంగుకింకరా॥ 97

గీ॥ మిత్రబాంధవ పుత్రకళత్రమాతృ, పితృదుహితృభృత్యవితతిపైఁ బ్రేమవిడిచి।
యర్థతృష్ణ సదాశౌర్యమాచరించు, దుష్టచేష్టుండు విష్ణుభక్తుండుకాఁడు॥ 98

చ॥ ఖలుఁడు వివార్గవర్తనుఁడు కష్టుఁడు దుష్టసమాగతుండ మం
గళమతి, ఘోరపాపకృతకర్మనిబంధన బద్ధుఁడైన య।
త్తులువ, మనుష్యగర్దభము దూకొననేర్చునె, వాసుదేవ ప,
జ్జలరుహభక్తివాసన, యసహ్యముగానె తలంచునెప్పుడున్॥

క॥ ఏనునునిజ్జగమెల్లరు, మానారీరమణుఁ డనుచుమది నెన్నెడున।
మ్మానవమణిఁగని దూరము, గానేగుఁడుతొలఁగి బుద్ధిగలిగినయేనిన్॥ 100

ఉత్సాహ॥ కమలనయన వాసుదేవ కలుషహరణ విష్ణుదే
వమహిధరణ నిఖిలమానివంద్యచరణ యచ్యుతా।
యమలశంఖచక్రధారి యరసిపోవునన్ననం
చుమదినెంచు పుణ్యుఁదేరిచూడకేగుదవ్వుగాన్॥ 101

పంచచామరము॥ హరేజగన్నివాస కేశవాచ్యుత శ్రియఃపతే
మురాసురాంతకా ప్రమేయమోక్షదావ, మాంప్రభో।
పరాత్పరేశయంచునెంచు భాగ్యశాలియెవ్వఁడా
వరేణ్యుఁ డున్నతోన్నివఁబోవవద్దు సుమ్ముకింకరా॥ 102

చ॥ వనజదళాక్షభక్తజనవర్గముడగ్గరఁ బోవరాదు, పో
యినయపుడే మదాంధదనుజేభఘటావిఘటీ కృతప్రచం।
డనిబిడరోషకేసరి భటా! హరిచక్రము విక్రమించినన్
మనతలలెల్లఁబోవు, ననుమానము లేదిది నీకుఁజెప్పితిన్॥ 103

వ॥ అనిచెప్పి కళింగబ్రాహ్మణుఁడు గంగాపుత్రున కిట్లనియె ॥ 104

క॥ కమలా ప్తభవుఁడు నిజభటు, నమరఁగబోధించెఁ గౌరవాన్వయ ! నాకా ।
కమలా ప్తభవుఁడొ కరుణన్, గ్రమగతి నెఱిఁగించె, వింటిగాదె మదు క్తిన్ ॥ 105

సీ॥ అనిచెప్పిబ్రాహ్మణుం డరిగెమాత్రేయ! దు, స్తరసంసరణవార్థి దాటఁదరమె? ।
శ్రీహరిభ క్తివిశిష్ట నౌకాశ్రయ, ణము లేక యెన్ని చందములనైన ।
యముఁడు తద్భటులును యాతనల్ దండపా, శములును కేశవాసక్తమతికిఁ।
దృణకణాయితములు తెల్లమివ్విధమెల్ల, హరిభ క్తులకుసాటి యవనికలదె ॥

గీ॥ నన్ను నడిగినయట్టి ప్రశ్నమునకిది, స,దు త్తరంబవుగదా, మదీయో క్తమగుచు ।
మనుమనికిగంగపట్టి చెప్పినవిధంబు, తెలియఁజెప్పితి నిపుడుమైత్రేయునీకు ॥106

క॥ అనిచెప్పినమైత్రేయుం, డనుమోదరసార్ద్ర హృదయుఁడై, నరులజ్ఞా ।
తునినెట్లారాధింతురు, ఘనతరసద్భ క్తియు క్తి గలిగిమునీంద్రా॥ 107

క॥ ఆరాధితుఁడగు, మురవై, ర్యారాతివలనని రంతరారాధనని ।
ప్తారతుఁడై ఫలమొందు, ర, మారమణీనాథ భ క్తమణిచెప్పంగన్ ॥ 108

వ॥ అని యడిగిన శ్రీపరాశరుం డిట్లనియె ॥ 109

క॥ మునుసగరుఁడనెడునరపతి, యనుపమభృగువంశభవునినౌర్వునిఁగనియి !
ట్లనయడిగిన నమ్మునియ, జ్ఞనపతికిం జెప్పె వినుముచక్కగదానిన్ ॥ 110

వ॥ ఔర్వుండు సగరున కిట్లనియె ॥ 111

గీ॥ భౌమపదమైన నవ్వలిపదము లైన, నజునిపదమైన నిర్వాణమైన నొసఁగు ।
శౌరియారాధకుం డేమిగోరితనకు, నర్థినారాధనము చేయునట్లుకరుణ ॥ 112

వ॥ అల్పంబధి కంబనువివక్షలేదు, ఆరాధనపరుం డేమిగోరినను నిచ్ఛానుగుణం
బుగా ఫలంబు నలినాక్షుండొసంగు. ఇది ఫలప్రకారంబు. ఇంకనారాధన
ప్రకారంబు చెప్పెదనని యౌర్వుం డిట్లనియె ॥ 113

శా॥ ఆరూఢప్రతిభావిశేషమున నిత్యతోక్తవర్ణాశ్రమా
చారోదారచరిత్రుఁడౌ నరునిచే సమ్యగ్విధింగేశవుం ।
డారాధ్యుండగు నింతకన్న మఱియొండన్యంబు తత్తోషకం
బై రాజిల్లెడుత్రోవలేదు నిజమీయర్థం బురాజోత్తమా ॥ 114

గీ॥ యజనములయజ్ఞ, యజియించు హరినె, హరినె,
జపితజపియించు హింసించు జంతుహింస ।

కుండుహరినె, యనేకభంగులఁ దలంప,
సర్వభూతుండుహరి యీటసగరభూప ॥ 115

వ॥ కావున సదాచారవంతుండై నిజవర్ణోక్తధర్మానుకారియై పురుషుఁడుజనార్దను నారాధింపవలయు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు స్వధర్మతత్పరులై సదాచారసంపన్నులై విష్ణుదేవుని నారాధించుట కర్తవ్యంబు. ఒండు ప్రకారంబులేదు ॥ 116

గీ॥ అనృతమాడక, యొరుచెడనాడఁబోక, పరుషపైశున్యవాక్యములబలుకపోక ।
మెలఁగుపురుషునిచేత శ్రీజలజనేత్రుఁడనుదినంబునుసంతుష్టుఁడగునిజంబు॥ 117

సీ॥ పరవధూపరవిత్త పరహింసలాత్మలోఁ, దలఁపనొల్లని పుణ్యతమునిచేత ।
గురుదేవ భూదేవవరులకు శుశ్రూష, లొనరించు పరమపావనునిచేతఁ ।
దనపుత్రునందు భూతములందు నొక్కచం, దమునమేలొనగూర్చుధన్యచేత ।
రాగాదిదోషవైరస్యంబులేని చి, త్తమునవెలుంగు నుత్తమునిచేత ॥

గీ॥ సాగవర్ణాశ్రమోదార సర్వధర్మ, పథముతప్పక చరియించుభవ్యచేత ।
నబ్జనాభుండుసంతోషితాత్ముఁడగును, సకలసమ్యగ్గుణకలాప సగరభూప ॥ 118

వ॥ అని చెప్పిన ॥ 119

క॥ సగరుండౌర్వునిఁ గనుఁగొని, భృగువరనాకానతిమ్మ ప్రియమువనమునం ।
దగ,వర్ణాశ్రమధర్మము, లగణితతావకకృపారసాతిశయమునన్ ॥ 120

వ॥ అని యడిగిననౌర్వుం డిట్లనియె ॥ 121

సీ॥ అగ్రజన్మఁడుస్నాతుఁడై నిత్యకృత్యంబు, లాచరించుచుదాన మధ్యయనము ।
యజనంబుసురతృప్తికై చేయవలయుభృ, త్యర్థంబు యాజనాధ్యాపనములు ।
సత్ప్రతిగ్రహమును జరుపఁగావలయున, గ్నిపరిగ్రహంబును నిఖిలభూత ।
మైత్రియుపాషాణమణిహేమములయందు,సమబుద్ధియునుబుతుసమయములను॥

గీ॥ పత్నికూటమియును జేసిసరఁగవలయు, నైహికాముష్మికంబుల నందుకొఱకు ।
నిగమనిగదితవిధియిది నిగమబుద్ధిఁ, దెలియుమీచందమెల్ల పార్థివవరేణ్య ॥122

సీ॥ క్షత్రియప్రవరుఁ డిచ్చకువచ్చినట్టిదా, నములుచేయుచు యజనములుపెక్కు ।
లాచరించుచునధ్యయనము సేయుచునుశ, స్త్రాజీవమహిరక్షలాత్మవృత్తి ।
గాఁబ్రవర్తిల్లుచు క్షమగల్గిధర్మైక, నిరతిప్రజారక్షణ రతిమెఱసి ।
దుష్టానుశాసనశిష్టసంరక్షణ, క్రమమునరంజకత్వమునవెలసి ॥

గీ॥ ధరణిఁబ్రజలొనరించు సత్కర్మతతులు, నంశములుతన్నుఁజెంద దివ్యప్రభావ ।
కలితుఁడై యొప్పివర్ణసంకరముమాన్చి, ప్రవిమలోభయలోకవైభవముఁగాంచు॥

న॥ పాశుపాల్యంబును, వాణిజ్యంబును, కృషియును, వైశ్యునకు జీవికగాఁ బితా
మహుండు నిర్మించియిచ్చె. అతనికి నధ్యయన యజ్ఞ దానంబులు ప్రశస్తంబులు.
నిత్యనై మిత్తికక్రాను ష్ఠానంబును విహితంబు. శూద్రునకుద్విజాతిశుశ్రూషం
బును, ద్విజాతిపోషణంబును, క్రయవిక్రయార్జిత ద్రవ్యంబుననైనను, నితర
కర్మోద్భవద్రవ్యంబుననైనను, దానంబును, పాయక, యజ్ఞంబులచేత యజిం
చుటయును, పిత్ర్యాదికర్మ చరణంబును, నాచరింపవలయు. భృత్యాది
భరణార్థంబునకుఁ బరిగ్రహంబునుం జేయవలయు, సగరభూపాల! స్వభార్య
యందు ఋతుకాలాభిగమనంబును, సమస్తభూతదయయును, తితిక్షయు,
నాతిమానితయు, సత్యశౌచంబులు, అనాయాసంబు, మంగళంబు, ప్రియ
వాదిత్వంబు, మిత్రత్వంబు, నిస్పృహ, అకార్పణ్యంబు, అనసూయయు, సర్వ
వర్ణంబులకు సమానగుణంబులు, ఇంక నాపద్ధర్మంబులు వినుము ॥ 124

గీ॥ బ్రాహ్మణుఁడుక్షత్రియునివృత్తి, రాజువైశ్య, వృత్తి, వైశ్యుండుశూద్రునివృత్తినడువ
వలయునాపదయైన శూద్రులనడకలు, బ్రాహ్మణక్షత్రియులకు నర్హములుకావు ॥

వ॥ బ్రాహ్మణక్షత్రియులును; సామర్థ్యంబుగలిగిన; శూద్రవృత్తి మానవలయు.
అత్యంతాపదయైన శూద్రవృత్తియైన వలయుననియుంగలదు. కర్మసంక
రంబు చేయవలదని యీవర్ణాశ్రమ ధర్మంబులు వినుమని సగరున
కిట్లనియె ॥ 126

సీ॥ బాలత్వమునఁ గృతోపనయుఁడై విప్రుండు, చదువుటకై గురుసదనవాసి ।
యైబ్రహ్మచర్యసమాహితత్వమునశౌ, చాచారవంతుఁడై యధికబుద్ధి ।
గురునకుశుశ్రూషగూర్చి చేయుచునుసు, వ్రతనిష్ఠవేదమున్నతిఁ, జదువుచు ।
నుభయసంధ్యలనుసూర్యునినగ్నిఁ గొలుచుచు, గుర్వాజ్ఞఁబ్రొద్దుంబుగుడిచినిలిచి ॥

గీ॥ జలసమిన్ముఖ్యములు గురువులకుభక్తిఁ, దెచ్చియిచ్చుచు వేదంబుదృఢమనీష ।
నభ్యసింపంగవలయురాజాగ్రగణ్య, బ్రహ్మచారి సముజ్వల ప్రతిభమెఱసి॥ 127

వ॥ ఇట్లు బ్రహ్మచర్యంబునడిపి గార్హస్థ్యంబునకు ననుజ్ఞాతుండై గురుదక్షిణ
యొసంగి॥ 128

ఉ॥ ధర్మమునన్ యథోక్తగతిదారపరిగ్రహమాచరించి స,
త్కర్మమునన్ ధనార్జనముదారతఁజేసి గృహస్థకృత్యముల్ ।
నిర్బలవృత్తియైనడిపి నిచ్చలు యజ్ఞములైదు చేయుచున్,
జేర్మయెలర్ప సద్గతిలభించు గృహస్థుఁడు లోకపూజ్యుఁడై ॥ 129

వ॥ నివాపంబునఁ బితరులను, యజ్ఞంబున దేవతలను, నన్నంబున నతిథులను, స్వా
ధ్యాయంబున ఋషులను, సంతానంబునం బ్రజాపతిని బలికర్మంబుల భూతం
బులను, వాత్సల్యంబున జనంబులను, దుష్టింబొందించి గృహస్థుండు నిజకర్మ
సమార్జితంబులగును త్తమ లోకంబులంబొందు॥ 130

క॥ భైక్షము జీవిక గాఁగల, భిక్షుకులము బ్రహ్మచారిబృందమ్మును న।
ర్వక్షేమంకరకృత్యవి, చక్షణు గృహమేధిఁజేరి సప్రాణించున్ ॥ 131

ఉ॥ వేదము లభ్యసించుటకు వేమరుతీర్థము లాడఁబుణ్య మై,
లాదులుచూడ నెప్పుడు ధరామరవర్గము సంచరించు న॥
త్యాదృతిఁ బ్రొద్దుకూఁకులు గృహంబులు నీరములన్నములమ్మహీ,
వేదులుతల్పముల్ హరియె వి త్తముగా మదిలోన నెంచుచున్ ॥ 132

వ॥ అట్టి యతిథులకు గృహస్థుండాస్పదంబు. అయ్యతిథుల స్వాగతంబుమధురో
క్తులనడిగి గృహస్థుండు శయనాసనభోజనంబు లొసంగవలయు॥ 133

గీ॥ అతిథియెవ్వని యింటికి నరిగిరి త్త, పోవుఁదనపాతకము లెల్లఁ బూన్చువాని।
సుకృత మెల్లను గొనిపోవుఁ జువ్వెగాన, నతిథినూరకపొమ్మన ననుచితంబు॥

వ॥ అవజ్ఞయు, దంభంబును, బరితాపోపఘాతంబులును, బొరుష్యంబునునతిథుల
యెడం జేయరాదు. ఏగృహస్థుండైనను నాతిథ్యంబును సమ్యగ్విధించేయు
నాతండు సమస్త పుణ్యలోకంబులనొందు ॥ 135

క॥ తనకువయఃపరిణతిగా, ఁదనయులకడ నిలువనై నఁదన యనుగతినై ।
నను, రా సతినియ్యఁగొలిపి, వనమునకుం బోయి యచటవన్యాశనుఁడై ॥ 136

వ॥ వనంబుననిల్చి, కేశశ్మశ్రు జటాధరుండును, భూమిశాయియు, మననశీలుం
డును, సర్వార్థనిస్పృహుండును, చర్మ, కుశ, కాశ, ధృతపరిధానోత్తరీ
యుండును, త్రిసవణస్నానపరుండఁను, నగ్నిదేవతాభ్యాగతపూజాతత్పరుం
డును, భిక్షాబలిప్రదాతయు, వన్యస్నేహకృతగాత్రాభ్యంగకార్యుండును, శీతో
ష్ణాది సహిష్ణువునై వానప్రస్థచర్యనడపి యతండు, దవానలంబు తూలరాశు
లంబోలె సర్వదోషంబుల దహించి శాశ్వత పుణ్యలోకంబుఁగాంచు॥ 137

క॥ నాలుగవయాశ్రమము భూ, పాలకయెఱిఁగింతు వినుము బ్రాహ్మణుఁడు, విని ।
ర్మాలితమదమత్సరుఁడై, వాలాయము భిక్షువృత్తివర్తింపఁ దగున్ ॥ 138

వ॥ పుత్రమిత్రకళత్రాదులపైస్నేహంబువిడిచి త్రైవర్గికంబులగు సర్వారంభంబులు
విడిచి శత్రుమిత్రాదులయందు సమతగలిగి సర్వజంతులయందు ద్రోహంబు
మానిమైత్రుండై సంగంబువదలి యేకరాత్రంబుగ్రామంబునఁ బంచరాత్రంబు

పురంబున నిలుచుచుఁ బ్రీతి ద్వేషంబులు లేక యింటివారు భుజియించి పోయి చల్లార్చినకాలంబునఁ బ్రశస్తవర్ణుల యిండ్ల భిక్షాటనంబుచేసి ప్రాణంబులు నిలుపుచుఁ గామ, క్రోధ, దర్ప, మోహ, లోభాది దోషంబులు పరిత్యజించి నిశ్చలుండై తనవలన సర్వభూతంబులు, భూతంబులవలనఁ దానును, భయంబు వైరయకుండునట్లుగా మెలంగుచు, నగ్నిహోత్రంబు శరీరంబున, శరీరాగ్నిహోత్రంబులు ముఖంబుననువేల్చి భిక్షుండుమోక్షాశ్రమంబాశ్రయించి నిరింధనజ్యోతియుం బోలె శాంతుండై బ్రహ్మలోకంబు నొందునని చెప్పిన॥ 139

క॥ ఔర్వనినతులప్రతిభా, శర్వనినీక్షించిపలికె సగరుఁడుకరుణా।
పూర్వహకటాక్షు! యశ్రుత, పూర్వంబొకటడుగవలయుఁబో!మిముఁదెలియన్॥

ఉ॥ హత్తియొనర్చు పూరుషునకారయుఁ గృత్యముఁలైననిత్యనై
మిత్తికకామ్యకర్మములు మెచ్చుగనే గతియూచరించువా
రిత్తఱిఁజెప్పుమయ్య, మదిహెచ్చె భవద్వచనావళుల్వినన్
జిత్తమునం, గుతూహలవిజృంభము భార్గవవంశవర్ధనా॥ 141

వ॥ అనిననౌర్వుం డిట్లనియె. పుత్రుండుపుట్టిన నభ్యుదయాత్మకంబైన శ్రాద్ధంబు సేయవలయు. బ్రాహ్మణభోజనంబువెట్టి నాందీముఖులకుఁ బిండప్రదానంబుచేసి దశమదివసంబున నామకరణంబు చేయవలయు॥ 142

గీ॥ వలయుభంగినుత్సవము, చెల్లఁగా, దేవ, నామమైన మనుజనామమైన।
శుభముహూర్తమున విశుద్ధుఁడై జనకుండు,సుతునకిడఁగ వలయునతులమహిమ॥

వ॥ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకుఁ గ్రమంబున శర్మ, వర్మ, గుప్త, దాసాత్మకంబైన నామంబిడవలయు. అర్థహీనంబును, నప్రశస్తంబును, నపశబ్దయుతంబును, నమాంగళ్యంబును, జుగుప్సితంబును నగునామంబిడవలదు. సమాక్షరంబును, నాతిహ్రస్వంబును, నాతిగుర్వక్షరాన్వితంబును, సుఖోచ్చార్యంబునగు నామంబిడవలయు॥ 144

సీ॥ సరవిననంతరసంస్కారసంస్కృతుఁ, డైగురుగేహంబు నందువిహిత।
విధినవలంబించి విద్యాపరిగ్రహ, ణముచేసిగురు దక్షిణాప్రదాన।
కారియైగార్హస్థ్యకలన కనుజ్ఞాతుఁ, డైననుమేలుకాదేనిబ్రహ్మ।
చర్యంబుననయుండు సన్న్యాసియైనను, వైఖానసుండైన వలసినట్టిఁ॥ [వేద।

గీ॥ డైముముక్షుత్వమునసత్క్రియాకలాప, మాచరింపంగవలయు బ్రాహ్మణుఁడు
విహితవిధియిది దీనిభావించివినుము, మహితగుణసాంద్ర! సగరభూమండలేంద్ర॥

వ॥ గాహస్థ్యంబు గావలసినయేకగుణ వర్ష యైనకన్యకను, దానుద్రిగుణవర్షుండై పరి
గ్రహింపవలయు ॥ 146

సీ॥ అతికేశియు,నకేశి, యధికాంగి, కృష్టాంగి, పింగళనూన్యానాంగి,యంగహీన ।
రోగిణి, కులట, యరూపిణి, దుష్టవా, త్సల్యసరోషయు, శ్మశ్రువదన ।
కాకస్వర, కృశాంగి, ఘుర్ఘురస్వర, పురు, షాకృతిబుద్ధాతి యరుణదృష్టి ।
పీనాంగి,వామన, పృథుదీర్ఘసంహత, భ్రూయుగ రూక్షాంగికృద్ధవదన ॥

గీ॥ చిత్రదంత,మపీవర్ణ, శ్వేతవర్ణ, కూపగండ, సమున్నతగుల్భ రోమ ।
సహితజంఘు, వినిందితాచారయైన, కన్యఁబెండిలియాడఁగఁ గాదుబుధులు॥ 147

వ॥ మాతృపక్షంబునఁ, బంచమియుఁ, బితృపక్షంబున సప్తమియునైన కన్యకను
యథావిధివివాహంబు గావలయును. బ్రాహ్మ్యంబు, దైవంబు,నార్షంబు,ప్రాజా
పత్యంబు, నాసురంబు, గాంధర్వంబు, రాక్షసంబు, పైశాచంబు నననెనిమిది
వివాహంబులు. అందేవర్ణంబున కేవివాహంబువిహితం బవివాహంబౌవ
ర్ణంబువారుచేయవలయు. ఇవ్విధంబున సలక్షణయైన ధర్మచారిణిం బరి
గ్రహించి తత్సహితుండై గృహస్థుండు, విహితకృత్యంబులు నడిపిసమ్యగూర్ధ్వ
మహాఫలంబు నొందునని చెప్పిన సగరుండిట్లనియె ॥ 148

గీ॥ మానినాథ!సదాచార మానతిమ్ము, కరుణతోనాకు శ్రవణేచ్ఛగడలుకొనియెఁ ।
దాననడిచిగృహస్థుండు మాననీయ, దివ్యలోకసుఖాప్తి మోదించుఁగాదె॥ 149

వ॥ అనిన నౌర్వుండిట్లనియె ॥ 150

మ॥ జననాథోత్తమ చెప్పెద న్వినుఁ, సదాచారంబు, నిత్యంబుస
జ్జనులత్యాదృతి, నాచరించుట, సదాచారంబనంజెల్లు, స ।
జ్జనసంజ్ఞల్ మనువుల్ ప్రజాపతులు నాసప్తర్షులుంజు వ్వెత
ద్వినుతాచారపరాయణుండు గను తీవిక్ రెండు లోకంబులున్ ॥ 151

గీ॥ రాజ!వినుధర్మపీడా కరంబులైన, యర్థమునుగామమును మానుటర్హ్యమగును ।
అసుఖమై లోకవిద్విష్టమయ్యెనేని, ధర్మమునుమానవలయుభూధరవరేణ్య॥ 152

వ॥ కాల్యంబునన్లేచి తననివాసంబునకు నైఋతిభాగంబున నంపకోలవాటినంత
దూరముపోయి యచ్చట మూత్రపురీషంబుల విడువవలయు ॥ 153

క॥ తననీడఁ దరువునీడన్, విను గోరవిపహ్నివాతవిప్రగురువులం ।
గనుచునెదురుగనువిడువం,జనదు,మలము మూత్రమును,బ్రశస్తున కెపుడున్ ॥154

గీ॥ పైరులోదుక్కిలో మందపట్టునందు, తెరువులోనీటిలో నదీతీర్థములను ।
మసనమున నేటిదరియందుమానవుండు, మలముమూత్రంబువిడువరాదలఘుచరిత ॥

వ॥ దివాభాగంబున నుత్తరాభిముఖుండును, నిశాభాగంబున దక్షిణాభిముఖుండును నైనిణూత్రంబులు విడువవలయును. ఆపదయైన నేముఖంబైన దోషంబు లేదు ॥ 156

గీ॥ ధరణితృణమునఁ గప్పిమ స్తకముకప్పి, తడవుచేయక నిట్టూర్పులడరనీక ।
మానియైవిడువందగు మలమూత్ర,మును సదాచారనిరతుండు జనవరేణ్య ॥

వ॥ పుట్టమన్ను, నెలుకమన్ను, నింటిలోనిమన్ను,శౌచశేషంబైనమన్ను,గోడపూఁత మన్ను, దుక్కిమన్నును శౌచంబునకుంగాదు. గృహస్థునకొక్కమృత్తిక లిం గంబునందును, మూఁడుమృత్తికలుగుదంబునను, బదిమృత్తికలు వామక రంబున, మఱియుహస్తద్వయంబునఁ, బాదంబుల నొక్కటొక్కటిం బెట్ట వలయు. స్వచ్ఛంబును, దుర్గంధఫేన వర్జితంబును, నగుజలంబున శౌచంబు చేయవలయు. అనంతరంబు పాదశౌచంబుచేసి కృతాచమనకార్యుండై, కేశప్రసాదనంబుచేసి, మాంగళ్యదూర్వాదికంబుల ధరించి ॥ 158

గీ॥ తనకులాచారధర్మంబు తప్పకుండ, నర్థమార్జించి యజియించుటర్హావిధము ।
హవియు సోమంబునన్నంబు నర్థమునన, కలుగుఁగావున నర్థంబువలయుఁగూర్చ॥

వ॥ నదీతటాకజలంబుల, దేవఖాతజలంబుల, గిరిప్రస్రవణ జలంబులఁ, గూపోద్ధృత జలంబుల, గృహానీతజలంబులనైన స్నానంబుచేసి శుచివస్త్రధరుండై పితృ తీర్థంబున నంజలిత్రయంబునఁ బితృతర్పణంబుచేసి జలత్రయంబున దేవర్షి తర్పణంబుచేసి పితామహప్రపితామహులకును,మాతృమాతామహతత్పితా మహప్రభృతులకును, గురుపత్నిగురుమాతులాదులకు, రాజునకునుపకా రార్థంబు భూతంబులకుఁ దర్పణంబుచేసి దేవాసుర యక్షనాగ గంధర్వరాక్షస పిశాచగుహ్యక సిద్ధకూష్మాండతరు, ఖగ, బిలేశయ, భూనిలయవాయ్వాహార జంతువులును, నరకయాతనా సంస్థితులును, బాంధవులును, నబాంధవులును, జన్మాంతర బాంధవులును, మద్దత్తతిలోదకంబులచేత నాప్యాయనంబు నొందు దురుగాక యని కామ్యోదకదానంబుచేసి పుణ్యంబునొందు. 160

క॥ ఆచమనముచేసి విశు, ద్ధాచారుండైన మనుజుఁ డర్ఘ్యమునకుఁగా ।
లోచితగతి నర్ఘ్యంబులు, నేచలనము లేనిబుద్ధి నియ్యఁగవలయున్ ॥ 161

శ్లో॥ నమోవివస్వతే బ్రహ్మభాస్వతే విష్ణుతేజసే ।
జగత్సవిత్రే, శుచయే సవిత్రే, కర్మసాక్షిణే ॥ 162

వ॥ అను మంత్రంబుచ్చరించుచు సూర్యార్ఘ్యం బీయవలయు ॥ 163

గీ॥ అగ్నికార్యంబుదీర్చి యనంతరంబ, యభిమతసురార్చనముచేయు టర్హావిధము।
ప్రకటతరషోడశోపచారములచేత, ధీరమతి సద్విజుఁడు సదాచారపరత ॥ 164

వ॥ బ్రహ్మకుఁ, బ్రజాపతికి, గృహ్యదేవతలకుఁ, గశ్యపునకుఁ, ననుమతికి, వేల్చిన హుతశేషంబుగొని మణికంబునందుఁ బృథివీపర్జన్యాలకు బలియిడి గృహాద్వారంబున ధాతృవిధాతలకు గృహమధ్యంబున బ్రహ్మకు బలియిడి యింద్ర ధర్మరాజ వరుణ ధనేంద్రులకుఁ గ్రమంబునఁ బ్రాచ్యాది చతుర్దిక్కులఁ బలులిడి ప్రాగుత్తరదిగ్భాగంబున ధన్వంతరికి బలియిడి తదనంతరంబ, వైశ్వదేవంబు చేసి వాయవ్యభాగంబున వాయువునకుఁ దక్కినదిక్కులనయ్యె దేవతలకు బ్రహ్మకు, నంతరిక్షంబునకు, భానునకు, బలియిడి విశ్వదేవతలను, విశ్వపతులను, బితరులను, యతిభిక్షులను నుద్దేశించి బలియిడనలయును. అనంతరంబన్నాంతరంబు పుచ్చుకొని శుచిదేశంబున నశేషభూతంబులకు దేవమనుష్య, పశు, వయస్సిద్ధయక్ష, రగద్వైత్య, ప్రేత పిశాచ తరు పిపీలికా కీట పతంగాదులు మద్విసృష్టాన్నంబునఁ దృప్తిఁబొందుదురుగాక యని బలియిడి తదనంతరంబ గృహబహిర్భాగంబున శ్వచండాలాది జాతులకు బలియిడి యతిథి సంగ్రహార్థము గోదోహనమాత్ర కాలంబునిలిచి ॥ 165

సీ॥ అజ్ఞాతకులనాము, నన్యదేశాగతు, శ్రమజలాసారసంచన్నవక్త్రి,
నతిపిపాసాక్షుత్సమాదూయమానాంగు, మార్గధూళీ విద్యమానదేహు।
నాభీలగమనపుంజీభూతనిశ్వాసు, రభసాముహుర్ముహుర్భంజితోష్ము,
ననుపమాకించనత్వాలోకనీయాత్ము, నస్పష్టసంబంధు నర్చనీయు ॥

గీ॥ నతిథిఁగని మ్రొక్కి సంతోషితాత్ముఁడగుచుఁ,దోడుకొనివచ్చి,లోననిర్దుష్టశాస్త్ర విధులఁ బూజించి సద్భక్తినెలయనన్న,మిడఁగవలయుగృహస్థుండునృపవరేణ్య ॥

వ॥ అతిథింబూజింపక భుజించెనేని యఘోలోకంబులంబడు. భోజనానంతరంబ స్వాధ్యాయకులాదులఁబగవలయు ॥ 167

క॥ మనమునహిరణ్యగర్భం, డనితలఁచుచు నతిథికెలమినన్నంబిడఁగాఁ।
జనునతిథి స్వర్గదాయకుఁ, డనిచెప్పుదు రార్యజనము లమలచరిత్రా ॥ 168

వ॥ పిత్రర్థంబు తద్దేశ్యుండును, విదితాచారసంభూతియుఁ, బాంచయజ్ఞికుండును నైన యొక్కవిప్రునిం భుజియింపం జేయవలయు. ఒక్కయెడనెత్తి పెట్టిన హంతకారోపకల్పితంబగు నగ్రాన్నం బొక్కశ్రోత్రియునకుం బెట్టవలయు. పరివ్రాడ్బ్రహ్మచారులకు భిక్షాత్రితయంబు పెట్టవలయు. విభవంబు గలిగిన నవారితంబుగా నిడవలయు. అతిథియుఁ, బిత్రర్థబ్రాహ్మణుండును, హంతకార భోక్తయు, భిక్షావృత్తులగు బ్రహ్మచార్యాదులుంగూడ నాలుగుదెఱంగుల

వారును నతిథులనం బరఁగుదురు. వీరింజూచి గృహస్థుండు పాపవిముక్తుఁడగు. 169

శ్లో॥ అతిథిర్యస్యభగ్నాశో గృహాత్ప్రతి నివర్తతే ।
సతస్మైదుష్కృతందత్వా పుణ్యమాదాయగచ్ఛతి ॥ 170

క॥ ధాతృప్రజాపతీంద్రా, భ్జాతనుహృద్వసుగణాగ్ని సంఘుమతిథియం ।
దాతతగతినిల్చి, నుసం, ప్రీతింభుజియించు గృహికి మేలొదవంగన్ ॥ 171

గీ॥ కాననతిథిపూజ కర్తవ్యకర్మ మ,య్యతిథికిడక కుడుచునట్టికుడుపు ।
మానవేశ, మలసమానంబునుమ్మి నీ, వాచరింపుమెపుడు నతిథిపూజ ॥ 172

వ॥ తదనంతరంబ సువాసినీ, దుఃఖవతీ, గర్భిణీ, వృద్ధ, బాలకులకు సంస్కృతాన్నం బిడి వారు భుజియించినవెనుక గృహస్థుండు భుజియింపవలయు. వీరు భుజింపక తా భుజియించినఁ బాపభోక్తయై నరకంబునంబడి శ్లేష్మభోజి యగును॥ 173

గీ॥ జలములాడక కుడుచుట మలముతినుట,యజపుఁడైతింటపూయరక్తాశియగుట ।
నరవరేణ్య, యసంస్కృతాన్నంబుదినుట, సిద్ధముగమూత్రపానంబుచేఁతసుమ్ము॥

క॥ ఎవ్వరికి నిడకతనమది, నివ్వటిలిన లోభవశత నింద్యచరితుఁడై ।
క్రొవ్వునఁదానభుజించినఁ, బ్రువ్వులు కడుపారఁదినుట భూరివివేకా ॥ 175

వ॥ గృహస్థుండు శాస్త్రోక్తంబుగా భుజించిన భవబంధంబులు తొలంగు.ఇహంబున నారోగ్యబుద్ధివృద్ధులు సంభవించు. అనిష్టంబులు వైరిపశూభిచారంబులు శాంతినొందు ॥ 186

ఉ॥ స్నానముచేసి శుద్ధవసనంబులుగట్టి సురర్షిపిత్రునూ,
నానఘ తర్పణక్రియలు న్యాయపథంబునఁజేసి జాపకుం ।
డైనియతిన్ హుతజ్వాలనుఁడైయతిథిద్విజగుర్వశేష భృ,
త్యానుగపాళి కన్నమిడి యాతరువాత గృహస్థుఁడున్నతిన్ ॥ 177

సీ॥ పుణ్యచందనమాల్యములుదాల్చివస్త్రద్వ, యంబుతోనార్ద్రపాణ్యంఘ్రియగుచు,
సంశుద్ధవదనుఁడై సంప్రీతుఁడైవిది, క్కులుమాని ప్రాగుదఙ్ముఖముగాఁగ ।
నాసీనుఁడైయనన్యమనస్కుఁడై ప్రశ, స్తమణిపాణ్యబ్జుఁడైవిమలశ స్త,
పాత్రంబునందుఁబవిత్ర మానన్నంబుఁ, బ్రోక్షణోదకముల ప్రోక్షణంబు ॥

గీ॥ చేసి ప్రాణాహుతులువేల్చి చెలఁగుమదిని,మానినైగృహమేధిసమ్మతిభుజించు।
టర్హావిధమెహికాముష్మికావహంబు; సగరభూపాలధర్మరక్షావిశాల ॥ 178

వ॥ మంత్రాభిమంత్రితంబులను, ఫలమూలంబులును, శుష్కశాకంబులును, హరితకంబులును, గుడభక్ష్యంబులును, దక్కం దక్కిన పర్యుషితంబులు మాని సారంబులుదీసిన వస్తువులుమాని భుజియింపవలయు. మధు, జల, దధి, ఘృత, సక్తువులు దక్కందక్కిన వస్తువులు సశేషంబుగా భుజియింపవలయు॥ 179

క॥ మునుపు మధురములురుచిగొని, వెనుకన్ లవణములు దానివెనుకంగటుతి।
క్తనవామ్లద్రవ్యంబులు, గొనవలయు ననామయంబు గూడుటకొఱకున్॥ 180

వ॥ మొదట ద్రవంబులును, మధ్యంబునఁ గఠినాశనంబులును, నంతంబున ద్రవంబులును భుజియింపవలయు. ఇట్లు భుజియించిలేచి ప్రక్షాళితపాదుండై, స్వస్థుండై, కృతాసనపరిగ్రహుండై, యిష్టదేవతాస్మరణంబుచేసి "యగస్త్యుండును, నగ్నియు, బడబొనలంబును, నన్నంబు జీర్ణంబుసేయుదురుగాక. సమస్తేంద్రియదేహాయైన విష్ణుండు మద్భక్తంబైన యశేషాన్నంబు జీర్ణంబుచేయుఁగాక" యని కరంబుననాభినిమిరికొని తగినరీతి ననాయాసకర్మంబులు చేయవలయు. 181

క॥ ఆదృతి సచ్ఛాస్త్రదివి, నోదంబుల దినమునడిపినుతగతిసంధ్యా।
ప్రాదుర్భవంబైనమ, హీదేవుఁడుసంధ్యఁగొలువ నెప్పుడువలయున్॥ 182

వ॥ దినాంతసంధ్య సూర్యదర్శనంబుచేయుచు ప్రాతస్సంధ్య నక్షత్రంబులు చూచుచు నుపాసింపవలయు. సూతకాశౌచవిభ్రమాతురభయంబులఁ దక్కినితరకాలంబుల సంధ్యాకాలంబు గడవనీయవలవదు॥ 183

ఉ॥ భానుఁడుగ్రుంకువేళలఁ బ్రభాయుతుఁడై యుదయించువేళలన్
మానవుఁడెవ్వఁడే, నిదురమానకపోవునతండు రౌరవా।
ఖ్యానుపమాననారకములందు వసించురుజాభిభూతుఁడ
క్లైనను బాపమంటదని రాయ్యలుమానవలోకనాయకా॥ 184

వ॥ కావున నర్కుండుదయింపక మున్నలేచి పూర్వసంధ్యయు, నిదురింపక సూర్యునిఁ జూచుచు దినాంతసంధ్యయు నుపాసింపవలయు. కాలాతిక్రమణంబుచేసి సంధ్యోపస్థానంబు చేయని దురాత్ములు తామిస్రనరకంబునుంబొందుదురు. 185

గీ॥ మగుడఁబాకంబు సేయించిమాపుధర్మ, పత్నియును దాను రేపంటిపగిదివైశ్వ।
దేవముఖ్యక్రియలొనర్చి ధీరుఁడగుచు, నతిథిపూజలొనర్చుటయర్హమనఘ॥

క॥ రేపటియతిథికిబలేనే, మాపటియతిథికిని బూజమహిమనొనర్పన్।
భూపాలపుణ్యమట్టగు, ణోపేతంబనుచుఁజెప్పి రురుధర్మవిదుల్ ॥ 187

వ॥ కావున మాపటి యతిథిని యథాశక్తి నన్నపానాదు లొసంగి శయ్యాదికం
బులఁ దుష్టింబొందించి, తానునుభుజియించి॥ 188

గీ॥ తెగకకొంగోడువ్రాకశిథిలతలేక, మలినదశలేక జంతుసామగ్రిలేక।
పరపుగల్గివిశుద్ధతఁబరఁగుశయ్య, నథివసింపంగవలయుభూపాగ్రగణ్య॥ 189

క॥ తెలియఁగఁదూరుపుదక్షిణ, ములలో నొకవంకనేమమునఁ దలగడమే।
లలఘుగుణ యితరదిక్కు-లఁ, దలకొనురోగంబులనిరి తత్కర్మవిదుల్ ॥ 190

సీ॥ ఋతుకాలమునఁదనసతి శుభక్షణంబున, యుగ్మరాత్రులఁబొందుటుచితకృత్య।
మస్నాతనాతుర నప్రశస్తనిష్ట, గర్భిణిందలఁకినకాంతఁ గుపిత।
నన్యకాంత, నకామనదయుననాన్యసక్త, నాకొన్నకాంతనత్యంతభుక్తఁ
గదియకతానునీకరణిగుణంబులు, లేకస్రక్చందనాలేపనములు ॥ [పలయు।

గీ॥ పూని యనురాగసహితుఁడై పూరుషుండు, చెలువుమీఱి వ్యవాయంబు సలుప
వైతృకదివసనిశలునుబర్వనిశలు, గురుతరవ్రతనిశలును బరిహరించి ॥ 191

వ॥ చతుర్దశియు, నష్టమియు, నమావాస్యయు, బూర్ణిమయుఁ, సూర్యసంక్రమ
ణంబును, నీ నైదు పర్వంబులయందు స్త్రీ, తైల, మాంసనిషేవణంబుచేసిన
పురుషుండు వినూత్రనామనరకంబునొందు. ఇక్కాలంబుల సచ్ఛాస్త్ర
వేదధ్యానజపపరుండు కావలయు॥ 192

గీ॥ అవనినాథ! యయోనియందన్యయోని, యందుగురుదేపవిప్రులయగ్రమునను।
జైత్యచత్వరతీరస్మశానతోయ, సదుపవనముల రతిచేయఁజనదునరుఁడు॥ 193

వ॥ పర్వంబుల రతిచేసిన దారిద్ర్యంబును, దివాభాగంబుల నాపదలును, జలాశ్ర
యస్థలంబున రోగంబులునునగు ॥ 194

మ॥ పరదారాభిగమంబు నెమ్మదిఁ దలంపఁ బాపమా నన్నచో
నరుఁడాక్రోవఁ జరింపనాయువును క్షీణంబౌ మృతుండైన భీ।
కరదుర్నిరకమున్నభించునని వక్కాణింపఁగానేల భూ।
వరమర్త్యండది మానిస్వాంగనల శేవంబొంద, ధర్మంబగున్ ॥ 195

గీ॥ సార్వభౌమయథోక్తదోషములులేని, యాత్మసతులసకామలనన్యతువేళ।
నైనఁబొందినదోషంబులంటుకొనవు, వర్ణనీయసదాచారవంతునకును ॥ 196

వ॥ అనిచెప్పి మఱియు నిట్లనియె॥ 197

సీ॥ దేవగోబ్రాహ్మణాతిథిసిద్ధవృద్ధ గు,ర్వ్యర్చనయుభయసంధ్యాభివంద ।
నంబగ్నిసముపచారం బనుపహత వ, స్త్రద్వ్యయధారణ సౌష్టవంబు ।
వలయుగారుడ రత్నములుదాల్చి ప్రయతుఁడై, యమలకేశకలాపుఁడై సుగంధ।
మాల్యచందనలేపమహితుఁడై యుండుట, దగుపరస్వంబునుండడవఁబోక ॥

గీ॥ యసృతమల్పతరంబైన నాడఁబోక, కల్లగూడిన ప్రియమైనయల్లకపరు ।
దోషములు లెక్కపెట్టకదుష్టయాన, మెక్కకనరుండు వెలయుఁబెంపెక్కియపుడు॥

చ॥ పలుమరునన్యకాంత వెడపల్కులపల్కక యేటియొడ్డునీ
డలవసియింపఁబోక కులటాకులటాపతి శత్రుమిత్రదు ।
ష్కులపతితానృతోక్తిపరకుత్సితదుర్వ్యయశీలశాఠ్యకృ
త్ఖలతతిమైత్రిచేయకసుఖస్థితిఁగాంచునరుండుభూవరా ॥ 199

క॥ ఒక్కఁడుమార్గమునడచుట, చక్కని పనిగాదు వేగజలవాహములన్ ।
మొక్కలమునమునుపుగఁదా గ్రక్కుననవగాహమందఁగాదుమునీంద్రా ॥ 200

గీ॥ చెట్టుకొనకొమ్మకెక్కక, చిచ్చుబగిలి, మండుసదనంబుఁజొరక,యొండొండపల్లు।
గొఱుకక,ఱుతంబుముక్కునగొనకజృంభ, మాస్యమునఁబోవనీకుండుటర్హమధిప॥

క॥ పలునిట్టూర్పులుపుచ్చక, కలకలవడినగక ద్రుతముగాఁబాఱునడీ ।
జలములమునుచొరకనఖా, వళిఁగొఱుకక యుండుటర్హపథమునరేంద్రా ॥

వ॥ శ్మశ్రుకేశంబులు కొఱుకక లోష్టంబు ద్రుంచక, యపవిత్రుండై ప్రశస్తజ్యోతిస్సులు చూడక, నగ్నయగుపరకాంతను, నుదయాస్తమయకాలంబుల సూర్యునింజూడక, శవగంధం బాఘ్రాణింపక మెలంగుట మేలనిచెప్పి మఱియునిట్లనియె ॥ 203

గీ॥ భూమినాథచతుష్పథంబునస్మశాన, కాననముచైత్యవృక్షంబు కానిదుష్ట ।
కాంతసన్నిధియునుజేరఁగాదయర్థ,రాత్రములయందుఁబుణ్యచరిత్రులకును॥ 204

సీ॥ భూమీసురులనీడ పూజ్యులనీడదీ,పమునీడ దాఁటుటబొగుగాదు ।
శూన్యాటవీస్థలిచోరరాదుశూన్యగే,హమునందు నిలువరాదరయనొకఁడు ।
మఱచియైననానార్యమండలిచేరుట, గాదుగోపితుఁజేయఁగాదుకుటిలుఁ ।
బలుమారుపాముతోఁజెలిమిసేయుటగాదు, తడవుగానిలుచుండఁదగదుమిగుల ॥

గీ॥ తడవునిద్రితుఁడవుటయుఁదడవుమేలు,కొనుటయుఁదడవుగూర్చుంటయునుదఱచుగ
స్నానపరుఁడౌటమిగుల నాసీనుఁడగుట, యెపుడుదిరుగుటగాదు పృథ్వీశతిలక॥

క॥ ముంగిటనడుగులు గడుగుట, యెంగిలిపోయుటయుఁగాదు, హితమతితో స ।
న్మంగళమునూనరాదు, వి,నంగాదశ్లీలములు జనస్తుతచరితా ॥ 207

వ॥ నిరంతరశయ్యా సేవవలదు, కేశా,స్థి, కంటకా, మేధ్య, బలి, భస్మ, తుషస్నా
నార్ద్రిభూములు ముట్టవలదు. కోరకొమ్ములుగల జీవంబులకు దూరంబునంద
మెలంగవలయు. మంచున, నెండను, గాలినిం, దిరుగవలదు. నగ్నుండై నీరాడు
టయు, నిద్రించుటయు, నాచమనంబు సేయుటయుంగాదు. కచ్ఛకట్టక దేవార్చ
నాచమనంబులు చేయరాదు. ఏకవస్త్రుండై హోమదేవార్చనాచమనజపాది
కంబులు చేయరాదు॥ 208

సీ॥ దుర్వృత్తుఁగదిసిన దోషంబువాటిల్లు, సజ్జనసంగతిక్షీణము చాలు।
ధార్మికుతో విరోధముచేయఁగాఁజన,దంతకన్ననుగూడ దధముతోడఁ।
బెండ్లియువాదంబు పెంపొందుఁదుల్యశీ,లులతోనగాకున్న నలఁతఁదెచ్చుఁ,
గలహంబుపెంచుట గాదల్పహానికిఁ, దాళఁగావలయు, శత్రువులయెడల ॥

గీ॥ ధనసమార్జనకార్యంబు తడవరాదు, జలకమాడెడివేళల స్నానశాటి।
నైననిజపాణిచేనైన నవయవములు, దోమఁగారాదు బుధునకుభూమినాథ॥209

వ॥ కేశంబులువిదల్పక, నిలుచుండివార్పక, కాలుమీఁదకాలు నేర్పక, పూజ్యుల
కెదురుగాఁ గాలుచాపక వర్తింపవలయు. గురువులయెదుట నీచాసనగతుండై
వినయంబున నుండవలయు. దేవాగార చతుష్పథంబుల కప్రదక్షిణంబు నడ
వక, పూజ్యులకు, సోమార్కాగ్న్యంబువాయువులకు నెదురుగానిష్ఠీవనంబును,
విణ్మూత్రోత్సర్జనంబు నుంజేయక నిలుచుండియు, నడుచుచు మూత్రంబు
విడువక, శ్లేష్మవిణ్మూత్ర రక్తంబులుదాఁటక, భోజనకాలంబున శ్లేష్మహోమో
త్సర్జనంబులఁ జేయక, బలిమంగళజప్యా దులయందును, హోమకాలంబునను
మహాజననస్నిధిని స్త్రీలనవమానింపక యీర్ష్యలేక, మనస్తాపంబు చేయక,
వారి వచనంబులు విశ్వసింపక వర్తింపవలయు. మాంగళ్యపుష్పరత్నాఢ్య
పూజ్యులకు నమస్కరించికాని సదాచారపరుండిల్లువెడలరాదు. చతుష్పథంబు
నకు నమస్కరించుచు, కాలంబునహోమపరుండగుచు దీనానాథసాధువుల
నుద్ధరించుచు, బహుశ్రుతుల నుపాసించుచు, దేవర్షిపితృ పూజనంబులు
సల్పుచు, నాతిథ్యంబుచేయుచు, వర్తించు పురుషుండుత్తమ లోకంబులం
బొందు ॥ 210

గీ॥ అదన,హితమిత్రుతోడవశ్యాత్ముఁడౌచుఁ,బ్రియములాడినయతఁడుసంప్రీతితోడఁ।
బొందునాహ్లాదకములైన పుణ్యలోక, చయములకుయములుగాఁగ జనవరేణ్య॥

క॥ మతియును, లజ్జయు, క్షమయును, నతులవినయగతియు నీతియాస్తికతయు నూ।
ర్జితగతికల్గిన మనుజుఁడు, చతురతఁగను పుణ్యలోక సౌఖ్యములెల్లన్ ॥ 212

వ॥ మఱియును నకాలగర్జితాదుల యందును, బర్వాశౌచకాదులను, నుపరాగాదులయందును, ననాధ్యాయంబు చేయవలయు. ఎవ్వఁడేనియుఁ గోపితులైన సర్వబంధువుల నాశ్వాసించి శమంబునొందించు నతండుత్తమ లోకంబులనొందు, స్వర్గంబననెంత, మఱియు వర్షాతపాదుల యందు ఛత్రధరుండును, రాత్రులనడవులయందు దండధరుండును, నై సదాపాదుకలు దొడిగియు నడువనలయు, మీఁదును, దూరంబును, నడ్డంబును జూడక నడవవలయు, యుగమాత్రంబు మహీతలంబు చూచుచునడవవలయు ॥ 213

గీ॥ ఎవ్వఁడేనిదోషహేతువులగువాని, నెల్లవిడుచువశ్య హృదయుఁడగుచు।
నతనిపూరుషార్థ వితతికినింతైన, హానికలుగనేరఁబధి పముఖ్య ॥ 214

వ॥ పాపిష్ఠుఁడైన పురుషునియెడ నైనఁ బ్రియంబు వలుకుచు నంతఃకరణశుద్ధుండగు పురుషునకు ముక్తికరతలామలకంబు, కామక్రోధ లోభంబులకు గోచరులు గాక సదాచారవంతులగు, పురుషుల యనుభావంబుచేత నిమ్నహీమండలంబు ధరియింపంబడి యున్నదిగావునఁ బరప్రీతికారణంబైన సత్యంబు పలుకవలయు. ఆసత్యంబ పరదుఃఖకరంబైన ఁబలుకక యూరకుండవలయు. ప్రియంబైనను హితంబుగాకుండినఁ బలుకవలదు. అప్రియంబైన శ్రేయస్సంపాదకంబైన హితంబు పలుకవలయు ॥ 215

గీ॥ ఇన్ని చెప్పంగనేల భూమీశతిలక, యఖిలభూతోపకార కంబగుచునిహము।
పరమునెసఁగెడువాక్యంబుపలుకవలయు, నవనివనుజుండుకరణత్రయంబుచేత॥ 217

వ॥ అనిచెప్పి మఱియు నిట్లనియె ॥

క॥ సూనుఁడుపుట్టిన, గృహపతి, దానస్నానములుపలయుఁ, దండ్రికినంతన్ ।
భూనాథజాతకర్మ వి, ధానక్రమమాచరింపఁ దగునర్హగతిన్ ॥ 218

వ॥ అభ్యుదయార్థంబు శ్రాద్ధంబుచేయవలయు. యుగ్మంబులుగా దేవపితలనుద్దేశించి బ్రాహ్మణుల భోజనంబు సేయింపవలయు. ప్రాఙ్ముఖుండైన, నుదఙ్ముఖుండైనను దధ్యక్షతబదరంబుల దేవతీర్థంబుల దేవతలకుఁబితృతీర్థంబులఁబితలకుంగా, నాందీముఖదేవగణంబులకుఁ బిండప్రదానంబు చేయవలయు. ఇంకఁ 219
బ్రేతకర్మ క్రియావిధి వినుము ॥

క॥ మృతుఁడైనఁ బ్రేతదేహం, బతులశుభస్నాన చందనామోదసుమ ।
ప్రతతులసనలంకృతముచే, సి తగ విమానమునఁ బెట్టిచెలువగురీతిన్ ॥ 220

వ॥ పురబాహ్యమునకుం గొనిపోయి యగ్నిసంస్కారంబుచేసి సచేలస్నానంబు చేయవలయు. బాంధవులు దక్షిణాభిముఖులై గోత్రనామంబులు చతుర్థ్యంత

సమేతంబులుగాఁ జెప్పి జలాంజలినీయవలయు. అంత గోవులు ప్రవేశించు వేళ నక్షత్రదర్శనంబుసేయుచు గ్రామంబు ప్రవేశింపవలయు. భూమి కటుప్రస్తర శాయిత్వంబు వలయు. అనుదినంబును పేతార్థంబు భూమియందుఁ పిండంబు విడిచి దివాభాగంబున మాంసవర్జంబుగా భుజియించి తమదినంబులు వెళ్లింప వలయు. ప్రథమ, తృతీయ, సప్తమ, నవమదినంబుల వస్త్రత్యాగ బహిస్నానంబులుచేసి తిలోదకంబు లీయవలయు, మూఁడవదివసంబుననస్థిసంచయనఁబు సేయవలయు ॥ 221

గీ॥ అస్థిసంచయనము చేసినంతనుండి, యవనినాథ సపిండుల నంటవచ్చు ।
వినుసమానోదకులు భోగవిధులుఁదక్క,నర్హులగుదురుసర్వక్రియలకునధిప॥222

వ॥ సంచయనంబు చేసినవెనుక సమానోదకులకు, సపిండులకు స్త్రీసమాగమంబు చేయరాదు. బాలుండును, దేశాంతరస్థుండును, బతితుండును, మునియు, జలాగ్న్యభ్బంధనాదుల యందు మృతులైన జ్ఞాతులకు సద్యశ్శౌచంబు విధియింపం బడియె. మృతబంధుని యన్నంబు పదిదినంబులు భుజియింపరాదు. దానప్రతిగ్రహణయజ్ఞ స్వాధ్యాయంబులుం జేయరాదు. విప్రునకుఁ బదిదినంబులును, రాజన్యునకుఁ బండ్రెండు దినంబులును, వైశ్యునకుఁ బదేను దివసంబులును, శూద్రునకు మాసంబును నాశౌచంబు. వీరలుస్వకులోచితంబుగా శ్రాద్ధంబు చేయవలయు ॥ 223

గీ॥ భూపవర్య, యయుగ్మకంబులుగవిప్ర, వరులభుజియింపఁ జేయఁగావలయుశ్రద్ధ।
దనరఁబిండంబునిడఁదగు దర్భతతుల, పైనిమృతుఁగూర్చి యుచ్ఛిష్టపార్శ్వభూమి॥

వ॥ ఇట్లుయధోక్తంబున శ్రాద్ధంబుచేసి సపిండీకరణంబుచేసి పేతత్వంబుమాన్చి పితృత్వంబునొందించి యుత్తరక్రియలు నడుపవలయు. పుత్త్రులు,దౌహిత్రులు తత్పుత్త్రులు వీరలెవ్వరైనను నుత్తరక్రియలు నడుపవలయు. అవియెటింగించెదవినుమనియాఁర్వం డిట్లనియె ॥ 225

చ॥ జలజభవేంద్రరుద్రవసుసారసమిత్రహుతాశనానిలం
బులు, పితృవిశ్వదేవగణముల్ బుషిమానుషపక్షిపన్నగం ।
బులుపశువుల్ సమస్తమగు భూతగణంబులుఁ దృప్తినొందుని
శ్చలమగుశ్రద్ధతో నరుఁడుశ్రాద్ధముచేసినఁ బార్థివోత్తమా ॥ 226

ప॥ ప్రతిమాసంబున నమావాస్యయందును శ్రాద్ధంబుచేయవలయు. ఇందఁగామ్య శ్రాద్ధంబు వివరించెద. వ్యతీపాతయోగంబున, విషువత్ కాలంబున, సూర్యసోమగ్రహణకాలంబునఁ ,బండ్రెండు సంక్రాంతుల, నక్షత్రగ్రహపీడల, దుష్టస్వప్నావలోక నంబుల, నవసస్యాగమంబుల నిచ్ఛాశ్రాద్ధంబు సేయవలయు॥227

గీ॥ సార్వభౌమ! యమావాస్యస్వాతితోడ, మైత్రతోడవిశాఖతోఁ జిత్రలీలఁ।
గూడువేళలశ్రాద్ధంబు గోరిచేయఁ, దృప్తిపితరులకష్ట వార్షికిజనించు ॥ 228

చ॥ పొలుపగు కృష్ణపంచదశిఁ బుష్యపునర్వసు రౌద్రతారలం
గలసినవేళమానవుఁ డకంపితమైతగు శ్రద్ధశ్రాద్ధము।
తక్కినికనొనర్పఁదృప్తియగు ద్వాదశవత్సరముల్ పితృవ్రజం
బులకునృపాలచంద్ర! యిదిపూనికతో నొనరింపఁగాఁదగున్ ॥ 229

గీ॥ వరుణతారతోడ, వాసవతారతోఁ, బూర్వభద్రతోడఁ బొసఁగఁగూడి।
యున్నతత్వమమర నున్నయమావాస్య, దేవదుగ్ధభంబు భూవకేంద్ర ॥ 230

వ॥ ఈతోమ్మిదినక్షత్రంబులతోఁ గూడిన యమావాస్యయందు శ్రాద్ధంబుచేసినఁ
బితృతృప్తియగునని చెప్పి యార్యుండు సగరున కిట్లనియె ॥ 231

చ॥ ఘనపితృభక్తివై భవముగల్గు నిలాసుతుఁడౌ పురూరవుం
డనఘు సనత్కుమారుఁగని యాదృతివేఁడిన నమ్మునీంద్రుఁడా।
జనపతిఁజూచి కౌతుకవశంవదుఁడై యెటిఁగించెనట్లున
ద్వినుతవచోర్థమీవును బ్రవీణతతో వినుమంచునిట్లనున్ ॥ 232

వ॥ భాద్రపద మాసంబునఁ గృష్ణపక్షత్రయోదశి యందును, మాఘమాసం
బున నమావాస్యయందును, సూర్యసోమగ్రహణ కాలంబులయందుఁ ద్రుష్ట
కలయందును, నయనద్వయంబు నందును, బితరులనుద్దేశించి శ్రద్ధాసమన్వి
తుఁడై తిలోదకంబులనైన నీయవలయు, శ్రాద్ధంబుచేసెనేని సహస్రసం
వత్సరతృప్తియగును ॥ 233

గీ॥ మనుజనాథవినుము మాఘంబునందమా, వాస్యఁగూడెనేని వరుణతార।
యదియెపితలకును మహాపుణ్యకాలంబు, పరమభాగ్యమదియె దొరకెనేని ॥234

వ॥ అమాఘమావాస్యయును, సూర్యగ్రహణకాలంబును ధనిష్ఠతోఁ గూడిన
నందుఁ బితరుల నుద్దేశించి శ్రాద్ధంబుచేసిన నయుతకులంబులతోఁ బిత
లు తృప్తినొందుదురు. ఆయమావాస్య పూర్వభాద్రతోఁ గూడిననందు
శ్రాద్ధంబుచేసినఁ బితలు యుగపర్యంతమును దృప్తినొంది సుఖింతురు,
గంగ, శతద్రువు, విపాశ, సరస్వతి, నైమిశంబు, గోమతి, గోదావరి, యనుని
మహానదుల నవగాహించి పితలనుద్దేశించి శ్రాద్ధంబు చేసినఁ బాపంబులం
బాయుదురు ॥ 235

చ॥ అనుపమమాఘమాసమున నర్థినమాతిథి యందుఁదోయమై
ననుదనయాదులిచ్చిన మనంబునఁ దృప్తులమై సుఖింతుమం

చనుపమకాతుకంబున మహోధ్వనిఁబొడుచు నుండునుత్సవం
బునఁ బితృసంఘము ల్వినుముభూపలలామ ! నిజంబు చెప్పితిన్ ॥ 236

వ॥ విశుద్ధంబులగు చిత్తంబులును, విత్తంబును, గాలంబును, విధియును, బాత్రం బును, భక్తియు, నరులకువాంఛితంబు నిచ్చు. ఇంకఁబితృ గీతంబులైన శ్లోకం బులుకలవవి వినియెట్లు చేయవలయునట్లు చేసెదవుగాని వినుమని సనత్కు మారుండు పురూరవున కిట్లనియె ॥ 237

క॥ మాకులమున నొక్కరుఁడ, స్తోకమతిప్రతిభుఁడైన సుగుణుఁడుపుట్టున్ ।
గాకతఁడు విత్తశాఠ్యము, లేకయొసఁగుపిండములు చలింపనిభక్తిన్ ॥ 238

గీ॥ వెలయువిభవంబుకొలఁది పృథ్వీసురులకు, మమ్ముఁదలఁచి సమస్తభోగమ్ములువను।
రత్నవస్త్ర మహీయానరాజియొసఁగు,ఁ దృప్తిపొందుద మేము మోదించియపుడు॥

వ॥ భక్తిన్ముఁడైకాలంబున యథాశక్తి విప్రశ్రేష్ఠులకు నన్నంబుభుజింపం జేయవలయు. అన్నంబున కసమర్థుండైన నామద్రవ్యంబైననిచ్చి స్వల్పంబైన దక్షిణనీయవలయు. ఆమదానంబున కసమర్థుండైన జేరెఁడు నువ్వులైనను బ్రాహ్మణులకీయవలయు. అందున కసమర్థుఁడైన నేడొనిమిది నువుగింజలు గలిపిన జలంబులయంజలులు మమ్మునుద్దేశించి భూమియందునిడవలయు. లేకున్న గోగ్రాసంబైన నిడవలయు. ఏమియులేకున్న వనంబునకుంబోయి యూర్ధ్వబాహుండై సూర్యాది లోకపాలురు వినునట్లుగా "శ్రాద్ధోపయోగ్యంబైన వస్తువు నాకు లేదు. భక్తిచేతనే మత్పితలు తృప్తులగుదురుగాక" యని మాకునమస్కరింపవలయునని పితృగీతంబుల యర్థంబు చెప్పె. ఈ ప్రకారంబున నెవ్వండీ ద్దేని శ్రాద్ధంబుచేయు నాతఁడీసర్వంబును నాచరించినవాఁడని యూర్వుండు సగరున కిట్లనియె ॥ 240

గీ॥ అధిపశ్రాద్ధభోజనార్హవిప్రోత్తమ, తతులఁ దేటపఱుతుఁ దద్విధంబు ।
వినుము సావధానతను సదాచారసం, పన్నులాచరించుమూర్ధ మదియె ॥ 241

వ॥ త్రిణాచికేతుండును, ద్రిమధువును, ద్రిసుపర్ణుండునుషడంగవేత్తయు; శ్రోత్రి యుండును, యోగియు జ్యేష్ఠసామగుండును, ఋత్విజుండును, స్వస్త్రీయుండును, జామాతయు, దౌహిత్రుండును, శ్వశురుండును మాతులుండును, దపోనిష్ఠుం డును, పంచాగ్న్యభిరతుండును, శిష్యుండును, సంబంధియు, మాతాపిత్రతుండును, మొదలగు వీరలలోఁ బూర్వపూర్వులుత్తములు. ఉత్తమాభావంబైన నుత్తరోత్తరుల నియమింపవలయు ॥ 242

సీ॥ వినుమునిత్రద్రోహియును, కునఖియుశ్యావ, దంతుండు భృతకవేదప్రయోక్త,
యభిశస్తుఁడును భృతకాధ్యాపితుఁడు గ్రామ, యాజకక్లీబచోరాంధపిశున ।

సోమవిక్రేతలు శ్రుతిమానునాతండు, తల్లిదండ్రులఁ బ్రోవనొల్లనతఁడు,
భ్రాతృపరిత్యాగిసూతి *పోష్టయునింది, తుఁడువృషలీపతిదూషకుండు ॥

గీ॥ కన్యకాదూషయితయు, రోగస్థితుండు, దేవలకుఁడాదిగల్గు భూదేవతలను ।
జెప్పఁగారాదు శ్రాద్ధంబుచేయుటకును, ధర్మశాస్త్రార్థవిదులు భూధరవరేణ్య ॥

వ॥ శ్రాద్ధంబునకుఁ దొలునాఁడ పితృదేవతార్థంబు శ్రోత్రి యాదుల నిమంత్రింప వలయు. అనిమంత్రితులైనను, యతుల భుజియింపఁ జేయవలయు. నిమంత్రణానంతరంబున యజమానుండువిప్రులును గ్రోధవ్యవాయా యాసంబులుచేయరాదు. వ్యవాయంబులు చేసినవారిపితరులు రేతోగర్తంబునమునుంగుదురు. కావునఁ బ్రధమంబ, నిమంత్రింపవలయు. స్నానంబు చేసిగృహంబునకు వచ్చిన విప్రుల పాదప్రక్షాళనంబుచేసి యాసనంబులం గూర్చుండంబెట్టి పితలకు నయుగ్మంబుగను దేవతలకు యుగ్మంబుగను నొక్కొక్కరినైనను యథేచ్ఛంబునుగా నియమింపవలయు. మాతామహశ్రాద్ధంబును నివ్విధంబుననె చేయవలయు. అందు వైశ్వదేవంబులు వికల్పంబనిరి. దేవతలకుఁ బ్రాఙ్ముఖంబును, బితలకును దఙ్ముఖంబును ప్రశస్తంబు. దేవపితలకు శ్రాద్ధంబు పృధక్కరణం బనికొందఱు చెప్పుదురు. కొందఱేకపాకంబునఁ గూడం జేయవలయునని చెప్పుదురు. 244

గీ॥ ధరణినాయక విష్టరార్థంబుదర్భ, సమితియిడిపూజచేసి శాస్త్రవిధినర్ఘ్య ।
మిచ్చియావాహనముచేసి యెసఁగుభక్తిఁ బితలకుఁను ప్రీతిసేయుటెద్దమేలు॥

వ॥ తదనంతరంబ దేవతల నిట్లు పూజింపవలయు. తిలాంబువులు పితరులకు, యవాంబువులు దేవతలకు, నర్ఘ్యంబీయవలయు. స్రగ్గంధధూపదీపాదులిచ్చి సవ్యాపసవ్య ప్రకారంబుల దేపపితల నర్చింపవలయు. 246

క॥ క్షితివరయక్కాలంబున, నతిథియటకు నన్నకాంక్షియైవచ్చిన న ।
స్మృతినతనిఁబూజచేసిన, నతులితగతిఁ బొందు శ్రాద్ధమానంత్యంబున్ ॥ 247

వ॥ అతిథిని గడపిపుచ్చిన శ్రాద్ధంబునిష్ఫలంబగు. అనంతరంబ విప్రులచేత ననుజ్ఞాతుండై యగ్నియందు నాహుతి త్రయంబు యథావిధి వేల్చిహుత శేషంబల్పాల్పంబులగు పాత్రలయందుఁ బెట్టవలయు. తదనంతరంబ మృష్టంబును, నభీష్టంబును, సంస్కృతంబును నగునన్నంబువెట్టి "యథాసుఖం జుషధ్వ"మ్మని యనిష్ఠురంబుగాఁ బలుకవలయు. విప్రులును దచ్చిత్తులై భుజియింపవలయు. యజమానుండును రక్షోఘ్నమంత్రపఠనంబుచేయుచుఁ దనపితలధ్యానంబు చేయవలయు. ఇట్లైనఁ బితృపితామహప్రపితామహులు తృప్తినొందుదురు. తదనంతరంబ పిండప్రదానంబుచేయవలయు ॥ 248

---

* సూతపోష్ట—'వృషలీసూతిపోష్ట' అనియుండనగును శూద్రాపత్రపోషకుఁడని యర్థము.

మ॥ హరియజ్ఞేశ్వరుఁ డప్రమేయుఁడు సదాహవ్యంబు కవ్యంబు ని,
ర్భరవృత్తింగొనుదేవుఁ డీపితృసుతంత్రంబుం గటాక్షించు నా ।
సరసీజాతుని సన్నిధానమున రక్షస్సంఘభూతాదులీ,
ధరణిం జేరకపోవుఁగాక వికలత్వంబొంది నల్దిక్కులన్ ॥ 249

వ॥ తదనంతరంబు విధానోక్తంబుగా వికిరంబుచేసి యుచ్ఛిష్టసన్నిధి పిండప్రదానంబుచేసి పూజించి బ్రాహ్మణులకాచమనంబిచ్చి హస్తప్రక్షాళనానంతరంబున సుస్వధేత్యాశీర్వాద పూర్వకంబుగా దక్షిణ యొసంగి పితృ శ్రాద్ధంబును పితృ పూర్వకంబుగా దేవతలను విడిచి యీ ద్వారపర్యంతంబు ననువర్తింపవలయు, మాతామహశ్రాద్ధం బిట్లు చేయవలయు. తదనంతరంబ వైశ్వదేవంబుచేసి పూజ్యభృత్యబంధువులుం దానును భుజింపవలయు. ఇవ్విధంబున బుధుండు పితృశ్రాద్ధంబును మాతామహశ్రాద్ధంబును జేయవలయు. చేసిన సుప్రీతులై సర్వకామంబుల నొసంగుదురు. 250

గీ॥ జనవరేణ్యవినుము శ్రాద్ధకర్మమునకు, మూఁడుకడుపవిత్రములు దలంప ।
కూఁతుకొడుకు, తిలలు, కుతపకాలంబును, గానవీనిఁగూర్చఁగలుగుమేలు ॥

వ॥ రజతదానకీర్తనంబులును, రజతదర్శనంబును, ననునివిపవిత్రములు. క్రోధంబును, నధ్వగమనంబును శ్రాద్ధకర్తయు, భోక్తయు వర్జింపవలయు. 252

క॥ శ్రుతినాయక వినుసోముఁడు, పితలకునాధారమవనిఁ బెంపగుయోగం ।
బతనికి నాధారంబీ, కతననున్మఖ్యుండుయోగి గణుతింపంగన్ ॥ 253

వ॥ అట్టి యోగీంద్రుండు శ్రాద్ధంబునకుఁ బ్రశస్తంబు. శ్రద్ధానియుక్తుండైన యోగీంద్రుండు పితరులను భోక్తలను, యజమానినిఁ దరింపజేయునని యీర్ష్యుండు సగరున కిట్లనియె. 254

గీ॥ మనుజనాథహవిష్యంబుమత్స్యశశక, నకులమాంసంబులునుఛాగలకవరాహ ।
గవయరురుహరిణే శల్యకముల మాంస,ములునునిడనెల్లపితరులకొలయుఁదృప్తి॥

వ॥ మేషమాంసంబును మానతృప్తికరంబు, ఖడ్గమాంసంబును, కాలశాకంబును, దేనెయు మహాప్రశస్తంబులు, గయకుంబోయి యచ్చట శ్రాద్ధంబుచేసినఁ బితృ తృప్తియగు. చేసిన యతని జన్మంబు సఫలంబు, ప్రశాంతికంబులు నీవారంబులు, శ్యామాకంబులు, శ్రద్ధార్హంబులైన వన్యౌషధులు, యవలు, ప్రియంగువులు, ముద్గంబులు, గోధూమంబులు, వ్రీహులు, తిలలు, నిష్పావంబులు, కోవిదారంబులు, సర్షపంబులు, శ్రాద్ధమునకు యోగ్యంబులు. ఆగ్రయణేష్టికిరాని, ధాన్యజాతంబును, రాజమాషంబులు,

అణువులు, మసూరంబులును, మానవలయు. అలాబువును, గ్రుంజనంబును, పలాండువును, బిండమూలకంబును, గాంధారకంబును, గరభంబును, లవణంబును, నౌషరంబును, నారక్తనిర్యాసంబులును, బ్రత్యక్ లవణంబును, వర్జితంబులు. వాగ్దూష్యంబు నక్తాహృతంబును, నుచ్ఛిష్టంబును, వర్జంబ. గోవులు ద్రావనివియు, దుర్గంధ ఫేనిలంబులును నగు జలంబులుగావు॥ 256

చ॥ జనవరయెంటి డెక్కగల జంతువులిచ్చినపాలు, గొఱ్ఱెపా
లును నెనుపెంటియిచ్చినవి లొట్టియయిచ్చిన పాలుకూడవెం।
దునుమృగజాతిపాలుగడు దూష్యములంచుఁ బితృక్రియావిదుల్
వినుతబహుస్మృతు ల్వాదకి విశ్రుతలీలలఁజెప్పిరొప్పుగన్ ॥ 257

క॥ అపవిద్ధుఁడుపాషండుఁడు, శ్వపచుఁడురోగాతురుండుచండుఁడునగ్నిం।
డపవిత్రసూతకాశౌ, చపరులకనుఁగొనినఁగాదు శ్రాద్ధంబధిపా ॥ 258

వ॥ (వీరు) చూచినను రజస్వలలు చూచినను, కుక్కట, వానరగ్రామసూకరం
బులు చూచినను శ్రాద్ధంబునఁ బితలును దేవతలును భుజియింపరు.
కావున నివి దొరలకుండ శ్రద్ధాసమన్వితుండై చేయవలయు. తొల్లి కలాప
పురోపవనంబున మనుపుత్రుండైన యిక్ష్వాకుని ముందరఁజెప్పిన పితృగీతలైన
గాథలు కొన్నిగలవు. వానియర్థంబు వినుమని యిట్లనియె ॥ 259

గీ॥ మాకులంబుననొకఁడుసన్మార్గశీలుఁ, డుదయమైగయకేగియందొనర్పఁబిండ।
మిడునొకోయట్లులైనమేమిందఱమును, దృప్తినొందెదమిప్పుడుప్రియముతోడ ॥

ఉ॥ ఆనినవేడ్కమాకులమునందు జనించినవాఁడు శ్రద్ధతోఁ
దేనెయునేయుఁ బాయసము తెచ్చి మఘుర్క్షమునంద్రయోదశి।
న్మానకవార్షికంబులగు మాసములన్మముఁగూర్చి పెట్టునో
కోకనిరపాయతృప్తినపుడొందుదుమట్లయినన్మదంబునన్ ॥ 261

గీ॥ గారియగు కన్యవిప్రపుంగవునకర్థి, దానమిచ్చిన, నల్లనిదానివృషభ।
వరముఁవిడిచిన, దక్షిణావంతమైన, తురగమేధంబుచేసిన దొరకుతృప్తి ॥ 262

వ॥ ఇవ్విధంబున నౌర్వుండు సగరునకు సదాచారంబుచెప్పె. ఇవ్విధంబున నడి
చిన యతండుత్తముండు. దీనినుల్లంఘించి నడిచిన యతండు నిరయంబునం
బడు. అనిచెప్పిన పరాశరునకు మైత్రేయుం డిట్లనియె. 263

చ॥ మునివరనగ్నుఁడైవ్వఁడు విమూఢతనేపనిచేయనగ్నుఁడౌ
వినవలతుఁదదీయమగు వృత్తముసత్కరుణాకటాక్షవీ।

ఱనెరయనాపయిన్నిలిపి సర్వము డెల్పువటన్ననప్పుడా
వినుతతపోధనుండు కడువేడుకనమ్మునిఁజూచియిట్లనున్ ॥ 264

గీ॥ సన్మనీశ్వరబుగ్యజుస్సామవేద, ములుత్రయీసంజ్ఞ వెలయుమర్త్యలకునదియె।
యావరణమగుదానిఁబోనాడునట్టి, పాతకుఁడునగ్నుఁడిదివేదభాషితంబు ॥ 265

వ॥ సర్వ వర్ణంబులకును, సంవరణంబువేదత్రయంబు. అట్టి వేదత్రయంబు విడిచినవాఁడునగ్నుండనంబరఁగు ॥ 266

సీ॥ ధన్యవర్తనుఁడు మందాకినీసుతుఁడునీ, వడిగినయట్లతన్నడుగుటయును ।
మాతాతకరుణాసమగ్రుఁడై యక్కుమా, రోత్తమునకుఁజెప్పెనత్తెఱంగు ।
విన్నాఁడఁజెప్పెదవినుమమైత్రేయుడే, వానురులకుమహాహవముదివ్య ।
వత్సరంబులునూఱువర్తిల్లెఁదొల్లియం,దసురవర్గములోనహ్లాదముఖ్య ॥

గీ॥ లైనయసురలు బలియులై యాక్రమింప, సురలునిర్జితులై పరిస్ఫురణమాలి ।
విరిగిపోయిచలచ్ఛుభ్రవీచికావి, తతసురోదన్వదుత్తరతటముచేరి ॥ 267

వ॥ తపంబుచేసి, తటంబున॥ 268

లయగ్రాహి ॥

మెండుకొనిరక్కసులుభండనమునంబొడువదండిచెడియోడిచనినిండుమతితోనా
ఖండలముఖద్యుచరకాండమునుత్రించె,మురఖండనునమేయగుణమండనువిరాజ।
తుక్కండలిశయానుమృదుగండ విలసన్మకరకుండలరుచిప్రచయుఁజండకిరణోద్య
న్మండలనివాసిజగదండసముదాయకపిచండిలునఘౌఘతరుషండదవవహ్నిన్ ॥

గీ॥ విశ్వలోకేశ్వరుండైన విశ్వదేవు, నవ్యకమలాక్షు నారాధనంబుచేయఁ ।
గోరిమేమందరమునుమిక్కుటంపుభక్తిఁ,బొగిడినబ్రసన్నుఁడై మమ్ముఁబోల్చుఁగాత॥

క॥ నెట్టుకొని భూతజాలము, పుట్టున్ లయమందునే ప్రభునియందు, మదిన్ ।
బుట్టినసాహసమున మే, మట్టిహరింబొగడఁగలమె యర్హతవెలయన్ ॥ 271

ఉ॥ ఐనను దైత్యభీధఁ బరమార్తిమునింగినవారమై నినున్,
బూనినుతించి సంతసముబొందఁగఁ జేసివిపత్తిఁ బాయఁగాఁ ।
గానిభవద్గుణాబ్ధికడగాంచి యథార్థమెఱింగికాదు ను,
మ్మా! నిగమాంతవేద్యమగు మీమహిమల్ వినుతించఁబూనుటల్ ॥ 272

ఉ॥ భూమి జలంబు వాయువు నభోజ్వలనంబులునీవ, శబ్దము
ఖ్యామితతద్గుణంబులు నహంకృతిబుద్ధులునీవనీవ, యు !

ద్ధామతర ప్రధానమును దత్పరుఁడౌ పురుషుండవీవ, ల,
ష్మీమహిళేశనీవ, వినుజీవునకుం బరమాత్మవారయన్ ॥ 273

గీ॥ అఖిలభూతాత్మయేకమై యలరుసీదు, వపువెమూర్తమమూర్తంబునపరిమితము।
బ్రహ్మమొగలుగ స్తంబ పర్యంతమైన, జగమిదంతయుఁ దానయైనెగడుఁ జువ్వె ॥

క॥ చతురాననత్వమున నూ, ర్జితగతి జగములుసృజించి సృష్టికరణ కృ ।
త్యతఁ బరఁగుసీకు మ్రొక్కెద, మతిశయిత కృపార్ద్రదృష్టినరయుము మమ్మున్ ॥

క॥ మరుదగ్ని శక్రశశిదిన, కరవసురుద్రాదిదేవ గణరూపుఁడవై,
యిరవొందునీకు మ్రొక్కెద,మరవిందవిశాలనేత్రయరయుము మమ్ము ॥ 276

క॥ శమదమవర్జితమజ్ఞా, నమయము దంభాత్మకంబు, నయహీనము దు ।
ర్దమమును నగునీదైతో, త్తమరూపంబునకు మ్రొక్కెదముకమలాక్షా ॥ 277

గీ॥ నాతివిజ్ఞాన మయమును నాతినష్ట, తేజమునునై న తాపకోద్దీప్తయకు। [రించి॥
రూపమున కేముపలుమరు మ్రొక్కువార, మంబురుహనేత్రమముఁగావుమాద

క॥ షరికింపఁ, గార్యమాయా, భరితంబై యసితమగుచుఁ బరఁగిననీభీ ।
కరరజనీచరరూప, స్ఫురణమునకు మ్రొక్కెదము ప్రచురతరభక్తిన్ ॥ 279

క॥ సురలోకప్రాపకమై, నిరతము సత్పురుషమానసీయంబై భా ।
సురగతి నెయ్యది దగునా, స్థిరధర్మంబైన నినుభజించెద మెలమిన్ ॥ 280

సీ॥ గగనయానమున సంగముగల్గి చెన్నొందు, సిద్ధాత్మునినుఁ గొల్తుమిద్ధభక్తిఁ
గూర్మిరత్వము, ద్విజిహ్వాతారూఢితయుఁగల్గు,నాగాత్మునినుఁగొల్తుమాగమోక్తి।
శాంతియు సుజ్ఞానసంపత్తియును గల్గు, ఋష్యాత్మునినుఁగొల్తుమిష్టభక్తి
నఖిల భూతములఁ గల్పాంతంబున హరించు,కాలాత్మునినుఁగొల్తుమేలుననుచు॥

గీ॥ నిఖిలజగములభక్షించినృత్యమాడు, ఘోరరుద్రాత్మకునినిన్నుఁగొల్తుమెపుడు ।
రాజసంబునఁగర్మకారణతఁగల్గు,మనుజరూపకునినుఁగొల్తుమనుపమాత్మ ॥ 281

క॥ పదునెనిమిది పదివధములు మొదలఁగలుగుతామసమును మూఢతలోనన్ ।
గదిరినవిశ్వాత్మకునిను, సదమలతంగొల్చెదము ప్రసన్నతకొఱకున్ ॥ 282

గీ॥ సకలయజ్ఞాంగభూతమైషడ్విధమయి, ముఖ్యమై, సిద్ధికరమయి మొనయువృత్తి ।
శైలరూపికినీకు నిశ్చలపుభక్తి, మ్రొక్కెదముమమ్మునుఁగావునిరూఢమహిమ ॥

క॥ సర్వాత్మ సర్వకారణ, సర్వగుణాధారగుణవిసర్జితకరుణా ।
పూర్వాహపురుషోత్తమమము, గర్వితరక్షోవిజితులఁగావుము కరుణన్ ॥ 284

వ॥ దేవా ! తిర్యఙ్మనుష్య దేవాది రూపకుండవును, వ్యోమాదిభూతమ యుండవును, శబ్దాది గుణరూపకుండవును, సర్వాత్మకుండవునైన నీకు నమస్కారంబు. ప్రధాన బుద్ధ్యాదిమయ స్వరూపకుండును, సమానాధిక రహితుండును కారణ కారణంబును నగు నీకు నమస్కారంబు. శుక్లాది, దీర్ఘాది, ఘనాది విశేషణ రహితుండును, శుద్ధాది శుద్ధుండును, బరమర్షి దృశ్యుండును నగు నీకు నమస్కారంబు. అశేష పూర్ణంబై యక్షయంబైన బ్రహ్మంబగు నీకు నమస్కారంబు. సనాతనుండును, నజుండును, బరమ పదాత్మపంతుండును నశేష బీజభూతుండును ననాదినిధనుండును నగు వాసుదేవునకు నమస్కరించెదమని స్తుతియించిన స్తోత్ర సానంబునందు॥ 585

మ॥ కరుణాశస్తుఁడు శంఖచక్రయుగరంగద్దీర్ఘ హస్తుండు శ్రీ
తరుణీపూరితవక్షుఁడా శ్రితజనోద్ధార క్రియాదక్షుఁడు।
ధ్వరనాగాంతక వాహుఁడంబుదరుచి స్తుత్యోరుదేహుండు శ్రీ
హరిసాక్షాత్కృతినొందె దేవసముదాయంబుల్ముదంబొందఁగన్ ॥ 286

వ॥ ఇట్లు సాక్షాత్కరించిన సంభ్రమాకులచిత్తులై ప్రణిపాతపురస్సరంబుగా బృందారకు లిట్లని విన్నవించిరి ॥ 287

క॥ కరుణించి ప్రసన్నుఁడవై, శరణార్థుల మమ్మునుఁగావు సమదనిశాటో।
త్కరములఁ బరిమార్చి, రమా,తరుణీవర భక్తసాఖ్యదాయక కృష్ణా ॥ 288

సీ॥ యాగభాగాదులఱ్ఱిదిమిభక్షించిరి, చేసాపనింతైనఁ జిదుమలేక ।
నందనద్రుమరాజినటికి రెండైనచో, నీడకొక్కటియైన నిలువనీక ।
పొందామరలు వీఁకిరెందు మిన్నేటమం,దున, కైనవెదకిన దొరకనీక ।
వెడలిపోఁద్రోలిరి వెదకిమానెలవుల, నొదిగియొక్కెడనైన నుండనీక ॥

గీ॥ కెరలియచ్చరపడఁతులఁ జెఱలునట్టి, రదిమిస్వారాజ్య మాక్రమించిరి విధాత ।
యాతతనుతాజ్ఞ మీఱిబలావలేప, చాపలాపరిమేయ రక్షుఃప్రవరులు ॥ 289

క॥ భవదీయాంశజులము, మే,మవిరళ దివ్యప్రభావనైన యవిద్యా ।
తివిమూఢాత్ములమై యీ, భువనము నీకన్న భేదముగఁ జూతుమజా ॥ 290

వ॥ సర్వగోధర్తాభి రతులును, దేవమార్గానుసారులును, దపోవృతులును, నగుటం జేసి యీరక్కసులం జంప శక్తులముగాము, వారల వధించు నుపాయంబొనరింపవలయునని విన్నవించినఁ గరుణావశంవదుండై శ్రీహరి తన శరీరంబువలన మాయామోహుండను నొక్క పురుషుని నుత్పాదించి సురలకతని నిచ్చి వారికిట్లని యానతిచ్చె ॥ 291

సీ॥ విబుధవర్గములార వినుఁడుమాయామోహుఁడితఁడుదానవులమోహింపఁజేయఁ।
గలఁడుమోహితులయి, ఘనవేదమార్గబ,హిష్కృతులై వీర్యమెడలిచెడుదు ।
రందఱువారునేనఖిలస్థితికిఁ గర్త్తఁ,గానశత్రులఁజంపఁగాదు నాకుఁ।
గమలజునకునధికారమిచ్చితిఁగానఁ, దదధీనమీసర్వదైత్యవర్గ ।

గీ॥ మట్లుగావునని తఁడెమీయర్థమెల్లఁ, జేయఁగలఁడు భయంబేల శీఘ్రమరుగుఁ।
డనుచునంతర్హితుండయ్యెనాదిదేవుఁ,డమరులునుమ్రొక్కి చనిరిహృష్టాత్మలగుచు॥

వ॥ మాయామోహుండును నమ్మహాసురలున్న కడకుంజనియె. తత్ప్రికారంబు వినుము॥ 293

శా॥ మాయామోహుఁడు వ్రాయి కన్గొనియె శుంభద్వీచి మన్నర్మదా
తోయస్ఫారితతీరకాననమునందున్నందితప్రస్ఫుర ।
ద్దీయుక్తిందపమాచరించుచుఁ బ్రశస్తిం, బెంపుదీపించుదై
తేయశ్రేష్ఠులవేదచోదితసముద్దీప్యత్క్రియానిష్ఠులన్ ॥ 294

వ॥ ఇట్లుకాంచి దిగంబరుండును, ముండుండును, బర్హిపత్రధరుండును, నై దైత్యులంజేరంబోయి మాయామోహుఁడు మధురవచనంబుల నిట్లనియె॥ 295

గీ॥ దైత్యపతులార యేమియర్థంబుగోరి, తపముచేసెద రైహికార్థంబొగాక ।
స్థిరతరాముష్మికార్థమో చెప్పుఁడనిన, వారలిట్లనిరతనితోధీరఫణితి ॥ 296

క॥ పరలోకఫలముచిత్తాం,బురుహంబులఁ దలఁచితపముపూనితిమిగుణా ।
కరయక్కఱయేమి ట్లో,వరయుటకన వారిఁజూచియతఁడిట్లనియెన్ ॥ 297

చ॥ వినుఁడు వముక్తిగోరినఁ, బ్రవీణత, మద్వచనేరితార్థముల్ ।
ఘనతరధర్మయుక్తములు, కాంక్షితమోక్షఫలప్రదంబు, లీ ।
రనితరబుద్ధులెవమదుదితామలధర్మములాచరింపుడెం ।
దును సరిలేనిమీవరమనోరథముల్సఫలత్వమొందెడిన్ ॥ 298

వ॥ ఇది ధర్మం బిదియధర్మం బిదిసాధువిదియ సాధువు, ఇదిముక్తియెసంగు నిదిముక్తియెసంగదు. ఇది పరమార్థం బిదియపరమార్థంబు. ఇది కార్యం బిదియకార్యంబు. ఇది స్ఫుటం బిదియస్ఫుటంబు. ఇది దిగంబరధర్మం బిదిబహువస్త్రధర్మంబని బహుయుక్తిదర్శన చర్చితంబులగునతని వచనంబులు విని విశ్వసించియనేకాంత వాదపరులై యల్పకాలంబునన త్రయీతాహ్యగంబుచేసిరి. తదనంతరంబ మటియును॥ 299

క॥ ధర్మపరులౌచు వైదిక, కర్మాచరణ ప్రవణవికాసితతనులై ।
నిర్మలత నున్న కొందఱి, నర్మిలిఁగని యధికవంచనాతికుశలుఁడై ॥ 300

క॥ కాపాయధారియై సం, భాపానిపుణత్వమమర మాయామోహుం।
డీషదనిశ్చితకుహనా, వేషతఁ బాషండవృత్తి వెలయంబలెఁన్ ॥ 301

క॥ దనుజవరులారమీ రి, ట్లూనరించిన పనికి స్వర్గమో, మోక్షంబో।
వినుత ఫలంబక్కట యిం, కనయినఁ బశుహింసమానఁగాదే మీకున్ ॥ 302

క॥ జ్ఞానంబు కారణము వి, జ్ఞానమయమశేషమనుచు, సకలవిబుధులున్।
బూనివివరించి రింకన్, జ్ఞానవిదులుగాఁగవలయుఁ జయ్యనమీరల్ ॥ 303

వ॥ వినుండిజ్జగంబనాధారంబై భ్రాంతిజ్ఞానార్థతత్పరంబై, రాగాదిదుష్టంబై, భవ
సంకరంబునందు భ్రమించుచుండు ॥ 304

శా॥ కార్యంబంచు నకార్యమంచు నిట వక్కాణింపఁగానేల, మీ।
రార్యుల్ చూడుఁడు, పుట్టిరంగనలు భోగార్థంబె యిట్లాట, ని
ర్హార్యదంబుగ భోగములల్గనుఁడు కామక్రీడ నెంచం, దనూ,
నిర్వాణంబయిన న్గనంగలరె, నిర్నిద్రోపభోగక్రియల్ ॥ 305

గీ॥ చిత్తగించినవెల్ల భక్షింపవలయు, ఋణికతనువిది చిత్తంబుకట్టఁదగునె।
జగతిలో భక్ష్యమిది, యభక్ష్యంబిదనుచు, నెంచుకొనుమాట లెల్లనువంచనంబు॥

వ॥ ఇవ్విధంబు తెలియుండు మద్వచనంబులు చేయుండనుచు ననేక హేతుదృష్టాం
తంబులుచూపి చెప్పుమాయామోహుని వచనంబులవలంబించి నక్తంచరులు
కించిత్కాలంబునన శ్రుతిస్మృత్యుదితంబగు ధర్మంబువిడిచి యన్యోన్య బోధ
కులై శిష్యాచార్య పరంపరల వలన నందఱుఁ బాషండధర్మపరులై రప్పుడు ॥

సీ॥ పలుసంతమాటల పాఁతజోలిభళీర, సడిపడ్డ యీవట్టి చదువులేల।
పదమంచునమ్మి నిబ్బరపుఁగర్మపయోధి, మునిఁగిరయ్యా వీరిముచ్చటేల।
పరుఁడు పెట్టకకాని బ్రతుకలేరయ్యారె, బడుగువేలుపుల, ఖంబది? యిదేల,
పూరి కట్టెలు మేక పోతులు నేతులు, నవుర జన్నపు బూమెలాటలేల ॥

గీ॥ డంబులివియేల పరమధర్మంబహింస, యనుచు వేదద్విజామరయజ్ఞతతుల।
నతులపాషండచండయుక్త్యతిశయముల,గములనిందింతురసురపుంగవులు,కపులు

వ॥ మఱియు నమ్మాయామోహుండు ॥ 309

క॥ జగతినహింసయె పరమం, బగు ధర్మమధర్మమనుచుఁ బాటింపంగాఁ।
దగునెక్రతు హింసయుక్తికి, మొగయవుగాయిట్టి యర్థములు చర్చింపన్ ॥ 310

మ॥ క్రతువుల్ పెక్కులుచేసి దేవుఁడయి స్వర్గంబేలు, నౌరాశచీ,
పతియంచుఁ బ్రమమందనేల యనలప్రాంచచ్ఛిఖాదగ్ధమై।

వితథంబైన హవిఃకదంబకము భావింపం ఫలావాప్తియాఁ,
జతురంబే యహహావినందగునె యీజంజాటములవ్వల్కినన్ ॥ 311

క॥ అనయము, క్రతువున మృతిబొం, దిన పశువు దివంబుగనుటనిజమే, యట్లై ।
నను యజమానుఁడు నిజజన, కుని జంపఁగ వలదెదివముఁ గూర్చెడికొఱకున్॥

చ॥ ఒకరుభుజింప నన్యులకు నొందదుగాపరితృప్తి, శ్రాద్ధముల్,
వికలతఁ జేయువారు కడువెఱ్ఱులు, తృప్తి నిజంబయేని, యీ ।
రికిఁ జనువారు చల్దులు ధరించి చనంబనిలేద, యింటి వా,
రకుటిల చిత్తులై కుడువనక్కడవారికిఁ దృప్తిగల్గెడిన్ ॥ 313

వ॥ ఈయంతయుంజనశ్రద్ధేయముగాఁ దలంచి యుపేక్షింపవలయు.ఆప్తవాదంబులా
కసంబుననుండి యూడిపడవ్రుగదా ! యుక్తియుక్తంబైన వచనంబు గ్రహింప
వలయు. నావచనంబులు మీకు రుచియించినఁ జేయుండని పెక్కుదెఱంగుల
బోధించు మాయామోహుని మతంబవలంబించి పాషండధర్మపరులై వేద
మార్గంబు విడిచి చరించిరంతం గొంతకాలంబు చనిన ॥ 314

క॥ హరిహయరథభటకోటి, స్ఫురణము మిన్నందఁ గదలిపోర మహాసం ।
గరమొనరించిరి దైత్యులు, సురగణములతో సమగ్రశూరత్వమునన్ ॥ 315

వ॥ ఇట్లు పోరిదేవగణంబులచేత నిహతులైరి. మైత్రేయా ! వేదోదితంబైన
స్వధర్మంబు వారికిఁ గవచంబైయుండెనట్టి వేదమార్గంబు విడుచుటంజేసి
నష్టకిల్బిషులైరి, దేవగణంబులు సుఖంచిరనిచెప్పి పరాశరుండు మైత్రేయున
కిట్లనియె ॥ 316

క॥ మాయామోహోదితమగు, మాయామార్గమునసడుచు మనుజుఁడునగ్నం ।
డీయర్థమునకు సంశయ, మేయెడల నైదుమునికు లేశ్వరవింతే ॥ 317

వ॥ బ్రహ్మచారి, గృహస్థ, వానప్రస్థ, పరివ్రాట్సంజ్ఞలుగల యాశ్రమంబులు
నాలుగుగాని యేనవయాశ్రమంబులేదు. ఎవ్వండేని క్రమంబున నాశ్రమధర్మం
బులు నడపకయుండు నప్పాతకుండు నగ్నుండనంబరఁగు. శక్తుండయ్యును నిత్య
కర్మంబు నడపండేని యద్దినంబుననే యతండు పతితుండగు. ఆపద లేకయు,
నొక్కపట్టుంబు నిత్యక్రియాహానిచేసినను మనుజుండు మహాప్రాయశ్చిత్తం
బున శుద్ధుండగు. సంవత్సరంబు క్రియాహానిచేసిన మనుజునిఁజూచి సూర్యావ
లోకనంబు చేయవలయు. ముట్టిన సచేలస్నానంబు చేయవలయు. సంవత్సర
క్రియాహానికరునకు శుద్ధిలేదని వేఱుచెప్పనేల ? దేవర్షి పితృతిథి భూతంబులం
దృప్తులంజేయని వానికన్నఁ బాతకుండులేఁడు. అట్టి పాతకితో యీనాసనపరి

చ్ఛద సంభాషణానుప్రశ్నంబులచేతఁ గలిసి వర్తించిన యతండు తత్తుల్య
పాతకుండగును ॥ 318

క॥ దేవతలఁ బితరులను భూ, తావళి నతిథివ్రజంబు, నర్చింపకవాం।
ఛాపృత్తిం, దాఁదిను, పా, పావహునకుఁ గలదెనిష్క్రియాకలన మహిన్ ॥

వ॥ నాలుగువర్ణంబులవారును స్వధర్మవిముఖులై హీనధర్మంబులనడిచిన, నగ్ను
లగుదురు. ఈనగ్నుల సర్వకాలంబుల దర్శనస్పర్శనాదులను వర్జింపవలయు.
శ్రద్ధావంతులాచరించు శ్రాద్ధంబు నగ్నులచేతం జూడఁబడిన నిష్ఫలంబగు
నీయర్థంబున కొక్కయితిహాసంబుగలదు. ఆకర్ణింపుము॥ 320

సీ॥ సకలధర్మజ్ఞుండు శతధన్వుఁడనురాజు, కలఁడు లోకైకవిఖ్యాతయశుఁడు।
తద్భార్యలై బ్య యుత్తమపతివ్రతశుభ, లక్షణా న్వితశుభశ్లాఘ్యచరిత।
ఆదంపతులు సరోజాక్షు జనార్దను, జపహోమదాన పూజావ్రితముల।
నెలమినారాధించి కొలుచుచునొకనాఁడు, కార్తికమాసమాంగళికపౌర్ణ ॥ [యు।

గీ॥ మాసి, నుపవాసముండి నేమమునగంగ, తోయములఁ దీర్థమాడి సంతుష్టహృద
లగుచుఁదటమునకేతెంచునవసరమున,నృపతిసఖుఁడొక్క పాషండుఁడేగుదెంచె॥

ఉ॥ వచ్చినవానితో నవనివల్లభుడల్లన మాటలాడఁగ
న్వచ్చిలతాంగివానిఁ గని విహ్వలయై కమలాప్తుఁజూచివా।
క్యోచ్చరణంబు మానిచనె నొయ్యననయ్యవనీశుఁగూడిసం
పచ్చయపేటిచ్చైన ప్రతిభావిలసన్నిజరాజధానికిన్ ॥ 322

వ॥ ఇట్లు నిజపట్టణంబునకువచ్చి యథాన్యాయంబుగాఁ బుండరీకాక్షు, నక్షీణ
పూజాదికంబులం దుష్టింబొందించుచుండిరంతఁ గొంతకాలంబునకు నమ్మ
హీకాంతుఁడు నితాంత సమరక్రీడా పరిశ్రాంతుండై యంతంబునొందిన
నతని కాంతారత్నంబును, ధర్మక్రమంబునఁ జితారోహణంబుచేసె. ఉపవాస
దినంబునఁ బాషండసల్లాపంబు చేసినదోషంబుననమ్మేదినీనాథుండు వైదేశా
ఖ్యపురంబునందు శునకంబై జన్మించె. ఆతని యుత్తమాంగనయు సర్వ
లక్షణసంపన్నయై కాశీరాజునకుఁ గూఁతురై జన్మించి జాతిస్మరత్వంబు గలిగి
యుండి ॥ 323

క॥ తనతండ్రి పెండ్లియాడఁగఁ, దనకుఁ బరిణయంబు చేయఁదలఁచిన నపుడ।
వ్వనజా తేక్షణవలదని, జనకునివారించెఁ గలితజాతిస్మరయై ॥ 324

శా॥ ఆకన్యామణియాత్మయోగ భవదివ్యజ్ఞానదృష్టిన్ ధరి
త్రీకాంతున్నిజవల్లభుంగనియె వైదేశంబుననీచనీ।

చాకారంబగు కుక్కపుట్టువున దుఃఖాక్రాంతుఁడై యుండఁగా
నాకాలంబునఁ బోయెఁదద్గత మహావ్యాసక్తిన వ్వీటికిన్ ॥ 325

వ॥ అచ్చటికిం బోయి తదవస్థుండై యున్న పతింజూచి దుఃఖించి యచ్చంచలాక్షి సత్కారప్రవణంబగు వరాహారంబొసంగభక్షించుచు, లాంగూలచాలనంబును, నధశ్చరణావపాతంబులును, భూలుంఠనంబును, వదనోదర దర్శనంబును, మొదలైన స్వశ్వజాతిలలితచాటుక్రియలుచేయ నతి వ్రీడితయై కుయోని జాతుండైన పతింజూచి దుఃఖించి ప్రణామపూర్వకంబుగా ని ట్లనియె ॥ 326

క॥ ధర్మైకపరాయణుఁడవు, నిర్మలుఁడవు విష్ణుభక్తినిరతుండవు స।
త్కర్మ్మఁడవు శతధనుండను, నిర్మలవృత్తంబుగలుగు నృపతివితలఁపన్ ॥ 327

గీ॥ అరయకుపవాసకాలంబునందుఁ దొల్లి, యధికపాషండుతో మాటలాడునట్టి।
దోషమున నీకునిటువంటి కొసఁగువచ్చె,నాత్మఁదలఁపుము నాఁటివృత్తాంతమెల్ల॥

వ॥ అని యివ్విధంబున ॥ 329

మ॥ లలనారత్నము తన్నుఁజూచి మృదుసల్లాపంబు గావింప పీ
నులు నిక్కించుచు నాలకించిమదిలో నూహ్యాన్నజాతిస్మర।
త్వలసజ్జ్ఞానమునన్ శరీరముతగుల్ వర్జించి జన్మించెన।
వ్వలఁగోలాహలనామ భూధరము చెంపన్ నక్కయై గ్రక్కునన్ ॥ 330

వ॥ అప్పతివ్రతాతిలకంబును సంవత్సర ద్వయంబునకు నగ్గిరికింబోయి, సృగాలంబై యున్నతనవల్లభుంజూచి యిట్లనియె ॥ 331

సీ॥ రాజేంద్ర ! మఱచితివే జనులెఱుఁగఁగా, శునకమైనీవున్న చోటికేను।
జనుదెంచిపాషండసల్లాపజంబైన, దోషంబుదెలిపితిఁదొడరినీకు।
ననవిని నక్కజీవనమువై వాంఛపో, విడిచినిరాహారవృత్తిఁదనువు।

... ...

గీ॥ దొఱఁగివృకమయి జన్మింప నెఱిఁగిసాధ్వి, వనమునకు నేగితోడేటి తనముదాల్చి।
యున్నపతిఁజూచి యక్కటాయోమహాత్మ. మఱచితే నీవుపూర్వజన్మపుఁజరితము॥

క॥ మునుపాషండునితోఁడ,య్యనవ్రతదివసమునమాటలాడినకతనన్ ।
వినుకుక్కనక్కతోడే, లనునీపుట్టువులుగల్గె నక్కటనీకున్ ॥ 333

క॥ అని తలఁపించిననపుడ,య్యనఘుఁడు వృకతనువు విడిచియటవి జనించెన్ ।
ఘనగృధ్రిమగుచునయ్యం, గన యప్పుడు దెలుపనతఁడుకాకంబయ్యెన్ ॥ 334

ఉత్సాహ.

కామినీలలామవలెఁగాకిఁగూడియక్కటా,
భూమినృపతులెల్ల నీకు భూరిబలులొసంగఁగా ।
స్వామివైచరించు నీవసద్బలిప్రభోక్తవై,
తేమిగలదు పూర్వకర్మమింతవింతచేయఁగాన్ ॥ 335

వ॥ పాషండ సల్లాప దోషంబున శునక, సృగాల, వృక, గృధ్రజన్మంబులెత్తి యిప్పుడు కాకంబవై తేయని తలఁపించిన. 236

గీ॥ కాకతనువువిడిచి గ్రక్కునకొంగవై, యున్నవిభునికడకు నొయ్యఁజేరి ।
చెలియ యెప్పట్లు తలఁపింపనమ్మహీ,విభుఁడు నెమిలియయ్యెవిప్రవర్య ॥ 337

చ॥ విభుఁడుమయూరజన్మము, నవీనత నెత్తుచొటొంగి, యప్పుడ ।
య్యభరిపుమధ్య దానికినభీష్టవరాభ్యవహారకృత్యముల్ ।
ప్రభనొనరించుచున్నకృతపాకముగోరుచుఁ బెంచుచుండఁగ ।
చ్ఛుభచరితంబు పక్వమగు చొప్పునఁ గాలమువీలవచ్చినన్ ॥ 338

వ॥ అక్కాలంబున జనకభూపాలుండు వాజిమేధ మహాక్రతువుచేసి తద్దీక్షాంతంబయిన యవబృథస్నానంబుచేయ నప్పుడప్పువ్వుఁబోఁడి మయూరంబుం దానునవబృథస్నానంబుచేసి యమ్మయూరంబుంజూచి పాషండసల్లాప దోషంబున శునక సృగాల, వృక, గృధ్ర, కాక, బకజన్మంబులెత్తి యిప్పుడు మయూరంబవై యున్నాఁడవు. తలంచుకొనుమని తలఁపించిన జాతిస్మరుండై మయూర దేహంబు విడిచి యజ్జనకమహీపాలునకుం బుత్రుండై జన్మించి శిక్షాకాలంబున సంప్రాప్త యౌవనుండయ్యెనంత. 339

ఉ॥ మానిని తండ్రితోడ ననుమానముమాని మదీయపాణిపీ,
డానుపమానయత్నమునకై యిపుడీవుస్వయంవరంబు పెం ।
పూనఁగఁజేయుమన్న ముదమొందుచుఁ గాశివిభుండు చేసెఁ బెం,
పై నెగడన్ స్వయంవరమహం బరుదెంచిరి రాజనందనుల్ ॥ 340

గీ॥ ముదముతోడ స్వయంవరమునకు రాజ, పుత్రులేతేరనందులోఁ బూవుఁబోఁడి।
జనకభూపాలనందనుఁ జారుకీర్తిఁ, దనపతివరించె ధర్మపథంబువెలయ ॥ 341

వ॥ అక్కాంతారత్నంబుతో నారాజనందనుండు, బహుభోగంబు లనుభవించి తండ్రిపరోక్షంబున వైదేహదేశంబునకు రాజై సాంగదక్షిణాకంబుగా బహు యజ్ఞంబులుచేసి యనేకదానంబులు ధర్మంబులుచేసి పుత్రుల నుత్పాదించి శాత్రవులజయించి యథాన్యాయంబుగా రాజ్యంబుపాలించి ధర్మక్రమంబున

సంగ్రామంబులో నక్షీణవిపక్ష ప్రక్ష్వేడనక్షుతవక్షఃస్థలుండై దివంబునకుం
జనిన నతనిధర్మపత్ని చితారోహణంబుచేసి యతండుం దానును సర్గక్షయ
పర్యంతంబును నక్షయంబులైన స్వర్గాదిభోగంబు లనుభవించిరని చెప్పి
శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 342

సీ॥ పాషండ సల్లాపదోషంబు, నశ్వమే, ధావబృథస్నానజాతి మహిమ ।
యును నిట్టితెఱఁగు సుమ్మనఘాత్మ, కావునఁ, బాపిష్ఠపాషండ భాషితంబు ।
సంస్పర్శనంబును జాలింపవలయు వి, శేషించి వినుపుణ్యశీలుఁడైన ।
వారు యాగాది దీక్షారంభవేళల, సద్వ్రితాద్యుపవాస సమయములను ॥

గీ॥ గూడిపాషండుతోమాటలాడఁజనదు, మానివరయొక్కనెలక్రియల్ మానునెవ్వఁ।
డతనిఁగని భానుఁజూడంగనప్పా మెపుడు,నన్నియును మానువానిమా టడుగనేల॥

వ॥ పాషండులను, వికర్మస్థులను, బిడాలవ్రతికులను, శఠులను, హైతుకులను, బకవృత్తులను, వాజ్మాత్రంబుచేతనైన నర్చింపంజనదు. దురాచారులును, బాపిష్ఠులునునైన పాషండులతో సంసర్గసల్లాప సహాసనస్థితులు వర్జింపవలయు. ఇప్పుడు నాచేతంజెప్పంబడిన వీరు నగ్నులనంబరఁగుదురు. దృష్టిమాత్రంబున శ్రాద్ధంబు చెఱుపంజాలుదురు. వీరితో సంభాషించిన దినకృతపుణ్యంబులు చెడు. కావున బుధుండు వీరిసమీపంబునకుం బోవలవదనిచెప్పి శ్రీపరాశరుం డిట్లనియె. 344

చ॥ కలగొనుజ్ఞానమేమియును గానక మూఢ్యమున న్వృథాజటల్
తలలధరించి శౌచమును ధర్మముపై తృకపిండతోయముల్ ।
తలఁపనిదుష్టచిత్తుల కథల్ చెవిఁదార్చినఁ, దోడఁబల్కినన్
జులుకనమర్త్యలొందుదురు సుమ్మువమానరకప్రపంచమున్ ॥ 345

వ॥ అని చెప్పుటయు ॥ 346

ఉ॥ నీలశిఖాధరవాస, వాసరకరోన్ని ద్రారివహ్నిచ్ఛటా
తూలద్దైత్యవికాస,కాసర శిరఃస్తుతోక్యకృతాంతార్థికే ।
ళీలోలాత్త విలాస,లాసమహపాళీ ద్రష్టుకామాంతలో ।
కాలక్ష్యప్రతిమాస, మాస రసభావాశ్లిష్ట దోరంతరా ॥ 347

క॥ మంఝుగ సంసృతిసింధుమి। మంఝూద్ధరణై కదీక్ష,మహితపిపాసా ।
సంక్షోభరోహణమిళ, ద్ధ్వాంక్షవయో మోక్షదానదక్షిణవీక్షా ॥ 348

తోటకము.

నిజభక్తమహత్త్వ వినిర్దళితా, ప్రజహాత్సుమహత్తర పాపతతీ ।
సుజనస్తవనీయ యశస్తిలకా, వ్రజపద్మ భవాండఫలప్రతతీ ॥

గద్య॥ ఇది శ్రీమత్సు భద్రాకరుణాకటాక్ష వీక్షాలబ్ధకవిత్వ తత్త్వపవిత్ర వేంకటామాత్యపుత్రకందాళ శ్రీరంగాచార్య కృపాపాత్ర సజ్జనమిత్ర శ్రీహరిగురు చరణారవింద వందనపరాయణ కలిదిండి భావనారాయణ ప్రణీతంబైన శ్రీవిష్ణు పురాణంబునందు స్వాయంభువాది చతుర్దశమనువుల చరిత్రంబును, వ్యాసావతారంబును, ధ్రువచరిత్రంబును, పృథుచరిత్రంబును, ప్రహ్లాదచరిత్రంబును, యాజ్ఞవల్క్య చరితంబును, సూర్యస్తుతియుఁ, జతుశ్శ్వేద సంప్రదాయంబును, నష్టాదశ విద్యాసంఖ్యానంబును, యమభటసంవాదంబును, భగవదారాధనప్రకారంబును, వర్ణాశ్రమాచారంబులును, సదాచారంబును, శ్రాద్ధప్రకారంబులును, నగ్నిప్రకారంబును, దేవాసురయుద్ధంబును, దేవతలు శ్రీహరిని స్తుతియించుటయు, మహామోహనిర్మాణంబును, బౌషండాచారవర్ణనంబును, శతధనోపాఖ్యానంబును, ననుకథలుగల తృతీయాంశంబునందు తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

విష్ణుపురాణము.

భావనారాయణకృతము.



చతుర్థాశ్వాసము.

రంజితమాళవభూ,

మీరమణసహస్ర వాజిమేధ ఫలీభూ।

తారూఢ కల్పభూజా,

కార మహానీలశైలకటక విహారా ॥ 1

గీ॥ మతియునప్పుడుమైత్రేయమౌని వరుఁడు,హర్ష సంభ్రమపరిపూరితాత్ముఁడగుచు।
శ్రీపరాశరు పాదరా జీవయుగళి, మ్రొళ్ఁగీల్కొల్పి పల్కెసమ్మతి దలిర్ప ॥ 2

చ॥ ధీరకులాగ్రగణ్య, సముదీర్ణ భవద్వచనంబులన్నదా.
చారము సర్వధర్మములు చక్కఁగవింటిఁ బ్రహృష్టమయ్యె హృ।
త్సారసమింకనొక్కటి ప్రసన్నతఁజెప్పుము రాజవంశ వి,
స్తారము దారతన్వీను ముదంబుమనంబునఁబుట్టి దట్టమై ॥ 3

వ॥ అనివిన్నవించిన శ్రీపరాశరుం డిట్లనియె ॥ 4

చ॥ కమలజుఁడాదియై యశముగల్గి మహత్తర శూరయజ్వరా,
ట్సము దయభూషితంబయి విశంకట మౌమనువంశమీవు ప్రే।
మమున వినందగున్గలుషమండలి వాయుటకై తదీయ ది,
వ్యమహిమ వెంపులెన్నఁ దరమాపరమార్థ వివేకతత్పరా ॥ 5

గీ॥ వసుధ బ్రహ్మోద్యమగు మనువంశమెవ్వఁ, డేని నిత్యంబు వినుదృఢంబైన భక్తి।
సకలకాలంబు నతనివంశంబువృద్ధిఁ, బొందుచుండును శాంతసంపూర్ణహృయ ॥

వ॥ సకల జగదనాదియై ఋగ్యజుస్సామాది మయుండై భగవద్విష్ణు మయ
బ్రహ్మంబు, మూర్తరూపంబైన హిరణ్యగర్భుండు బ్రహ్మాండంబునఁ బ్రథ
మంబా విర్భవించె. ఆ బ్రహ్మ దక్షిణాంగుష్ఠంబున దక్షుండుపుట్టి నాదక్షు

నికి నదితి. యదితికి వివస్వంతుఁడు, వివస్వంతునకు మనువు, నామనువున కిక్ష్వా
కుండు, నృగుండు, ధృష్ట, శర్యాతి, నరిష్యంత ప్రాంశు నాభాగ, దిష్ట, కరూష,
పృషధ్రాఖ్యులు పదుగురు పుత్రులుపుట్టిరంత ॥ 7

గీ॥ మనువు మిత్రావరుణులకు మఖముచేసి, తనకుఁ దనయులు గావలెనని తలంప।
హోతషపచారముననందునుదయమయ్యెఁ,గన్యయొక్క తెయిలయనఁగామునీంద్ర

క॥ ఆయిల మిత్రావరుణుల, యాయతకృప, మగుడఁబురుషుఁడై సుద్యుమ్న ।
స్నాయన్నామంబునఁ,దగి యాయెడశాపమునఁ గన్యయయ్యెన్నగుడన్ ॥ 9

వ॥ ఇట్లు సుద్యుమ్నుండు క్రమ్మఱంగాంతయై సోమ పుత్రుండగు బుధుని
యాశ్రమ సమీపమునం బరిభ్రమించుచుండ ॥ 10

చ॥ కుసుమశరాశుగ ప్రచయకుంఠితుఁడై శశి పుత్రుఁడప్పు డ,
బ్బిసరుహనేత్రవై మిగులఁబ్రేమవహించి రమించె నెందు న ।
ప్పసముగ నేకతంబ శతపత్రవి లోచనఁగాంచి భ్రాంతుఁడై,
యసమశరార్తినెట్టి బుధుఁడైఁనఁ జలింపక నిల్వనేర్చునే ॥ 11

వ॥ ఇట్లు రమించి బుధుండిలయందుఁ బురూరవుంగనియె నంత ॥ 12

చ॥ ఇలకుఁ బురూరవుండు జనియింప మహర్షులు యజ్ఞపూరుషుం,
జలజదళాక్షువేదమయుఁ, జాలఁబ్రసన్ననిఁ, జేసి యయ్యిలా
లలనకుఁ బుంస్త్వరూపమగు లాగొనరించిరనంతరంబ య,
య్యిలఘున కుద్భవించెఁ దనయత్రితయంబు నయంబుమీఱఁగన్ ॥ 13

వ॥ ఇట్లు సుద్యుమ్ననకు నుత్కల, గయ, వినతులను మువ్వురు కొడుకులు
పుట్టిరి. సుద్యుమ్నుండు స్త్రీపూర్వుండుగాన రాజ్యభాగంబున కర్హుండుగాకున్నఁ
దండ్రి వసిష్ఠువచనంబున నతనికిం బ్రతిష్ఠానపురంబిచ్చిన నతండు తన
పుత్రుండైన పురూరవున కిచ్చె ॥ 14

క॥ మనుపుత్రుండగు పృషధ్రుఁడు, తనగురువులగోవుఁ జంపితా శూద్రుండై ।
జనగర్హితత్వమునఁ బడి, చనియె, నెచటికేనియును, విచారముగదురన్ ॥ 15

వ॥ కరూషునివలన కారూషులను బలపరాక్రమ సంపన్నులైన క్షత్త్రియులుకలి
గిరి. దిష్టునకు నాభాగుండు కలిగి వైశ్యుండయ్యె. అతనికి బలంధనుండు నతనికి
వత్సప్రీతియు నతనికిఁ బ్రాంశువు నతనికిఁ బ్రజాపతియు నతనికి ఖనిత్రుఁడు నత
నికిఁ జాక్షుషుండు, నతనికి వింశుఁడు నతనికి వివింశకుఁడు నతనికి ఖనినేత్రుఁడు
నతనికి నతివిభూతియు నతనికి గరందముండు, నతనికి, నవిక్షితుండు, నతనికి
మహా బలుండైన మరుత్తుండు పుట్టె ॥ 16

గీ॥ అతని యధ్వరములఁబోలు నధ్వరంబు, గలుగనేరదు భూమిచక్రంబునందు।
హైహయములకాని యాగభూమ్యంతరమున, నన్యయాగోపకరణంబులరయ లేవు ॥

చ॥ సురపతి సోమపానమునఁ జొక్కమదించె, ధరామరేంద్రులు,
ద్ధురవర దక్షిణార్థములఁ దుష్టివహించిరి, సభ్యఋత్విగు।
త్కరములు దేవబృందము నుదారసమర్హణ ముఖ్యలాల సా,
భరమునఁ బ్రీతిపొందెఁ దలపన్వశమౌనె తదీయ యజ్ఞముల్ ॥ 18

వ॥ అమ్మరుత్తునకీర్తి నేడునుం జెప్పంబడు. చక్రవర్తియగు నమ్మరుత్తునకు నరిష్యం
తుండుపుట్టె. నతనికి దమఁడు, దమునకు రాజవర్ధనుండు జన్మించె.
నతనికి సువృద్ధియు నతనికిఁ గేవలుండును నతనికి సుధృతియు నతనికి నరుఁ
డును నతనికిం జంద్రుఁడును నతనికిఁ గేవలుండును నతనికి బంధుమంతుండును
నాతనికి వేగవంతుండును నతనికి బుధుఁడును నతనికిఁ దృణబిందుండు. నాతనికి
నిలబిలయను నొకకన్యకయుఁబుట్టె వినుము. 19

ఉ॥ ఆతృణబిందుభూవిభుని నచ్చర లేమ యలంబుసాఖ్య కా,
మాతురయైవరించి, సుతు, నర్కసము జ్వలతేజులోక వి।
ఖ్యాతు విశాలునింగనియె, నాతనిపేర విశాలయన్నము,
ద్యోతితభూతి యీ నగర మొప్పె మహీమహిళా విభూషియై ॥ 20

వ॥ ఆ విశాలునకు హేమచంద్రుండు, నతనికిఁ జంద్రుండు, నతనికి ధూమ్ర
కుండు, నతనికి సృంజయుండు, నాతనికి సహదేవుండు నతనికిఁ గృశాశ్వుండు
నతనికి సోమదత్తుండుపుట్టి శతాశ్వమేధంబులుచేసె. ఆసోమదత్తునకు జన
మేజయుండు, నతనికి సుమతి జనియించె, వీరలు వైశాలేయులనం బ్రసిద్ధులై
వెలయుదురు. 21

గీ॥ వినుతతృణబిందుని ప్రసాదమునన్నృపాలు, రంగఱునునుర్వియై శాలులనఁగదగిరి।
ధార్మికులువీర్యవంతులు నిర్మలులుబ, లాయురున్నతులునునై మహామునీంద్ర ॥

వ॥ శర్యాతికి సుకన్యయను కుమారిక యు, నానర్తుండను కుమారుండును గలిగిరి
ఆసుకన్యకను చ్యవనుం డుద్వాహంబయ్యె. పరమధార్మికుం డైనయానర్తునకు
రేవతుఁడు పుట్టె ॥ 23

క॥ రేవతుఁడు తండ్రియేలిన, భూవిదితానర్త విషయములు పాలించెన్ ।
శ్రీవెలయంగఁ గుశస్థలి, నావిశ్రుతికలుగు పురమునన్వసి యించెన్ ॥ 24

వ॥ రేవతునకు రైవతుండనఁ గకుద్మియనఁ బర్యాయనామంబులుగల పుత్రుండు
కలిగె. అతనికి రేవతియను కన్యక జనించి పెరుగుచున్నంత ॥ 25

ఉ॥ రైవతుఁడాత్మపుత్రికిఁ గరగ్రహణార్థము రాజపుత్రుఁడీ
భూవలయంబునందుఁ దలపోయఁగ నెవ్వఁడొ కోయటంచునా।
రేవతిఁదోడుకొంచు, నిబిరీసగతి ప్రతిభాప్తిఁ, బోయె,రా
జీవభవాలయంబునకుఁ జిత్తముతత్తర పాటునొందఁగన్ ॥ 26

వ॥ ఇట్లు సత్యలోకంబు నకుంబోయి తదంతికంబున హాహా, హూహూనామ
గంధర్వులతి రాగంబున దివ్యగానంబుచేయ వినుచుండె. అద్దివ్యగానంబు
త్రిమార్గపరి వృత్తంబైనను ననేకయుగ పరివృత్తంబైనను ముహూర్తంబుగాఁ
దలంచుచుండి గీతావసానంబయిన నబ్జయోనింగని సాష్టాంగ నమస్కారంబు
చేసి యిక్కన్యకు యోగ్యుండైన వరుండెవ్వరని యడిగిన రైవతునకుఁ జతు
రాననుం డిట్లనియె ॥ 27

గీ॥ వసుధనీకు మనసువచ్చిన యల్లుఁడే, పగిదివాఁడటన్నఁ బార్థివుండు।
మ్రొక్కి-స్వామిచిత్తమునకు వచ్చినవాఁడె, వనజముఖికియోగ్యుఁడనుచుఁబలికె ॥

సీ॥ వనజగర్భుఁ డొకింతవడి విచారించి, భూపాగ్రణిఁజూచి యిట్లనియెనీవు।
తలఁచినవారి సంతతులుసపుత్ర, పౌత్రాదిగా వసుధనై నణఁగిపోయె।
గానంబువినుచుండఁగా బహుకాలంబు, పోయె నిప్పుడు భూమిఁబొడమఁగలిగి।
యున్నది, కలియుగంబిన్నలినాక్షి, నెవ్వరికిచ్చెదవు బంధువర్గకోశ ॥

గీ॥ బలము లెవ్వియు లేవు నీకిలనటన్న, సాధ్వసమునొంది యారాజుజలజ భవుని।
కనియె"నిక్కన్యనింక నెవ్వనికినిత్తు", ననినఁదలవంచిమనసులోనరసి యజుఁడు ॥

వ॥ నీవిచ్చటికి వచ్చినవెనుక నష్టావింశతి చతుర్యుగంబులు చనియెనని పలికి
యేకాగ్ర మనస్కుఁడై సప్తలోకగురుండగు నంభోజయోని కృతాంజలియగు
రాజున కిట్లనియె ॥ 30

సీ॥ ఎఱుఁగలేమెప్పుడు నేజగన్మయుని, స్వభావస్వరూప సంపద్బలములు।
కళమొదల్యుగచర్య కడపలగాఁగల, కాలమేవిభుభూతిఁ గడపలేదు।
సృష్టిరక్షణనాశ కృత్యార్థమే దేవు, వలనమూర్తి త్రయంబెలమిఁ గలిగె।
శక్రాదిరూపియై సకలలోకంబులు, పాలించునే పరాత్పరుఁడు, నియతిఁ ॥

గీ॥ జంద్రసూర్యాకృతులుదాల్చిజగతితమమునకలమునుబాఱఁద్రోలునేస్వప్రకాశు।
డగ్నిపవనాంబువియదవన్యాత్ముఁడెవ్వఁ, డట్టిసర్వేశుఁడవతారమయ్యెనపుడు ॥31

వ॥ జగంబులు తానయైగలుగఁజేసి రక్షించిత్రుంచునట్టి శ్రీవిష్ణుదేవుం డిప్పుడు
నిజాంశంబున నవతరించి మీకుశస్థలి ద్వారకయను పట్టణంబుగా నందుబల

దేవుండన నఖండప్రభావంబున నున్నవాఁడు. అమ్మహాను భావునకుఁ గన్యా
రత్నంబునిమ్మ పొమ్మనిన రైవతుండు భూలోకంబునకు వచ్చి ॥ 32

గీ॥ కుఱుచలైయల్పతేజులై గుణవివేక, బలసమృద్ధులఁ దక్కులైప్రబలుప్రజలఁ।
గాంచివెఱఁగొందుచును, ద్వారకానగరికి, వచ్చిరామునకక్కన్యనిచ్చెనృపుఁడు॥

చ॥ బలుఁడునతిప్రమాణయగు పద్మదళాయత చారులోచనన్
హలమునవంచి యుంచితశుభావయవస్ఫుటగాత్రిఁ జేసివెం
పలవడఁబెండ్లియై ప్రముదితాత్మకుఁడై యనురాగభాగనే
కలలితకామ భోగములుగైకొని యుండెనఖండ సంపదన్ ॥ 34

క॥ అనురూప వరునకాత్మజ, ననువొందఁగనిచ్చి ప్రముదితాత్మకుఁడై యా ।
జనవిభుఁడుతపముచేయన్, జనియె హిమాచలమునకుఁ బ్రసన్నత్వమునన్ ॥35

వ॥ రైవతుండు బ్రహ్మలోకంబునకుం బోయి రాకయున్న వెనుకఁబుణ్యజనసంజ్ఞ
లుగల రాక్షసులు కుశస్థలిపై దాడివెట్టిన రైవతుని తోఁబుట్టువులునూర్గురు
రాక్షసపరాజితులై నానాదిక్కులకుం బోయిరి. వారలయన్వయంబునం బుట్టి
నక్షత్రియులు సర్వదిక్కు లందునిలిచిరి. ధృష్టునకు ధార్ష్టంబను క్షత్రియ
కులంబుపుట్టె. నాభాగునకు నాభాగుండు, నాభాగునకు నంబరీషుండు, నంబరీషు
నకు విరూపుండు, విరూపునకు పృషదశ్వుండు, వృషదశ్వునకు రథిరతుండుపుట్టి
వీరాంగీరసులను క్షత్రోపేతులైన ద్విజులైరి ॥ 36

క॥ క్షుతమొనరింపఁగ, మనువున, కతులఘ్రాణమునఁబుట్టి, నాత్మజుఁడు, బలా ।
న్వితుఁడిక్ష్వాకుఁ డనంగా, *నతనికినూర్వురు కుమారులైరి మునీంద్రా ॥ 37

వ॥ వారిలోపల మువ్వురువికుక్షినిమిదండాఖ్యులు శ్రేష్ఠులు. శకునిప్రముఖులేఁ
బండ్రుత్తరాపథంబునకు రాజులైరి. నలువదియె నమండ్రు దక్షిణాపథంబునకు
రాజులైరి. అయ్యిక్ష్వాకుం డొక్కనాఁడు ॥ 38

సీ॥ అష్టకాశ్రాద్ధ కర్మారంభ మొనరించి, యర్ఘామాంసంబు తెమ్మనుచుఁదనదు ।
కొడుకువికుక్షుఁ బేరొక్కనిపిల్చిపంపిన, నడవికిఁబోయి యర్ఘంబులైన ।
మృగములవధియించి మించినయాకటఁ, జనలేకయందొక్క శశముదిని,క ।
డమమాంసమంతయుఁ దమతండ్రికిచ్చిన, నదిప్రోక్షణముచేయ నరుగుదెంచి ॥

గీ॥ కులగురుండువసిష్ఠుఁడకొక్కదవయెఱిఁగి, కనలియీమాంసమర్ఘంబుగాదు,వీఁడు।
మీఁదువుచ్చెనటన్న నమ్మేదినీశుఁ డాత్మనంపనువిడిచె సంయమివరేణ్య ॥ 39

---

* "నతనికి నేకశత పుత్త్రులైరి మునీంద్రా." ?

వ॥ గురుండు కోపించి శశాదుండని పలుకుటంజేసి వికుక్షిశశాదుండ నంబరఁగి, తండ్రి పిమ్మట రాజయ్యె. ఆ శశాదునకుఁ బురంజయుండును పుత్రుండు పుట్టె ।

40

సీ॥ మనువు, త్రేతాయుగంబున దేవదానవ, తతులకుఘోర యుద్ధంబుకలిగె ।
అందుబాహాబలులైన రాక్షసవర్యు, లమరసర్గమునెల్ల నాక్రమింప ।
విఱిగిపోయినవనవికచపద్మదళాక్షు, భగవంతునచ్యుతుఁ బ్రార్థనముల ।
నలరింప,వరదుఁడై యఖిలజగత్పరా, యణుఁడునారాయణుం డఖిలసురల ॥

గీ॥ నాదరించి,గభీర వాక్యములననియె, నాత్మనెఱుఁగుదు నేను మీయభిలషితము।
వినుముభూమిస్థలిశశాదుఁడనునృపాలతనయుఁడుపురంజయుండనఘనుఁడుగలఁడు॥

వ॥ అతని శరీరంబున స్వాంశంబునం బ్రవేశించి యశేషదోషాచరులం జంపిద. మీరును బురంజయు ననురవధోద్యోగంబునకు నుద్యుక్తుం జేయుండనినఁ బుండరీకాక్షునకు నక్షీణభక్తి తాత్పర్యంబునం బ్రణమిల్లి పురంజయు పాలికిం బోయి సాదరంబుగా బృందారకు లిట్లనిరి ॥

42

ఉ॥ క్షత్త్రియవర్య ప్రార్థనముగైకొను మిప్పుడు ఘోరనిర్జరా
మిత్రులతోడఁబోరొదవె, మేమతదుద్ధతి కోర్వలేము, హే
తిత్రుటితాఖిలద్విష దధీశుఁడవీవు సహాయమైనచా
శాత్రవకోటి నోర్చెదము చయ్యననీచన విమ్ములెమ్మనన్ ॥

43

గీ॥ సకలలోకాధినాథుఁ డీశతమఖుండు, స్కంధముననన్ను మోవఁగాఁగదలిపోయి।
జాగ్రదుగ్ర ప్రతాపదుస్సాధదనుజ, కోటిఁగెలిచెదనిది మీకుఁగూడెనేని ॥ 44

వ॥ ఇవ్విధంబున కొడంబడిన సహాయంబు చేసెద ॥

45

గీ॥అనిననొడఁబడి రమరులయ్యచలభేది యపుడువృషభాకృతి వహించెనతనిమూఁపు।
రంబుపై నెక్కిలీలఁ బురంజయుండు, కదలెశాత్రవకోటిపై ముదమెలర్వ ॥ 46

వ॥ ఇట్లింద్రుఁడు వృషభంబైనఁ దక్కుదారోహణంబుచేసి వైష్ణవతేజో విశేషోపబృహితుండై రాక్షసులఁగెలిచి పురంజయుండు ककుదారోహణ నిమిత్తం బునఁ గకుత్స్థుండనంబరఁగె. అతనికి నలేనుండు, నతనికిఁ బృథువు, నతనికి విష్టరాశ్వుండు, నతనికిఁ జాంద్రుండు, నతనికి శాబస్తుండునుబుట్టె. అతండు శాబస్తియను పురినిర్మించె. ఆశాబస్తునకు బృహదశ్వుండు నతనికిఁ గువలయాశ్వుండునుబుట్టె.

47

చ॥ అమలచరిత్ర యాకువలయాశ్వుఁడుదంకు నకున్మహోపకా,
రము నొనరించు దుందుఁడను రాక్షసుతో సమరంబుచేసె దు ।

ర్గమతరవిష్ణుతేజమున, రంజలి యిర్వదియొక్కవేయుధై,
ర్వ్యమహిత సారసాహస నిరంకుశులాత్మ జులర్థిగొల్వఁగా ॥ 48

వ॥ ఇట్లు యుద్ధంబుచేయునప్పుడు దుందుముఖనిశ్వాసాగ్ని దగ్ధులై యేకవింశతి సహస్రనందనులు మృతులైనఁ గువలయాశ్వుండు దుందునిం జంపె. తన్నిమిత్తంబున నతనికి దుందుమారుండను పేరుకలిగె. అతనికి దృఢాశ్వ చంద్రాశ్వ కపిలాశ్వులన హత శేషులగుముగ్గురు పుత్రులుగలరు. అందు దృఢాశ్వునకు హర్యశ్వుండు, నతనికి నికుంభుండు, నతనికి నమితాశ్వుండు, నతనికి గృహాశ్వుండు, నతనికిఁ బ్రసేనజిత్తు, నతనికి యువనాశ్వుండుఁ బుట్టె. 49

క॥ ఆయువనాశ్వుఁడ పుత్రకుఁ, డైయతివిహ్వలత, మునుల యాశ్రమములకున్।
బోయి, యుపాసించినఁగరు, ణాయత్తతవారు నతనికభ్యుదయముగన్ ॥ 50

వ॥ మదిందలంచి పుత్రోత్పాదనంబునకునిష్టి గావించి యదియు మధ్యరాత్రంబునకు నివృత్తంబగుచుండ మంత్రపూతజలపూర్ణ కలశంబు వేదిమధ్యంబునం బెట్టి యమ్మహామునులు నిద్రించుటయు నవ్వేళయబ్భూపాలుండతి తృష్ణాకులుండై యాశ్రమంబునకువచ్చి నిద్రాళువులైన యాకృపాళువుల మేలుకొలుపనొల్లక యపరిమేయ మాహాత్మ్యమంత్రపూతకలశజలంబులు ద్రావిన నంత మేల్కొని మునులజ్జలంబుగానక యిట్లనిరి. 51

ఉ॥ ఎవ్వరు ద్రావిరీ సలిలమేధిత వైదికమంత్ర భావితం,
బివ్వ సుధాత లేశ సతికిందుల నిందులసత్సుతుండు మే।
ల్నివ్వటిలంగఁబుట్టి ధరణీవలయంబఖిలంబునేలు ని,
ట్లొవ్వమివచ్చె నీపనికయో యనువాక్యము లాలకించుచున్ ॥ 52

చ॥ జనపతియేగుదెంచి మునిసత్తములార మదీయమౌఢ్య మి,
ట్లనయము తెచ్చెనంచు వినయంబునఁ బల్కెడు నంతగర్భమై।
దినదినవృద్ధిఁగాలమరుదెంచిన దక్షిణకుక్షి వ్రచ్చినం,
దనుఁ డుదయించె నయ్యవని నాయకుఁడు స్మృతిఁబొందె గ్రక్కునన్ ॥ 53

వ॥ మహామును లబ్భాలకుండే నామంబు ధరియింపంగలండని పల్క ॥ 54

గీ॥ పాకశాసనుఁడరుదెంచి బాలుఁజూచి, "ఏషమాంధాస్యతియ"టంచు నెంచుకతన
దారకుఁడుదాల్చెనపుడుమాంధాతృనామ, మఖిలలోకైకవిశ్రుతంబగుచునుండ॥

వ॥ అబ్భాలకుని వక్త్రంబున నింద్రుండ మృతస్రావిణియైన నిజప్రదేశిని యిడిన తదీయామృతపానంబుల నల్పదినంబులనే వృద్ధిఁబొంది చక్రవర్తియై స ప్త

ద్వీపంబుల నేకాతపత్రంబుగా ననుభవించె, తదీయశ్లాఘా వరంబైన యొక్కశ్లోకంబుకలదు. దానియర్థంబు వినుము. 56

గీ॥ అక్కనుదయాస్తమయములానంతమేర,యవనియెల్లనుయువనాశ్వకువలయేశ ।
తనయమాంధాతృమేదినీధవునిసొమ్ము, ఇతరులకుఁదేరి చూడఁగానెట్లు వచ్చు ॥

వ॥ ఏవంవిధ ప్రభావుండగుచు రాజ్యంబుసేయుచుండి ॥ 58

గీ॥ బిందుమతిపేరుగల శశిబిందుతనయఁ,బరిణయంబయి మాంధాతృధరణివిభుఁడు।
ననఘుఁ బురుకుత్సువిఖ్యాతునంబరీషు ఘునునిముచికుందుఁగనియె నక్కాంతయందు॥

వ॥ మఱియునేబండ్రు కన్యకలుగలిగిరి వినుము ॥ 60

సీ॥ వేదవేదాంత సంవేది సౌభరియను, మునిజలంబులయందు మునిఁగియుండ ।
ద్వాదశాబ్దంబులవ్వారిలో నన్మద, నామమా నొక్కమీనంబతి ప్ర ।
మాణదేహంబుతో మానినీ పుత్రపౌ, త్రాది బంధువులమేయములు క్రింద ।
మీఁదఁ బార్శ్వములఁ గ్రమ్మిచరింపసంతుష్టి, నొంది క్రీడించుచునుండఁగాంచి॥

గీ॥ మానియేకాగ్రతా సమాధానముడిగి, బళిరయీమీనవిభుని సౌభాగ్యమఖిల ।
బంధుసామగ్రి పుత్రసంపత్తిపౌత్ర, వృద్ధిదార విలాసంబు నెన్నఁదరమె ॥ 61

వ॥ ఏనునిట్టి సుఖంబనుభవింప నలచేయని జలంబులువెల్వడి మాంధాతృమహీ పతి పురంబునకుంబోయి తనరాకయెఱింగించి పుచ్చిన నమ్మేదినీకాంతుం డెదురొక్కొని యర్ఘ్యాది విధులంబూజించిన నర్హాసనాసీనుండై సౌభరి యిట్లనియె ॥ 62

క॥ తిరముగ సంసారంబున, నరవల్లభనిలువఁదలఁచినాఁ డన్నీకున్ ।
వరతనయలుగల రందొక, తరుణీమణి నిమ్ముసమ్మదము దళుకొత్తన్ ॥ 63

వ॥ కన్యార్థినైవచ్చితి. మదీయయాచ్ఞాభంగంబు చేయకుము. ककుత్స్థనంశసం భవులైన రాజుల నడిగినవారు రిత్తవోవుదురే యని సవినయంబుగాఁ బ్రార్థించిన ॥ 64

సీ॥ ఉచ్ఛ్వానతరసిరా ప్రచ్ఛాదిత శరీరుఁ బరికంపమాన దుర్భర శిరస్కు।
నాలంబమానవళీ లక్షితాననుఁ, శిథిలతనిపతితా శేషదశను ।
సంచ్ఛన్నపటల ధూసరితాక్షిగోళకు, శ్లేష్మఘుర్ఘురరవాశ్లిష్టకంఠుఁ ।
గోదండ దండ భంగుర విరుద్ధాకారుఁ బలితలోమశ్మశ్రుబద్ధకేశు ॥

గీ॥ భూరినిర్భరతర జరాభారజర్జ, రాపయవు, నమ్మునీంద్రుఁగన్నారఁజూచి ।
చూచి "యే,మారుచెప్పనీసునశపించు" నంచునెంచుచుఁజింతించెనవనివిభుఁడు॥

వ॥ ఇట్లు చింతించు మాంధాతృ మహీమండలేశ్వరునకు మునీశ్వరుం డి
ట్లనియె ॥ 66

గీ॥ ఏలచింతించె దింతభూపాలవర్య, తగనిమాటలు వల్కఁగదా యెట్టైనఁ।
గన్యకామణి నీయకకానిపోవ, రాదు సుమ్మయ్యనన్నఁ దిరస్కరించి ॥ 67

వ॥ అనమాంధాతృఁడు శాపభీతమతినై యయ్యా! మదీయాన్వయం,
బునకు న్వన్నియకాదె మీమనసుసమ్మోదంబు నొందించుఁబెం
దును, మీమాటలనొచ్చెమున్న దె వచింతున్నా కులాచార వ,
ర్తన మాలింపుము కన్యతాన, వరుగోరుంబెండ్లియా నెప్పుడున్ ॥ 68

వ॥ ఇప్పుడును, దత్సమయ పరిపాలనంబే కర్తవ్యంబని తలంచెదననిన మునిపతి
తన మనంబున ॥ 69

ఉ॥ బాలికనీయలేక తడఁబాటొనరించి వచించె నీ మహీ
పాలుఁడుమేలుగాక యెడఁబాటొనరించెదఁ గొంచనేల యం।
చాలసమానమానిత తపోధికుఁడిట్లను రాజుఁజూచి చిం,
తాలులితత్వమేల కులధర్మము దప్పకచేయు మప్పనిన్ ॥ 70

వ॥ నన్నుంగన్యాంతఃపురంబునకు ననిచిన కన్యకలలో నెప్పతెయైన వరించినమేలు.
'ధర్మోజయతు' అని వచ్చెదననిన హర్షించి రాజు కన్యాంతఃపుర చారియైన
యొక్క వర్షధరుంబిలిచి యమ్మునింజూపి యితనిం దోడ్కొని కన్యాంతఃపురం
బునకుంబోయి కన్యకలకుంజూపి మదీయ శాసనంబుచెప్పి యొప్పయ్యెనేని
యొక్కకన్యక యితని వరించుతమసి చెప్పుమని యొప్పగించిన నాహెగ్గడియును
దోడ్కొని పోవునప్పుడు ॥ 71

క॥ మారునిరూపము ధనదకు, మారునిసౌందర్యమును సమంచితనాస।
తోరువిలాస ముగైకొనె, బోరుననమ్మునివరుఁడు తపోవిభవమునన్ ॥ 72

వ॥ ఇట్లు దేవగంధర్వ మనుష్యాతి శాయియైన రూపంబుదాల్చి యంతఃపురంబు
ప్రవేశించిన మునిం జూపి కన్యకలతో వర్షధరుం డావృత్తాంతంబు
చెప్పుటయు ॥ 73

క॥ మహనీయ రూపవిభ్రమ. సహితుని నమ్మానిఁగాంచి జనపతిసుతల।
త్యహమహమికఁ దత్ప్రాణి, గ్రహణముచేసిరి నితాంతకామాతురలై ॥ 74

గీ॥ ఇతఁడ,నాపతియితఁడునాహృదయనాథుఁ, డితఁడేనాప్రాణవల్లభుఁడితఁడునామ।
నోనురంజకుఁడనుచునమ్మానవతులు, కలహమతులై వరించిరయ్యలఘుతేజు ॥

చ॥ వనజదళాక్షులందఱు, నవారితలై చనుడెంచి, యత్తపో
ధనునివరించుటెల్ల, విశదంబుగ, వర్షధరుండుచెప్పఁగ
జ్ఞనపతియంతరంగమునఁ, జూలవిచారమునొంది, కొంతపొ
ద్దునకొకతీరుసమ్మతముతో శమితోత్సవలీలను న్నెడన్ 76

క॥ మంగళసమా చరణమొక, భంగిన్నడచుటయునఁతఁ బ్రతిభాన్వితుఁడై ।
యంగనలఁదోడు కొనిముని, పుంగవుఁడరుదెంచె నిజతపోవనమునకున్ ॥ 77

వ॥ అచ్చటికి నశేషశిల్ప కల్పనానల్ప శర్మయగు విశ్వకర్మ రావించి తన మనోవ గ్తనం బెఱిఁగించిన నతండును నొక్కొక్క కాంతకుఁ బ్రోత్ఫుల్ల పంకజ కూజత్కలహంసకారండవాది జలవిహంగ మాభిరామజలాశయ సంచ రన్మంద పవనంబులగు నుపవనంబులును, సోపధానసావకాశ సాధుశయ్యా పరిచ్ఛద సప్రసాదంబులగు మణిప్రాసాదంబులు నిర్మించిచనిన నమ్లునీంద్రుం డందు నిరపాయబహువిధ నిధిసంపదల నావహించిన ననవరత భక్ష్యభోజ్య లేహ్యోద్య పభోగంబులచే తను, ననేకభృత్యా నీతకునుమచందన భూషణాం బరాదులచేతను, నిరంతరం బొకాంతలు సకాంతలై యనుభవించుచుండి రంతకొంత కాలంబుచనిన ॥ 78

శా॥ మాంధాతృక్షితి పాలశేఖరుఁడు శుంభత్పుత్రి కాస్నేహసం
బంధంబొత్నఁగలంప, వృద్ధమునియేఁబండ్రంజలంబేర్పడన్ ।
సంధాబంధురుఁడై వరించి నిజపన్యాభూమికింబోయె,ని
ర్బంధంబయ్యెఁ, దనూభవామణులకుం బ్రాక్కర్మదౌష్ట్యంబునన్ ॥ 79

గీ॥ హరివస్త్రాన్నపుర సౌధవారసార, తూలతల్పంబులొందు నాదుహితలకును ।
నారచీరలువన్యా శనమ్ములటవు, లుటజములుభూమి శయ్యలునొదవెనకట॥ 80

వ॥ అని చింతించి యత్తపోధన వర్యుని యాశ్రమంబునకు వచ్చి యతిరమ్యోప వనజలాశయంబును, స్ఫురదంశు మాలాజటిలంబును నగుప్రాసాద మండ లంబుచూచి యందొక్క ప్రాసాదంబు ప్రవేశించి తనూజంజూచి యాలింగ నంబుచేసి కృతాసన పరిగ్రహుండై హర్షాశ్రువులు దొరుగనిట్లనియె ॥ 81

గీ॥ అమ్మసౌఖ్యంబుకలదె మహామునీంద్రుఁ, డేలమీఁజనవిచ్చునే మమ్మనెప్పుడైనఁ ।
దలఁతువేయాత్మలోనన్నఁ దండ్రిపలుక, వినితనూభవపలికె సద్వినయమునను॥

మ॥ మునిశార్దూలుని, సత్కృపామహిమ సొమ్ముల్చీరలాస్వాదవ
ద్వినుతాన్నంబు,లుదారగంధ సుమనోవీటీ పటీరాదులిం ।

దు,నవీనద్యుతిసౌధముల్ గలవెక్కండుందక్కువా, యెంతయై
ననువిభ్రాంతిఁదలంపరే మగువలన్నా! కన్నవారిన్నదిన్ ॥ 83

ఉ॥ సంతతభోగసంపదలు సంభృతవైభవ సంభ్రమంబుల
త్యంతవినోదముల్ గలవహర్నిశముం బతినన్నుఁబాయఁడి
ట్లెంతనిచెప్పుదున్ భగినులెన్నఁడుభర్త మెుగంబుగానరీ
చింతదురంతమై మనసుచిల్లులుపుచ్చుచునున్న దెప్పుడున్ ॥ 84

వ॥ అని పలికిననమ్మహీపతి యచ్చటనుండి మఱియునొక్క ప్రాసాదంబునకు వచ్చి యచ్చట నలంకృతయైన తనూభవంగాంచి కౌఁగిలించి కుశలంబడిగిన నదియును మునుపు చెప్పిన కుమారిక పగిదిఁజెప్పిన నిప్పగిది నందటి ప్రాసాదంబులకుం బోయి యడిగిన నందఱు తమకుఁదమక సకలభోగంబులుకలవు. వల్లభుండు తమతమక వశ్యుండని చెప్పినసంతసించి యేకాంతా వస్థితుండగు సౌభరిం గాంచి సత్కృతుండై మాంధాతృం డిట్లనియె॥ 85

గీ॥ మానికులనాథ నీతపోమహిమకొలఁది, తలఁపశక్యంబె, దేవతాతతులకైన।
భూరితరమైన దేవరవారిదివ్య, వైభవముగంటి నేత్రపర్వంబుగాఁగ ॥ 86

చ॥ అనికొనియాడి భూమిపతియమ్మునిచేఁ బ్రతిపూజనొందియ
త్యనుపమభోగభాగ్య విభవాతిశయంబుల కాత్మ మెచ్చుచున్
దినములుకొన్నియచ్చట నతిప్రమదంబున నిల్చిపోయెది
గ్వినుతధనాదిసంపదల విశ్రుతయౌనిజ రాజధానికిన్ ॥ 87

గీ॥ అంతఁగొంతకాల మరుగనారాజక, న్యకలయందు వరుసన త్తపోభి।
రాముఁడర్థిఁగాంచెఁ బ్రాజ్ఞులనూటయేఁ, బండ్రునందనులఁ బ్రభావయుతుల ॥88

క॥ నందనులఁగాంచి పరమా, నందంబుననుండె మానినాథుఁడువనితా।
బృందముదానును బెనుచుచు, నందందమహామ మత్వమగ్గలమైనన్ ॥ 89

సీ॥ బాలురనునుముద్దుఁబల్కులెన్నఁడువినఁ, గలుగునోయని కోరఁబలుక నేర్చి।
రవనిమీఁదకుమారు లడుగిడినడుచుచె, న్నఁడొకోయనుచుఁ గోరనడవనేర్చి।
రర్భకులారూఢ యౌవనులగుచెన్నఁ, డోయనికోరఁ బెంపొందెఁబ్రాయ।
మాత్మజులుద్వాహమగుటయెన్నఁడొకోయ,నుచుఁగోరఁ బెండ్లిండ్లరుచులుగనిరి॥

గీ॥ సుతులుగనఁజూతు రోయనసుతులఁగనిరి, పోదిమనుమల నెత్తు దురోయనంగ।
మనుమలంగనుఁగొనుభాగ్యమహిమఁగనిరి, సౌభరికుమారకులుపితృస్వాంతమలర॥

వ॥ ఇవ్విధంబున దినదినప్రవర్ధమాన విషయలాలనుండై యమ్మునియిట్లని చిం
తించె ॥ 91

గీ॥ లక్షవర్షంబులకు నైననక్షయత్వ, గరిమనగైకొనికొత్తలై కడలుకొనియె ।
నాకుఁగోర్కెలు, గలుగదంతంబు,వీని కారయూరమదీయ మోహాతిశయము ॥

చ॥ నిపుణతఁబుత్రకుల్న డవనేర్చిరి బాల్యమువీడనాడిర
చ్చపునవయూవనంబునఁ బ్రసన్నని శాకరబింబవక్త్రలన్ ।
విపులయశస్కులై మిగుల వేడ్కవరించి సుపుత్రపౌత్రవృ
ద్ధిపసలుగాంచి రెప్పటికిఁ దీరవుమూమక కాముకక్రియల్ ॥ 93

క॥ మనుమల మనుముల మమతలు పెనుపంగాఁగంటి మిగులఁబెరుగంజొచ్చెన్ ।
ఘనతర సంతానస్పృహ, దినదినమును నాకు విషయతృష్ణావశతన్ ॥ 94

చ॥ అనఁబనిలేదుగాకశకులాగ్రణి జోకయెకాదెమోహాసం,
జననినిదానమై తపము, సంపడిపాలుగఁజేసె, మన్ననో ।
వినుత సమాధిఁగూల్చె, నతివిస్మయమందఁ, బరిగ్రహంబుకీ,
డనరె? మునుల్వధూమణుల నక్కటయేల పరిగ్రహించితిన్ ॥ 95

వ॥ కాంతాపరిగ్రహంబునంగాదె పుత్రపౌత్రాదులు గలిగిరి. వీరివలన మోహంబు విస్తరిల్లె. పరమ దుఃఖహేతువై మమతా సాగరంబునం ద్రోచె. మఱియును.

సీ॥ నిర్ద్వంద్వవృత్తిమానిత సుదుశ్చరతప శ్చర్యపూనితినేల జలములోన ।
తపముచేసిననేమి చపలమీనకుటుంబ, సంగబంధంబేల సంభవించె ।
సంగమొందిననేమి జంగమనిరయూభ, బాలాపరిగ్రహంబేలకలిగె ।
సతులుకల్గిననేమి సంపూర్ణపుత్రపౌ, త్రాభివృద్ధియిదేల యతిశయిల్లె ॥

గీ॥ ప్రజలుపుట్టిననేమి నిర్భర మనస్స, మాధిగిరి భిదురీ భవన్మహితమోహా ।
మేలననుముంచెవిషయకల్లోలజాల, లోల దుస్తరభవ వార్ధిలోననకట ॥ 97

చ॥ చతురతముక్తినొందు, దుర సంగమునన్, యతిపుంగవుల్మహా
ద్భుతగతి దోషసంఘముల, దూకొనుసంగము,కర్మయోగసి ।
ద్ధతగలయోగియైనఁజెడుఁ దథ్యముసంగముచేత నన్నచో
మతకరియల్పసిద్ధిగల మర్త్యకథల్ మఱి చెప్పనేటికిన్ ॥ 98

గీ॥ ఘనబలిష్ఠ పరిగ్రహగ్రాహగళిత, బుద్ధినై మోసపోయినఁబోదుఁగాని ।
యింకనైన మదాత్మకుహితముచేయు, వాఁడసంసారసంబంధవాంఛఁదొరఁగి॥

వ॥ సర్వంబునకు ధాతయై, యచింత్యరూపకుండై యణువునకు నణువై, యతి ప్రమాణుండై, సితాసితుండై, యీశ్వరులకు నీశ్వరుండైన శ్రీవిష్ణుదేవు నారాధించెద. 100

గీ॥ ధన్యుఁడవ్యక్తవిస్పష్టతనుఁడనంతుఁ,డఖిలరూపుఁ డశేషతేజోతిశాయి। [నెపుడు॥
యనఁగఁబొగడొందు శ్రీవిష్ణునందునాదు, చిత్తమిడిము క్తిఫలము వాంఛింతు

క॥ గురువులకుఁ బరమగురువగు, సరసీరుహ పత్ర నేత్ర శరణార్థిజనో ।
త్కరసుఖదాయకుఁగరుణా, భరణున్ శ్రీవిష్ణుదేవుఁ బ్రార్థింతుమదిన్ ॥ 102

వ॥ అని యివ్విధంబున సౌభరి, తనుదానయుపశమించుకొని పుత్రగృహాసన
శయనపరిచ్ఛ దాదికంబగు వస్తుజాతంబును విడిచి సకల భార్యాసమేతుండై
వనంబు ప్రవేశించి యందు, నను దినంబును వైఖానస నిష్పాద్యంబగు ననేక
క్రియాకలాపంబు నిష్పాదించి తపిత సమస్త పాతకుండును, బరిపక్వ మనో
రథ వృత్తియునగుచు నగ్నుల నాత్మారోపణంబుచేసి భిక్షుకుండై య జన్మ
వికారమరణాది కంబగు నచ్యుత పదంబునొందె. ఇది మాంధాతృదుహితృ
సంబంధాఖ్యానంబు. 103

ఉ॥ వ్రేమఁదలిర్ప సౌభరిచరిత్రము విన్నఁబరించి చెప్పను,
ద్ధామవిభూతి, జ్ఞానము, సదాతనధర్మము, నిర్మమత్వమున్ ।
గామజయిత్వముం, గనినుఖస్థితిమానవుఁడొందుమోక్షల,
క్ష్మామహనీయ సౌఖ్యము భజించునచంచలతన్మనీశ్వరా ॥ 104

వ॥ ఇంక మాంధాతృ పుత్ర సంతతి వివరించెద, మాంధాతృపుత్రుండైన
యంబరీషునకు యువనాశ్వుండు, యువనాశ్వునకు హారీతుండు, హారీతున
కాంగిరసులన షట్కోటిసంఖ్యాతులు పుత్రులుపుట్టిరి. రసాతలంబున మానేయ
నామ గంధర్వులు నాగకులంబుల ధనరత్నాధి పత్యంబులు హరించిన
గాంధర్వ వీర్యావధూతులై నాగపతులు చని. 105

సీ॥ అఖిలదేవేశునుద్యత్పుండరీకలో, చనుయోగని ద్రావసాన సుప్ర ।
సన్నఁ బన్నగశాయిశరణుఁజొచ్చిభుజంగ, పతులెల్ల తమపడ్డపాటు, విన్న ।
వించిననిందిరా విభుఁడా దరించికొం, దలమేలమీ కుమాంధాతృపుత్ర।
కుఁడు పురుకుత్సుఁడనురు బలాఢ్యుఁడుగలఁ, డతనిశరీరంబు నధివసించి ॥

గీ॥ దుష్టగంధర్వతతినెల్లఁ ద్రుంతుఁబోయి,యతనిఁబురికొల్పుఁడనుచుదేవాదిదేవుఁ।
డందఱునుజూడఁగా నదృశ్యత్వమొందె, భుజగపతులునునిజపురంబునకువచ్చి ॥

మ॥ జగతీశర్మద నర్మదన్ భుజగరాజన్యాగ్రణుల్వింపశీ,
ఘ్రుగనైయాపురకుత్స భూవిభునిఁజేరంబోయి తత్కార్యమ ।
చ్చుగఁజెప్పన్వినివచ్చి విష్ణుఘనతేజోవర్ధితుండౌటఁబ,
న్నగలోకంబు సుఖింపఁగీటడఁచె గంధర్వేంద్రులన్వ్రేల్మిడిక ॥ 107

వ॥ ఇట్లు. 108

క॥ పురుకుత్సుఁడు గంధర్వో, త్కరముల వధియించి చనియెఁ దనపురమునకున్ ।
హరికరుణరసాతలమునఁ, బరమానందంబునొందెఁ బన్నగకులముక్ ॥ 109

వ॥ సకల పన్నగ పతులును నర్మదంజూచి యెవ్వండేని నిన్నుఁ బేరుకొనువానికి సర్పవిష భయంబులేదని వరంబిచ్చిరి. ఇందుల కొక్క శ్లోకంబు గలదు వినుము. 110

శ్లో॥ నర్మదాయైనమఃప్రాతర్నర్మదాయైనమోనిశి ।
నమోస్తు నర్మదేతుభ్యంత్రాహిమాం విషసర్పతః ॥ 111

వ॥ ఇట్లని యుచ్చరించుచు నంధకారంబు ప్రవేశించిన సర్పంబులు కఱవవు ఇది స్మరించుచు భుజించిన విషంబరుగు. 112

క॥ ధరణి భవత్సంతానము, పరఁగునవిచ్ఛిన్నమై శుభస్థితినంచున్ ।
బురుకుత్సునకు భుజంగో, త్తమములు వరమిచ్చెనధిక గౌరవమొప్పన్ ॥ 113

వ॥ ఆ పురుకుత్సుండు నర్మదయందు త్రసదశ్వునింగనియె. త్రసదశ్వునకు ననరణ్యుండుపుట్టె. అతని రావణుండు దిగ్విజయంబునందు వధియించె. అయ్యనరణ్యునకు హర్యశ్వుండు, నతనికిహస్తుఁడు నతనికిసుమనుఁడు నాతనికిఁ ద్రిధన్వుండు, నతనికిఁ ద్ర్యారుణియు, నతనికి సత్యవ్రతుండునుగలిగె. ఆ సత్యవ్రతునకుఁ ద్రిశంకుండను నామం బునుగలదు. అతండు కర్మవశంబునం జండాలుఁడై యుండి. 114

సీ॥ ధరణిపై ద్వాదశాబ్దంబు లనావృష్టి, యైనన్నములేక గ్లానిపొంది ।
పొగులు విశ్వామిత్ర పుత్రమిత్రకళత్ర, ములకుఁ బ్రతిగ్రహకలితదోష ।
మంటకయుండ నిత్యముగంగఁదరిమఱ్ఱి, మ్రానితోవనమృగమాంసమంట ।
గట్టిపోనందుచేఁ గఱవువెళ్లించి కా, శికుఁడాత్రిశంకుని చేతమెచ్చి ॥

గీ॥ తనతపశ్శక్తినాతని తనువుతోన, స్వర్గమునని ల్పెనిట్టి యాశ్చర్యమహిమ ।
గలుగునే యన్యమునులకు గాధిపట్టి, కట్టిమహిమఘటిల్లెసంయమివరేణ్య॥ 115

వ॥ ఆ త్రిశంకునకు హరిశ్చంద్రుండు, నతనికి లోహితాశ్వుండు, నతనికి హరీతుండు, నతనికి జంచుండు, నతనికి విజయ, వసుదేవులన నిద్దఱు పుత్రులుఁ గలిగిరి ; అందు విజయునకు, రురుకుండు, రురుకునకువృకుండు, నతనికి బాహుకుండుఁ గలిగె ; ఆ బాహుకుండు హైహయ తాలజంఘాదులచే నపజితుండై గర్భిణియగు మహిషియుందానును వనంబు ప్రవేశించెనందు. 116

గీ॥ సవతి తన యార్ష్య చేతరాజన్న్య సతికి, గర్భసం స్తంభనమునకై గరము వెట్టె.
విషవశంబునగర్భంబు వ్రీలిపడక, స ప్తవర్ష ంబులుండెనాశ్చర్యముగను ॥ 117

సీ॥ బాహుకుండతిజరాభారపీడితుఁడయి, యూర్వాశ్రమముచేర్వ,నసుచయంబు ।
వీడినఁదత్పత్ని విభునితో ననుగమిం, పఁదలంప నదియెల్లమదినెఱింగి ।
యూర్వుండుకాలత్ర్రయాభిజ్ఞుఁడరుదెంచి, యూసాధ్వితోడ నిట్లనుమృగాక్షి ।
యీయసద్ధాహమిట్లేలచేసెదవునీ, కడుపునలోక విఖ్యాతకీ ర్తి ॥

గీ॥ తనయుఁడుదయించిశాత్ర్రవతతులఁద్రుంచి, యమితదక్షిణలిచ్చిజన్నములుచేసి ।
నిఖిలభూమండలము నేలునిపుణమహిమ, వెలయఁగాఁజక్ర వ ర్తికాఁగలఁడుసుమ్ము॥

ఉ॥ సాహసమేల నాపలుకుసత్యము నమ్ముమునీపనం, దదు
ద్దాహముమానియూశ్ర్రమపదంబునకుం గొనివచ్చి, మానిసం
దోహవిభుండుపోవఁగ, మనోభవసుందరుఁ గాంచెఁబుత్ర్రకుం
బాహుబలాఢ్యబాహుక నృపాలక గేహిని యద్భుతంబుగన్ ॥ 119

గీ॥ గరముతోఁగూడఁబుట్టసగరుఁడటంచు, నామధేయంబొసంగిమాణవకునకును ।
నౌర్వుఁడుపనయనము చేసిసర్వవేద, శాస్త్రములుచెప్పి దివ్యాస్త్రసమితియిచ్చె॥

వ॥ ఆగ్నేయాస్త్ర భార్గవాస్త్రాదు లొసంగినబుద్ధిమంతుండై యొక్కనాడక్కుమా
రుండు తల్లి కిట్లనియె ॥ 121

గీ॥ అమ్మమనమేలయుంటివిమాయడవిలోన, మజ్జనకుఁడెందుఁబోయెసమ్మదమెలర్ప,
జెప్పుమన్నఁదనూజుతోఁజెప్పెనప్ప, తిర్ప్రతామణి సర్వంబు దెలియఁబడఁగ ॥122

వ॥ సగరుండు పితృరాజ్యాపహారణామర్షితుండై హైహయతాలజంఘాది వధంబు
నకుఁ బ్రతిజ్ఞ చేసి యందు మిక్కిలియు హైహయులంజంపె. అంత శకయవన
కాంభోజ పారదపల్లవులు హన్యమానులై సగరకుల గురుండగు వసిష్ఠుని శర
ణంబుచొచ్చిన వారల జీవన్మృతులంగాఁ దలంచి సగరునకిట్లనియె ॥ 123

క॥ పాపఁడజీవన్మృతులీ, యాపన్నులవీరిఁగావవయ్య, ద్విజత్వ ।
శ్రీపాతిథులై, ద్విజసం, గాపాయమునొంది రేమియనఁగలదింకన్ ॥ 124

వ॥ వీరలుస్వధర్మ పరిత్యాగులైన నీప్రతిజ్ఞ చెల్లెనని నందద్గురు వచనంబభి నందించి
వారలకు హాస్యవేషంబుచేసె. ఎట్లనిన నయ్యవనుల ముండితశిరస్కులను,శకుల
నర్ధముండితులను, పారదులఁ బ్రలంబకేశులను, బల్లవులశ్మ శ్రుధరులను నన్య
క్షత్త్రియుల నిస్స్వాధ్యాయ వషట్కారులను జేసె. వారలు నాత్మధర్మ పరి
త్యాగంబున బ్రాహ్మణులచేత విడువంబడి మ్లేచ్ఛత్వంబు నొందిరి. సగరుండును

స్వాధిష్ఠానంబునొంది యస్ఖలిత చక్రుండై సప్తద్వీపవతియైన వసుంధరనే
కాతపత్రముగానేలె ॥ 125

క॥ సుమతియుఁ గేశినియునునను, ప్రమదలు కశ్యపవిదర్భపతిసుతలాభూ।
రమణునకు భార్యలైరి, త్తమపాతివ్రత్యనిత్య ధర్మము వెలయన్ ॥ 126

వ॥ ఆసుమతి కేశిను లిరువురు పుత్రార్థినులై యూర్వనిం బ్రార్థించిన నత్తపోధనుండు వారికిట్లను- ఒక్కతె వంశకరు నొక్కపుత్రుని, నొక్కతె బలపరాక్రమ సంపన్నులగు నఱువదివేల పుత్రులను గనంగలరు. వలయునట్లు కోరుఁడనిననట్ల కాకయని కేశిని వంశకరుంగోరి యల్పదినంబుల కసమంజ సుండును పుత్రునింగనియె. సుమతి యరునదివేలపుత్రులంగనియె. అసమంజునకు నంశుమంతుండుకలిగె. అయ్యసమంజ సుఁడు బాల్యంబునుండి పాపవృత్తుండైనఁ దండ్రిచింతించి బుద్ధిమంతుండు కాఁడని పుత్రకున్విడిచె.తక్కిన యఱువది వేవురునసమంజసునట్ల పాపవృత్తులై జగంబున యజ్ఞాదిసన్మార్గంబులు చెఱిచిన ॥ 127

సీ॥ పురుషోత్తమాంశ సంభూతుండు నిర్దోషుఁ, డఖిలవిద్యామయుండైన కపిల।
మునిపాలికేతెంచి మ్రొక్కి దేవత లెల్ల, విన్నవించిరి దేవవిశ్వమునకు।
సాగరుల్ చేయు నల్లడిచెప్పఁదరముగా, దీయుపద్రవమింక నెన్నఁడణఁగు।
ధరణిరక్షింప దేవరవారలీరీతి, నవతరించుటఁజేసియైన కార్య ॥

గీ॥ మంతయును విన్నవించితిమనిన నల్పదివసములలోన సాగరు ల్తీరిపోవఁ।
గలరనుచు దేవతలతోడఁ గపిలమౌని, తెలియనానతియిచ్చెమై త్రేయవినుము॥

క॥ అంతటిలో సగరమహీ, కాంతుఁడు హయమేధమఖము కావించి సుదు।
ర్దాంతులగు సుతుల హయసమ సంతరగాములుగఁజేసి యంపిన వెనుకన్ ॥ 129

క॥ తురఁగము మ్రుచ్చిలి మాయా, పురుషుఁడొకఁడు ధరణిఁజొచ్చిపోయిన నత్యు।
ద్ధురులైసుమతికుమారులు, ధరనొక్కొక యోజనంబు త్రవ్విరివరుసన్ ॥ 130

ఉత్సాహ. ధర రసాతలంబు దాఁకఁ ద్రవ్వి యచ్చటంబరి,
స్ఫురణనున్న యశ్వరత్నముందదంతి కంబునన్ ।
వరవిభా విశేషజిత దివాకరుం, దపోధురం,
ధరునిఁ గపిలుఁగాంచిరపుడు ధారుణీశనందనుల్ ॥ 131

క॥ కనివీఁడె హయమలిమ్ముచుఁ, డనుకంపఁదొఱంగి పొడువుఁడడువుఁడు చంపుం।
డనిచుట్టుముట్ట నమ్మని, కినియక యలవ్రొక్కకంటిక్రేవఁ గనుఁగొనన్ ॥ 132

క॥ స్వకృతాపరాధ తనుభవ, వికటదవానల శిఖాభివృతరాజకుమా।
రక నీరసతరగహనము, సకలంబును నపుడు భస్మసాత్కృతమయ్యెన్ ॥ 133

క॥ తన తనయులెల్ల నీవిధిఁ, జనినతెఱుంగపుడువచ్చి చారులు చెప్పన్।
విని హయము తేర జనపతి, మనుమని మతిమంతునంశుమంతునిఁ బంపెన్ ॥134

చ॥ మహితగుణాభిరాముఁ డసమంజసపుత్రకుఁడంశుమంతుఁడ,
మ్మహిబిలమర్థిఁజొచ్చి నడుమ న్మహనీయ మహామహోన్నతిన్ ।
గ్రహపతిఁబోలునా కపిలుఁగాంచి సమంచితభ క్తి మ్రొక్కలో,
క హితచరిత్రుఁడిట్లనియె గౌరవమొప్పఁగ నక్కమామతోన్ ॥ 135

ఉ॥ పాపఁడ సాగరుల్ స్వకృతపాపముఁ జేసినులైరి వీరలు,
ద్దీపిత నాకమొందుటకుఁదెచ్చు భవత్సుతపుత్రకుండు ది।
వ్యాపగనివ్వసుంధరకు నధ్వరవాహముఁగొంచుపొమ్ము దీ,
ర్థోపరుఁడైన తాతకు వికాసముపుట్టఁగ నీక్షణంబునన్ ॥ 136

వ॥ భవత్పౌత్రుండు మందానికిందెచ్చి భస్మీభూతులైన సాగరులం దడిపి స్వర్గంబు
నొందింపంగలండు. సాక్షాద్భగవత్పదాంగుష్ఠ నిర్గతంబగు గంగాజలంబు
జగతి నెవ్వరి శరీరాస్థి చర్మ భస్మస్నాయుమేధఃకేశంబులఁ దడుపువారుస్వర్గం
బారోహింతురు. తన్మాహాత్మ్యంబు వర్ణింపశక్యంబేయనిన నమ్మునీంద్రునకు
నక్కమారుండు ॥ 137

గీ॥ మ్రొక్కియశ్వరత్నముంగొని వేగంబె, తాతకడకుఁబోవ, ధరణివిభుఁడు।
సప్తతంతువిధి సమాప్తంబుగావించి, పుణ్యగరిమఁ ద్రిదివమునకుఁజనియెఁ ॥ 138

వ॥ ఆసగరుండు పుత్రవాత్సల్యంబున సాగరంబుం బుత్రునిగాఁ జేసికొనియె.
తత్పౌత్రుండంశుమంతునకు దిలీపుండతనికి భగీరథుండుగలిగె. అతండ కదాస్వ
ర్గంబుననుండి భూమికి మందాకినిందెచ్చి భాగీరథీనామంబుగావించె. ఆభగీ
రథునకు సుహోత్రుండు నతనికి నాభాగుండు నతనికి నంబరీషుండు నతనికి
సింధుద్వీపుండు, నతనికి నయుతాయుండు, నతనికి ఋతుపర్ణుండు గలిగిరి.
అతండ కదా నలసహాయుండై యక్షహృదయజ్ఞుండయ్యె. ఋతుపర్ణునకు
సర్వకాముండు, నతనికి సుదాసుండు, నతనికి సౌదాసుండుపుట్టె. అతండ
మిత్రసహుండును ననంబరఁగు ॥ 139

ఉ॥ ఆనృపుఁడొక్కనాఁడు మృగయారతుఁడై వనభూమిఁ ద్రిమ్మరం,
గా నొకరెండు బెబ్బులులు గన్పడఁబన్పఁడ వీనిచేత ని।

కాఁకనఁ మృగవ్రజంబణఁగేఁ గాన నధించుటమంచిదంచుఁజేఁ
బూనిన హేతినొక్కపులి బొండుగఁజించిన నాకుణంబునన్ ॥ 140

క॥ మృతిఁబొందె రక్కసుండై యితరవ్యాఘ్రునెమంచి దిదిమఅవకునేఁ।
బ్రతిదీనికిఁ జేయుదునని, యతనినె వెఱపించి మాయమై పోయెవడిన్ ॥ 141

ఉత్సాహ॥ అంత గొంతకాలమునకు నరివిభేది యమ్మహీ,
కాంతుఁడొక్క మఘముచేయఁగావశిష్టమానియ ।
త్యంతనియతిఁ దత్క్రియల్ ప్రయత్నమున నొనర్చి యా
చాంతికొఱకుఁబోవ రాక్షసపతి తా నశిష్యుఁడై ॥ 142

క॥ చనుదెంచి మాంసయుత భో,జనమొసఁగుము నాకుననిన, జనపతియూఁగా ।
కనమగిడి వత్తుననివే, గినచనియా యసురసూపకారుండగుచున్ ॥ 143

సీ॥ మనుజేంద్రుననుమతి మానవమాంసంబు, తెచ్చిపక్వముచేసి దీప్తకనక।
పాత్రికనందీయధాత్రీవిభుఁడుగురుం డేతేరముందరనిడినఁజూచి ।
యీరయీరాజుదుశ్చారిత్రమామిషం, బిడవచ్చునే యిది యేమియొక్కొ ।
యనుచులోఁ దలపోసి మనుజమాంసంబుగాఁ దెలిసిమహాక్రోధకలుషితాత్ముఁ॥

గీ॥ డైశపించె నృపాలకు ననిశమును మ,నుష్యమాంసంబు దినుచునుండుదువుగాక ।
యనిమఱియుజ్ఞానదృష్టిచేనరసిదనుజ, కృతమనుచుసత్కృపాపరిస్పృష్టుఁడగుచు॥

వ॥ ద్వాదశాబ్దంబులకు శాపనివృత్తి యయ్యెడమనియె. అమ్మహీపతియును, శాపంబుఁ బరిగ్రహించి మగిడి శాపోదకంబులు చేపట్టి గురునిం బ్రతిశపింపఁ దలంచిన ॥ 145

క॥ మదయంతియనెడు నవ్విభు, సుదతికడున్వెఱచి భర్తఁజూచికులగురున్ ।
సదమలదివ్యజ్ఞానా, స్పదమూర్తిం దగునె యకటశప్తునిఁజేయన్ ॥ 146

వ॥ శపించుట ధర్మంబుగాదని ప్రార్థించిన శపియించుటమాని జగద్రక్షణార్థంబు శాపోదకంబులు భూమ్యాకాశంబులఁ జల్లక నిజపాదంబులపైఁ జల్లుకొనినఁ బాదంబులుగాలికల్మషవర్ణంబు లగుటం గల్మాష పాదుండసంబరంగి గురు శాపంబున రాక్షసభావంబునొంది వనంబునం దిరుగుచు ననేకులైన మానవుల భక్షించుచుండి ॥ 147

క॥ ఒకనాఁడొక మునిబుత్తుకా, లకృతస్నానక, స్వభావలావణ్యవతిన్ ।
వికసితముఖుఁడై కదియఁగఁ, బ్రకటితుఁడై రాజుదనుజ భావముతోడన్॥ 148

చ॥ కనలుచునార్చి పట్టుకొనఁగాఁబఱతెంచిన వారు భీతులై,
వనమునఁ బాఱిపోవఁగ జవంబున వెన్నడిపోయి విప్రునిం।
బనుపడఁ బట్టుకొన్నఁగని బ్రాహ్మణియిట్లను విప్రుఁబుణ్య వ
ర్తనుని మదీయవల్లభుని ధర్మముతప్పి వధింపఁబాడియే॥ 149

గీ॥ అకట యిక్ష్వాకు వంశంబునందుఁబుట్టి, నట్టి నృపతులు ధర్మావైకరతులు।
నీవు తత్కులమునఁబుట్టి నింద్యకర్మ,మాచరింపంగఁదగునయ్య నీచవృత్తి॥150

వ॥ నీవు మిత్రసహుండను మహారాజవు, రాక్షసుండవుగావు; స్త్రీధర్మసుఖాభిజ్ఞుండవు; మన్మనోరథంబుగాకుండ మద్వల్లభుని వధియింపవలదని బహుప్రకారంబుల విలపించుచుం బ్రార్థించిన వినక వ్యాఘ్రంబు పశువుం జంపినవిధంబున బ్రాహ్మణుంజంపి భక్షించె. అంతనా బ్రాహ్మణి యగ్ని ప్రవేశంబు చేయందలంచి కోపోద్దీపిత మానసయై॥ 151

గీ॥ నామనోరథమునకు విఘ్నంబుచేసి, భర్తఁజంపితివీ పాపఫలముకతన।
నంగనామణిఁగవిసిన యపుడునీవు, పంచతభజించుమనుచు శపించెనపుడు॥ 152

వ॥ ఇట్లు శపించి పతిననుగమించె. నంత ద్వాదశాబ్దంబులు నిండిన శాపకృత రాక్షసభావంబు పోయిన మిత్రసహుండు నిజపురంబునకు వచ్చి నిజపత్నియగు మదయంతి రావించి మదన క్రీడ లపేక్షించిన నద్దేవియు శాప ప్రకారం బెఱింగినదై వారించె. అతండును రతి పరాఙ్ముఖుఁడై యుండె నంత. 153

క॥ అనపత్యుఁడై నృపాలుఁడు, తనగురుని వశిష్ఠమౌనిఁదగఁ బ్రార్థింపన్।
మునియును మదయంతికిము, ద్ఘునచిత్తాంబు రుహుఁడగుచు గర్భముచేసెన్॥

గీ॥ కాంతమదయంతియేడేండ్లు గర్భభరము, పూనివేసరియొకఁతాతఁబొడిచికొనిన।
గర్భముకలంగి సుతుఁడుభాస్కరనిభుండు, పుట్టెనశ్మకుఁడని జగంబులునుతింప॥

వ॥ అయ్యశ్మకునకు మూలకుండగు పుత్రుండు కలిగె. అతండొకదా పరశురాముండు భూతలంబు, నిఃక్షత్త్రంబుసేయు నెడ వివస్త్రలైన స్త్రీలచేతం బరివృతుండై రక్షింపంబడి నారీకవచుండనం బరఁగె. అట్టి మూలకునకుదశరథుండు, నతనికి నిలిబిలి యతనికి విశ్వసహుండు నతనికి ఖట్వాంగుండు కలిగె. 156

సీ॥ ఖట్వాంగ మేదినీకాంతుండు దేవాసు, రాహవంబున సమభ్యర్థితుఁడయి।
సురలకుఁదోడ్పాటుచూపిదై తేయులఁ, బరిమార్చిగెల్చినసురలుమెచ్చి।

వరముగోరుము ధరావర యనవరమీయ, నాత్మగోరితి రేనియస్మదాయు।
రవసానమెఱిఁగింపుఁడనిన నొక్కముహూర్త, మనిచెప్పవేగిమ్మైయవనికరుగు॥

గీ॥ డెంచియిట్లునితలఁచె భూదివిజులడుగఁ, దాల్మిమై దేహమైనను, దాఁపకిత్తు।
విహితధర్మంబులేమర, వృత్తిమనుజ, పశుతృణాదులయందుశ్రీభర్తఁగాంతు॥

వ॥ ఎప్పుడును నిట్టివాఁడనై చరింతునింకను॥ 158

చ॥ మునిజనభాగధేయము సమున్నతవేద శిఖావతంస మా
ర్యనివహకల్పకంబు సచరాచర సర్వజగత్స్వరూపమై।
పనుపడు వాసుదేవుఁడను బ్రహ్మమునెమ్మది నాశ్రయింతునం
చనితరభక్తియుక్తివసుధాధిపుఁడస్పృహచిత్తవృత్తినై॥ 159

వ॥ వాసుదేవ బ్రహ్మంబునందు లీనుండై ముహూర్తంబున, ముక్తుఁడయ్యె॥ 160

గీ॥ పుడమిఁఖట్వాంగభూపతిఁ బోలునృపతి, కలఁడొదివముననుండి భూస్థలికివచ్చి।
రెండుగడియలఁజేరె నిశ్రేయసంబు, ననుచుఁబొగడిరిస్తవ్యులతనికీర్తి॥ 161

వ॥ ఆఖట్వాంగునకు దీర్ఘబాహుండును, దీర్ఘబాహువునకు రఘువు, రఘువునకు
నజుండు, నజునకు దశరథుఁడును గలిగె॥ 162

సీ॥ శ్రుతిశిరోవ్యాహారవితతికింతంతని, కొలఁదిపెట్టగరానియలఘుమహిమ।
మరవిందభవభవేంద్రాది దివ్యులకు, దుష్ప్రాపితమంబైన పరమపదము।
సనకాది పరమహంసవతంసములదహ, రాంబరస్థలీంద్రోచునతులతేజ।
మణుమహత్పరిమాణగణితాఖిలప్రపంచాంతఃస్థమైన యనాదినిధన॥

గీ॥ మమలమవితర్క్యమక్షయ్యమప్రమేయ, మైననారాయణ బ్రహ్మమవతరించె।
రాముఁడనఁదారక బ్రహ్మనామసోమ, ధామముద్దామమైపర్వదశరథునకు॥ 163

వ॥ రామలక్ష్మణ భరత శత్రుఘ్నులన నాలుగు రూపంబుల నుదయించి॥ 164

చ॥ జనకుని యాజ్ఞఁగౌశికుని జన్నముగావఁగఁ బోవఁద్రోవలో
ఘనవిజిఘాంసయై యెదురుగాఁబఱతెంచినతాటకానిశా।
టని నలవ్రోకత్రుంచుచుఁ, దటాలుననధ్వరవిఘ్నకర్తలౌ।
దనుజులగెల్చి కాచెగుణధాముఁడురాముఁడు మౌనియాగమున్॥ 165

సీ॥ కఠినశిలీభవద్ఘాతమవ్యేయసి, కలుషవహ్నికిఁ దొలుకారుమొగులు।
చండీశకోదండ పుంఖ్రీఖుకాండంబు, నకును ... ... ఉన్మదగజంబు।
పృథ్వీతనూభవాదృక్చకోరికలాల, సమునకుఁ బూర్ణిమా చంద్రబింబ।
ముదయభార్గవసముద్యద్దర్పశిఖరి ని, ర్భేదనక్రీడకుభిదురధార॥

గీ॥ అడుగునెత్తమ్మిరజము బాహాబలంబు, చక్కఁదనముపరాక్రమసౌష్ఠవంబు ।
దనకుననుకూలగతినొప్పధరణిఁబరఁగె, శ్రీమహితదివ్యవిభుఁడుశ్రీరామవిభుఁడు॥

గీ॥ జనకసత్యవచఃప్రతిష్ఠాపనమున, కనుజసీతాసమేతుఁడైయటవికేగె ।
మునికృతతపఃఫలంబుచేరినవిధమున, వల్కపరిధానుఁడై జటావళిధరించి॥ 167

చ॥ అహరధిపప్రతాపుఁడు జనాధిపుఁడాదరణీయ వైఖరిన్
గుహవరివస్యఁగైకొని మనోహరకానన చిత్రకూట స ।
న్మహిభృదధిత్యకా స్థలులమానుల గోష్ఠివసించెనిచ్చలున్
మహితనయానుజన్ములు సమగ్రతఁదన్ను భజించుచుండఁగాన్ ॥ 168

సీ॥ కౌసల్యమొదలుగాఁ గల్గుతల్లులతోడ, వరమూలబలము తోగురులతోడ ।
శత్రుఘ్నుఁడుందాను జనుదెంచిభరతుండు, సాగిలిమ్రొక్కి రాజన్యవరుని ।
కడఁజెప్పితత్క్రియల్ గడపినపిమ్మట, ధరణిఁబాలింపఁ బ్రార్థనముచేయ ।
నంగీకరింపక యామ్నాయమస్తక, న్యస్తప్రశస్తము న్యాత్మభావ ॥

గీ॥ భవ్యపాదూద్వయం బిచ్చిపంపిమగిడి, మగిడివచ్చెద రిందుండిమనుటగూడ ।
దనుచుననుచుసమస్తాహమగ్గలముగ, నగ్గిరీంద్రంబుడిగ్గి రామావనిపుఁడు॥169

వ॥ కతిపయ ప్రయాణంబుల దక్షిణపథంబు వట్టిచనిచని ॥ 170

సీ॥ గంధదంతావళోత్కరకరోచ్చైఃక్షిప్త,వమధువర్షత్ర సద్వనచరంబు ।
గిరిదరీపరిసర ద్ధరిఘునారభటీవి, నిర్దళద్దర్భకే ణీగణంబు ।
బిలనిద్రితద్వీపి వలమానఘుట ఘుట, స్వానస్వనితకుంజపుంజితంబు ।
తరునిష్కహాంగణస్థ భుజంగమఫణా గ్రరత్నదీపనిరస్త రజనితమము ॥

గీ॥ పోల్లసత్ఫాదపోల్ల లద్బల్లుకేంద్ర, సాంద్రతనుమేచక ప్రభాశంకనీయ ।
తతకుహూమధ్యరాత్రంబుదగ్రదాన, వైధితము దండకారణ్యమెదుటఁగాంచి ॥

వ॥ తటీయం బొచ్చి చనునప్పుడు ॥ 172

శా॥ స్వర్లావణ్యవతీ విహారఘనవి స్రంభార్హగోదావరీ
వార్లోల్లహరీ వికంపితవిభావత్పంక జాతోత్పలాం
తర్లీనభ్రమరాతిగీతి రసకర్తల్సంత తాయోగినీ
దుర్లంఘుంబులుదండకానిలము లేతుల్ చూపె భూపాలుపై ॥ 173

ఉ॥ ఆరవివంశవర్ధనుఁ, డుదారధనూరవభిద్యదుగ్రకాం
తారమృగీపలాయన విధానమున న్థరణీతనూజ వి ।

స్మేరముఖాబ్జఁజేయుచు గమించుచుఁదారొక్కనఁ ద్రుంచెఁగల్పిత
క్రూరనిరోధు, దుస్సహవిరోధు విరాధు నిశాతహేతిచేన్ ॥ 174

క॥ శరభంగ సుతీక్ష్ణమునీ శ్వరపుణ్యాశ్రమములకు, వివస్వద్వంశో
త్తరుఁడు,చని తత్సపర్యలఁ, బరితుష్టింబొంది యనుజభార్యాన్వితుఁడై ॥ 175

పంచచామరము.

అగస్త్యమానియున్న పావనాశ్రమంబు చేరనా
ప్రగల్భతాపసుండు శాస్త్రభంగి పూజచేసికాం ।
తిగల్గునైంద్ర కార్ముకంబు దివ్యఖడ్గమక్షయా
శుగంబుతూణ యుగ్మకంబుచోద్య లీలనిచ్చినన్ ॥ 176

వ॥ పరిగ్రహించి యచ్చట నివాసంబు చేసియుండునంత ॥ 177

సీ॥ జటిలులువల్క లాచ్ఛాదనుల్కృష్ణాజి, నోత్తరీయాంతరీయోరుతనులు ।
దండకమండలు ధారులుకాషాయ, పటవసానులు తపోభారకృశులు ।
పవనభోజులు, జీర్ణపర్ణఖాదనులు, నీవారముష్టింపచోదారవృత్తు ।
లంబుభక్షణులు శాకాశనుల్మూలకం, దఫలశిలోంఛ వర్తనమహితులు ॥

గీ॥ యాయజూకులు బ్రహ్మవిద్యానిపుణులు, దండకారణ్య సతతవాస్తవ్యులవని ।
వినుత తేజోనిరస్త దమునులు,మునులు, వేడ్కఁజనుదెంచిరా రామవిభునిఁజూడ॥

చ॥ ఎదురుగనేగి వారికినభీష్టత, సాగిలిమ్రొక్కి భక్తిలోఁ
బొదలఁగఁదోడితెచ్చి, నయమున్వ్యయముం, దగనర్ఘ్యపీఠులన్
ముదముననుంచి, యంచితమనోగతి నర్ఘ్యమొసంగి, మాధురీ
సదుదితరీతి స్వాగతముచక్కఁగ నీయఁగనత్తపోధనుల్ ॥ 179

వ॥ పెక్కుదెఱంగుల నాశీర్వదించుచు నిట్లనిరి ॥ 180

గీ॥ విశ్వవిశ్వంభరా చక్రవిపులభార, మానిప్రజనెల్లఁ బోషించుమీయభ్యుదయము ।
గోరుకొనిమీకు ధర్మంబుఁగోరుపెట్టు, కొనుచునుండుదు మెపుడునీవనములోన॥

సీ॥ త్రిశవణవ్రతులఁగాఱియపెట్టినీళ్లఁదొ్రక్కుదురుముక్కునఁనూర్పు మెదలకుండ ।
వ్రేలఁగట్టుదురు, బల్విడిఁదలక్రిందుగా, వరకపాలాస నాదరులఁదరుల ।
ఐణపట్టములఁగూయఁగ డిం భకులమోము, బిగఁగట్టుదురుపట్టి బీతుకుడువ ।
కెరలియంగములవైఘృతముచల్లుచు,దుందు ములయూజకులనేర్తురలమటింప॥

గీ॥ పలితదీర్ఘజటా వల్లిభరముపట్టి, పట్టిబెడ్డలవైనెత్తు రుట్టజరఠ ।
తాపసులనీడ్తురా శ్రమస్థలులఖలులు, రక్కసులుపిక్కటిల్లిదురారంభులగుచు ॥

వ॥ భయదవ్యాఘ్రమదే భసింహకిటిరూపంబుల్, దగందాల్చి దు
ర్నయతం, బల్లెలుచొచ్చి హెచ్చిన మదాంధత్వంబునన్నత్తపః
ప్రియులనొ్మనులఁ బట్టిచంపుచు, ననల్పీభూతనిర్ఘాత ని
ర్దయఘోరారభటీ కులై దనుజభర్తల్ పోదురిచ్ఛాగతిన్ ॥ 183

సీ॥ దర్భగుప్పెఁడుమోవఁదాళని, జీర్ణసన్మునులు గుట్టిపుగడ్డిమోసిమోసి ।
జలకుండిదేరవేసరు, నమాంసలభిక్షులా సక్థ్యముననీళ్లుమోసిమోసి ।
యిధ్మమేరఁగలేనివృద్ధ యజ్వలుపాకములకుఁ గట్టెలదిండ్లుమోసిమోసి ।
భైక్షపత్రపుటికోపని జరద్వాచంయములు బోనగాపళ్లుమోసిమోసి ॥

గీ॥ విసిగియొడ్డిలఁబడ మెడల్విఱుగ గ్రుద్ది, దిక్కులేమికి నగుదురు రక్కసులు ని ।
జాశ్రమంబులఁదిగు తుడుమూలకించి, దూరముగఁగాలు గలవారుపాఱిపోవ ॥

ఉ॥ ఈసునబాసఁదిట్టి మెడలెల్లబడల్పడ, గ్రుద్దిగెంటుచున్
దీసుకపోయి దండములుదెచ్చి భుజంబులఁబెట్టిదైత్యులెం ।
తేసుఖలీలనందలము లెక్కినమోతుము, తన్ని తాంతపీ
తాసవవాసవాసనల యీవడిఁ బ్రేవులువాతఁ దొట్టఁగన్ ॥ 185

వ॥ యాగంబు లాగంబులయ్యె, భోగంబులు విభోగంబులయ్యె, సాంఖ్య
బులు సంఖ్యంబులయ్యె, జపంబులు నెపంబులయ్యె, తపంబు లాతపంబు
లయ్యె, గాత్రంబులు ముష్టిఘట్టనపాత్రంబులయ్యె, ఆశ్రమంబులా
శ్రమంబులయ్యె, వ్రతంబులు గతంబులయ్యె, స్నానంబులు కుంజరస్నానంబు
లయ్యె.కందమూలాది భోజ్యంబులుత్యాజ్యంబులయ్యె.అధ్యయనంబు లాధ్యయ
నంబులయ్యె, శాస్త్రంబులు శస్త్రంబులయ్యె. శ్రీరామచంద్ర! సాంద్ర
భవత్కరుణా కటాక్షంబుల మమ్ము నీక్షించి రాక్షసబాధ మాన్పు మని
విన్నవించిన ॥ 186

గీ॥ పరమఋషిపుంగవుల విన్నపములువిన్న, యన్నరాధీశువదన నభోంగణమున ।
భూరికుటివ్యాజకేతు విస్ఫురణమఖిల, దానవవినాశ పిశునన్మైకానిపించె ॥ 187

క॥ శ్రీరాముఁడు కారుణ్య, శ్రీరామారమణుఁడై ఋషిప్రవరులకున్ ।
ధీరత,నభయంబిచ్చి, యుదారాలాపముల నిట్టులనుచుం బలికెన్ ॥ 188

గీ॥ శంబదంభప్రహేళ నారంభశుంభ, దాత్మదోస్తంభఖడ్గధారాంచలమునఁ।
బాపకర్మ్మలరాక్షస భటులఁబట్టి, చక్కఁచీరికఁ జేయుదుఁజనుఁడుమీరు॥ 189

వ॥ ఇవ్విధంబునఁ బరమఋషుల నాదరించి ॥ 190

క॥ చొక్కు-మదిలోఁ దలంచుచు, రక్కె-సచను దేర హాస్యరసముగ,నసిచే ।
ముక్కు-నుజెవ్వులును గోసెన, సృక్క-ణములుమోను వెంటజిలజిలఁదొరగన్॥191

చ॥ అరితతివేఁటలాడు వసుధాధిపసూనుఁడ నల్పనైపుణీ
వరకరలాఘవంబున నవారణనేయువిచిత్రపత్రి, యా।
ఖరముఖదైత్య నాథులనుకైదుల బోరలుసించికొ్వ్వుని
ష్ఠురవరవిక్రమా ప్తిఁ జవిచూచె గనుంగొనువారు మెచ్చుఁగన్ ॥ 192

శా॥ మారీచాంతకుఁడై కబంధవధశుం భత్సాయకుండై చమ
త్కారోత్ఖండితసప్త భూమిరుహుఁడై దరోజ్వలద్వాలిహ్మ ।
ద్ఘోరాద్రిప్రవిదారణోగ్రపవియై, దుర్వారుఁడై యాసమి
చ్ఛారాగ్రేసరుఁడేలెఁ గింకరునిఁగాసుగ్రీవు నుగ్రాంశుజున్ ॥ 193

చ॥ భవుకసితాబ్జపత్ర రుచిపక్క-న నవ్వు నృపాలువాలుఁగ
న్నవకొనకెంపొకించుగఁ దొగర్చుఁగఁ దద్విశిఖాంచలంబునన్ ।
దవిలెఁబయోనిధానమవధానముగాఁ, దరుశాఖనొప్పుకెం
జివురు తుదన్వసించునొక చిన్నతుషారలవంబుచాడ్పునన్ ॥ 194

సీ॥ స్నానకృత్యముఁదీర్చి సంచరన్మకరాకు, రాకుసోదరమహాస్రస్రవంతి ।
నాపోశనంబె త్తెనధిక దృప్యత్కుంభ, కర్ణదీర్ణోర్వ సృగర్ణములను ।
ప్రాణాహుతులువేల్చెఁ బటునిశాటభటప్ర, కాండచ్యవన్మాంసఖండములను।
భోజనంబొనరించె భూరిరత్నకిరీట, కలితరావణ శిరఃకబళములను ॥

గీ॥ సుఖశయన మొందెమణివిభాశోభమాన, మాననీయనిషంగధామంబునడుమ ।
ఎంతనిష్ఠాగరిష్ఠమో, యినకులీన, చంద్రబాడబసమ దివ్యసాయకంబు ॥ 195

వ॥ ఇట్లు రావణ వధంబుచేసి లంకారాజ్యంబున విభీషునిఁ బట్టముగట్టి సీతాసమే
తుండై శ్రీరామవిభుం డయోధ్యానగరంబు ప్రవేశించి రాజ్యంబు పాలించె
నంత. 196

గీ॥ కడఁగిమూఁడుకోట్లు గంధర్వనాథుల, బాహుబలము మెఱయఁబట్టి చంపి ।
వారిదేశములు బలారూఢిఁగైకొనె, భరతుఁడధికకీర్తి భరితుఁడగుచు ॥ 197

వ॥ అరిజైత్రున్నథు పుత్రకున్ లవణానుద్యద్బాహుసాహాయ్యకో
ద్ధురుఁడై యాహవకేళిఁగీటణఁచి శత్రుఘ్నుండుగట్టించె భా ।
సురలీలన్మధురాఖ్యపట్టణము సంస్తుత్యంబుగానందు సుం ।
దరసంపత్ప్రీతిభాభ్యులై జనులుసాంద్రప్రీతివర్ధిల్లఁగన్ ॥ 198

వ॥ ఇట్లు రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు జగంబులకు సుఖస్థితి సంపాదించి దివంబునకుంజనిరి. భగవదంశసంభూతులగు వారియందు నను రాగంబుగల కోసలజానపదులు తన్మనస్కులై తత్సాలోక్యంబునొందిరి. రామునకుఁ గుశలవులును, లక్ష్మణునకు, నంగద చంద్రకేతులును, భరతునకుఁ దక్షపుష్కరులును, శత్రుఘ్నునకు సుబాహు శూరసేనులును గలిగిరి. అందుకుశునకున తిథి నతిథికి నిషధుండు, నిషధునకు నలుండు, నలునకు నభుండు నభునకుఁ బుండరీకుండు, పుండరీకునకు క్షేమధన్వుండు, క్షేమధన్వునకు దేవా నీకుండు దేవానీకునకు నహీనగుండు, నహీనగునకు రురుండురురునకుఁ బారి యాత్రుండు పారియాత్రునకు, దేవళుండు దేవళునకు వచ్చలుఁడు వచ్చలునకు నుత్కుఁడును నుత్కునకుఁ జైలుండు, శైలునకు ఉక్తుండు, ఉక్తునకువజ్రనాభుండు వజ్రనాభునకు శంఖణుండు, శంఖణునకు ద్యుషితాశ్వుండు ద్యుషితాశ్వునకు విశ్వసహుండు, విశ్వసహునకు హిరణ్యనాభుండుగలిగె. అతండు జైమిని శిష్యుండైన యాజ్ఞవల్క్యునివలన యోగంబభ్యసించి యోగీశ్వరుండయ్యె. ఆ హిరణ్యనాభునకుఁ బుష్యుండు పుష్యునకు ధ్రువసంధి ధ్రువసంధికి సుదర్శనుండు, సుదర్శనునకు నగ్నివర్ణుండు నగ్నివర్ణునకు శీఘ్రగుండు శీఘ్రగునకు మరుండునుగలిగె. అతండు యోగీశ్వరుండై కలాపపురంబున నున్నవాఁడు. ఆగామియుగంబునందు సూర్యవంశవర్తకుండు కాఁగలఁడు. ఆమరునకుఁ బ్రశుశ్రుకుండు నాతనికి సుసంధి నతనికి సమర్షణుండు నతనికి విశ్వభవుండు నతనికి బృహద్బలుండును గలిగె. బృహద్బలుండు కదాభారత యుద్ధంబుననర్జునపుత్రుండైన యభిమన్యుని చేత హతుండయ్యె. వీరలిక్ష్వాకువంశ భూపాలకుల ముఖ్యులు. వీరల చరితంబులువినిన సర్వపాపక్షయంబగునని చెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె,

సీ॥ ధన్యుఁడిక్ష్వాకునందనుఁడైననిమి సహస్రాబ్దయజ్ఞంబొక్క టూహరింపఁ।
దలఁచి ప్రార్థించెహోతవు గమ్మనుచువశిష్ఠుని నమ్మునీంద్రుఁడిట్లయెనింద్రుఁ।
డిపుడుపంచశతాబ్దకృత్యాధ్వరముచేయ, నూహించిపిలిచిననొప్పినాఁడ।
వజ్రికార్యముదీర్చివచ్చి నీమఖముసా, గించెదనని పోయెఁ దివరుఁడును।

గీ॥ గౌతమాదులఁగూర్చి యాగంబుచేయు,చుండెనంతటిలో వశిష్ఠుండుమఖవ్ర।
మఖము సేయించి భూమికివగిడివచ్చి,యన్యచే జన్మ మొనరించునధిపుఁగాంచి॥

క॥ జన్మము సేయించుటకై, నన్ను నొడంబఱిచి పిదపనాయాగమనం।
బెన్నక యిటుగావించిన, యిన్నీచుని దుష్టకృత్య మేమనవచ్చున్ ॥ 201

వ॥ అని కోపించి ॥ 202

క॥ మోహాతి రేకమున సం, దేహింపక యిజ్యకొకరిఁ దెచ్చుకొని నయీ।
సాహసిక గ్రామణి, నిజ, దేహమెడలుఁగాక, తా విదేహుండనఁగన్ ॥ 203

చ॥ అనుచుశపింప మేలుకని యక్కట యేమరి నిద్రనున్ననన్
గినిసి శపించెనాయెడల కిల్బిషమింతయుఁజూడ లేదు గా।
వునమునియు న్స్వకీయతనువుం బెడ బాయుతమంచుఁ బల్క య,
జ్జనపతి మేనుపా త్తెడలె సభ్యులువి స్మయవార్థిఁ దేలఁగన్ ॥ 204

వ॥ నిమిశాపంబున వసిష్ఠుని తేజంబును మిత్రావరుణుల తేజంబునం బ్రవేశించె ఊర్వశీదర్శనంబున మిత్రావరుణులకు రేతఃపాతంబైన నందువలన వసిష్ఠుండు దేహాంతరంబునొందె. నిమిశరీరంబును నతిమనోహర తైలగంధాది సంస్క్రియమాణంబై క్లేదాది దోషంబుల నొందకయుండె. అంతయజ్ఞ సమాప్తియగుచునుండ యాగభాగంబులకు వచ్చిన దేవతలం జూచి బుత్విజు లిట్లనిరి. 205

గీ॥ మాననీయాత్ముఁడగు యజమానునకును, వర మొసంగుఁ డటన్న దేవతలు వేఁడు।
మనిననిమివారితోడ నిట్లనియె వినయ, సంభృతత్వంబుదీపింపశ్లక్ష్ణఫణితి ॥ 206

సీ॥ కఠినకీకస సముత్కర నిరంతరకీర్ణ ముల్లసద్బహుసిరావేల్లితంబు ।
సాంద్రరోమపరీత చటులచర్మపినద్ధ, ముద్వేలమాంస నిషద్వరంబు ।
నవవిధద్వారసంతతగళద్దుర్గంధ మస్రపూయక్రిమివ్యాచితంబు।
మూత్రపురీష సంపూర్ణకు తూప్రాయ, మామయాధిరుజాశుగాకరంబు ॥

గీ॥ పాతకము దేహమిది పాయుభాగ్యమబ్బె, నొల్లనీక దానితొడుసు, నేనుండఁగోరి
నాఁడ, జంతుతతుల లోచనములయందు, నీవరంబిండు నాకు నభీష్టకరము॥ 207

వ॥ అనిన దేవతలును నతఁడు కోరిన వరంబిచ్చిరి. నిమియును సకల ప్రాణులలో చనంబుల యందువసించె. అది మొదలు ప్రాణులకు నేష్మ నిమేషంబులు గలిగె. అంత నరాజకభీరువులై యాజకు లపుత్రకుండగు నిమిశరీరం బరణి యందుఁబెట్టి మథించిన నందు కుమారుండు గలిగి జననంబు కతంబున జనకుండు మథనంబు కతంబున మిథియుఁ,దండ్రి విదేహుండగుట కతంబున వై దేహుండునను నామంబులఁ బరఁగె. ఆ జనకునకు నుదావసుండును, సతనికి నంది వర్ధనుఁడు నతనికి సుకేతుండు నతనికి దేవరాతుండు, నతనికి బృహదుక్థుండు, నతనికి మహావీర్యుండు నతనికి సుధృతి, నతనికి ధృష్టకేతుండు నతకి హర్యశ్వుండు నతనికి మనుండు నతనికిఁ బ్రతికుండు నతనికిఁ గృతరథుండు నతనికి దేవమీఢుండు నతనికి విబుధుండు నతనికి మహాధృతి యతనికిఁ గృతరాతుండు నతనికి మహారోముండు నతనికి స్వర్ణరోముండు నతనికి హ్రస్వరోముండు

నతనికి సీరధ్వజుండును గలిగె. అతండు పుత్రార్థంబుయజన భూమి దున్ను నపుడు సీరసీతా ముఖంబునఁ గుమారికయైన సీతజనించె. ఆ సీరధ్వజునకు సాంకాశ్యాధిపతియైన కుశధ్వజుండు కలిగె. నతనికి భానుమంతుండు నతనికి శతద్యుమ్నుండు నతనికి శుచి నతనికి నూర్జుండు నతనికి శతద్ధ్వజుండు నతనికి కృతియతనికి నంజనుండు నతనికి గురుచిత్తును నతని కరిష్టనేమి యతనికి శ్రుతాయువు నతనికి సుపార్శ్వుండు నతనికి స్వజయుండు నతనికి క్షేమావి యతనికి ననే నుండు నతనికి భౌమిరథుండు నతనికి సత్యరథుండు యతనికి నుపగుండు నతనికి స్వాగతుండు నతనికి స్వానందుఁడు నతనికి సువర్చుఁడు నతనకి సుపార్శ్వుఁడు నతనికి సుభాషుఁడు నతనికి సుశ్రుతుండు నతనికి జయుండు నతనికి విజయుండు నతనికి ఋతుండు నతనికి సునయుండు నతనికి వీతహవ్యుండు నతనికి ధృతి యతనికి బహుళాశ్వుండు నతనికిఁ గృతి యాకృతియందు జనకవంశంబు నిలిచె. వీరు మైథిలులు. ఆత్మ విద్యా ప్రవీణులైన భూపాలురని చెప్పినశ్రీ పరాశరునకు మైత్రేయుం డిట్లనియె ॥ 208

చ॥ వరగుణశాలులైన రవివంశ నృపాలురఁ జెప్పి మన్మనో,
దురితము బాఁఁదోలి పరితోషమొనర్చితిగింక సద్గుణా।
కరమగుచంద్ర వంశమెఱుఁగన్మదిఁగోరెదఁ జెప్పుమయ్యత,
ద్గురుతరవంశవారినిధిఁదోఁచెఁ గదా బహురాజరత్నముల్ ॥ 209

వ॥ అని యడిగిన శిష్యున కాచార్యుండిట్లనియెఁ 210

గీ॥ మునికులోత్తంస పరఁగసోముని పవిత్ర, వంశమందు జనించిరి వరగుణాఢ్యు।
లైననహుషయయాత్యర్జునాదిరాజు, లిందుకుల భూషణములై సమిద్ధమహిమ ॥

వ॥ అట్టి చంద్రవంశంబు చెప్పెద వినుము. అఖిల జగత్సృష్టయై భగవంతుఁడైన శ్రీమన్నారాయణుని నాభి సరోజంబు నందబ్జయోనియై బ్రహ్మపుట్టె, బ్రహ్మకు నత్రి యత్రికి సోముండుకలిగె. అశేషౌషధీ ద్విజనక్షత్రాధి పత్యం బునకుం జతురాననుండతని నభిషిక్తునిఁజేసె. అంత ॥ 212

గీ॥ అనుపమిత వైభవస్ఫూర్తియాధిపత్య,గర్వసంపూర్తియునుగూడఁగాఁ,బ్రకాశ।
విశదసత్కీర్తి జగమెల్ల వెలయఁజేసె, నంబుభవసూతి రాజసూయాధ్వరంబుఁ

చ॥ అపరిమితాధిరాజ్యవిభవాతిశయంబున రాజసూయ యా
గపరమకర్మకృత్వమున, గంజవిరోధి మహావిరోధియై ।
విపులమదాతిరేకమున వేలుపుటొజ్జయనుంగుటాలి బ్రా
యపుజవరాలిఁదారయను నంబుజలోచనఁ దెచ్చెనింటికిన్ ॥ 214

గీ॥ బలిమినాంగీరసుని భార్యఁబట్టితెచ్చి, నగరిలోవేసికొని నిరంతరము మదన।
కేళిఁదేలుచు శశియుండె జాలిపొంది, గురుఁడు తన్నెంతవేడినఁ గొమ్మనీక ॥

క॥ మోహితుఁడై హిమధామునఁడు, ద్రోహమనక యాచరించెఁ దోడ్తోగురు ప।
త్నీహరణము "భువికామాం, ధోహినపశ్యతి"యటన్న నొడువునిజముగాన్ ॥

క॥ రాజఁట చక్కనివాఁడఁట, రాజసమదియూవనంపు రహియఁట విభవ।
శ్రీజయగర్వోద్ధతుడఁట, పూజితులకు నిజనివాసములు గలుగునోకో ॥ 217

సీ॥ కాలకంఠకఠోర కంఠకోటరసము, దృటవిషానల కీల ప్రాపుచూపు।
దుర్వారతర మహాగర్వ సర్వస్వని, ర్దిష్టదుష్టవి చేష్ట తేటమాట।
కుహనాపరంపరా గహనావిషహ్యాసాం, ద్రీభవద్దుర్మాయదినుసుమనసు।
బహుతరద్రోహసంభవ దఘౌఘప్రభా, గణనీయ నిరయా ప్తికడకనడక ॥

గీ॥ రాజులేయూరు పూజ్యవర్గప్రసన్న, దృష్టియేయూరు తిమిరౌఘతేజములకుఁ ॥
గలుగదుకదా సమానాధికరణ లాభ, మధిపతులపొందు, భుజగనాయకులవిందు॥

వ॥ అది యట్లుండె॥ 219

చ॥ అంటినయా ర్తిచేఁబొగిలి యాంగిరసుండతిదీనవృత్తి, నిం,
టింటికిఁబోయినై జ కథయెల్లనుమెల్లనఁ జెప్పిచెప్పి క్రీం।
గంట జలంబు దెచ్చుకొనఁ గంజభవాదిసురల్ హిమాంశువె,
న్వెంటనెపోయిచెప్పిన గణింపఁడ, తద్వచనేరి తార్థముల్ ॥ 220

వ॥ వినకున్నం గోపించి॥ 221

సీ॥ పవిఝళిపించె జంభసురారిదమనుండు, కెరలికీలలుచూపెఁ గృష్ణవర్త్మ।
కోరమీసలు నులిగొల్పెదండధరుండు, తళుకుఁగోరలు దీఁపెదనుజవిభుఁడు।
వలిత్రాటిమెలివిప్పె జలరాశినాథుండు, మృగిఁబల్లకట్టె సమీరణుండు।
గదఁబెట్టుద్రిప్పె వేడ్కమనుష్యధర్మ్ముండు శూలంబుసారించెఁగాలగళుఁడు ॥

గీ॥ సురలుపెనుబొబ్బలిడిరి యక్షులుధనుర్గు, ణధ్వనులుచేసిరఖిల గంధర్వగరుడ।
వరులు పరవళ్లుద్రొక్కిరి వారిజారి, దలఁచికయ్యంబునకుఁ గాలుద్రవ్వుకొనఁగ॥

వ॥ ఇట్లు కడంగిన నింద్రాదులం గూర్చుకొని బృహస్పతి చంద్రునిపై నడిచె నంత॥ 223

గీ॥ అంగిరునివద్ద రుద్రుఁడభ్యస్త సకల, విద్యుఁడై నకతంబున విప్రవర్య। [వెలయ॥
యాంగిరసునకు సాహాయ్యమాచరించెఁ, బ్రమధగణములుదానుసంభ్రమము

వ॥ బృహస్పతి మీఁది ద్వేషంబున శుక్రుండు చని యింద్రుని పార్ష్ణి గ్రాహుండై నిలిచె; శక్రారులై జంభకుంభ పురోగములైన దైత్యవీరులు చంద్రునకుఁ దోడై సురలపై సమరోద్యమంబు చూపిరి. ఇట్లు తారాపథమునఁ దారకై తారకామయంబైన సంగ్రామంబు ప్రవర్తిల్లె. అందుదైత్య దానవులు, దేవగణంబుల మీఁద దివ్యాస్త్రంబులు ప్రయోగించిరంత సకల జగన్నిర్మాణ చతురుండైన చతురాననుండే తెంచి సొచ్చి రుద్రపు రోగము లైన దేవతలను, జంభకుంభాదులైన దైత్యులను, సమ్మతించి సన్నాహంబు లుడిపి సుధాకరుని బోధించి గురునకుందార నిప్పించిన నవప్రసవయైయున్న తారంజూచి గురుం డిట్లనియె॥ 225

గీ॥ అంబురుహనేత్ర నాభార్యవకటయెరుని,కొడుకునీగర్భమునఁ బెట్టుకొనఁగవలెనె।
విడువుమననట్లచేసె నప్పడఁతియప్పు డనఘసతిదేవతా మణియాటఁజేసి ॥ 226

వ॥ ఇట్లు గర్భంబొక్క యూషికాస్త్రం బంబు పైవిడిచె. ఆక్షణంబున సకలజన మనోహరుండైన యతని సౌందర్య సౌకుమార్యంబులఁ జూచి చంద్ర బృహస్పతులు సాభిలాషు లౌటయెఱింగి దేవగణంబులు తారతో నిట్లనియె ॥ 227

ఉ॥ నిక్కముచెప్పుమం బురుహనేత్ర యపత్రపయేలనీకునీ
చక్కనిచొక్కపుంగొడుకుఁ జందురుసంగతిఁ గంటివ్రో! కడు
న్నక్కువమున్ను జీవునిసమాగమనంబునఁ గంటివ్రోమదిన్
జిక్కిన సంశయంబుడుగఁ జేయుముపాయము సాధ్వసక్రియన్ ॥ 228

క॥ అనిసురలడిగిన నయ్యం, గనలజ్జాసాధ్వసములఁ గడచెప్పకయుం ।
డినతనయుఁడు కుపితుండై జనయిత్రింబలికె నధికసంరంభమునన్ ॥ 229

గీ॥ తరిమియెంతడిగినను మాతండ్రిపేరు, చెప్పవటుగాననిన్ను శిక్షింపవలయు ।
శాపమిచ్చెదఁగొనుమనిశమునుమందబుద్ధివై యుందుగాక యీపూన్కితరిగి॥230

వ॥ ఇట్లు శపియించెను నంత ॥ 231

ఉ॥ తానపుడబ్జసూతి, వనితామణినల్లనచేరఁ బిల్చియో
మానినితప్పులేదు వినమాకనమా యిటువంటికృత్యముల్
పూనికమీఱనీతలనె పుట్టెనె పుట్టినమాట చెప్పుమెం
దైననుబుత్రజన్మకథ లారయతల్లి యధీనలౌఁగదా ॥ 232

వ॥ అని బుజ్జగించి యడిగిన ॥ 233

గీ॥ తార కేల్దమ్మిదోయి మస్తకముఁజేర్చి, మోమువాంచిపాదాం గుష్ఠమునధరిత్రి ।
వ్రాయుచువిధాతఁబలికె నల్పంపుఫణితి,నలినవైరికిగంటి నందనునినను చు ॥234

వ॥ ఇట్లుతార, తేరనాడిన నానందాశ్రుధారా సారంబుజారను దారపులకావారంబు తోరంబుగా శృంగారంబు దొంగలించినభంగి నంగంబులఁ బొంగనఖండహాస సుధామండల ఖండంబులు గండ మండలంబులం దాండవింప సుధాకరుండు కుమారు నాలింగనంబుచేసి సాధువాదంబుల నాదరించి ప్రాజ్ఞుండవైతివని బుధుండనుపేరు పెట్టె. ఆబుధుండి లాకన్యయందుఁ బురూరవుండను పుత్రునిం గనియె. అతండు చక్రవర్తియయ్యె ॥ 235

ఉ॥ దానపరుండు, యజ్వ,విశదస్థిరకీర్తి, ఘనుండుసత్యవా
క్యానుపమానుఁ డాహవవిహార వినోదిమనోజ్ఞరూపరే
ఖానవసూన కార్ముకుఁడఖండ విభూతిపురూరవుండు తే
జోనిధియేలెఁ బ్రాభవముచూపుచు నేపుననెల్లదీవులన్ ॥ 236

సీ॥ ధరణిసురేంద్ర మిత్రావరుణులశాప, మునఁనూర్వశీకాంత మనుజలోక ।
మునవసింపఁగఁగోరి భూమికివచ్చిపు, రూరవునధికసురూపుఁజూచి ।
కామించెనతఁడును గమనీయరూపలా, వణ్యవతియగునవ్వనిత వలన ।
మదనాతురుండయ్యె నుదితమనోజవ్య, ధోపేతచిత్తుఁడై యొండుపనులు ॥

గీ॥ మానియుండిరంత మనుజాధిపుఁడు దేవ, వనితఁజూచిపలికె మనసిజాస్త్ర ।
విద్ధతనుఁడనైతి వెలఁదినన్బరిణయం, బై మనోజకేళి నాదరింపు ॥ 237

చ॥ అనుటయు హావభావలలితాకృతియై సురకాంతవల్కెనో
జననుత,సత్యశీల, బలసంయుత, యీసమయంబు చేసినన్
నినువరియించుదాన ననునిక్కముతత్సమయంబు చెప్పుమీ
వన,వనజాక్షియిట్లనియె నాదృతినాధరణీత లేశుతోన్ ॥ 238

గీ॥ వసుమతీశ్వర బిడ్డలవలెనె వెంచు, కొంటినీమేషముల రెంటినంటివాయ ।
నింకనాశయనము చేర్వనెపుడునుండ, నీయవలయును వీని నాకిష్టమిట్లు ॥ 239

క॥ వినుమగ్న త్వముతోనా, కనుఁగవకుంగానఁ బడుటగాదీవు ఘృతా ।
శనమొనరించు చునుండుదు, ననఘానీయొద్దఁ; జేయుమాసమయంబున్ ॥ 240

వ॥ ఇట్టి సమయంబుచేసిన నీకు భార్యనగుదు, సమయభంగం బయినంబోవుదాన నని న నొడంబడి యారాజు రాజవదనయుం దానుం గూడి ॥ 241

సీ॥ అలకాపురాది దివ్యపురీమణీహేమ, కమనీయతుంగ సౌధములయందుఁ ।
జైత్రరథాదిరాజన్న ర్జరవిహార, శృంగారవనతరు శ్రేణులందు ।

మానసాదిసరోవరా నూనతరదర, న్నవపుండరీక షండములయందు ।
హిమవదాదిమహేంద్ర సముదారశృంగశుం, భర్ఝరీకుంజగర్భములయందు ॥

గీ॥ బహువిధవిచిత్ర సురతసంబంధబంధ, బంధురత్వంబుకీపింపఁ బార్థివుండు ।
నూర్వశియుఁగ్రీడసలిపిరొండొగులమీఁది, ప్రేమదినదిననూత్నమైవృద్ధిఁబొంద ॥

వ॥ ఇవ్విధంబున ననేకవర్షంబులూర్వశి యయ్యుర్వీశ్వరునితోసంభోగ క్రీడలం
దగిలి స్వర్లోక సుఖంబులు మఱచియుండె ॥ 243

గీ॥ సురపురీభోగ్య సౌభాగ్యగరిమ కెల్ల, నూర్వశీకాంతలే కున్ననొప్పుదఱిగె ।
నపుడుసమయజ్ఞుఁడగుట తానరుగుదెంచి, శీవిగంధర్వ విభుఁడువిశ్వావసుండు ॥

వ॥ ఊర్వశీపురూరవుల సమయంబెఱింగిన వాఁడై, విశ్వావసుండొక్క నాటినిశా
సమయంబునవచ్చియూర్వశి శయనసమీపంబున నున్నమేషంబులలో నొక్క
దానింబట్టుకొని యాకాశంబునకుం బోయిన దానిశబ్దంబువిని యూర్వశి
యిట్లనియె ॥ 245

గీ॥ మోహమునఁబెంచుకొన్న నామద్దుకొడుకునకటయెవ్వఁడుగొనిపోయెననదనైతి ।
నరసియెవ్వరువిడిపించెదరువమీయ, దీనదశమాంచియిప్పుడుద్వైత్తిమెఱసి॥ 246

వ॥ అని పలుకు నూర్వశి వచనంబులువిని రాజుతద్దర్శన భయంబునం బోకయున్న
గంధర్వులు రెండవపోఁటినిం బట్టుకొని పోయిన దానికూఁతవిని యూర్వశి
యిట్లనియె॥ 247

చ॥ అకటయనాథనై తిఁ బురుషాధముచేపడి శౌర్యహీనుఁడీ
పురుషుఁడ దెట్లు నాకొడుకుగుఱ్ఱులపట్టుక పోవుచున్నమో ।
షకునివధించి తేఁగలఁడె చాలనవజ్ఞ ఘటిల్లెనాకునీ
వికలతవాపనేరినిఁ కవేడుదు, నేఁడు దురంతదుఃఖినై ॥ 248

వ॥ ఇట్లార్తయై పలుకుచున్న యన్నలినానన పలుకులువిని కోపించి కించిదరుణాయ
మాననే త్రాంచలుండై రాజపంచాననుండంధ కారంబు కావున సుధాంధుఁ
కాంతతన్నుం జూడదనితలంచి దిగంబరత్వంబునలేచి ఖడ్గంబంకించి చోరులకు
నాముందర నెక్కిడికిం బోవచ్చునని వెన్నుదగిలిన గంధర్వులు మాయావిద్యా
ప్రపంపరయు త్పాదించిన నావెలుఁగున నతనినగ్నత్వంబు చూచి యూర్వశి
చనియె. రాజును గంధర్వులందోలి, యురణకద్వయంబుం గొనివచ్చి శయన
తలంబున నూర్వశిలేకుండుట చూచి నగ్నభావంబుననున్నత్తరూప కుండై
యయ్యంగన వెదకుచునెల్లెడల పరిభ్రమించుచు ॥ 249

ఉ॥ క్షత్రియవర్యుఁడీగతి దిశల్వారికించుచుఁ బోయియాకురు
క్షేత్రమునందుఁ బద్మసరసీతటిఁగాంచె మనోజ్ఞదేవకాం
తాత్రితయంబుతోఁ మెలఁగుతామరసానన నూర్వశిన్ సుమా
స్త్రత్రుటితావిజేయ విలసత్ర్పవిజాగ్ర దుదగ్ర్రధైర్యుఁడై ॥ 250

ఉ॥ చూచినృపాలుఁ డోమృగకిశోరవిలోచన! జాయవీవునా
కీచటుఁగాటవీస్థలుల, నేలచరించెదు, రమ్మటన్నవ్యా
కోచపయోజ పత్ర్రు లఁగొంకఁగ జేయుకటాక్షవీక్షణా
రాచతనంపు బూమెవలరాయనిఁ జూచిలతాంగియిట్లనునే ॥ 251

వ॥ మహారాజా యీయవివేక చేష్టితంబు చాలింపుము. ఇప్పుడేను గర్భిణియై యున్నదాన, ఒక్క సంవత్సరంబునకు మగిడిరమ్ము. కుమారుండు జనియింపం గలండు, నీకిత్తునొక్కనాఁడు నీతోడంగూడి యుండెదనని పొమ్మన్న హర్షించి నిజపురంబునకుం జనియెనంత ॥ 252

గీ॥ అచ్చరలువిస్మయం బందియడుగ,నూర్వ, శీలతాతన్వి చెప్పెఁ దచ్చిత్ర్ర చరిత ।
మీరయీరాజుఁగూడుభాగ్యంబుమాకుఁ,గలుగునాయనియాత్మఁదలంచిరపుడు॥

వ॥ సంవత్సరంబు పూర్ణంబైన పురూరవుం డచ్చటికింబోయిన నూర్వశియు నాయు
ర్మామధేయుం గుమారునాతనికిచ్చి యూరాత్ర్రియతనిం గూడియుండి పంచ
పుత్రోత్పత్తినిమిత్తంబైన గర్భంబుడాల్చి యూరాజుతోఁ నిట్లనియె, అస్మ
త్ప్రీతికరులై గంధర్వులునీకు వరంబీయవచ్చిరి కోరుమనిన గంధర్వులం జూచి
పురూరవుం డిట్లనియె ॥ 254

గీ॥ అఖిలరిపుకోటి గెలిచితి నమితకోశ, బంధుబలసం యుతుండనెప్పట్టునందుఁ ।
గొదవనాకింతయును లేదు,మదిఁదగిలిన, దీలతాతన్వియందు నభీష్టలీల ॥255

వ॥ కావున నీ యూర్వశిసాయుజ్యంబు గలుగ వరంబిండనిన గంధర్వ లతనికి
నగ్నిస్థాలి యొసంగి యిట్లనిరి. ఆమ్నాయానుసారంబున నగ్నింద్రిధావిభ
జించి యూర్వశి సాలోక్యంబు నుద్దేశించి యజింపుము, నీ యభిలాషంబు
సాయుజ్యంబు సఫలంబగుననిన నగ్నిస్థాలిఁగొని చనుచు నిట్లని చింతించె॥ 256

క॥ ఆలలన లేనియగ్ని, స్థాలియిదేమిటికి, డించి, చనియెద నిచటన్ ।
హాలిపురంబున కని చని, యాలోన నిశీధసమయమరిగిన పిదపన్ ॥ 257

వ॥ నిద్ర లేక యిట్లని తలపోయు. అక్కటా! యూర్వశి సాలోక్యార్థంబు గం
ధర్వులిచ్చిన యగ్నిస్థాలి యరణ్యంబునంబెట్టి వచ్చితిఁ బోయి తెచ్చెదనని
లేచివచ్చి యచ్చట నగ్నిస్థాలిఁగానక "శమీగర్భంబైన యశ్వత్థంబయ్యె.

ఇదియే పురంబునకుం గొనిపోయి యరణిచేసి మథించి యిందునుత్పన్నంబైన యగ్ని నుపాసించెద''నని పురంబునకుంబోయి యరణి నిర్మాణంబునకై గాయత్రిని బఠించిన గాయత్ర్యక్షర సంఖ్యాంగుళీప్రమాణంబులైన యరణిత్రయంబైన నందు నగ్నిత్రయంబు మథియించి యూర్వశి సాలోక్యంబు గోరి యామ్నాయానుసారియై వేల్చి గంధర్వలోకంబునొంది యూర్వశిం గూడి సుఖంబుండె.అగ్నియొక్కండయ్యును,నీమన్వంతరంబునఁ బురూరవునిచేఁ ద్రి విధంబై వికల్పింపంబడియెనని శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె॥

క॥ వరగురుఁడైన పురూరవు, చరితంబిది చెప్పితిం బ్రసన్నహృదయతా।
స్ఫురితుఁడవై తద్వంశము, పరిపాటిని వినుమునిగమ భవ్యాచారా ॥ 259

వ॥ పురూరవునకాయువు, ధీమంతుండు, నమావసుండు, విశ్వావసుండు, శ్రుతాయువు, శతాయువు నయుతాయువునను నార్వురు పుత్రులుగలిగి రందు నమావసునకు భీముండు, భీమునకుఁ గాంచనుండు, కాంచనునకు సుహోత్రుండు, వతనికి జహ్నుండుపుట్టె ॥ 260

సీ॥ నుతకీర్తియైనజహ్నుఁడు పరస్మాత్పరు యజ్ఞపూరుషు కమలాధినాథుఁ।
గుటిచియాగముచేయుతటి, రంగదుత్తుంగభంగపరంపరా భంగయుగుచు ।
గంగతన్మఖువాటి గలయముంచినఁజూచి కోపించియారాజ కుంజరుండు ।
పరమయోగిసమాధిపరతఁ దద్గంగాజలంబెల్లఁద్రావనుల్లమునఁదలఁకి ॥

గీ॥ మునులుచనుదెంచి యారాజముఖ్యునధిక, వినయమునవేఁడి, గంగనీతనయదీని।
విడువుమనిసన్నుతించిన విడిచెనృపతి,యదిమొదలుగంగజాహ్నవియనఁగఁబరఁగె॥

వ॥ ఆ జహ్నునకుసుమంతుండు, నతనికి నజకుండు, నతనికి బలాకాశ్వుండు, నతనికిఁ గుశుండు, కుశునకుఁ గుశాంబ, కుశనాభాథూర్తరజో వసువులను నలుగురు పుత్రులు గలిగిరి. అందుఁ గుశాంబుండు. 262

చ॥ శతమఖతుల్యుఁడైన సుతుఁజయ్యనఁ గాంచెదనంచుఁగోరియున్,
వ్రతమటుసేయ నింద్రుఁడు ధరావరుఁ జేరఁగవచ్చి నేననీ ।
సతికిఁదనూజభావమున జన్మమునొందెద నంచుఁబోయెన,
కృతభుజవీర్యశౌర్య నిధిగాధిజనించెఁ గుశాంబుఁడుబ్బఁగన్ ॥ 263

వ॥ కుశాంబ పుత్రుండైన గాధికి సత్యవతియను కన్యకపుట్టె, భృంగువంశోత్తరుండగు రుచికుండు వచ్చి యా సత్యవతి నడిగిన గాధికోపించి॥ 264

గీ॥ వృద్ధుఁడీ బ్రాహ్మణుండు సమృద్ధరూప, శీలసౌభాగ్యయైన యీచిగురుఁబోఁడి ।
నెవ్విధంబుననడిగె నెట్లిచ్చువార, మైన నొకనేర్పుకలదని యతనిఁజూచి ॥ 265

వ॥ ఒక్కచెవి నలుపును, శరీరంబెల్ల తెల్లనయు, వాయువేగంబునుం గల యశ్వ సహస్రంబిక్కన్నియకుంకువఁబెట్టి పరిగ్రహింపుమనిన నమ్మునియును వరుణు నడిగి యశ్వతీర్థ సముత్పన్నంబగు తాదృశతురగ సహస్రంబు తెచ్చి యూరా జున కిచ్చి సత్యవతినిం బరిణయంబై యక్కాంతకు నపత్యంబుఁ గోరిచరు నిర్మాణంబుచేసిన సత్యవతి తమతల్లికిఁ బుత్రుండు కావలెనని పతిం బ్రార్థించినఁ దత్ప్రార్థితుండై క్షత్రియ వరపుత్రోత్పత్తి కారణంబైన యొక్క చరువు నిర్మించి సత్యవతి కిట్లనియె ॥ 266

గీ॥ బ్రహ్మతేజో ఘనుండైన పట్టినీకుఁ, గలుగునిందులనిందుల నలఘువీర్య! [మీరు॥
ధనుఁడుక్షత్రియుఁడుదయించుఁ ద్వత్సవిత్ర, కెలమితోనుపయోగింపుఁడి పుడు

వ॥ అని చెప్పి వనంబునకుంబోయినఁ జరూపయోగకాలంబున సత్యవతింజూచి తల్లి యిట్లనియె॥ 268

గీ॥ పుత్ర వినుమెవ్వరైననుబుత్రుఁడధిక, గుణునిఁగోరుటయెందునిక్కవముసుమ్ము!
భార్యతమ్మునిగుణములుపాటిగొనరు, మునియునిజపుత్రఘనునిఁగాఁగనకపోఁడు॥

వ॥ బ్రాహ్మణునకు బలవీర్య సంపదలేల ? క్షత్రియునకైన సర్వ భూమండలం బును నేలుఁగావున నీచరువునా కిచ్చి నాచరువు నీవు గైకొనుమనిన నట్లకాక యని సత్యవతి తనచరువు తల్లికిచ్చి తల్లి చరువుతా నుపయోగించె. అనం తరంబ వనంబుననుండి చనుదెంచి రుచికుండు సత్యవతింజూచి యిట్లనియె॥270

ఉ॥ పాతకురాల యేమి తడఁబాటొనరించితి వత్యుదగ్రరా
ద్రాతులమయ్యెనీయొడల నగ్నిపథంబున మాతృభావవి।
స్మీత చరూపయోగమప భీతినొనర్చితివో నృపాలకా
ఖ్యాతికఠోరభీకరగుణాకర మాచరు వెన్నిచూచినన్ ॥ 271

క॥ అనఘుంబు బ్రహ్మతేజో, భినుతము నీచరువుదానిఁ జెడచేఁతభవ।
జ్జననికి నిచ్చితివకటా! కనఁగలవెమహోగ్ర దుష్టకర్మునిఁగొడుకున్ ॥ 272

చ॥ అనవినికంపమాన హృదయాంబుజయై లలితాంగిభర్తప
ద్మనజయుగంబుఁబట్టుకొని వల్లభయేనపరాధినిక్ ననున్।
వినుత దయావలోకన నవీన సుధాప్లుతి నాదరింపునం,
దనుగననోపనిష్ఠురగు ణప్రవణప్రతిభాసమేతునిన్ ॥ 273

వ॥ పుత్త్రుండు క్రూరుండైనాట కోప నవ్విధంబు వాఁడు మనుమండుగా ననుగ్ర హింపవలయునని ప్రార్థించిన నట్ల యనుగ్రహించె, ఆ సత్యవతియు జమ దగ్నింగనియె, సత్యవతి తల్లియు విశ్వామిత్రునింగనియె, సత్యవతియుఁ గౌశిక

యనునదియయ్యె, జమదగ్నియు నిక్ష్వాకువంశోద్భవుండైన రేణుకుని పుత్రిక యైన రేణుక నుద్వాహంబై యక్కాంత యందు భగవంతుండైన శ్రీ నారాయణుని యంశంబైన పరశురాముని గనియె, వినుము ॥ 274

సీ॥ క్షత్రియసానుమత్సమితి కెవ్వనికోప, మదయనిష్ఠుర ఘోరభిదురధార।
రాజన్య రాజీవ రాజికెవ్వని కనుం, గొనచూపు సమదదిక్కాంభికరము।
బాహూద్భవాటవీపటలికెవ్వని నట, ద్భ్రుకుటిదవానల స్ఫురితకీల।
పార్థివాంబోధి సంపదల కెవ్వవి యట్ట, హాసరేఖయగ స్త్యహా స్తచుళుక ॥

గీ॥ మవనినాథాంధ తమససంహతికినెవ్వ, నిమహితోద్దండ భుజదండనిహితపరశు!
దీప్తియుదయాద్రిశిఖర ప్రదీపితార్క, బింబమారాముఁడాహవభీముఁడొప్పు॥

వ॥ భార్గవుండైన ఋనశ్నేపుండు విశ్వామిత్రునకు దేవతలచేత నియ్యంబడి దేవరాత నామంబున విశ్వామిత్రునకుఁ బుత్రుండయ్యె మఱియు విశ్వామిత్రునకు మధుచ్ఛంద, ధనంజయ, కృతదే, వాష్టక, కచ్ఛప, హరితాఖ్యులు పుత్త్రులు కలిగిరి. వారలకు ననేకంబులైన కౌశిక గోత్రంబుల బుష్యంతరంబులయందు వైవాహ్యంబులు గలిగెనని చెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె॥276

గీ॥ ప్రచురవిజ్ఞాన, వినుపురూరవునియగ్ర, నందనుండాయువతఁడు కన్యాలలామ।
రాహుపుత్రికఁబెండ్లియై ప్రకటబలులఁ,బుత్రకులఁగాంచెనేవురఁబుణ్యమతుల॥

వ॥ వారలునహుష, క్షత్రవృద్ధ, రంభ, రజ్యనేనులను నైదుగురు. అందుక్షత్ర వృద్ధునకు సుహోత్రుండును, సుహోత్రునకుఁగాశ్యప కాశ, గృత్సమదులను మువ్వురుపుత్త్రులు గలిగిరి. అందుగృత్సమదునకుశౌనకుం డనంగలిగి చాతుర్వర్ణ్య ప్రవర్తకుండయ్యె. కాశ్యపునకుఁ గాశేయుండు నతనికి రాష్ట్రుండుకలిగె. రాష్ట్రునకు దీర్ఘతపుండు, దీర్ఘతపునకు ధన్వంతరి కలిగె. అతండు శ్రీనారాయణుని చేత వరంబువడసి కాశీరాజగోత్ర పతియైయెనిమిదిప్రకారంబుల నాయుర్వేదంబు నిర్మించె. ఆధన్వంతరికిఁ గేతుమంతుండు, కేతుమంతునికి భీమరథుండు, భీమరథునకుదివోదాసుండు, దివోదాసునకుఁ బ్రతర్దనుండుపుట్టె. ఆతండు భద్రశ్రేణ్య వంశ వినాశకారియగుట శత్రుజయంబు కారణంబుగా, శత్రుజిత్తనం బరఁగె; ఆతనికివత్సుండుపుట్టె. ఆతండు సత్యపరుండగుట ఋతధ్వజుం డనంబరఁగె.కువలయం బనునశ్వంబు గలుగుటం జేసి కువల యాశ్వుండనంబరఁగె. అట్టివత్సునకు నలర్కుండుగలిగె, నయ్యలర్కుండఱువదాఱువేల వత్సరంబులు మనోజ్ఞ యౌవనుండై మేదినీ భాగంబను భవించె. నయ్యలర్కునకు సన్నతి,సన్నతికిసు నీథుఁడు, సునీథునకు సుకేతుండు, సుకేతునకు ధర్మకేతుండు,ధర్మకేతునకు సత్య కేతుండు, సత్యకేతునకు విభుండు, విభునకు సువిభుండు నతనికి సుకుమారుండు,

సుకుమారునకు దృష్టకేతుండు దృష్టకేతునకు వీతిహోత్రుండు,సతనికి భార్గుండు, భార్గునకు భార్గభూమిపుట్టె. అతనివలనఁ జాతుర్వర్ణ్యంబునుం బ్రవర్తించె, వీరు కాశ్యపరాజు లింక రజిసంతతివినుమని శ్రీపరాశరుండు మైత్రేయున కిట్టనియె ॥ 278

క॥ రజికిఁదనూ భవులాహవ, విజయులుసత్కీర్తి ధనులువిఖ్యాతమహా ।
భుజవీర్య ధుర్యులేనూ, అజితులుగల్గిరి, జగన్మదావహు లగుచున్ ॥ 279

వ॥ అక్కాలంబున దేవాసురులు పరస్పరజిగీషువులై యుద్ధంబునకు నుపక్రమించు వారైచతుర్మఖు పాలికింబోయి మ్రొక్కి యిట్లనిరి ॥ 280

క॥ సరసిజ సంభవ,దేవాసురులము మేమూహవమ్ముచోద్యభుజావి ।
స్ఫురణమునఁ జేయఁదలఁచితి, మిరువాగునవిజయ లక్ష్మియెవ్వరిదొక్కో ॥281

వ॥ అని యడిగిన దేవాసురులకుఁ జతురాననుం డిట్లనియె ॥ 282

క॥ రజియెవ్వరి కిందోడై, భుజవిస్ఫురణంబు చూపుఁబోరన్వారిన్ ।
విజయశ్రీచేరుననన్, రజనీచరవరులుచనిరి రజికడకువడిన్ ॥ 283

వ॥ ఇట్లుచని తమకు సహాయంబుకోరిన నసురలకురజి యిట్లనియె ॥ 284

ఉ॥ మీకుసహాయమై, యతిసమృద్ధభుజా బలలీల,దేవతా
నీకముతోడఁ బోరెద నని న్నను నింద్రునిఁజేసికొల్వుఁడిం ।
తేకుతుకా ప్తిమీరలన నిట్లనిరింద్రుఁడు మాకునాహవా
స్తోకభుజావలేప బలధుర్యుఁడవార్యుఁడు శౌర్యలీలలన్ ॥ 285

వ॥ ప్రహ్లాదుండుండ ని న్నింద్రుఁజేయ నొల్లము.తదర్థంబ యుద్ధంబును ననియసురులు చనిన సురలు రజికడకువచ్చి సహాయంబువేఁడిన రజిదేవతల కిట్లనియె ॥ 286

గీ॥ అసురతతులగెల్తు, నాహవంబుననను, నింద్రుఁజేసికొలువుఁ డీరలనిన ।
యుక్తమనుచుదానికొప్పి తోకొనిపోవ, రజియుఁగలన దనుజరాజినడచె ॥ 287

ఉ॥ అంతశచీవిభుండు వినయంబున నన్నరనాథుఁబొదపీ
ఠాంతికభూమిఁజేరి చరణాంబుజముల్ తలసోక మ్రొక్కిభూ
కాంతభయంబు మాన్పితివిగావునఁ దండ్రివిగావెసీవునా
కెంతనవచ్చునీ మహిమయిన్ని జగంబులుపుత్తుఁడేలినన్ ॥ 288

వ॥ అనిచాతుర్య పురస్సరంబుగాఁ బ్రార్థించిన రజియుమంద స్మితవదనార విందుండై యట్లకాకయనుచు నిజపురంబునకు వచ్చికొంతకాలంబునకుఁ బరలోకగతుండైన యనంతరంబారజి పుత్రులురాజ్యంబు చేయుచున్నంత ॥ 289

ఉ॥ నారదుఁడొక్కనాఁడు సరనాథతనూభవులున్న చోటికిన్
గారవమొప్పఁబోయి బలభూతిభవత్పి తృపుత్రకుండు,త।
ద్భూరివిభూతికీరును బ్రభుల్ చనికైకొనుఁ డంచుఁ దెల్పినన్
వారునతిత్వరంజని దివస్పతిఁగన్గొని పల్కిరల్కతోన్ ॥ 290

ఉ॥ నీవును నేమునారజికి నెయ్యపుఁబుత్త్రుల మాటమాకుసం
భావనస్వర్గరాజ్య పరిపాలనమర్హ మటన్ననీక,వాం
ఛావృతినున్నయింద్రుని విశంకటవృత్తి జయించిస్వర్గపురీ
భావుకరాజ్యమంతయు నభంగురులై వడి నాక్రమించినన్ ॥ 291

వ॥ ఇంద్రుండు పరాజితుండై తొలంగిపోయె. బహుకాలంబు చనిననొక్కనా
డేకాంతంబున బృహస్పతింజూచి యల్లనదివస్పతి యిట్లనియె ॥ 292

గీ॥ క్రతువుచొరనీయ రేలాగబ్రతుకవచ్చు, దాఁచనేటికి మొకమెల్లవాఁచెనిట్టి।
కడిఁదియెఱుఁగఁ బురోడాశఖండమొక్క రేగుపండంతయైన వారింపకిడరు॥293

వ॥ అనిన బృహస్పతి యిట్లనియె, ఇత్తెఱంగుమున్నును నెఱింగించితివి. అందులకుఁ
బ్రతికార్యంబు విచారించు చున్నవాఁడ, నెట్టిననునీకు రాజ్యంబు కలుగు
నుపాయంబు చూచెద, అనివలికి రజిపుత్రుల బుద్ధిభ్రంశంబునకును నింద్రుని
తేజోభివృద్ధి కొఱకునునొక్కయిష్టి కల్పించివేల్చె, అందుకతంబున రజిపుత్రులు
బుద్ధిచలించి వేదోక్త కర్మత్యాగులై బ్రహ్మద్వేషులై ధర్మపరాఙ్ముఖులైరంత
యపేతధర్మాచారులైనవారి నింద్రుండు నిర్జించిపురోహితా ప్యాయిత తేజుండై
త్రిదివంబాక్రమించె. ఎవ్వఁడేనియు నీయింద్రుని స్వపదచ్యవనారోపణం
బులు విందురు స్వపదభ్రంశంబు గాదు, దారాత్మ్యంబు తొలంగు. రంభుండ
నపత్యుండయ్యె. క్షత్రవృద్ధునికిఁ బ్రతిక్షత్త్రుం డతనికిఁసంజయుం డతనికి
జయుండతనికి విజయుండతనికిఁ గృతుం డతనికి హర్యశ్వుం డతనికి సహదేవుం
డతనికి నదీనుం డతనికి జయత్సేనుం డతనికి సంకృతి యతనికి క్షత్రధర్ముండు
పుట్టె వీరలు క్షత్రవృద్ధుని వంశంబు వారలింక నహుషుని వంశంబుచెప్పెద.
నహుషునకుయతి, యయాతి, సంయా త్యాయాతివియాతికృతి సంజ్ఞలార్గురు
పుత్త్రులుకలిగి రందు, యతిరాజ్యంబొల్లఁ డయ్యె, వినుము ॥ 294

సీ॥ అతులతేజుండు యయాతిరాజై కావ్యు,ని తనూజ దేవయానియును,దనుజ ।
పతివృషపర్వునిపట్టి శర్మిష్ఠయు, భార్యలుగాఁగ భూభాగమేలె।
యదుఁడుదుర్వసుఁడును ననదేవయానియి, ద్దఱునందనులఁ గాంచెదైత్యపుత్త్రి।
ద్రుహ్యుఁడుననుఁడు పూరుఁడుననమువ్వుర, సుందరాకారుల సుతులఁగాంచె ॥

గీ॥ నంత కావ్యుఁడలిగి యల్లనినతిజరా, పీడనొందుమని శపించుటయును ।
నృపతి,మామపాద నీరేజములవ్రాలి, తాళఁబట్టిప్రతి విధానమెఱిఁగి ॥ 295

వ॥ కొడుకులరావించి యందు నగ్రనందనుండైన యదువున కిట్లనియె ॥ 296

ఉ॥ తామసుఁడై,యకాలముగదా యనియెంచక మించినీదుమా
తామహుఁడల్గియిచ్చె నతిదారుణశాపము నీవునాజరా।
భూమికపూనినాకొసఁగు భోగ్యభవ న్నవయౌవనంబుని
త్యామితభోగములగని సహస్రసమాప్తిగ నిత్తుఁగ్రమ్మరన్ ॥ 297

వ॥ యదుండును జరాగ్రహణంబున కంగీకరింపకయున్న రాజ్యంబున కర్హతలే
కుండునట్లుగా శపించిక్రమంబున దుర్వసు, ద్రుహ్యానువుల నడిగినవారును
నొడంబడకయున్న శపించి వారికందఱికిన్ గనిష్ఠుండగు పూరునిఁబిలిచి యౌవ
నం బడిగిన నతండు ॥ 298

ఉ॥ సాగిలిమ్రొక్కిలేచి కరసారసములుకుళించి యోమహా
భాగ కృతార్థతాగరిమవాటిలె మీవచనంబుచేయుటన్ ।
బాగగుయౌవనంబుఁగొని పాటిలునీజర నాకునిచ్చిను
శ్రీగురుభోగభాగ్యములుచే కొనుఁడంచు నొసంగెఁబ్రీతితోన్ ॥ 299

వ॥ ఇట్లు పూరుండు యౌవనంబిచ్చినం బుచ్చుకొని యయాతితన జరపూరునకిచ్చె,
ధర్మావిరుద్ధంబులును, యథాకాలోప పన్నంబులును యథోత్సాహనిర్వర్త్యం
బులునునైన కామోపభోగంబులు వేయేండ్లనుభవించి తనవిచనకయొక్క
నాఁడిట్లని గానంబుచేసె ॥ 300

చ॥ విసువక యెన్నినాళ్లనుభవించిన శాంతివహించడెంతక,
క్కసము భళీర కామము నికామము నాజ్యసమర్పణంబునన్ ।
బసచెడునే హుతాశనుఁడు, మర్త్యుఁడు దీనికి లోంగెనేని సం,
తసములభించఁగాఁ గలఁడె, నాకముఖాఖిలరాజ్యమేలినన్ ॥ 301

క॥ దంతములువడలెకేశము, లెంతయుపలితంబులయ్యెఁ దృష్ణయు బ్రతుకన్ ।
భ్రాంతియుఁ దరుణమలయ్యెడు, నంతంతకునెట్టి చిత్రమతివృద్ధునకున్ ॥ 302

ఉ॥ పూనిక భూరివైషయిక భోగమహానుభవంబు చేయఁగా,
నేనినుపారి నూఱుపదులేండ్లు చనెన్విషయంబులందునిం ।
తైనను దృష్ణమానదు నిరంతరముం ఘనవృద్ధిఁబొందెడుం
గాని విచిత్రమిత్తెఱఁగుగానముగా వివరింపనెందుల్లన్ ॥ 303

వ॥ కావున నీ తృష్ణం బరిత్యజించి వాసుదేవ బ్రహ్మంబునందు మానసంబుచేర్చి ద్వంద్వంబులు గెలిచి మమకారంబు విడిచి వనంబున మృగంబులంగూడి చరించెదనని తలంచి పూరునకు యౌవనంబిచ్చి తన జర మగుడంబుచ్చుకొని దక్షిణ 'పూర్వదిశయందు దుర్వసుని, బ్రతీచియందు ద్రుహ్యుని, దక్షిణ దిశయందు యదువును, నుదీచియందు ననువును మండలాధిపత్యంబునకుఁ బూరునభిషిక్తుంజేసి వనంబునకుం జనియెనని చెప్పి శ్రీ పరాశరుండు మైత్రే యునకిట్లనియె. 304

చ॥ అనుపముఁడా యయాతిసుతుఁడైన యదుండు, తదన్వయంబు పా,
వనము తదీయకీర్తన మవారిత భూరిత రాఘుకోటినా।
శనము శుభప్రదంబు నురసన్నతి పాత్రమునీకుఁ జెప్పెదన్
వినుము మునీంద్రచంద్ర శ్రుతివీధుల పండువు చేయుచుండఁగన్ ॥ 305

చ॥ కలగొనఁ బద్మజాండమునఁ గల్గు సురాసుర మర్త్యపన్నగా,
దులు తపమాచరించి పరితోషమునం బురుషార్థవర్గమే।
యలఘుతరానుభావు కృపనందుదు రట్టి పరాత్పరుఁడు శ్రీ,
నిలయుఁడు విష్ణుఁడంబురుహనేత్రుఁడుపుట్టుఁ దదన్వయంబునన్ ॥ 306

వ॥ అట్టి యదువునకు సహస్రజిత్, క్రోష్టు, నల నహుష, సంజ్ఞలుగల నలు గురు పుత్రులుగలిగి రందు సహస్ర జిత్తునకు శతజిత్తు, శతజిత్తునకు హైహ యహేహయ, వేణుభయులను ముగ్గురు పుత్రులు పుట్టిరందు హైహయునకు ధర్మండు ధర్మునికి ధర్మనేత్రుండు, ధర్మనేత్రునకుఁ గుంతి, కుంతికి సహజిత్తు, సహజిత్తునకు మహిష్మంతుండు, మహిష్మంతునకు భద్రశ్రేణ్యుండు, నతనికి దుర్దముండు నతనికి ధనకుండు, ధనకునకుఁ గృతవీర్య, కృతాగ్ని కృతధర్మ, కృతౌజసులన నల్వురు పుత్రులు జనించిరందుఁ గృతవీర్యునకు॥ 307

ఉ॥ బాహుసహస్రసంభృతివిభాసి మహాసివినిర్ధళద్రిపు,
వ్యూహుఁడు సప్తసాగరపయో వృతివిస్ఫురితాంతరీప సం।
దోహనిఖాతయూపుఁడు మనోహర సత్యవచో విశేషణో
త్సాహుఁడు పుట్టె నర్జునుఁడుదగ్రయశోమహిమాభిరాముఁడై ॥ 308

వ॥ అక్కార్తవీర్యార్జునుండు సప్తద్వీపాధిపతియై భగవదంశ భూతుండును, నత్రి పుత్రుండునునగు దత్తుని నారాధించి యమ్మహాత్మునివలన బాహుసహ స్రంబధర్మసేవా నివారణంబుగా ధర్మంబునఁ బృథివి జయించునట్లుగా ధర్మంబునఁ బృథివిపాలించునట్లుగా నపరాజయంబుగా నఖిల జగత్ప్రఖ్యాత పౌరుషంబుకలుగునట్లుగా మృత్యువులేకుండునట్లుగా వరంబువడసి యట్ల

సకల ధరాస్థలంబులుం బాలించి యజ్ఞ సహస్రంబులుచేసి రోజులేవ్వరు
నశేషగుణంబులఁ దనకు సాటిలేనట్లుగా మెలంగి యెనుబదేను వేలేండ్లు
వ్యాహతారోగ్య శ్రీబలపరాక్రమ సమేతుండై మాహిష్మతీ నగరంబు
రాజధానిగానుండు సమయంబున॥ 309

సీ॥ కాంతాసమేతుండై కార్తవీర్యుఁడు వేడ్క, నర్మదనవగాహనంబుచేయ।
సకలదిగ్విజయంబు సాధించి దశకంధుఁ, డాహవోత్సాహుఁడై యటకువచ్చి।
పొడచూపనారాజపుంగవుండ పుడల, వ్రోకనాదను జేంద్రుఁ బొదివిపట్టి।
నిఖిలసురాసురానీక సంగరరంగ, విజయగర్వంబెల్ల వీటిఁబుచ్చి॥

గీ॥ చెలఁగఁజేతులు వెనుకకునులిచితీసి, మొట్టివెట్టంగ లాకలుమోయవిఱిచి।
కట్టి పసరమునలెఁ ద్రాటఁబట్టితెచ్చి, గేలిఁబెట్టించి తనచెఱసాలఁబెట్టి॥ 310

వ॥ పంచాశీతివర్ష సహస్రోపలక్షణ కాలావసానంబున శ్రీమన్నారాయణాంశ
భూతుండైన పరశురాముని చేత నుపసంహృతుండయ్యె. అయ్యర్జునునకుఁ
బుత్రశతంబు పుట్టె నందు శూరసేన, వృష, మధు, జయధ్వజ, సంజ్ఞులు
శ్రేష్ఠులందు జయధ్వజునకుఁ దాలజంఘుం డతనికిఁ దాలజంఘాఖ్యగల పుత్ర
శతంబుపుట్టె. అందు జ్యేష్ఠుఁడు వీతిహోత్రుఁడు. వేఱొక్కఁడు భరతుండు.
అతనికి వృషుఁడు వృషునకుమధువు, మధువునకు వృష్ణి ప్రముఖ పుత్రశతంబు
గలిగె. అందువలన వీరిగోత్రంబునకు వృష్ణిసంజ్ఞగలిగె. మధువువలన మధుర
గలిగె. యదుకుల సంభవులగుట యాదవులైరి. మఱియు యదువుపుత్రుండైన
క్రోష్టువునకు ధ్వజినీవంతుడు నతనికి స్వాతి యతనికి రుశంకుండు, నతనికిఁ
జిత్రరథుం డతనికి శశిబిందుండుపుట్టి చక్రవర్తియయ్యె॥ 311

మ॥ శశిబిందుండలరున్ సమస్తధరణీచక్రేశుఁడై పూర్ణిమా।
శశిబింబాస్యల లక్షభార్యల విలాసక్రీడలందేల్చుచున్।
దశలక్షోత్తమజాలక మహాభుజులఁ బొందంగాంచి హర్షించుచున్।
దశదిగ్భిత్తులఁగీర్తిచంద్రికలు నిత్యస్ఫూర్తినిండించుచున్॥ 312

వ॥ ఆశశిబిందు పుత్రులలోఁ బృథుయశుండు, పృథుకర్మండు, పృథుజయుండు,
పృథుకీర్తి, పృథుదానుండు, పృథుశ్రవుండునునన నార్వ్వురు శ్రేష్ఠులందు
పృథుశ్రవునికిఁ బృథుతముండునతనికి నుశనుండుపుట్టె. అతండే కదా వాజి
మేధ శతంబాహరించె. అయ్యుశనునకు శితపుండు, నతనికి రుక్మకవచుండ తనికి
పరవృత్తు, నతనికి రుక్మేషు పృథు జ్యామఖవలిత హరితసంజ్ఞ లైదుగురు
పుత్రులు. అందు జ్యామఖుండు రాజయ్యెవినుము॥ 313

గీ॥ అవనిలో భార్యలకు, వశులైనభూత, భావిభవదధిపతులలో నేవిధమున ।
జ్యామఖుఁడై శ్రేష్ఠుఁడనుచు నుద్దామలీల, జనులు చెప్పదు రెపుడు నాశ్చర్యమగను॥

వ॥ ఆజ్యామఖుండు భార్యయైన శైబ్యకు వశుండైయుండు. అతం డనపత్యుం డయ్యును శైబ్యకువెఱచి భార్యేతర పరిగ్రహంబుచేయక పెద్దకాలంబుండె॥

ఉ॥ జ్యామఖుఁడొక్కనాఁడు చతురంగబలంబులు గొల్వజైత్రయా
త్రాముదితాత్మఁడై కదలి ప్రస్ఫురిత ప్రకటప్రతాపరే।
ఖామితలీలశాత్రవధరాధిపులంబరిమార్పవారు సం
గ్రామ భయార్తులై నిజపురంబులు వెల్వడిపాతిపోయినన్ ॥ 316

వ॥ తదీయనగరంబులుసొచ్చి సర్వధనంబులు గొల్లగొట్టుకొని విజయంబు గైకొని మగుడునప్పు డొక్కయెడ॥ 317

సీ॥ భయచంచ లీభవన్నయనాంచ లాంచిత, ద్యుతిచంచలల దిశల్ దొంగలింపఁ।
త్రాసకంపితకు చస్తబకవేల్లిత తనూ, వల్లిచూపఱకు భావంబుగొలుప।
నిబిడీభవద్దీర్ఘనిశ్వాస భరపీడ, చేతలేఁగెమ్మోమ్మవి చిగురుకంద।
నయనాశ్రుబిందుసంతతి మీనముఖవాంత, సరసముక్తాపరంపరలఁబోల॥

గీ॥ నన్నరక్షింపుకావంగ నయ్యతండ్రి, తల్లిప్రోవుమటంచు నార్తస్వరమున।
సొలసియేడ్చుచు దిక్కులుచూచురాజ, కన్యకామణి నొక్కతెఁగాంచెనృపుడు॥

వ॥ ఇట్లుగాంచి యనపత్యుండైన నాకుదైవయోగంబున నిక్కాంతగలిగె. దీనిం బరిణయంబై యపత్యంబులంగనియెద, నరదంబుపై నిడికొని శైబ్యాను మతంబునఁ బరిణయంబయ్యెదంగాకయని యరచంబుపై నిడికొని బల సమేతుండై పురంబునకుంజనినఁ బౌరామాత్య మూలబలంబులతోఁగూడి శైబ్యవల్లభున కెదురువచ్చి రథంబుపైనున్న కన్యకంగాంచి కించిదుద్భాతా మర్ష స్ఫురదధరపల్లవయగుచు వల్లభున కిట్లనియె॥ 319

గీ॥ అతిచపలచిత్త నీవీమృగాయతాక్షి, నెచటఁదెచ్చితివిది యెవ్వరేలయనిన।
భీతిమరుమాటతోఁచ కిన్నాతినీదు, కోడలన నవ్విభునకునాకొమ్మఁపలికె॥ 320

క॥ మనుజవరపుత్రకునినే, గనుటయె లేదన్యకాంతకలుగదు నీకున్ ।
దనయుని గనుటకు వినుమే, యనువుననిదికోడలయ్యెనని పల్కుటయున్ ॥ 321

వ॥ నిజప్రేయసీకోప కలుషిత వివేకుండై భయంబునదురుక్తి పరిహారార్థంబుగా నిట్లనియె॥ 322

గీ॥ కాంతనీవు సుతునిగనియెదవింకనో, తనికిఁబెండ్లి సేయఁదలఁచిదీనిఁ ।
దెచ్చినాఁడననిన దేవినవ్వుచు తాను, నతఁడుగూడి నగరికరిగెనంత ॥ 323

వ॥ వయఃపరిణతయయ్యును, నల్పదినంబులలోన శైబ్య గర్భంబు దాలిచి కుమారునిం గనియె. అతనికి జ్యామఖుండు విదర్భ నామంబిడియె. అతండు సంప్రాప్త యౌవనుండై స్నుషయగు నారాజకన్యంబరిణయంబయ్యె. వారి కిద్దఱకి గ్రథ, కైశిక, రోమపాదులను మువ్వురుపుత్రులు పుట్టిరి. అందురోమపాదునకు బభ్రుండు, బభ్రునకు ధృతిపుష్టి. కైశికునకుఁ జేది చేదిసంతతి యందుఁ జైద్యులను రాజులుపుట్టిరి. అందు గ్రథుండను స్నుషాపుత్రునకుఁ గుంతి, కుంతికి ధృష్టి, ధృష్టికి నిధృతి, నిధృతికి దశార్హుండు, దశార్హునకు వ్యోముండు, వ్యోమునకు జీమూతుండు; జీమూతునకు వికృతి, వికృతికి భీమరథుండు, భీమరథునకు నవరథుఁడు నతనికి దశరథుఁడు నతనికి శకుని, శకునికిఁ గరంభి కరంభికి దేవరాతుండు, దేవరాతునకు దేవక్షత్రుండు, దేవక్షత్రునకు మధుండు, మధునకుఁ గుమారవంశుండు, కుమారవంశునకు ననుండు, ననునకుఁ బురుమిత్రుండు, పురుమిత్రునకు నంశుండు, నంశునకు సత్వతుండు సత్వతునకు సాత్వతులు గలిగిరి. ఇది జ్యామఖుని సంతతి, దీని సమ్యక్ప్రీద్ధావంతులై వినినఁ బాపంబులం బాయుదురని చెప్పి శ్రీపరాశరుఁడు మైత్రేయున కిట్లనియె॥ 324

క॥ మునివర సాత్వతవంశము, వినుమతదీయ శ్రవణము వివిధాఘహరం।
బనుపమ సంపత్కారణ, మనవరత శుభాస్పదము ప్రియంబు తలఁపఁగన్॥ 325

వ॥ సాత్వతునకు భజన, భజమాన, దివ్యాంధక, దేవాపృధ మహాభోజ వృష్ణి సంజ్ఞలు పుత్రులుకలిగిరి. అందు భజమానునికి నిమి, వృక, వృష్ణులను పుత్రులుపుట్టిరి. మఱియుఁ దద్ద్వైమాత్రులు శతజిత్సహస్రజి దయుతజి త్సంజ్ఞలుపుట్టిరి. దేవాపృథువకు బభ్రుండుకలిగె॥ 326

క॥ దేవాపృథుఁడును బభ్రుఁడు, నేవిశ్వములోన నధికు లెన్నినచోటన్।
భావిభవద్భూతధరి, త్రీవల్లభకోటిలోనఁ బృథుగుణగరిమన్॥ 327

వ॥ దేవాపృథుండు దేవసముండు. అక్కాలంబునఁ బదునాల్గు వేలున్నయువ పార్థురు పురుషులు, బభ్రుదేవాపృథులవలన నమృతత్వంబు నొందిరి. మహాభోజుండతిధార్మికుం డతని యన్వయంబున భోజ, మార్తికా వరులుపుట్టిరి. వృష్ణికి సుమిత్రుండు, యుధాజిత్తునుంబుట్టిరి. యుధాజిత్తునకు ననమిత్రుండును సేనియును, ననమిత్రునకు నిఘ్నుండును, నిఘ్ననకుఁ బ్రసేన సత్రాజిత్తులు పుట్టిరి. ఆసత్రాజిత్తునకు భగవంతుండైన సూర్యుండు సఖుండయ్యెవినుము॥

క॥ బలనిధి తీరమునకు ని,శ్చలమతితోనేగి యచట సత్రాజితుఁడ్।
త్యలఘుతర భక్తియుక్తిన్, జలజాప్తుంగొలిచి పొగడె సారస్తుతులన్॥ 329

క॥ స్తవమునకుమెచ్చి భానుం, డవనీపతియెదుట నిలిచెనపుడ స్పష్ట।
ప్రవిమలతనుఁడై యదిగని, రవికిఁగరద్వయము మొగిచిరాజిల్లునియెన్ ॥ 330

గీ॥ వహ్నిపోగువ్రాయువడువున నభమున, సంచరింతురెవుడు స్వామివారు।
అవ్విధముననిటకు నరుదెంచినారుమీ, దివ్యమూర్తియెట్లు తెలియువాఁడ॥ 331

వ॥ స్పష్టంబుగా దేవరవారిదివ్యదేహంబు నాకన్నులకుం గానంబడదేని మీరు ప్రసన్నంబౌటకు ఫలంబేమియనినఁ గృపావశంవదుండై యాదిత్యుండుతన కంఠంబునంబెట్టిన స్యమంతకనామ దివ్యమణి శ్రేష్ఠంబుతీసి యాకడంబెట్టిన ॥

గీ॥ హ్రస్వమై తప్తతామ్రాభమై సమంచ, దీషదాపింగళాక్షమై యెసఁగుభాను।
దివ్యదేహంబుగాంచిపార్థివవరుండు, హర్షమై మ్రొక్కియున్నఁబద్మాప్తుఁడపుడు॥

క॥ వరమడుగు ధరణివరయన, సరసిజహిత్రుఁ జూచినృపుఁడు స్వామినాకీ।
వరమణి నిమ్మనినాయం, బరమణి యదియెసఁగిచనియె మగుడందివికిన్ ॥ 334

వ॥ సత్రాజితుండును నమ్మహామణి కంఠంబునంధరించి యాదిత్యుండునుంబోలె తేజోవిశేషంబున దిగంతరంబులు వెలిగించుచు ద్వారకకువచ్చినఁ బౌరు లెల్లను విస్మయమునొంది జగద్భరావతరణార్థంబు మానుషరూపధారియైన యాదిపురుషుం బురుషోత్తమునిఁగాంచి యిట్లనిరి॥ 335

చ॥ కమలదళాక్ష, మాధవ, జగత్పరిరక్షణదక్ష, కృష్ణ, య
క్కమలహితుండు మీచరణకంజము లిప్పుడుగొల్వవచ్చెని ॥
క్కమనుచువిన్నవించిన వికస్వర హాసవిభాసితాస్యప
ద్మమలర వారికిట్లనియె, దానవభేదితదర్థవేదియై ॥ 336

క॥ ఇతఁడురవిగాఁడు, సత్రా, జితుఁడింతేకాని భానుసేవించి తదూ।
ర్జితకృప స్యమంతకంబను, నతులితరత్నంబు దెచ్చెనని చెప్పుటయున్ ॥ 337

వ॥ పౌరులెల్ల విశ్వసించిచనిరంత, సత్రాజితుండం తఃపురంబు ప్రవేశించి స్యమం తకంబునుదాఁచె. అమ్మణియును బ్రతిదినంబును నెనిమిది బారువులకన కంబీనుచుండు తత్ప్రభావంబున రాష్ట్రంబున కుపసర్గానావృష్టివ్యాళాగ్ని తోయదుర్భిక్షాగ్ని భయంబులు లేకయుండె. అంత॥ 338

సీ॥ పుండరీకాక్షుండొప్పుడు కోరునద్దివ్య, మణియుగ్రసేనభూమండలేశ్వ।
రునకెయోగ్యంబని, మనమున, నట్లయ్యు, గోత్రభేదభయంబగున్యధార్థ।
మని మణిగొననొల్లఁడయ్యె సత్రాజితుం, డచ్యుతుండడుగునో యనెడుశంక।
భ్రాంతియింతయులేక భ్రాతకిచ్చిన నాప్ర, సేనుండునమ్మణిఁ జెలఁగిగొనియె్ ॥

గీ॥ అదియుఁ దన్నుఁ దాల్చునతఁడు శుద్ధుండైన, సర్వసంపదలు నొసంగు నట్లు।
గాక యశుచియగుచుఁ గైకొన నతనినే, సాగి బ్రతుకనీక సంహరించు॥ 339

వ॥ ఆ ప్రసేనుండును నమ్మణికంఠంబునధరించి తురగారూఢుండై యటవికి మృగ
యావినోదార్థియై చనిన. 340

క॥ సింగంబొక్కటి తుంగా, భంగత్వరఁ బొదువుఁదెంచి పార్థివ సుతునిన్ ।
రంగత్తురంగమముతో, డంగీటడఁగించి మణితటాలునఁ గొనియెన్ ॥ 341

గీ॥ నోటఁగఱచుకొని మనోవేగమునఁబోవ, నడుగుజాడవట్టి యంటిదానిఁ ।
జంపిపుచ్చుకొనియె జాంబవంతుండు దే, దీప్యమానమైన దివ్యమణిని ॥ 342

ఉ. భల్లుకవల్లభుండు రవిభాస్వరమూనుమణిఁ గొంచునంధకా ।
రోల్లస దద్రిగహ్వర గృహోత్తమమత్తఱిఁజొచ్చి వేడ్కసం ।
ధిల్లఁగ నందు నాత్మసుతునిన్ను కుమారునిఁ జూచివానికిన్ ।
సల్లలితోరుఖేలనము సాగుటకై మణిప్రేలఁ గట్టినన్ ॥ 343

వ॥ మణిసమాలోక నోత్సుకుండై బాలుండు క్రీడించుచుండె ॥ 344

గీ॥ హరికిమణివీఁదఁ బృహగల దడిగికొనుట, లాఘవంబని తఱిమేచి లాఁచియుండి ।
విపినమునకుఁ బ్రసేనుండు వేఁటపోవఁ, జంపిమణి హరియించె నాశార్ఙ్గధరుఁడు ॥

వ॥ అని సమస్త యదులోకంబును మెల్లనగుజగుజలంబోవ లోకాపవాదంబు
వచ్చెనని భగవంతుండైన యచ్యుతుండు యదుసైన్య పరివృతుండై ప్రసేనుని
తురంగంబు పోయిన మార్గంబుఁబట్టి చనిచని 346

మ॥ అనివార్యద్విపవైరి నిష్ఠురచపేటాఘాతనిర్భిన్న సం
హనన ప్రస్ర పదస్ర పంకిలదరణ్యాంతంబునం, గూలిచ ।
చ్చినవాహంబు ప్రసేనునింగని ప్రహర్షస్వాంతుఁడై దైత్యసూ
దనుఁడా చందము దేల్చెనందఱికి నిందావాదముల్తానఁగన్ ॥ 347

క॥ హరిజాడనేగి యామం, దరకుప్యద్భల్లుకేంద్ర నఖనిర్దళిత ।
ద్విరదారిఁజూపియుండలి, పరిపాటిం దెలిపి బుక్కుపతి చనుఁ ద్రోవన్ ॥ 348

వ॥ భల్లుకేంద్రునిజాడఁబట్టి చనిచనిముందరనొక్క మహాశైలంబుంగాంచి తత్త
టంబున సేనలనిల్పి తద్బిలంబుప్రవేశించి. 349

ఉత్సాహ॥

సింగమొకటివెంటఁబడి ప్రసేనుజంపిదానిను,
త్తుంగభుజబల ప్రభాసితుండు జాంబవంతుఁడు ।

ప్పాంగిచంపె నీకు మణిప్రభుత్వమమఁజేకనే,
డ్వంగనేల యీకుమారవర్యయుంచు సంచునన్ ॥ 350

వ॥ సుకుమారునిదాది జోలవాడనాలించి పాంచజన్యధరుండు స్యమంతకంబు దొరకెనని తలంచి లోపలికింబోయి దాదిచేతఁ దేజోజాజ్వల్యమానంబగు మణింగాంచి పుచ్చుకోఁదలంచునంత. 351

గీ॥ ఎన్నఁడునువిని కనియునెఱుఁగనట్టి, భూరిసౌందర్యనిధియైన పురుషమణినిఁ।
గాంచి యీదాదిమదిలోన ముంచుకొన్న, భీతి మొఱవెట్టెనప్పుడు బెట్టుగాను ॥

వ॥ ఇట్లు దాది మొఱయిడిన॥ 353

చ॥ ఉద్యుఁనన నచ్చభల్లపతియోడకుమేఁ గలుగంగనీకునీ,
యదవదయేలవచ్చితి మదద్భుతదుస్సహబాహుసారసం।
పదకెదిరింపఁగాఁగలఁడె మానవుఁడంచునుదగ్రమూర్తియై,
చదలద్రు వంగనార్చిమురశాసనుడాఁకె నియుద్ధపద్ధతిన్ ॥ 354

వ॥ ఇట్లుదాఁకినఁ బరస్పరజయకాంక్షులై మహారోషంబున నిరువదియొక్క దినంబులు ఘోరయుద్ధంబుచేసి రంతకుమున్న యదుసైనికులు సప్తాష్టదినంబు లెదురుచూచి కృష్ణుఁడురాకున్నఁ బగరచేఁ జిక్కవలయు లేకున్న నిమ్మహానుభావునకు శత్రువధకై యిన్నిదినంబులు వట్టునే, యనినిశ్చయించి ద్వారకకువచ్చి బంధువులకుఁజెప్పిన యథోచితక్రియలు నిర్వర్తించియుండిరంత ॥ 355

గీ॥ బంధువర్గంబతిశ్రద్ధఁ బాత్రమూలస, మిద్ధమృష్టాన్న పానంబులిడుటఁజేసి।
పంకజాతాక్షునకు బలప్రాణపుష్టి, లాభమొనఁగూడె ఘనతరోల్లాసమొదవ ॥

క॥ ఋక్షాధిపతికిలోకా, ధ్యక్షునిముష్టి ప్రహారతతులకతమునన్ ।
లక్షించిచూడబలపు,ష్టి క్షీణతనాఁడునాఁటి సిద్ధంబయ్యెన్ ॥ 357

సీ॥ మదిలోవివేకసంపద పెంపుదీపింప, జాంబవంతుఁడు జగత్స్వామిపాది ।
ములవ్రాలియోజగన్మూల కారణభూత, నారాయణుఁడ వీవునాఁడుజలధి।
బంధించిరావణుఁబట్టి చట్టలుచీరి, తారకబ్రహ్మమంత్ర పదదివ్య ।
నామధేయం బొప్పనన్నేలిరఘుఁచి, నావు నిన్నెదిరింప దేవగణము ॥

గీ॥ లైననోపవటన్నఁ దిర్యక్కులప్ర,జాత మద్విధ జంతుప్రసక్తియెంత ।
తెలియకిప్పుడునిన్ను నెదిర్చినట్టి, తప్పులోఁగొనిననుఁ గావుదైత్యదమన॥ 358

వ॥ అని ప్రార్థించిన జాంబవంతుని శరీరంబుకరంబున నిమిరి విగతవేదనునిఁజేసినఁ బునఃప్రణామంబొచరించి, జాంబవతియను తనపుత్రిం దోడ్కొనివచ్చి

"గృహంబునకు వచ్చిన దేవరకు నర్ఘ్యంబు సమర్పించుటకు నర్హవస్తువులు లేవు. ఈకన్యకామణిం బరిగ్రహింపు"మని సమర్పించి ప్రణతుండై స్యమంతకమణియును సమర్పించినంగైకొననొల్లకయు బంధువులకుం జూపవలసిగైకొని జాంబవంతునునిచి జాంబవతిం దోడుకొని ద్వారకాపురంబునకు వచ్చిన॥

క॥ శ్రీవిలసిల్లె గృహంబుల, భావంబులు పరమహర్ష భరితములయ్యెన్ ।
కేవల వృద్ధజనములకు, యీవన మరుదెంచెనప్పుడా హరిరాకన్ ॥ 360

వ॥ ఇవ్విధంబునఁ బురప్రవేశంబుచేసి జాంబవతి నంతఃపురప్రవేశంబు చేయించి సత్రాజితుం బిలిపించి సమస్తయాదవసమక్షంబున నధోక్షజుండు మణివృత్తాంతంబుఁ దెలిపి మిథ్యాపవాద కల్పనాలజ్జితుండగు సతనికి మణియిచ్చిన॥ 361

గీ॥ హృదయమునసే పరాత్పరునిడిన నిఖిల, పాపములువాయు నప్పద్మపత్ర నేత్ర ।
మీఁదనపరాధమిట్లు నిర్మించినట్టి, నాకునిష్కృతికలదె యెన్నటికినైన॥ 362

వ॥ అని సత్రాజిత్తు నిర్వేదించి యపరాధక్షమార్పణంబునకై తనకూఁతు సత్యభామ నచ్యుతునకిచ్చె. అంత॥ 363

సీ॥ జతగూడి యక్రూర కృతవర్మ శతధన్వ, వజ్రప్రముఖ యదువరులు పరులు ।
వినకుండఁ దారుమంతన మూడిరందునా, శతధన్వఁ బలికిరీ చందమెందుఁ ।
గంటిమెమనలోనె కలికినిచ్చెదనని, పలికి యిప్పుడు సత్యభామ నచ్యు ।
తునకిచ్చె సత్రాజితుఁడు వీనిఁజంపుమి, ప్పనికేమిసీకుఁ దోడ్పడుచుమబ్బ ॥

గీ॥ నయనుఁ డిందులకైనాభయముపలదు, సూడుచీరిన చాలునీచొప్పుచేయు ।
మనినశతధన్వఁడగుఁ గాకయనుచుదాని,కుత్సహించి ప్రతీక్షించి యుండెనంత॥

చ॥ లఘుగతిఁ బొండునందనులు లక్కనొనర్చిన యిండ్లనగ్నిచే
నఘపరిభూతులౌట వినియచ్యుతుఁ డప్పుడు రాజరాజుదు ।
ర్విఘటనచిత్తగించియుఁ బ్రవీణతతోఁజనె వారణావతా
ఖ్యఘనపురీ లలామమునకా ధృతి వారల కార్యమారయన్ ॥ 365

సీ॥ హరివారణావత పురికేగ శతధన్వఁ, డర్ధరాత్రమున నిద్రాప్తినుండ ।
సత్రాజితునిఁ బట్టి చంపిరత్నముగొని, చనియె రథంబెక్కి సత్యభామ ।
హరికడకేగి దుఃఖార్తయై నిజపితృ, వ్యాపాదనముచెప్ప నబ్జనాభుఁ ।
డడరి సత్యాయుతుండై ద్వారకాపురి, కరుదెంచి హలపాణినపుడుచూచి ॥

గీ॥ కంటిరేనాఁడు వెంటలోఁగాలవశత, నణఁగిపోయెఁ బ్రసేనుఁడు గ్రాసిధారఁ ।
దునిమె సత్రాజితుని శతధనుఁడు నేఁడు, మానికము వీరి కొమ్మదుగానిజంబు॥

వ॥ శతధన్వునింజంపవలయు రథంజెక్కుఁడనిన నట్లు కాకయనియె. ఇట్లు రామ
కృష్ణులిద్దఱు సన్నద్ధులగుచు నుండిరంత॥ 367

గీ॥ రామకృష్ణులఘున రోషరభసమెఱిఁగి, తలఁకికృతవర్మకడకేగి తనకుఁదోడు।
పిలుచుశతధన్వుఁబలికెనాకొలఁదియగునె, హరికిఁబగచేయననుచునయ్యదుకులుండు॥

వ॥ ఇట్లుకృతవర్మచేత నిరాకృతుండై యక్రూరునికడకుం బోయి తోడుపిలిచిన॥

చ॥ పదకమలప్రహారమునఁ బద్మభవాండముబ్రద్దలై పడున్,
మదవదపారదైత్య బలమండలయంతృనితాంతతీవ్రతా।
స్పదవిదితారిదీధితి విభాసితహస్తుఁడులోకశస్తుఁడా,
యదుపతికోపగించిన నహోమనమెంతటివార మెంచుమా॥ 370

గీ॥ ప్రబలహాలముఖనిర్భిన్న భానుజామ,హాప్రవాహుండుబలుఁడుమహామహుండు।
తద్విరోధంబు సేయుట దహనకీల, ననుచితంబుగ నొడిగట్టుకొనుటగాదె॥ 371

క॥ చనుమెచ్చటికైనను నీ,వనియక్రూరుండు పలుకనాశతధన్వుం
డును మణియైననుదాఁచుము, ననుదాఁపఁగనోపవేని నాపైకరుణన్॥ 372

క॥ అనవినిప్రాణాంతంబై, ననునెక్కుడఁజెప్పవేని నాకడనిడుమీ।
వినుతమణియనినఁగాని, మ్మని యమ్మణియతనికిచ్చి యరిగెన్బలుచన్॥ 373

వ॥ ఇట్లు॥ 374

ఉ॥ తామసవర్తనుండు శతధన్వుఁడుబెగ్గిలి యొక్కనాఁటనూ,
తామడపోవుగోడిగ నహంకృతినెక్కితొలంగిపోవను
ద్దామలురామకేశవులు తత్పదవింజని రద్భుతత్వరా,
శ్రీమహనీయమారథము శీఘ్రతనెక్కిమహోగ్రలీలతోన్॥ 375

వ॥ శతధన్వుని గోడిగయు నూతామడచనియె. మతియుండతీమిన మిథిలాపు రోప
వనోద్దేశంబునఁ బ్రాణంబులువిడిచె. పడిన బడబనచ్చోటవిడిచి పాదచారియై
పరువెత్తిన శతధన్వుంజూచి యచ్యుతుండు బలదేవున కిట్లనియె॥ 376

గీ॥ శైబ్యసుగ్రీవమేఘపుష్పప్రధాన, మైన యీరథ్యనికురుంబమలసినట్లు।
దోఁచెనిచ్చోటు ద్రొక్కినఁదురగములకుఁ,గీడువాటిల్లుఁగాఁబోలుచూడుమిపుడు॥

వ॥ ఈరథంబుపై మీరిచ్చటనిలువుండు, పగటిపదాతినైపాఱిపోయె. ఏనునుబదా
తినై వెనుదగిలి చక్కంబెట్టివచ్చెదనని బలదేవునినిలిపి హరి, తోనే వెనుచని
క్రోశమాత్రంబునం గూడముట్టి॥ 378

క॥ అరినికరభయద తేజ, స్స్ఫురణనుహాదివ్య చక్రమునఁ దలద్రుంచెన్ ।
దురిత ప్రవణాచరణా, దరుఁదరుగులాన్మంతరితు నధను శతధనునిన్ ॥ 379

వ॥ ఇట్లు శతధన్వుంజంపి వాని శరీరాంబరాదులయందు బహు ప్రకారంబుల వెదకి మణిఁగానక మగిడిబలదేవు పాలికివచ్చి ॥ 380

గీ॥ ద్రోహిశతధన్వుఁ డూరకే త్రుంగెవాని, చేతరత్నంబులేదన సీరపాణి ।
మండిపడియిట్టు వల్కునీమాటలెల్ల, నర్థలోభికి నీకు నిత్యములుకావె ॥ 381

వ॥ నన్నుఁ బ్రమోషించి మణియపహరించితివి. భ్రాతవుగాన నిన్నేమనవచ్చు నీతెలివునం బొమ్ము॥ 382

గీ॥ నాకుద్వారకయేల బాంధవులతోడి, కూటమదియేల నీతోడిగొడవయేల ।
పోయెదనటంచుమిథిలకుఁబోయెబలుఁడు, జనకుఁడెదురుగవచ్చితోడ్కొనుచుఁబోవ॥

వ॥ ఇట్లు బలదేవుండు కోపించిపోయిన వాసుదేవుండు ద్వారకానగరంబున కరుదెంచె. నక్కడ ॥ 384

ఉ॥ శ్రీలుచెలంగ సద్గుణవశీకృతుఁడాజనకుండు నిచ్చలున్,
లాలనఁజేయుచుండ మిథిలాపురినుండె హలాంకుఁడంతటన్ ।
లాలసమొప్పఁగారవకుల ప్రవరుండునుయోధనుండు మే,
ల్చాలఁగరామునొద్దగడసాదన నేర్చుటకేగుదెంచినన్ ॥ 385

వ॥ సుయోధనునకు గదాకౌశలంబు శిక్షించుచున్నంతవర్షత్రయంబు నిండిన బభ్రూగ్రసేనప్రభృతి యాదవులు మిథిలకుంబోయి కృష్ణుండు మణిహరియించుటలేదని బలరామునకుఁ బ్రత్యయంబగునట్లుగాఁ దెలిపి ద్వారకకుం దోడితెచ్చి రంత ॥ 386

సీ॥ అక్రూరపక్షీయులైన భోజులుసాత్వ, తునిప్రపౌత్రకుని శత్రుఘ్ననాముఁ।
జంపియచ్చటనుండ శంకించియక్రూర, సహితులైపురివాసి చనిరియనఘుఁ ।
డక్రూరుఁడరిగినయది మొదల్ద్వారకా, పురమునదుర్భిక్షదురితమారి ।
కాదిదోషములు హెచ్చైచిన నచ్యుతుఁడు పె, ద్దలనెల్లరావించిపలికెనిట్లు ॥

గీ॥ ఘోరదుర్భిక్షముఖదోషకోటియొక్క, మాటుగావచ్చెనిదియేమిమాడ్కి-యొకొ
హేతువరయుఁడుమీరన్న నిట్టులనియె, నంధకాహ్వయుఁడొక వృద్ధయాదవుండు॥

క॥ వినుఁడు; శ్వఫల్కుండనఁగా, ఘనుఁడేయక్రూరుతండ్రి గలఁడతఁడెండు।
డినవచటలేవు దు,ర్భిక్షనితాంతావగ్రహాదికలుషములెల్లన్ ॥ 388

క॥ మునుకాశీపతిదేశం,బున వానలులేకకరువుముంచుకొనినన ।
జ్ఞనపతి శ్వఫల్కు–నచటికి, వినయంబునఁదోడి తేరవిస్మయమొప్పన్ ॥ 389

క॥ పెళపెళనుఱుముచు మెఱుపులు, తళతళమనసాంద్ర కరకతతులెల్లెడలన్ ।
జలజలరాలఁగ మేఘం,బులు జోరునవానగురిసె భూస్థలినిండన్ ॥ 390

సీ॥ మునుపుకాశీపతివనిత గర్భముదాల్పఁ, గన్యకయందుండి కాలమైన ।
వెడలకయుండెనావడువునఁ బండ్రెండు, సంవత్సరంబులుచన్నఁ దండ్రి ।
గర్భంబులోనున్న కన్యకఁబలుకునో, పుత్త్రియిదేటికిఁ బుట్టవీవు ।
మోమువాచెడి వాంఛముప్పిరిగొనెనాకు, వెడలిరమ్మనుడు నప్పడుచుతల్లి ॥

గీ॥ కడుపులోనుండి పలుకునిప్పుడు మొదలుగ, దినమునొకగోవుచొప్పునద్విజులకిమ్ము।
మూఁడుసంవత్సరములంతముదముపొదల, నుదయమొందుదునిట్లుచేయుమమహీశ ॥

వ॥ అనినఁగాశీపతియును నట్లచేసిన సంవత్సరత్రయంబుగడచిన కన్యకపుట్టిన నక్క–న్యకకుఁ బ్రతిదిన గోదానంబు కతనగాందిని యనునామంబిడియె నట్లు పక్షత్తయు గృహాగతుండునుసగు శ్వఫల్క–నకు నర్ఘ్యంబుగా గాందినినిచ్చిన నమ్మిథునంబునకు నీయక్రూరుండు గలిగె. ఇతనికిఁ దండ్రిప్రభావంబుగలదు. ఇతండు పోయిననాటనుండియు నీయుపద్రవంబులుపుట్టె. ఇతనిందేవలయునని చెప్పిననంధకుని వచనంబులువిని యక్రూరునకునభయంబిచ్చి ద్వారకకుందెచ్చిన సర్వోపద్రవంబులు శాంతిఁబొందెనంత. 392

చ॥ పనివడియెన్నిచూచిన శ్వఫల్క–నిగౌరవమల్పమెట్టులీ
ఘనవిపదార్తివాపెడిని గాదిదిసౌరమణిప్రభావమీ ।
యనువనివిందుమీయనకునమ్మణి యీశతధన్వుఁడిచ్చెలే,
దనిన నజస్రయాగకరణాధికసంపద లేడగల్గెడినే ॥ 393

చ॥ అనివనజాతనేత్రుఁడు నిజాత్మ గతంబుననెన్నియొక్కనాఁ
డనుపమితోత్సవంబు నిలయంబునవర్తిలఁజేసి గాందినీ ।
తనయుఁడులోనుగాఁగల ప్రధానయదూత్కరమున్ సమాదరం,
బునఁబిలిపించి ప్రస్తుతముపుచ్చి ప్రసంగము తెచ్చినవ్వుచున్ ॥ 394

ఉ॥ మందరశైలధారి మతిమంతుఁడుభక్తుఁడునై నగాందినీ,
నందనుఁజూచినీకు నలనాఁడుమణిక శతధన్వుఁడిచ్చునా ॥
కందువనేనెఱుంగుదు సుఖస్థితినీవపరిగ్రహింపుమే,
మందునుగామపాలు హృదయాబ్జమయనమ్మదునన్ను నెంతయున్ ॥ 395

వ॥ బలదేవునకుఁ బ్రత్యయంబైనవెనుక నీవపరిగ్రహించెదవు గాని మణిచూపు మనిన నక్రూరుండవ్వేళమణి తనవద్దన యుండుటంజేసి యిట్లనిచింతించె. 396

క॥ లేదనిబొంకినమాటలు,గాదనిశోధించి మానికముగొనునీదా।
మోదరుఁడీదానవకుల, భేదికిఁగీడాచరింప భీతియెుదవడే॥ 397

వ॥ అనినిశ్చయించుకొని యక్రూరుండిట్లనియె. 398

గీ॥ నేఁటిరేపటినెల్లుండి నీరజాత, నయనుఁడడిగెడునిచ్చె ద నాకుదాఁపఁ।
దరమెయనిదాఁచిదాఁచి వేసరితిననుచు, ముందటంబెట్టెమణితన ముల్లెవిడిచి॥

వ॥ దివ్యరత్న ప్రభాప్రభావితులై సభాసదులు సాధువాదంబుల నగ్గించిరప్పుడు బలదేవుండు కృష్ణునకుం దనకు సమానంబైనను నమ్మణియందభిలాషంబిడియె॥ పితృధనంబుగావున సత్యభామ సకామయయ్యె. ఇవ్విధంబు చిత్తగించి ముకుందుండు గాందినీనందనున కిట్లనియె॥ 400

సీ॥ ఓదానపతివిను మగ్రాంశుకారుణ్య, దత్తమానీస్యమంతకముదాల్చి।
నాతఁడుశుచియు నుద్యద్బ్రహ్మచర్యుండు, కావలెనారీతి గానివాఁడు।
ధరియించెనేనియుఁ దాననాశమునొందుఁ, గావుననిది తాల్ప నీవెతగుదు।
వరయశోముఁడు మదిరాస్వాదముఖభోగ, ములుమాన లేఁడు నాకొలఁదిచూడ॥

గీ॥ షోడశసహస్రవనితల జోడువదల, నెన్నివిధముల మేము వహింపలేము।
మారుమాటాడవలదుమామనవినుము, సారమణిపూనులోకోపకారమునకు॥

వ॥ అనిన నగుంగాక యని యక్రూరుండు నిర్భయంబున మణికంఠపథంబు నంధరించి తేజోవిరాజమానుండై వెలింగె॥ 402

గీ॥ జలజలోచన మిథ్యాభిశస్తిహరణ, మైనయీచరితమువిన్న యనఘుమతికి।
జగతినెన్నఁడు మిథ్యాభిశస్తిలేదు, పాపహరమునునగు మునిప్రవరతిలక॥ 403

వ॥ అనమిత్రునకుశని, శనికి సత్యకుండు, సత్యకునకు సాత్యకి, కలిగె. అతండయు యుధానుండును ననంబరఁగు. ఆ సాత్యకికిసంజయుండు. నతనికిఁగు కుణి, యతనికి యుగంధరుడుగల్గిరి. వీరలు శైనేయులు, అనమిత్రుని యన్వయంబునఁ బృష్ణి, వృష్ణికి శ్వఫల్కుండు గలిగె. అతనిప్రభావంబు వింటివికదా! అశ్వఫల్కునికిఁ గనిష్ఠభ్రాత చిత్రకుండు, శ్వఫల్కునివలన గాందినియందు నక్రూరుండు కలిగె. మఱియును పమద్గ మృదామదవిశ్వారి మేజయ గిరిక్షుత్రోపక్షత్ర శతఘ్నారి మర్దన ధర్మదృగ్ దృష్టధర్మగంధ మోజవాహ ప్రతివాహాఖ్యులు పుత్త్రులు సుతారయను కన్యకయుంగలిగె. అక్రూరునకు వేదవంతుండును, నుపవేదుండును వసు నిద్దఱు పుత్త్రులుకలిగిరి. చిత్రకునకు పృథు విపృథు

ముఖ్యులు పుత్రులుగలిగిరి. అంధకునకుఁ గుకుర, భజమాన, శుచి, కంబల, బర్హిషాఖ్యులు నలుగురు గల్గిరి. కుకురునకు ధృష్టుడు నతనికిఁ గపోతకోముండు నతనికి విలోముండు నతనికిఁ దుంబురు నఖుండైన యనుండు ననునకు నానక దుందుభి, నతనికి నభిజిత్తు, నతనికి బునర్వసుఁడు నతనికి నాహుకుండును, నాహుకియను కన్యయుంగలిగిరి. అయ్యాహుకునికి దేవకుండును నుగ్రసేనుం డును గలిగిరి. దేవవదుపదేవ, సహదేవదేవ రక్షితాఖ్యులు నలుగురు పుత్రులు దేవకునకుం గలిగిరి. ఈనలుగురికిఁ వృకదేవ యుపదేవ, దేవరక్షిత, శ్రీదేవ, శాంతిదేవ, సహదేవ దేవకియను నేడ్వురుతోఁ బుట్టిన కన్యకలు. ఈ యేడ్వురను వసుదేవుండు పెండ్లియాడె. ఉగ్రసేనునికిఁ గంస, న్యగ్రోధ, సునామానక, శంకు, సుభూమి రాష్ట్రపాల, యుద్ధ, తుష్టిసుష్టిమత్సంజ్ఞులు పుత్రులు కలిగిరి. మఱియుఁ గంస, కంసవతి, సుతనువు రాష్ట్రపాలికయను కన్యకలుం గలిగిరి. భజమానునికి విదూరథుండు, నతనికి శూరుండు, నతనికి శమి, యతనికిఁ బ్రతిక్షత్రుండు, నతనికి స్వయంభోజుండు, నతనికి హృదికుండు, నతనికిఁ గృతవర్మ, శతధను దేవార్హదేవగర్భాదులు పుత్రులు గలిగిరి. దేవగర్భునకు శూరుండు, శూరునకు మారిషయను కాంతయందు వసుదేవాదులు పదుగురు పుత్రులు పుట్టిరి. అవ్వసుదేవుని జన్మకాలంబున భగవదం శావతారంబు నిరీక్షించి దేవతలు దివంబున నానకదుందుభులు మ్రోయించిన వసుదేవునికి నానకదుందుభి నామంబుకలిగె. అవ్వసుదేవుని భ్రాతలు దేవభాగ, దేవశ్రవాష్టక కకుచ్చక్రవత్సధారక సృంజయ, శ్యామ, శమిక, గండూష సంజ్ఞులు తొమ్మండ్రుగలరు పృథ, శ్రుతదేవ, శ్రుతకీర్తి, శ్రుతశ్రవ, రాజాధిదేవి యను నామంబులంగల కాంతలు వసుదేవాదులకుఁ దోఁబుట్టినవారు. శూరునకుఁ గుంతియను సఖుండుకలఁడు. అతం డపుత్రకుండై యుండ నిజపుత్త్రియైన పృథనతనికి విధిపూర్వకంబుగఁ బుత్త్రింగానిచ్చె ॥ 404

చ॥ భరితయశోవిశాలుఁడగు పాండునృపాలుఁడు పెండ్లియాడెభా
స్వరకమలేక్షణం బృథనవంధ్యత ధర్మమరున్మరుత్పతి
స్ఫురదతులప్రభావమునఁ బుట్టిరి ధర్మజ భీమఫల్గునుల్
వరగుణలాపృథాసతికి వారిజవైరికులప్రదీపులై ॥ 405

గీ॥ కన్యయగుచుఁదండ్రి కడనుండియాపృథా, వనితకమలబంధు వరమువలన ।
కర్ణుఁగనియెజగతిఁ గానీనుఁడననాతఁ, డధికకీర్తిశాలి యగుచుఁబరఁగె ॥ 406

క॥ భవళాయతాక్షి యాపృథ, సవతికిమాద్రికి సుధూపసంపన్నులసం ।
భవిలిరినందను లిద్దఱు, సవినయులాశ్వినులు నకులసహదేవులనన్ ॥ 407

వ॥ శ్రుతదేవను, వృద్ధధర్మ యనుకారూశుండు వెండ్లియాడె, అయ్యంగనయందు దంతవక్త్రుండను మహనీయుండుపుట్టె. శ్రుతకీర్తిని గేకయరాజు వెండ్లియాడె, అయ్యంగనయందు సంతర్దనాదులు కైకయులేవురు పుట్టిరి. రాజాధిదేవిని నవంతి పతి వెండ్లియాడె, అయ్యంగన యందు విందానువిందు లనునిద్దఱుపుట్టిరి. శ్రుత శ్రవను జేదిపతియగు దమఘోషుండు వెండ్లియాడె, అయ్యంగనయందు శిశు పాలుండు పుట్టె ॥ 408

సీ॥ ఆదిపూరుషుఁడొక్కఁడాది హిరణ్యక, శిపునామధైత్యుఁడై విపులబుద్ధి।
త్తెలోక్యజనులఁబరాభవింపఁగ రమా, ధిపుఁడుశ్రీనరసింహ దేహుఁడగుచు।
విదళింపనమ్మినువిడిచి యవక్రప, రాక్రమ క్రముఁడుసర్వజగదధిక।
పంపత్తిధుర్యతాశ్లా ఘ్యుండునగురావ, ణాసురుండయి పుట్టివాసవాది ॥

గీ॥ నురలఁబీడింప హరియుదాశరథియగుచు, తలలుద్రుంచిన దమఘోషధరణిపతికి।
బుట్టశిశుపాలుఁడై వానిఁబట్టిచంపె, చక్రిశ్రీకృష్ణుఁడై వాఁడుచనియెదివికి॥ 409

వ॥ భగవంతుండు ప్రనన్నుండై భక్తుని కభిలషితంబు లేవిధంబు ననొసంగునవ్విధంబున, నప్రనన్నుండయ్యును వధించి యభిలషితంబు లొసంగునని చెప్పి శ్రీపరాశరునకు మైత్రేయుం డిట్లనియె ॥ 410

వ॥ అరవిందాక్షునిచే హిరణ్యకశిపుండై రావణుండై మహా
పురుషుండాహవ భూమిఁజచ్చివిలసద్భో గాఘముల్చెందిని
ష్ఠురవృత్తిన్శిశుపాలుఁడై బుధజనిస్తుత్యారి ధారాహతిన్
త్వరసాయుజ్యము చెందెనంటిరిగదా ధర్మజ్ఞ చర్చింపఁగన్ ॥ 411

క॥ మునుపటిరెండు భవంబుల, వనజాక్షుఁడుచంపె నపుడువరసాయుజ్యం।
బొనరక మూఁడవ భవమున, నొనరుటకిదియేమి హేతువ్రోమునినాథా ॥ 412

వ॥ ఈయర్థంబు సమర్థింప మీరెసమర్థులని ప్రార్థించిన శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 413

చ॥ పురుబలుఁడాహిరణ్య కశిపుండురణాంగణ భూమిశ్రీనృకే
సరినతిఘోరవిక్రమ విశంకటజంతువుగాఁ దలంచి భీ
కరుఁడుదశాస్యుఁడా హవముఖంబున రామునినొక్కమర్త్యఁగా
గరిమఁదలంచి ముక్తినిధిఁగానక గాంచిరభీష్టభోగముల్ ॥ 414

వ॥ ఇట్లు హిరణ్యకశిపుండు శ్రీనరసింహదేవుని జంతుమాత్రంబుగాఁ దలంచిరావణుండు రామచంద్రు మర్త్యగాఁ దలంచి కామాతురుండై జానకీసమాసక్తచిత్తుండై మృతింబొంది ముక్తిచేరక హరిచేతంజచ్చుట కారణంబుగా నవ్వా

హైశ్వర్య సంపన్నుండగు శిశుపాలుండై పుట్టి భగవన్నామంబులందు విరోధంబుచేసి యనేకజన్మ సంవర్ధిత విద్వేషానుబంధి చిత్తుండై వినిందనతర్జనాదులయందుఁ దన్నామంబు నుచ్చరించుచు ॥ 415

సీ॥ సజలజీమూతభాస్వర దేహునురువిభాలాలి తాజాను ప్రలంబిబాహు ।
వలమానమకరకుండలకర్ణుఁ ద్రిజగతీకమనీయదివ్యశృంగారపూర్ణు ।
పైజయంతీసముజ్జ్వలవక్షు శరదాగమావదాతాంభోరుహాయతాక్షు ।
హేమకౌశేయసంహితకటీరు నుదారహీరకోటీరోరుతారహారు ॥

గీ॥ శంఖచక్రగదాహస్తు సకలలోక, సుప్రశస్తుని శ్రీకృష్ణుఁజూచిచైద్యుఁ ।
డనిశవైరానుబంధుఁడై యాత్మదలఁచి,చక్రమునఁద్రుంగిసాయుజ్యసరణిఁజెందె

వ॥ ఇత్తెఱంగు నీకుం జెప్పితి; వినుము॥ 417

గీ॥ పలుకఁదలపోయ వైరానుబంధకలనఁ, జలముగొనితూలనాడనే చందమైన ।
పుండరీకాక్షుఁడిచ్చు, నద్భుతవిముక్తి, భక్తులకునిచ్చునను చుఁజెప్పంగనేల ॥

వ॥ వసుదేవునకుఁ బౌరవీ, రోహిణీ, మదిరా, భద్రా, దేవకీ ప్రముఖలు బహు భార్యలుకలరు. అందు రోహిణికి బలభద్ర, శఠసారణ, దుర్మదాదులు పుత్త్రులు కలిగిరి. అందు బలదేవుండు రేవతియందు విశఠోల్ముకుల సుపుత్త్రుల నిర్వురంగనియె. మఱియు సార్ణివార్ష్ణిశిశు సత్యసత్యధృతి ప్రముఖులు సారణ పుత్త్రులు. భద్రాశ్వ, భద్రబాహు, దుర్దమ, భూతాదులు రోహిణీకుల జాతులు. నందోపనందకృతకాదులు మదిరాపుత్త్రులు. ఉపనిధి, గదాదులు భద్రాపుత్త్రులు. కౌశికుఁడు వైశాలీపుత్త్రుఁడు. దేవకీదేవికిఁ గీర్తిమత్సుషేణోదాయు భద్రసేనబుజదాస భద్రదేవాఖ్యులార్వ్వురు పుత్త్రులు పుట్టిరి. వారలఁ గంసుఁడు చంపె. అనంతరంబ భగవత్ప్రేరితయై యోగనిద్ర యర్ధరాత్రంబున దేవకిసప్తమ గర్భంబుఁగొనివచ్చి రోహిణిజఠరంబునం బెట్టిన బలభద్రుండు పుట్టి గర్భసంకర్షణంబున సంకర్షణుండనంబరఁగె. అనంతరంబ ॥ 419

సీ॥ స్థావరజంగమాత్మక జగత్తరుమూల మసమవేదాంతవేద్యాభిధాన ।
మమలయోగీంద్ర చిత్తాంభోజవాస్తవ్య, మనుపమానంద కందాలవాల ।
మఖిలసురాసురాభ్యర్చితాంఘ్రిసరోజ, మవితర్క్యనిబిడమాయానిధాన ।
మాశ్రితశ్రమపరిహారిభూరి మహీంద్ర మసురాంధతమస బాలార్కబింబ ॥

గీ॥ మాద్యమవ్యాసుదేవాఖ్యమైనబ్రహ్మ, మజుఁడు ప్రార్థింప భూమిభారాపహార
మాచరింపంగ నవతారమయ్యె దేవ,కీవధూటికి శ్రీకృష్ణదేవుఁడనఁగ ॥ 420

చ॥ హరిమహితప్రభావ మహిమాతివివర్ధితయోగనిద్రసుం,
దరసుగుణాభిరామయగు నందవధూనుణికుక్షిఁబుట్టెన।
త్తటిగ్రహతారకాళి, విశదస్థితిఁబొల్చె, నపేతభీతియై,
పరఁగె జగంబు ధర్మమయపద్ధతినర్తిజనానుభావ్యమై॥ 421

గీ॥ భూమిభారంబువారింప భూతలమున, నవతరించినఁ బుండరీకాక్షునకును।
భూరిశృంగారవతులు పదాఱువేలు, నూఱునొక్కరుభార్యలై నారుసుమ్ము॥

వ॥ అందురుక్మిణీ సత్యభానూజాంబవతీ ప్రముఖలెనమండ్రు పట్టమహిషులైరి. అనాదినిధనుండైనహరి యక్కాంతలయందు నెనుబదిలక్షుల పుత్రులం గనియె, వారిలోఁ బ్రద్యుమ్న, చారుధేష్ణ, సాంబాదులు పదుముగ్గురు శ్రేష్ఠులు, అందు. 423

గీ॥ ఘనుఁడు ప్రద్యుమ్నుఁడధిక విఖ్యాతిమేన, మామరుక్మితనూభవ మహితసద్వి।
నయకుముద్వతియనెడుకన్యలలామఁ, బ్రేమదళుకొత్తఁగా వేడ్కబెండ్లియాడ

వ॥ వారలకు ననిరుద్ధుండు పుట్టె. ఈయనిరుద్ధుండు రుక్మిపౌత్రి సుభద్రంబెండ్లి యాఁడె. వారికివజ్రుండు వజ్రునకుఁ బ్రతిబాహుండుపుట్టె. ప్రతిబాహునకు సుచారుండు గలిగె. ఇట్లనేక పురుషసంఖ్యగల యదుకులంబు పుత్రసంఖ్య వర్షశతంబులకైన లెక్కింపశక్యంబుగాదు. అక్కుమారవర్గంబులకు విద్య లఁగఱపు గురువులు మూఁడు కోట్ల యెనుబది యెనిమిదిలక్షలు దేవాసుర యుద్ధంబున హతులైనమహాబలు లగు దైతేయులు మనుజలోకంబునంబుట్టి జనోపద్రవకారులై యుండ వారలవధించి భూభారంబుఁబాపుటకై భగవం తుండగు హరి యదుకులంబు ననంతరించి ముఖ్యంబైన యదుకుల శతంబునకుఁ బ్రభువైయుండె. ఇట్లుయాదవులు వృద్ధింబొందిరి. ఈయాదవ సంపత్తి విన్న వారు పాపంబులంబాయు దురనిచెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె॥

క॥ యదువంశం బెఱిఁగించితి, ఁబదపడిదుగ్వసుని వంశపద్ధతినీకున్।
విదితంబుగ నెఱిఁగించెద, హృదయంబే కాగ్రవృత్తినెసఁగఁ గవినుమా॥ 426

వ॥ తుర్వసునకువహ్ని, వహ్నికిభార్గుండు, భార్గునకు భానుండు, భానునకుఁగరం
ధమండు, కరంధమునకు మరుత్తుండుపుట్టె. అతం డనపత్యుండైపౌరవుండైన దుష్యంతుని బుత్రునింగాఁ గల్పించుకొనియె, ఇట్లు యయాతిశాపంబున దుర్వసువంశంబు పౌరవవంశంబునాశ్రయించె, ద్రుహ్యునికి బభ్రువు నతనికి సేతువును గల్గిరి. సేతువునకారబ్ధుండు, నతనికి గాంధారుండు, నతనికిధర్మ్ముండు, నతనికి ఘృతుండు, ఘృతునకు దుర్ధముండు, నతనికిఁ బ్రచేతుండు, నత

నికిఁ శతధర్మ్మండుపుట్టె నతఁడు ధర్మ్మబహుళులైన యుదీచ్య మ్లేచ్ఛులకు
రాజయ్యె. అని చెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 427

క॥ మునినాథ యయాతికిఁ గలఁ, డనుఁడను నాలవకుమారుఁడతనికిఁ బుత్రుల్ ।
వినుత యశస్కులు మువ్వురు, సునిశితబుద్ధి ప్రణుతులు శూరాగ్రసరుల్ ॥

వ॥ వారలు సభానల చక్షుఃపరమేషు సంజ్ఞలు. అందు సభానలునకుఁ గాలానలుండు కాలానలునకు సృంజయుండు నతనికిఁ బురంజయుండు నతనికి జనమేజయుండు నతనికి మహాశాలుండు నతనికి మహామనుండు నతనికి నుశీనర, తితిక్షులన నిరువురు పుత్రులుపుట్టిరి. ఉశీనరునకు శిబి, నృగ, నవ, కృమి, వర్ణాఖ్య లైదుగురు పుత్రులు గలిగిరి. అందు శిబికి వృషదర్భ, సువీర, కేకయ, మద్రకులు నల్వురు పుత్రులు గలిగిరి. తితిక్షునకుఁ రుశద్రథుండు నతనికి హేముండు హేమునకు నుతపుండు నతనికి బలిపుట్టిరి. అతని క్షేత్ర మందు దీర్ఘతమసాంగ, వంగ, కళింగ, సుహ్మ, పౌండ్రాఖ్యం బైనబాలే యక్షేత్రకులంబుపుట్టె. తన్నామ సంతతి సంజ్ఞలంగలిగి యైదు విషయంబులు ప్రసిద్ధంబులయ్యె. అంగునకు ననపానుండు నతనికి దివిరథుండు నతనికి ధర్మ రథుండు నతనికిఁ జిత్రరథుండు గలిగెనతండు రోమపాదసంజ్ఞంబరఁగు. అనప త్యుండైనయారోమపాదునకె కదా యజపుత్రుండైన దశరథుండు శాంతయను కన్యకను గూఁతుంగా నిచ్చె. రోమపాదునకుఁ దురంగునకుఁబృథు లాతుండు నతనికిఁ జంపుండుగలిగె. అతఁడు చంపనామనగరంబు నిర్మ్మించె. చంపునకు హర్యంగుండు. హర్యంగునకు భద్రరథుండు నతనికి బృహద్రథుండు నతనికి బృహత్కర్మ్మండు బృహత్కర్మ్మనకు బృహద్భానుండు నత నికి బృహన్మనుండు నతనికి జయద్రథుండు జయద్రథునకు విజయుండు విజయునకు ధృతి ధృతికి ధృతవ్రతుండు నతనికి సత్యకర్మ సత్యకర్మకు నతిరథుండుపుట్టె. అయ్యతిరథుండుకదా గంగకువచ్చి మందసంబులోఁ జేలి వచ్చుఁ బృథాపవిద్ధునిఁ గర్ణ నామధేయుఁ బుత్రునిగాఁ గైకొనియె. కర్ణునకు వృషసేనుండు గలిగె. వీరలంగపతులు. పూరునివంశంబు వినుము. 429

క॥ పూరునకుఁ గల్గెఁ బుత్రుఁడు, ధీరుఁడు జనమేజయుం డు దీర్ణత, నతఁడ ।
త్యారూఢ లీలఁగాంచెన్, శ్రీరాజితగుణగణుని ప్రచిన్వంతు సుతున్ ॥ 430

వ॥ ప్రచిన్వంతునకుఁ బ్రవీరుండు, ప్రవీరునకు మనస్యుండు, మనస్యునకుఁ నభయదుఁడు వానికి సుద్యుండు నతనికి బహుగతుండు, బహుగతునకు సంయాతి, సంయాతికి నహుంయాతి, యహుంయాతికి రౌద్రాశ్వుండు, రౌద్రాశ్వునకు, ఋతేషు ప్రముఖులు పదుండ్రుపుత్రులు గలిగిరి. అందుఋతే

షునకు నంతినారుండు నంతినారునకు సుమత్య ప్రతిరథ ధ్రువులన మువ్వురు కొడుకులు గలిగిరందు అప్రతిరథునకుఁ గణ్వుండు కణ్వునకు మేధాతిథిగల్గిరి. ఆతనివలనఁ గణ్వాయనులగు ద్విజులు గల్గిరి. అప్రతిరథునకు మఱియునై లీనుఁడను పుత్రుండు గలిగె. అతనికి దుష్యంతాదులు నలుగురు పుత్రులు కలిగిరందు దుష్యంతుండు ముఖ్యుండయ్యె॥ 431

శా॥ఆదుష్యంతధరాతలాధి పతి కుద్యద్బాహుశౌర్యోర్జి తల్,
శ్రీదుర్వారుఁడఖర్వగర్వ రిపురాజిభ్రాజి తత్స్థోధర।
ప్రోదిన్యాభుఁడు సంభవించె భరతుండాశాంతదంతావళ,
ప్రోదగ్ర శ్రుతిమూలచామరిత విస్ఫూర్జద్య శోభారుఁడ్డై ॥ 432

వ॥ ఆభరతునకు మువ్వురుభార్యలయందుఁ దొమ్మండ్రు పుత్త్రులు గలిగిన భరతుండుచూచి యిప్పుత్త్రులు నాకుందగిన వారుకారనిన వారితల్లులు నిజపరిత్యాగభయంబునఁ బుత్త్రులంజంపిరి. ఇట్లు పుత్త్రజన్మంబు వితథంబైనఁబుత్త్రార్థియై భరతుండు మరుత్తులఁగూర్చి యాగంబుచేసిన బృహస్పతితేజంబు ననుతద్భ్యపత్నియైన మమతయందుఁబుట్టిన భరద్వాజుని మరుత్తులనుగ్రహించిరి. ఆభరతునకుఁ దొల్లి పుత్త్రజన్మంబు వితథంబగుటంజేసి వితథుండను నామాంతరంబు గలిగె. అవ్వితథునకు మన్యుండు, మన్యునకు బృహత్క్షత్ర, మహావీర్య, నగర గర్గులన నలువురు పుత్త్రులుగలిగిరి. అందునగరునకు సంకృతి, సంకృతికి గురుప్రీతి రంతిదేవులు గలిగిరి. గర్గునకు శిని, యతనికి శైన్యులను క్షత్రోపేతులైన ద్విజులుకలిగిరి. మహావీర్యునకు దురుక్షయుండు నతనికిఁ ద్రయ్యారుణి పుష్కరణ కపులను యనుపుత్త్రత్రయంబుగల్గి విప్రత్వంబు నొందె. బృహత్క్షత్రునకు సుహోత్రుండు నతనికిహస్తి, కలిగెను. అతండు హస్తినాపురంబు నిర్మించె. ఆహస్తికి నజామీఢ, ద్విజమీఢ, పురుమీఢులన ముగ్గురునందనులు గల్గిరి. అందజామీఢునకుఁ గణ్వుండు నతనికి మేధాతిథి గల్గెను. ఆతనివలన గణ్వాయన నాములైన ద్విజులుపుట్టిరి. అజామీఢునకు మఱియును బృహదిషుండను పుత్త్రుండు గలిగె. అతనికి బృహద్ధనుండు నతనికి బృహత్కర్మ, యతనికి జయద్రథుండు నతనికి విశ్వజిత్తు నతనికి సేనజిత్తు నతనికి రుచిరాశ్వ, కాశ్య, దృఢహానువత్స హానుసంజ్ఞులు గలిగిరి. అందు రుచిరాశ్వునకుఁ బృథుసేనుండు నతనికిఁ బారుండు నతనికి నీలుండు అతనికి నూర్గురుపుత్త్రులుగల్గిరి. అందుఁ బ్రభానుండు కాంపిల్యాధిపతియైన సమరుండు. సమరునకుఁ బార, సుపార, సదశ్వులను మువ్వురు పుత్త్రులు గలిగిరి. అందు సుపారునకుఁ బృథుండు, పృథునకుసుకృతి, సుకృతికి విభ్రాజుండు, విభ్రాజునకు ననుహుండు పుట్టిరి. అతండు శుకునిపుత్త్రికయగు శుర్తినిబెండ్లి

యూడె. అయ్యనుహునకు బృహదత్తుండు నతనికి విష్వక్సేనుండు నతనికి నుద
క్సేనుండు నతనికి భల్లాభుండుకలిగె. ద్విప్రమీఢునకు యవీనరుండు నతనికి
ధృతిమంతుండు నతనికి సత్యధృతి యతనికి దృఢనేమి యతనికి సుపార్శ్వుండు
నతనికి సుమతి యతనికి సన్నతిమంతుండు నతనికిఁ గృతుండు కలిగె. ఆకృతు
నకు హిరణ్యనాభుండు యోగంబునేర్పెను. ఆకృతుండు చతుర్వింశతి సామ
సంహితలుచేసె. అట్టికృతునకు నుగ్రాయుధుండు గలిగె. అతండు నీపక్షత్రియ
క్షయంబుచేసె. అయుగ్రాయుధునకు క్షేమ్యుండు నతనికి సుధీరుండు నతనికిఁ
రిపుంజయుండు నతనికి బహురథుండు కలిగె. వీరలుపౌరవులు. అజామీఢు
నకు నళినియనుపత్నియందు నీలుండను పుత్రుండుగలిగె, అతనికిశాంతి, శాంతికి
సుశాంతి, సుశాంతికిఁ బురంజయుండు నతనికి బుక్షుండు నతనికి హర్యశ్వుండు
నతనికి ముద్గలిసృంజయ బృహదిషు యవీనరకాంపిల్యాలు గలిగిరి. వీరలీపంచవిష
యంబులు రక్షింపసమర్థులని పితృదత్తనామంబున పాంచాలసంజ్ఞఁబొందిరి.
ముద్గలునకు, మౌద్గల్యులన, క్షత్రోపేతులైన ద్విజులుగలిగిరి. ముద్గలునకు
హర్యశ్వుండు నతనికి దివోదాసుండును, నహల్యయునన మిథునంబుపుట్టె,
ఆయహల్యను గౌతముండు వరించె. ఆయహల్యయందు గౌతముండు శతా
నందుంగనియెె. శతానందునకు ధనుర్వేదపారగుండైన సత్యధృతి గలిగెను॥

సీ॥ దేవాభుఁడగుసత్యధృతియొక్క నాఁడప్స, రశ్రేష్ఠయైనను ర్వశి నిజాగ్ర ।
ధరఁజూచినపుడ రేతఃపాతమయ్యె నత్తేజంబురెల్లు పైఁదెట్టు గట్టి ।
రెండుభాగములైపరి స్ఫుటంబుగఁ గన్య, కయుఁగుమారుండునైరయనియుక్తి ।
కురుపతిశంతను క్ష్మోణీశ్వరుఁడువెంట వచ్చియూ శిశువులవంకఁజూచి ॥

గీ॥ కృపకతంబునవారికిఁ గృపియుఁ గృపుఁడు ననుచుఁబేరిడిముద మునఁబెనిచెనందుఁ।
గృపినిద్రోణుండువరియించి పృథుభుజాచ, లాభిశోభితుఁబుత్ర కునధిపుఁగాంచి॥

వ॥ అశ్వత్థామయను పేరిడియె, దివోదాసునకు మిత్రాయువు మిత్రాయువునకుఁ
జ్యవనుండు, చ్యవనునకు సుదాసుండు సుదాసునకు సౌదాసుండు, సౌదాసు
నకు సహదేవుండు, సహదేవునకు సోమకుండు, సోమకునకు జంతుండు పుత్ర
శతజ్యేష్ఠుండై పుట్టె. వారలలోఁ గనిష్ఠుండు పృషతుండు. పృషతునకు ద్రుప
దుండు, ద్రుపదునకు ధృష్టద్యుమ్నుండు, ధృష్టద్యుమ్ననకుదృష్టకేతుండుపుట్టె.
అజామీఢునకు మతీయును రుక్షనామకుండు పుత్రుండు గలిగె. రుక్షునకు
సంవరణుండు, సంవరుణునకుఁ గురువుకలిగె. అతండ కదా తనపేరఁ నిక్కురు
క్షేత్రంబుచేసె. కురువునకు సుధనుర్జహ్ను పరీక్షిత్ప్రముఖులు గలిగిరి. సుధ
నువునకు సుహోత్రుండు నతనికిఁ జ్యవనుండు నతనికిఁ గృతకుండు నతనికుపరి

చరవసువు నతనికి బృహద్రథ, ప్రత్యగ్ర, కుశాంబ, కుచేలమాత్స్య ప్రముఖు లేడ్వురు గలిగిరి. బృహద్రథునకుఁ గుశాగ్రుండు సతనికి వృషభుండు నతనికిఁ బుష్పవంతుండు నతనికి సత్యహితుండు నతనికి సుధన్వుండు నతనికి జతుండుగలిగె. మఱియు బృహద్రథునకుఁ గుమార శకలద్వయంబు పుట్టె. అది జరచేత సంధింపం బడుటంజేసి జరాసంధుండనఁ బుత్రుండు గలిగె. అతనికి సహదేవుండు నతనికి సోమపుండు నతనికి శ్రుతిశ్రవుండు. కలిగె. వీరలు మాగధులను భూపాలుర్రైరనిచెప్పి శ్రీ పరాశరుండు మై త్రే యున కిట్లనియె ॥ 435

క॥ వినుము మునీంద్ర ! పరీక్షి, జ్జననాథునకా త్మజులు విశాలయశస్కుల్ ।
జనియించిరి నలువురు, తద్ఘనచరితమునీకుఁ జెప్పెదం బరిపాటిన్ ॥ 426

వ॥ పరీక్షితునకు జనమేజయ శ్రుతసేనోగ్రసేన, భీమసేనులు నల్వురుపుత్రులు కలిగిరి. జహ్నునకు సురథుండు సురథునకు విదూరథుండు, విదూరథునకు సార్వభౌముండు, సార్వభౌమునకు జయత్సేనుండు, జయత్సేనునకు నారాధితుండు, నారాధితునకయుతాయువు, నయుతాయువునకు నక్రోధనుండు నక్రోధనునకు దేవాతిథి, దేవాతిథికి ఋక్షుండు, ఋక్షునకు భీమసేనుండు, భీమసేనునకు దిలీపుండు నతనికిఁ బ్రతీపుండు, ప్రతీపునకు దేవాపి, శంతను, బాహ్లీకులు ముగ్గురు పుత్రులు పుట్టిరి. అందు దేవాపి కొండుకనా డర ణ్యంబు ప్రవేశించిన శంతనుండు రాజయ్యె వినుము ॥ 437

క॥ శంతనుఁ డశేషశాత్రవ, కృంతనుఁడై జలధివృత నిఖిలభూవలయా ।
క్రాంతిమహనీయతర వి, క్రాంతి విభాసితుఁడు వెలసె రవి చందమునన్ ॥438

గీ॥ చేతనంటినవృద్ధుండు చిఱుతవయసు, నొందిమహనీయశాంతిఁ బెంపొందుకతన ।
శంతనుండనితనుజనుల్ సన్నుతింప, వెలసెఁగొనియాడదరమెయవ్విభునిమహిమ ॥

వ॥ ఇట్లు రాజ్యంబేలుచున్నంత ॥ 440

ఉ॥ శంతనుఁడేలు దేశము ప్రజల్ బెగడొందఁగ వృష్టిమాన్చె జం,
భాంతకుఁ డద్భుతంబొదవ నబ్దములాఱును నాఱునవ్వహీ ।
కాంతుఁడునంత విప్రతతిఁగన్గొని నాయపరాధమేమి దు,
ర్దాంతనితాంతలోక భయదప్రళయావహ వృష్టిహానికిన్ ॥ 441

క॥ అని తము నడిగిన యాశం, తనుఁగనుగొని విప్రవరులు,నరనాయక! యీ ।
యనుపమితా వగ్రహ మి,ట్లైనరుటకుంగలదు, హేతువొక్కటివినుమా ॥ 442

గీ॥ అన్న దేవాపియాది రాజ్యార్హుఁడుండ, నీవు మేదిని నేలుచున్నావు దీన।
నవనినాయక ! పరివేత్తవైతి వేత, దఘముకతన ననావృష్టియయ్యెఁ జువ్వె॥443

వ॥ అనిన శంతనుండింక నేనేమి చేయవలయుననిన నెంతకాలంబు దేవాపి పతనాది దోషములచేత నభిభూతుండు గాకయుండు నాపర్యంతంబును రాజ్యంబునకు నతండర్హుండతనికి రాజ్యంబీయవలయుననిన విని శంతనుని మంత్రిప్రవరుం డరణ్యంబునకుంబోయి తపస్వుల వేదవాద విరోధ వక్త లంగాఁ బ్రయోగించిన వారిచేత దేవాపి బుజుమతి యయ్యును మతి భ్రంశంబునొంది వేదవాదంబులు దూషించి పతితుండయ్యె. అంత బ్రాహ్మ ణులు శంతను పాలికింజని యిట్లనిరి ॥ 444

గీ॥ రమ్మనృపవరయింత నిర్బంధమేల, శాంతమయ్యె నవగ్రహాక్రాంతిదోష।
మితరమిఁకనేల దేవాపి పతితుఁడయ్యె, కేరివేదంబు దూషించుకారణమున॥445

వ॥అన్న,పతితుండైనఁ దమ్మునికిఁ బరివేత్తృత్వంబు లేదు,రమ్మనిపిలిచిన శంతనుండు పురంబునకు వచ్చి రాజ్యంబుచేసె. దేవాపి పతితుండైనఁ బర్జన్యుండు వర్షించె. అఖిలధరా మండలంబున సస్యసంపదలువ్రుదవె. బాహ్లీకునకు సోమదత్తుండు సోమదత్తునకు భూరి భూరిశ్రవశ్శల్య సంజ్ఞలుగల పుత్రత్రయంబు గలిగె. శంతనునకు జాహ్నవియందు నుదారకీర్తియు నశేషశాస్త్రార్థ వేదియునైన భీష్ముండు గలిగె. ఆశంతననకే సత్యవతియందు చిత్రాంగదవిచిత్ర వీర్యులను నిద్దఱు పుత్రులుగలిగిరి. అందుఁ జిత్రాంగదుండు బాలత్వంబునన చిత్రాంగ దుండను గంధర్వునితోఁ బోరితెగిన విచిత్రవీర్యుఁడు రాజై కాశిరాజదుహి తల, నంబి కాంబాలికలం బెండ్లియాడి నిరంతరతదుపభోగంబున రాజయక్ష్మ గృహీతుండై యస్తమించిన సత్యవతీదేవి తత్పుత్రుండైన కృష్ణద్వైపాయను నియోగించిన మాతృవచనంబు పాటించి విచిత్రవీర్య క్షేత్రంబుల ధృతరాష్ట్ర పాండులను, దత్పరిచారికయందు విదురునిం గనియె. ధృతరాష్ట్రుండును దుర్యో ధనదుశ్శాసన ప్రధానంబైన పుత్రశతంబుం గనియె. పాండుండును నరణ్యం బున మృగశాపోపహత ప్రజననసామర్థ్యుండై, ధర్మ, వాయు, శక్రులవలనఁ గుంతియందు యుధిష్ఠిరభీమసేనార్జునులం గనియె. అశ్వినులవలన మా ద్రి యందునకుల సహదేవులం గనియె. ఇట్లు పాండవులేవ్రురై రి. వారలకు ద్రౌపది యందు, క్రమంబునఁ బ్రతివింధ్య, శ్రుతసేన, శ్రుతకీర్తి, శ్రుతాసీక శ్రుత కర్మ్మలనం గలిగిరి. మఱియును యుధిష్ఠిరుండు యౌధేయియను కాంతయందు దేవకుండను పుత్రుంగనియె. భీమసేనుండు హిడింబయందు ఘటోత్కచుం గనియె. మఱియు భీమసేనుండు కాశియను కాంతవలన సర్వగుండను పుత్రునింబడసె. సహదేవుండు విజయయందు సుహోత్రునింగనియె. నకు

లుండు రేణుమతి యందు నిరమిత్రునింగనియె. అర్జునుండులూపియను నాగకన్యకయందు నిలావంతుండును పుత్రునింగనియె. మఱియు నర్జునుండు మణిపూరపతి పుత్త్రియైన చిత్రాంగదయందుఁ బుత్త్రికాధర్మంబున బభ్రువాహనుం గనియె, సుభద్రయందు బాలుండయ్యును నతిబలపరాక్రమ సమస్తాతిరథ విజేతయైన యభిమన్యునిం గనియె ॥ 446

క॥ ఉత్తర చెండిలియ్యెలో, నొత్తరుఁడభిమన్యుఁడు రుగుణోజ్వలుధరణీ ।
భృత్తిలకాయితుఁ గరుణా, యత్తుపరిక్షిత్తుఁగనియె నద్భుతచరితుఁ ॥ 447

వ॥ అప్పరిక్షితుండు తల్లిగర్భంబున నున్న యప్పుడశ్వత్థామ యపాండవంబుగా దివ్యాస్త్రంబు ప్రయోగించినఁ జరాచరగురుండగు హరికరుణించి రక్షించె, కులంబు క్షీణించు తఱిఁబుట్టుటం జేసి పరిక్షిన్నామం బితనికింగలిగె. అప్పరిక్షితుం డిప్పుడు ధర్మక్రమంబున భూమండలం బేలుచున్నాఁడని శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 448

క॥ భరితవివేక భవిష్య, న్నరపాలురవినుము సజ్జన స్తవనీయో ।
త్తరకీర్తికా ముదీవృత, ధరణీకకుబంతరుల సుధాకరనిధులనఁ ॥ 449

వ॥ ఇప్పుడు భూమండలంబేలు పరిక్షిత్తునకు జనమేజయ, శ్రుతసేనో, గ్రసేన, భీమసేనులన నలువురు పుత్త్రులు పుట్టిరి. అందు జనమేజయునకు శతానీకుండు పుట్టును. ఆ జయనమేజయుండు యాజ్ఞవల్క్యునివద్ద వేదంబుచదివి కృపుని వలన దివ్యాస్త్రంబులు వడసి విషయవిరక్తచిత్తుండై శౌనకోపదేశంబున నాత్మవిజ్ఞాన ప్రవీణుండై పరమ నిర్వాణంబునొందఁగలండు. శతానీకునకు నశ్వమేధ దత్తుండు నతనికి నధిసీమ కృష్ణుండు, నతనికి, నిచక్నుండు పుట్టును. అతఁడు హస్తిపురము గంగాపహృతము కాఁగాఁగౌశాంబియందు నివసింపఁగలండు. అతనికినుష్ణుండు, నతనికి విత్రరథుండు నాతనికి శుచిరథుండు నతనికి వృష్ణిమంతుండు నతనికిసుషేణుండు నతనికి సునీథుండు నతనికి నృపచక్షుండు నతనికి సుఖబలుండు నతనికిఁ బరిప్లవుండు నతనికి సునయుండు నతనికి మేధావియు నతనికి రిపుంజయుండు నతనికి నుర్వుండు నతనికిఁ దిగ్వుండు నతనికి బృహద్రథుండు నతనికి వసుదానుండు నతనికి శతానీకుండు నతని కుదయనుండు నతనికి విహీనరుండు నతనికి దండపాణి, యతనికి నిమిత్తుండు నతనికి క్షేమకుండునుగలుగం గలరు. ఇట్లు బ్రహ్మక్షత్ర కారణంబును, దేవర్షి సత్కృతంబును నైన సోమవంశంబు క్షేమకుని నుండి నాశంబు నొందంగల దనిచెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 450

గీ॥ వరతపోధన యిక్ష్వాకువంశ్యులైన, భావిభూతలపతుల నేర్పఱుతువినుము।
చటుల భారత రణమహీస్థలినిశాత, బాణహతుఁడయ్యెనాబృహద్బలుఁడుఘనుఁడు॥

వ॥ ఆబృహద్బలునికి బృహత్క్షణుండు నతనికి నురుక్షయుండు నతనికి వత్సవ్యూహుండు నతనికిఁ బ్రతివ్యోముఁడు నతనికిఁ దివాకరుండు నతనికి సహదేవుండు నతనికి బృహదశ్వుండు నతనికి భానురథుండు నతనికిఁ బ్రతీతాశ్వుండు నతనికి సుప్రతీకుండు నతనికి మరుదేవుండు నతనికి సునక్షత్రుండు నతనికిఁ గిన్నరుండు నతనికి నంతరిక్షుండు నతనికి సుపర్ణుండు, నతనికమిత్రజిత్తు నతనికి బృహద్భాజుండు నతనికిధర్మ్మ, యతనికిఁ గృతంజయుండు నతనికి రణంజయుండు నతనికి సంజయుండు నతనికి శాక్యుండు, నతనికి శుద్ధోదనుండు నతనికి రాహులుండు నతనికిఁ బ్రసేనజిత్తు నతనికి క్షుద్రకుండు నతనికిఁ గుండకుండు నతనికి సురథుండు నతనికి సుమిత్రుండునుం గలిగెదరు॥ 452

గీ॥ పరమసువ్రత యిక్ష్వాకు వంశమవని,కలియుగమున, సుమిత్రుండుకడపలగను
నాశమొందెడు మగధ భూనాథవంశ, భావిభూతలపతుల నేర్పఱుతువినుము॥

వ॥ మగధవంశ ప్రభుండగు జరాసంధునకు సహదేవుండు, సహదేవునకుసోమాపి, సోమాపికి శ్రుతశ్రవుండు, శ్రుతశ్రవునకయుతాయువు, నయుతాయువునకు నిరమిత్రుండు, నిరమిత్రునకు సునేత్రుండు, సునేత్రునకు బృహత్కర్ముండు, బృహత్కర్మునకు సేనజిత్తు, సేనజితునకు శ్రుతంజయుండు, శ్రుతంజయునకు విప్రుండు, విప్రునకు శుచి, శుచికి క్షేమ్యుండు క్షేమ్యునకు సువ్రతుండు, సువ్రతునకు ధర్మ్ముండు, ధర్మ్మునకు సుశ్రవుండు, సుశ్రవునకు దృఢసేనుండు, దృఢసేనునకు సుబలుండు, సుబలునకు సునీతుండు, సునీతునకుసత్యజిత్తు, సత్యజిత్తునకు విశ్వజిత్తు, విశ్వజిత్తునకు రిపుంజయుండును బుట్టఁగలరు. వీరలు బార్హద్రథులు; రాజులై వెయ్యేండ్లు భూపాలనంబు చేయంగలరు. ఆరిపుంజయుని యమాత్యుండు మునికుండనువాఁడు స్వామియైన రిపుంజయునిం జంపి ప్రద్యోతుండను తనపుత్రునింబట్టంబు కట్టంగలండు. ఆ ప్రద్యోతునకు బలాకుండను పుత్రుండు గలుగు, వానికి విశాఖయూపుండు, వానికి జనకుండు, వానికి నందివర్ధనుండు, వానికి నందియుఁ గలుగుదురు. ఈ ప్రద్యోత వంశ్యులు నూటముప్పదియాఱేండ్లు భూమి పాలింతురు. తదనంతరంబ శిశునాభుండు, వానికిఁ గాకవర్ణుండు, వానికి క్షేమధర్ముండు, వానికి క్షత్రౌజుండు, వానికి విధిసారుండు వానికి నజాతశత్రుండు,వానికి నర్భకుండు,వానికుదయనుండు, వానికి నందివర్ధనుండు, వానికి మహానంది, పుట్టెదరు. వీరు శిశునాభ వంశంబు భూపాలకులు. మున్నూట యిరువదాఱేండ్లు భూమిపాలించెదరు. అంత॥ 454

గీ॥ మునివరేణ్య మహాపద్మ్మనెడురాజు, ధరణియేకాత పత్ర్యైతనరుచుండఁ।
దనదుశాసనమెరులకు దాఁటరాక, యుండఁబాలించుసత్కీర్తులుప్పతిల్లి ॥ 455

వ॥ ఆమహాపద్మ్మనకు సుమాల్యాదు లెనమండ్రు పుత్రులుపుట్టి నూఱేండ్లు భూమండలం బేలెదరు. తొమ్మండ్రు నందులను గౌటిల్యుండను బ్రాహ్మణుడు సముద్ధరింపంగలండు. వారువ్రోయిన పిమ్మట మౌర్యులుపృథివి యనుభవింపంగలరు. ఆకౌటిల్యుండు, చంద్రగుప్తునికి రాజ్యంబునకుఁ బట్టంబు గట్టంగలండు, చంద్రగుప్తునకు బిందుసారుండు, నతనికి నశోకవర్ధనుండు, నతనికి సుయశుండు, నతనికిదశరథుండు, నతనికిసంయుతుండు, నతనికిశాలి శూకుండు, నతనికి సోమశర్మ్మండు, నతనికి శతధన్వుండు, నతనికి బృహద్రథుండునుం గలిగెదరు. ఇట్టి మౌర్యులు పదుండ్రును నూటముప్పదేడు సంవత్సరంబులు భూమి యనుభవించెదరు. తదనంతరంబ శుంగులు భూమి యను భవించెదరు. పుష్యమిత్రుని సేనాపతి స్వామింజంపి రాజ్యంబుచేయఁ గలఁడు. అతనికి నగ్ని మిత్రుండు, నతనికి సుజ్యేష్ఠుండు, నతనికి వసుమిత్రుండు, నతనికి సుదంకుండు, నతనికిఁ బులిందకుండు, నతనికి ఘోషవసుండు, నతనికి వజ్రమిత్రుండు, నత నికి భాగతుండు, నతనికి దేవభూతియుం గలిగెదరు. వీరు పదువురు శుంగులును నూటపండ్రెండేండ్లు భూమి ననుభవింపంగలరు. అంతట నివ్వసుంధరకణ్వుల పాలుకాఁగలదు. శుంగ రాజైన దేవభూతి వ్యసనియై యుండ నతని యమా త్యుండు కణ్వ వసుదేవనామకుండు, నిజస్వామియైన దేవభూతిం జంపి యవని యనుభవింపఁగలఁడు. అతనికి భూమిమిత్రుండు, నతనికి నారాయణుండు, నతనికి సుశర్మ్మండునుం గలిగెదరు. ఈ కాణ్వాయనులు నలువురును నలువది యేనేండ్లు భూమి ననుభవింపంగలరు. ఆసుశర్మ్మని దద్భృత్యుండు నాంధ్ర జాతీయుండు బలిరపుచ్ఛక నాముండు చంపి వసుధ యనుభవింపఁ గలఁడు. తదనంతరం బాతని భ్రాత కృష్ణ నామధేయుండు రాజుకాఁగలఁడు. అతనికి శ్రీశాతకర్ణి, యతనికిఁ బూర్ణోత్సంగుండు, నతనికి శాతకర్ణి, యతనికి లంబోదరుండు నతనికి పిలకుండు నతనికి మేఘుస్వాతి, యతనికిఁ బటు మంతుండు, నతనికి నరిష్టకర్మ్మండు నతనికి హాలాహలుండు, నతనికిఁ బలలకుండు నతనికిఁ బులిందసేనుండు, నతనికి సుందరుండు నతనికి శాతకర్ణి, యతనికి శివస్వాతి యతనికి గోమతిపుత్రుండు, నతనికి నలిమతుండు, నతనికి శాంతకర్ణి, యతనికి శివశ్రీతుండు నతనికి శిరస్కంధుండు నతనికి యజ్ఞశ్రీయు, నతనికి ద్వియజ్ఞుండు, నతనికిఁ జంద్రశ్రీయు నతనికిఁ పులమాపియునుం గలిగెదరు. వీరు ననూనాట యేఁబదియాఱేండ్లు భూమి యనుభవింపం గలరు ఆంధ్రభృత్యులేడ్వురును ఆభీరులు పదుండ్రును, గర్దభులును భూభుజులుగా·

గలరు. అనంతరంబ యెనమండ్రు యవనులు, పదునలుగురు తురుష్కారులు పదుమువ్వురు ముండులు పదునొకండ్రు మౌనులునను వీరిందఱు వెయ్యి మున్నూట తొంబదేండ్లు భూమి యనుభవించెదరు. వీరు పోయిన పైంకిలు లైన యవనులు నమూర్థాభిషిక్తులు భూపతులు కాఁగలరు. వారలకు వింధ్యశక్తి, వింధ్యశక్తికిఁ బురంజయుండు వానికి రామచంద్రుండు నత నికి ధర్మండు నతనికి వంగుండు నతనికి నందనుండు నతనికి సునంది పుట్టెదరు. అతని భార్గితయగునంది యశుండు శుకుర్ణిండుపక్షీరుండును వీరుండును నూట యాఱు వర్షంబులు భూమి యనుభవించెదరు. వారి పుత్రులు పదు మువ్వురు బాహ్లికులు మువ్వురు తదనంతరంబ పుష్యమిత్ర, పటుమిత్రులు పదుమువ్వురు, నాంధ్రులేడ్వురును కోసలయందుఁ దొమ్మండ్రును భూపతులు కాఁగలరు. వారె నైషధులు. మాగధయందు విశ్వస్ఫటిక సంజ్ఞుం డన్యవర్ణంబులఁ గల్పింపఁ గలఁడు. అఖిల క్షత్త్రకులంబు నణంచి మగధులు గంగాప్రయాగ సమీపం బునఁ బద్మావతీ పురంబున, నుండి భూమి ననుభవింపఁగలరు. కోసలాంధ్ర పుండ్రితామ్రలిప్త సమతట పురములను దేవరక్షితయను వాఁడు రక్షింపఁ గలండు. కళింగ మాహిష మహేంద్రజనపదంబులను, భౌమపురంబును గుహులను భవించెదరు. నైషధనైమిషక కాలకోశక జనపదంబులను మణి ధాన్యక వంశబులను భవింపఁగలరు. త్రైరాజ్య ముషికజనపదంబులను కన కాహ్వయుఁడు భుజించును. సౌరాష్ట్రావంత్య శూద్రాభీరదేశములను నర్మదా మరుభూమి విషయములను వాత్యద్విజా భీరశూద్రాదు లనుభవించెదరు. సింధుతట దావికోర్వీ చంద్రభాగా కాశ్మీర విషయంబులను వాత్యమ్లేచ్ఛ శూద్రాదులనుభవించెదరు. వీరు కలియుగమున సకాలికులగు రాజులుకాఁ గలరు, వినుము. 456

సీ॥ అల్పప్రసాదులు నధికకోపులు సర్వకాలానృతాధర్మలోలమతులు।
స్త్రీబాలగోవధాదిక పాపకర్తలు పరధన హరణస్వభావరుచులు।
స్వల్పసారకు లుదితాస్తమిత్రప్రాయు లల్పతరాయుష్య లధికకామ,
లల్పధర్మారంభులగుదురు భూపతుల్ వారేలుజన పదవాసులెల్ల॥

గీ॥ పతులకైవడి నన్యాయపథచరిష్ణు, లగుచు మ్లేచ్ఛుల నడవడి నధికకలుష
కర్మలై నాశమొందంగఁ గలరుపరమ, యోగసంపన్న! యక్కలియుగమునందు॥

వ॥ అనృతకార్యంబులే వ్యవహారహేతువులుగా స్త్రీత్వంబే యుపభోగ హేతువుగా నధర్మతామూలంబే వృద్ధిహేతువుగా బ్రహ్మసూత్రంబే బ్రాహ్మణత్వ హేతువుగా లింగధారణంబే యాశ్రమ హేతువుగా నన్యాయంబే వృత్తి హేతువుగా నభయప్రగల్భోచ్చారణంబే పాండిత్య హేతువుగా, స్నాన

మాత్రంబే ప్రసాధనహేతువుగా, స్వీకరణమాత్రంబే వివాహహేతువుగా సక్వేష ధారణమాత్రంబే పాత్రంబుగా, దూరా నయనోదకమాత్రంబే తీర్థంబుగా నిట్లనేక దోషంబులుగలిగి కలివేళ భూమండలంబున సర్వవర్ణ బులు క్షీణంబులు కాఁగలవు. వినుము. 458

క॥ ఏజాతియైనఁగానీ, భూజనములలోన బలిమిపొదలినవాఁడే।
రాజగు కలియుగవేళఁ, రాజనములనొడిచికొని కరముగైకొనుచున్ ॥ 459

ప॥ ఇవ్విధంబున ॥ 460

ఉ॥ లోలవిహారశీలు లతిలోభులు క్రూరులునై ననీచభూ,
పాలకులేచఁ బీడవడిపాడియుఁ బంటయులేక భూప్రజల్ ।
శైలవనప్రదేశములచక్కఁ వసింతురుగాక కందముల్,
మూలఫలంబు లున్నధువులున్దళ పుష్పములున్ భుజించుచున్ ॥ 461

క॥ తరువల్కఁ పర్ణచీరా, వరణములగుచు శీతవాత వర్షాత పదు
ర్భర పీడకోర్చిగాఢా, తురత, నశరణత్వమందుదురు ప్రజలెల్లన్ ॥ 462

గీ॥ పడనై నను నిరువదిమూఁడువత్స, రములు బ్రతుకఁడునరుఁడు ధరాస్థలమునఁ ।
గలియుగవసానమున నిట్లుఖిలజగంబు, లనుదినంబును నాశంబునందఁగలవు॥ 463

ప॥ శ్రౌతస్మార్త ధర్మంబులు విప్లవంబునొందిన సచరాచరంబైన జగంబుక్షీణ ప్రాయంబైన కలియుగంబు నంతంబున ॥ 464

సీ॥ అఖిలజగత్సృష్టనైై చరాచరగురుండై సర్వమయుఁడయి యప్రమేయుఁ।
డై బ్రహ్మమై సముద్యచ్ఛక్తిచేనొప్పు వాసుదేవుని యనిర్వాచ్యమైన ।
యంశంబు శంబరాఖ్యగ్రామముఖ్యుఁడౌ విష్ణుయశుండను విప్రునకును ।
కల్కినాజనియించి కలుషాస్పదీభూతకలివ సానోద్భూత కలితపాత ॥

గీ॥ కాఖిలమ్లేచ్ఛతతుల దివ్యత్కరాగ్ర, జాగ్రదుగ్రలసన్మండ లాగ్ర ఘోర ।
ధారఁజక్కాడిధారుణీస్థలమునందుఁ, బొందుగానిల్పుఁగృతధర్మములుమునీంద్ర॥

ప॥ అనంతరం బ శేషకల్యవసాననిశావసానంబున జనపదంబులయందు శేషించిన ప్రజలకు విమల బుద్ధిజనించు, కృతయుగంబునకు బీజభూతులగు నశేష మనుష్యులకుఁ దత్కాలంబున సపత్యంబులుపుట్టి కృతయుగ ధర్మానుసారులై వృద్ధిఁబొందుదురు. వినుము ॥ 466

గీ॥ అబ్జుఁడర్కుండు తిష్యంబు నమరగురుఁడు, నేకరాశిస్థులయ్యెద రెన్నఁడేని ।
నాఁడొకృతముప్రవేశించునవ్యధర్మ, జనకారణనిజసముచ్ఛ్రియము వెలయ॥ 467

వ॥ అతీతవర్తమానానాగత భూపాలుర నీకెఱిఁగించితి. పరీక్షిత్తుజన్మంబు మొదలు గొని నందాభిషేకపర్యంతంబు వేయునేఁబది వత్సరంబులు సప్తఋషుల

లోపలను బూర్వోదితులగు నిద్దఱినడుమ సమంబుగా నే నక్షత్రంబు గానం బడు దానితోఁగూడి యాసప్తర్షులు మనుష్యమానంబున నూఱేండ్లుండుదురు. పరీక్షిత్తునికాలంబున సప్తర్షులు మఘానక్షత్రమున నుండుదురు. అదిమొదలు ద్వాదశాబ్ద శతాత్మకంబైన కలిప్రవేశించి యుండు ॥ 468

చ॥ నవసరసీజనేత్రుఁడు జనస్తవనీయుఁడు కృష్ణుఁడెన్నఁడే
దివమునకేగు నాఁడె జగతింగలి వ్రేఁదదీయదివ్య ప
ద్మవరజమంటి మేదిని శుభస్థితినుండెడునాఁడు చేర రా,
దవిరళ పాపయుక్తిగల యక్కలికిన్ మునిలోకపూజితా ॥ 469

వ॥ భగవంతుండైన పుండరీకాక్షుండు దివంబునకుంబోయిన కలిప్రవేశించిన తదనంతరంబ విపరీతంబులగు దుర్నిమిత్తంబులుచూచి యుధిష్ఠిరుండు పరీక్షిత్తు నభిషిక్తుంజేసి మహాప్రస్థానంబుచేసె. ఎన్నఁడేని సప్తర్షులు పూర్వాషాఢం బ్రవేశించెదరు నాడనందుఁడు కడచను. అచ్చటనుండి కలిప్రవృద్ధంబగు. అట్టి కలియుగ సంఖ్యవినుము ॥ 470

క॥ అరయఁగ, లక్షత్రయమును, నఱువదివేలునగు మానుషాబ్దంబులు నీ।
వెఱుఁగుము, కలియుగమునకున్, సరిడెబ్బది రెండువేలు సంధ్యబ్దంబుల్ ॥ 471

వ॥ ఏతత్పరిణామంబగు కలియుగంబు నిశ్శేషంబైన కృతయుగంబు ప్రవేశించు, యుగయుగంబున మహాత్ములగు బ్రాహ్మణక్షత్రియ వైశ్యులుగలరు. వారికులం బులు నామధేయంబులును ననేకంబులగుటంజేసి యెఱింగింపనైతినని చెప్పి శ్రీ పరాశరునకు మైత్రేయుం డిట్లనియె ॥ 472

సీ॥ పౌరవవంశసంభవుఁడు దేవాపియు, నిక్ష్వాకుకులజుఁడై యెసఁగుమరుఁడు।
పరమ యోగాభ్యాస పరతకలాపక, గ్రామంబునందుండి కలియుగంబు।
చన్నచోఁగృతయుగ సమయంబునందు, క్షత్రప్రవర్తకులయ్యెదరు మునీంద్ర।
యుగముల మాఁటియందుర్విపాలింతురు, మనుతనూభవులీక్రమంబు వెలయ॥

గీ॥ కలియుగంబున నితరజాతులు ధరిత్రి, యేలుదురు నీకుఁ జెప్పితినెల్ల నృపుల।
వంశకర్తల సంక్షేపవర్ణనమున, నంతయును జెప్పనలవియెయజునకైన ॥ 473

వ॥ పృథివిగీతల యర్థంబు వినుము ॥ 474

మ॥ ఇదినాభూమి మదీయపుత్రకుఁడు వీఁడేలంగలం డింకఁజం,
పెదవిద్వేషులఁ దద్ధరాస్థలము పేర్మిం బెంపుతో నేలెదన్।
సదయంబొందెదనంచు నయ్యుగ చతుష్కక్షోపతిశ్రేణి దు
ర్మదమోహంబులఁ ద్రుంగెఁగాని పరమార్థజ్ఞానిగాఁ డెవ్వఁడున్ ॥ 475

గీ॥ ధరణిపై ఘోర సంగరస్థలములందు మడియురాజులఁ జూచియిప్పుడమినవ్వు।
నహహతమసొమ్మనానే ననర్థమైన, మమతనూరక మూఢులై సమసిరంచు॥476

ఉ॥ ఎంతనియెంచవచ్చు ధరణీశులమోహ మహాతమంబు, వి
భ్రాంతినమాత్యభృత్యులను బౌరులఁగెల్చి యనంతరంబ, వి।
క్రాంతినరాతులంగెలిచి గహ్వరియంతయు నాక్రమించి ని
శ్చింతత నేలువారమని శీఘ్రమచెందుదు రుగ్రమృత్యువున్ ॥ 477

వ॥ సాగర సంవృతంబైన భూమండలం బాక్రమించినను జిత్తశాంతికల్గునే, చిత్త
శాంతిగల్గి యాత్మజయంబుచేసి ముక్తిఫలంబు చెందవలయు ॥ 478

గీ॥ తాతతండ్రులొకింతయుఁ ద్రవ్వినన్నుఁ గొంచుఁబోవుట లేదుగాఁ గుటిలులగుచుఁ।
దనయులేటికి మన్నమతాలతాని, బద్ధులైకూలెదరు ఘోరయుద్ధభూమి ॥ 479

క॥ ఎన్నకతండ్రులఁ దమ్ముల, నన్నలనైనన్వథింతు రక్కటనాకై ।
మున్నేనర పతులైనను, నన్నసతముచేసి నిలిచినారాయెందున్ ॥ 480

గీ॥ మమతనఖిలోర్వి యేలినమనుజపతులు, పోవఁజూచియు నిలిచినభూమిపతులు।
నిదిమదీయమహీస్థలియేమయనుభ, వింతుమనినాశమొందెంద రెంతవింత॥ 481

ఉ॥ నామహినీకునేలనగునా, యిదెవేగనతిక్రమించినా
నామదమోహ సాయక,గణంబులమున్న వధించికొందునా ।
భూమియటంచుదూతలఁ, బ్రభుత్వమునం బరరాజుపాలి కు
ద్దామతనంపువారిఁ గని,తాల్తుదయారస మందహాసముల్ ॥ 482

వ॥ అని యిట్లుతొల్లి యంసకుండనుముని జనకునకుం జెప్పిన పృథివీగీతార్థంబు
చెప్పి శ్రీపరాశరుండు మైత్రేయున కిట్లనియె ॥ 483

క॥ ధరణిగీతార్థము వినుఁ,పురుషులహృదయముల మమతపొలియు, నుదయభూ ।
ధరశిఖరారూఢాహ, స్కరుఁగని హిమచయముపొలియుకై వడిమటియున్॥

వ॥ ఇమ్మను వంశంబునీకుఁ జెప్పితి, ఇందు భగవదంశ భూతులైన రాజులుపుట్టిరి,
వీరిచరితంబు విన్నన శేషపాప క్షయంబును బుత్రపౌత్ర ధనధాన్యా యు
రారోగ్యంబులును, నభివృద్ధియునగు, సూర్యసోమాన్వయసంభవులగునిక్ష్వాకు
జహ్ను, మాంధాతృ, సగరావిక్షిత రఘువులను, యయాతి నహుషాదులను,
విన్నఁ బురుషునకు మమత్వాది దోషంబులు పొరయకుండు ॥ 485

గీ॥ క్రతువులొనరించి దానధర్మములుచేసి, ఘోరరణముల వైరులఁగూల్చిసర్వ ।
వసుమతియునేలి మేదినీవరులుపోలిసి, పోయిరేకాక నిలిచిరే భూమిమీఁద॥486

సీ॥ అఖిలలోకముల నవ్యాహతగతియైన, వైన్యుండునిలిచెనే వసుధమీఁద ।
ఇలయేడుదీవులు నేలినకార్తవీ, ర్యార్జునుండుండెనే యవనిమీఁద ।
సార్వభౌమత్వ ప్రశస్తుఁడౌమాంధాతృ, ధరణీశుఁడుండెనే ధరణిమీఁద।
గంగావతరణవిఖ్యాతి మంతుఁడుభగీ, రథుఁడునిల్చెనె యుర్వరాస్థలమున ॥

గీ॥ గురుయశస్కులు సగరకకుత్స్థరామ, రానణయుధిష్ఠిరాది భూరమణులిపుడు ।
నామమాత్రావశేషు లైనారుగాని, నిలిచియుండుటలేదు మానికులవర్య ॥ 487

వ॥ ఇది యెఱింగి పండితుండు సమస్తవస్తువుల యందు మమత్వంబు నొందండని
శ్రీపరాశరుం డానతిచ్చిన ॥ 488

శా॥ శ్రీమద్దారవదేహ దేహభృదతీతేమాప వర్గప్రదో
ద్దామాశ్చర్యపదోహ దోహనవిధాంత స్తోషసంవర్ధిత।
ప్రేమప్రాపితమోహ మోహసమయ క్రీడార్థసంకల్పిత
ద్రామాంగళ్య వివాహవాహవిత తీంద్రస్నేహమోహావహా ॥ 489

క॥ శాండిల్య కండుమునిమా, ర్కండేయాదిక మునీంద్రరక్షణచణమా ।
ర్తాండఘన మండలాంత, ర్మండితమణిసౌధ మధ్యమస్థిరనిలయా ॥ 490

వనమయూరము.

భానురమణీ విసరబద్ధమహితోద్య
చ్ఛ్రీసహితసౌధ ఘన శృంగనిహితారియు
గ్భాసిరుచిదీప్తితనభఃకకుబిలాంతా
హాసరుచిరానన సుధాంశురుచికాంతా ॥ 491

గద్య॥ ఇది శ్రీసుభద్రా కరుణాకటాక్షవీక్షాలబ్ధ కవిత్వతత్వపవిత్ర వేంకటామాత్య పుత్ర, కందాళ శ్రీరంగాచార్య కృపాపాత్ర, సజ్జనమిత్ర, శ్రీహరిగురు చరణారవింద వందన పరాయణ కలిదిండి భావనారాయణ ప్రణీతంబైన శ్రీవిష్ణు పురాణంబునందు మనువంశావతారంబును, బురూరవ జన్మంబును, మరుత్తృణబిందుల చరిత్రంబును, రేవతివివాహంబును, నిక్ష్వాకు చరితంబును, బురంజయోపాఖ్యానంబును, గువలయాశ్వ, యువనాశ్వ మాంధాతృల చరిత్రంబును, సౌభరిచరితంబును, పురుకుత్సత్రిశంకు సగరులచరితంబును, గపిల ప్రభావంబును, భగీరథుండు భాగీరథి దెచ్చుటయును, మిత్రసహ ఖట్వాంగుల చరితంబును, శ్రీమద్రామాయణ కథనంబును, నిమిచరిత్రంబును, జంద్రవంశ సూచనంబును, జంద్రునిచరిత్రంబును, బుధజన్మంబును జహ్నుప్రభావంబును గాధిచరితంబును, విశ్వామిత్ర, జమదగ్ని రాములజన్మ ప్రకారంబును, రజి

చరితంబును, నహుషయయాతుల చరిత్రంబును, యదువంశావతారంబును, శశిబిందు జ్యామఘుల చరిత్రంబును, దేవాపిసత్రాజిత్తుల చరిత్రంబును, స్యమంతకమణి ప్రభావంబును, నక్రూరవసుదేవాదుల జన్మప్రకారంబును, గర్గపాండవ శిశుపాల జన్మప్రకారంబును, శ్రీకృష్ణావతార సూచనంబును, దుర్వసుద్రుహ్యానుపూరులవంశ ప్రకారంబును శంతను చరిత్రంబును, దుర్యోధనాదుల జన్మ ప్రకారంబును, పాండవసంతాన ప్రకారంబును, భవిష్యద్రాజ వర్ణనంబును, గలియుగరాజ కథనంబును, గలియుగలక్షణంబులును, బుధవిగీతలును ననుకథలంగల చతుర్థాంశంబునందుఁ జతుర్థాశ్వాసము ॥

శ్రీమంగళమహాశ్రీ

శ్రీ కృష్ణార్పణమస్తు.

శ్రీసీతారామార్పణ మస్తు॥



Printed at the Ananda Press Madras—1931.

225 247

242